# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారం, డిసెంబర్ 5, 2011

13 వ శా. స. VIII సమావేశం, వాల్యూం -- V I I నంబరు -- 5

శక సంవత్సరం – 1933, అగ్రహాయణ్ –14

## MONDAY, THE 5th DECEMBER, 2011

**13 L.A. VIII SESSION, VOL— VII No. - 5**

**14 - Agrahayan , 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(8వ సమావేశం : ఐదవ రోజు)**

**సోమవారం, డిసెంబర్ 5, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

3. మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం మరియు చర్చ

4. అవిశ్వాస తీర్మానంపై అనుకూలంగా వోటింగు మరియు ప్రకటన

5. పదమూడవ శాసన సభ ఎనిమిదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక


------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, డిసెంబరు 5వ తేదీ , 2011

ఉ.9.00

....

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. SPEAKER:I have received two Adjournment Motions today.

The First Adjournment Motion given notice of by Sri G. Mallesh garu (Bellampalli) and others regarding the need to adopt Resolution in the Legislative Assembly for formation of Telangana State is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana garu (Nizamabad) regarding the need to lift the cases registered against the Telangana employees, students and agitators is also disallowed.

All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

(1) A copy of the 11th Annual Report of the Central Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2010-2011, as required under Section 619-A of the Companies Act, 1956.

(2) A copy of the Annual Report of the Andhra Pradesh Power Development Company Limited for the year 2010-11, as required under Section 619-A of the Companies Act, 1956.

(3) A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2010-2011, as required under Section 619-A of the Companies Act, 1956.

(4) A copy of the 90th Annual Report & Accounts of the Singareni Collieries Company Limited for the year 2010-11, as required under Section 619-A of the Companies Act, 1956.

(5) A copy of the 41st Annual Report of the New and Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

(6) A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2010-2011, as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

(7) A copy of the 11th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2010-11, as required under Sections 617, 619-A and 619 (B) of the Companies Act, 1956.

(8) A copy of the Annual Report of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2010-11, as required under Section 619-A (3)(b)of the Companies Act, 1956.

(9) A copy of the 11th Annual Report of the Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2010-2011, as required under Sections 617, 619 and 619-A of the Companies Act, 1956.

(10) A copy of the Notification issued in G.O.Ms.No.12, Energy (Power.I) Department, dated 26th March, 2011, as required under section 2(2) of the Andhra Pradesh Essential Services Maintenance Act, 1971.

(11) A copy of the Statute-13 of Rajiv Gandhi University of Knowledge Technologies, as required under Section 25(3) of the Rajiv Gandhi University of Knowledge Technologies Act, 2008 (Act No. 18 of 2008).

(12) A copy of the 37th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2010-11, as required under Section 619-A of the Companies Act, 1956.

(13) A copy in each of the 49th, 50th and 51st Annual Reports and Accounts of the Andhra Pradesh State Warehousing Corporation for the years 1006-07, 2007-08 and 2008-09, as required under Section 31(11) of the Warehousing Corporation Act, 1962.

(14) A copy in each of the Annual Accounts and Report of the Andhra Pradesh Vaidya Vidhana Parishad for the years 2001-2002, 2002-2003, 2003-2004 and 2004-2005, as required under Section 19(5) of the Andhra Pradesh Vaidy Vidhana Parishad Act, 1986, along with reasons for delay.

(15) A copy in each of the Statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget at the end of the first and second quarters of financial year 2011-2012, as required under Section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

(16) A copy of the Report of the Comprtoller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2010 as required under Clause (2) of Article 151 of the Constitution of India.

(17) A copy of the Report of the Comptroller and Auditor General of India (Finance & Appropriation Accounts) for the year ended 31st March, 2011, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

(18) A Copy of the Report of the Comptroller and Auditor General of India (State Finances) for the year ended 31st March, 2011, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

(19) A Copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Receipts) on functioning of the Prohibition and Excise Department, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

## మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం మరియు చర్చ

MR. SPEAKER: Now, Leader of the Opposition will move the Motion under Rule 75.

SRI N. CHANDRABABU NAIDU (Kuppam): Sir, I move:

"That discussion on Motion of No Confidence in the Council of Ministers be taken up under Rule 75(1)."

MR. SPEAKER: Motion moved.

Now discussion on Motion of No Confidence.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన పదవ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. అయితే ఇంతకు ముందు కూడా మీరు చూస్తే తరిమెల నాగిరెడ్డి గారు ప్రకాశం పంతులు గారి పైన అవిశ్వాస తీర్మానం పెట్టడం దగ్గర నుంచి ప్రారంభమైంది. గత సంవత్సరం 2008 లో ఇదే మాదిరిగా మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ రోజు పరిస్థితి చూస్తే ఇంతకు ముందు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాల కంటే ఈ రోజు భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో, దేశంలో రైతుల దుస్థితి చాలా దయనీయమైన పరిస్థితిలో ఉంది. అందుకనే తెలుగుదేశం పార్టీ రైతుల యొక్క కష్టాల పైన, పేద వారి సమస్యల పైన అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది. వరుసగా చూస్తే 2010 ఖరీఫ్‌లో వరదలు రావడం.....

శ్రీ డి.శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద ఏయే పార్టీలకు ఎంత సమయం ఇవ్వదలచుకున్నారో టైమ్ ఫిక్స్ చేస్తే బాగుంటుంది.

MR.SPEAKER :

| | | |
|---|---|---|
| I.N.C. | - | 2 hours |
| T.D.P. | - | 1 ½ hours |
| P.R.P. | - | 30 Mts. |
| T.R.S. | - | 30 Mts. |
| M.I.M. | - | 20 Mts. |
| C.P.I. | - | 20 Mts. |
| B.J.P. | - | 15 Mts. |
| C.P.I.(M) | - | 10 Mts. |
| Loksatha | - | 10 Mts. |
| Independents | - | 10 Mts. |

(Interruptions from TDP)

Please sit down. I have clarified to him. Leave it at that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒక విధంగా ప్రధాన ప్రతిపక్షం కాకుండా చిన్న పార్టీలు ఒకట్రెండు ఉన్నాయి. మీరు ఒక పార్టీని పార్టీగా కండక్ట్ చేయడం టెక్నికల్ ప్రాబ్లమ్ తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి టైమ్ రెస్ట్రిక్షన్ పెట్టవద్దని రిక్వెస్ట్ చేస్తున్నాను.

అధ్యక్షా, ఇటీవలి కాలంలో దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ రైతుల పరిస్థితి చాలా దయనీయంగా తయారైంది. మన రాష్ట్రానికొస్తే ఇంకా పరిస్థితి భయంకరంగా తయారైంది. 2010 వ సంవత్సరం లో ఖరీఫ్‌లో వరదలు వచ్చాయి. ఒకసారి కాదు ఐదారు సార్లు తుఫాను, వరదలు రావడం వలన రైతులు పూర్తిగా నష్ట

పోయారు. అదే మాదిరిగా రబీ వచ్చే సరికి పంట పండింది కానీ ఈ ప్రభుత్వం ఎక్కడా పంట కొనుగోలు చేసే పరిస్థితి లేదు. క్వింటాలు ధాన్యం రూ.600/- లకు కొన్ని ప్రాంతాల్లో రూ.500/- లకు కొనే పరిస్థితికి వచ్చారు. చాలా భయంకరంగా రైతులు నష్టపోయారు. 2011 ఖరీఫ్‌కి వచ్చే సరికి మీరు చెప్పిన లెక్కల ప్రకారం 876 మండలాలను ఇప్పటికి కరువు క్రింద డిక్లేర్ చేసారు. అంటే 80, 90 శాతం ప్రజలు కరువులో ఉన్నారు. అయితే మేము చాలా సార్లు ప్రయత్నం చేసాం. ఇదే అసెంబ్లీలో నైట్ హాల్ట్ చేసాం. మమ్మల్ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకు వెళితే అక్కడ నుంచి నడుచుకుంటూ వచ్చాం. క్షేత్ర స్థాయిలో చాలా సార్లు వరదలు వచ్చినప్పుడు గానీ కరువు వచ్చినప్పుడు గానీ, ధాన్యం కొనుగోలు చేయనప్పుడు గానీ లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయనప్పుడు గానీ మేము అనేక సందర్భాల్లో రైతుల దగ్గరకు వెళ్లాం. ఇటీవల క్రాప్ హాలిడే డిక్లేర్ చేస్తే మంత్రులు వెళ్లలేదు గానీ, ముఖ్యమంత్రి వెళ్లలేదు గానీ మేము వెళ్లడమే కాకుండా ప్రతిపక్షాలన్నీ వెళ్లాయి. జాతీయ స్థాయిలో వివిధ పార్టీల నాయకులను తీసుకుని వచ్చి ఆ రోజు అక్కడ అధ్యయనం చేయడం, పార్లమెంటులో రెయిజ్ చేయమని కూడా వారిని రిక్వెస్ట్ చేసాం.

ఇటీవలి కాలంలో నేను వ్యక్తిగతంగా రైతులను చైతన్యవంతులను చేయాలి, వాళ్ల కష్టాలను తెలుసుకోవాలి అనే ఉద్దేశంతో పోరుబాట కార్యక్రమం పెట్టి రైతుల దగ్గరకు వెళ్లాం. అది అయిన తరువాత జాతీయ స్థాయిలో 8 రాజకీయ పార్టీలతో రైతు సంఘాలతో ఒక సమావేశం పెట్టి జాతీయ స్థాయిలో ఒక కోఆర్డినేషన్ కమిటీ పెట్టుకుని రైతు సమస్యల పైన పోరాడాలి, ప్రభుత్వాల పైన వత్తిడి తీసుకుని రావాలి, రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ వత్తిడి కొనసాగించాలనే ఉద్దేశంతో మేము ముందుకు వెళ్లాం. అయితే ఈ రోజు తెలుగు దేశం పార్టీ తీసుకున్న నిర్ణయం వల్ల రైతు ఎజెండా ముందుకు వచ్చింది. నా ఉద్దేశం రైతు ఎజెండా జాతీయ ఎజెండా కావాలి. రైతులకు న్యాయం జరగాలి అంత వరకూ ఈ పోరాటం కొనసాగించాలనేది తెలుగు దేశం పార్టీ ఉద్దేశమని నేను మీకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు పరిస్థితి చూస్తే తీవ్రమైన వర్షాభావం, ఎక్కడ చూసినా భూములన్నీ పగుళ్లు వచ్చి బీటలు వారిన పొలాలు, ఎండి పోయిన పంటలు, ఉపాధి కోల్పోయిన కూలీల వలసలు ఎక్కడికక్కడ పెరిగి పోయాయి. పంట పూర్తిగా నష్టమైంది. రైతులు పంటలు దగ్ధం చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకో వైపు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా హృదయ విదారక సంఘటనలు తప్ప ఎవ్వరూ ఆనందంగా ఉండే పరిస్థితి లేదు.

ఉ.9.10

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః నేనైతే 13 జిల్లాలు తిరిగాను. 19 నియోజకవర్గాల్లో 93 గ్రామాలు తిరిగి, 203 కిలోమీటర్లు తిరిగి వాస్తవాలను కనుక్కోవడం జరిగింది. అక్కడ చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి. నేను కర్నూలు జిల్లాలో ప్రత్తికొండ మండలానికి వెళ్లాను. అక్కడ దేవనబండ గ్రామంలో ఒక మహిళైతే ఎద్దును తీసుకువచ్చి, నేను పోయిన సీజన్‌లో 65 వేలకు కొన్నాను. ఈ రోజు దీనికి గడ్డి కూడా లేదు, మేత సమస్య వుంది, అడిగే నాథుడు కూడా లేకుండా పోయాడు, నేను 20, 25 వేల రూపాయలకు ఇస్తానన్నా కూడా ఎవ్వరూ కొనేందుకు ముందుకు రాలేదని బాధపడే పరిస్థితి వచ్చింది. అదే మాదిరిగా ఒక ఆటో డ్రైవరైతే భూమి లేదు గాని, ఆటో అమ్మి ఆ డబ్బులతోబాటు మళ్లీ అప్పు చేసి, ఏడు ఎకరాలు ప్రత్తి వేశాడు. ఈ

డబ్బులన్నా వస్తాయి, నా జీవితం బాగుపడుతుందనుకుంటే ప్రత్తి మొత్తం ఎండిపోయింది. దీంటో ఆటో పోయింది, మొత్తం రెండు లక్షల రూపాయల అప్పుతో కౌలు రైతుగా మిగిలే పరిస్థితికి వచ్చాడు.

ఇంకొక పక్క విశాఖపట్నం వెళ్లినప్పుడు నేను చూశాను. మామూలుగా పశువులకు గడ్డి తీసుకువస్తాము. కానీ, ఈసారి మాత్రం ఇంటి దగ్గర పంటరాని వరిని కోసుకు వచ్చి ఇంటి ముందరవేస్తే, నేను ఆ ఇంటిముందు నిలబడి ఆయన్ని రమ్మని మాట్లాడితే ఎంత బాధ పడ్డాడంటే, కళ్లనీళ్లు పెట్టుకుని ఏడుస్తూ, నాకు ఇంకేం మిగలలేదు, మొత్తం నష్టపోయాను, ఆత్మహత్య తప్ప గత్యంతరం లేదు, ఏం చేయాలో దిక్కుతోచడం లేదు, ప్రభుత్వం ముందుకు రావడం లేదని చెప్పి చాలా బాధ పడే పరిస్థితి వచ్చింది. అనంతపూర్‌లో ఒక రైతు ఏడు ఎకరాలు వేరుశెనగ పంట వేశాడు. మొత్తం ఏడెకరాలూ పోయింది. ఆ జిల్లాలో మొత్తం పంట పోయింది. రెండవది, గొర్రెలు మేపుకుంటుంటే ఆ గొర్రెలన్నీ చనిపోయాయి. ఈ రోజు గొర్రెలకు మేత, నీళ్లు లేవు. రోగాల బారిన పడ్డాయి. గొర్రెలు చనిపోయాయి. ఇన్సూరెన్స్ కట్టాడు గానీ ఇన్సూరెన్స్ రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే పరిస్థితిలో లేరు. అంటే ఇటు పొలం పోయింది, అటు గొర్రెలు పోయాయి. ఆ విధంగా గొర్రెల కాపరులు కూడా బాధపడే పరిస్థితి వచ్చింది.

నేను రంగారెడ్డి జిల్లాకు పోతే వ్యవసాయం చేసుకునే కూలీ మహిళలు.. పక్క గ్రామాల నుండి ఆటోలలో వచ్చి కూలీ చేసుకునే మహిళలతో మాట్లాడాను. వాళ్ల బాధ చూస్తే, ప్రతి ఒక్కరూ ధరలు పెరిగిపోయాయి, కూలి పనులు దొరకడం లేదు, ఏం చేయాలో దిక్కు తెలియడం లేదు, కడుపు నిండాలి కాబట్టి మేం అప్పులు చేశామని చెప్పారు. ఒక్కొక్కరు రెండు, మూడు లక్షల రూపాయలు అప్పులు చేసే పరిస్థితికి వచ్చారు. అంతే గాకుండా నేను మాట్లాడుతుంటే, ఒక పక్క ఈ సమస్యలుంటే, ఇంకొక పక్క బెల్టు షాపులున్నాయి. మద్యాన్ని విపరీతంగా అమ్ముతున్నారు. ఈ రోజు మా ఇంట్లో మగవాళ్లు గాని, మా బిడ్డలు కూడా మమ్మల్ని కొట్టే పరిస్థితికి వచ్చారు. కూలీ డబ్బులు ఇవ్వకపోతే మమ్మల్ని కొడుతున్నారనే పరిస్థితికి వచ్చారు, కూలీ డబ్బులు ఇవ్వకపోతే తంతున్నారని నాకు చెప్పడానికి కూడా భయపడి మేం చెబుతున్నాం, మళ్లా మమ్మల్ని తంతారేమో మీ అడ్రసివ్వండి మీకు ఫోన్ చేస్తామనే పరిస్థితికి వచ్చారు. ఎంత భయంకరం. ఇవన్నీ మనం చూస్తే ఒక బాధాకరమైన, భయంకరమైన పరిస్థితి.

(ఈ సందర్భంలో కొందరు అధికార పక్ష సభ్యుల నుంచి నవ్వులు)

వీళ్లకు నవ్వుగా వుంటుంది. ఈ మంత్రులెవరికైనా ధైర్యముంటే నేను ఒకటే అడుగుతున్నాను. ధైర్యముంటే ఫీల్డ్‌లోకి పోదాం. వాళ్ల దయనీయమైన బాధలు వినండి. మీరు ఇదే మాదిరిగా నవ్వండి. నాకేమీ బాధ లేదు. బెల్టుషాపుల వల్ల, ఈ రోజు మీ మద్యం పాలసీ వల్ల కుటుంబాలు చితికిపోయాయి. రాష్ట్రంలో మహిళలు బాధపడే పరిస్థితికి వచ్చారు. వాళ్లకు ఏడుపు తప్ప, వాళ్ల జీవితాలు పూర్తిగా సర్వనాశనమయ్యే పరిస్థితికి వచ్చారు. నేను ఖమ్మం జిల్లాకు వెళ్లినప్పుడు చూశాను. ఖమ్మం జిల్లా వేల్పూరు మండలంలో మొత్తం రెండు వేల ఎకరాలు ఒకటే ప్లాటు. నీళ్లు లేక ఆ రెండు వేల ఎకరాలు ఎండిపోయింది. అలా ఎండిపోతే, ఈ రోజు ఎండోమెంట్స్ వాళ్లు మాకు లీజు కట్టమని బలవంతం చేసే పరిస్థితికి వచ్చారు. ఒకపక్క పెట్టుబడులు పోయాయి. లీజు డబ్బులు కట్టమని బలవంతం చేసే పరిస్థితికి వచ్చారు. దాని వల్ల చాలా భయంకరంగా వాళ్లు బాధపడే పరిస్థితికి వస్తున్నారు.

అదే మాదిరిగా నల్గొండ జిల్లా సూర్యాపేట దగ్గర నేను చూశాను. లంబాడాలు మొత్తం పత్తిపంట వేశారు. మొత్తం పత్తి ఎండిపోయింది. చాలా బాధపడుతూ, ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా, ఎప్పుడూ కూడా రైతు అనే వాడు వర్షం పడితే, లేకుంటే సీజన్ వస్తే, పొలం దగ్గర ఉంటాడే తప్ప, ఇంట్లో ఎప్పుడూ వుండడు. కానీ, ఈ రోజు మనం చూస్తే రైతులందరూ దీనావస్థలో, నిస్సహాయ స్థితిలో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో వుండే పరిస్థితి వచ్చింది. రైతులు పంట కాపాడుకోవడానికి తెచ్చుకున్న పురుగుల మందు త్రాగి చనిపోయే పరిస్థితి వచ్చింది. ఇంకొకపక్క పొలాల్లో వుండే చెట్లకు ఉరి వేసుకుని చనిపోయే పరిస్థితి వచ్చింది. కరెంటు తీగలు పట్టుకుని ఎంత దయనీయమైన పరిస్థితి అంటే – ఇంక నేనేమీ చేయలేనని కరెంటు తీగలు పట్టుకుని చనిపోయే పరిస్థితి వచ్చింది. ఇలాంటివి మనం చూస్తే చాలా భయంకరమైన పరిస్థితులు ఈ రాష్ట్రంలో వున్నాయి. అందుకని, ఈ రోజు మీరు చూస్తే, అవిశ్వాస తీర్మానం పెట్టడం కేవలం విధిలేని పరిస్థితుల్లోనే. ఈ ప్రభుత్వం ఏ మాత్రం కూడా స్పందించడం లేదు, అది చూసిన తరువాతే ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చింది. నిన్న వీళ్లు సమాధానమిస్తూ 876 కరువు మండలాలు డిక్లేర్ చేసినట్లు చెప్పారు. అక్టోబర్, నవంబర్ నెలలో యాభై శాతం వర్షం పడలేదు. మనం ఎనలైజ్ చేస్తే..

శ్రీ దానం నాగేందర్(కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి)ః సార్.. ఒక చిన్న క్లారిఫికేషన్ సార్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అడగమనండి సార్. I don't mind. నాకేమీ అభ్యంతరం లేదు.

(ప్రధాన ప్రతిపక్షం మరియు అధికార పక్ష సభ్యుల మధ్య పరస్పర వాగ్వివాదంతో అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ః అధ్యక్షా.. నేను తమరి ద్వారా గౌరవ అపోజిషన్ లీడ ర్ గారిని అడగదలుచుకున్నాను. చిన్న క్లారిఫికేషన్ సార్. నేనేమీ కాంట్రవర్షియల్ చేయదల్చుకోలేదు. ఆయన ఇప్పుడు మాట్లాడుతూ రైతులు దయనీయమైన పరిస్థితిలో కరెంటు తీగలు పట్టుకుని చనిపోయేటటువంటి పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో వీరే అన్నారు. ఈ కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయే తప్ప, విద్యుత్ రాదని చెప్పారు. ఇంకొక మాట పాపం ఈ రాష్ట్రాన్ని ఇన్ని సంవత్సరాలు ఏలిన వ్యక్తి, నా అడ్రసివ్వండని ప్రజలు అడుగుతున్నారనంటే కొంచెం బాధ వేసింది. అంతే తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి)ః ఇంతకీ దానం నాగేందర్ గారు ఎంతమందికి తెలుసు? నేను చాలెంజ్ చేస్తున్నాను. ఆయన ఏ శాఖా మంత్రి గారు సార్?

MR. SPEAKER: Chandrasekhar Reddy Garu.. Please resume your seat.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంట్రెఫియరైతే ఆయన చాలా పాపులర్ వ్యక్తి ఈ రాష్ట్రంలో. కాబట్టి ఆయన అడ్రస్ అందరికీ తెలియదు. నా అడ్రస్ ఎవ్వరికీ తెలియదు. ఎందుకంటే, ఆయన సో పాపులర్. మాట్లాడేదానికి సభ్యత వుండాలి. సభ్యత లేకపోతే నేనేమీ చేయలేను. వాళ్ల బాధలు చెప్పాను. ఏ విధంగా ఈ రోజు ఒక కుటుంబంలో భార్య బాధపడుతూ కూలీ చేసుకుంటుంటే, ఆ డబ్బులతో తాగడం కోసం భర్త కొడుతున్నాడు, పిల్లలకు కూడా అలవాటయ్యింది, వాళ్లు కూడా బెదిరిస్తున్నారు. పిల్లలు కూడా కొట్టి డబ్బులు లాక్కుంటున్నారనే మాట చెబితే కూడా మానవత్వం లేకుండా మాట్లాడటం చాలా బాధ వేస్తోంది. మీరు ఏ గ్రామానికైనా వెళ్లండి. ఇదే సీనుంది. ఇది వాస్తవం. దానికి బాధపడాలి తప్ప, సిగ్గుపడి తలవంచుకోవాలి తప్ప

ఇలాంటి పాలసీలు పెట్టిన దానికి మళ్లీ దాన్ని సమర్థించుకునే పరిస్థితి వస్తే చాలా బాధ వేస్తోంది. కాబట్టి, మానవత్వం లేదని చెప్పడం తప్ప ఇంకొకటి కాదు.

(అంతరాయం)

అధ్యక్షా, నిన్న ఆన్సరిచ్చారు. నిన్ననే కరువుపైన చర్చ జరిగింది. కరువు పైన చర్చ జరిగితే దీంట్లో ఆన్సర్ ఏముంది అధ్యక్షా. ఒక నెలలో అక్టోబర్, నవంబర్ నెలలో యాభై శాతం వర్షం పడలేదు. పెట్టుబడులన్నీ పెట్టారు. పంట చేతికి వచ్చే సమయం. వర్షం పడలేదు. మొత్తం పంటంతా ఎండిపోయింది. తరువాత ఎన్ని మండలాలిచ్చారు? ఎన్యుమరేషన్ ఇంతవరకు పూర్తి కాలేదు. ఇంతవరకు సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇన్‌ఫామ్ చేయలేదు. అంతే ఎంత బాధ్యతారాహిత్యమిది అధ్యక్షా. మీరు ఎన్యుమరేషన్ చేయలేదు. పంటలు తీసేశారు. పంటలు పొలం మీద లేవు. అంతా అయిపోయింది. ముఖ్యమంత్రి వెళ్లడు, కరువు మంత్రి వెళ్లడు. లేకపోతే అగ్రికల్చర్ మినిస్టర్ ఇప్పుడు అడిషనల్ చార్జ్ పెట్టారు. జిల్లా మంత్రులు వెళ్లరు, ఎమ్మెల్యేలు వెళ్లరు, అధికార యంత్రాంగం వెళ్లరు.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఉ. 9.20

ఏంటి అధ్యక్షా ఇది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు ఒక బాధ్యత గల్గిన ప్రభుత్వం ప్రవర్తించవలసిన తీరా ఇది అని నేను బాధతో అడుగుతున్నాను. మీరు కూడా కొన్ని ప్రాంతాలను సందర్శించారు. ఆ విషయంలో నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. కానీ, ఎవరైతే బాధ్యత తీసుకోవాలో వాళ్లు ఆ బాధ్యతను తీసుకోకపోతే, మనం ప్రజలకు ఎలాంటి సంకేతాలిస్తున్నాం. దీని కంటే క్లిష్టమైన పరిస్థితి రైతుకు ఇంకేముంది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితి రైతులకు ఉన్నప్పుడు, మనం ఒక బాధ్యతతో మెలగవలసిన అవసరం ఉందా, లేదా అనే విషయాన్ని మీరు ఆలోచించాలి. ఆ ప్రశ్ననే ప్రజలు మమ్మల్ని అడిగారు. మా వద్దకు ఎవరూ రారని, మమ్మల్ని పరామర్శించరని, మా కష్టాల గురించి తెలుసుకోరని, మాకు జరిగిన నష్టాన్ని అంచానా చేసి, సమీక్షించే పరిస్థితి లేదని అందరు రైతులు అడిగే పరిస్థితి వచ్చింది. ఇది చాలా బాధాకరం.

అధ్యక్షా, ఈ రోజున మనం ఒక సారి ఆర్థిక సంస్కరణలను చూసినట్లైతే, ఈ దేశంలో 1991వ సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగింది. ఆరోజు కూడా శ్రీ పి. వి. నరసింహారావు గారు ఏదో ఆర్థిక సంస్కరణలు రావాలని గాకుండా, విధిలేని పరిస్థితిలో ఫారిన్ ఎక్స్ఛేంజ్ రిజర్వ్స్ కూడా లేవనే ఉద్దేశంతో ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చారు. ఈ ఇరవై సంవత్సరాల్లో ఆర్థిక సంస్కరణలు వచ్చిన తరువాత, పెను మార్పులు వచ్చాయి. ప్రభుత్వాలకు ఆదాయాలు పెరిగాయి. సంపద వచ్చింది. ఆర్థిక అసమానతలు పెరిగాయి. ఎవరైతే రైతులు గానీ, పేద వాళ్లు గానీ, మధ్య తరగతి కుటుంబాలకైతే చాలా సమస్యలు వచ్చాయి. ఈ రోజు ధరలు పెరిగాయి. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు ఈ ఆర్థిక సంస్కరణల యొక్క ఫలితాలను ఈ Vulnerable Sections ఎవరైతే ఉండి ఇబ్బందుల్లో ఉన్నారో, ఆ ఇబ్బందుల నుండి వాళ్లను బయటపడేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఒక సారి మీరు చూసినట్లైతే, ఈ రోజు రైతులు గానీ, పేద వారు గానీ, మధ్య తరగతి కుటుంబాలు గానీ, ఎస్సీ, ఎస్టీ, బి.సి.లు గానీ, అందరు కూడా పెద్దయెత్తున ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది.

పంటల విషయానికొస్తే, వరి సాగుకు ఎకరాకు 29,000/- రూపాయలు, అంటే కౌలు కూడా 6,600/- రూపాయలు లేదా 7,000/- రూపాయలు తీసుకుంటే, 29,000/- రూపాయలు ఖర్చు అవుతోంది. ఇందులో కూడా ఈ రోజున దిగుబడి చూస్తే 25 బస్తాల ప్రకారం ఎకరాకు లెక్కవేసుకుంటే 20,000/- రూపాయలు వస్తోంది. వరి గడ్డి 3,000/- రూపాయల ప్రకారం లెక్కవేస్తే, 23,000/- రూపాయలు వస్తోంది. మనం ధరలు నిర్ణయించిన ప్రకారం మొత్తం ఈ రోజు 6,025/- రూపాయలు నష్టపోతున్నాడు.

పత్తి పంట విషయానికొస్తే, పత్తి పంటకు మొత్తం 33,600/- రూపాయలు ఖర్చు అవుతోంది. నేల తయారీకి 2,600/- రూపాయలు, బలం ముందు గుంటుక 1,200/- రూపాయలు, విత్తనం ఖర్చు, నాటు కూలీకి 2,800/- రూపాయలు, ఎరువులు, బలం మందు కలిపి 5,000/- రూపాయలు, మరో 5,000/- పురుగు మందుకు, పవర్ స్ప్రేయర్, పెట్రోల్ కూలీ ఖర్చులు 2,000/- రూపాయలు, పత్తి ఎరువు కూలీ 2,000/- రూపాయలు, రవాణా ఖర్చు 1,000/- రూపాయలు, కౌలు 10,000/- రూపాయలు, ఇన్సూరెన్స్ అప్పుకైతే 2,000/- రూపాయలు. మొత్తం కలిపి 33,000/- రూపాయలు ఖర్చు అవుతోంది. 7 క్వింటాళ్ల ప్రకారం దిగుబడిని లెక్కవేసుకుంటే, 3,200/- రూపాయలు వేసుకుంటే, 22,400/- రూపాయలు వస్తోంది. అంటే రైతుకు 11,200/- రూపాయలు నష్టం వస్తోంది. అదే గాకుండా కౌలు కూడా లీజ్ తీసివేస్తే, అప్పటికీ కూడా నష్టం వస్తోంది.

అదే విధంగా వేరుశెనగ పంటకైతే 16,200/- రూపాయలు ఖర్చు అవుతోంది. దిగుబడి 15 బస్తాల ప్రకారం వేసుకుంటే 10,500/- రూపాయలు అతనికి వచ్చే పరిస్థితి వచ్చింది. సగటున 4,000/- రూపాయలు నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది.

చెరుకు పంటకైతే 80,000/- రూపాయలు ఖర్చు అయితే, 60,000/- రూపాయలు దిగుబడి వస్తోంది. 17,300/- రూపాయలు నష్టం వచ్చే పరిస్థితికి వచ్చింది. అంటే పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయినాయి. ఒకటి కాదు, ఈ రోజున అన్ని పెట్టుబడులు పెరిగినాయి. కూలీ రేట్లు పెరిగాయి. ఎరువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్ రేటు పెరిగింది. అదే విధంగా పురుగు మందుల రేట్లు పెరిగినాయి. విత్తనాల రేట్లు పెరిగినాయి. అన్ని ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ధరలు పెరిగినప్పుడు, ప్రభుత్వం నిర్ణయించే ధరలు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి. అనేక ఇబ్బందులు వస్తూ, చాలా వరకు దెబ్బతినే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, బడ్జెట్ విషయానికొస్తే, ఇక్కడే ముఖ్యమంత్రి గారు ఉన్నారు. 2003-04వ సంవత్సరానికి 9.42% పెడితే, 2004-05లో అది 9.08% ఉంటే, 2009-10వ సంవత్సరానికి వచ్చేసరికి 2.82%, 2010-11వ సంవత్సరానికి వచ్చేసరికి 3.57%కు తగ్గిపోయే పరిస్థితికి వచ్చింది. ఈ రోజున ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్టేట్మెంట్‌ను కూడా నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను అనని మాటను వ్యవసాయం దండగ అని అన్నానని చెప్పి పదే, పదే చెప్పారు. ఋజువు చూపించమంటే ఎక్కడా చూపించలేకపోయారు. చాలా సార్లు ఇదే హౌస్‌లో ఛాలెంజ్ చేశాను. అయినప్పటికీ కూడా చెప్పలేకపోయారు, చూపించలేకపోయారు.

ఈ రోజున ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సేద్యంలో లాభం లేదు, సేద్యంలో లాభం లేదు, అదే విధంగా రైతుకు గౌరవం తగ్గింది, ప్రపంచ వ్యాప్తంగా కూడా ఇంతే అంటూ, వ్యవసాయం లాభసాటి కాదు, పరిశ్రమల వైపుకు తరలండి, సేవా రంగం వైపుకు రండి, కుటుంబానికి ఇద్దరు మారాలని చెప్పి, ముఖ్యమంత్రి గారు

పిలుపునిచ్చే పరిస్థితికి వచ్చారు. ఒకవైపు రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు, సమస్యల్లో ఉన్నారు. నేను అనేదేమిటంటే, ఈ సమయంలో మీరు రైతులను ఆదుకోవాలనే తాపత్రయం మీకు ఉండాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు జిల్లాకు వెళ్తారు. రచ్చబండో, ఇంకో కార్యక్రమమో పెడతారు. కానీ, ఏ పొలం చూడరు, ఏ రైతును పరామర్శించరు. రైతులను వెక్కిరించే విధంగా ఇలాంటి స్టేట్‌మెంట్‌లిచ్చి, రైతులను కించపర్చారు తప్ప ఇంకొకటి కాదని చెప్పి నేను మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడేందుకు ప్రయత్నించారు).

MR.SPEAKER: Chief Minister garu wants to speak.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ముఖ్యమంత్రి గారు చివరకు చెప్పొచ్చు అధ్యక్షా. He can say last.

MR. SPEAKER: One Minute Chandra Babu Naidu garu. Yes, Chief Minister garu carry on. Yesterday's point, he just wants to clarify.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి(ముఖ్యమంత్రి): అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ పేపర్ కోట్ చేస్తున్నారో, ఏది కోట్ చేస్తున్నారో, పేపర్స్ ఎట్లున్నాయో, వ్యూస్ చెబుతున్నాయి తప్ప, వాటిని కోట్ చేసి మీరు ఇక్కడ మాట్లాడితే సమంజసం కాదు. నేను ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మీట్‌లో భూమి తక్కువ హోల్డింగ్స్ ఉన్నాయి. ఒకటిన్నర, రెండు ఎకరాల భూమి మాత్రమే మన కుటుంబాలకున్నాయని, కుటుంబంలో సభ్యులు ఎక్కువైనప్పుడు ప్రత్యామ్నాయంగా వేరే వ్యవసాయానికి అనుసంధానమైన డైరీ గానీ, పౌల్ట్రీ గానీ, ఫిషరీస్ వంటి వాటిల్లోకి పోవాలని, వాటిల్లో మనకు సరైన ధర రావాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ రావాలని, వీటిల్లో రైతు చాలా కష్టపడినా కూడా గిట్టుబాటు ధర రావడం లేదు రైతుకు, పదే పదే ప్రభుత్వానికి రెప్రజెంట్ చేస్తున్నామని, ఎక్కువ ధర వచ్చేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకున్నా కూడా చివరకు రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదని, అలైడ్ ఫీల్డ్స్‌ని, ప్రాసెసింగ్‌ని మనం ప్రోత్సహిస్తే, కుటుంబానికి వచ్చే ఆదాయం పెరుగుతుందని మాత్రమే నేను చెప్పాను. దీన్ని వక్రీకరించి మాట్లాడే విధానం కరెక్టు కాదు. మా విధానాల్లోనే రైతులకు ఏమి, ఏమి చేయాలనే విషయం ఉంది. మా చర్యల్లోనే ఉన్నాయి. మేము pretend చేయనక్కర్లేదు. ధైర్యంగా ఇక్కడి నుంచే మేము మాట్లాడుతూ, మాది రైతు కుటుంబమని ప్రజానీకానికి చెప్పాం. అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల కాలంలో మీరు "మాది రైతు ప్రభుత్వం" అని ఒకసారైనా చెప్పారా అనే విషయంలో ఒక మాటైనా చెప్పండి చాలు.

(తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు, శ్రీ మండవ వెంకటేశ్వర రావు మాట్లాడేందుకు తన స్థానంలో నిలబడి ప్రయత్నించారు).

మిస్టర్ స్పీకర్: చెప్పండి వెంకటేశ్వర రావు గారు.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు(నిజామాబాద్): అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా చెప్పారు. ఇదే మాట, ఇంత కన్నా కూడా సర్వీస్ సెక్టార్‌లోకి వెళ్లండనేటటువంటి మాట తప్ప, చంద్రబాబు నాయుడు గారు "దండగ" అని చెప్పిన ఇంత మందిలో, ఇంత అవకాశం ఇచ్చారు కదా! ఒక్కరైనా ఋజువు చేసేటటువంటి శక్తి గానీ, కనీసం ఒక రోజునైనా ఫలానా సందర్భంలో మీరు అన్నారని

చూపించలేనటువంటి మీరు, ఒక మాటకే పౌరుషం పొడుచుకొచ్చిందే, ఇన్ని సార్లు మాట్లాడినటువంటి మీరు, మీరే కాదు ఈ రోజున నా వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదనేటటువంటి నగ్న సత్యాన్ని ఆ రోజున చెప్పాం, ఈ రోజున చెబుతున్నాం. కనీసం గౌరవ ముఖ్యమంత్రి గారికి ఈరోజైనా తట్టినందుకు సంతోషం. మరొకసారి చంద్రబాబు నాయుడు గారు "దండగ" అని మాట్లాడే హక్కు లేదు, లేదు, లేదు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డి గారు పొలం దగ్గరకు పోయాడో లేదో తెలియదు గానీ, నేనైతే పొలం దగ్గరకు పోయాను. వ్యవసాయ పనులు కూడా చేశాను. ఆ విషయం గుర్తుకు పెట్టుకోవాలి. ఆయన హైదరాబాదులో చదువుకున్నాడు, కానీ నేను గ్రామీణ ప్రాంతంలో చదువుకున్నాను. That is the difference. ఒకసారి ఆయన చెప్పని స్టేట్‌మెంట్ వస్తే, దాన్ని ఆయన కౌంటర్ చేయాలి కదా! నేను అడిగింది అదే. నా మీద వచ్చిందని చెప్పారు. ఎక్కడైనా చూపించమని నేను అనేక సార్లు సవాలు చేశాను. సవాలు చేస్తే ఎక్కడ కూడా రాలేదు. మేము రైతుల కోసం ఏమి చేశామనే విషయానికొస్తే, తొమ్మిది సంవత్సరాలు, తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎరువుల కోసం పోలీస్ స్టేషన్స్‌లో క్యూలు లేవు.

ఉ.9.30

ఏ ఒక్క రైతూ ఎరువుల విషయంలో కానీ, విత్తనాల విషయంలో కానీ ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. ఈ విషయాలు కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను. మీరు రైతు ప్రభుత్వమని చెప్పుకొని రైతు నడ్డి విరగ్గొట్టారు తప్ప వారికేమీ చేయలేదు. అందువల్లనే ఈ రోజు రాష్ట్రంలో, దేశంలో రైతాంగం పూర్తిగా నష్ట పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంలో, దేశంలో రైతు వ్యతిరేక ప్రభుత్వాలు, రైతు వ్యతిరేక విధానాలు తీసుకున్నారు తప్ప ఇంకొకటి కాదు. మేం దాని మీదనే పోరాడుతున్నాం. నేను వ్యవసాయం దండగ అని చెప్పినట్లుగా ప్రూవ్ చేయడానికి ఇన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంటు నుంచి మొత్తం క్లిప్పులు వెతికి వెతికి అలసిపోయారు.

ముఖ్యమంత్రి గారు నిన్న సభలో కరవు పైన సమాధానం చెప్పారు. మేం సీరియస్‌గా అవిశ్వాస తీర్మానం పెడతామని చాలా స్పష్టంగా ఎన్నో సార్లు చెప్పినా ఇంత వరకు స్పందించలేదంటే ఏ విధంగా ఈ ప్రభుత్వాన్ని అర్థం చేసుకోవాలో మీరే ఆలోచించుకోవాలి. రాష్ట్రంలోని రైతులు ఏ విధంగా అర్థం చేసుకుంటారనేది కూడా మనందరం ఆలోచించాల్సిన అవసరమున్నది.

నిన్న సభలో ఎరువులకు సబ్సిడీలిస్తున్నామని చెప్పారు. డిఏపి రూ.486/- నుంచి రూ.1045/- కు పెరిగింది. ఇది బ్లాక్‌లో రూ.1250/- ఉంది. అన్ని రకాల ఎరువుల ధరలు మూడు, నాలుగు రెట్లు పెరిగాయి. రైతులకు ఈ ప్రభుత్వం ఎరువులు సరఫరా చేయలేకపోగా హోం మంత్రి గారి సమక్షంలోనే వారిపైన దాడి చేశారు. హోం మంత్రి గార్కి పోలీసులు వారి కంట్రోల్‌లో ఉంటారు కాబట్టి ఎక్కువ దాడులు చేయించొచ్చు. ఎరువుల కోసం రైతులు రోడ్లెక్కే పరిస్థితులు వచ్చాయి. సిద్దిపేటలో రైతులు ఎరువుల కోసం క్యూలు కట్టి రాత్రి సమయాల్లో కూడా అక్కడే నిద్ర పోయారు. ఎందుకంటే రాత్రి ఇంటికి వెడితే ఎరువుల బస్తా దొరకదని అక్కడే నిద్ర పోయారు.

అదే విధంగా, కరీంనగర్ జిల్లాలో మహిళలు కూడా ఎరువుల కోసం క్యూలో నిలబడలేక వారి చెప్పులను వారి వారి స్థానాలలో పెట్టారంటే రాష్ట్రంలో ఎరువుల పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదనేది మనం ఆలోచించాలి. "రగులుతున్న ఎరువుల కాష్టం" అదే విధంగా "అడ్డ దారిలో మాత్రం మహా మిక్సింగ్" రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులకు ఎరువులు లేవు. ఫర్టిలైజర్ మిక్సింగ్ ప్లాంట్లు మాత్రం ఇష్టానుసారంగా ధారాదత్తం చేయించారు. కడప జిల్లా మాజీ మేయర్ చేసిన నిర్వాకం వల్ల వారిపైన పెద్ద గొడవ జరిగి కేసులు కూడా పెట్టారు.

రైతులు ఋణాలు చెల్లించలేదని రైతుల ఫోటోలన్నీ పోలీస్ స్టేషన్‌లలో డిఫాల్టర్స్ కింద పెట్టి చూపించే పరిస్థితికి వచ్చారు. ఒక పక్క ఎరువుల ధరలు పెంచారు, ఇంకొక పక్క పెట్రోల్, డీజిల్ ధరలు అనేక సార్లు పెంచారు. డీజిల్ ధర పెరగడం వల్ల కూడా వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. పురుగు మందుల ధరలు పెరిగాయి, విత్తనాల ధరలు పెరిగాయి. రూ.400/-లకు దొరికే బి.టి కాటన్ విత్తనాలు ఈ మధ్య కాలంలో రూ.2 వేలకు బ్లాక్ మార్కెట్‌లో కొనే పరిస్థితి తీసుకొచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పెరిగిన ఖర్చులకు అనుగుణంగా రైతులు పండించిన పంటకు ధరలు పెంచే పరిస్థితిలో లేరు. ఈ మధ్యనే నాకు శరద్ పవార్ గారు రాసిన లెటర్‌లో మేం ధరలు పెంచే పరిస్థితులలో లేమని వారే స్వయంగా ఒప్పుకున్నారంటే ఎంత దారుణమనేది మనం అర్థం చేసుకోవాలి. ప్రపంచం మొత్తం వ్యవసాయ ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకు చాలా దారుణంగా తయారయ్యే పరిస్థితికి వచ్చింది. కేంద్రంలో ఉండే ప్రభుత్వం ఏ మాత్రం బ్యాలెన్స్ చేయకుండా రైతులను నష్టపర్చే విధంగా ఒక్కొక్కసారి ఎగుమతులు, దిగుమతులు చేస్తున్నారు.

గత సంవత్సరం పత్తి క్వింటాలుకు రూ.8,500/- మార్కెట్లో ఉంటే ప్రస్తుతం కేవలం రూ.6,000/-, రూ.6,500/- క్వింటాలుకు వచ్చే పరిస్థితి వచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వం వారు ఎక్స్‌పోర్ట్స్‌ను బ్యాన్ చేశారు. బ్యాన్ చేసినందువల్ల రూ.3 వేలకు పడిపోయే పరిస్థితికొచ్చారు. ఇంటర్నేషల్ మార్కెట్లో ధర బాగున్నప్పుడు కొంత వరకైనా వారు ఎగుమతి చేసుకునుంటే చాలా వరకు లాభమొచ్చేది. ఈ అనుచితమైన నిర్ణయం వల్ల మొత్తం టెక్స్‌టైల్ మిల్స్ దెబ్బ తిన్నాయి. యార్న్, పత్తిని కూడా బ్యాన్ చేశారు. పత్తి ధర క్వింటాలు రూ.8 వేలు ఇంటర్నేషనల్ మార్కెట్లో ఉంటే మన దగ్గర రూ.3 వేలకు కూడా కొనే నాథుడు లేకుండా పోయాడు. మేం ఎన్నో సార్లు ధాన్యాన్ని ఎగుమతి చేయమని ముఖ్యమంత్రి గారిని కోరాం, సర్‌ప్లస్ ఉన్నదని కూడా వారికి చెప్పాం. మన రాష్ట్రంలో గాని, దేశంలో గాని సెవెన్ టైమ్స్ రిక్వైర్‌మెంట్ కంటే ఎక్కువ ధాన్యం ఉంటే ఎగుమతి చేయమంటే చేయకుండా పది లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు అమ్మేసుకున్న తర్వాత చేశారు. అది కూడా వెస్ట్ బెంగాల్ నుంచి ఒకరే ఆన్‌లైన్ ద్వారా తీసుకొని కాంట్రవర్సీ అయ్యి ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితి లేకుండా పోయింది. మొన్ననే ఇరవై లక్షల టన్నులు మళ్లీ ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితికొచ్చారు. అంతే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎగుమతులు, దిగుమతుల విషయంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రైతుకు వ్యతిరేకంగా ఎగుమతులు చేస్తున్నారు తప్ప వారికి న్యాయం చేద్దామని ఎప్పుడూ ఆలోచించలేదు.

ఈజిప్టులో వరి పంట హెక్టారుకు 9,431 కేజీల దిగుబడి వస్తున్నది. చైనాలో హెక్టారుకు 6074 కేజీలు వస్తే మన దగ్గర మాత్రం హెక్టారుకు 3,000 కేజీలు వస్తున్నదంటే సగానికి సగం తక్కువ. ఇంటర్నేషల్‌గా ప్రపంచం మొత్తం వరి గాని, గోధుమలు, వేరుశనగ వంటి పంటల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. చైనాలో హెక్టారుకు 3,604 వస్తే ఇండియాలో 930 కేజీలు క్వింటాలుకు వస్తున్నది. అయితే దీని మీద ప్రభుత్వాలు ఏ మాత్రం శ్రద్ధ పెట్టలేదు. మన దగ్గర ఉండే ఎక్స్‌టెన్షన్‌ను కూడా పూర్తిగా భ్రష్టు పట్టించారు.

తెలుగు దేశం పార్టీ హయాంలో చాలా స్పష్టంగా 'రైతు మిత్ర' పెట్టి 8,500 మంది క్వాలిఫైడ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను పెట్టి వాళ్లకు అటాచ్ చేసి ఉత్పాదకత శక్తి పెంచాలి, ఖర్చులు తగ్గించాలని సూచించాం. మీ ప్రభుత్వం మాత్రం ఎక్స్‌టెన్షన్ మీద కాన్సంట్రేట్ చేయకుండా రాజకీయ లబ్ది కోసం ఆదర్శ రైతుల పేరుతో కొందరిని నియమించారు. ఆదర్శ రైతులుగా ఎంపిక చేసిన వ్యక్తులు ఎవరంటే అసలు వ్యవసాయం తెలియని వ్యక్తులు, ఆటో డ్రైవర్లు, చిన్న చిన్న షాపులు పెట్టుకున్న వారు, లేదంటే కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలను ఆదర్శ రైతులుగా ఎంపిక చేసి మొత్తం ఎక్స్‌టెన్షన్ సిస్టమ్‌ను కుప్ప కూల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

ఇక రాష్ట్రంలో పంటల బీమా పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉన్నది. పంటల బీమాను ఎప్పుడైతే రైతులకు పంట నష్టం వస్తుందో అప్పుడు వారికి మళ్లీ పంట వేసుకోవడానికివ్వాలి కాని పది నెలలైనా బీమా అందడం లేదు. గత రబీ బీమా పరిహారం ఖరీఫ్‌లో విడుదల చేశారు. అసలు రైతులకిచ్చే బీమానే నామ మాత్రం.

ఉ.9.40

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం కూడా చాలా దారుణంగా ఇస్తున్నారు. మూడు, నాలుగు సంవత్సరాల వరకూ ఇవ్వడం లేదు. పెద్ద ఎత్తున ఇబ్బంది కలిగించారు. మార్కెటింగ్ లోపాలు చాలా ఉన్నాయి. మన దగ్గర గోడౌన్ ఫెసిలిటి సరిగ్గా లేదు. మేము పరిపాలనలో ఉన్నప్పుడు 20 లక్షల మెట్రిక్ టన్నులకు అదనంగా గోడౌన్ల ఫెసిలిటి క్రియేట్ చేసాము. ఈ రోజు ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో 31 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ల కెపాసిటి కల్పిస్తే, మనకు కల్పించింది 5 లక్షల మెట్రిక్ టన్నులకు. ఈ రోజు గోడౌన్ కెపాసిటి లేనందున ప్రొక్యూర్‌మెంట్ ఆగిపోయింది. గోడౌన్‌లలో స్థలం లేదు. పంటను ఎక్కడ పెట్టాలో తెలియడం లేదు. పరిస్థితి దారుణంగా ఉంది. ప్రొక్యూర్ చేయకుండా కాలయాపన చేస్తూ, మధ్యవర్తులు, వ్యాపారస్థులు ధనాన్ని దోచుకొనే పరిస్థితి ఉంది. ఈ మార్కెట్ కమిటీలలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. రైతులను పూర్తిగా దోచుకునే పరిస్థితికి వచ్చారు. దాని వల్ల పెద్ద ఇబ్బంది వచ్చింది. వరంగల్‌లో చూడడం జరిగింది. పత్తి ధర ఆటోమ్యాటిక్‌గా తగ్గింది. రైతులు గోడౌన్‌లను అటాక్ చేసే పరిస్థితి వచ్చింది. చాలా దారుణం, బాధాకరం. ఈ రోజు పెట్రోల్, డీజిల్ అన్నీ కూడా గ్లోబలైజేషన్. ఎరువుల పరిస్థితి దారుణంగా ఉంది. విత్తనాలను కూడా సరఫరా చేయని పరిస్థితి ఉంది. వ్యవసాయానికి కావలసినవి ఇచ్చే పరిస్థితిలో లేము. కానీ ధర మాత్రం నిర్ణయిస్తున్నాము. ఎప్పుడయితే వారికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం లేదో వారు పండించే పంట మీద ధర నిర్ణయించే అధికారం ఈ ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే, ఒక సూది తయారుచేసుకున్నా, ఏమి తయారుచేసుకున్నా కూడా వారు మాత్రం ధర నిర్ణయిస్తారు. లాభం, మార్కెట్ రేట్ నిర్ణయిస్తారు. దాని ప్రకారంగా మాత్రమే చేస్తారు కానీ, రైతు పండించిన పంటకు ధర నిర్ణయించలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారు. ఇది చాలా దారుణంగా ఉంది. రైతు పండించే పంట మాత్రమే కావాలని, వినియోగదారుల పేరుతో ధరలు తగ్గించే పరిస్థితికి వచ్చింది. ఇది చాలా బాధాకరమైన పరిస్థితి.

మరొక ప్రక్క ప్రకృతి వైపరీత్యాల వల్ల అనేక విపత్తులను మనం చవి చూసాము. అవి వచ్చినప్పుడు రూ.42,553 కోట్లు కేంద్రాన్ని అడిగారు. మనకు వచ్చింది రూ.2,012 కోట్లు. ఈ ప్రభుత్వం ఏ విధంగా

సమర్థించుకుంటుందో అని అడుగుతున్నాను. 2009వ సంవత్సరంలో ప్రధాన మంత్రి కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు వచ్చారు. రూ.1,000 కోట్లు మనకూ, కర్ణాటకకి అనౌన్స్ చేసారు. కర్ణాటకకి రూ.1,000 కోట్లు వచ్చాయి. మనకు మాత్రం రూ.685 కోట్లు మాత్రమే వచ్చాయి. కనీసం రాని డబ్బుల కోసం ప్రయత్నం చేయలేదు. అది కూడా అనౌన్స్ చేసిన డబ్బులే. అటువంటి నిస్సహాయ స్థితిలో ఉన్నారంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. మరొక ప్రక్క మొత్తం 32 మంది ఎంపిలు మన వారు అక్కడ ఉన్నారు. వారి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. ఎందుకు రాష్ట్రానికి రావలసిన నిధులు తెచ్చుకోలేదు? కరవుని ఎందుకు ఆదుకోలేదు? తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరువు వస్తే, 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తీసుకువచ్చి కరువు పనులు చేయించి పనికి ఆహారం పథకం ప్రవేశపెట్టి పేదలను, రైతులను ఆదుకోవడం జరిగింది. ఒక్కో ఇంటికి 3, 4 బస్తాల బియ్యాన్ని ఇచ్చే పరిస్థితి వచ్చింది. అప్పుడు తెలుగు దేశం పార్టీ అలా చేసింది. ఆ డబ్బులతో పొలాలకు రోడ్లు కూడా వేసారు. గ్రామాలలో అసెట్స్ క్రియేట్ అయ్యాయి. అనేక మార్పులు వచ్చాయి.

1996లో తూర్పు గోదావరి జిల్లాలో తుఫాను వస్తే, తెలుగు దేశం పార్టీ ఆ రోజు ఒత్తిడి తీసుకువచ్చి చివరకు కొబ్బరి చెట్లకు కూడా కాంపెన్‌సేషన్ ఇప్పిచ్చిన ఘనతను తీసుకువచ్చింది. ఇప్పుడు ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు? కేంద్రంలో, రాష్ట్రంలో వారే అధికారంలో ఉన్నారు. ఎందుకు గట్టిగా అడగడం లేదు. ఎందుకు రాష్ట్రానికి న్యాయం చేయడం లేదనేది చెప్పాలి. ఈ రోజు విద్యుత్ సంక్షోభం ఎక్కువగా ఉంది. విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా ఎందుకు విద్యుత్‌ని 9 గంటలు ఇవ్వలేకపోయారు. ఈ రోజు 7 గంటలు అని అన్నారు. 4,5 గంటలే ఇస్తున్నారు. అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియదు. రాత్రి అంతా రైతులు పంట దగ్గరే కాపలా ఉండే పరిస్థితి ఉంది. డిస్ట్రిబ్యూషన్ సరిగ్గా లేక షాక్ కొట్టే పరిస్థితి ఉంది. పాము కాట్లు తరచూ వింటున్నాము. ఇటువంటి దయనీయ దారుణ పరిస్థితి అక్కడ ఉంది.

ఆ రోజు విద్యుత్‌కి సంబంధించి నేను రిఫార్మ్స్ తెచ్చింది క్వాలిటి కరెంట్, సర్‌ప్లస్ కరెంట్ ఉండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని భారత దేశంలో విద్యుత్‌కి సంబంధించి మొట్టమొదట మన రాష్ట్రంలో రిఫార్మ్స్ తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. మేము అధికారం కోసం ప్రాకులాడడం లేదు. నేను ఎన్నికైన తరువాత పోలింగ్, కౌంటింగ్ రోజుకు మధ్యలో రూ.1,600 కోట్లను గ్రాంట్ రూపేణా బలవంతంగా తెప్పించాము. ఎక్కడా వసూలు చేయలేదు. ఆ రోజు ఉచిత కరెంటు 9 గంటలు ఇస్తామని మాయ మాటలు చెప్పి రైతులను దెబ్బ తీసారు. రెండు గంటలు ఆదా చేస్తే కనీసం రూ.1500 కోట్లు ఆదా చేసే పరిస్థితి ఉండింది. వారి బడ్జెట్‌లో ఎక్కడా అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా లేదు. ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌కి పెట్టలేదు. చివరకు వారు ఇవ్వవలసిన సబ్సిడీ కూడా ఇవ్వకుండా ఈ రోజు రూ.12,000 కోట్లు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు ఈ ప్రభుత్వం బకాయి పడింది. దీనికి సమాధానం ఏమిటి?

ఇంధన ఛార్జీల నిమిత్తం రేపో, ఎల్లుండో రూ.10,000 కోట్లు పేద వారి మీద భారం వేయబోతున్నారు. ఈ రోజు విద్యుత్ శాఖని మొత్తం అస్తవ్యస్తం చేసి 20 సంవత్సరాల వెనుకకు తీసుకువెళ్లారంటే, చాలా బాధగా ఉంది. వారు నిర్వహిస్తున్న తీరు చూస్తుంటే చాలా బాధగా ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు. రూ.25,000 ఖర్చు పెడితే తప్ప రైతుకి ట్రాన్స్‌ఫార్మర్స్ వచ్చే పరిస్థితి లేదు. ఆ రోజు 24 గంటలు ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కడ కాలిపోయినా రీప్లేస్‌మెంట్ చేసిన ఘనత మాదే. లో వోల్టేజ్ వచ్చింది. మిషన్లు కాలిపోతున్నాయి. ఒక

పంపుసెట్టుకు రూ.2,000 నుండి రూ.5,000 వరకూ ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. 5 లక్షల ఎకరాలలో రైతులు వేసిన పంట ఎండిపోయింది. ఇదంతా కరెంటు కోత వల్ల నష్టపోయిందంటే దానికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది.

అచ్చంపేటలో 2 ఎకరాలలో పంట ఎండిపోయిందని అంటే, రాష్ట్రం మొత్తానికి ఒక మెసేజ్‌ని ఇచ్చి, ఒక్క ఎకరం కూడా ఎండి పోయినా ఊరుకోమని అప్పుడు హామీ ఇచ్చాము. వారికి కరెంటు ఇచ్చాము. ఆ ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రజలే చెబుతారు. ఈ రోజు కరెంటు ఇవ్వకుంటే ఒక్క మాట కూడా ప్రజలకు ధైర్యం చెప్పకుండా 5 లక్షల ఎకరాలను ఎండబెట్టారంటే అంతకన్నా దారుణం మరొకటి లేదు. దేశంలో 1,50,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోరు. రాష్ట్రంలో ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండా రైతులు అప్పులపాలై 1,50,000 మంది చనిపోయారు. 16,000 మంది రైతులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండడం చాలా బాధ కలుగుతోంది. ప్రభుత్వానికి ఏ మాత్రం చలనం లేదు. రోజుకు 10 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. వారు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే సరైన పద్ధతి కాదు. మేము ఆదుకొంటామని చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదు. చాలా బాధగా ఉంది.

వారు 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చారు. అనంతపురంలో రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అంటే, భిక్షాటన చేసి డబ్బులు వసూలు చేసి వారి నాయకురాలు సోనియా గాంధితో ఆ డబ్బులను డిస్ట్రిబ్యూట్ చేయించారు. ఇప్పుడు మన రాష్ట్రంలో 16,000 మంది చనిపోయారు. ప్రధాన మంత్రిగారికి కనబడలేదా, వారి నాయకురాలు సోనియా గాంధికి ఇది కనబడదా అని ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను. ఇది ఏమి అధ్యక్షా? వారు రాజకీయం కోసం రాజకీయాలు చేస్తున్నారు. ఈ రోజు హిందు దిన పత్రికలో చూసినట్లయితే, 1995-2002 వరకూ 1,590 మంది, 2003-2010 వరకూ 2,301 మంది చనిపోయారని ఉంది.

ఉ. 9.50

హిందూ పేపర్‌లో వచ్చింది. సర్వేలు చాలా జరుగుతున్నాయి. రైతుల ఆత్మహత్యలు రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మొన్న కూడా వెళ్లి చూసి వచ్చి రిపోర్ట్స్ ఇచ్చారు. ఇది యదార్థం అని తెలియజేస్తున్నాను.

క్రాప్ హాలిడే రైతులకు ఎవరైనా ఇస్తారా? కడుపు మండి ఏమి చేయాలో దిక్కుతోచకుండా ఉన్నారు. గోదావరి డెల్టాలో నీరు ఉంది. నీటికి సమస్య లేదు. కాని, పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే నష్టం వస్తోంది. ఇప్పటికే రైతులు నష్టాల్లో, అప్పుల్లో ఉన్నాం. కాబట్టి, ఇంకా 'నష్టాన్ని భరించలేం, అదనంగా అప్పుల ఊబిలో చిక్కుకోలేం అని రైతులు అంటున్నారు. వ్యవసాయం మానేయడమే మంచిదనే పరిస్థితికి రాష్ట్ర రైతాంగం వస్తుంటే, ఈ ముఖ్యమంత్రి గారు కానీ, వ్యవసాయ శాఖ మంత్రి గానీ ఎప్పుడైనా రైతుల వద్దకు వెళ్లారా? కనీసం అధ్యయనమైనా చేశారా? అని అడుగుతున్నాను. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు భారతదేశంలో మొట్టమొదటి సారిగా క్రాప్ హాలిడే ఇస్తే, ఈ క్రాప్ హాలిడే ఎందుకిచ్చారో కూడా కనుక్కునే సమయం మీకు లేదంటే, ఏ విధంగా మీరు ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తారని అడుగుతున్నాను. ఇటువంటి ప్రభుత్వం ఉండడం రైతుల దౌర్భాగ్యం తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను.

జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చారు. మొత్తం డబ్బుల కోసం కక్కుర్తి పడ్డారు. ఆ రోజు ఐదేళ్లు, రెండేళ్లన్నారు. ఎన్నేళ్లు అయింది? 70వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇంత ఖర్చు చేసినా కనీసం 70 ఎకరాలో, 700 ఎకరాలో, 70 వేల ఎకరాలో మీరు అదనంగా ఆయకట్టు తీసుకువచ్చారా అని అడుగుతున్నాను. సి.ఎ.జి. వారు రిపోర్ట్ ఇచ్చారు. దీని ప్రకారం భారీ, మధ్యతరహా అన్ని ప్రాజెక్టుల కోసం రూ. 27140 కోట్లు పెట్టారు. ఒక్క సంవత్సరంలో ఎస్టిమేట్స్, ఓవర్‌హెడ్స్ పెరిగాయని చెప్పారు. మీరు ఇ.పి.సి. ఇచ్చారు. దీనితో కాంట్రాక్టర్‌కి రైట్ వచ్చింది. మీరు సంవత్సర సంవత్సరం డిలే చేస్తున్నారు. రెండేళ్లన్నారు, ఐదేళ్లన్నారు ఇప్పటికి 8 సంవత్సరాలైంది. ఏ ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. ఇవి పూర్తి అయ్యే పరిస్థితి లేదు. వారు మాత్రం కాస్ట్ ఎస్కలేషన్ అని చెప్పి, ఇష్టానుసారం చేస్తే, ఒక్క సంవత్సరంలోనే 27వేల127 కోట్లు రూపాయలకు పెరిగింది. రాబోయే సంవత్సరాల్లో మరింత పెరుగుతుంది. దీనికెవరు సమాధానం చెపుతారని అడుగుతున్నాను. ఆ రోజు మీరెందుకు ప్రయారిటైజేషన్ చేయలేకపోయారని అడుగుతున్నాను. ఆ రోజు మీరు పది ప్రాజెక్టుల్లో మూడు ప్రాజెక్టులు తీసుకొని రెండేళ్లలో పూర్తి చేసి, మళ్లీ కొన్ని ప్రాజెక్టులు తీసుకొని పూర్తి చేసి ఉంటే, రైతులకు న్యాయం జరిగేది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగేది కాదు. ఈ రోజు డబ్బు పెట్టినా ఫలితం రాకుండా పోయింది. దీని వల్ల కాంట్రాక్టర్స్‌కి లాభం చేకూర్చారే తప్ప మీకు ప్రాజక్టులపై ప్రేమ లేదు. అందుకే ఆ రోజు చేశారు. దాని ఫలితాన్ని ఈ రోజు రాష్ట్రం, రాష్ట్ర ప్రజానీకం అనుభవిస్తోందని మీకు తెలియజేస్తున్నాను.

మేము 'నీరు-మీరు' కార్యక్రమం పెట్టి వాటర్ కన్జర్వేషన్ కోసం ప్రయత్నిస్తే, ఆ రోజు మీరు అవహేళన చేశారు. వాటర్ కన్జర్వేషన్‌పై, వాటర్ మేనేజ్‌మెంట్ విషయమై గుజరాత్ తదితర రాష్ట్రాలు కాన్‌సన్‌ట్రేట్ చేశారు. వీరి థియరీ ఎట్లా ఉందంటే, ఇక్కడ వర్షం పడితే, ఎక్కడో 700 కి.మీ. దూరం నీటిని తీసుకువెళ్లి, మళ్లీ అక్కడ లిఫ్టు పెట్టి మళ్లీ ఇక్కడకు తీసుకువస్తామని అంటున్నారు. ఆ రోజు మేము హోలిస్టిక్ అప్రోచ్ తీసుకోవాలని చెప్పాం. వాటర్ కన్జర్వేషన్‌పై శ్రద్ధ పెట్టాలని. పవర్ లేకపోతే రామెటీరియల్ ఉండదు. ఒక స్టేజీ దాటిన తరువాత ఎనర్జీ సేవ్ చేసుకోవాలని చెపితే వీరు ఎక్కడా పట్టించుకోలేదు. ఆ రోజు మేము తయారు చేసిన వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్‌ని వీరు కాపాడలేదు. మెయింటేన్ కూడా చేయలేదు.

డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ విషయాలకు వస్తే, మేము రెండు వేల కోట్ల రూపాయలను 'నాబార్డు' దగ్గర డబ్బు ఇప్పించి, ఏడున్నర లక్షల హెక్టార్స్‌కి డ్రిప్ ద్వారా నీరిద్దామంటే దాన్ని కూడా వీరు నీరుకార్చారు. ఆనాడు నేను జాతీయ స్థాయిలో ఒక రిపోర్టు ఇచ్చాను. ఆ రిపోర్టు అమలై ఉంటే, 90% సబ్సిడీ ఇవ్వాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని పెట్టాం. అది కూడా లేకుండా పోయింది. ఈ రోజు వ్యవసాయ రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడా లేదు. ఇరిగేషన్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. గోడౌన్స్, కోల్డ్ స్టోరేజీ, ప్రాసెసింగ్ వంటివి లేవు. వీటి వల్ల కూడా రాష్ట్రంలో చాలా భయంకరమైన పరిస్థితులు వచ్చాయి. దీనికి అదనంగా నేడు 'ఎఫ్.డి.ఐ.' తోడౌతోంది.

(అంతరాయం)

Sir, I am not yielding.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోడౌన్స్, కోల్డ్ స్టోరేజీలు కట్టించి ఉంటే వాటిని మేమేమైనా కొట్టేశామా అని అడుగుతున్నాను. 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన ఒక్క పనీ చేయకుండా ఈ రోజు ఎక్కడా లేదని మాట్లాడితే ఎట్లా? ఇప్పుడు We

are having a holistic approach 25లక్షలు ఎకరాలని... నిన్న మీరు సభలో ఉండి ఉంటే గోడౌన్స్‌కి ఎంత ఖర్చు పెడుతున్నామో తెలిసేది.

(అంతరాయం)

శ్రీఎన్. చంద్రబాబునాయుడు : ముఖ్యమంత్రి గారు ఒక సంవత్సర కాలం పూర్తి చేసినా, సబ్జక్ట్ స్టడీ చేసినట్లు లేదు. 30 లక్షల మెట్రిక్ టన్నులకు సరిపడ గోడౌన్స్ ఉంటే, 20 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ ఫెసిలిటీని క్రియేట్ చెసింది తెలుగుదేశం పార్టీ ఎన్. డి.ఏ. ప్రభుత్వంలో. ఆ రోజు దేశంలో ఏదైనా కార్యక్రమం భారతదేశంలో చేపడితే మొట్ట మొదటగా మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చేవారు. 35 లక్షల మెట్రిక్ టన్నులు పంజాబ్ రాష్ట్రానికి, తమిళనాడుకి, యు.పి. కేరళకు ఇచ్చారు. మనకు 5 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ స్పేస్ తీసుకు వచ్చిన ఈ ముఖ్యమంత్రి గారి నాయకత్వాన్ని ఏమనాలి. ఆయన గొప్పగా చెప్పుకొంటున్నాడు. నేను ఎప్పటికప్పుడు పనులు చేయమని చెపుతున్నాను. నేనే అధికారంలో ఉండి ఉంటే 35 లక్షల మెట్రిక్ టన్నులు ఇవ్వకపోతే ఆ ప్రభుత్వమే అధికారంలో ఉండేది కాదు. ఆ విధంగా మేం ఫైట్ చేసే వారం. మీది వెన్నెముక లేని ప్రభుత్వం. మీరేమీ చేయలేరు. మీరు ఇక్కడ మాట్లాడతారే గానీ, ఢిల్లీలో మాట్లాడలేరు. మాట్లాడే ధైర్యం మీకు లేదు. పదవుల కోసం ప్రాకులాట తప్ప ప్రజల కోసం ఆలోచించే సమయం లేదు. మీరు ఆ పని కూడా చేయలేరు.

'స్వామినాథన్ కమిటీ' రిపోర్టు ఇచ్చారు. పెరిగిన వ్యవసాయ ఖర్చులన్నీ క్యాలుక్లేట్ చేసుకొని 50% లాభాన్ని ఇవ్వమని, అలా ఇచ్చినప్పుడే వ్యవసాయం సర్వైవ్ అవుతుందని, అప్పుడే ఆహార భద్రతకు ముప్పు ఉండదని చాలా స్పష్టంగా ఆ రిపోర్టులో చెప్పారు. దీన్ని కేంద్ర ప్రభుత్వమే వేసిన కమిటి అయినా ఆ సిఫార్సులను ఎందుకు అమలు చేయలేదని అడుగుతున్నాను. కేంద్రం సమాధానం చెప్పాలని కోరుతున్నాను. 10వేల రూపాయలు ఎకరానికి ఇవ్వమని రికమండ్ చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రం నాలుగు వేలు, అదనంగా మరో రెండువేల రూపాయలు ఇస్తామని అంటున్నారు. తమిళనాడులో పదివేలు ఇస్తున్నారు. కేంద్రం 'హుదా కమిటీ' ని మీ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వేశారు. ఆ కమిటీ రిపోర్టుని ఎందుకు ఆమోదించరని అడుగుతున్నాను. కరవు, వరదలు వచ్చినప్పుడు, వరి, వేరుశనగ వంటి పంటలు దెబ్బతింటే ఎకరానికి పది వేల చొప్పున ఇవ్వాలని స్పష్టంగా చెపుతున్నాను. అదే విధంగా, ప్రత్తి, పొగాకు, చెరకు వంటి పంటలకు ఎకరాకు 25వేల రూపాయలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. మేఘమథనం విషయానికి వస్తే, వర్షాలు ఆ రోజు బ్రహ్మాండంగా కురిసినప్పుడు, రూ.140 కోట్లు వర్షాల నిమిత్తం ఖర్చు చేశారు. ఇదే సభలో జరిగిన చర్చల రికార్డ్స్ చూసుకొంటే, మేఘమథనం ప్రపంచంలో ఎక్కడా సక్సెస్ కాలేదని, మీరు అధ్యయనం చేయండని, తొందరపాటు చర్య మంచిది కాదని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ రోజు నా కేమీ తెలియదని, వారికన్నీ తెలుసని చెప్పారు. ఏ ఉద్దేశ్యంతో వారు చేశారో అది వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. రూ.140 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. మీకు ధైర్యం ఉంటే ఇప్పుడు కురిపించండి. ప్రూవ్ చేయండి. వర్షాలు పడినప్పుడు, మేఘమథనం ద్వారా వర్షాలు కురిశాయని చెప్పుకోవడం మంచిది కాదు.

ఉ.10.00

ఈ రోజు ల్యాండు రికార్డులను గురించి యిదే హౌస్‌లో డిస్కషన్‌కు వచ్చింది. నేను ఆ రోజే చెప్పాను మీరు అనుకున్నంత ఆషామాషీగా లేవు. ల్యాండు రికార్డ్స్‌లో చాలా సమస్యలున్నాయి. ఒక సారి ఈ విషయం ఆలోచించమని చెప్పాను. తెలంగాణా ఒకటిగా వుంది. ఆంధ్ర ఒకటిగా వున్నాయి. ఈ విషయాన్ని గూర్చి ఆలోచించమని చెప్పాను. అప్పుడు వారు కాదు కాదు అని రూ. 2,500 కోట్లతో ల్యాండ్ రికార్డ్స్ అప్‌గ్రేడేషన్ చేస్తామని వచ్చారు. ఏమైందో వారే చెప్పాలి. రైతుల పేరుతో యిలాంటివి చాలా జరిగాయి అధ్యక్షా.

ఇదే హౌస్‌లో ఆ నాడు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పోలవరం ప్రాజెక్టు 5 సంవత్సరాలలో పూర్తి చేస్తానంటే, నేను ఆ నాడే ఛాలెంజ్ చేశాను. 5 ఏళ్లలో మీరు గనుక ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తే యిదే హౌస్‌లో నేను సన్మా నం చేస్తానని చెప్పాను. ఆ విషయాన్ని మరొకసారి గుర్తు చేస్తున్నాను. అవగాహన లేకుండా , ఆలోచన లేకుండా స్వార్థంతో, డబ్బుల కోసం, ముడుపుల కోసం మీరు మాట్లాడితే నేనేం చెప్ప లేను అధ్య క్షా. అది ఆ రోజు జరిగింది. కాల్వలు త్రవ్వారు. ప్రాజెక్టులు కట్టలేదు. ప్రక్కనే వున్న పుష్కర్ గానీ, తాడిపూడి ప్రాజెక్ట్స్ రెండు లిఫ్ట్ ఇరిగేషన్స్ పెడితే వాటిని 18 నెలల్లో పూర్తి చేయవలసిన లిఫ్ట్ ఇరిగేషన్‌ను యిప్పటికి కూడా పూర్తి చేయలేదు. ఒకటి గుర్తు పెట్టుకోండి తెలుగు దేశం పార్టీ హయాంలో రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టి 12 లక్షల ఎకరాల భుమిలో అదనపు ఆయకట్‌ను గాని, అదే విధంగా కొత్త ఆయకట్ అయితే సుమారు 18 లక్షల ఎకరాలను తెచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీది అధ్యక్షా. ఇలాంటివి మేం చాలా చేశాం అధ్యక్షా.

అందుకని నేను ఈ రోజు అడుగుతున్నది రైతు సమస్యలు, కష్టాలు జాతీయ ఎజెండా కావాలి. దానిని తయారు చేయాలి. రైతుల కష్టాలు తీరాలి. వ్యవసాయం లాభసాటిగా తయారు కావాలి. స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఆమోదించాలి. దాని ప్రకారం పెరిగిన ఖర్చులన్నీ భరించుకుని 50 శాతం ఆదాయం రావాలి. అదే విధంగా ఏ రైతూ కూడా ఇన్వెస్ట్‌మెంట్ చేసి, ఖర్చులు పెట్టి దివాలా తీయడానికి, అప్పులపాలు కావడానికి వీలు లేదు. అందుకనే నేను మనవి చేస్తున్నాను, రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగు దేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ యిస్తాం. అది వాన వచ్చినా, వరద వచ్చి నా , కరువు వచ్చినా అతను పెట్టిన పెట్టుబడికి గ్యారంటీ యిస్తాం అధ్యక్షా. అతనికి తిరిగి ఆ డబ్బును యివ్వడం జరుగుతుందనే గ్యారంటీ ప్రభుత్వం తీసుకుంటుంది అధ్యక్షా. అదేమాదిరిగా వ్యవసాయం లాభసాటిగా తయారయ్యే వరకూ ఈ పోరాటం ఆగదు అధ్యక్షా. వదిలిపెట్టే సమస్య లేదు అధ్యక్షా. తెలుగు దేశం పార్టీ రైతుల సమస్యను ఒక జాతీయ సమస్యగా తయారు చేశాం. ఇంకా చేయాల్సింది చాలా వుంది. ఈ ప్రభుత్వం యిప్పటికి అయినా కళ్లు తెరవాలి. కరువు రైతును ఆదుకోవాలి. ఎందుకు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టామో నేను డీటెయిల్డుగా చెబుతాను.

ఇక ధరలకు సంబంధించి అధ్యక్షా. ఈ రోజు మీరు చూస్తే ఎంత దారుణంగా ధరలు పెరిగాయి అధ్యక్షా. 2004 సంవత్సరం ఎన్నికల మ్యానిఫెస్టోలో అధ్యక్షా, తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కూడా ధరలు తగ్గిస్తామని చెప్పారు. రూ. 100 గ్యాస్ సిలిండరు ధర తగ్గిస్తామని హామీ యిచ్చారు. 2009 ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా ఆహార భద్రతకు చట్టం తెస్తామని, కిలో రెండు రూపాయలకు గోధుమలు యిస్తామని, మూడు రూపాయలకు బియ్యం యిస్తామని చెప్పారు. ఏదీ కూడా అమలు జరిగే పరిస్థితి లేదు.

ఈ రోజు ఇన్‌ఫ్లేషన్ చూస్తే 11 శాతం వుండేది 20 శాతానికి పెరిగే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడిగితే , వారు నా దగ్గర అల్లా ఉద్దీన్ అద్భుత దీపం లేదు. ధరలు తగ్గించే సమస్య లేదని, చేతులెత్తేసే పరిస్థితికి వచ్చేశారు. కేంద్రం అంటే ఎంత నిర్లక్ష్యం అంటే గ్రామాలలో నూటికి రూ. 26 వస్తే, పట్టణాలలో రూ. 32 వస్తే దానిని ఎబవ్ పావర్టీ లైన్‌కు తీసుకు వస్తామని పెద్ద స్టేట్‌మెంట్ యిచ్చే పరిస్థితికి వచ్చారు అధ్యక్షా.

మళ్లీ దేశమంతా కూడా అవసరం వస్తే యిక్కడ కరెంటు తీసుకునే పరిస్థితి వస్తుంది అధ్యక్షా. మనిషికి రూ. 26, రూ 32 దేనికి సరిపోతాయి? కనీసం ఒక పావు కేజీ పాలు వచ్చే పరిస్థితి లేదు. పావు కేజీ వంట నూనె వచ్చే పరిస్థితి లేదు. ఇది కాకుండా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడచిన మూడు సంవత్సరాలకు ప్రజలు ధరలు పెరిగిన దానికి రూ. 5 లక్షల 80 వేల కోట్లను అదనంగా ఖర్చు పెట్టారు. ఇది మన దేశం మొత్తంలో ఒక వ్యక్తి కనీస అవసరాలకు నెలకు రూ. 1034 ఖర్చు పెట్టుకోవాల్సి వస్తే, మన రాష్ట్రంలో రూ. 1234 ఖర్చు చేసుకునే పరిస్థితి వుంది. అంటే మన రాష్ట్రంలో నెలకు ఒక వ్యక్తి రూ. 1234 ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఈ రోజు టాక్స్‌లు అన్నీ పెరిగిపోయాయి. ఈ రోజు మనం మొత్తం భారత దేశంతో పోలిస్తే, మన రాష్ట్రంలో వినియోగదారులు నెలకు ఈ రోజు రూ. 200 అంటే 10 శాతం అదనంగా ఖర్చు పెడ్తున్నారు. దీనికి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎందుకు ఎక్కువగా ఖర్చు పెడుతున్నారో సమాధానర చెప్పవలసిన అవసరం వుంది. ఈ రోజు నిత్యావసర ధరలను నియంత్రించడంలో రాష్ట్రంలో ఫెయిల్ అయ్యారు, కేంద్రంలో ఫెయిల్ అయ్యారు. మన రాష్ట్రంలో అదనంగా టాక్స్ వేశారు. దీని మూలంగా మనపై అదనంగా భారం పడే పరిస్థితి వచ్చింది అధ్యక్షా.

ఈ రోజు మనం చూసినట్లైతే 2004 సంవత్సరంలో కిలో కంది పప్పు వెల రూ. 20 వుంటే అది యిప్పుడు రూ. 70 అయింది. పెసర పప్పు రూ. 22 వుంటే, యిప్పుడు రూ. 80 అయింది. చక్కెర రూ. 15 వుండేది. ఇప్పుడు రూ. 35 అయింది. వేరు శెనగ నూనె రూ. 48 వుంటే, యిప్పుడు రూ. 100 అయింది. మీరు స్థిరీకరణ ఫండ్ పెడతామని చెప్పారు. అది ఏమైందని అడుగుతున్నాను. తెలుగు దేశం పార్టీ హయాంలో ప్రైస్ ఫ్లక్చ్యుయేషన్ ఫండ్ పెట్టి ఎడ్వాన్స్‌గా రేట్స్‌ని అన్నిటినీ ఎనలైజ్ చేసుకుని అవన్నీ కూడా ఎప్పుడు రేటు పెరిగితే అప్పుడు రిలీజ్ చేశాం. అలాగే మేం రైతు బజారులను పెట్టాం. వాటన్నిటినీ మీరు నిర్వీర్యం చేశారు. దళారులకు అప్పచెప్పారు. మళ్లీ రైతు ఎప్పుడూ రైతు బజారుకు రైతు వెళ్లే అవకాశం లేకుండా చేశారు. మళ్లీ యిప్పుడు మాట్లాడుతున్నారు. మేం దానిని ఆలోచిస్తామనే పరిస్థితికి వచ్చారు.

నిన్న మొన్న మంత్రి గారు మాట్లాడుతూ, చింతపండు ఎవరు తింటారు? మిరప కాయలు ఎవరు తింటారు? పప్పు ఎందుకు తింటారనే పరిస్థితికి మీరు వచ్చారు. మీ చాతగానితనంతో మీరు ధరలు నియంత్రణ చేయలేని స్థితికి వచ్చారు. మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి అధ్యక్షా. ఉల్లిపాయలు ధరలు పెరిగితే మూడు సంవత్సరాలు ఓడిపోయే పరిస్థితికి వచ్చింది. దేశంలో ఏ మాత్రం మీరు ఈ రోజు ధరలను నియంత్రణ చేయలేక పోయారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి గారు కూడా ఏ మాత్రం ధరలను నియంత్రణ చేయలేకపోయారు. ఎక్కడకు పోయినా నిరశన వచ్చింది. వారు మహబూబ్ నగర్ వెళ్లారు అధ్యక్షా. అక్కడ ఆడవాళ్లు లేచి ''ధరలన్నీ పెరిగిపోయాయి, మీరు యిచ్చేది కె.జి. బియ్యం, నెలకు 4 కె.జి.ల బియ్యం యిస్తున్నారు. ఒక వ్యక్తికి 4 కె.జి. లకు 4 రూపాయలు వస్తున్నాయి. మా ఊరిలో 4 రూపాయలకు ఒక టీ రాదు. టీ తాగాలంటే 5 రూపాయలవుతుంది. నెలకు ఒక టీ త్రాగే అవకాశం కూడా లేదు

అన్నారు. 4 రూపాయలకు కె.జి. బియ్యం యివ్వడం కాదు, మిగిలిన నిత్యావసర వస్తువుల సంగతి ఏం చేశారు '' అని నిలదీశారు అధ్యక్షా. అప్పుడు ముఖ్యమంత్రి గారు కోపం వచ్చి, కోపపడుతూ, రేషన్ కార్డు తిరిగి యిచ్చే యండి అని..........

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

వాళ్లకు అవకాశం వుంది అధ్యక్షా, వాళ్లను చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు. నేను చెప్పేది మీరే మీటింగు పెట్టి, మీరే బస్సులు, లారీలూ పెట్టి మీరే మొబిలైజ్ చేసుకుని ఆ మీటింగు తీసుకుని వస్తే, వాళ్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, ధరలను తగ్గించే శక్తి మీకు లేక వాళ్లను కన్విన్స్ చేయలేక మీకు ఇష్టం లేకపోతే కార్డులు తిరిగి యిచ్చేయమనడం యిదెక్కడి న్యాయం అధ్యక్షా? (అంతరాయం) ఈ బెదిరింపులు ఏమిటి అధ్యక్షా? నేను ఈల్డు కావడం లేదు. మీరు ప్రతాపం చూపించాల్సింది పేదల మీద కాదు అధ్యక్షా. బ్లాక్ మార్కెట్ చేసే వారిపైన. మీ అసమర్థతపై మీ ప్రతాపం చూపించుకోవాలి తప్ప, పేద వాళ్లపై కాదు. మీరు ఏమీ చేయలేక పేదవారడిగినందుకు వారిపై కోపపడుతూ, వారిని కార్డులు తిరిగి యిచ్చేయమని దబాయించే పరిస్థితి అన్యాయం అధ్యక్షా. ఇది నేను చెప్పేది కాదు అధ్యక్షా. నిన్న మీరు యిచ్చిన ఆన్సర్‌లో చాలా స్పష్టంగా ఏమేం జరిగాయో అవన్నీ యిస్తూ........

ఉ.10.10

మీరు ఇచ్చిన ఆన్సర్‌లో కూడా చాలా స్పష్టంగా ఏమేమి పెరిగాయో అవన్నీ ఇచ్చారు. చింతపండు కేజీ రూ.99.26ల నుంచి రూ.100లుంది. కానీ మీరిచ్చిన లెక్కలు కరెక్టు కాదు. అక్కడ రూ.120 నుంచి రూ.130లుంది, కొన్ని చోట్ల రూ.150లుంది. మిరపకాయలు రూ.98లు... మీరిచ్చిన రేట్లే ఇవి. మా రేట్లు కావు. నిన్న మీరిచ్చిన సమాధానంలో, సివిల్ సప్లైస్ విషయం చర్చకు వస్తుందని, నిత్యావసర వస్తువుల పైన చర్చ వస్తుందని చెప్పి మీరిచ్చిన లెక్కలే ఇవి. దీని ప్రకారం ఎంత పెరిగిందో చాలా స్పష్టంగా అర్థమవుతోంది. నేను అందుకే అనేక సందర్భాలలో అడిగాను. మీరు ధరలు తగ్గిస్తామన్నారు గానీ ధరలు తగ్గించలేకపోయారు. ఈ రోజు మీరు ధరలు తగ్గించలేక పేదవాళ్ల మీద కోప్పడే పరిస్థితికి వచ్చారు. ఇది మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. అదే విధంగా వాళ్లు యఫ్‌డిఐ కి అనుమతినిచ్చారు. యఫ్‌డిఐకి అనుమతి నివ్వడమంటే వాల్‌మార్ట్, సిస్కో కు తాకట్టుబెడుతున్నారు భారతదేశ మొత్తం వ్యాపారాన్ని. మేము ఆ విషయమే చెప్పాం. ఒకప్పుడు బ్రిటిష్ వాళ్లు వచ్చి మొత్తం దోచుకెళ్లారు. ఈసారి వాల్‌మార్టోనో, సిస్కోనో వస్తే మంచిది కాదని మేమందరమూ అపోజ్ చేశాం . కేంద్ర ప్రభుత్వంలో వారికి సహకరించే పార్టీలు కూడా అపోజ్ చేస్తే కడకు కేంద్ర ప్రభుత్వం తోక జాడించే పరిస్థితికి వచ్చింది. విత్‌డ్రా చేసుకునే పరిస్థితికి వచ్చారు. యఫ్‌డిఐ ను అనుమతిస్తే ఐదు కోట్ల కిరాణా షాపులు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వస్తుంది, అంటే 20కోట్ల జనాభా ఉపాధి లేకుండా దెబ్బతినే పరిస్థితి వస్తుంది. రైతులకు కూడా ఇబ్బంది వస్తుంది. ఆ విషయమే మేము చెప్పాం . దాన్ని ఈ రోజు విత్‌డ్రా చేసుకునే పరిస్థితికి వచ్చారు.

(అంతరాయం)

(అధికార పక్ష సభ్యునుద్దేశించి) నువ్వు కూడా పెట్టుకోవయ్యా కావాలంటే, ఎవరొద్దన్నారు. నువ్వా పెట్టుకో. అందుకే వాల్‌మార్ట్‌కు ఇవ్వొద్దని అంటున్నాం . మొత్తం ఒకసారి దేశమంతా వాళ్లు షాపులు పెడితే

ఏమవుతుందో గుర్తు పెట్టుకోమని చెబుతున్నాం . నువ్వు మాట్లాడినప్పుడు అన్నీ చెప్పు. ముందు ప్రజలను అర్థం చేసుకోనీయండి.

MR. SPEAKER: Please, show some restraint. My appeal to all members is that please, show some restraint. Let the debate happen in a meaningful manner. దయచేసి సహకరించండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడుః ఒక ప్రక్క ధరలు పెరిగిపోయాయి. ఇంకొక ప్రక్క taxation బాదుడు. పన్నులు విపరీతంగా వేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకసారి చూస్తే , తెలుగుదేశం ప్రభుత్వం చే పట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఆదాయం పెరిగింది, వీళ్లు చేసిందేమీ లేదు. ఈ రోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చినా, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చినా లేక అభివృద్ధి జరిగినా, అది తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందే తప్ప వీళ్ల హయాంలో ఏమీ జరగలేదు. అది వాస్తవం . కానీ ఇష్టానుసారంగా ట్యాక్సేషన్ పెంచేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చూస్తే మొత్తం కలిసి 1996-97 నుంచి 2003-04 కి 119శాతం పెరిగింది. 2003-04 నుంచి 2011 కి 290 శాతం పెరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో వంద శాతం ట్యాక్సులు పెరిగితే వీళ్ల హయాంలో 300 శాతం ట్యాక్సులు పెరిగాయి. ఫైనాన్స్ మినిష్టర్ గారు ఇక్కడే వున్నారు. ఎక్కడెక్కడ ట్యాక్సులు వేశారో చూపిస్తాం . కమోడిటీ పై 306 శాతం పెరిగింది. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ ఐదో ర్యాంకులో వుంది. అభివృద్ధిలో మాత్రం 12వ ర్యాంకులో వుంది. మానవ వనరుల అభివృ ద్ధిలో పదో ర్యాంకులో వుంది, అవినీతిలో మాత్రం భారతదేశంలోనే మొదటి ర్యాంకులో వుంది. ఆకలిలో కూడా భారతదేశంలోనే మనం మొదటి స్థానంలో ఉన్నాం . ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన తర్వాత మొన్ననే రూ.10వేల కోట్ల ట్యాక్సులు వేశారు. విద్యుత్ ఛార్జీలు వెయ్యి కోట్లు పెంచారు. ఆర్టీసి రేట్లు రూ.800 కోట్లు పెంచారు. వ్యాట్ ను నాలుగు శాతం నుంచి ఐదు శాతం చేసి రూ.1200 కోట్లు పెంచారు. లైఫ్ ట్యాక్స్‌ను 12శాతం నుంచి 14.5శాతానికి పెంచి దాన్ని కూడా రూ.1200కోట్లు పెంచారు. ల్యాండ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు వెయ్యి కోట్లు పెంచారు. త్రాగునీటి ఛార్జీలు రూ.250కోట్లు పెంచారు. క్లాత్ పై వ్యాట్ వేశారు. భారతదేశంలో ఎక్కడా కూడా వ్యాట్ వేయలేదు క్లాత్ మీద. ఇక్కడ ఐదు శాతం వేశారు. తమిళనాడులో వేసి తర్వాత విత్‌డ్రా చేసుకున్నారు, వేరే రాష్ట్రాలలో విత్‌డ్రా చేసుకున్నారు. ఈ ప్రభుత్వానికి మాత్రం ట్యాక్సులు కావాలి. వస్తువులపై వ్యాట్ వేసి రూ.600కోట్లు అదనంగా వసూలు చేసే పరిస్థితికి వచ్చారు. అందరమూ కూడా అపోజ్ చేశాం . మేము ఒకటే చెబుతన్నాం, దీని వల్ల వ్యాపారస్తులు దెబ్బతింటారు, పక్క రాష్ట్రాలలో ఈ ట్యాక్స్ లేనందు వల్ల diversion of trade ఉంటుంది, మీరు ఆలోచించండని కోరితే, ఏమాత్రం ఆలోచించకుండా ఈ ముఖ్యమంత్రి గారు నిర్దాక్షిణ్యంగా ముందుకు పోయే పరిస్థితి ఉంది. ఏ పన్ను వేసినా దాన్ని వ్యాపారస్తులు bear చేయరు, ఆ పన్నును అల్టిమేట్‌గా కట్టేది వినియోగదారుడు, పేద ప్రజలు కడతారు. కోటీశ్వరులకు బాధ లేదు. పేద వాళ్లకే ఈ సమస్య. వీటన్నింటి మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు ఇంకా పెరుగుతాయే తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, అప్పులు కూడా విపరీతంగా పెంచేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 2003-04 నాటికి రూ.58వేల కోట్ల అప్పుంది. అంతకు ముందు చూస్తే, 1994లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వరకు రూ.18వేల కోట్లుంది. మొత్తం రూ.42వేల కోట్ల అప్పులు తీసుకుంటే సంవత్సరానికి రూ.4.5వేల కోట్ల అప్పు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.82వేల కోట్లు తీసుకొస్తే - కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా సగటున

చేస్తున్న అప్పు రూ.12వేల కోట్లు. ఆరోజు రూ.4500కోట్లుంటే దాన్ని ఈ రోజు రూ.12000కోట్లకు పెంచేశారు. ఈ రోజు మొత్తం ఒక లక్షా నలభై ఒక్క వేల కోట్ల రూపాయల అప్పు అయ్యే పరిస్థితి వచ్చింది. పర్ కేపిటా ట్యాక్స్‌కు సంబంధించి దేశంలోనే మనం హైయస్ట్. పర్ కేపిటా డెట్ లో కూడా దేశంలో మనమే హైయస్ట్, దీనికి ఏమి సమాధానం చెబుతారు మీరు? ఒక పక్క ట్యాక్సులు వేశారు, మరొక పక్క అప్పులు తెచ్చారు, ఏదైనా అభివృద్ధి చేశారంటే ఎక్కడా అభివృద్ధి జరగలేదు.

అధ్యక్షా, ఈ రోజు ఫీజు రియింబర్స్‌మెంటు విషయం చూస్తే చాలా బాధాకరంగా వుంది. రూ.3600 కోట్లు కావాల్సివుంటే ఈ రోజు బడ్జెటులో రూ.2700 కోట్లు పెట్టారు. ఫీజుల రియింబర్స్‌మెంటు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెట్టడం చాలా దారుణం . వెల్ఫేర్ స్కాలర్‌షిప్పులు ఇవ్వడం లేదు. హాస్టల్స్‌లో సరైన మేనేజ్‌మెంటు లేదు. చాలా వరకు పేద పిల్లలు చదువుకునే దగ్గర ఫీజు రియింబర్స్‌మెంటు లేకుండా, స్కాలర్‌షిప్పులు లేకుండా , సరైన హాస్టల్ మేనేజ్‌మెంటు లేకుండా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి కల్పిస్తున్నారు, ఇది చాలా బాధాకరంగా వుంది. ఇదే గాకుండా ఈ రోజు రాష్ట్రంలో చేతి వృత్తులు, కుల వృత్తులు, చేనేత కార్మికులు బాగా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. చేనేత కార్మికులకు పని లేదు . రూ.320 కోట్లు పాలసీ పెట్టి ఇస్తామన్నారు, కాని ఇచ్చింది రూ.110కోట్లు మాత్రమే. ఈ రోజు 50 శాతం మంది ఆ వృత్తిని మానేశారు. చేనేత కార్మికుల పరిస్థితి భయంకరంగా ఉంటుంది, వారికి ఆపని తప్ప వేరే పని తెలియదు. చాలా ఇబ్బందులున్నాయి. ఈ ప్రభుత్వ విధానాల వల్ల, ప్రపంచీకరణ వల్ల, మీరు వాళ్లను ఆదుకోనందు వల్ల వాళ్లు పూర్తిగా దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొక పక్క ఆకలి చావులకు గురవుతున్నారు. ఇది ఒక భయంకరమైన పరిస్థితి. చేనేత కార్మికులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పవర్‌లూమ్స్ కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. తడ నుంచి ఇచ్చాపురం వరకు పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోయి సముద్రంలో చేపలు లేక మత్స్యకారులు వేటకు పోయే పని లేకుండా వుంది, ప్రభుత్వం వాళ్లను ఏమాత్రం కన్సిడర్ చేయకుండా వాళ్లను ఇబ్బంది పెట్టే పరిస్థితికి వచ్చింది. గొర్రెల కాపరుల విషయానికి వస్తే – గొర్రెలకు ఇన్సూరెన్స్ లేకుండా, వాళ్లకు అవసరమైన వెటర్నరీ డాక్టర్లను పంపక పోవడంతో గొర్రెలు పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. దీనికి కరువు కూడా యాడ్ అయింది. ప్రభుత్వ విధానాల వల్ల కల్లు గీత కార్మికుల షాపులు మూతపడ్డాయి, కావాలని వారి మీద కక్ష కట్టినట్లు చేశారు. దాని వల్ల కల్లు గీత కార్మికులు దెబ్బ తినే పరిస్థితికి వచ్చారు. చేతి వృత్తుల వారికి, కుల వృత్తుల వారికి ఆస్తులు లేవు, భూములు లేవు. వాళ్లు తమ చేతివృత్తుల పైనే ఆధారపడతారు. ప్రపంచీకరణలో వాళ్లకు చాలా ఇబ్బందులు వచ్చాయి. ఈ ఇబ్బందుల వల్ల వాళ్లు అదనంగా దెబ్బతిన్నారు. నిన్న మీరు ఒక ఆన్సర్ ఇచ్చారు. గడచిన నాలుగు సంవత్సరాలలో ఫెడరేషన్లకు ఇచ్చిన నిధుల లెక్క చెప్పారు. ఉప్పర కమ్యూనిటీకి రూ.6.25లక్షలు, వాల్మీకి బోయ సహకార సమాఖ్యకు రూ.6.25లక్షలు, కృష్ణ బలిజ సహకార సమాఖ్యకు రూ.6.25లక్షలు, భట్రాజుల సహకార సమాఖ్యకు రూ.6.25లక్షలు – మొత్తం కలిపి నాలుగు సంవత్సరాలలో ఖర్చు చేసింది రూ.13.22 కోట్లు మాత్రమే.

ఉ.10 .20

అంటే ఏమి చెప్పాలి అధ్యక్షా? ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల పైన కక్ష కట్టి వారిని అణగ ద్రొక్కుతున్నారు. వారికి న్యాయం చేసే పరిస్థితి లేదు. రాజీవ్ గాంధీ పేరుతో వాళ్లందరికీ అర్బన్ ఏరియాలలో రాజీవ్ యోజన కార్యక్రమం క్రింద ఉపాధి కల్పిస్తామని చెప్పారు. రు.1200 కోట్లు అని చెప్పి రు.20 కోట్లు

కూడా ఖర్చు పెట్టలేదు. ఇవన్నీ చూస్తే చాలా బాధ వేస్తుంది. చేతి వృత్తుల వారు, కుల వృత్తుల వారు చాలా నష్ట పోయారు. వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఎస్సి, ఎస్టిలకు రాజ్యాంగపరంగా ఖర్చు పెట్టాలి. ఫైనాన్స్ కార్పోరేషన్‌లో డబ్బులు లేవని, వారి పిల్లలకు రిస్ట్రిక్షన్ పెట్టారు. ఎస్సిల స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ దెబ్బ తీశారు. వాటిని వేరే పనులకు డైవర్ట్ చేశారు. ఆ విధంగా వారిని దెబ్బ తీశారు. అదే విధంగా మైనారిటీస్‌కు సంబంధించి ఎడ్యుకేషన్‌లో వెనుక పడ్డారు. వారు ఆర్థికంగా కూడా చాలా వెనుక పడ్డారు. వారికి రిజర్వేషన్సు పెట్టమని గట్టిగా చెబితే, అందరం చర్చిద్దామంటే కాదని, రిజర్వేషన్సు పెడతామని, కోర్టులో డిస్ప్యూట్ పెట్టారు తప్ప మీరు ఒరగ పెట్టింది ఏమీ లేదు. సచార్ కమిటీ కూడా అమలు కాలేదు. మైనారిటీల పరిస్థితి చాలా భయంకరంగా ఉంది.

మహిళలకు బ్యాంకు పెట్టామని, వారికి రివాల్వింగ్ ఫండ్ ఇచ్చామని అంటున్నారు. డ్వాక్రా సంఘాలు, పొదుపు ఉద్యమం చేపట్టింది తెలుగు దేశం పార్టీ. 33 లక్షల గ్యాస్ కనెక్షన్సు ఇచ్చి ఒక్క పైసా ధర పెంచకుండా 9 సంవత్సరాలు గ్యాస్ ఇచ్చింది తెలుగు దేశం పార్టీ. రు.100లు కన్‌సెషన్ ఇస్తామన్నారు, ఎక్కడ ఇచ్చారు? మీరు గ్యాస్ ధరలు నాలుగైదు సార్లు పెంచారు. గ్యాస్ సరఫరా ఉందా? కొత్త గ్యాస్ సిలిండర్సు ఇచ్చారా? ఎక్కడా కొత్త గ్యాస్ కనెక్షన్సు ఇచ్చే పరిస్థితిలో లేరు. ఆనాటి ముఖ్యమంత్రి పొదుపు ఉద్యమం గురించి మాట్లాడుతూ మహిళలందరినీ లక్షాధికారులను చేస్తామన్నాడు, కాని బిక్షాధికారులను చేశాడు. వారంతా అప్పుల పాలయ్యారు. వారంతా చాలా అవస్థలు పడే పరిస్థితి వచ్చింది. మైక్రో ఫైనాన్సు కేంద్రంలో 50 నుండి 60 శాతం వరకు ఇంట్రస్టు రేటు. మేము దానికి వ్యతిరేకంగా పోరాడాము. కట్టవద్దని పిలిపిచ్చాము. వారంతా అఘాయిత్యాలు చేసుకునే పరిస్థితి వచ్చింది. మైక్రో ఫైనాన్సు కంపెనీలు దివాలా తీసే పరిస్థితి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు, పేదలకు అండగా నిలబడింది.

ఈ ముఖ్యమంత్రిగారు ఇంట్రస్ట్ ఫ్రీ అని కొత్త మాట చెబుతున్నారు. పాత బకాయిలు కట్టండి. రు.2 వేల కోట్లు పాత బకాయిలున్నాయి. మీరు పెట్టే సిస్టమ్ చూస్తే, మీరు అప్పు తీసుకున్న తరువాత మామూలు బ్యాంకు వడ్డీ కట్టాలి. తరువాత నాలుగైదు సంవత్సరాలకు రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్నారు, కొన్ని సార్లు ఇవ్వడం లేదు. రైతులకు, మహిళలకు అదే జరిగింది. మీరు ఇమ్మన్నా బ్యాంకులు ఇచ్చే పరిస్థితి లేదు. వారిని మోసం చేయడానికి తప్ప ఇంకొకటి కాదు.

ఏడున్నర సంవత్సరాలలో ఒక్కరికి ఇంటి జాగా ఇచ్చారా అని అడుగుతున్నాను. మీ లెక్కలు చూపించండి. ఇంటి జాగాలు ఇవ్వలేదు. హౌసింగ్‌కు సంబంధించి ఎవరికి కావాలంటే వారికి ఇస్తాము, శాచురేషన్ పాయింట్‌కు తీసుకు వస్తామని ఆ రోజు చెప్పారు. ఏమి చేశారు? ఈ కాంగ్రెసు నాయకులు ఒక్కొక్కరు దొంగ బిల్లులు వేసుకొని పది మంది పేరుతో డబ్బులు డ్రా చేశారు తప్ప పేద వారికి ఇళ్లు కట్టలేదు. వాలంటరీ డిస్‌క్లోజర్స్ వచ్చాయి. పెద్దయెత్తున అవినీతి జరిగింది. ఈ విషయం నిరూపించడానికి ఏ గ్రామానికి అయినా పోదామని సవాలు చేస్తున్నాను. ఇంతకు ముందు ఉన్న ఇళ్లు అపోజిషన్ ఎమ్.ఎల్.ఎలకు ఇవ్వరు. రెండు వేల ఇళ్లు మీ మంత్రులు శాంక్షన్ చేస్తారా? ఇదెక్కడి న్యాయం? తెలుగు దేశం పార్టీ హయాంలో మీకు కూడా ఇచ్చాము. అది కూడా గుర్తు పెట్టుకోవాలి. ఇటువంటివి చాలా జరుగుతున్నాయి. దీనిని మేము గర్హిస్తున్నాము.

మైక్రో ఫైనాన్సు భూతం ఎంతో మందిని మింగేసింది. ఉసురు తీసిన సూక్ష్మ రుణాలు. మహిళల పేరిట కోట్లు – కొత్తగూడెంలో మోసాలు. ఇవన్నీ చూస్తే అసలు ప్రభుత్వం ఉందా అనే అనుమానం వస్తుంది. చాలా బాధాకరం.

నిన్న, మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఏమి ఇస్తున్నారు? ఏడున్నర సంవత్సరాలుగా ఒక్క రిక్రూట్‌మెంట్ కూడా చేయలేదు. డిఎస్‌సి పెట్టలేదు. అన్ని డిపార్ట్‌మెంట్సులో ఖాళీలున్నాయి. ఆ ఖాళీల పోస్టులు ఫిలప్ చేస్తామంటున్నారు. కాని కొత్తగా ఇచ్చే ఉద్యోగాలు ఏమీ లేవు. 15 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇంతకు ముందు ఇదే మాదిరిగా చెప్పారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

వారికి మైకు ఇవ్వండి అధ్యక్షా. అసెంబ్లీ సమావేశాలను రేపు, ఎల్లుండి ఎక్స్‌టెండ్ చేయండి. వాళ్లందరినీ మాట్లాడమనండి. నాకు రిప్లై తరువాత మాట్లాడే రైట్ ఉంది. అందులో వాళ్లు మాట్లాడిన వాటికి సమాధానం ఇస్తాను.

పెద్ద యెత్తున గవర్నమెంట్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు, డబ్బులు తీసుకోవడం ఇష్టానుసారంగా పోస్టులు అమ్ముకోవడం జరుగుతుంది. 9 సంవత్సరాలు టీచర్ పోస్టులకు సంబంధించి ఒక్క పైసా తీసుకోకుండా భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. నేను చెప్పడం కాదు. ఇచ్చిన వాళ్లు, తీసుకున్న వాళ్లు చెబుతున్నారు. పెద్ద గందరగోళంగా ఉంది. నేను చెప్పడం కాదు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

మీ పిసిసి ప్రెసిడెంట్ మీ క్యాబినెట్ మీటింగులో రాజీవ్ యువ కిరణాలలో లాలూచీ ఏమిటని అడిగారు. ఎవరితో ఒప్పందం? ఎందుకోసం ఒప్పందం? ఆ విధంగా అడిగే పరిస్థితికి వచ్చారు.

MR. SPEAKER: Do not quote from the newspapers. Please do not discuss on the media reports in the House. It is not proper.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఎవరికి అప్ప చెప్పారని అడిగారు. ఆ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు? ఉద్యోగాలు రావు కాని ట్రెయినింగ్ పేరుతో పెద్దయెత్తున లూటీ జరిగే పరిస్థితి వచ్చింది. అవినీతి ఆరోపణలలో కూరుకు పోయిన వ్యక్తిని ఛైర్మన్‌గా పెట్టి బాధ్యతలు అప్పచెప్పే పరిస్థితి వచ్చింది. రాజీవ్ యువ కిరణాలు కాదు, రాజీవ్ అవినీతి కిరణాలు తప్ప ఇంకొకటి కాదు అధ్యక్షా.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః పెద్దలు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడుతూ క్యాబినెట్‌లో జరిగే చర్చ కేవలం క్యాబినెట్ వరకే పరిమితము. వారు ఆ మీటింగుకు వచ్చి కూర్చున్నారా? వారేమి విన్నారో, ఏమి మాట్లాడారో తెలియదు. పత్రికలలో వచ్చిన ప్రతి సారాంశాన్ని ఈ విధంగా చెప్పడం సమంజసం కాదు. వారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఎన్నో క్యాబినెట్ సమావేశాలు నిర్వహించారు. అందరూ ఏ విధంగా మాట్లాడుతారో, ప్రెస్‌లో ఎలా వస్తుందో వారికి తెలుసు. పిసిసి అధ్యక్షులు ఏమి మాట్లాడారో, ఏ విధంగా

మాట్లాడారో వారికి తెలియదు. ప్రభుత్వానికి అనుకూలంగా ఈ కార్యక్రమానికి సంబంధించి సలహాలు ఇవ్వడం జరుగుతుంది. దానిని తప్పుదారి పట్టించి ఈ పవిత్రమైన అసెంబ్లీలో ఈ విధంగా చెప్పడం సరి కాదని చెబుతూ, దీనిని ఖండిస్తున్నాము.

MR. SPEAKER: Let us not quote media reports in the House. .సభలో మినిస్టరుగారి రిపోర్టు కోట్ చేయడమే ఆనవాయితీ.

ఉ.10.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, పేపర్‌లో ఏదైనా వస్తే, అది కరెక్ట్ కాకపోతే దానిని కండెమ్ చేసుకునే అవకాశం మీకు ఉంది, నెంబర్ వన్. ఏ వ్యక్తి అయితే అన్నారో ఆయన కండెమ్ చేయాలి. ఆ వ్యక్తి కండెమ్ చేయకపోతే ఇది వాస్తమమని ఎస్టాబ్లిష్ అవుతుంది. ఎవరి మీద అయితే అవినీతి ఆరోపణలున్నాయో ఆయన్నే ఛైర్మన్‌గా పెట్టి వేల కోట్ల రూపాయలు ట్రైనింగ్‌కి ఇస్తున్నారు. ఇది ఏ విధంగా ఉందంటే ఒక బట్టల షాపు పెట్టి, బట్టల షాపులో ఎవరికైనా ఉద్యోగం కావాలా మేము పంపిస్తాము అన్నట్లుగా ఉంది. ఆఫీసర్లు చిన్న చిన్న షాపులకు వెళ్లి మీకు ఉద్యోగులు కావాలా మేము పంపిస్తామని చెబుతున్నారు. వాళ్లు పెట్టుకుంటారేమో మీరు ప్రాక్టికల్‌గా ఆలోచించండి. బట్టల షాపులకి, బ్రాందీ షాపులకి, కిరాణా షాపులకు కూడా పంపించే పరిస్థితి ఉంది. ఎవరూ పెట్టుకోరు. వీళ్లు వాళ్లకి ట్రైనింగ్ ఇస్తారంట. బజారులో ఏ విధంగా ఉందంటే ప్రభుత్వం అనేది జోక్ కింద తయారయ్యింది. అందుకే అవిశ్వాస తీర్మానం.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, ప్రోగ్రామ్ గురించి తెలియకుండా ఉంటే తెలుసుకోమనండి అప్పుడు మాట్లాడమనండి. ప్రోగ్రామ్ స్టార్ కాలేదు. వచ్చే డిసెంబర్‌లో లక్ష ఉద్యోగాలు ఇస్తున్నాము. ప్రధాన మంత్రి గారి చేతితో పత్రాలు ఇప్పిస్తాము. ఏ విధంగా ఇప్పిస్తామో వచ్చి ఆయన్ని చూడమనండి, ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్ చేయమనండి. అవినీతిలో కూరుకుపోయింది ఆయన. కోర్టులో కేసు కూడా ఉంది. ఆయన కోర్టు కేసులో ఉన్నారు. ఇక్కడ అవినీతి గురించి మాట్లాడే హక్కు ఆయనకి లేదు. ఆయన సంజాయిషీని కోర్టుకు వెళ్లి చెప్పుకోమనండి. నేను నీతిపరుడిని అని కోర్టులో రుజువు చేసుకోమనండి తరువాత అవినీతి గురించి ఇక్కడ మాట్లాడమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా నాకు చెప్పడం కాదు. ఫస్ట్ వారి మంత్రులకు, పి.సి.సి ప్రెసిడెంట్‌కి క్లాస్ పెట్టుకొని వారికి చెప్పుకోమనండి. తరువాత మాట్లాడతాను. వారికి అది చేత కాక నా గురించి మాట్లాడుతున్నారు. కోర్టు కేసు గురించి కూడా మాట్లాడతాను. అన్ని విషయాలు మాట్లాడతాను. ఎవరెవరు అవినీతిపరులో, ఎక్కడెక్కడ అవినీతి జరిగిందో నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. డిబేట్ చేయాలి, డిస్కషన్ చేయాలి, వాస్తవాలు బయటకి రావాలి, I will establish. అంత ఈజీగా వదలను. మీరు భయపెడితే భయపడే సమస్య ఉండదు. నీతీనిజాయితీగా తొమ్మిది సంవత్సరాలు పరిపాలించాము. వారు ఏమీ చేయలేకపోయారు. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. కోర్టు విషయంలోకి వస్తాము, వారి హెరాస్ మెంట్ విషయానికి వస్తాము. ఇక్కడ కూర్చున్నప్పుడు వారు ఏమి చెప్పారో అవి కూడా చెబుతాము. అన్నీ ఎస్టాబ్లిష్ చేస్తాము.

అధ్యక్షా, ఎస్.ఐ పోస్టులకు, మూడు సంవత్సరాల కంటే ముందు అప్లికేషన్స్ కాల్ ఫర్ చేశారు. 25-26 సంవత్సరాలకే ఎలిజిబిలిటీ అంటున్నారు. వాళ్లు నష్టపోతున్నారు. వయోపరిమితిని ఇరవై ఎనిమిది సంవత్సరాలు చేయండి. ఎస్.సి, ఎస్.టిలకు ఇంకా పెంచండి, అవసరమైతే అప్లికేషన్ డేట్‌ను పరిగణనలోకి తీసుకోండి. కొంతవరకూ న్యాయం జరుగుతుంది. ఎస్.ఐ పోస్టులకు వారు అనుసరించిన విధానం కరెక్ట్ కాదు. మూడు సంవత్సరాలకు ముందు అప్లికేషన్స్ కాల్ ఫర్ చేశారు. అది కన్సిడరేషన్ లోకి తీసుకోకుండా, ఈరోజు 25 సంవత్సరాల వయసు అంటున్నారు. ఆ డేట్ తీసుకోవాలి. మీ ప్రవర్తన మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. మీరు అంత ఈజీగా తప్పించుకోలేరు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

MR. SPEAKER: Please leave it at that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : లా అండ్ ఆర్డర్ అధ్వాన్నంగా తయారయ్యింది. పరిటాల రవి గారి గురించి ఇదే హౌస్‌లో ఆ రోజు స్పీకర్ గారిని రిక్వస్ట్ చేశాము. ముఖ్యమంత్రి గారిని, గవర్నర్ గారిని, ప్రైమ్ మినిస్టర్ గారిని, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాని కూడా అడిగాము. చాలా దారుణంగా ఆయన్ని చంపించారు. ఇది ప్రభుత్వ హత్య. దానికి సంబంధించి మిగిలిన అందరినీ ఒకరినొకరు చంపుకుంటూ వచ్చారు. కడప జిల్లాకు చెందిన భాను కిరణ్ ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత అసమర్థంగా ఈ ప్రభుత్వం ఉందో అర్థం చేసుకోవాలి. ఆడపిల్లల పైన యాసిడ్ దాడులు. హోంమినిస్టర్ గారి పైన ఆరోపణలున్నాయి. ఎంత దారుణం అధ్యక్ష్యా. హోం మినిస్టర్ గారు అసాంఘిక శక్తులతో ఎక్కడికక్కడ పనులు చేయిస్తున్నారని ఆరోపణలు వచ్చిన పరిస్థితులున్నాయి. అలాంటి పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయలేరు అధ్యక్షా.

శ్రీమతి పి. సబిత (హోం శాఖ మంత్రి): అధ్యక్షా, అసెంబ్లీని వేదికగా తీసుకొని మనం మాట్లాడుతున్నాము. ప్రజా సమస్యల పై ఇక్కడ చర్చించాలనే ఉద్దేశ్యంతో వారు అవిశ్వాస తీర్మానంలో ఏదైనా మాట్లాడవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నప్పుడు దానికి ఒక విలువ ఉండాలి. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. అపారమైన అనుభవం ఉన్న నాయకులు వారు. ఏవైనా ఆరోపణలుంటే, వారి దగ్గర ఏవైనా సాక్ష్యాలుంటే ప్రభుత్వానికి పంపించమనండి లేదంటే వారికి నమ్మకమున్న వారికే ఆయన సంతకం చేసి ఇవ్వమనండి. నా పైన ఉన్న ఆరోపణలని రుజువు చేయవలసిన అవసరం ఉందని నేను డిమాండ్ చేస్తున్నాను. ఊరికే ఏదో ఒకటి మాట్లాడి, ఏదో ఒక రకంగా నింద వేసే ప్రయత్నం దయచేసి చేయవద్దు. రాజకీయాలలో విలువలను పెంచే ప్రయత్నం చేద్దాము. నిందలు వేయడం కాదు. నిందలు వేసేటప్పుడు దానిని రుజువు చేసే సత్తా ఉన్నప్పుడే నిందలు వేయాలి. ప్రతిపక్ష నాయకులని విజ్ఞప్తి చేస్తున్నాను. నా పైన, నా కుటుంబం పైన, మా వాళ్ల పైన ఆరోపణలుంటే, రిటన్‌గా వారిని సంతకం పెట్టి ఇవ్వమనండి. వారు కూడా దానికి కట్టుబడి ఉండాలి, నిరూపించాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, భాను కిరణ్ విషయంలో చాలా స్పష్టంగా ఆరోపణలు వచ్చాయి. లా అండ్ ఆర్డర్ గురించి ఏవైతే ఆరోపణలు వచ్చాయో, నేను అన్ని డీటెయిల్స్ మళ్లీ అనలైజ్ చేసి సి.యం గారికి పంపిస్తాను, ఎంక్వైరీ చేయండి. ఆ రోజు ఓబుళాపురం మైనింగ్ విషయంలో ఈ మంత్రి గారు కూడా సంతకం పెట్టారు కదా. సెక్రటరీ ఒకరికే బాధ్యతా అధ్యక్షా? మంత్రికి బాధ్యత ఉండదా అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గరున్న ఇన్‌ఫర్మేషన్‌ను పంపించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ఈ అవిశ్వాస తీర్మానం ముఖ్యమంత్రి గారి పైనే కాదు, ఇక్కడుండే మంత్రుల పైన కూడా. వారి పై ఆరోపణలు వచ్చాయి, మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఏడున్నర సంవత్సరాలుగా ఈ మంత్రులే ఉన్నారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

రాజశేఖర రెడ్డి గవర్నమెంట్‌లోనూ వీళ్లే, రోశయ్య గవర్నమెంట్‌లోనూ వీళ్లే. ఎవరో అధికారులు తప్పు చేశారంట, వీళ్లు మాత్రం పెద్ద మనుషులు. వాస్తవాలన్నీ చాలా స్పష్టంగా ఉన్నాయి. వీళ్ల రోల్ ఉంది. వీళ్లు విశ్వాసాన్ని కోల్పోయారు అందుకే అవిశ్వాసం పెట్టాము.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారు, మీరు లా అండ్ ఆర్డర్ పైన ప్రస్తావించారు. లా అండ్ ఆర్డర్ నుండి ఇతర అంశాలలోకి వెళ్తున్నారు. ఏవైనా అలిగేషన్స్ ఉంటే, మినిస్టర్ గారు అన్నట్లు ఒక కాపీని చీఫ్ మినిస్టర్ గారికి ఇవ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : యస్, పంపిస్తాము. పంపించడం ఒక యాంగిల్. దాని కంటే ముందు వీళ్లు విశ్వాసాన్ని కోల్పోయారు. అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టాము. I am having every right to expose every minister. They lost confidence.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, అవిశ్వాస తీర్మానం పైన నాకు ఎటువంటి అబ్జక్షన్ లేదు. మన సాంప్రదాయం మనకు ఉంది. మినిస్టర్స్ పైన ఏవైనా అలిగేషన్స్ చేసేటప్పుడు ఆయన రికార్డ్ తీసుకొని, సంతకం పెట్టి, హౌస్‌లో పెట్టి మాట్లాడమనండి. మేము కూడా చెబుతాము. మాకు చంద్రబాబు నాయుడి గారి విశ్వాసం అక్కరలేదు. ప్రజల విశ్వాసంతో మేము ఈ హౌస్‌లోకి వచ్చాము. నేను ముఖ్యమంత్రిగా, ఈ మంత్రివర్గం అధి కారంలో ఉందంటే ప్రజల విశ్వాసం మాకుంది. వీళ్ల విశ్వాసం మాకు అక్కరలేదు. ప్రజలకు వాళ్ల పైన విశ్వాసం లేదు కాబట్టి అక్కడ కూర్చోబెట్టారు. ఈ కుర్చీ లాక్కుంటే రాదు. ప్రజలు ఇవ్వాలి.

ఉ.10.40

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని మాకు లేదు.

(అంతరాయం)

అడ్డదారుల్లో అధికారంలోకి రావాలని మాకు లేదు. రైట్ రాయల్‌గా వస్తాం. మీ మాదిరిగా నామినేటెడ్‌గా కాదు. ఎవరి దయాదక్షిణ్యాల మీదనో రాలేదు. ప్రజల దయాదాక్షిణ్యాల పైన వస్తాం తప్ప, ఎవరో హైకమాండ్ పైననో ఢిల్లీ దయాదక్షిణ్యాల పైననో మేము వచ్చే సమస్యే లేదు. అది గుర్తు పెట్టుకోండి మీరు.

(అంతరాయం)

మీరు మాట్లాడతారా.. ఈయనకొక జాక్‌పాట్ ఒచ్చింది. ఒక జాక్‌పాట్ అధ్యక్షా.. ఎవరికీ తెలియదు. ఇక్కడ ఉండే ఎమ్మెల్యేలు ఆయన్ను ఎన్నుకోలేదు. నన్ను ప్రజలు ఎన్నుకుంటారు. ఆ సమయం వస్తే, రైట్ రాయల్‌గా ప్రజల ద్వారా వస్తాను తప్ప, దొడ్డి దారిన రానని మరొసారి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి) ః అధ్యక్షా, నా కుటుంబం 12 ఎలక్షన్ల నుంచి క్రమంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, 1962 నుంచి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో మెప్పుపొంది, కాంగ్రెస్ నాయకత్వాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేల సహాయంతో, సోనియా గాంధీ గారి సహాయంతో, కాంగ్రెస్ హైకమాండ్ సహాయంతో నేను ముఖ్యమంత్రిని అయినాను. పిల్లనిచ్చిన మామను మోసం చేసైతే నేను ముఖ్యమంత్రిని కాలేదు. జీవిత చరిత్రలో అధికారం కోసం వారి కుటుంబ సభ్యులను మోసం చేసి, వెన్నుపోటు పొడిచి నేనైతే ముఖ్యమంత్రిని కాలేదు. అటువంటి అవకాశం నాకొస్తే ఫుట్‌బాల్‌ని తన్నినట్లు తన్నే వాడిని. మా పార్టీకి కష్టపడి పని చేసి మా సోదరులందరి సహాయంతో ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్నాను. వాళ్లు చెప్పినంత వరకు నేను ముఖ్యమంత్రిగా కొనసాగుతాను. వేరే వాళ్లకు మోసం చేసో.. లేక వెన్నుపోటు పొడిచో.. అది కూడా పిల్లనిచ్చిన మామకు వెన్నుపోటు పొడిచి నేనైతే ముఖ్యమంత్రిని కాలేదు.

MR.SPEAKER: No personal allegations of any sort.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః నేను చాలా సార్లు చెప్పాను. తెలుగుదేశం పార్టీని కాపాడుకోవడానికి, ఆ రోజు ఎమ్మెల్యేలందరూ కలిసి నన్ను లీడర్‌గా ఎంపిక చేసుకున్నారు. ఆ విధంగా నేను ముఖ్యమంత్రినైనాను. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎమ్మెల్యేలందరూ కలిసి నన్ను ఎంపిక చేశారు తప్ప, మరొకటి కాదు. రెండవది, మళ్లీ 1999 వ సంవత్సరంలో ప్రజలు నన్ను ఎన్నుకున్నారు. తొమ్మిది సంవత్సరాలు ఈ రాష్ట్రంలో ఎవరికీ లేని అవకాశం నాకు ప్రజలు ఇచ్చారు. ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. రెండవ సారి ఇక్కడ ప్రతిపక్ష నాయకుడిగా ఉండే అవకాశం ఇచ్చారు. మీ మాదిరిగా సోనియా గాంధీ గారి దగ్గరకు పోయి, ఆమె కాళ్లు పట్టుకొని.. సీల్డ్ కవర్‌లో వచ్చి ముఖ్యమంత్రిని కాలేదు. నీది జాక్‌పాటు.. మమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నారు. మిమ్మల్ని ఎన్నుకునేది.. ఢిల్లీలో ఉన్న మీ నాయకురాలు ఎంపిక చేస్తుంది. వెన్నెముక లేని నాయకత్వం ఈ రాష్ట్రానికి వచ్చిందంటే.. అందుకు కారణం .. ఈ ఎంపిక విధానం.. అందుకని మీ పార్టీ భవిష్యత్తులో కూడా మనుగడ సాగించలేదు.

ఎవరైతే, అసమర్థులుంటారో.. ఎవరైతే ఢిల్లీకి, వారి పెత్తనానికి ఎప్పటికప్పుడు పనులు చేస్తారో.. వాళ్లకి ఏది కావాలంటే అది సమకూరుస్తారో.. వారికి పదవులిస్తారు. మేము అక్కడికి పోము. మా హైకమాండు ప్రజలు – మీ హైకమాండు ఢిల్లీలో ఉన్న మీ సోనియా గాంధీ గారు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఎంపికలో కూడా ప్రజాస్వామ్యం లేదు. ఎమ్మెల్యేలను అడుగుతున్నాను.. మీరు ఎన్నుకున్నారా ? మీరు ఎన్నుకుంటే చెప్పండి.

(అంతరాయం)

కాబట్టి, మమ్మల్ని గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. I am leader on my own. You are a leader on Sonia Gandhi's mercy. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి : Sir, (శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు ఉద్దేశించి)You are a leader because Congress Party …మీకు భిక్ష పెట్టి ఆరోజు మీకు టికెట్ ఇచ్చింది. కాబట్టి నువ్వు లీడర్ అయ్యావు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ .. ఒక యువకుడు పైకొస్తాడనే ఉద్దేశంతో నీకు టిక్కట్లు ఇచ్చింది. అందుకని, నిన్ను చూసి మంచోడనుకొని పాపం ఎన్.టీ.రామారావు గారు పిల్లనిచ్చారు. ఇట్లా మోసం చేసేవాడనుకుంటే ఏ పరిస్థితి ఉండేదో తెలిసేది. కాంగ్రెస్ పార్టీ పైన.. కాంగ్రెస్ ప్రభుత్వం పైన మీకు ఎటువంటి హక్కు లేదు. మనకున్న చరిత్ర అదే.. ఎవరైతే సహాయం చేస్తారో వారందరినీ మోసం చేయాలి. కాంగ్రెస్ పార్టీని మోసం చేశావు. మీ మామను మోసం చేశావు. ప్రజలను కూడా ఈ విధంగా మోసం చేస్తున్నావు.

MR.SPEAKER: Nothing personal let us leave it at that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రచ్చబండను చూశారు. ప్రజల దగ్గరకు పోలేక గ్రామాలకు పోకుండా మండలాలకే పరిమితమై పోలీసులను పెట్టుకొని ముందుకు పోయిన ముఖ్యమంత్రి, ఈయన కూడా నన్ను గురించి మాట్లాడతారు.

(అంతరాయం)

అలాగే, స్థానిక సంస్థల ఎన్నికలు అధ్యక్షా. రాజ్యాంగానికి సవరణ తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ గారు. 73, 74 రాజ్యాంగ సవరణలను తీసుకు వచ్చారు. లోకల్ బాడీస్‌కి ఎన్నికలను ఎందుకు జరపడం లేదు? మామూలుగా, ఎన్నికలు పెట్టకపోతే, మీకు ఫండ్స్ రావు. ఫండ్స్ పోయినా పర్వాలేదు. మునిసిపాలిటీలకు, కార్పోరేషన్లకు, పంచాయితీలకు ఎన్నికలు జరపరు. మీకు ఎన్నికలంటే భయం. ఎన్నికలు పెడితే మరలా మీరు గెలవలేరు. కాబట్టి, ఎన్నికలను పోస్ట్‌పోన్ చేసుకుంటూ పోయారు.

ఈరోజు ఏమైయ్యింది అధ్యక్షా.. గ్రామీణ ప్రాంతాలలో నాయకత్వం పోయింది. ఒకప్పుడు ప్రజలకు ఏదైనా సమస్యలుంటే సర్పంచ్ దగ్గరకో, ఎంపీటీసీ దగ్గరకో లేక జిల్లా పరిషత్‌కో, కౌన్సిలర్ దగ్గరకో పోయేవారు. ఇప్పుడు ఎవ్వరు లేకుండా, ఏ విధంగా వారి సమస్యలను పరిష్కరించుకోవాలో అర్థంకాని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల యొక్క రాజ్యంలో నడిపే పరిస్థితికి వచ్చింది. దీనిని కూడా మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది మంచి పద్ధతి కాదు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలి. స్థానిక నాయకత్వం రావాలి. వారు ప్రజా సమస్యలను పరిష్కరించాలి. ఈ విధంగా చేయడం కరెక్టు కాదు. ఇప్పుడు మాట్లాడుతూ నాలుగంచల విధానం ఉండాలా? మూడంచెల విధానం ఉండాలా? ఇప్పుడు చర్చిస్తామని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. మేము ఆ రోజే చెప్పాము. ఇక్కడ అపోజిషన్‌లో మీరుండి అప్పుడు మాటలన్నీ చెప్పి, ఢిల్లీకి వెళ్లి కాలయాపనలు చేసి, వీలుకాదని చెప్పించిన పార్టీ, కాంగ్రెస్ పార్టీ. అలాంటి వారు, ఇప్పుడు ఇవన్నీ ఆలోచిస్తూ, ఎన్నికలను పోస్ట్‌పోన్ చేయడానికి కాలయాపన తప్ప, మరొకటి కాదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

ఈ రాష్ట్రంలో ఏమి జరిగిందో ఒక్కసారి మీరు ఆలోచించండి అధ్యక్షా. మొత్తం జలయజ్ఞాన్ని ప్రారంభించారు. మేము ఆ రోజే చెప్పాము. తప్పు చేస్తున్నారు. జలయజ్ఞానికి మేము వ్యతిరేకం కాదు. ధనయజ్ఞం చేయొద్దండీ.. ఇది మంచిది కాదు. రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చెయ్యొద్దని పదే పదే ఈ హౌసులో చెప్పాము. మా మాట వినకుండా పోయారు. ఈ రోజు రూ.70 వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఈరోజు వాళ్లు ప్రారంభించిన జలయజ్ఞం రాష్ట్రానికి ఒక గుది బండగా తయారయ్యింది. ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. నీళ్లు వచ్చే అవకాశం లేదు. వీళ్లకు మాత్రం డబ్బులు ముట్టాయి. మొత్తం రాష్ట్రాన్ని ఆ నాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు భ్రష్టు పట్టించే పరిస్థితికి వచ్చారు తప్ప, ఇంకొకటి కాదు. అంతేకాదు మీరొకసారి చూడండి అధ్యక్షా , హైదరాబాదు చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో ఉన్న భూములు, ఆ భూములను ఇష్టానుసారంగా ఇస్తారా ! ఒకటి కాదు రెండు కాదు.

(అంతరాయం)

(ఈ సందర్భంలో శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డికి అవకాశమివ్వాల్సింది అధికార పక్ష సభ్యులు అభ్యర్థించసాగారు)

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ విధానంలో, లేక ప్రభుత్వంలో ఈ రోజు జరిగే విషయాల గురించి, వారు ప్రస్తావించడం, కోట్ చేయడంలో తప్పు లేదు. అలాగే, విధానపరమైన విషయాలలో ఇక్కడ సభలో ఉన్న సభ్యులలో, ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రులు శాసన సభ్యులు వరకు చాలా మంది ఇక్కడ ఉన్నారు. వీళ్లలో ఎక్కడైనా తప్పు జరిగిందంటే, వారు ఎత్తి చూపడంలో తప్పులేదు. కానీ, కనీసం ఈ సభలో జవాబు చెప్పుకోలేని, ఒక నాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గురించి, ఆయనను చిన్న తనం చేసే విధంగా లేక ఆయనను తక్కువ చేసే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మాట్లాడటం – ఆయన ప్రారంభించిన పథకాల గురించి ఈ విధంగా విమర్శ చేయడం సమంజసం కాదు. వారు ఈ సభలోనే కాదు ఈ ప్రపంచంలోనే లేరు. వారు మరణించారు. మరణించిన ఒక వ్యక్తి గురించి ఇలా తప్పుగా మాట్లాడటమనేది సభా సాంప్రదాయలకు సరైంది కాదు. దయచేసి అటువంటి మాటలను మీరు అలా చేయకూడదని చెప్పి తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక వేళ వారు తొందరపాటులో ఏదైనా మాట్లాడి ఉంటే, వాటిని వెంటనే రికార్డుల నుంచి తొలగించాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.10.50

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నారు కదా! మీరు కూర్చోండి.

(అంతరాయం)

కొంచెం ఓపిక పట్టండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనే 2004 నుంచి కంటిన్యూ అవుతుంది. 2009 ఎన్నికల్లో గెలిచారు కావున ఆ పార్టీ పాలనే కంటిన్యూ అవుతుంది. అప్పుడు రాజశేఖర రెడ్డి గారు, తరవాత రోశయ్య గారు, ఆ తరవాత కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముగ్గురు వచ్చారు. ఎలాంటి

పరిస్థితుల్లో ఈ రాష్ట్రం ఈ స్థితికి దిగజారిందో చెప్పాల్సిన బాధ్యత నాకుంది కాబట్టి చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో జరిగిన అవినీతి గురించి గతంలో ఇదే సభలో ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. గతంలో అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు కూడా నేను చెప్పాను. ఆ విషయాలే ఈ రోజు ఎస్టాబ్లిష్ అవుతున్నాయి. ఇది యధార్థం. అప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉన్నారు. రోశయ్య గారు అవినీతి లేదని చెప్పారు. రోశయ్య గారూ, ఈ అవినీతిని కంట్రోల్ చేసుకోండి, డెఫిసిట్ బడ్జెట్ ఉండదు, సర్‌ప్లస్ ఉంటుంది అని చెప్పాను. ఆ విధంగా మిగులు నిధులను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టండని కూడా చెప్పాను. ఈ రోజు ఈ సభలో కూడా అదే చెబుతున్నాను.

ఓబులాపురం గనుల గురించి ఈ సభలో ఎన్ని సార్లు చర్చ జరిగింది? 15 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆ రోజు మేం చెబితే, ఈ రోజు అదే ఎస్టాబ్లిష్ చేసే పరిస్థితికి కూడా వచ్చారు. ఇపుడు ఒక్కొక్కరిగా అందరినీ అరెస్ట్ చేస్తున్నారు. ఆ విషయమే అప్పుడు మేం చెప్పాం. ఆరోజు ఓబులాపురం గనులను క్యాప్టివ్ మైనింగ్ విషయమై ఈ సభలో ఎన్ని గంటలు చర్చించాం? మంత్రి గారు ఇపుడు చెబుతున్నారు. ఆ రోజు జరిగిన విషయం మీకు తెలియదు. క్యాప్టివ్ మైన్ కోసం తీసుకొని, పోటీదారులను అందరినీ తప్పించి ఫైనల్‌గా ఫైల్ తెప్పించుకొని క్యాప్టివ్ మైనింగ్ పేరుతో పోటీదారుల దరఖాస్తులను తోసివేశారు. మైనింగ్‌కు తీసుకున్న వారు కావాలంటే ఎగుమతి చేసుకోవచ్చని చెప్పారు. మైన్స్ ఇచ్చిందేమో ఉక్కు కర్మాగారం కోసం, కాంపెటిటర్స్‌ను అవాయిడ్ చేయడంకోసం స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో ఇచ్చారు. ఉక్కు కర్మాగారానికి ముడి ఖనిజం కోసం ఉపయోగించుకోవాలన్నారు కానీ అల్టిమేట్‌గా తీసుకుంటే మొత్తం ఇక్కడే కాకుండా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో అక్రమంగా వెలికితీసిన ఖనిజం విలువను ప్రస్తుతం సిబిఐ రూ.5100 కోట్లుగా కోర్టుకు తెలియపరచింది. కానీ వాస్తవంగా 15 వేల కోట్ల రూపాయలని అంటున్నారు. ఓబులాపురంలో వచ్చిన మొత్తాన్ని కరవు జిల్లా అయిన అనంతపురం జిల్లాలో ఖర్చు పెట్టి ఉంటే కరవు తీరి ఉండేది. ఈ విషయం ఎందుకు ఆలోచించరు?

బాక్సైట్ గనులను ఎవరు అప్పగించారు? బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ గురించి మేం పోరాడాం. అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్థనరెడ్డి గారి పదవి పోవడానికి ప్రధాన కారణం గ్రానైట్ భూముల కేటాయింపు, మెడికల్ కళాశాలల మంజూరు. అలాంటిది ప్రొహిబిటరీ బుక్‌లో పెట్టి గ్లోబల్ టెండర్లు పిలిచి క్యూబిక్ మీటరుకు రూ.44,400 లకు అవార్డ్ చేస్తే మీరు అధికారం లోకి వచ్చిన తరవాత మీకు అడ్డం లేదని అందులో పది శాతం అనగా రూ.4,400లకు ఏవిధంగా ఇచ్చారు? ఎవరి డబ్బులు ఇవి? ఇది దోపిడీ కాదా? మీరు మా మీద మాట్లాడతారా? మేం ఈ రాష్ట్రంలో ఆస్తులు కాపాడితే మీరు అధికారంలోకి వచ్చిన తరవాత మీ ఇష్టానుసారం దోపిడీ చేశారు.

హైదరాబాద్ నగరం చుట్టుపక్కల కోకాపేట, పుప్పాలగూడలోని భూములను ఇష్టానుసారంగా పంపిణీ చేశారు. బ్రహ్మణి ఇన్ఫోటెక్ తదితర సంస్థలకు వందల, వేల ఎకరాలు ఇచ్చారు. మీ ఇష్టం వచ్చినట్లు ఎలా ఇస్తారు? ఈ రోజు ఏ ప్రాంతంలో ఉండే భూమిని ఆ ప్రాంతం అవసరాలకు, అభివృద్ధికి వినియోగించకుండా మీ ఇష్టానుసారం ఎవరికంటే వారికి ఇచ్చి మీరు చేసిన నిర్వాకం ఏమిటి? ఒక పక్కన ఆస్తులు ఇచ్చి, వారి దగ్గర నుంచి మీరు డబ్బులు పొందారు. మీరు భూములు ఇచ్చిన వారు మీ సంస్థలోని పది రూపాయల విలువైన ఒక్కో షేరును 350 రూపాయలు, 1200 రూపాయలు లెక్కన కొని మీ సంస్థలో పెట్టుబడులు పెట్టాలి. మూడవది భాగస్వామ్యం ఇవ్వడం. ఈ విధంగా ఇష్టానుసారంగా అనేక విషయాలలో అక్రమాలకు పాల్పడ్డారు.

మీ హయాంలో 113 సెజ్‌లు పెట్టారు. ఆ సెజ్‌లను బినామీ పేర్లతో పెట్టారు. ఆ సెజ్‌లలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించారు. ఆ విధంగా వచ్చిన డబ్బుతో జమీందారులు, నయా జమీందారులు అయ్యారు. పేద వారి పొట్ట కొట్టి నయా జమీందారులకు 15,000 ఎకరాల నుంచి 20,000 ఎకరాలు ఇచ్చారంటే మిమ్మల్ని ఏమనాలి? రాహుల్ గాంధీ గారు కొత్తగా ఉత్తరప్రదేశ్ వెళ్లి అక్కడ భూసేకరణ మీద పోరాడారు, అందుకు వారిని అభినందిస్తున్నాను. భూసేకరణ గురించి కొత్త బిల్లు తెస్తామన్నారు. వారికి ఈ రాష్ట్రంలో జరుగుతున్న భూకేటాయింపులు, భూసేకరణ తెలియదా అని అడుగుతున్నాను.

MR.SPEAKER: Please observe some self-restraint. Leave it at that. Nothing personal any more.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అదే మాదిరిగా మేం అధికారంలో ఉన్నప్పుడు 65 మెగా ప్రాజెక్టులు మంజూరు చేశామని వాటి మీద మీరు రెవ్యూ చేశారు, వాటిలో 62 మీరు క్లియర్ చేశారు. వాటిలో ఎమ్మార్, రహేజా, కాకినాడ పోర్టులన్నింటికీ ఫర్దర్‌గా ఇన్సెంటివ్స్ ఎందుకు ఇచ్చారు? మా మీద ఆరోపణలు చేశారు. తరవాత మీరే అదనపు రాయితీలు మీ ఇష్టానుసారంగా ఇచ్చారు. ఆ విధంగా చేసిన మీకు మా గురించి మాట్లాడే అర్హత ఉందా అని అడుగుతున్నాను. అక్రమాలన్నీ మీరే చేశారు.

(అధికార పక్ష సభ్యులొకరు ఐఎంజి అని వ్యాఖ్యానించారు)

అవును, అంతర్జాతీయ క్రీడల కోసం, 2020 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకొని ఆరోజు ఐఎంజికి భూములు కేటాయించాం. ఆ రోజు మేం పెట్టిన ప్రాజెక్టులు ఈ రోజు ఉన్నాయి. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, హైటెక్ సిటీ, ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ఎవరి హయాంలోవచ్చాయి, మా హయంలో వచ్చాయని మీరు గుర్తు పెట్టుకోండి. (పుస్తకం చూపిస్తూ) "రాజా ఆఫ్ కరప్షన్ – డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి" అనే పుస్తకం ముద్రించి ఢిల్లీలో కూడా ఇచ్చాం. కేంద్ర ఆర్థిక మంత్రికి ఇచ్చాం. దానిలో సాక్ష్యాలు అన్నీ పెట్టాం. నేను అసెంబ్లీలో కూడా పెద్దఎత్తున పోరాడాం. అపుడు అవిశ్వాస తీర్మానం పెట్టాం. "మైనింగ్ మాఫియా, త్రెట్ టు డెమోక్రసీ" అనే పుస్తకాన్ని కూడా ముద్రించి దేశమంతా కూడా సర్క్యులేట్ చేశాం. "ఫైట్ ఎగనెస్ట్ కరప్షన్ ఎ లాంగ్ బ్యాటిల్" అనే పుస్తకంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోరాడాం. అపుడు మేం చెప్పినవే ఈ రోజు యదార్థం అయిందనే విషయం గుర్తు పెట్టుకోండి. ఆ రోజు ఏవైతే చెప్పామో అవన్నీ వాస్తవాలు అవుతున్నాయనే విషయం గుర్తు పెట్టుకోవాలి.

గతంలో విజిలెన్స్ కమీషనర్‌గా పనిచేసిన వారు రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖలో అవినీతిపై సమాల్ వ్యాఖ్యలు. ఆయన రిపోర్టులో ఏముందంటే, ఈ శాఖకు బడ్జెట్ గణనీయంగా పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన వత్తిడులు వస్తున్నాయి. నాణ్యత ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. సమర్థులైనవారు లేకపోవడం, అసమర్థ, అవినీతి అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం హెచ్చింపు అయింది. జలయజ్ఞం జెట్ స్పీడ్‌లో సాగుతుంది. దీనితో సహా అన్ని ఇంజనీరింగ్ విభాగాలలో ప్రస్తుతం నాణ్యతా నియంత్రణ వ్యవస్థ పూర్తిగా కూలిపోయింది. ప్రత్యామ్నాయం ఒక భ్రమ. అందరూ కాంట్రాక్టర్లుగా మారిపోయారు. ముఖ్యమంత్రి పేషీలో నీటిపారుదల వ్యవహారాలు చూసే కార్యదర్శి భాను ప్రకాశిస్తున్నారు. రాష్ట్రంలోని మిగిలిన శాఖలన్నింటిలోనూ నీటిపారుదల శాఖ ఆదర్శంగా మిగిలిపోయింది. సి.ఎం పేషీలో

అధికారులు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. సి.ఎం ముఖ్య కార్యదర్శి జన్నత్ హుస్సేన్ వియ్యంకుడు గిరిజన సంక్షేమ శాఖ విభాగంలో సీఈగా పని చేస్తున్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ చెప్పారు. అధికార దుర్వినియోగం, అక్రమాస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలు, క్రిమినల్ కేసులున్న అధికారులు ముఖ్యమంత్రి, మంత్రుల పేషీలలో పైరవీలు చేసుకుంటూ శిక్షలు పడకుండా తప్పించుకోవడమే కాకుండా పదోన్నతులు పొందుతున్నారు. నీటిపారుదల, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, పురపాలక, సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖలు తమ సిబ్బందిపై పూర్తిగా పట్టు కోల్పోయాయని సమాల్ నిశితంగా విమర్శించారు. ఈ శాఖలకు బడ్జెట్ పెరిగింది. దానిని ఖర్చు చేయడానికి తీవ్రమైన వత్తిడులు వస్తున్నాయి, నాణ్యతను ఏమాత్రం పట్టించుకోవడం లేదు, సమర్థులైన అధికారులు లేకపోవడం వలన అసమర్థ, అవినీతి అధికారులు పెరిగిపోవడంతో దుర్వినియోగం హెచ్చుమీరి పోయింది. ఆదాయాన్ని సముపార్జించే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, గనుల శాఖలలోని ముఖ్య విభాగాలలో అవినీతి చేరిపోయింది. అంటే, ఇవన్నీ చెబుతూ రాష్ట్రంలోని శాఖలన్నింటిలోకి నీటి పారుదల శాఖ ఆదర్శంగా ఆదర్శంగా నిలిచింది. రోడ్లు భవనాల శాఖదీ అదే పరిస్థితి. అసమర్థ, అవినీతి అధికారుల వల్ల ఖజానా గుల్ల అవుతుంది. ప్రజా ధనం ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళుతుంది. గనుల శాఖలోని వ్యవహారాలను వర్ణించడానికి మాటలు చాలవు. ఆ శాఖలోని డిప్యూటీ డైరక్టర్ స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించారు. ఆ శాఖకు అన్నీ తానై వ్యవహరిస్తున్నారని మీరు నియమించిన విజిలెన్స్ కమీషనరే రిపోర్టు ఇచ్చారు.

ఉ.11.00

ఎప్పుడైనా ఆలోచించారా, ఎందుకు ఆలోచించ లేదు? ఆ విషయాలే కదా ఈ రోజు వస్తున్నాయి. మెట్రో ప్రాజెక్టు గురించి చెప్పాలి. ఇవన్నీ రిలవెంట్ విషయాలే. ఎందుకంటే రాష్ట్రం ఏ విధంగా దెబ్బతిన్నదో నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను. హైదరాబాద్ మెట్రోకు ఒక చరిత్ర ఉంది. NDA ప్రభుత్వ హయాంలో బెంగుళూరు వరకే మెట్రో ప్రాజెక్టు ఇస్తామంటే కాదు హైదరాబాద్ కూడా ఇన్‌క్లూడ్ చేయాలని నేను గట్టిగా పట్టుబట్టాను. దాని తరువాత అహ్మదాబాద్, హైదరాబాద్ రెండూ ఇన్‌క్లూడ్ చేశారు. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టును శ్రీధరన్ పూర్తి చేశారు. Sridharan is one of the best consultants in India. ఆయన ఢిల్లీ మెట్రో ప్రాజెక్టును పూర్తి చేసిన తరువాత ఆయన్ని కన్సల్టెంట్‌గా పెట్టుకుని మొత్తం వైబ్రంట్ రిపోర్టును, ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయించాం. వీళ్లు (కాంగ్రెస్ పార్టీ) అధికారం లోకి వచ్చారు. మొత్తం మార్చేశారు. భారీ కుంభకోణం జరిగింది. హైదరాబాద్ మెట్రో పనులపై శ్రీధరన్ అనుమానం వ్యక్తం చేశారు. ప్రణాళికా సంఘానికి లేఖ రాశారు. మొత్తం గుత్తేదారుకే లాభం..... చివరకు ఏ పరిస్థితికి వచ్చారంటే దేశం కోసం పాటుపడే వ్యక్తి మీద కావాలని మాకు అడ్డం పడుతున్నాడని ఆయన పైన పరువు నష్టం దావా వేస్తామని బెదిరించే పరిస్థితికి వచ్చారు. ఆయన ఏమి చెప్పారంటే ఎక్కడా ప్రపంచంలో మెట్రో ప్రాజెక్టు వల్ల లాభాలు రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వాలని ఆయన చెబితే, కాదు, కాదు హైదరాబాదు లో ఉండే భూమి అంతా వాళ్లకు అప్పజెబితే వాళ్లే తిరిగి పది కోట్ల రూపాయలో, ఇరవై కోట్ల రూపాయలో ఇస్తారని మీరు లాలూచి పడి ఆ రోజు ముందుకు పోయారు. దాని పర్యవసానం ఆ మెట్రో పోయింది, ఇప్పుడు మరలా కొత్తగా టెండర్లు పిలిచారు.

కర్ణాటకలో, హైదరాబాద్‌లో ఒకేసారి మెట్రో ప్రాజెక్టు శాంక్షన్ చేస్తే కర్ణాటకలో ప్రాజెక్టు మొత్తం పూర్తై నిన్నో, మొన్నో ప్రారంభించారు. ఆ రోజు శ్రీధరన్ వెళ్లి పోయారు. చివరకు కర్ణాటకలో రైలు కదిలింది. మన రైలు మాత్రం కదిలే పరిస్థితి లేదు. అది మీరు చేసినటువంటి అవినీతి తప్ప మరొకటి కాదు. దీనికి సమాధానం

ఎవరికి చెబుతారు? అదే మెట్రో హైదరాబాద్‌కు ఇప్పటికి వచ్చి ఉంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఇంత సమస్య ఉండేదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మీ అవినీతి ఏ విధంగా పెరిగి పోయిందో ఇది కూడా ఒక ఉదాహరణ అని నేను మీకు తెలియచేస్తున్నాను.

8 సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో సిస్టమ్స్ అన్ని నాశనం చేశారు. భ్రష్టు పట్టించారు. నేనడుగుతున్నాను, ఇదే ఐఏఎస్ ఆఫీసర్లు 2004 వ సంవత్సరం కంటే ముందు కూడా పని చేశారు. ప్రపంచం మొత్తం గుర్తింపు తీసుకు వచ్చారు. సేమ్ ఐఏఎస్ ఆఫీసర్లు కొంత మంది మీతో లాలూచి పడ్డారు. నయానా భయానా ప్రలోభ పెట్టి మీరు లొంగ దీసుకున్నారు. తప్పుడు పనులు చేయించారు. ఈ రోజు వాళ్లు ఇబ్బంది పడుతున్నారు. మీరు మాత్రం తప్పించుకుంటున్నారు. ఇది న్యాయమా? ఈ రోజున ఎంటర్‌ప్రెన్యూర్స్ గురించి చెప్పాలంటే...... ఒకప్పుడు నేను గర్వ పడే వాడిని. రాష్ట్రంలోని ఇండస్ట్రియలిస్టులు ఇదే మాదిరిగా ఉంటే భారత దేశం మొత్తం వెళతారు, మన వాళ్లకు పేరు వస్తుందని నేను ఆలోచించాను. వాళ్లను మీరేమి చేశారు. మీ స్వార్థం కోసం ఉపయోగించుకున్నారు. మీరు పనులు చేసుకోండి నాకు డబ్బులివ్వండి, వాటాలు ఇవ్వండి, పార్ట్‌నర్‌షిప్పు ఇవ్వండి, షేర్లు కొనండి అని వాళ్లకు చెప్పి వాళ్లందర్నీ జైలుకు పంపించే పరిస్థితికి తీసుకు వచ్చారు. ఇదేమి అధ్యక్షా? మీరు మాత్రం పెద్ద మనుషులు. మీరు చేయించింది తప్పుడు పనులు. మీరు బాగుపడటం కోసం చేశారు. రాష్ట్రాన్ని లూటీ చేయడం కోసం మీరు ప్రయత్నం చేసి అధికారులు ఎవరైతే ఉన్నారో వాళ్లందర్నీ బలి పశువుల్ని చేశారు. వాళ్లు కూడా తప్పులు చేశారు. ఆశ పడ్డారు. శాశ్వతమనుకున్నారు. ఆశ పడి ఈ రోజు పరువు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందంటే ఎంత దారుణమో మీరొకసారి ఆలోచించ వలసిన అవసరం ఉంది. పోయింది వాళ్ల పరువే కాదు, రాష్ట్రం పరువు పోయింది. ఈ రోజు ఎవరైనా ఐడిబిఐకో, ఐసిఐసిఐకో, All India level Institutions కో వెళితే ఆంధ్ర ఎంటర్‌ప్రెన్యూర్స్ అంటే స్కానర్స్ పెట్టారు. మీ వాళ్ల దగ్గర తప్పులుంటాయి, సిబిఐ ఎంక్వైరీలు ఉంటాయి. మేము ఇచ్చే పరిస్థితిలో లేము అని చెప్పే పరిస్థితి వచ్చింది. ఒక వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్రాన్ని పూర్తిగా లూటీ చేసిన పరిస్థితి వస్తే దానికి సహకరించిన మంత్రులను ఏమనాలో మీరు ఆలోచించండి. అదే నా ఆవేదన.

నేను అవినీతి గురించి ఇప్పుడే కాదు, బోఫోర్స్ నుంచి పోరాడుతున్నాను. 2జి స్పెక్ట్రమ్ గురించి చెప్పాం, కామన్ వెల్త్‌గేమ్స్ గురించి చెప్పాం, బ్లాక్‌మనీ విషయంలో పోరాడాం, ఆదర్శ్ హౌసింగ్ స్కాములో కూడా పోరాడాం. నేను ఎన్నోసార్లు చెప్పాను. రాజకీయ నాయకులం అందరం మనం ఇక్కడ ఉన్నాం. మనం కష్టపడుతున్నాం. మనం కష్టపడిన దానికి గుర్తింపు ఏమిటి? మనకు గుర్తింపు రావాలా, వద్దా? నేను 32 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నాను. నేను క్రమశిక్షణతో ఉన్నాను. ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాను. కానీ ఈ రాజకీయ నాయకులకు ఉండే ఇమేజ్ వల్ల ప్రజలందర్నీ సందేహించే పరిస్థితికి వచ్చారు. రాజకీయ వ్యవస్థనే ప్రక్షాళన చేయవలసిన అవసరం భారత దేశంలో ఉందని పదే పదే చెబుతున్నాను. దానికి కృషి చేస్తాను, పోరాడుతాను. ప్రజాస్వామ్యం లో రాజకీయ పార్టీలు బలంగా ఉండాలి, రాజకీయ నాయకులు బలంగా ఉండాలి. అప్పుడు ప్రజాస్వామ్యం కూడా బలంగా ఉంటుంది.

( సింగపూర్ హోటల్ అని అధికారం పక్షం నుంచి వినిపించింది)

సింగపూర్ హోటల్ మీకే రాసిస్తాను అన్నాను. ఇప్పుడే రాసిస్తాను తీసుకోండి. సిగ్గుండాలి (అధికార పక్ష సభ్యుల నుద్దేశించి) నేను ఆ విషయం కూడా చెబుతాను. అన్ని విషయాలూ మీకు చెబుతాను. వదిలి పెట్టే సమస్యే

లేదు. వీళ్లు అడగాలనుకుంటే అన్ని విషయాలూ రెయిజ్ చేయమనండి. ప్రతి ఒక్క దానికీ సాక్ష్యాధారాలతో సహా, డాక్యుమెంటరీ ఎవిడెన్సుతో సహా వాళ్ల ముందర పెడతాను. ప్రజల ముందర పెడతాను. వదిలి పెట్టను. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, మీ మీద బురద చల్లితే బురదంతా అంటుకుని, బురద ఊబిలో ఉండి ఎదుటి వ్యక్తి మీద బురద చల్లాలనే ఆలోచన చేస్తున్నారు. ఒక అపవాదు వేయాలని ఆలోచిస్తున్నారు. వీళ్లు అపవాదులు చేస్తే నిలవవు. వీళ్లు నన్ను బ్లాక్‌మెయిల్ చేయలేరు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. అందుకనే నేను ఒక మాట అడిగాను. ఈ దేశంలో రాజకీయ సంస్కరణలు రావాలి. రాజకీయ సంస్కరణలు వచ్చి పార్టీలకి ఫండ్స్ ఎట్లా వస్తున్నాయో అవన్నీ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి. ఎన్నికల్లో కూడా సంస్కరణలు రావాలి. ఎన్నికల్లో ఏ విధంగా డబ్బులు ఖర్చు పెట్టాలో చట్టాలు పటిష్టంగా ఉండి ఎవరైనా దుర్వినియోగం చేస్తే వాళ్ల పైన చర్యలు తీసుకోవాలి. ఫైనాన్షియల్‌గా ఫిస్కల్ రిఫార్మ్స్ రావాలి. ఎవరైనా ఇండస్ట్రియలిస్టులు తప్పు చేస్తే వాళ్లను కూడా కఠినంగా శిక్షించే అవకాశం ఉండేలా చట్టం రావాలి. జన లోక్‌పాల్ బిల్లును ముందుగా స్వాగతించింది గట్టిగా సమర్థించింది, అన్నా హజారే చేస్తున్న ఉద్యమాన్ని బలపరిచింది భారతదేశంలో ఒక్క తెలుగు దేశం పార్టీ మాత్రమే. భయపడే సమస్యే లేదు. నేను విద్యార్థుల దగ్గరకు కూడా వెళ్లాను. వాళ్లతో కూడా డిస్కస్ చేశాను. ఏ మాత్రం తప్పు చేసినా మేము భయపడతాం. అందుకనే ఈ రిఫార్మ్స్ రావాలి. భారత దేశాన్ని అవినీతి రహిత భారత దేశంగా తయారు చేయడానికి అందరం ముందుకు రావలసిన అవసరం ఉంది. జ్యుడిషియల్ అకౌంటబిలిటీ బిల్లు రావాలి, Whistle Blowers Protection Act రావాలి. ఇవన్నీ వస్తే తప్ప ఇది సాధ్యం కాదు. ఈ హౌస్ లో ఉన్నందుకు నా విషయం కూడా చెప్పాలి. ప్రజలకు కూడా తెలియాలి.

MR.SPEAKER : Please regulate the time.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వీలైనంత తొందరలో పూర్తి చేస్తాను. అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు నా మీద కాంగ్రెస్ పార్టీ 25 సార్లు పిఐఎల్ గానీ, రిట్ పిటీషన్లు గానీ వివిధ కోర్టుల్లో వేశారు. నేను అపోజిషన్ లోకి వచ్చాక దాన్ని కోర్టు డిస్‌మిస్ చేస్తూ ఒకటే కామెంట్ చేసింది. పిటీషనర్ ఎవరైతే ఉన్నారో సేమ్ అడ్వకేట్లను పెట్టుకుంటున్నారు, సేమ్ కంటెంట్స్ పెట్టుకుంటున్నారు, సేమ్ పిటీషనర్‌గా వస్తున్నారు. 1999 వ సంవత్సరంలో పిటీషన్ వేశారు, 2004 వ సంవత్సరంలో వేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వచ్చారు తప్ప అవినీతి పైన వీరికి శ్రద్ధ లేదు, అవసరమైతే సంబంధిత అథారిటీ దగ్గరకు వెళ్లమని ఒక డైరెక్షన్ ఇచ్చారు. ఇదే సభలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు నా మీద 23 ఎంక్వైరీలు వేశారు. 13 హౌస్ కమిటీలు, 4 జ్యుడిషియల్ ఎంక్వైరీలు, 4 ఆఫీసర్ ఎంక్వైరీలు, 3 కేబినెట్ సబ్ కమిటీలు వేశారు. చివరకు సిబిసిఐడి ఎంక్వైరీ కూడా వేశారు. ఏమి చేశారని నేను అడుగుతున్నాను. ఈ సభలో రోజూ చర్చించారు. హెరిటేజ్ వల్ల చిత్తూరు డెయిరీ మూసేసారని ఎన్నోసార్లు చెప్పారు. అదే హెరిటేజ్ డెయిరీ మీద మీరు వరదరాజుల రెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక హౌస్ కమిటీ వేశారు. వరదరాజుల రెడ్డి గారు ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో చిత్తూరు డెయిరీ కాంగ్రెస్ పార్టీ హయాం లోనే కుప్పకూలింది. అప్పుల పాలైంది.

ఉ.11.10

రూ.75 కోట్లు అప్పయ్యింది. కోపరేటివ్ బ్యాంకుల దగ్గర రూ. 7 కోట్లు తెచ్చారు. అవి కూడా కట్టలేకపోయారు. 1991 లో రిఫార్మ్స్ వచ్చినప్పుడు, ఎంఎంటిఓ ఆర్డర్ వచ్చింది. ఒక్క హెరిటేజ్ మాత్రమే కాదు, చాలా ప్రైవేటు కంపెనీలు వచ్చాయి. ప్రభుత్వ విధానాల వల్ల, ఫెడరేషన్ ఇంటర్‌ఫియరెన్స్ వల్ల అ డెయిరీ సిక్ అయిపోయిందని వాళ్లే స్టేట్‌మెంట్ ఇచ్చుకున్నారు. కాబట్టి, ఎక్కడా నన్ను గురించి మాట్లాడే పరిస్థితి లేదు.

నేను అడుగుతున్నాను. నా మీద ఇలాంటి తప్పుడు ఆరోపణలు పెట్టి, నా మీద అపనిందలు వేయాలనుకోవడం ఎంతవరకు న్యాయం?

రెండవది, ప్రైవేటువి 20 డెయిరీలు వున్నాయి. దాంట్లో 15 మంది కాంగ్రెస్ వాళ్లున్నారు. ఎవరైనా మిల్క్ తీసుకోవచ్చు, వ్యాపారం చేసుకోవచ్చు. అలాంటి ఆరోపణలు కూడా చేశారు. నేను రెండు, మూడు ఎగ్జాంపుల్స్ చెబుతాను, మిగతావన్నీ మీరు వదిలిపెట్టండి మళ్లా మాట్లాడుకుందాం. కాకినాడ పోర్టు అధ్యక్షా. మేమున్నప్పుడు ఎవరికిచ్చాం? ఎల్ అండ్ టి వాళ్లందరూ కూర్చుని, ఆ కన్సార్టియం వచ్చింది వాళ్లకిచ్చాం. తరువాత సెప్టెంబరులో కె.వి.రావు (కె. వెంకటేశ్వరరావు) అనే ఒక వ్యక్తిని, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకువచ్చారు. ఆయనకు బోలెడన్ని ఇన్సెంటివ్స్ ఇచ్చారు. దానితోబాటు ఎస్ఇజడ్‌లు ఇచ్చారు. ఓఎన్‌జిసి ల్యాండ్ లాక్కుని ఆయనకిచ్చి, తరువాత అవన్నీ జిఎమ్మార్ ఎవరికో అమ్ముకున్నారు. అలాంటి వ్యక్తిని బినామీ అనే పరిస్థితికి వచ్చిందంటే.. ఎక్కడది అధ్యక్షా. ఏం మాట్లాడుతున్నారు అధ్యక్షా. నేను అడుగుతున్నాను. నాకు సమాధానం చెప్పాలి. అదే మాదిరిగా జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్క్ అధ్యక్షా. ఆ పార్కు కావాలని గ్లోబల్ టెండర్లు పిలిచాం. 16 మంది, 17 మంది వచ్చారు. వారిలో ఒక ఇంటర్నేషనల్ కంపెనీ కూడా వచ్చింది.

(ఈ దశలో చిన్న "క్లారిఫికేషన్" అంటూ శ్రీ బొత్స సత్యనారాయణ తనకు మాట్లాడే అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ సభాపతి గారిని అభ్యర్థించసాగారు)

ఆయనకు వస్తుంది అధ్యక్షా. ఆయన్ని చెప్పమనండి. ఆయన నీతేంటో మళ్లా మాట్లాడదాము. ఆయన ఎంత నీతిపరుడో నేను మాట్లాడతాను. ఆయన నీతిపైన నేను మాట్లాడతాను. రమ్మనండి మాట్లాడతాను. నేను మాట్లాడినాక చెప్పవయ్యా నీ కథ చూస్తాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారు కంక్లూడ్ చేసిన తరువాత మీకు (శ్రీ బొత్స సత్యనారాయణ గారిని) అవకాశం ఇస్తాను. 5 minutes. Let him conclude. I will give you the opportunity.

(ఈ దశలో అధికార, ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః చాలా క్లియర్‌గా అధ్యక్షా..

MR. SPEAKER: Please maintain restrain. This is not proper.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఆ పార్కుకు సంబంధించి నేను గ్లోబల్ టెండర్లు పిలిచి, రూ.6 కోట్ల 10 లక్షల రూపాయలకు ఒక ఎకరా ఇస్తే, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.2 కోట్ల 40 లక్షలకు తగ్గించారు. అదిప్పుడు నా బినామీ నా అధ్యక్షా. బెనిఫిట్ ఇచ్చేది మీరు, రూల్స్ మార్చింది మీరు, ఇన్సెంటివ్‌లు ఇచ్చింది మీరు. అలాంటి మీరు తిరిగి నా మీద అపవాదులు వేస్తారు! ఇంకొకటి అధ్యక్షా. ఈ రోజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చింది. ఇదొక మాన్యుమెంట్. మేం గర్వపడుతున్నాం. 32 మీటింగ్‌లు ప్రధానమంత్రి గారితో పెట్టుకుని, ఫస్ట్ టైం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఇండియాలో రావడానికి తెలుగుదేశం పార్టీ

దోహదం చేసింది. One of the best Airports in the Country ఇక్కడకు వచ్చింది. దాని తరువాతే బెంగుళూరు, బాంబే, ఢిల్లీ ఎయిర్‌పోర్టులు వస్తున్నాయి. వీటిల్లో ఏం జరిగింది అధ్యక్షా. 1998 లో ట్రాన్స్‌పరెంట్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వం కలిసి స్థలాన్ని ఐడెంటిఫై చేశారు. దానిపైన ఏం చేశారు – నేను ఇన్ఫర్మేషన్ ఇచ్చానని రామోజీరావు గారు 2001 లో ల్యాండు కొన్నాడని అన్నారు. అది కూడా ఎవరి దగ్గర? రామేశ్వర్‌రావు అని ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి దగ్గర కొంటే, నేను ఇన్ఫర్మేషనిచ్చాను కాబట్టి రైతులను మోసం చేసే విధంగా ఆ భూములను కొన్నారని ఆరోపణ చేశారు.

(అంతరాయం)

మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. సింగపూర్ హోటల్ గురించి అడిగారు. ఇంటర్నెట్‌లో ఒక ఫోటో తీసుకుని సింగపూర్‌లో ఏదో హోటల్ వుందని ఒక ఫోటోపెట్టి మొత్తం పబ్లిసైజ్ చేశారు. నేను ఒకటే మాట చెప్పాను. ఆ సింగపూర్ హోటల్ ఏదైతే వుందో అది మీకే రాసిస్తాను. అవసరమైతే నా ఆస్తులు కూడా అమ్మి కొంత పర్సెంటేజీ ఇస్తానంటే ఒక్కరు కూడా పోలేదు. అంటే బురద చల్లడం, అపనింద వెయ్యడం, తుడుచుకోమనడం. నేను అందుకే ఒక మాట చెప్పాను. మీరు దాంట్లో వుండే ఆరోపణల్ని చూస్తే, నేను కాకుండా మరో 7 మందిని రెస్పాండెంట్లుగా పెట్టారు. నేను అడుగుతున్నాను. నేను గవర్నమెంట్‌లో వున్నప్పుడు ఒక్క పైసా బెనిఫిట్ ఈ ఏడు మందికి ఎవరికైనా జరిగిందా అని నేను సవాలు విసురుతున్నాను. దానికి మీరు సమాధానం చెప్పాలి. అంటే రేపంటాడు అధ్యక్షా. ఈ అసెంబ్లీ కూడా నా బినామీ ప్రాపర్టీ అనే పరిస్థితిలో నీచమైన ఆరోపణలు చేసే పరిస్థితికి వీరు వస్తున్నారు, అదే చేస్తున్నారు.

MR. SPEAKER: Leave it at that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః లేకుంటే ఏమిటి అధ్యక్షా? మేం పోతూ వుంటే ఎవరైనా ఒక వ్యక్తుంటే, ఈ వ్యక్తి కూడా నీ బినామీ అంటే ఎంత బాధ వేస్తుంది అధ్యక్షా! మేం వాళ్లకు సపోర్టు చేశామా? అంటే ఇప్పుడు కాంగ్రెస్‌లో వుండే ఎంపీలందరూ, ఎమ్మెల్యేలందరూ వ్యాపారాలు చేస్తుంటే మీరు సోనియా గాంధీ గారి బినామీలంటే మీరు ఒప్పుకుంటారా? ఆ మాటే అడుగుతున్నాను. దానికీ ఒక లింకుండాలి, ఎవిడెన్స్ వుండాలి. సాక్ష్యాలుండాలి. సాక్ష్యాలు లేకుండా ఇష్ట ప్రకారం ఎలిగేషన్ పెట్టి నన్నేదో హెరాస్ చేయాలనుకుంటే సాధ్యం కాదు.

మీరొకటి గుర్తు పెట్టుకోవాలి. 30 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక్కటే చేస్తోంది. 1984 లో మీకు తెలుసు. ఆగష్టు క్రైసిస్ వచ్చింది. ఆ రోజు ఎన్టీ రామారావు గారి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, మొట్టమొదటిసారిగా ప్రభుత్వాన్ని మళ్లా నియమించిన ఘనత ఒక్క ఎన్టీఆర్ గారికే దక్కింది. భారతదేశంలో మరెక్కడా జరగలేదు. మేము పీవీ నర్సింహారావు గారికి సపోర్ట్ చేస్తే, ఆయన ఆ రోజు మా మీద 8, 9 మంది ఎంపీలను తీసుకునే పరిస్థితి వచ్చింది. తెలుగు బిడ్డ అని, తెలుగువాడు అని నంద్యాలలో పోటీ లేకుండా పెడితే తిరిగి మా పార్టీలో కొంతమంది ఎంపీలను తీసుకున్నారు. మొన్న కూడా ఇద్దరు ఎంపీలు పోయారు. అయినా కూడా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ భయపడదు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం కోసం 30 రోజులు ఎన్టీ రామారావు గారు రోడ్డు మీద పడితే, తిరిగి మహా నాయకురాలైన ఇందిరాగాంధీ గారే ఎన్టీ రామారావు గారిని ముఖ్యమంత్రిని చేశారు. ఇది చరిత్ర. అలాంటి ఎన్టీ రామారావు గారి పైన 104 ఎలిగేషన్లు పెట్టారు. సుప్రీం కోర్టు వరకు తీసుకుపోయారు. అన్ని విధాలా ఇబ్బందిపెట్టారు. కానీ తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ భయపడలేదు, రాజీపడే సమస్య లేదు, భయపడే సమస్య లేదని తెలియజేస్తున్నాను.

నేను చేసిన తప్పేంటి అధ్యక్షా. ఇది ఎనిమిదవ సంవత్సరం. ఎనిమిదేళ్లు నేను అపోజిషన్‌లో వుంటే, రెండవసారి అపోజిషన్లో వుంటే ఇప్పుడు నా మీద ఎంక్వైరీ వేస్తామని వీళ్లు ఆలోచిస్తే, వీళ్ల ఆటలు ఏ విధంగా సాగుతాయి? ఏం చేయగలుగుతారు? అధ్యక్షా, నేను ఒక్కటే చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ పార్టీగా పోరాడుతోంది. ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వేదిక తెలుగుదేశం పార్టీ. నేను చేసిన తప్పు ఈ కాంగ్రెస్‌పై రాజీలేని పోరాటం చేయడమే. నిరంతరం చేస్తాను, భవిష్యత్తులో కూడా చేస్తాను. రాజీపడే సమస్య లేదు. ఎన్నో పార్టీలు వచ్చాయి. చాలా పార్టీలు వచ్చాయి. ఇక్కడ చెప్పాల్సిన అవసరముంది. ఆ రోజున ప్రజారాజ్యం పార్టీ రాకపోతే కాంగ్రెస్ పార్టీ ఎక్కడ గెలిచేది? అప్పుడు కూడా ఒక్కటే ఒక్క పర్సంట్ ఓట్ల డిఫరెన్స్. మీకు ఎంపీ ఎన్నికల్లో 4 శాతం డిఫరెన్స్ వస్తే, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఒక్క పర్సంట్ డిఫరెన్స్ వచ్చింది. ఆ విధంగా ప్రజల్లో వుండే పార్టీ తెలుగుదేశం పార్టీ. మీరు ఈ రోజు ఒక్కటే గుర్తుపెట్టుకోండి. తెలుగుదేశం పార్టీగా ఎప్పుడూ రాజీ పడం, అంతేగాదు ఈ రోజు ఈ రాష్ట్రానికి ఒక ప్రత్యామ్నాయం అవసరం. తెలుగుదేశం పార్టీ వచ్చాక, కాంగ్రెస్ కంటే ఎక్కువ సమయం అధికారంలో వున్న పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనే అధ్యక్షా. అదీ ప్రజలకు మా మీద వుండే నమ్మకం. అయితే అనేకసార్లు కుతంత్రాలు పన్నారు, కుట్రలు చేశారు, మమ్మల్ని దెబ్బ తియ్యాలని ప్రయత్నం చేశారు. ఒకట్రెండు సార్లు కాదు. ఎప్పుడు మీరు మమ్మల్ని దెబ్బతియ్యాలని అనుకున్నప్పుడల్లా ఇంకా బలంగా, బలమైన శక్తిగా తయారయ్యామే తప్ప ఎప్పుడూ భయపడలేదు. ఆ విషయం మీరు గురు ్తపెట్టుకోవాలి. అందుకనే అధ్యక్షా, మొన్న కూడా మేము ఈ విషయంలో కోర్టుకెళ్లాం.

MR. SPEAKER: Chandra Babu Naidu Garu, you have to regulate the time.

(సభ్యులు శ్రీ మోత్కుపల్లి నర్సింహులు తమ నాయకునికి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

మీ పార్టీలో ఇంకెవరికీ టైం వద్దా? మీకు టైం అవసరం లేదా? టైంని రెగ్యులేట్ చేసుకోమని అంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అదే మాదిరిగా అధ్యక్షా, ఈ రోజు మీరు చూస్తే తెలంగాణా విషయంలో మేము చాలా స్పష్టమైన వైఖరి చెప్పాం. మహానాడులో నేనొక స్పష్టత కూడా ఇచ్చాను. ఈ రాష్ట్రంలో అధికారంలో వుంది కాంగ్రెస్ పార్టీ, దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. అధికారం మీకుంది, బాధ్యత మీకుంది. ఈ సమస్యలు పరిష్కారం చేయవలసిన బాధ్యత మీకే వుందని చాలా స్పష్టంగా చెప్పిన తరువాత కూడా అటు కేంద్రంలోగాని, ఇటు రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను పరిష్కారం చేయలేకపోయింది. ఈ రోజు ఈ రాష్ట్రంలో ఇన్‌స్టబిలిటీ ఏదైతే వుందో దానికి పూర్తిగా కారణం ఈ కాంగ్రెస్ పార్టీ తప్ప ఇంకొకరు కాదు. ఈ సమస్యను సత్వరమే పరిష్కారం చేసి, ఈ రాష్ట్రంలో నెలకొని వున్న అనిశ్చిత పరిస్థితిని తొలగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరముందనే విషయాన్ని అనేక సార్లు డిమాండ్ చేసాము. మళ్లీ ఈ హౌస్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను, కేంద్రాన్ని కూడా డిమాండ్ చేస్తున్నానని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇవన్నీ ఒక ఎత్తయితే ముఖ్యమంత్రి గారు పదవిలోకి వచ్చి ఒక సంవత్సరం అయ్యింది. ఏమిటి అధ్యక్షా? ఎందుకు మేము నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాల్సి వచ్చింది? ఒకపక్క రైతులు పూర్తిగా దెబ్బతిన్నారు. మీరు అక్కడికి పోయే పరిస్థితిలో లేరు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, వాటిని పరిష్కారం చేసే పరిస్థితిలో లేరు. ఇంకోపక్క స్కాలర్‌షిప్పులు ఇచ్చే పరిస్థితిలో లేరు, వెల్ఫేర్ పూర్తిగా దెబ్బతింది. అదే గాకుండా ఈయన

పదవిలోకి వచ్చిన తరువాత ఎవరికి కన్‌సెషన్స్ ఇచ్చారు? పోలవరం ప్రాజెక్టు గురించి మేము మీ దగ్గరకు వచ్చాం అధ్యక్షా. మీకు చెప్పాం కదా అధ్యక్షా. ఆల్ పార్టీ మీటింగ్‌కు మీరు పిలిస్తే మా పార్టీ అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పాం. అధ్యక్షా, అవినీతిలో రాజకీయపార్టీలనేది కూడా లేకుండా అందరూ కలిసిపోతున్నారు. ఆ రోజున గాలి జనార్ధన్ రెడ్డి గారి విషయంలో అదే జరిగింది. మేము చాలా స్పష్టంగా పోలవరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయి, రికార్డ్స్ ట్యాంపర్ చేశారు, టెండర్లన్నీ మ్యానిపులేట్ చేశారని చెప్పాం. ఆ రోజు ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఏమనంటే – ఈ టెండర్లలో రూ.600 కోట్లు మాకు మిగిలింది, ఒక రూపాయి కిలోబియ్యం పథకానికి సరిపోతాయని స్టేట్‌మెంట్ ఇచ్చారు.

ఉ.11.20

మేము సాక్ష్యాలతో సహా ప్రెస్‌లో పెట్టాం. బయటకు కూడా తీసుకుపోయాం. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇద్దరు కూడా లాలూచీపడి ఈ పోలవరం టెండర్లను, ఇది చేశారని మేము చాలా స్పష్టంగా చెప్పాము. అప్పుడు చెప్పిన మాటనే ఇప్పుడు కూడా హౌసులో చెబుతున్నాను. నేను బయటేమి చెప్పడం లేదు. అది కూడా సాక్ష్యాధారాలను – రాజం అనే వ్యక్తి వాళ్ల టీవీలో ఇన్‌వెస్ట్ చేశారని చెప్పాము.

మిస్టర్ స్పీకర్ : సభలో లేని వారి పేర్లను ప్రస్తావించకండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండీ.. ఇష్యూ చెబుతున్నాం.

MR.SPEAKER: It is against our convention.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వాళ్ల పార్టీని రిఫరెన్స్ చేసుకోమనండి.

MR.SPEAKER: It is against our convention. సభలో లేని వాళ్ల పేర్లను దయచేసి ప్రస్తావించకండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఓ.కే మేము అడిగేదీ... అందులో అవినీతి జరిగింది. టెండర్లలో గోల్‌మాల్ జరిగింది. ఆ ఫైల్స్ మొత్తం మీ దగ్గర పెట్టాల్సిందిగా.. ఇప్పుడు మీరు summon చేయాలి అధ్యక్షా .. వీళ్ల మీద మాకు విశ్వాసం లేదు. వాళ్లను మేము డిమాండు చేయడం లేదు. ఆ ఫైల్స్‌ను పూర్తిగా మీరు తెప్పించుకొని, అన్ని పార్టీలను పిలవండి. అందులో జరిగిన అవకతవకల్ని ఎస్టాబ్లిష్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీకు తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

మద్యం రేట్లు అధ్యక్షా ...మద్యం రేట్లలో లాలూచీ పడతారు.

ఈ రోజు ఎవరైతే పేద వారు ఉన్నారో.. వారికి అన్యాయం జరుగుతుంది. రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి.

(ఈ సందర్భంలో టీఆర్ఎస్ పక్షానికి చెందిన సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ అవకాశమివ్వాల్సిందిగా పట్టుబట్టసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఎస్.. రాజేందర్ గారూ..

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః అధ్యక్షా, మాది ఏ నాడు అధికారంలో ఉన్న పార్టీ కాదు. నేను ఒక్కటే మీ ద్వారా వారిని అడుగుతున్నాను. మీ దగ్గర ఏ సమాచారం ఉందో పెట్టే దమ్ము ఉందా? రెండవది, ప్రభుత్వం ఉంది, సీబీఐ ఎంక్వైరీ చేయమని చెప్పండి. ఒక వేళ.. అది ట్రూ కాకపోతే ఈ సభా సాక్షిగా ముక్కు నేలకు రాస్తవా అని అడుగుతున్నాను. రిమాక్సు పాస్ ఆన్ చేసేటప్పుడు అనుభంతో చేయాలి తప్ప, జ్ఞానంతో చేయాలి తప్ప, ఏది పడితే అది మాట్లాడతాననే భావన తప్పని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఏది పడితే అది మాట్లాడవద్దు. మర్యాదగా మాట్లాడాలి. ఎవిడెన్స్ ఉంటే మాట్లాడాలి. పద్ధతి ప్రకారం మాట్లాడాలి. ఏది పడితే అది మాట్లాడితే మంచిగా ఉండదు. మేము కూడా మాట్లేడేటప్పుడు అన్నీ మాట్లాడతాం. నీ చరిత్ర ఏమిటో.. నీవు ఏమి చేశావో.. నీ కథ ఏమిటో మేం మాట్లాడతాం.

(ఈ సందర్భంలో టీడీపీ పక్షానికి చెందిన సభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి అవకాశమివ్వాల్సిందిగా టీడీపి పక్షానికి చెందిన సభ్యులు పట్టుబట్టసాగారు)

MR.SPEAKER: No.. I will not allow you. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడితే వారికి అవకాశమిస్తాను.

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: I cannot give the mike. చంద్రబాబు నాయుడు గారూ.. టీఆర్ఎస్ పార్టీ పేరును ప్రస్తావించారు. కాబట్టి, వారి నాయకుడికి అవకాశమిచ్చాను. అంతేగానీ, మీకు మైకు పర్మిషన్ ఇవ్వనండి.

(అంతరాయం కొనసాగింది)

(ఈ సందర్భంలో టీడీపీ పక్షానికి చెందిన కొందరు సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్దకు వచ్చి నిలబడి తమ సభ్యుడు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావుకు అవకాశమివ్వాల్సిందిగా పట్టుబట్ట సాగారు.)

MR.SPEAKER: No I will not allow. చంద్రబాబు నాయుడు గారు టీఆర్ఎస్ పార్టీ పేరు ప్రస్తావించారు. కాబట్టి వారికి అవకాశమిచ్చాను. No I will not allow.

(అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: Please go back to your seats.

మిస్టర్ స్పీకర్ : మీ నాయకుడికి అవకాశమిచ్చాను. ఆయన మాట్లాడతారు. మీరు వెళ్లి దయచేసి కూర్చోండి.

(సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది)

MR.SPEAKER: The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 11.29 a.m.)

మ.12.00

(The House Re-assembled at 12.07 P.M with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: I request all the Members to co-operate. Let the debate go on in a very lively manner.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి) (మైకు లేకుండా): అధ్యక్షా, మాకు న్యాయం చేయండి. ఒక్క నిమిషం మాట్లాడేందుకు నాకు అవకాశమివ్వండి.

MR.SPEAKER: You will get an opportunity. Let us go on with the debate. Let us try to finish it off. You have to keep in view the fact that the other Members in your party also want to speak.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, అవిశ్వాస తీర్మానం అసాధారణ పరిస్థితులలో పెడతారు తప్ప లేకపోతే అవిశ్వాస తీర్మానం పెట్టే పరిస్థితులుండవు. రాష్ట్రంలోని అసాధారణమైన పరిస్థితులు కూడా ప్రజలకు అర్థం కావాలి.

మ.12.10

అధ్యక్షా, ఈ రోజు పోలవరం విషయం గురించి మీకు చెప్పాం. మీరు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను తెప్పించుకోండి. వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. మేము దానిపైన ఎస్టాబ్లిష్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఎందుకంటే, ఇప్పుడు ఉండే ప్రాజెక్ట్సు అన్నింటిని కూడా ప్రారంభించి, అది ఒక ధన యజ్ఞంగా తయారైపోయినప్పుడు, ఈ రోజు మరల కొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తే, వాటికి ఫండ్స్ ఎట్లా వస్తాయనే విషయాన్ని ఆలోచించకుండా, తొందర, తొందరగా చేసే పరిస్థితి ఎందుకు రావాల్సి వచ్చింది. పరిస్థితి ఎట్లా తయారైందంటే, డబ్బులు కావాలనుకున్నప్పుడు ప్రాజెక్టులను ప్రారంభించడం, మొబలైజేషన్ ఆఫ్ అడ్వాన్సెస్ తీసుకోవడం, తరువాత ఆ ప్రాజెక్ట్సు మీద దృష్టి సారించకపోయి మధ్యలో వదిలేయడం అనేది ఒక అలవాటుగా మారిపోయింది. అందుకనే, ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత పోలవరం ప్రాజెక్టులో పెద్దయెత్తున అవకతవకలు జరిగినాయి. వాటిని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కాబట్టి మీరు ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్‌ను తెప్పించవలసిందిగా నేను కోరుతున్నాను.

అదే విధంగా ప్రభుత్వం బెల్ట్ షాపులను ప్రోత్సహించి, మద్యం పైన ఎం.ఆర్.పి. కూడా లేకుండా ఇష్టానుసారంగా ఈ రోజున అమ్మే పరిస్థితికి వచ్చారు. దీని వల్ల యాభై కోట్ల రూపాయలు ఎవరికైతే మద్యం

తయారు చేసే కంపెనీలున్నాయో, వారందరికీ లాభం చేకూర్చారు. పేద వాళ్ల రక్తాన్ని తాగుతూ, మద్యాన్ని ఎవరైతే తయారు చేస్తున్నారో, వాళ్లకు లాభం చేకూర్చడమనేది చాలా దారుణం. అలాంటి విషయానికి ఈ ముఖ్యమంత్రి గారు పాల్పడడం చాలా అమానుషం. అలాగే, డిస్టిలరీస్‌కు కూడా ఇంసెన్‌టీవ్స్ ఇవ్వడమనేది జరిగింది. చివరకు పేదవాళ్ల బట్టల మీద కూడా పన్ను వేస్తారు. తిండి గింజల మీద పన్ను వేస్తారు. ఇంటి పన్నును విపరీతంగా పెంచుతారు. పన్నులే గాకుండా పేద వాళ్ల పేరుతో అప్పులు తెస్తారు. మళ్లీ మీరు మాత్రం డబ్బులు ఉన్న వాళ్లకు విపరీతంగా కన్‌సెషన్స్ ఇవ్వడమంటే, ఇది ఏ మాత్రం సమంజసం కాదు. ఆ విషయంలో పెద్దయెత్తున అవినీతి ఉంది. ఆ విషయమై మీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారు ఎంతకు బరితెగించారంటే, వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో ఒక కాలేజీకి సంబంధించిన 11 ఎకరాల భూమిని ట్రస్ట్‌కు ఇచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి పర్మిషన్ విని మరల బయపడి పెండింగ్‌లో పెట్టారు. ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత 77 కోట్ల రూపాయల విలువ చేసే ఆ భూమిని అమ్ముకోవడానికి కాలేజీ యాజమాన్యానికి పర్మిషన్ ఇచ్చారంటే, చాలా దారుణం. ఆ విషయాన్ని గురించి కూడా కొంచెం ఆలోచించాల్సిన అవసరముంది. ఇందులో ఒక యువనేత, ముఖ్యమంత్రి గారి సోదరుడు తలదూర్చడం, ఇదంతా కూడా ప్రజల్లో ఒక చర్చనీయాంశంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఆయన చక్రం తిప్పి ఇంత పెద్దయెత్తున అవినీతికి పాల్పడడం చాలా దారుణం. అదే విధంగా కర్నూలు జిల్లాలోనైతే ప్రిజెమ్స్ సిమెంట్ ఫ్యాక్టరీకి 1,000 ఎకరాల భూమిని కేటాయించారు. ఇదే హౌస్‌లో గతంలో కూడా మేము ఎన్నోసార్లు చెప్పారు. మా పార్టీ అధికారంలో ఉన్న కాలంలో చేసిన భూ కేటాయింపుల పైన ఒక హౌస్ కమిటీని వేయమని మిమ్మల్ని కోరాం. మీరు కూడా ఒప్పుకున్నారు. గత సమావేశంలో ఆ అంశంపైన చాలా పెద్దయెత్తున వివాదం చెలరేగింది. చివరకు మీరు ఒప్పుకున్నారు. ఇంకా హౌస్ కమిటీ వేయలేదు. ముఖ్యమంత్రి గారైతే ఆ సందర్భంలో ఒక మాట చెప్పారు. కేటాయింపులు జరిగిన భూములన్నింటిపైన సమీక్ష చేస్తామని చెప్పారు. ఒక వైపు సమీక్ష చేస్తామని చెబుతూ, మరో వైపు కర్నూలు జిల్లాలో సుమారు 1,000 ఎకరాల భూమిని వారు కేటాయించే పరిస్థితి వచ్చింది. అంటే, వారు సమీక్ష చేశారా, లేకపోతే దారాదత్తం చేశారనే విషయాన్ని ముఖ్యమంత్రి గారు చెప్పవలసిన అవసరముంది.

అదే విధంగా భవానీ ద్వీపం విషయం అధ్యక్షా. భవానీ ఐల్యాండ్స్ విజయవాడ నగరంలో ఉంది. ఆ ఐల్యాండ్స్‌కు సంబంధించిన భూమి పర్యాటక శాఖకు చెందినది. మా ప్రభుత్వ కాలంలో ఆ భూముల్ని కాపాడాం. ఇప్పుడు వాటిని కూడా అస్మదీయులకు అప్పజెప్పే పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారి విషయంలో, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్స్ పోస్ట్‌లను కూడా అమ్ముకుంటున్నారనే ఫీలింగ్, బయటంతా రకరకాలుగా రేట్లు మాట్లాడుకుంటున్నారు. చాలా బాధేస్తోంది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు లేదు. చివరకు వైస్ ఛాన్సలర్ పోస్టులకు రేట్లు పెట్టి కోట్లు వసూలు చేసుకునే పరిస్థితికి వచ్చారంటే, ఇది చాలా దారుణం, బాధాకరం. ఇవే గాకుండా, ఈ రోజున పరిపాలనలో ఉండే వ్యక్తులు నిబద్ధతతో ఉండాల్సిన అవసరముంది. ఈ రోజు నిబద్ధతతో ఉన్నప్పుడు........

( గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తన స్థానంలో నిల్చొని మైక్ లేకుండా మాట్లాడసాగారు).

(అంతరాయం)

MR.SPEAKER: You will get an opportunity after this. ఆయన మాట్లాడడం అయిపోయిన తరువాత మీరు అవకాశం తీసుకుని అప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మాట్లాడే అవకాశాన్ని మీరు వారికిస్తే, ఇటు కూడా ఇవ్వాలి. మీరు వారికి చెప్పండి అధ్యక్షా. నేను మాట్లాడిన తరువాత మాట్లాడమని వారితో చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడండి. On behalf of the Government, let him talk.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గృహనిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిది సంవత్సరాలు పనిచేసినారు. అది ఆయన గొప్ప తనంగా చెప్పుకున్నారు. తప్పు లేదు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసినారు. కానీ,మా ప్రభుత్వం వచ్చిన తరువాత విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఉద్యోగ భర్తీ ప్రక్రియను గవర్నర్ గారికి అప్పగించాం. ఈ సభలో గవర్నర్ గారిని కించపరిచే విధంగా గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకులు మాట్లాడడమనేది ఏ రకంగా పద్ధతి అధ్యక్షా. ఇందాక వారు చెప్పారు ఏమిటంటే, కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. పార్టీలు కుమ్మక్కైనాయని చెప్పారు. 2009వ సంవత్సరంలో ఎవరు ఎవరితో కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు? మొన్న తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఉప ఎన్నికల్లో మేము మా పార్టీ తరఫున అభ్యర్థిని నిలబెట్టాం. ఆయన అక్కడ అభ్యర్థిని నిలబెట్టలేదు. ఇవాళ జరుగుతున్న అవిశ్వాస తీర్మానాన్ని ఆయన ప్రవేశపెడితే, టి.ఆర్.ఎస్. పార్టీ వాళ్లు ఓటేస్తామంటున్నారు. మేము, వాళ్లు కుమ్మకవ్వడం ఏమిటండి. ఏమి మాట్లాడుతున్నారు మీరు. ప్రజలకు అర్థమయ్యేటట్టుగా మాట్లాడండి. అంతే తప్ప అర్థం లేకుండా నోటికి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే ఎట్లా?

MR.SPEAKER: It is not appropriate. The Vice Chancellor's issue is not appropriate.

(ఉప ముఖ్యమంత్రి శ్రీ సి. దామోదర్ రాజనర్సింహమాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు).

MR.SPEAKER: One person has responded from the Government. You leave it at that. We all should give respect to this institution. మన మందరం కూడా గౌరవించుకోవాలి. దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, వైస్ ఛాన్సలర్ ప్యానల్‌ను ప్రభుత్వమే పంపిస్తుంది. ప్యానల్‌ను ప్రభుత్వం పంపిస్తే, గవర్నర్ వైస్ ఛాన్సలర్స్‌ను సెలెక్ట్ చేస్తారు తప్ప. మరల తిరిగి పంపించినటువంటి సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. చాలా వరకు అవన్నీ ఉన్నాయి.

MR.SPEAKER: It is not appropriate Chandrababu Naidu garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎందుకంటే విలువలు ఏ విధంగా పడిపోతున్నాయి. ఈ విధంగా వైస్ ఛాన్సలర్ పోస్టులు కూడా భ్రష్టుపట్టే పరిస్థితికొస్తే, వ్యవస్థలు ఏ విధంగా కుప్పకూలిపోతాయో చెప్పడం కోసం చెబుతున్నాను.

ఈ రోజు ముఖ్యమంత్రి గారి కుటుంబం, వారి సోదరులు రాజ్యాంగేతర శక్తులుగా తయారై పోయారు.

MR.SPEAKER: It is not appropriate Chandrababu Naidu garu. Leave it at that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అవును అధ్యక్షా. ఇవన్నీ వాస్తవాలు. ఆయన కరెక్ట్ చేయాలి. చెప్పాలి. మేము అవిశ్వాస తీర్మానాన్ని ఎందుకు పెట్టాం.

MR.SPEAKER: Your are a senior politician. సభలో మీరు సీనియర్ సభ్యులు. ఎంతో అనుభవం ఉన్న సభ్యులు మీరు. Personal attacks చేసుకుంటుంటే సభ జరగడం కష్టం. It is not appropriate.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, No, it is a fact. ఇది నిజం. మీకు పంపిస్తాను. మీరు చూడండి. మీకు ఎవిడెన్స్ కూడా ఇస్తాను.

అధ్యక్షా, ఈ రోజు ౘౘ • ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: సభలో లేని వ్యక్తుల పేర్లు వద్దండి. దయచేసి వారి పేర్లు ప్రస్తావించకండి. వారి పేర్లను ప్రస్తావించడం కరెక్టు కాదు. It will not go into the record.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీరు వినండి. ఎమ్మెల్యేలకు లేని అధికారం, ప్రొటోకాల్‌ను కూడా వైలెట్ చేసి లేకపోతే మన ప్రజాప్రతినిధులకు లేని అధికారం ఆయనకు ఎవరు అప్పజెప్పారు అధ్యక్షా. తిరుపతి లోని స్విమ్స్‌లో ఈయన పాలన. SVIMS is the autonomous body. దాంట్లో పోయి ఈయన ఇంటర్‌ఫియర్ కావడమేమిటి? పత్రికల్లో వచ్చిన శీర్షికలు ఉన్నాయి. ఏమిటంటే, "సి.ఎం. సోదరుని కనుసన్నల్లో స్విమ్స్ పాలన" అని వచ్చాయి. ఇది న్యాయమా మీకు. ఇంకో శీర్షిక ఏమిటంటే, "వరాల జల్లులు కురిపించిన రచ్చబండ".

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి అంతరాయం)

ఏంటి అధ్యక్షా, అధికార దుర్వినియోగం కాదా ఇది. అవిశ్వాస తీర్మానం పెట్టింది ఎందుకో చెప్పాల్సిన పని లేదా? Yes, I am having every right. Let them answer. ఇది కరెక్టు కాదని వారిని చెప్పమనండి. "వరాల జల్లులు కురిపించిన రచ్చబండ" అని పేపర్లల్లో వచ్చింది. ముఖ్యమంత్రి సోదరుడు అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని కండక్ట్ చేస్తారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమా, లేదా స్వంత కార్యక్రమమా? Let them answer. ప్రభుత్వ కార్యక్రమమైతే వీరు చేస్తారా అధ్యక్షా. మీ ఇష్ట ప్రకారం మీ ఇంట్లో కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు. ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడంలో కొన్ని సాంప్రదాయాలున్నాయి. ఎమ్మెల్యేలు

• Expunged as ordered by the Chair.

ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు, మంత్రులున్నప్పుడు మంత్రులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించాలి గానీ కుటుంబ సభ్యులు కూడా ఇష్ట ప్రకారం చేయడానికి వీలు లేదు. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

మ.12.20

అధ్యక్షా, ఇక్కడ ఫోటోలు చూస్తే ప్రజలకు అర్థం అవుతుంది. (ఫోటో చూపిస్తూ ) రచ్చబండ కార్యక్రమానికి ఓడిపోయిన ఎంఎల్ఏలు వెళతారు, గెలిచిన ఎంఎల్ఏలను రానివ్వరు. వెళితే వీరి పైన దాడి చేస్తారు. ఓడిపోయిన ఎంఎల్ఏలు రచ్చబండ కార్యక్రమం చేయడమా? ఈ రోజు రమేష్ రాథోడ్ గారిని అరెస్ట్ చేసారు. ఎక్కడ పడితే అక్కడే చేస్తున్నారు.

( అంతరాయం )

నో కాన్ఫిడెన్స్ మోషన్ కాబట్టి మాట్లాడుతున్నాను. వారి ఇష్ట ప్రకారంగా వారు చేయలేరు. ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలి తప్ప ఓడిపోయిన ఎంఎల్ఏలను, వారి బంధువులను, వారి కుటుంబ సభ్యులను రచ్చబండ కార్యక్రమంలో ఇన్‌వాల్వ్ చేయడం మంచిది కాదు. దానిని నేను ఖండిస్తున్నాను.

( అంతరాయం )

దానిని కూడా సమర్థించుకోవడం మంచిది కాదు. తమరు కూడా రూలింగ్ ఇవ్వండి. ప్రభుత్వ కార్యక్రమాలలో ఎంఎల్ఏలు ఇన్‌వాల్వ్ కావాలా, కుటుంబ సభ్యులను పెడతారా? ఓడి పోయిన ఎంఎల్ఏలు చేస్తున్నారు. ఇద్దరు బ్రదర్స్ ఉంటే ఒక బ్రదర్‌ని జిల్లాకి అప్పచెప్పి, మరొక బ్రదర్‌ని రాష్ట్రానికి అప్పచెప్పి మొత్తం ఇష్టానుసారంగా పెత్తనం చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. రాజ్యాంగేతర శక్తులు తప్ప మరొకటి కాదు. రాజ్యాంగంలో ఒక పద్ధతి ఉంది తప్ప ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలు లేదు. ఒక సమయంలో ఎక్కడా లేని విధంగా అవినీతి, అధికార దుర్వినియోగం పెద్ద ఎత్తున జరిగే పరిస్థితి ఉంది. ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు ఇష్టం వచ్చినట్లు 'ఆకర్ష్' అనే ప్రోగ్రామ్ పెట్టడం వల్ల ఎంఎల్ఏలను, నాయకులను కొనే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా ఆ విధంగా ఉంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి. ఇప్పుడు కాదు. I am not yielding.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, 12వ శాసన సభ ఎన్నికలో ఆ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నాను. మా కుటుంబ సభ్యులకు ప్రతీ కుటుంబంతో సంబంధం ఉంది. నేను చంద్రబాబు మాదిరిగా ఎన్నికై ప్రజలను గాలికి వదిలి వచ్చే వాడిని కాను. మా కుటుంబం నేరుగా నియోజక వర్గ అభివృద్ధి పనులలో పార్టిసిపేట్ చేస్తుంది. ఇందులో తప్పు ఏముంది, నాకు అర్థం కావడం లేదు.

( అంతరాయం )

పాత జిల్లా పరిషత్ ఛైర్మన్ మాతోనే ఉన్నారు. అందరూ మాతో ఉన్నారు. ప్రజలకు సంబంధించిన ప్రోగ్రామ్స్‌లో అందరూ పార్టిసిపేట్ చేస్తే పొరపాటా? ఇది తప్పా? నాకు అర్థం కావడం లేదు. మాకు నియోజకవర్గంలోని ప్రజలతో ఉన్న సంబంధం మేరకు ప్రతీ కార్యక్రమంలో మేము పాల్గొంటాము. He is the Vice President of the Congress Party for the last 15 to 20 years. వారికి ఎంఎల్ఏ టికెట్ లేకున్నా ప్రజలకు

సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటూ, వారి ఇబ్బందులను తొలగించడం పొరపాటని నేను అనుకోవడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఒక విధంగా ఇది చాలా దౌర్భాగ్యం. చేసిన తప్పుని సమర్ధించుకోవడం చాలా దౌర్భాగ్యం. వారికే కాదు, కుటుంబాలు అందరికి ఉన్నాయి. ప్రజా సేవలు అందరమూ చేసాము. ఈ రాష్ట్రానికి నేను, మా కుటుంబంలో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా పని చేసాము. Never we used. మాకు మనుషులు లేక కాదు. అన్నీ గుర్తు పెట్టుకోవాలి. వారి కుటుంబ సభ్యులు, తమ్ముళ్లు, కొడుకులు రచ్చబండ ప్రోగ్రామ్‌లో ఇష్టారాజ్యంగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తే, మాకు సంబంధం ఉంది అని అంటే అది మంచిది కాదు. నియమ నిబంధనలు ఉన్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలి. ఇష్టానుసారంగా చేస్తే ఆటలు సాగవు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధము. ముఖ్యమంత్రిగారు చెప్పేది కరెక్ట్ కాదు. He has to correct himself.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః లోకల్ బాడీస్ పూర్తిగా మా చేతుల్లోనే ఉన్నాయి. ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు ఎవరో ఒకరు తీర్చాలి. మా నియోజక వర్గంలో మా కుటుంబ సభ్యులకు ఉన్న సంబంధాల వల్ల పెళ్లికి, చావుకి వెళ్తాము. ఆయన విధంగా పిఏని పంపించము. వారి పిఏనే నియోజక వర్గం అంతా చూసుకుంటారు. కుప్పం వారు పాపం, మంచి వారు కాబట్టి కుప్పంలో వీరిని గెలిపిస్తున్నారు. ఒక పబ్లిక్ ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్ చేసి కూర్చోవడం పొరపాటని అంటే అది శోచనీయము. అక్కడ పబ్లిక్ రిప్రజెంటేటివ్‌ని ఎంఎల్‌ఏని నేనే. నేను ఇక్కడ ఉన్నప్పుడు ఇప్పుడే కాదు, స్పీకర్‌గా, అపోజిషన్ పార్టీగా కాంగ్రెస్ ఉన్నప్పుడు కూడా తనే పార్టిసిపేట్ చేసే వాడు. అందులో తప్పు నాకు ఏమీ అనిపించడం లేదు. ఎంఎల్ఏ గారు అక్కడ ఉంటే అధ్యక్షులుగా ఎంఎల్ఏ ఉంటారు. వారు పార్టిసిపేట్ చేస్తారు. That does not mean others should not participate.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః డిబేట్ జరగాలి. ప్రజలకు తెలియాలి. కుటుంబంలో చాలా మంది సభ్యులుంటారు. ఓట్లు మాకు వేసారు తప్ప కుటుంబ సభ్యులకు కాదు. రాచరిక పాలన కాదు, ప్రజాస్వామ్య పాలన. ఈ రోజు లోకల్ బాడీ ఎన్నికలు పెట్టలేదు. పెడితే వారుండే వారు. స్పెషల్ ఆఫీసర్స్‌ని పెట్టారు. వారు డయాస్ మీద ఉండి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలి తప్ప వారి సోదరులు, వారి కుటుంబ సభ్యులు డయాస్ మీద కూర్చొని సమస్యల పరిష్కారం చేయడం కాదు. వారు కార్యక్రమాలు పెట్టుకోవడానికి కాదు. రాజ్యాంగం ఒప్పుకోదు. రూల్స్ పర్మిట్ చేయవు. వారు మాట్లాడిన మాటలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయి. ఈ ముఖ్యమంత్రి ఎంఎల్‌ఏగా నేను ఉన్నాను కాబట్టి కుటుంబ సభ్యులు పార్టిసిపేట్ చేసారని అన్నారు. మేము ఆ విధంగా పెట్టుకోలేదు. దానిని కూడా విమర్శిస్తున్నారు. ఈఈ •ఇది ఏమిటి అధ్యక్షా?

MR. SPEAKER: That should not go on record.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః డబ్బులు వసూలు చేసే సంస్కృతి నీది. అందుకే కోర్ట్‌లో ఉన్నావు. నీ అఫడవిట్, ప్లీ అసెంబ్లీలో కాదు. కోర్ట్‌లో చెప్పండి. కోర్ట్‌లో స్టే తెచ్చుకోకుండా వకాలతా వేసుకోండి. డబ్బులు

---

• Expunged as ordered by the Chair.

వసూలు చేసేది మీ సంస్కృతి. ఎక్కడి నుండి వచ్చావో? నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని అలిగేషన్స్ ఉన్నాయి. I am ready for a debate at any time any where.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఆయన అంటే నాకు నామోషీ లేదు. అధ్యక్షా, మీరు విన్నారో లేదో ఏక వచనంతో నువ్వు, నువ్వు అని సంబోధిస్తున్నారు. వారి తండ్రి రాజకీయ నాయకుడిగా ఉన్నప్పుడు ఆయనని నేను చిత్తు చిత్తుగా ఓడించాను. అది నా అనుభవం. వారు మరచిపోతున్నారు. నువ్వు, నీ కథ అని అంటే భయపడే పరిస్థితి లేదు. అలా మాట్లాడడం సభ్యత కాదు. ఏక వచనంతో ప్రతిపక్ష నాయకుడిని అనడం కాదు. కనీసం మీరు ఖండించ లేదు. ఒక ప్రతిపక్ష నాయకుడిని ముఖ్యమంత్రి అంటే నేనూ వంద సార్లు అంటాను. మా ఎంఎల్ఏలు అంటారు. ఏమీ చేయరు కదా? దేనికైనా ఒక పద్ధతి ఉంది. హుందాతనం ఉంది. వారు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు. అలా అనడం కరెక్ట్ కాదు. నాకు సభ్యత అడ్డు వస్తుంది కాబట్టి నేను అనను. ఆయన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ......

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః వారు ఏమైనా మాట్లాడాలంటే సమాధానంలో చెప్పుకోమనండి. ఇది పద్ధతి కాదు. ఇప్పుడు వారు లేవడం మంచిది కాదు. ముఖ్యమంత్రి హుందాతనంగా ఉండాలి. ఆ కుర్చీకి హుందాతనం ఉండాలి I am not yielding.

(అంతరాయం)

మ.12.30

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ప్రతిపక్ష నాయకులను నేను ఏకవచనంతో సంబోధించి ఉంటే అది పొరపాటే. గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారు మా తండ్రి భిక్షంతో ఇక్కడ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ మా తండ్రి ఇస్తేనే ఇక్కడ ఉన్నారు. ఆ రోజు మా తండ్రి రికమండ్ చేస్తేనే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. చాలా దూరం పోకండి. పుట్టినింటి గుట్టు మేనమామకు తెలియదా అన్నట్లు మీ సమాచారమంతా మాకు తెలుసు. దాన్ని గురించి మాట్లాడక్కరలేదు. నేను స్పీకర్‌గా, చీఫ్ విప్‌గా పనిచేశాను. ఏకవచనంతో నేను మాట్లాడి ఉంటే I am withdrawing it. గౌరవనీయులైన చంద్రబాబునాయుడు గారు, 'మా తండ్రి గురించి మాట్లాడడానికి నీకేమి హక్కు ఉందయ్యా'? నీవు ఎప్పుడు ఓడించావు. రామారావు గారు నీ గురించి ఏమి చెప్పారో అది ఉంది. సమయం వచ్చినప్పుడు నేను మాట్లాడతాను.

MR.SPEAKER : Leave it at that. Let us not go into the personal issues.

(అంతరాయం)

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): (మైక్ లేకుండా) సభలో మార్షల్స్‌ని పెట్టుకొని సభ జరుపుకొంటే సభకి హుందాతనం ఉండదు. అవిశ్వాస తీర్మానానికి కూడా పోలీసులను పెట్టుకొని చేసుకోవాలా?

MR.SPEAKER : I am aware of it. Please sit down.

శ్రీ పి.కేశవ్ : (మైక్ లేకుండా) నాకు మాట్లాడ్డానికి మైక్ ఇవ్వండి. అవిశ్వాస తీర్మానాన్ని కూడా మార్షల్స్ మధ్యే ఎదుర్కొంటున్నారా? ప్రభుత్వం రచ్చబండ కార్యక్రమాన్ని పోలీసులను పెట్టి జరుపుకొన్నారు.

(అంతరాయం)

తమరు ఈ మార్షల్స్ విషయమై రూలింగ్ ఇవ్వండి. (మైక్ లేకుండా) అధ్యక్షా, I am on point of order.

(అంతరాయం)

MR. SPEAKER : I am not giving you the mike. Please sit down.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఆనాటి ముఖ్యమంత్రి 'ఆకర్ష్' పెట్టి సభ్యులను పార్టీలోకి లాక్కోవాలని ప్రయత్నం చేశారు. ఈ రోజు ఈ గవర్నమెంట్‌ని, ముఖ్యమంత్రిని చూస్తే, 'ఆపరేషన్ స్వగృహ' పెట్టారు. అందరికి ప్యాకేజీలు అధ్యక్షా. మేము రైతుల విషయమై నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేస్తే, మీరు ప్యాకేజీలపై బార్‌గెయిన్ చేసుకొనే పరిస్థితికి వచ్చారు. ఎమ్.ఎల్.ఏ. ప్యాకేజీలు, పార్టీల ప్యాకేజీలు ఇంకా చాలా ప్యాకేజీలు చేశారు. ఇది చాలా బాధాకరం.

(అంతరాయం)

మీరు, మంత్రులు బయటకు వెళ్లి అడగండి. బయటేమి చెప్పుకొంటున్నారో తెలుస్తుంది. నేను అవన్నీ సభ్యత కోసం చెప్పడం లేదు. గౌరవం పోతోందని చెప్పడం లేదు. బయట ఏమి మాట్లాడుతున్నారో మీరు వెళ్లి తెలుసుకోండి. మీ గురించి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. ఎమ్.ఎల్.ఏ.ల పరువు పోయింది. రాష్ట్ర గౌరవం పోయింది. ఈ సభకే మీరు మచ్చ తెచ్చే పరిస్థితికి వచ్చారు. ప్రజా ప్రతినిధులకు మీరు చెడ్డపేరు తెచ్చే పరిస్థితికి తెచ్చారు. ఆ విషయాలనే నేను చెపుతున్నాను. మేము అవిశ్వాస తీర్మానం రైతుల కోసం పెట్టాం. ఆ రైతులకు మీరు మంచి ప్యాకేజీ ఇచ్చి ఉంటే, ఈ ప్యాకేజీలేవి అవసరం పడేవి కావు. రైతులకు ప్యాకేజీ ఇవ్వకుండా మీరు ఓట్ల కోసం, గెలవడం కోసం ప్యాకేజీలు ఇస్తున్నారంటే, దీనికంటే దౌర్భాగ్యం మరొకటి లేదు. మీరు సభా సాంప్రదాయాలు కాపాడాలి.

(అంతరాయం)

దయచేసి వారిని కూర్చోమనండి అధ్యక్షా. ప్యాకేజీలకు సంబంధం ఉంటే మీరు రియాక్ట్ కావాలి.

MR.SPEAKER : That is not correct. Let us not lower the prestige of our own Members.

మన సభ్యులను మనం గౌరవించుకొనేట్లు మనం నడుచుకోవాలి కాని, దయచేసి ఆ విధంగా మాట్లాడవద్దు.

శ్రీఎన్. చంద్రబాబునాయుడు: మన ప్రవర్తనను, మన హుందాతనాన్ని పెంచుకోడానికే నేను ఈ విషయాలు చెపుతున్నానే తప్ప మరొకటి కాదు. అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టామని కూడా చెపుతున్నాను. మన రాష్ట్రానికి జరగాల్సిన న్యాయం జరగలేదు. కేంద్రం వివక్షత చూపిస్తోంది. ప్రాణహిత-చేవెళ్లని జాతీయ ప్రాజెక్టుగా చేయమని అడిగితే, దాన్ని నేషనల్ ప్రాజెక్టుగా చేయించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అలాగే పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా చేయమని అడిగాం. దానికి కూడా ఇవ్వలేదు. అలాగే ఎన్.టి.పి.సి. లో మనకు రావాల్సిన వాటా విషయం, ఒకప్పుడు మీరు చూస్తే, వంద శాతం డెడికేటెడ్ యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కి వచ్చింది. అటువంటిది ఈ రోజు మొత్తం ఎక్స్‌ప్యాన్షన్‌లో నాలుగు రాష్ట్రాలకు పంచేశారు. అదే విధంగా రైల్వే బడ్జెట్‌లో పూర్తిగా అన్యాయం జరుగుతూనే ఉంది. రోడ్ల విషయంలో కూడా మొత్తం తమిళనాడుకే వెళ్లి పోయే పరిస్థితి వచ్చింది. కృష్ణా ట్రిబ్యూనల్‌లో మనకు అన్యాయం జరిగింది. బాబ్లీపై 14 ప్రాజెక్టులు కట్టి మహారాష్ట్రా వారు మనకు అన్యాయం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణా మొత్తం ఎడారిగా మారిపోయే పరిస్థితి వస్తోంది. ఒరిస్సా ప్రాజెక్టులన్నీ వంశధార నదిపై కట్టే విధంగా వచ్చారు. వీటి విషయంలో ఈ ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు. మన రాష్ట్రం నుండి 32 మంది ఎమ్.పి.లు ఉన్నా, 42వేల కోట్ల రూపాయలు కరవుకి కావాలని కోరినా, రెండువేల కోట్లు మాత్రమే ఇచ్చారు. మన రాష్ట్రానికి ఏ నిధులు రాకపోయినా వీరేమీ మాట్లాడలేక పోయారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ వల్ల, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని మీకు తెలియజేస్తున్నాను.

రచ్చబండ కార్యక్రమానికి ఎంతో పబ్లిసిటీ ఇచ్చారు. ఈ ముఖ్యమంత్రి గార్కి ఐడెంటిటీ కావాలి. ఇంటర్వ్యూలు ఇస్తే కూడా దానికి కూడా రేట్లు పే చేస్తున్నారు. ఏదైనా లైవ్‌లో ఇవ్వాలన్నా, ఇంటర్వ్యూలు ఇవ్వాలన్నా అవన్నీ కూడా పబ్లిసిటీకి పెట్టుకొనే పరిస్థితి వచ్చింది. ఇంత పెద్దఎత్తున ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో మరెవరూ లేరు. ఆ స్థానం మొట్టమొదటగా ఈయనకే మిగిలిపోయే పరిస్థితి వచ్చింది. దీన్ని కూడా మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. రూపాయికి కేజీ బియ్యం విషయానికి వస్తే, ఇచ్చేది నాలుగు కేజీలు కూడా లేదు. 'నెలంతా కడుపు నిండా తిని, చల్లగా ఉండాలనే' ఈ రూపాయికి కేజీ బియ్యం అని చెబుతున్నారు. నాలుగు కేజీల బియ్యంతో కడుపునిండా ఎట్లా తింటారు అధ్యక్షా. నెలంతా సరిపోతుందా? దానికి ఉప్పు కావాలి, పప్పులు కావాలి, కూరగాయలు కావాలి. అవన్నీ ఏమయ్యాయి. ఏ విధంగా దోచుకొన్నారో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మ.12.40

అదే మాదిరిగా ఈ రాష్ట్రంలో మీరు చూస్తే ముఖ్యమంత్రులు అయిన వ్యక్తులు, మంత్రులు అయిన వ్యక్తులు , వారు యిచ్చిన స్టేట్‌మెంట్స్ చూస్తే తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ ముఖ్య మంత్రి గారు మాట్లాడతారు ' నన్ను సి.ఎమ్.గా ఎందుకు చేశారో నాకే తెలియదు ' అని అంటే ఏమిటి అధ్యక్షా? ఈ స్టేట్‌మెంట్ ఏమిటి అధ్యక్షా? ఆయనకన్నా ముందు ముఖ్యమంత్రిగా వున్న ఇంకొకాయనైతే ' ఉండమంటే వుంటాను, పొమ్మంటే పోతాను ' అని. ఇది ఎక్కడి స్టేట్‌మెంట్స్ అధ్యక్షా? ఇంకొకాయన ' నేనే మిటి, నేను దారినపోయే దానయ్య, ............. అధ్యక్షా, యిక్కడ తెలుగు వారి ఆత్మ గౌరవం వుంది. వీళ్లు వ్యక్తులు. అది కాదు ముఖ్యం. వీళ్ల రాష్ట్రానికి ముఖ్యమంత్రులు. ఒక ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర

ప్రజల ఆత్మ గౌరవా న్ని కాపాడవలసిన బాధ్యత వారి మీద వుంటుంది. ఆ ఆత్మ గౌరవం పోయిందని చెబుతున్నాను అధ్యక్షా.

మరి వీళ్లే ఈ విధంగా మాట్లాడినపుడు ఢిల్లీలో వీళ్ల మాట ఎవరైనా వింటారా అధ్యక్షా? వినకపోతే ఎవరికి అన్యాయం అధ్యక్షా? రాష్ట్రానికి అవునా కాదా? ఈ రోజు మీరు చూస్తే రాష్ట్రానికి పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతోంది.

ఈ రోజు కార్డులు యిచ్చామని చాలా గొప్పగా రచ్చబండ పెట్టారు. అందులో ఏమిచ్చారు? కూపన్లు యిచ్చారు. మూడు నాలుగు నెలలకు గొప్పగా కూపన్లు యిచ్చారు. అంటే మీరు తాత్కాలికంగా మూడు నాలుగు నెలల కొరకు రచ్చబండలో కూపన్లను యిచ్చారు. ఆ విధంగా కూపన్లు యిచ్చి ప్రజలనందరినీ మోసం చేస్తున్నారు. మీరు కార్డులు యివ్వలేదు. అందరికీ కూపన్లు యిచ్చే పరిస్థితికి వచ్చారు. మీ ప్రవర్తన ఎలా అయితే అడ్‌హాక్ బేస్‌లో వుందో, అలాగే మీరు యిచ్చేటువంటి కార్డులు కూడా ఆ బేస్‌లోనే వున్నాయి. మీరు ఆ విధంగా 6 నెలలు కూపన్లు యిచ్చారు తప్ప యింకోటి కాదని నేను చెబుతున్నాను. అంతేకాదు. ఇంకోటి మనం చూస్తే మంత్రులకు ముఖ్యమంత్రి గారి మీద నమ్మకం లేదు. వాళ్లే చెబుతున్నారు. మీ పథకాలు సరికాదు. పి.సి.సి చీఫ్. అవినీతిపై పోరు సిఎంకి ఇష్టం లేదు ఒక మంత్రి. అవినీతి మంత్రుల్ని తొలగించకుంటే రెండు నుండి రాజీనామా. సిగ్గుతో తలవంచుకుంటున్నా హాస్పిటల్‌లో ఎక్కడా మందులు లేవు. రూపాయి పథకానికి నేను కూడా వ్యతిరేకిని. నిన్న ఉండవల్లి నేడు డి.ఎల్. ఇంకా అధ్యక్షా. ఈ రోజు మీరు చూస్తే మంత్రుల్లో సఖ్యత లేదు. ఇదే మంత్రులు వైఎస్సార్ సీఎంగా వున్నప్పుడున్నారు. రోశయ్య గారున్నప్పుడున్నారు. ఈయన ఉన్నప్పుడున్నారు. వారందరూ అవినీతిలో భాగస్వాములు. ఆలాంటి మంత్రులను పెట్టుకున్నారు. ఏ ఒక్క మంత్రిని తొలగించే అధికారం వీరికి లేదు. మీ ముఖ్యమంత్రి గారే చెబుతున్నారు. ఎవరన్నా మంత్రి విషయం వస్తే ఢిల్లీ చూసుకుంటుందన. అన్ని విషయాలూ ఢిల్లీ చూసుకుంటే, మీరేం చూసుకుంటారు. ఇదేం పద్ధతి? రైతుల విషయం కూడా ఢిల్లీ చూసుకుంటుంది. ఈ విధంగా మొత్తం మీద చూస్తే రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. రాష్ట్రం ఎలా నష్టపోయిందంటే, ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. ఇది ఒకప్పుడు ఇండియా టుడే సర్వే చేశారు. ప్రతి సంవత్సరం చేస్తారు. ఆ విధంగా సర్వే చేసి ఆంధ్రప్రదేశ్‌కు నెంబర్ వన్ ప్లేస్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగా నాకు వన్ వస్తే, మిగిలిన వాళ్లకి ఏడు, ఎనిమిది ఇలా వచ్చాయి. ఆ రోజున మీరు చూస్తే, వాళ్లు ఒక సర్వేలో జిఎస్‌డిపి తలసరి ఆదాయం మొత్తం ఎనలైజ్ చేశారు. 1981-82, 1993-94 అదేమాదిరిగా 1999-2000 కి అనలైజ్ చేశారు. వాళ్లు అనలైజ్ చేసినప్పుడు ఏవిధంగా అదాయం అభివృద్ధి అయ్యిందనే దానిపైన 2.7 1982, 1994 లో వుంటే అది 5.7 కి పెరిగింది. అంటే 3 పర్సంట్ ఎక్కువ వచ్చిందంటే, ఏ రాష్ట్రాన్ని చూసినా మన తరువాత ఒరిస్సాకి 3.7 నుండి 5.8 కి వెళ్లింది. మహారాష్ట్ర 3.1 నుండి 5.1 వచ్చింది. దీంట్లో వాళ్లిచ్చిన కామెంట్ ఏమంటే – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక విజన్‌తో పోతున్నారు. జనాభా తగ్గించారు, అభివృద్ధికి ప్రాధాన్యం పెంచారు. ఈ రెండింటి వల్ల పేదరికం తగ్గడానికి ఇది మంచి మార్గమని అనలైజ్ చేసి ఇండియా టుడే వాళ్లు అసెస్ చేశారు. ఈ రోజు మీరు చూస్తే, 2011 లో అనలైజ్ చేశారు. 24 రాష్ట్రాల్లో ఓవరాల్ పెర్ఫార్మెన్స్ చూస్తే మన రాష్ట్రం 12 వ స్థానంలో వుంది. అగ్రికల్చర్ లో 5, కన్స్యూమర్ మార్కెట్లో 19, ఎడ్యుకేషన్‌లో 11, ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్‌లో 13, ఇన్వెస్ట్‌మెంట్‌లో 17 అధ్యక్షా. ఇదివరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రథమ స్థానంలో వుంటే నేడు దానిని 17 వ స్థానంలోకి తీసుకు పోయి మేం 15 లక్షల మందికి ఉద్యోగాలు యిస్తామని గొప్పలు చెప్పుకుంటే ఎవరు నమ్ముతారు అధ్యక్షా? ఇటీవల 2009 సంవత్సరం, 2010 సంవత్సరం, 2011 వ సంవత్సరం

ఏ సర్వేలో చూసినా ఆంధ్ర ప్రదేశ్ చిట్ట చివరిలో వుంది అధ్యక్షా. దీనికి కారణం ఎవరో మీరు ఆలోచించాల్సిన అవసరం వుంది. అదే మాదిరిగా రాష్ట్రానికి పూర్తిగా ప్రతిష్ఠ పోగొట్టారు. పూర్తిగా దెబ్బతీశారు.

వీటికి నేను ఒక చిన్న కొటేషన్ చెబుతాను అధ్యక్షా. స్వామి వివేకానంద గారి కొటేషన్. "We are responsible for what we are and whatever we wish ourselves to be we have the power to make ourselves. If we fail to know what we are now has been the result of our own past actions. It certainly follows that. Whatever we wish to be in future can be produced by our present actions. So, we have to know how to act."

ఆ రోజు ఈ రాష్ట్రంలో మీ ప్రభుత్వంలో రాజశేఖర రెడ్డి గారు చేసిన చెడ్డ పనుల ఫలితాలను ఈ రోజు మనం అనుభవిస్తున్నాం ఈ రోజు మీరు కూడా యివే పనులు చేస్తే భవిష్యత్తులో అనుభవిస్తాం. అందుకని ఈ హౌస్‌లో గాని, బయట గాని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మనం ఈ రోజు చేసే పనులవల్ల, ఈ రోజు మనం ప్రవర్తించే తీరువల్ల భావితరాలపైన, భవిష్యత్తుపైన దీని ఇంప్యాక్ట్ వుంటుంది. అందుకనే ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమయ్యింది, ఫెయిలయ్యారు. అందుకనే ఈ ప్రభుత్వం పైన, ఈ మంత్రులపైన, విశ్వాసం ప్రజలు కోల్పోయారు. ఈ సభ కోల్పోయింది. అందుకనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాము. ఒకటి స్వామినాథన్, హుడా కమిటీ రిపోర్టులను అమలు చేసే బాధ్యత మీరు తీసుకోవాల్సింది. కేంద్రంలో మీ ప్రభుత్వం వుంది. ఇక్కడ మీరున్నారు. కనీసం ఈ రెండు విషయాల్లో మీరు న్యాయం చేయాల్సింది. ఇది జరుగుంటే రైతులు అప్పుల్లో వుండే వారు కాదు. దీనికి ప్రధాన కారణం రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటే అది ప్రభుత్వం చేయించిన హత్యలే తప్ప ఇంకొకటి కాదు.

నేను ఒక్కటే అడుగుతున్నాను. రైతు వ్యవసాయం చేసి నష్టపోవాలా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టంగా వున్నాం. రైతు ఏదైతే పెట్టుబడి పెడతాడో ఆ పెట్టుబడులన్నీ ఏ వరదలు వచ్చినా, కరువు వచ్చినా అతన్ని కాంపెన్సేట్ చేయాలి. ఈ రోజు నేను చెప్పడం కాదు. ఎప్పుడైనా సరే మళ్లీ తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టి రైతులను ఆదుకుంటామని మీ ద్వారా రైతులందరికీ హామీ ఇస్తున్నాను. మూడవది కరువు, కరెంటు కోత. పంటలు నష్టమైపోయాయి. కాంపెన్సేషన్ ఇవ్వడం లేదు. దానికి మీరేమో కేంద్రానికి రాశాము, కాబట్టి వస్తాయనేది కాదు. దానికి మీరు సరైన సమయంలో స్పందించ లేదు. దీనికి కూడా ఈ రోజు మేము అవిశ్వాసం పెడుతున్నాము. 2009 ఎన్నికల్లో మీరు వ్యవసాయానికి 9 గంటల ఉచిత కరెంటు ఇస్తామన్నారు. 7 గంటలన్నారు, నాలుగైదు గంటలు కూడా ఇవ్వలేదు. 9 గంటలపాటు మీరు కరెంటు ఇవ్వలేదు కాబట్టి మేము ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. అదే మాదిరిగా కౌలు రైతులు, కూలీలు పనులు లేక ఇబ్బందులు పెడుతున్నారు. అలాంటి కౌలు రైతులు కూలీలకు ఉపాధి కల్పించలేకపోయారు దానికి కూడా ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము. అదేమాదిరిగా పంటల బీమా అస్తవ్యస్తంగా తయారయ్యింది. దాన్ని పటిష్టంగా, రైతులకు అనుకూలంగా మీరు చేయలేకపోతున్నారు. దీనికి అనుకూలంగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాము. వ్యవసాయానికి ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టమన్నాం. కనీసం ఒక్కమాట మీరు చెప్పలేకపోతున్నారు. దీన్ని కూడా ఈ అవిశ్వాస తీర్మానంలో చేరుస్తున్నాం. ఇదిగాకుండా రైతుల ఆత్మహత్యలకు మీరు కారణం. మీరిచ్చే డబ్బులు కూడా సరిగ్గా ఇవ్వడం లేదు. 13 కండీషన్లు పెట్టారు. అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నారు. అవన్నీ చూస్తే రైతుల్ని కావాలనే ఇబ్బంది పెడుతున్నారు. దానికి కూడా ఈ అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. ఈ రోజు రుణాలు తీసుకున్నారు. పాత బకాయిలున్నాయి. మళ్లా ఫ్రీగా ఇస్తామంటున్నారు. ఫ్రీగా ఇచ్చేది ఇవ్వండి. పాత బకాయిలు పూర్తిగా మీరు కాంపెన్సేట్ చెయ్యాలి, దానికి

డబ్బులివ్వాలి. అవి కూడా ఇవ్వలేదు. దానికి కూడా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. ఇవి కాకుండా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణ చేయలేకపోయారు, పూర్తిగా ఫెయిలయ్యారు. దీనిక్కూడా మీ మీద అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం.

మ12.50

ఇది గాకుండా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించ లేకపోయారు. పూర్తిగా మీరు ఫెయిల్ అయ్యారు. దీనికి నిరసనగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారు, చదువులు ఇబ్బంది అయ్యాయి. మీరు ఇస్తామని మోసం చేశారు, రియింబర్స్‌మెంటు ఇవ్వలేదు. వెల్ఫేర్ స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. హాస్టల్స్ అధ్వాన్నంగా వున్నాయి. దీనికి నిరసనగా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . సంక్షేమం – బిసి, యస్‌సి, యస్‌టి, మైనారిటీల పరిస్థితి చాలా దారుణంగా వుంది. మీరు పెద్ద ఎత్తున ట్యాక్సులు వేశారు, వచ్చిన ఆదాయాన్ని పూర్తిగా మీ అవినీతిలో ఖర్చు పెట్టారు, వాళ్లను ఆదుకోలేకపోయారు. దానికి కూడా మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . మీరు ఏడున్నర సంవత్సరాలుగా పూర్తిగా అవినీతిలో వున్నారు. దొరికింది దోచుకుంటున్నారు. రాష్ట్ర సంపదను లూటీ చేస్తున్నారు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . ప్రజలు అనాథలుగా మారారు, ప్రభుత్వంలో ఉన్న వాళ్లు మాత్రం వారి ఇష్టానుసారంగా ప్రజల ఆస్తులను లూటీ చేసే పరిస్థితికి వచ్చారు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . కుక్క కాటుకు మందులేదు, డెంగ్యూకు మందులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రులు ఎక్కడ చూసినా పడకేసే పరిస్థితి వచ్చింది. అక్కడ డాక్టర్లు లేరు. అధ్యక్షా, వీళ్లకు ఆనందం, నవ్వుతారు, ఇది మంచిది కాదు. ఈ రోజు కుక్క కరిస్తే, ఆ మనిషి మళ్లీ భార్యను కరుస్తాడేమోనని భయపడే పరిస్థితి వచ్చిందంటే ఎంత అనాగరికమో మీరు ఆలోచించాలి. ఆరోగ్య శాఖ పూర్తిగా పడకేసింది. మందులు లేవు, డాక్టర్లు లేరు, దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం .

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ ఎక్కడా కూడా లేదు. సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారు. మహిళలపై దాడులు జరుగుతున్నాయి. విజయవాడకు వెళ్లి సెటిల్‌మెంట్లు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో మీరొకసారి ఆలోచించాలి. హైదరాబాదులో ప్రతిరోజూ సెటిల్‌మెంట్లే తప్ప మరొకటి లేదు. దీనికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . కేంద్రాన్ని ఒప్పించలేకపోయారు, మన న్యాయమైన కోర్కెలను సాధించలేక పోయారు. మనకు అన్యాయం జరిగింది. మేము రిపీటెడ్‌గా చెప్పాం . అయినా కూడా మీరేమీ చేయలేక పోయారు. మీ స్వార్థం కోసం, మీ అధికారం కోసం ప్రాకులాడారే తప్ప రాష్ట్ర కోసం ఎక్కడా మాట్లాడిన పరిస్థితి లేదు. దానికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఫెయిలయ్యారు, పేద వాళ్ల సమస్యలను పరిష్కరించడంలో ఫెయిలయ్యారు. అన్ని రంగాలలో ఈ ప్రభుత్వం విఫలమైంది. మేము అనేకసార్లు హెచ్చరించాం . అయినా ఈ ప్రభుత్వం వినలేదు. ఈ రోజు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలంటే ఈ ప్రభుత్వం ఒక్క నిముషం కూడా అధికారంలో కొనసాగడానికి వీలు లేదు, ఆ అర్హత ఈ ప్రభుత్వానికి లేదు. అందుకే అవిశ్వాస తీర్మానం పెట్టాం .

మేమేదో దొడ్డి దారిన అధికారం లోకి రావాలని మాకు లేదు. మేము ప్రజల్లోకి వెళతాం, ప్రజలతో ఉంటాం . మీరు చేసిన పనికి ప్రజలంతా కోపంగా వున్నారు కాబట్టి వాళ్ల కోరిక ప్రకారం ఈ రోజు తెలుగుదేశం పార్టీ తరపున అవిశ్వాస తీర్మానం పెట్టాం . విజ్ఞులు ఒకసారి ఆలోచించండి, అందరూ ఒకసారి ఆలోచించండి.

ఈ ప్రభుత్వం వల్ల లాభం లేదు. ఈ అవిశ్వాస తీర్మానం పాస్ కావడానికి ఏకగ్రీవంగా అందరూ సహకరించండి. ఎవరైనా అవినీతిలో ఇన్వాల్వ్ అయి వుంటే తప్ప, మిగతా వారందరూ కూడా కలిసి రండి. అధికారంలో కొనసాగడానికి ఈ ప్రభుత్వానికి అర్హత లేదు. అలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం . అనిశ్చిత పరిస్థితిని తొలగించి ఈ రాష్ట్రాన్ని కాపాడుకుందాం . రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారు. మళ్లీ ఈ రాష్ట్రాన్ని రీబిల్డ్ చేసుకోవాలి, కాపాడుకోవాలి, అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. దానికి ముందుకు రావలసిందిగా అందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు పెద్దగా బల్లలు చరిచారు.)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు (విశాఖపట్నం దక్షిణ): అధ్యక్షా, అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినటువంటి మీకు, ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజే స్తున్నాను. " ధర్మ సంస్థాపనార్థయ సంభవామి యుగే యుగే " అని 1983లో అధికారంలోకి వచ్చిన పార్టీ నాయకులు నందమూరి తారక రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యంతోబాటుగా ఇతర కార్యక్ర మాలు కూడా పెట్టారు. కానీ 1995లో ఆయనకు సింహం గుర్తు కేటాయించి సైకిల్ గుర్తును కైవసం చేసుకుని అధికార పబ్బం గడుపుకున్నటు వంటి నాయకులు, ఈ రోజు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు – ఒక పారదర్శకతతో, అవినీతి రహిత పాలన సాగిస్తున్న ఈ ముఖ్య మంత్రి మీద, ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టడమన్నది ఒక దురదృష్టకరమైన సంఘటన అని నేను హృదయపూర్వకంగా తెలియ జేస్తున్నాను.

గడచిన సభలో కూడా నేను ఉన్నాను. 2008లో కూడా మీ నాయకులు ఒక అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఇదిగో, చిట్టా అంతా ఇక్కడే వుంది. అప్పుడున్న ప్రకటన, ఇప్పుడు చేసిన ప్రసంగం చూసుకుంటే ఎక్కడా కూడా ఒక్క అక్షరం కూడా పొల్లుపోకుండా స్టీరియో టైపులాగా మాట్లాడిన పరిస్థితిని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అసలు ఎందుకు అవిశ్వాస తీర్మానం పెట్టాలి? దేని కోసం అవిశ్వాస తీర్మానం పెట్టాలి? ఈ ప్రభుత్వం ప్రజలకు ఏ రకమైన అన్యాయం చేసింది? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడైనా అనైతికంగా ప్రవ ర్తించారా? అనైతికంగా పాలన సాగించారా? ఆయన పరిపాలనా పగ్గాలు చేపట్టి ఒక సంవత్సర కాలమైంది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి గారు ఏవైతే కార్యక్రమాలు చేపట్టారో ఆ కార్యక్రమాలన్నింటినీ కొనసాగిస్తూ, ఆర్థికమాంద్యం వున్నా సరే, ఆర్థిక ఇబ్బందులున్నా సరే వాటన్నింటినీ ఎదుర్కొంటూ, ఆయన సరికొత్త కార్యక్రమాలకు రూపకల్పన చేసి....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అయ్యా, చాలా చరిత్ర గలిగిన పార్టీ మాదీ అని మీరు చెబుతుంటారు. నేను ఒక సామాన్య సభ్యుణ్ణి మాట్లాడుతున్నపుడు ఏదైనా అసందర్భంగా మాట్లాడితే ఇది తప్పు అని చెప్పి సరిదిద్దే ప్రతిపక్షంలో మీరున్నారు. యోధానుయోధులందరూ అక్కడ వున్నారు. ఈ రోజు నేను మీ నాయకులను వ్యక్తిగతంగా విమర్శించడం లేదు. మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి మాత్రమే చెబుతున్నాను. గడచిన సంవత్సర కాలంలో ఈ ముఖ్యమంత్రి గారు ఏమి నేరం చేశారని అడుగుతున్నాను. ఎక్కడైనా పాలనలో పారదర్శకత తీసుకురా లేదా? అని అడుగుతున్నాను. అవినీతిని ఆమడ దూరంలో ఉంచారంటే అది ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్

రెడ్డి గారు కాదా? అని అడుగుతున్నాను. ఈ సంవత్సర కాలం ఎలా గడిచింది? ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత కుదురుగా కూర్చోవడానికి అవకాశం లేని పరిస్థితులు, రాష్ట్రంలో రాజకీయ సంక్షోభాలు, ప్రాంతీయ విభేదాలు ... ఇన్ని సంకట పరిస్థితుల మధ్య ప్రభుత్వ పాలన సవ్యంగా సాగించడం సాధ్యమా? అని అడుగుతున్నాను.

నిన్న గాక మొన్న సకల జనుల సమ్మె జరిగింది. ఎన్ని రోజులు జరిగింది? ఉద్యోగస్తులందరూ అందులో పాల్గొన్నారు. ఆర్టీసి బస్సులు రోడ్డు ఎక్కలేదు. పేదలకు, రైతులకు అవసరమైన కరెంటు ఉత్పత్తి పడిపోయింది. సింగరేణి కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్రం అంధకారమై పోయింది. అగమ్యగోచరంగా ఉన్నటువంటి పరిస్థితుల్లో ఒక బాధ్యత గలిగిన ప్రతిపక్ష నాయకుడిగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికి – ఇదిగో నేనున్నాను, నా పార్టీ వుంది, నా బాధ్యతను నేను నిర్వర్తిస్తాను, ఈ రకంగా మనం చేద్దాం, ప్రజలు కష్టాల్లో వున్నారు, వాళ్ల కష్టాలను కడతేర్చే బాధ్యతను ముఖ్యమంత్రిగా నీతోబాటు నేను కూడా తీసుకుంటానని చెప్పి ఎక్కడైనా, ఎప్పుడైనా ఉద్యోగస్తులతో చర్చలు జరిపారా? సింగరేణి కార్మికులతో చర్చలు జరిపారా? ఆర్టీసి కార్మికులతో చర్చలు జరిపారా? కనీసం ఒక్క పిలుపునైనా ఇచ్చిందా మీ పార్టీ? అని అడుగుతున్నాను. నిజమే, ఈ రాష్ట్రం చిన్న రాష్ట్రం కాదు. భారతదేశంలోనే పెద్ద రాష్ట్రం . ఒక ప్రజాస్వామిక రాష్ట్రం . చరిత్ర మొదటి నుంచి ఇప్పటి వరకు తీసుకుంటే ఈ రాష్ట్రంలో యోధానుయోధులు ముఖ్యమంత్రులుగా పని చేశారు. ఈ రోజు కూడా ఆయన చెప్పారు, ఐదు సార్లు ఈ శాసనసభలో అవిశ్వాస తీర్మానం పెట్టారని. ఒక సారి బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో, ఇంకొకసారి ఆహార కొరత ఉన్నపుడు, శాంతిభద్రతలు సరిగా లేవపుడు, చెన్నారెడ్డి గారి టైములో, 1994 లో, అదే విధంగా గడచిన 2008లో తాము అవిశ్వాస తీర్మానం పెట్టడం చారిత్రాత్మకమైనదని ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. ఆరోజుకు ఈ రోజుకు తేడా ఏమిటని అడుగుతున్నాను. ఆరోజు మీరు ఒక అడుగు ముందుకెళ్లారు. మీకు దమ్ముంటే, మీకు ధైర్యం వుంటే, మీకు సిగ్గుంటే, మీకు ఎగ్గుంటే మీరు ఎన్నికలకు రండి, ఎన్నికలలో మనం చూసుకుందాం, ప్రజలు ఎవరికి అనుకూలంగా తీర్పు నిస్తారో చూద్దాం, ఇక్కడ వున్న ఈ ప్రభుత్వానికి ఇస్తారో లేక – మీ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, కష్టాలు పడుతున్నారు, ఆకలితో అన్నమో రామచంద్రా అంటూ నడిరోడ్డు మీద తిరుగుతున్నారు, కుక్కలు చింపిన విస్తరి చేశారు, పేదవాళ్లు, బడుగు బలహీన వర్గాల వారు, హరిజన, గిరిజనులు గానీ, చేనేత కార్మికులు గానీ, చేతి వృత్తుల వారైన కమ్మరి, కుమ్మరి వడ్రంగి, మైనారిటీల వాళ్లు నడిరోడ్డున పడ్డారు, వాళ్ల జీవితాలు బుగ్గిపాలయ్యాయి,రండి, కమాన్, ఎన్నికల్లో చూసుకుందామన్నారు. 2009 ఎన్నికలలో ప్రజలు ఏమి తీర్పునిచ్చారు? రాష్ట్ర ప్రజలు ఎవరికి తీర్పు నిచ్చారని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యబద్ధంగా, శ్రీమతి సోనియాగాంధీ గారి నేతృత్వంలో , ఆనాడు డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికలకు వెళితే, 2009 లో 156 సీట్లకు పైచిలుకు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.

మ. 1.00

ఈ రోజు ప్రజా తీర్పును గౌరవించాలి. ఆ ప్రజా తీర్పును గౌరవించకుండా మనం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే, అవమానిస్తే అగమ్య గోచరంగా ఉంటుంది. బాధ్యత గల ప్రతిపక్ష నాయకులు ఏమి చేయాలి? గడచిన కాలంలో తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం పెట్టింది. అప్పుడున్న రాజశేఖర్ రెడ్డిగారిని దుర్భాషలాడుతూ, దుర్మార్గంగా మాట్లాడుతూ వారి కుటుంబాన్ని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి

మాట్లాడుతున్న విషయం ఆ రోజు మాట్లాడారే. ఆ రోజుకు, ఈ రోజుకు తేడా ఏమిటి? ఈ రోజు అయినా కొంచెం ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడతారని అనుకున్నాను. ఎక్కడైనా ఈ ప్రభుత్వం అప్రజాస్వామిక నిర్ణయాలను తీసుకుందా? ఇది చాలా తప్పు. రాజీవ్ యువ కిరణాలు అనే పథకం తీసుకున్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. వారికి ఎక్కడ, ఎలా ఉపాధి కల్పిస్తారు, దానిని ఏ రకంగా చేస్తే బాగుంటుందని అన్నారా? ఆ విధంగా ఆయన మాట్లాడలేదు. మా ముఖ్యమంత్రి గారు రాజీవ్ యువ కిరణాలు ఎందుకు తీసుకున్నారో ఒకసారి ఆలోచన చేయండి. ఈ సందర్భంగా శ్రీ శ్రీగారి మాటలను ఒకసారి గుర్తు చేసుకోవాలి.

కూడుకోసం, గూడు కోసం పట్టణాలలో బ్రతుకుదామని, తల్లి మాటను చెవిన పెట్టి బయలు దేరిన బాటసారికి దిక్కు తెలియక అన్న మహాకవి, అలాగే ఆ తల్లి వేదన – నా కొడుకు తింటున్నాడో, లేదో తెలియడం లేదే, అక్కడ ఏ రకంగా ఉంటున్నాడు. పేవ్‌మెంట్ మీద పడుకుంటున్నాడో లేక మంచినీరు త్రాగి పడుకుంటున్నాడో అని పల్లెటూళ్లో తల్లికేదో పాడుకలలో పేగు కదిలింది.

మహాకవి శ్రీశ్రీగారి స్పూర్తిని తీసుకొని ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు రాజీవ్ యువ కిరణాలు అనే కొత్త కార్యక్రమం చేపట్టి యువకులలో ఒక కొత్త ఆశను నింపారు. దాన్ని గురించి ఎంత హేళనగా మాట్లాడారు. ఒక హోదా ఉన్న నాయకులు, 9 సంవత్సరాలు పాలన సాగించిన ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడారు? కిరాణా కొట్లలో, మంగలి షాపులలో ఉద్యోగాలకు సిఫారసు చేస్తారని అడిగారు. అది భావ్యమా? మాలాంటి వాళ్ల చాలా బాధ పడ్డాము. చంద్రబాబు గారు అవిశ్వాసం తీర్మానంలో ఏమి మాట్లాడతారు, గతంలో ఏమి మాట్లాడారు? గతంలో రాజశేఖర్ రెడ్డి గారికి ఆయనకు వ్యక్తిగత కక్షలు, కార్పణ్యాలతో వారిని నడి రోడ్డు మీదకు తీసుకు రావాలని కుతూహలం ఉండవచ్చు అనే భావనలో మాట్లాడారే. ఈ రోజు ఏమి మాట్లాడారు? ఎందుకు ఆయన స్థాయి తగ్గి మాట్లాడారు? అవిశ్వాస తీర్మానం అనేది ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం అంతా ఉత్కంఠంతో ఎదురు చూస్తుంది. వారి ఉద్దేశ్యమేమిటి? ప్రభుత్వానికి ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉంది. ప్రభుత్వం గాడి తప్పితే, తప్పు చేస్తే గాడిలో పెట్టాలని అనుకుంటున్నారా? అధికారం, అధికార దాహం కోసం , అధికారం లేకపోతే మేము బ్రతకలేమని ఈ ప్రభుత్వాన్ని కుట్రలతో కుతంత్రాలతో గత చరిత్రను అనుభవంలాగా తీసుకొని ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ప్రయత్నంతో ఉన్నారా? ఈ రాష్ట్రం ఏ రకమైన పరిస్థితులలో ఉంది? ఎక్కడ పడితే అక్కడ ప్రాంతీయ విభేదాలు పెచ్చు మీరుతున్నాయి. ఉద్యమాలు ఒక పక్క, భావోద్వేగాలు మరో పక్క చెలరేగుతున్నాయి. బాధ్యత గల మీరు ఈ రాష్ట్రానికి దశ దిశ చూపిస్తారా? ప్రతిపక్ష నాయకులుగా ముఖ్యమంత్రి గారికి, మంత్రి మండలికి అండగా ఉంటూ ఈ రాష్ట్రంలో ఉన్న రాజకీయ సంక్షోభాలను సరైన దిశకు తీసుకురావాలనే భావన మీలో ఎక్కడా కనిపించడం లేదని మనవి చేస్తున్నాను.

ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది. ఉన్న పథకాలను నడిపించాలి. కొత్త పథకాలు ఎలా పెడతారు? ఏ రకంగా పెడతారు? గతంలో రాజశేఖర్ రెడ్డి గారు రచ్చబండ కార్యక్రమం పెట్టారు. ఆయన దీని గురించి మాట్లాడారు. ఆయన అకాల మరణం చెందారు. రాష్ట్రం అంతా దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఆయన చేపట్టిన కార్యక్రమాలను , ఆ మహా నాయకుడు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను , అభివృద్ధి కార్యక్రమాలను ఒక కోల్డ్ స్టోరేజ్‌లో పడవేయాలని, చరమ గీతం పాడాలని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు, శాసన సభ్యులకు ఆ ఆలోచన లేదని మనవి చేస్తున్నాను. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. దానికి

సంబంధించి రచ్చబండలో రేషన్ కార్డ్సు కావాలని, పెన్షన్‌లు కావాలని, ఇళ్లు కావాలని అప్లికేషన్సు ఇచ్చారని వాటిని చెత్తబుట్టలో వేశారని, వాటిని కిళ్లీ బడ్డీలకు, కిరాణా కొట్లకు వెళితే అక్కడ మీ అప్లికేషన్సు దొరుకుతాయని అన్నారు.

2011లో రచ్చబండ కార్యక్రమం-2 పెట్టారు. అయ్యా రచ్చబండకు ఎలా వెళ్లాలని ముఖ్యమంత్రి గారిని అడిగాము. అప్పుడు అప్లికేషన్సు తీసుకున్నాడు. వాటిని చెత్తబుట్టలో వేశారని ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు, దానికి జవాబు ఎలా చెప్పాలి, మాకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తారా అని ఆయనను అడిగాము. నేను అన్నీ ఆలోచన చేసి రచ్చబండ పెట్టాను. ఆ రోజు శ్రీమతి సోనియాగాంధీ గారు ఏ ఆలోచనతో ముఖ్యమంత్రిగా నన్ను పంపించారో , ఏ బాధ్యతతో పంపించారో, దాని కోసం ఎన్ని ఇబ్బందులు వచ్చినా , ఎన్ని ఆటుపోట్లు వచ్చినా, ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఎదుర్కొని రచ్చబండ-2కి వెళుతున్నాము. రేషన్ కార్డులు దరఖాస్తు చేసిన వారికి అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తున్నామన్నారు, పెన్షన్లు, ఇళ్ల పట్టాల పత్రాలు ఇచ్చాము, ఎక్కడా ఏ లోపం చేయలేదే. దీనిని ఎవరు రాజకీయం చేస్తున్నారు? అధికారం లేకపోతే ఉండలేని వారు 9 సంవత్సరాలు అధికారం అనుభవించి ఈ అధికారం లేకపోతే ఉండలేమని భావించిన వారు రచ్చబండ మీద రాళ్లు వేశారు.

సివిల్ సప్లైస్ శాఖకు ఎంత ప్రాధాన్యత వచ్చింది. ఆలోచన చేశారా? పేదవాడు వీసమెత్తు బంగారం కొనుక్కుంటే ఎంత సంతోషపడతాడో , తెల్ల రేషన్ కార్డులు కావాలని , ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్ని చోట్ల రేషన్ కార్డ్సు ఇచ్చాము. పోలీసులతో రచ్చబండ కార్యక్రమం చేశామన్నారు. ఆ ఖర్మ మాకు లేదు. ఈ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబుగారు ఈ సభలో ఉన్నారు. వారు చాలా సేపు మాట్లాడారు. స్పీకర్‌గారు వారికి రెండు గంటల సమయం ఇచ్చారు. కాని వారు నాలుగున్నర గంటలు మాట్లాడారు. వారికి ఆ అర్హత అనుభవం ఉంది. ఆ సమయంలో మీరు మాట్లాడిన మాటలు ఏమిటి? ఈ రాష్ట్రానికి, ఈ సభకు, రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగ పడేలా మాట్లాడారా? ఈ ప్రభుత్వం సక్రమంగా నడవడానికి ఉపయోగపడుతుందా? ఎక్కడైనా తప్పు చేసిన వాడికి మంచి ప్రవర్తన పొందడానికి ఆ మాటలు పని చేశాయా? మీరు ఏ రకంగా మాట్లాడారు?

(శ్రీమతి డి. అనసూయ నుండి అంతరాయం)

అమ్మా, తల్లీ మాట్లాడనివ్వమ్మా . తమరు మాట్లాడతానంటే నేను కూర్చుంటాను.

నేను బాబు అంటే మీకు బూతు పదంలా ఉంటే ఏమీ చేయలేను. చంద్రబాబుగారు ఆషామాషీ వ్యక్తి కాదు. ఏదో మీ ఎదురుగా కూర్చున్నారు, రోజూ చూస్తున్నారని అనుకోకండి. ఆయన జాతీయ స్థాయిలో ఎదిగిన నాయకుడు.

మ.1.10

అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న సమస్యలను అక్కడికి తీసుకెళ్లారు. ఆయన అవిశ్వాస తీర్మానం మీద మాట్లాడేటప్పుడు నాకు ఒక అనుమానం వచ్చింది. ఆయన ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టారా లేక యు.పి.ఏ ప్రభుత్వం పైన అవిశ్వాస తీర్మానం పెట్టారా అని అనుమానం వచ్చింది. బిల్‌క్లింటన్, బిల్‌గేట్స్‌తో శభాష్ అనిపించుకున్నారని మనం పత్రికలలో చూసాము. ఆయన ఎందుకు అవిశ్వాస తీర్మానం పెట్టారని ఈ రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏవో లుకలుకలున్నాయి, ఆ లుకలుకలతో మనం లబ్ధి

పొందుదాము, ఈ ప్రభుత్వాన్ని పడగొడదాము అని చూస్తున్నారు. 1995వ సంవత్సరంలో వారికి ప్యాకేజ్ అందింది. వైస్రాయ్ హోటల్ సాక్షిగా ప్యాకేజ్ తీసుకున్నారు. అది నిజం కాదా అని అడుగుతున్నాను. ఆ అనుభవంతోనే ఇన్ని మాటలు మాట్లాడుతున్నారు. చరిత్రను చింపివేస్తే చిరిగిపోదు, చరిత్రను చెరిపివేస్తే చెరిగిపోదు. అది గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : అధ్యక్షా, మిత్రులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రభుత్వం నడవడానికి మంచి సూచనలివ్వమని అన్నారు. మేము, నడవకూడదనే ఈ అవిశ్వాస తీర్మానం పెట్టాము. ఆయన అర్థం చేసుకోకపోతే ఎట్లా? అలిసిపోయే ఇక్కడిదాకా వచ్చాము. రెండవది, ఆయన వైస్రాయ్ ఉదంతాన్ని తీసుకొచ్చారు. ఇది డెమోక్రాటిక్ ప్రాసెస్‌తో జరిగిన నాయకత్వ మార్పు. శ్రీనివాస్ గారికి పెద్ద ఐడియా లేనట్లుంది. నాయకత్వ మార్పిడికి డెమోక్రాటిక్ ప్రాసెస్‌తో నాయకులందరూ ఎన్నుకుంటారు. నామినేటెడ్ పోస్టు కాదు, ఎలక్టెడ్ సార్. ఎం.ఎల్.ఏలందరూ కలిసి మా పార్టీని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకత్వ మార్పిడి చేసుకొని పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేసాము. అవుట్‌సోర్సింగ్ సి.యం కాదు సార్.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావు : అధ్యక్షా, ఆ మహానాయకులు రాజశేఖర రెడ్డి గారు చనిపోయి ఎక్కడున్నారో తెలియదు. ఆయన బతికున్నంత కాలం కాకుల్లాగ, గద్దల్లాగా పొడిచారు. ఆయన్ని కూర్చోనివ్వలేదు, నిలబడనివ్వలేదు. ఆ రోజు అవిశ్వాస తీర్మానం పైన అప్పుడు చీఫ్‌విప్ అయిన ఇప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడారు. మీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టింది, దేనికోసం పెట్టారు నాకు జవాబు చెప్పాలి అని అన్నారు. కాని వారు జవాబు చెప్పలేదు. పెన్షన్స్ ఇస్తున్నందుకా, ఇళ్లు ఇస్తున్నందుకా, ఆరోగ్య శ్రీ పథకం పెట్టినందుకా, జల యజ్ఞం పెట్టినందుకా, ఇందిర జల ప్రభ కార్యక్రమం పెట్టినందుకా అని అడిగారు. ప్రజాస్వామ్యంగా ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనమని తెలియజేస్తున్నాను. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు చాలా విషయాలు మాట్లాడారు. రామారావు గారి గురించి ఆయన చాలా గొప్పగా చెప్పారు. కనీసం చనిపోయిన తరువాత అయినా ఆయన గురించి గొప్పగా చెప్పినందుకు మా పార్టీ తరపున, రాష్ట్ర ప్రజల తరపున నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రామారావు గారు వైస్రాయ్ హోటల్‌కి వచ్చారా లేదా అని అడుగుతున్నాను. ఆయన మీద చెప్పులు విసిరారు. ఆయన ఆత్మ క్షోభించింది. ఆయన ఆ రోజు చనిపోయారా లేదా, ఒక్కరి దగ్గర జవాబు లేదు. ఇవ్వాళ చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారు. ఒక దయనీయ స్థితిలో వారున్నారు. వారికి నైతిక హక్కు ఏముంది? ఆయన చనిపోయే ముందు సింహగర్జన పెట్టారు. అప్పుడు ఒక ఇంటర్‌వ్యూ ఇచ్చారు. ఆ ఇంటర్‌వ్యూలో నా అల్లుడు చంద్రబాబునాయుడి నయవంచనకు గురయ్యాను, నా ఆత్మ క్షోభించింది, నేను మానసికంగా చనిపోయాను, నన్ను బతికించండి, విజయవాడలో సింహగర్జన పెడుతున్నాను, దాన్ని విజయవంతం చేయండి అని అన్నారు. అంతేకాకుండా, జామాత దశమ గ్రహం అన్న మాటను గుర్తుచేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డిచే అంతరాయం)

రావుల చంద్రశేఖర రెడ్డి గారూ, దురదృష్టం ఏమిటంటే, నా లాంటి చిన్న స్థాయి శాసన సభ్యులు ఒక పెద్ద నాయకుడి గురించి మాట్లాడే అవకాశం మీరు కల్పించారు. నేను సంతోషంతో మాట్లాడడం లేదు, బాధతో మాట్లాడుతున్నాను. ఒక నాయకుడి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి, అన్ని

వివరాలు తెలుసుకొని మాట్లాడాలి. అన్ని వివరాలు తెలుసుకొనే నేను మాట్లాడుతున్నాను. గడచిన శాసన సభలో అవిశ్వాస తీర్మానం పెట్టారు. అప్పటికీ, ఇప్పటికీ ఏమిటి తేడా అని అడుగుతున్నాను. ఎక్కడా తేడా లేదు, ఒక్క పదం పొల్లు పోలేదు ముఖ్యమంత్రి మారారు, అప్పటి ముఖ్యమంత్రి అయిన రాజశేఖర రెడ్డి గారు మరణించారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన కొడుకుని కూడా వదిలిపెట్టలేదు. ఆయన పై దుమ్మెత్తి పోశారు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు అప్పుడు చెప్పారు. ఆయన కొడుకు గురించి ఈ సభలో మాట్లాడడం సబబు కాదు, మీ స్థాయి కాదని చెప్పారు, మాట్లాడకూడదని చెప్పారు, అన్నింటికీ వివరాలు తెలియజేశారు. అవినీతి గురించి గొంతెత్తి మాట్లాడే ప్రతిపక్షనాయకుల గురించి ఒక మాట చెబుతున్నాను. అవినీతి నిర్మూలన కోసం కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఒక కుంభకోణంలో కేంద్రమంత్రి ఏ.ఎస్. రాజాను, కనిమొళిని అరెస్ట్ చేయించారు. ఇక్కడ గాలి జనార్ధన్‌రెడ్డి గారు అరెస్ట్ అయ్యారు. చంద్రబాబు నాయుడు గారి పై హైకోర్టు సిబిఐని మూడు నెలల్లో నివేదిక ఇవ్వమని ఆదేశించింది. ఆ విధంగా ఎందుకు ఇచ్చింది? ఇది ఒక సున్నితమైన సమస్య. అందులో నిజాలున్నాయా, ఆధారాలున్నాయా అన్నది మూడు నెలల్లో తేలుతుంది. అలాంటి ఆరోపణలున్న వ్యక్తులు , పార్టీ ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ గురించి, కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి, ముఖ్యమంత్రి గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని అడుగుతు న్నాను. ఏ మోరల్స్‌తో అవిశ్వాస తీర్మానం పెట్టారు? వారికున్న నైతికత ఏమిటి?

అధ్యక్షా, వారిని వ్యక్తిగతంగా దుమ్మెత్తి పోయాలని కాదు. వారు అవిశ్వాస తీర్మానంలో చాలా విష యాలు మాట్లాడారు. అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం గురించి ప్రస్తావించారు. నేను వేరే ఉద్దేశ్యంతో మాట్లాడలేదు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయి సంవత్సర కాలం పూర్తయ్యింది. ఈయన వచ్చాడులే, ఏ విధమైన పథకాలు పెడతారు, ఉన్న పథకాలను కొనసాగిస్తారా లేదా, ఉన్న పథకాలు కుంటుపడతాయా, కొత్త పథకాలు తీసుకొస్తారా అని అనుకున్నారు. కొత్త పథకాలు తీసుకొస్తారనే ఆలోచన ఎవరికీ రాలేదు. ఎందుకంటే, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు ఆ రకంగా ఉన్నాయి. అందులో మొదటిది మీ సేవ కార్యక్రమం. 21 వ శాతాబ్దంలో మనం అడుగుపెట్టాము. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయో గించుకొని మీ సేవ అని పెట్టాము. ఐ.టి ముఖ్యమంత్రి అని చెప్పుకున్న చంద్రబాబు నాయుడు గారిని వారు అవమానించకూడదు. ఆయన ఇన్‌కంబరెన్స్ సర్టిఫికేట్, 10(1) , ఇన్‌కమ్ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికేట్ వంటివన్నీ పదిహేను నిమిషాలలో వచ్చే ఒక పైలెట్ ప్రాజెక్టును చిత్తూరు, కృష్ణా జిల్లాలలో పెట్టారు.

మ.1.20

రాబోయే కాలంలో అనగా 2012లో అన్ని జిల్లాల్లో కూడా దాదాపు 50 సేవల వరకు అందులో పొందే విధంగా కార్యక్రమం చేపట్టారు. రచ్చబండ-1, రచ్చబండ-2 కింద ఇందాక మీకు సవివరంగా వివరించాను. రూపాయికి కిలో బియ్యం పథకం గురించి చాలా అపహాస్యంగా మాట్లాడుతున్నారు. అలా మాట్లాడడం ఎన్టీ రామారావు గారిని, రాజశేఖర రెడ్డి గారిని అవమానించినట్లే. మనం రెండు రూపాయలకు కిలో బియ్యం ఎందుకు ఇచ్చాం? ఏ పరిస్థితుల్లో ఇచ్చాం? రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చినా మరొక పక్క ధరలు పెరిగిపోతున్నాయి.

(తెదేపా సభ్యులు శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస రావుః ఆగు అక్కా. ఒక పక్క ధరలను అదుపు చేయడంలో కష్టతరమవుతుంది. జాతీయ స్థాయిలో ధరల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో ఎంతో కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో రూపాయికి కిలో బియ్యం రాష్ట్రంలో ఇవ్వడం రాష్ట్రంలో నైతికతతో కూడిన చిత్తశుద్ధి అని, పనిచేసే ముఖ్యమంత్రిగా ఏ బాధ్యత శ్రీమతి సోనియా గాంధీ గారు అప్పచెప్పారో, ఆ బాధ్యతను నిర్వర్తించాలి.

(తెదేపా సభ్యులు శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

మా ముఖ్యమంత్రి గారు ఎవరి తలో కొట్టి ముఖ్యమంత్రి పదవిలో కూర్చోలేదు. మాకంటూ ఒక హైకమాండో ఉంది. 125 సంవత్సరాల చరిత్ర కగిలిన కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొందో................

(అంతరాయం)

అయ్యా నన్ను కాదు, కాంగ్రెస్ పార్టీ కింద పనిచేసిన మీ నాయకుడిని అడగండి తెలుస్తుంది. మీ చంద్రబాబు నాయుడు గారిని అడగండి. 1979లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఆ తరవాతనే ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ అంటే సంపూర్ణమైన అవగాహన ఉంది. వ్యక్తులు తప్పు చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీ తప్పు చేయలేదు. ఈ దేశంలో అధికారంలో ఉన్నా, లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జవాబుదారీగా పని చేసింది. అదే బాటలో ముఖ్యమంత్రి గారు ముందుకు వెళుతున్నారు. ఇవాళ ఇపుడున్న సంక్లిష్టమైన పరిస్థితిలో మంచి కార్యక్రమాలు తీసుకొని ధరల నియంత్రణకు మానిటరింగ్ చేపట్టారు. విద్య అంటే బూతు పదం లాగా ఉంది. విద్యా పక్షోత్సవాలు జరిపి నిరక్షరాస్యులైన వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కొన్ని నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకున్నారు. ప్రభుత్వోద్యోగాలు ఎపుడైనా చూశామా?

(తెదేపా సభ్యులు శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

లక్షా పది వేల ఉద్యోగాలు, అందులో 12 వేల ఉద్యోగాలు గెజిటెడ్ ఉద్యోగాలు, మిగిలినవన్నీ నాన్-గెజిటెడ్ ఉద్యోగాలు. అందులోనూ ఎటువంటి శాఖలలో ఉద్యోగాలంటే, పంచాయతీరాజ్, ఎక్సైజ్, హోం, ఇంజనీరింగ్, మున్సిపల్ పరిపాలన, ఇంధన శాఖలు. ఇప్పటికే గ్రూప్-1 ఉద్యోగాలకు పరీక్షలు జరిపారు. ఎటువంటి పరిస్థితుల్లో పరీక్షలు జరిపారు? ఎవరైనా పరీక్షలు పెడతారా, పెట్టగలుగుతారా? పెడితే, ఖబడ్దార్ ముఖ్యమంత్రీ, నీ అంతు చూస్తాం, ఎలా పెడతారో చూస్తాం అంటే ముఖ్యమంత్రి ఒకటే చెప్పారు. ఇపుడున్న యువకుల కోసం బలిదానం చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను కానీ యువకుల భవిష్యత్తును తాకట్టు పెట్టదలచుకోలేదని పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి గ్రూప్-1 మరియు 2 పరీక్షలు నిర్వహించారు. ఇంకా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తున్నారు. అది అభివృద్ధి కాదా? అభివృద్ధికి ఎందుకు ఆటంకాలు సృష్టిస్తున్నారు? ఇపుడున్న సంక్లిష్టమైన సమస్యలను గురించి ఆలోచన చేయడంలేదు. పరివర్తనకు ఎందుకు ప్రయత్నం చేయడం లేదు?

మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెప్పారు. నిజమే, అది అందరికీ బాధ కలిగిస్తుంది. మహిళల మీద అత్యాచారాలు జరిగినందుకు బాధగానే ఉంది. ఎవరి హయాంలో

అటువంటివి జరిగినా బాధగానే ఉంటుంది. అనాదిగా మహిళలకు జరుగుతున్న అన్యాయాల్లో భాగంగానే ఇపుడు కూడా జరుగుతున్నాయి. ప్రభుత్వం వేరు, ప్రతిపక్షం వేరు. ఇటువంటి విషయాలను ప్రస్తావించి ప్రభుత్వంపై రాళ్లు వేయడం చాలా పొరపాటని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సమాజంలో అట్టడుగున జీవిస్తున్న ప్రజానీకం గురించి ఆలోచన చేసే ముఖ్యమంత్రి గారు ఇవాళ స్టేట్ మిల్క్ మిషన్‌ను ఆరు వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రారంభించారు. సాగు రైతుకు అభయ హస్తం అనే పథకం కూడా పెట్టారు. నిన్ననే రైతులకు పంట రుణాల మీద జీరో వడ్డీకే లక్ష రూపాయల లోపు వరకు వడ్డీ లేదని చెప్పారు.

ఇందిరా క్రాంతి పథం, పావలా వడ్డీ పథకం రాజశేఖర రెడ్డి గారు ప్రారంభించారు. పావలా వడ్డీ కూడా లేకుండా వడ్డీ లేని రుణం ఇచ్చి మహిళలకు ఈ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ఆయన కూర్చోవడం చాలా మందికి ఇష్టం లేదు, జీర్ణించుకోలేకపోతున్నారు. ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారు? అది నా ఆస్తి, నా సొత్తు అనుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు రాజశేఖర రెడ్డిగారు అధికారంలో ఉన్నప్పుడు ఇదే భావన, ఆతృత వ్యక్తపరిచారు. రాజశేఖర రెడ్డి గారిని అప్పుడు పదవి నుంచి దించివేసి తాను కూర్చుందామనుకున్నారు. కానీ ఎవరు కూర్చున్నారు? ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్య విలువలు మరే ఇతర పార్టీలో లేవు. చాలా విషయాలు మాట్లాడాలి. ప్రతిపక్ష నాయకుల ప్రసంగం విన్న తరవాత అందులో చాలా విషయాలు ఉంటాయి, ఈ రాష్ట్రాభివృద్ధికి, పురోభివృద్ధికి నిర్దిష్టమైన కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొంటుంటే దానిని సరిదిద్దేందుకు సక్రమమైన మార్గాలను తీసుకవెళతామనే భావన మాకు కలిగింది. కానీ ఆయన రైతు పోరు బాట పట్టారు. దేనికి పట్టారు? నా తొమ్మిది సంవత్సరాల కాలంలో రైతులకు ఏడు గంటలు కరెంటు ఇచ్చానని పోరుబాట పట్టారా? లేక ఆయన కాలంలో రైతుల ఆత్మహత్యలు జరగలేదని, వారందరూ సుభిక్షంగా ఉన్నారని, ఈ ప్రభుత్వం వ్యవసాయానికి ఏడు గంటల విద్యుత్ ఇవ్వడం లేదని, ఆత్మహత్యలు జరుగుతున్నాయని పోరు బాట పట్టారా? లేక 1200 కోట్ల రూపాయల రుణ మాఫీ ఈ ప్రభుత్వం చేసింది, నేను చేయలేదని పోరుబాట పట్టారా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం దేని కోసం కట్టుబడి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాలన చేయడం చాలా కష్టం. ఆయనకంటే సెల్ఫ్ కమాండ్. ఆయనకు ఎవరూ నాయకులు లేరు. ఆయనే నాయకుడు. ఆయనే దానికి చక్రవర్తి. ఆయన మాటే చెల్లుబాటు. His will is law. ఆయన చెప్పిందే చట్టం. కానీ మా ముఖ్యమంత్రికి అలా ఉండదు. మా పార్టీ పూర్తిగా డెమాక్రటిక్ పార్టీ. ప్రజాసామ్య విలువలు కూడుకున్న పార్టీ. మాకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉంది, అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉంది.

(తెదేపా సభ్యులచే అంతరాయం)

నియంతృత్వ పోకడలతో కూడుకున్న పార్టీ కాదు. శ్రీమతి సోనియా గాంధీ గారు యూపీఏలో తిరుగులేని నాయకురాలు.

(తెదేపా సభ్యులచే అంతరాయం)

సూట్‌కేస్‌లు వైస్రాయ్ హోటల్‌కు తెచ్చారేమో మాకు ఇవ్వలేదు. అయ్యా, దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు ఒక పుస్తకం రాశారు. ఆ పుస్తకంలో చరిత్ర అంతా ఉంది. మొన్న ఈ మధ్యనే సర్క్యులేట్ చేశారు.

(తెదేపా సభ్యులచే అంతరాయం)

అయ్యా ఒక్క నిమిషం. ఇవాళ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు గురించి ఒక విషయం మాత్రం సభలో చెప్పాలి. నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన తరవాత, అట్లాగే చంద్రబాబు నాయుడు గారు పాలన చేసిన తరవాత మా నాయకుడు డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు పాలన చేసిన తరవాత ఆ స్థానంలో ముఖ్యమంత్రిగా కూర్చుని ప్రజలను మెప్పించాలంటే ధైర్యం ఉండాలి, చిత్తశుద్ధి ఉండాలి, ఆత్మవిశ్వాసం ఉండాలి. ఒక రకంగా తన మీద తనకు నమ్మకం కావాలి, అటువంటి నమ్మకాన్ని, చిత్తశుద్ధిని, ఆత్మవిశ్వాసాన్ని కలిగినవారు కనుకనే కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఇవాళ పరిపాలన ప్రజారంజకంగా నడుపుతున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెబుతున్నాను.

మ.1.30

పచ్చ కామెర్లు ఉన్న వారికి లోకమంతా పచ్చగానే కనబడుతుంది. మీకు కూడా ఆ రకంగానే కనిపిస్తున్నది. పంచదార కూడా మీకు చేదుగా ఉంటున్నది. "అయ్యా గతంలో అవిశ్వాస తీర్మానం పెట్టారు, ఇదే పద్ధతిలో మీరు మాట్లాడారు, అందుకే ప్రజలు మనల్ని తిరస్కరించారు, ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు, మా గతి ఇలా ఉంది, ఇప్పుడు మళ్లీ అవిశ్వాస తీర్మానం మీరు పెట్టారు" అని ఎందుకు మీరు మీ నాయకునికి చెప్పలేక పోతున్నారు?

(శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

సీతక్కా కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకక్కా? ఆ మహానుభావుడు (చంద్రబాబు నాయుడు గారినుద్దేశించి) ఇంత వరకూ శ్రద్ధగా వింటుంటే మీరెందుకు అక్కా మమ్మల్ని ఇబ్బంది పెట్టడం? కూర్చోండి. ఈ రోజు కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆయన స్టైల్ ఆఫ్ ఫంక్షనింగ్‌ను మీరు ఒక్కసారి పరిశీలన చేయాలి. ఎందుకంటే ఆయన ఎవర్నీ విమర్శించ లేదు. ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతుంటాయి. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి గురించి కామెంట్ చేస్తున్నారు. ఏ పార్టీలో ఉన్న వాళ్లైనా సరే తమ జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రిగా వచ్చి కూర్చున్నారని సంతోష పడాలి. కానీ ఆయనకు సంతోషం లేదు. ఈర్ష్య, అసూయ, ద్వేషం ఉన్నాయి. నా కళ్ల ముందు పెరిగిన వ్యక్తి ఆ సీట్లో కూర్చోవడమా అనే భావనతో ఆయనకు మోకాలడ్డు వేస్తున్నారు.

ముఖ్యమంత్రి గారు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకటి, రెండు కాదు, ఆయనకు ఇంటా బయటా కూడా సమస్యలే. గతంలో చంద్రబాబు నాయుడు గారు ఎక్కడ కాలు పెడితే అక్కడ కరువే. వేలు పెడితే వరదలే. ఆ రకంగా ఉండేది. కానీ ఈ రాష్ట్రానికి కిరణ్ కుమార్ రెడ్డి గార్ని ఏ ముహూర్తాన సోనియా గాంధీ గారు పంపించారో అందరూ అలాగే అనుకున్నారు. కానీ ఇప్పటికి తెలిసింది కిరణ్ కుమార్ రెడ్డి గారేమిటో. ఆయన సమర్ధత ఏమిటో, ఆయన చిత్తశుద్ధి ఏమిటో. "మీ పాలన బాగుంది, నువ్వెళ్లు, నీకు కష్టాలు ఎదురవుతాయి, నీకు అండగా మేముంటాం, ప్రజలు అండగా ఉంటారు, శాసన సభ్యులు అండగా ఉంటారు, నువ్వు కార్యక్రమాలు చెయ్యి" అని సోనియా గాంధీ గారు చెప్పి పంపించారు. 2014 ఎన్నికల్లో కూడా మీ సీట్లు భద్రంగా అక్కడ ఉన్నాయి, మనుషులు మారవచ్చు గానీ అవి అక్కడే ఉంటాయని చెప్పారు. 2014 లో కూడా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోనే ఎన్నికలు జరుగుతాయని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎందుకు ఈ ప్రభుత్వాన్ని కూల దోల్చాలి, ఎవరైనా ఈ ప్రభుత్వాన్ని కూలదోల్చాలని ఆలోచన చేసే శక్తులకు నేను హృదయపూర్వకంగా విన్నవించు కుంటున్నాను. మా మిత్రులకు కూడా నేను హృదయ పూర్వకంగా విన్నవించుకుంటున్నాను. ఏవైనా చిన్న చిన్న విభేధాలుంటే మనం పరిష్కరించుకుందాం. మన పార్టీని సోనియా గాంధీ గారి నేతృత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి తీసుకు వచ్చారు. ఇవాళ ఆయన ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ ఆశయాలన్నీ కిరణ్ కుమార్ రెడ్డి గారు నెరవేస్తున్నారు. ఈ పార్టీని నిలబెట్టుకోవాలి, ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు కోవాలి. మనమేదైనా తప్పు చేస్తే జాతి మనల్ని క్షమించదు, రాజశేఖర్ రెడ్డి గారి ఆత్మ క్షోభిస్తుంది. ఆయన ఆత్మ క్షోభించేలాగా మనం ప్రయత్నం చేస్తామా లేదా ఆయన ఆత్మ బాగుండేలా మనం ప్రయత్నం చేస్తామా అనేది మనమందరం ఆత్మ విమర్శ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ముఖ్యమంత్రి గారు ఈ రోజు ఎంత డెమొక్రటిక్‌గా వెళుతున్నారో నేను చూస్తున్నాను. మీ శాసన సభ్యులు కూడా చెబుతున్నారు, అయ్యా చంద్రబాబు నాయుడు గారు మా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రక్కన కూర్చుని మా సమస్య చెప్పుకునే పరిస్థితి లేదు, కానీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఎంత ప్రజాస్వామ్య పద్ధతిలో వెళుతున్నారంటే ఏ శాసన సభ్యుడు వెళ్లినా మీ కష్టమేమిటి, మీ నియోజక వర్గానికి ఏమి కావాలి, మీకున్న సమస్యలేమిటి అని అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి ఈ రోజు ముందుకు వెళుతున్నారు. ఎన్నో రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు ఆయన చేపడుతున్నారు. పాత కార్యక్రమాలన్నీ ముందుకు తీసుకు వెళ్లాలంటే చాలా కష్టం. ఆయన కాబట్టి ఆయనలో ధైర్యం ఉంది కాబట్టి, ఆయనలో సత్తా ఉంది కాబట్టి ఈ ప్రభుత్వాన్ని అన్ని పథకాలతో ముందుకు తీసుకు వెళతున్నారని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు క్రైస్తవులకు, మైనార్టీలకు ఈ ప్రభుత్వం మీద నమ్మకం, విశ్వాసం పెరిగాయి. ఈ ప్రభుత్వం మనకు అండగా నిలుస్తుందనే నమ్మకాన్ని ముఖ్యమంత్రి గారు కలుగ చేశారు. ముఖ్యమంత్రి గారు ఆఫీసు రూముకే అంకితమై పోయి బజారులోకి వచ్చి ప్రజల్ని కలుసు కోగలుగుతారా, ప్రజా సమావేశాల్లో పాల్గొనగలుగుతారా అని అందరూ అనుకున్నారు. శభాష్ కిరణ్ కుమార్ రెడ్డి గారూ, మీరు పాల్గొన్నారు, రచ్చబండ కార్యక్రమాల్లో మీరు పాల్గొన్నారు, ప్రజల కష్టాలు మీరు విన్నారు, ప్రజల బాధలు మీరు విన్నారు, ప్రజలకు ఏమేమి కావాలో మీరు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎక్కడైనా మనకు దండలు వేస్తారు, మనల్ని తిడతారు, పొగుడుతారు, ఛీత్కరించుకుంటారు అది మన మీద వ్యక్తిగతంగా కాదని అర్థం చేసుకున్నారు. ఏ మహిళలైతే ధరలు విపరీతంగా పెరిగి పోయాయని అనుకున్నారో, అట్లాంటి వారికే కిలో బియ్యం రూపాయికే ఇస్తూ పౌర సరఫరా శాఖను పటిష్టం చేయడానికి, మనం ఏదైతే సరుకును సప్లై చేస్తున్నామో అవి కాకుండా అదనంగా కూడా మనం సప్లై చేయాలి, దానికి కావలసిన కసరత్తు మీరు చేయండి అని శ్రీధర్‌బాబు గారికి ఆయన నిర్దిష్టమైన ఆదేశాలిచ్చారు.

ముఖ్యమంత్రి గారికి ఖాళీ సమయం ఎక్కడుంది? సకల జనుల సమ్మె జరుగుతుంటే ఆయన ఎన్నో బాధలు పడ్డారు. కొత్త చెప్పులు తొడుక్కున్నారు కదా చాలా బాగుందని నర్సింహులు గారి లాంటి పెద్దలు అనుకుంటుంటారు. ఈ ప్రభుత్వాన్ని మీరు వేలెత్తి చూపెట్టే వ్యక్తి, నిర్దిష్టంగా మాట్లాడే వ్యక్తి కాబట్టి వారు వినాలి. కొత్త చెప్పులు కొనుక్కుంటే బాగున్నాయని అందరం అనుకుంటాం. కానీ ఆ చెప్పులు కుడతాయో లేదో వేసుకున్న వ్యక్తికి తెలుస్తుంది. అలాగే ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత ఎన్ని బాధలున్నాయి, ఎన్ని

కష్టాలున్నాయి. ఆయన చీఫ్‌విప్‌గా, స్పీకర్‌గా పనిచేశారు, కానీ మంత్రిగా పని చేసిన అనుభవం లేదని మీరన్నారు. అయినా సరే ఆయన తట్టుకున్నారు. ఆయన మనస్సును గాయపెట్టారు, బాధ పెట్టారు. ఆయనలో ఆవేశాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేసారు. అయినా ఎక్కడా నిండు కుండ తొణక లేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు మనకు బాధ్యతను అప్పజెప్పారు, ఆ బాధ్యతను మనం విస్మరించ కూడదు, ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనే ధైర్యంగా ఉండాలని అనుకున్నారు. అందుకనే సకల జనుల సమ్మెలో ఎవరు సహకరించినా, సహకరించక పోయినా, భగవంతుడి సహకారం ఉందని, పేద ప్రజలకు ఇబ్బందులు తొలగించే కార్యక్రమానికి మనం పూనుకోవాలని ఆయన ఎన్ని కష్ట నష్టాలు ఎదుర్కున్నా చివరకు విజయవంతం అయ్యారు. ఎలా విజయవంతం అయ్యారంటే ఉద్యమం చేస్తున్న ఉద్యమకారుల గురించి మాట్లాడకూడదు, వాళ్లు వాళ్ల ప్రాంతం కోసం ఉద్యమం చేసుకుంటున్నారు, వాళ్ల మనసు గాయ పరచకుండా, ఇంకొక ప్రాంతం వాళ్ల మనసు గాయ పరచకుండా ఆయన ఒకే లక్ష్యంతో ఉన్నారు. పేద ప్రజలకు సరుకులు అందించాలి, పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలి, పేద ప్రజలు ఎవరైతే అట్టడుగున జీవిస్తూ అన్నమో రామచంద్రా అని విలపించే దరిద్ర నారాయణులకు కావలసిన శక్తివంతమైన కార్యక్రమాలన్నీ ముందుకు తీసుకు వెళ్లాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారంటే అది ఆయనకున్న ఆత్మస్థైర్యం కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను.

ఈ రోజు కొన్ని విషయాలు మనం నిర్దిష్టంగా చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ రాష్ట్రంలో మనం ఎన్నో పరిస్థితులను చూశాం. నేను ఒక్కటే బాధ పడుతున్నాను. చంద్రబాబు నాయుడు గారి లాంటి అపార అనుభవం ఉన్న వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రి హోదాలో ప్రతిపక్ష నాయకుడిగా 2004 నుంచి ఇప్పటి వరకూ ఆయన అనుభవం సంతరించుకున్న వ్యక్తి, నాలుగు గంటల సేపు మాట్లాడితే అందులో ఏమన్నా పస ఉందా అని నేను అడుగుతున్నాను. మీరు ఆత్మ విమర్శ చేసుకోండి. నిజమే మా నాయకుడు మాట్లాడిన దాంట్లో పస ఉంది, నిజాయితీ ఉందనుకుంటే సరే. నేనైతే ఒక్కటే అనుకుంటున్నాను. ఈ ప్రభుత్వాన్ని ఏదో రకంగా పడగొట్టాలి, ఈ ప్రభుత్వంలో చిచ్చు పెట్టాలి, ఇతరులకు ఉన్న బలహీనతల్ని ఉపయోగించుకోవాలి అనే ఆలోచనలు తప్ప వేరే రకమైన ఆలోచనలతో ఈ అవిశ్వాస తీర్మానం పెట్టలేదని నేను తెలియచేస్తున్నాను.

ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ఈ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి అవిశ్వాస తీర్మానం పై చేస్తున్న ప్రసంగంపై నేను చాలా ఆసక్తిని వెలిబుచ్చాను. తెలిసో తెలియకో ప్రభుత్వం ఏదన్నా తప్పు చేస్తే ఆ తప్పును సరిదిద్దే విధంగా ముందుకు పోతారని అనుకుంటే ఆయన ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించే విధంగా మాట్లాడారు. ఈ రోజు ప్రజలకే అనుమానం కలుగుతున్నది. అవిశ్వాస తీర్మానం అంటే ఏమిటి, ఈ ప్రభుత్వాన్ని సక్రమంగా నడిపించడానికి కావలసిన కార్యక్రమాలను ప్రతిపక్షాలు అందించగలగాలి.

మ.1.40

ఆ రకమైన పొంతన లేదు. అందరూ బయట గాబరా పడుతున్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టారంట కదా. ఈ ప్రభుత్వం ఏదో అయిపోతుందంట కదా! ఏమిటి పరిస్థితి అని. మా ముఖ్యమంత్రి గారు ఆ రకమైన ఆలోచనలో లేరు. మనకు అప్పజెప్పిన బాధ్యత, మన శాసన సభ్యులకు అప్పజెప్పిన బాధ్యత, మన ప్రభుత్వానికి అప్పజెప్పిన బాధ్యత మనం ప్రజలకు సేవలు అందించడమే, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందించడమే మనం బాధ్యతగా తీసుకోవాలి అని ఇవాళ వేరే రకమైన ఆలోచన లేకుండా ఆయన ముందుకు వెళుతున్నారు.

ఏదేమైనా సంక్లిష్టమైన పరిస్థితుల్లో, శాంతిభద్రతలు కాపాడేటటువంటి ఒక ముఖ్యమంత్రి వారు. శాంతి భద్రతలు కాపాడటమంటే మామూలు విషయమా అధ్యక్షా! ఇవాళ మూకుమ్మడిగా ఎక్కడైనా ఊరేగింపులు జరుగుతుంటే పోలీసులు కొంచెం ముందుకు వస్తారు. ఎందుకంటే ఎక్కడైనా అల్లర్లు జరుగుతున్నాయా చూద్దామని. ఈ లోపు ప్రభుత్వం దమననీతితో వాళ్లను ఖాళీ చేయించామంటారు. వాళ్లకు ముందుకు వెళితే గొయ్యి, వెనక్కు వెళితే నుయ్యి. అలాగని వాళ్లకు మేము సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ప్రతి వ్యవస్థలో కూడా లోపాలుంటాయి. ఆ లోపాలు నిజంగా సరిదిద్దే కార్యక్రమంలో గాని, అట్లాంటి శాంతిభద్రతలు కాపాడటంలో గాని ఈ ప్రభుత్వం ఎంతో ముందుందని మాత్రం నేను హృదయపూర్వకంగా చెబుతున్నాను.

గిరిజనులకు సంబంధించి భూమి హక్కుల చట్టం ఏదైతే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందో, దాన్ని అమలు చేసినటువంటి ఘనత ఈ ముఖ్యమంత్రి గారికే దక్కిందని మాత్రం నేను హృదయపూర్వకంగా చెబుతున్నాను. భారతదేశంలోనే అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలను అమలు చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందని నేను హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అంతేకాదు ఇవాళ అనేకమైన సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించి ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం కూడా వుందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు వారు చేసినటువంటి ప్రసంగంలో వారిని వెళ్లి ఆలోచించుకోమనండి. శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారిని వ్యక్తిగతంగా వాళ్లు విమర్శిస్తున్నారు. ఏమని – మీ తమ్ముడు పరిపాలన చేస్తున్నాడు, మీ కుటుంబ సభ్యులు పరిపాలన చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇవాళ హైకోర్టు సిబిఐ ఎంక్వైరీ వేసి మూడు నెలల్లో నివేదిక ఇవ్వమంది. ఎవరిమీద ఇచ్చింది? కుటుంబ సభ్యుల మీదే ఇచ్చింది. కాబట్టి, ఆయనకు ఒక్కటే అక్కసు. నా మీద ఇన్ని మచ్చలున్నాయి గనుక, నా మీద ఇన్ని ఆరోపణలున్నాయి గనుక కిరణ్ కుమార్ రెడ్డి గారి మీద ఏ ఆరోపణలు లేవు, స్వచ్ఛమైన మనిషిగా వున్నాడు, అవినీతి రహితమైన, పారదర్శకతతో కూడిన పాలన అందిస్తున్నాడు కాబట్టి ఇటువంటి మనిషి మీద మనం బురద చల్లితే సరిపోతుంది అని భావించి, ఏ రకమైన బురద చల్లాలో తెలియక ఆయన దగ్గర పెన్ను వుంటే ఆ పెన్ను ఇంకు కూడా వేయాలన్న ప్రయత్నం చేసే విధంగా చేయడం మాత్రం తప్పుడు సాంప్రదాయమని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఆయన మనస్సులో హాయిగా వ్యవసాయం దండగ అని చెప్పినట్లుగా పెద్దలందరూ కూడా మాట్లాడారు. నిన్న కరువు మీద చర్చ జరిగింది. ఎన్ని గంటల పాటు చర్చ జరిగింది అధ్యక్షా? ఇవాళ మాట్లాడిన మాటల్లో కరువు మీద ఎందుకు మాట్లాడలేదు? నిన్న కరువులో కొన్ని విషయాలు మాట్లాడాడు. ఈ ప్రభుత్వం ఎక్కడైనా, ఏ రైతుకైనా అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం పైసలు లేకుండా, ఇంకా ఘోరమైన పరిస్థితుల్లో వుంటే కోటీ ఇరవై లక్షల మంది ఫార్మర్స్‌కు గాని, మహిళలకు గాని ఆయన ఇంట్రెస్ట్ వెయివ్ ఆఫ్ చేస్తే అటువంటి ముఖ్యమంత్రికి ఎందుకీ అపనిందలని అడుగుతున్నాను. బలమైన ప్రతిపక్షంగా ఈ ప్రభుత్వాన్ని మీరు నడిపించండి. కానీ మీకు ఎన్నికలు కావాలి. ఎన్నికల్లో గెలుస్తారా అంటే మీరు గెలవలేరు. కాంగ్రెస్ పార్టీకే అధికారం పట్టం కడుతుంది. తిరిగి ఎన్నికలు పెడితే అధికారంలోకి రావాలని, పబ్బం గడుపుకోవాలని ప్రయత్నం చేసే మీలాంటి నాయకులు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని మాత్రం నేను హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఎవరి మీదా మాకు వ్యక్తిగతమైన కక్షలు లేవు.

కాంగ్రెస్ పార్టీలో ఫలానా వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాడంటే, అతన్ని ఆ కుర్చీలో కూర్చోబెట్టి గౌరవించే సంస్కృతి, సాంప్రదాయమే మాకు కాంగ్రెస్ పార్టీ నేర్పింది తప్పితే, వేరే రకంగా నేర్పలేదని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఒక్కటే చాలామందిని హృదయపూర్వకంగా కోరుతున్నాను. ఇవాళ అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ వారు కాకుండా, వేరే పార్టీ వాళ్లు ఎవ్వరైనా ఆలోచన చేస్తే, అందులో ప్రథమంగా కాంగ్రెస్ పార్టీతో సంబంధముండి, బాంధవ్యముండి, అనుబంధమున్నటువంటి నాయకులు ఎవరైనా ఆలోచన చేస్తే అంతకన్నా గోహత్య ఇంకొకటి వుండదని మాత్రం ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారిని నరనరాన మానసికంగా క్షీణించేలాగా, హింసించేలాగా ఒక్కరోజు కూడా ఒక్క క్షణం కూడా కుర్చీలో కూర్చోనివ్వకుండా చేసిన పార్టీ ఏదైనా వుందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీనే. అటువంటి తెలుగుదేశం పార్టీని కూకటి వేళ్లతో పెకలించాలని డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు నిరంతరం కూడా ప్రయత్నం చేశారు. అదే మాదిరిగా ఇవాళ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. కిరణ్ కుమార్ రెడ్డి గారు అదేబాటలో వెళుతూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్నటువంటి, ఒక నియంతలా ప్రవర్తిస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నాన్ని అడ్డుకునే విధంగా కిరణ్ కుమార్ రెడ్డి గారిని మనం నిలబెట్టుకోవాలి. కిరణ్ కుమార్ రెడ్డి గారిని నిలబెట్టుకోవడమంటే, ఆయన ముఖ్యమంత్రి పదవిని నిలబెట్టుకోవడం కాదు. ఈ రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడినట్టి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం కాకుండా, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం. కాబట్టి, అటువంటి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవద్దని హృదయపూర్వకంగా నేను ప్రతి ఒక్క సభ్యునికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

ఇదంతా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి పాలనకు నేనేదో వత్తాసు పలకడం లేదు. ఎక్కడా వారిని ఎంచడానికి లేదు. మంత్రులందరూ పనిచేస్తున్నారు. ఏ రకమైన లోపాలున్నా వాటిని తొలగించుకుంటూ, లోప భూయిష్ట విధానాలుంటే సరిదిద్దుకుంటూ, ఒక చక్కనైన మార్పులతో ముందుకు వెళుతూ ఈ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే.. ఇవాళ ఒక బీహార్ విషయం తీసుకోండి. అలాగే, ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఒక రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌నో తీసుకుంటే మన రాష్ట్రంలో వున్నటువంటి సంస్కృతి, సాంప్రదాయాలు గాని, మన రాష్ట్రంలో వున్నటువంటి ప్రేమాభిమానాలు గాని వేరే ఏ రాష్ట్రంలో వున్నాయి! ఇతర రాష్ట్రాల్లో ఆ సంస్కృతి లేదు. ఎన్నో భిన్న కులాలతో, వివిధ సంస్కృతులతో ఒక వసుదైక కుటుంబంగా మనం ముందుకు వెళుతున్నాం. కాబట్టి, ఇటువంటి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయొద్దు. ఈ ప్రభుత్వాన్ని సక్రమంగా నడిపించేందుకు కావాల్సిన కార్యక్రమం మీరు చేయాలని కోరుతున్నాను.

ఏదైతే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి శ్రీ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి గారి మీద, అలాగే ఆయన మంత్రివర్గం మీద అవిశ్వాసం పెట్టారో అవన్నీ నిరాధారమైనటువంటి ఆరోపణలు. వాటికి ఏ రకమైన ఆధారాల్లేవు. ఇది కేవలం అక్కసుతో, ఉక్రోషంతో, ఈర్ష్యతో, అసూయతో, పదవీ కాంక్షతో, అధికార దాహంతో మళ్లీ ఆ కుర్చీలో కూర్చోవాలన్న తపనతో చేసినటువంటి అవిశ్వాస తీర్మానం తప్పించి, నిజంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఈ ప్రభుత్వాన్ని సక్రమమైన రీతిలో ముందుకు తీసుకువెళ్లేందుకు చేపట్టిన అవిశ్వాస తీర్మానం కాదు. స్వార్థ రాజకీయాలకు ప్రతీకగా నిలిచినటువంటి తెలుగుదేశం పార్టీ పెట్టినటువంటి ఈ అవిశ్వాస తీర్మానాన్ని మనమందరం కూడా తిరస్కరిద్దాం. మనమే కాదు. ఈ సభలో అక్కడ (ప్రతిపక్షంలో) కూర్చున్న వారు మాత్రమే

కాదు, ఇక్కడ (అధికారపక్షంలో) కూర్చున్న వారందరూ కూడా ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టుకుని, కాపాడుకుని భవిష్యత్తులో తిరిగి 2014 లో శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మళ్లా అధికారంలోకి వచ్చేందుకు, శ్రీమతి సోనియా గాంధీ గారి నేతృత్వంలో మళ్లా ఈ దేశంలో అటు పార్లమెంటు మెంబర్లు గాని, రాష్ట్రంలో ఇటు శాసన సభ్యులు గాని గెలవాలి, గెలిచి తీరుతారు.

పైన తథాస్తు దేవతలు వుంటారు. ఎందుకంటే మనం మంచి మాట్లాడుకుంటే మంచి జరుగుతుంది. అందు గురించే ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ఒక మాటన్నారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే మళ్లీ ఎన్నికలు జరపండి. తిరిగి ఎట్లా అధికారంలోకి వస్తారో చూస్తామని అన్నారు. పైన తథాస్తు దేవతలున్నారు. ఎన్నికలు పెట్టారు. మేము అధికార పక్షంలో కూర్చున్నాం, వారు అక్కడ (ప్రతిపక్షంలో) కూర్చున్నారు. ఏదో విధంగా ఈ అవిశ్వాస తీర్మానం రూపేణా ప్రజాస్వామ్యబద్ధంగా, చక్కగా మనం సమస్యల మీద చర్చించుకుని, భవిష్యత్తులో ముందుకు వెళ్లడానికి ప్రగతి బాటలు వేసుకుని, ఈ రాష్ట్ర ప్రజానీకం అంతా కూడా, అన్ని వర్గాల వారు కూడా అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, చేతివృత్తుల వారు, ఉద్యోగస్తులు, ఇతర రంగాలకు చెందిన వారు, కార్మికులు, కర్షకులు, రైతులు వంటి అన్ని వర్గాలకు చెందిన ప్రజానీకాన్ని ఒక సక్రమమైన రీతిలో ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ అవిశ్వాస తీర్మానం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

రైతుల గురించి వారు గగ్గోలు పెడుతున్నారు అధ్యక్షా. వాళ్లు భవిష్యత్తులో రైతుల దగ్గరకు వెళతారు, మీకు గిట్టుబాటు ధర రావడం లేదని చెబుతారు. కార్మికుల దగ్గరకు వెళతారు, మీకు సరైన కూలీ రావడం లేదంటారు. వర్తకుల దగ్గరకు వెళతారు, మీకు పన్నుల భారం పడుతుందని అంటారు. వినియోగదారుల దగ్గరకు వెళతారు, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయంటారు. వారికి ఎట్లా కావాల్సివస్తే, ఏ పాట కావాల్సివస్తే ఆ పాట పాడతారు. వాళ్లకు సంగీతమిష్టమైతే సంగీతం పాడతారు.

మ.1.50

అటువంటి చిన్న దాని కోసం మనం ప్రలోభపెట్టకుండా.. వారు ఒక బలమైన ప్రతిపక్షమని మేమనుకుంటున్నాం. మాకు ఎంత దురదృష్టమంటే.. మా పరిస్థితి ఎలా ఉందంటే, తెలుగుదేశం పార్టీ వారేమంటారంటే మీరూ, వైఎస్ఆర్ పార్టీ కలిసిపోయారని వారంటారు. వైఎస్ఆర్ పార్టీ వారేమంటారంటే, తెలుగుదేశం పార్టీ.. మీరూ.. కలిసిపోయారంటారు. ఇంతకీ మా పరిస్థితి ఏమిటి? మాకెవరు ప్రతిపక్షం? తెలుగుదేశం పార్టీ ఏమనుకుంటున్నారంటే మేము ప్రతిపక్షం అనుకొంటున్నారు. కానీ, వాళ్లు మాకు ప్రతి పక్షం కాదు. మరి ఎవరు మాకు ప్రతిపక్షం. ఎవరికీ ఆ సత్తాలేదు. ఎవరికీ ఆ శక్తి లేదు. కాంగ్రెస్ పార్టీని ఓడించే శక్తి ఎవరికీ లేదు. మేము తప్పులు చేస్తే, అప్రజాస్వామిక నిర్ణయాలను మేము తీసుకుంటే, ప్రజల దగ్గరకు వెళ్లలేము. ప్రజలు మమ్మల్ని వేరే దగ్గర కూర్చో పెడతారు. అందువలన మేము మా మంత్రులు ఒళ్లు దగ్గర పెట్టుకొని, మా ముఖ్యమంత్రి గారిచ్చిన ఆదేశాల మేరకు, మా ముఖ్యమంత్రి గారు చేపట్టిన బ్రహ్మాండమైన ప్రజారంజక, ప్రజాసంక్షేమ కార్యక్రమాలన్నింటినీ మేము ప్రజలలోకి తీసుకు వెళ్తున్నాం. అవి తీసుకు వెళ్లిన తరువాతే మేము ప్రజల దగ్గరకు వెళతాం. ఇన్ని లక్షల మందికి ఉద్యోగాలను ఇచ్చిన తరువాతే నేను మరలా ప్రజల దగ్గరకు ఓటు కోసం వస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇంత మందికి మేము సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి, మీకు నమ్మకం కలిగిన తరువాతే మేము ఎన్నికలకు వస్తామంటున్నారు. అలాంటి నాయకుడి మీద మాకు నమ్మకం ఉంది, విశ్వాసం ఉంది. ఆయన నాయకత్వంలో 2014లో మరలా

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని, ఈ అవిశ్వాస తీర్మానం ప్రజాస్వామ్య బద్ధంగా చేపట్టినట్లుగా భావిస్తూ, ఈ ప్రభుత్వాన్ని ముందుకు నడిపేందుకు ఈ అవిశ్వాస తీర్మానం ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తూ, మీరు ఏ తప్పులు మాట్లాడినా, ఏ ఒప్పులు మాట్లాడినా సహృదయంతో స్వీకరించే ఒక గొప్ప మనస్సు కిరణ్ కుమార్ రెడ్డి గారికి ఉన్నది. కనుక, పరిపాలనను సవ్యంగా ముందుకు తీసుకుపోతారని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను. ఈ అవిశ్వాస తీర్మానాన్ని పూర్తిగా తిరస్కరించమని నేను హృదయ పూర్వకంగా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, నేను కొంచెం బక్కగా ఉన్న వ్యక్తిని, చూసుకునే బాధ్యత మీ మీద ఉంది. మా పార్టీ మొదట రాజకీయ పార్టీ కాదు. మాకు ఎవరు శత్రువులు లేరు మిత్రులు లేరు. కానీ ఒక విషయం, మా ఆశయానికి అండగా ఉన్న వాళ్లు మా మిత్రులు – మా ఆశయానికి మోసం చేసే వాళ్లు మాకు శత్రువులు. అందుకనే, తెలంగాణ రాష్ట్ర సమితికి ప్రజాస్వామ్యం మీద అపారమైన గౌరవం – మా ఆశయం – పార్లమెంటులో బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం. ఆ తపనతో, నమ్మకంతో గత 11 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్న పార్టీ మా పార్టీ. ఆ విషయాలు చట్టసభలలో చాలా సందర్భాలలో చర్చకు వచ్చాయి. ప్రజల ఆకాంక్షలను, ప్రజల అభిప్రాయాలను అద్దంపట్టే పద్ధతిలో చర్చలు ఉంటాయని, అదే పద్ధతిలో సభ కొనసాగుతుందనే విశ్వాసం ఉన్న వాళ్లం. కానీ ఈ రోజు మా ఏడున్నర సంవత్సరాల చరిత్రలో అది నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో – ఈరోజు ఆ మాటలలో నిజాయితీ కూడా అంతే ఉందనే భావన అర్థమైయ్యింది. అందుకని నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజానీకమంతా కూడా ఒకే తాటి మీద, ఒకే గొంతుతో, మా రాష్ట్రం మాకు కావాలని ఉద్యమం చేస్తుంటే, ఈ సభ కనీసం ఆ సమస్య పట్ల చర్చించడానికి గానీ, ఆ నాలుగు కోట్ల మంది ప్రజల అభిప్రాయాన్ని గౌరవించడం గానీ, అటువంటి ప్రయత్నం ఈ ప్రభుత్వం గానీ, ప్రతిపక్షం గానీ చేయకపోవడమనేది బయటి ప్రపంచంలోని ప్రజలందరూ సిగ్గుతో తల దించుకుంటున్నారని చెప్పడానికి నేను వెనుకాడటం లేదు. ఈరోజ మా సమస్య, నాలుగు కోట్ల మంది సమస్య. మా స్వప్నం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలనే తప్ప, మరొకటి లేదు. 1948లో హైదరాబాదు రాష్ట్రం ఏర్పడి, 1956 వరకు ఒక స్వతంత్ర రాష్ట్రంగా కొనసాగించినన్ని రోజులు మేము ఒక్కటే కోరాం. విశాలాంధ్ర మాకొద్దు, మమ్మల్ని వేరే రాష్ట్రంలో కలపకండి. మా రాష్ట్రాన్ని మేము పరిపాలించుకుంటాము. మా రాష్ట్ర సంక్షేమాన్ని, మా ప్రజల కల్యాణాన్ని మేము నిర్మాణం చేసుకుంటామని ఆ నాడు కూడా కొట్లాడటం జరిగింది.

మీకు తెలుసు అధ్యక్షా, 1952లోనే ఇడ్లీ–సాంబార్ గో బ్యాక్ ఉద్యమం చేస్తే, సిటీ కాలేజీ దగ్గర ఫైరింగ్ జరిగితే, మొట్టమొదటగా ఏడు మంది విద్యార్థులు తమ ప్రాణాలను బలి పెట్టి, వారి రక్తంతో తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చారు. ఆ నాడు 1969లో కూడా దాదాపు 370 మంది విద్యార్థులు మా రాష్ట్రం మాకు కావాలని ఉద్యమించిన సందర్భంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ఆనాడు ఆ ముక్కు పచ్చలారని ముద్దు బిడ్డల మీద తుపాకి తూటాలను పేల్చి వారి ప్రాణాలను బలిగొన్న చరిత్ర మీకు తెలుసు.

అంతేకాకుండా ఆ రోజు 14 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగితే యావత్ తెలంగాణ ప్రజానీకమంతా 11 స్థానాలలో గెలిపించి, ఇదిగో ఇది మా ఆకాంక్ష, ఇది మా అభిప్రాయం, దీనిని మీరు గౌరవించండి, దీనిని మన్నించండి, దీనిని ఆచరించమని ఆ రోజు ప్రజలు తీర్పునిస్తే, ఆ ప్రజా తీర్పును వమ్ము చేసి, ఆ 11 మంది పార్లమెంటు సభ్యులను మీ పార్టీలో కలుపుకొని, ఆ నాడు తెలంగాణ ప్రజల కళ్లల్లో మట్టి కొట్టిన దుర్మార్గమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు నేను చెప్పదల్చుకున్నాను. మీ చరిత్ర విషయంలో యాభై

ఆర్లు కలిపినా – నాటి జవహర్ లాల్ నెహ్రూ గారి గురించి పదే పదే మాట్లాడతారు. ఈ దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారు వారి మాటలలో చెప్పాలంటే, చాలా ఉన్నాయి. కానీ, రెండు విషయాలు మాత్రమే గుర్తు చేస్తాను. అంతకంటే ముందు అయ్యదేవర కాళేశ్వరరావు గారు గొప్ప స్పీకర్‌గా తొలి స్పీకర్‌గా మనందరం గుర్తు పెట్టుకునే స్పీకర్. ఆనాడు వారు ఏమన్నారు అధ్యక్షా, వారి ఆత్మ కథ రాసుకున్న పుస్తకంలో పేజీ నెం.17లో ఆయన ఒక గొప్ప మాట చెప్పాడు. మేము తమిళ రాష్ట్రంలో ఉండము, మా జనాభా 34 శాతం మాత్రమే, ఆనాడు తమిళ జనాభా 66 శాతంగా ఉంది. కానీ, నాడు శాసన సభలో, ప్రభుత్వంలో, హైకోర్టులో తమిళులు ఎంతో పలుకుబడి కలిగి ఉండేవారు. మా హక్కుల్ని హరించి వేస్తున్నారు. ఆంధ్రుల వ్యక్తిత్వం, ఆంధ్రుల ఆత్మ గౌరవం బాగా తగ్గిపోయింది. అది తమిళుల రాష్ట్రమే గానీ ఆంధ్రుల రాష్ట్రం కాదని, ఆ నాడు 34 శాతంగా ఉన్న ఆంధ్ర ప్రజలను ఉద్దేశించి అయ్య దేవర కాళేశ్వరరావు గారు చెప్పారు. ఈ రోజు మేము కూడా అదే చెబుతున్నాం. ఈ 54 సంవత్సరాల సమైక్య రాష్ట్రంలో మా ప్రజానీకానికి మిగిలింది కన్నీళ్లు, దుఃఖం, ఆత్మ త్యాగాలు మాత్రమే. ఏ నాడు మా భాషను మీరు గౌరవించలేదు. మా సంస్కృతిని మీరు గౌరవించలేదు. మా కష్టాలను మీరు పట్టించు కోలేదు. ఏనాడూ మా ప్రజల మనోభావాలు ఏమిటో, వారి ఆత్మ గౌరవం ఏమిటో పట్టించుకున్న పాపాన పోలేదు.

అందుకనే 1969లో ఉద్యమం వచ్చింది. అందుకనే అనేక సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలో ఉద్యమాలు కొనసాగాయి. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సమితి ఇంకా పుట్టలేదు. ఈ ప్రతిని తమరికి పంపిస్తాను. దీని మీద రాసిన మాట ఏమిటంటే, Demand for the formation of Telangana State. Memorandum submitted by the Members of the Legislative Assembly belonging to the Congress Party of Telangana region. శ్రీమతి సోనియా గాంధీ గారికి సబ్మిట్ చేశారు. ఆ రోజు దానిలో సంతకాలు చేసిన వాళ్లు ఈనాడు మంత్రులుగా ఉన్నారు. డా.పి.శంకర్ రావు, శ్రీ కె.జానారెడ్డి, శ్రీమతి పి.సబిత, శ్రీ దానం నాగేందర్, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి, శ్రీ డి.శ్రీధర్ బాబు, శ్రీ పొన్నాల లక్ష్మయ్య, శ్రీ బసవరాజు సారయ్య. వారు రాసిన మాటలలో ఒక పేరా మాత్రమే చదివి వినిపిస్తాను. ఇన్ని పేజీల మెమోరాండాన్ని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు మరియు శ్రీమతి సోనియా గాంధీ గారికి సబ్మిట్ చేశారు. వారు రాసిన మెమోరాండంలోని మూడవ పేరాలో ఏముందంటే.. The abundant resources of Telangana region remained backward due to neglect by the Andhra Rulers and exploited by the migrants, with the result it had become a colony for promoting the interest of ruling process from Andhra Region" ఇది వారి మాటే, నా మాట కాదు. What is more significant is that it is a surplus revenue being diverted to Andhra Region during the past four decades.

మ.2.00

While in Government departments and public undertakings, Andhra secured jobs meant for Telangana people. In effect, the entire administration is dominated by Andhra officers who are in favour of Andhra region. What is amazing to note is that Telangana people are treated as second class citizens in their own land by Andhra ruling classes. అని నేను చెప్పలేదు, వాళ్లు చెప్పారు. నలభై సంవత్సరాల ఈ సమైక్య రాష్ట్ర పాలన చేసిన తర్వాత మా నాయకులు రాసిన మాట.

Sri Nehru announced the decision of formation of Telangana in Nizamabad District in March 1956. In his speech, he made a pointed reference to merger of Telangana against the recommendations of SRC and clarified that if the Telangana people suffer injustices at the hands of Andhras, then they will have a right to seek separation if injustice goes on. ఇది రాసింది మా సహచరులు. దీంట్లో ఇంకొక పేరా కూడా రాశారు.

Nehru declared in Hyderabad on 1-11-1956 that Andhra people who are on trial and UT of the new State depends on how fairly they treat the people of Telangana. నెహ్రూ గారు ఆ రోజు రాసిన మాటలు ఇక్కడ చెప్పాను. నేను నాలుగు విషయాల గురించి అడుగుతున్నాను. ఇందాక సభ్యులు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 125 సంవత్సరాల చరిత్ర కల్గిన పార్టీ, మా ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో గౌరవం ఉన్నది, ప్రజాభిప్రాయాలను గౌరవించే పార్టీ అని గొప్పగా చెప్పారు. 2000 సంవత్సరంలో మీరు సోనియా గాంధీ గార్కి ఇచ్చినప్పుడు అప్పుడున్న పి.సి.సి అధ్యక్షులు, అప్పటి ఫ్లోర్ లీడర్ డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారనే విషయాన్ని మర్చిపోవద్దు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట ప్రజలలో ఎందుకు భావన కల్గడం లేదో, ఎందుకు మీరు ఆత్మ హత్యలు చేసుకోవడం లేదనేది ఒకసారి ఆలోచన చేయాలని మా సహచరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

2001 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సమితి పుట్టింది. గతంలో మీరు ఏ విషయాలనైతే లేవనెత్తారో అదే విషయాలను మేం ప్రజల ముందుకు తీసుకెళ్లాం. 2004 సంవత్సరంలో నేను హాజరైన ఒక కీలకమైన మీటింగులో కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలేమిటంటే మీరు ఒకవేళ తెలంగాణ రాష్ట్రం గనుక కోరితే దాన్ని గురించి మేం అంతకంటే ముందే తీర్మానం చేశాం, దానికి కట్టుబడి ఉంటాం, నిజంగానే మీరు తెలంగాణ కావాలనుకుంటే మా పార్టీతో జత కట్టమని చెప్పిన సందర్భాన్ని నేను స్వయంగా ఉండి విన్నాను. శ్రీమతి సోనియా గాంధీ గారు, మన్మోహన్ సింగ్ గారు, ప్రణబ్ ముఖర్జీ గారు మాకు ఏం చెప్పారంటే మీరు గవర్నమెంటులో ఉంటే మీకు లాభం చేకూరడంతో పాటు మీ ఆశయం నెరవేరుతుంది, మేం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని చెప్పిన మీరు ఏం చేశారంటే తెలంగాణ అంశాన్ని కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో పెట్టారు. ప్రణబ్ ముఖర్జీ గారి నాయకత్వంలో కమిటీని వేశారు. ఆ కమిటీ నాలుగు వారాలలో పరిష్కారమౌతుందనే మాట ఇచ్చారు. రాష్ట్రపతి అంటే ఈ దేశానికే మొట్ట మొదటి పౌరుడు. అటువంటి రాష్ట్రపతి గారి చేత కూడా అబద్ధమాడించిన చరిత్ర మీ కాంగ్రెస్ పార్టీదే. పార్లమెంట్ ఉభయ సభల సందర్భంగా రాష్ట్రపతి గారు తెలంగాణ రాష్ట్ర సమస్య పరిష్కారం కావలసిన సమస్య అని చెప్పిన వ్యక్తి అబ్దుల్ కలాం గారి చేత మాట్లాడించిన మాట మీరు మర్చిపోకండి.

రెండవది ప్రణబ్ ముఖర్జీ గారి కమిటీ పోయింది, చివరకు ఏ పార్టీ అండతో మీరు పదవిలోకి వచ్చారో ఆ పార్టీనే మింగే ప్రయత్నం కూడా చేశారు. అయినా కూడా మేం ధర్మం, న్యాయం పక్షాన ఉన్నాం కాబట్టి మా ప్రజా పోరాటమే కన్నీళ్ల ప్రోగ్రాం కాబట్టి మీరు మా ఉద్యమం గురించి ప్రజలను ఎన్ని రకాల ప్రలోభాలకు గురి చేసినా, ఎంత హింస పెట్టినా, ఎన్ని రకాల ఇబ్బందులకు గురి చేసినా మా ఉద్యమాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్రను మర్చిపోవద్దని తెలియజేస్తున్నాను.

2006 సంవత్సరంలో కె.సి.ఆర్ గారిని పట్టుకుని వందల మాటలు మాట్లాడారు. కె.సి.ఆర్ ఆ సందర్భంగా ఆత్మ గౌరవం కంటే మిన్న పదవులు కాదని కేంద్ర మంత్రి పదవిని గడ్డి పోచలా వదిలి పెట్టి తన పార్లమెంట్ సభ్యత్వాన్ని కూడా వదిలి పెట్టి కాంగ్రెస్ పార్టీతో జత కట్టి గెలిచాం కాబట్టి ప్రజల యొక్క మ్యాండేట్

కోరడం కోసం ఆనాడు ఎన్నికలకు పోతే ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారు? ఎన్ని మాటలు చెప్పారు? ఆనాడు కూడా తెలంగాణ చిత్ర పటంలో చెయ్యి గుర్తు ముద్రించి తెలంగాణ ఇచ్చేది మేమే తెచ్చేది మేమే అని సొల్లు మాటలు చెప్పినా కూడా తెలంగాణ ప్రజలు నమ్మలేదు. రెండు లక్షల పై చిలుకు ఓట్లతో గెలిపించి ఖబడ్దార్ కాంగ్రెస్ ప్రభుత్వమా మీ మోసం చెల్లదని చెంప చెళ్లుమనిపించిన చరిత్ర తెలంగాణ ఉద్యమానిదేనన్న విషయాన్ని మర్చిపోవద్దు.

దాని తర్వాత 2008 సంవత్సరంలో కూడా మేం రాజీనామాలు చేసినప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారికి మేం చెప్పిందేమంటే సార్ మేం గెలిచింది వ్యక్తులుగా కాదు, మేం ఇక్కడ కూర్చున్నది వ్యక్తులుగా కాదు, మేం గెలిచింది తెలంగాణ ఆత్మ గౌరవ బిడ్డల ప్రతీక మాత్రమే. ఇవ్వాళ మేం మాట్లాడుతున్న మాట మా నాలుగు కోట్ల ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా మాట్లాడుతున్నాం, వాళ్ల మౌత్ పీస్‌లోకి పోయి మాట్లాడుతున్నాం తప్ప మాకు స్వంత అభిప్రాయాలు లేవని చెప్పాం. మేం మీ మాదిరిగా బొమ్మ మీద, జెండాల మీద గెలిచిన వాళ్లం కాదు, మేం తెలంగాణ ప్రజల అండతో గెలిచాం. మేం గెలిచింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం గెలిచామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి ఎంత సేపు చెప్పినా సరిపోదు.

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ మాట తప్పని పార్టీ. ఆత్మ గౌరవం మీద పుట్టిన పార్టీ. ఆరోజు నాకు తెలిసి వాళ్ల పోలిట్ బ్యూరోలో నిర్ణయించేటప్పుడు, వారు ఒక కమిటీని వేసినప్పుడు (సంబంధిత కమిటీ రిపోర్టు కూడా నా దగ్గరున్నది) ఆ రోజు మొత్తం తెలంగాణ ప్రజానీకానికి, రాష్ట్ర ప్రజానీకానికి మేం కమిటీ వేశాం, నిర్ణయం తీసుకున్నాం, అది ప్రకటిస్తున్నామని టి.విలో చంద్రబాబు నాయుడు గారు నాలుగు గంటల పాటు చెప్పినప్పుడు నేను స్వయంగా విని చాలా ఇంప్రెస్ అయ్యాను. ఎందుకంటే కె.సి.ఆర్ గారి కంటే ఎక్కువ సమాచారం వారు ప్రకటించినందుకు సంతోషపడ్డాం.

రెండవ సంతోషమేమిటంటే ఇన్నాళ్లుగా తెలంగాణకు అడ్డు తగులుతున్నది టి.డి.పి అని కాంగ్రెస్ పార్టీ తప్పించుకుంటున్నది కాబట్టి ఇక తప్పించుకోలేదు. మా ఆశయం నెరవేరే రోజు వచ్చిందని మేం చాలా సంతోషించాం. వారు రాసిన దాని ప్రకారం " అన్ని ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను అధ్యయనం చేసే ఉద్దేశంలో పార్టీ సీనియర్ నాయకులతో కోర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ గత అయిదు నెలలుగా ప్రజల సలహాలు సేకరించి ప్రజాభిప్రాయం ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా ఉన్నదని పోలిట్ బ్యూరోలో తెలియజేసుకున్నాం".

రెండవది "వారి అభీష్టం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయించామని చెప్పిన వారు తెలుగు దేశం పార్టీ. వారు రాసిన ఇంకొక లెటర్ 18 అక్టోబర్,2008 న ప్రణబ్ ముఖర్జీ గారు స్పష్టంగా తెలియజేసిన విషయమేమంటే మీరు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయండి, తాత్సారం చేయకండి, ఓట్ల కోసం ఈ అంశాన్ని వాడుకోకండి, మేం మాట ఇస్తున్నాం, ఆ మాటకు కట్టుబడి ఉంటామని రాయడం జరిగింది (కాపీని మీకు అందజేస్తున్నాను )

మ. 2.10

ఇది మీరు ఇచ్చిందే. అధ్యక్షా, ఒకటే చెప్పదలచాను. ఏమిటంటే, ఇదంతా జరిగిపోయింది. ఆ మాట తరువాత మేము వాళ్లతో కూడా జతకట్టినాం. ఎందుకంటే,  బొంత పురుగును కూడా ముద్దాడాలని, కుష్టి రోగినైనా కౌగలించుకోవాలని  మా చంద్రశేఖర రావు గారు అన్నారు.  కాబట్టి మాకు ఎవరితో బేషజాలు  లేవు. మాకు ఏ పార్టీ శాశ్వత శత్రువు కాదు. మాకు ఏ  పార్టీ వారు  శాశ్వత మిత్రులు కారు. మా అంశానికి  ఆనాడు వారు అనుగుణంగా ఉన్నారు కాబట్టి మేము ఆనాడు తెలుగు దేశం పార్టీతో జతకట్టినాం. ఎన్నికలకు పోయినాం. ఎన్నికలు అయిపోయినాయి. ఎన్నికలు అయిపోయిన తరువాత, కె. చంద్రశేఖర్ రావు గారు  29వ తారీఖు నాడు దీక్ష మొదలుపెట్టాడు.  ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అహంకారపూరితంగా ఆయనకున్నటువంటి హక్కును హరించి, అరెస్ట్ చేసి ఖమ్మంలో ఉంచితే ఎవరు కూడా  స్పందించరనే ఉద్దేశంతో ఆనాటి ప్రభుత్వం ఖమ్మం తీసుకువెళ్లి జైలులో ఉంచితే నిజంగా మేము గర్వపడినాం. ఆ జిల్లా మీరు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి జిల్లా. ఖమ్మం జిల్లాలోని ప్రజానీకం అంతా కూడా ఆనాడు ఎంత స్పందించిందంటే, మేము తక్కువ కాదు సుమా, తెలంగాణలోని పది జిల్లాల్లో మా ఖమ్మంమెట్టు కూడా కదులుతుందని చెప్పి చాటి చెప్పిన చైతన్యం నింపినటువంటి గడ్డ ఖమ్మం జిల్లా అధ్యక్షా. ఆ రోజు వాళ్లు ఎంత గొప్పగా మా నాయకుడిని కాపాడుకున్నారనే విషయాన్ని నేను మరల వివరించాల్సిన అవసరం లేదు.  కె. చంద్రశేఖర్ రావు గారు నవంబర్ నెల  29వ తారీఖు  నుంచి డిశెంబర్ తొమ్మిదవ తారీఖు వరకు  దీక్ష చేశారు. నాకు తెలిసి డిశెంబర్ 7 వ తారీఖు నాడు  కె.చంద్రశేఖర్ రావు గారి  ఆరోగ్య పరిస్థితి విషమించిందని, చాలా సీరియస్‌గా, గంభీరంగా ఉందనేటటువంటి వార్తలు వస్తున్న సందర్భంలో  ఇదే నిండు సభలో అన్ని పార్టీల వారంత కూడా మాట్లాడుకున్నాం, వారికి అప్పీల్ చేశాం. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు కూడా అప్పీల్ చేయడం  జరిగింది. అదే రోజు సాయంత్రం ఆనాటి ముఖ్యమంత్రి గారైన డా.రోశయ్య గారు వారి కార్యాలయంలో అన్ని పార్టీల వారితో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆ సందర్భంగా ఒకే ఒక పార్టీ తన అభిప్రాయం చెప్పలేదు. ఆ పార్టీ ఎ.ఐ.ఎం.ఐ.ఎం. పార్టీ. మా భుజాల మీద తుపాకి పెట్టి కాల్చకండి అని చెప్పిన ఒకే ఒక ఏకైక పార్టీ సి.పి.ఐ. (యం) పార్టీ. అన్ని పార్టీల వారు కూడా ఏకగ్రీవంగా  తెలంగాణ అంశం విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని, ఎందుకు చెలగాటమాడుతున్నారని, ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నారని చెప్పినప్పుడు అందరు కూడా ఏకగ్రీవంగా అంగీకరించడం జరిగింది. నాకు తెలిసి ఆ రోజున సచివాలయంలో జరిగిన సమావేశం నుండి బయటకు వచ్చిన తరువాత మాట్లాడిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని, ఆనాడు గౌరవనీయులు శ్రీ అశోక్ గజపతి రాజు గారు మాత్రమే మాట్లాడారు. ఆ తరువాత కేంద్రానికి  నిర్ణయాన్ని పంపించారు. ఆ తరువాత 8 వ తారీఖున కూడా ఇదే హౌస్‌లో మరోమారు అన్ని పార్టీలు మాట్లాడి, అప్పీల్ చేయడం జరిగింది.  తదనంతరం 9 వ తారీఖున  కేంద్ర హోం శాఖామాత్యులు, శ్రీ పి. చిదంబరం గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నాకు తెలిసి చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంశాన్ని గురించి ప్రకటించగల్గేటటువంటి కేంద్ర హోం మంత్రి గారు మాత్రమే. ఆయనే కాంపిటెంట్ పర్సన్ అని నేను అనుకుంటున్నాను.  ఆయన అదే రోజు రాత్రి గం. 11.30 నిమిషాలకు  బాజాప్తా ప్రకటన చేశారు. ఆ ప్రకటన సారాంశాన్ని మరల నేను ఇప్పుడు చూపించాల్సిన అక్కర్లేదని అనుకుంటున్నాను.

అధ్యక్షా, వారి మాటల్లోనే  చెప్పాలంటే, "అవును గత యాభై నాలుగు సంవత్సరాల తెలంగాణ ప్రజల స్వప్నం, మేము మాట ఇచ్చినాం, మేనిఫెస్టోలో పెట్టినాం, కాబట్టి ఈ సమస్య పరిష్కారం కోసం మేము తప్పకుండా ప్రయత్నిస్తున్నామని చెప్పి, ప్రకటన చేసినటువంటి వ్యక్తి కేంద్ర హోం మంత్రి శ్రీ చిదంబరం గారు. ఆ రోజున గం. 11.30 నిమిషాలకు  వారి ప్రకటన చూసిన తరువాత తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ఆనాడు స్వాతంత్ర్యం వచ్చిన రోజు. ఆ స్వాతంత్ర్య భారతావనిలో పండుగ సంబరాలు చేసుకునేటటువంటి

భాగ్యం మాకు లేకపోవచ్చు గానీ ఆ రోజు మాకు విముక్తి గల్గిన గొప్ప రోజుగా భావించి యావత్ తెలంగాణ ప్రజానీకం అంతా గొప్పగా పండుగ చేసుకుని సంబరాలు జరుపుకున్న సందర్భాలు మీకు తెలిసిందే. కానీ మా సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. తెలంగాణ విషయంలో మేము కేంద్రంతో కొట్లాడి, కొట్లాడి మా ఎముకలు అరిగిపోయినాయి. నిజంగా ఆనాడు మా సమస్య పరిష్కారం అయిందని అందరం భావించి సంతోషపడ్డాం. ఎందుకంటే, అది పార్టీ ఆశయం కాబట్టి. ఎన్ని సీట్లు వస్తాయని గానీ, ఎన్ని మంత్రి పదవులు వస్తాయనేది మా అజెండా కాదు. మా పార్టీ శాసన సభ్యులందరం కూడా సంతోషపడ్డాం. దసరా పండుగ నాడు ఏ విధంగానైతే కొత్త బట్టలు ధరించి, జమ్మి చెట్టు దగ్గరకు వెళ్లి పూజలు చేస్తారో, ఆ విధంగానే మేము కూడా కొత్త బట్టలు ధరించి శాసన సభకు రావడం జరిగింది. ఆ రోజున మొట్ట మొదట మేము కలిసింది గౌరవ ముఖ్యమంత్రి గారైన డా. రోశయ్య గారిని. రోశయ్య గారిని కలిసి దండం పెట్టి, ఆనాడు మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం విడిపోవడానికి కారకులు శ్రీ పొట్టి శ్రీరాములు గారు, వారు వైశ్యులు, ఈనాడు మీరు కూడా ఆంధ్ర రాష్ట్రం నుండి విడిపోయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతున్న తరుణంలో కీలకమైన స్థానంలో ఉన్నారని, మేము వారితో అన్నప్పుడు ఆ సందర్భంగా వారు అన్నటువంటి గొప్ప మాటలు నాకు ఇప్పటికీ గుర్తుకు ఉన్నాయి. వారు ఏమి చెప్పారంటే, "అయ్యా, అధిష్టానం ఏమి చెబితే అది చేస్తాం తప్ప, మా చేతిలో ఏముందని" వారు చెప్పడం జరిగింది. మా పని అయిపోయిందని అనుకుని మేము అందరిని కలవడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు, చిరంజీవి గారి దగ్గరకు కూడా వెళ్లి కలవడం జరిగింది. కానీ, ఆ రోజు తొమ్మిది గంటలకు శాసన సభ సమావేశం జరుగుతుంటే, ఇంకా ఆ సంతోషం మా ముఖాల నుంచి పోకముందే ఒక అర్థగంటేకే ఏమి జరిగిందో కూడా అందరికీ తెలిసిందే. పదవ తారీఖు నాడు పార్టీలను, జెండాలను ప్రక్కన పెట్టి, అధిష్టాన ఆదేశాలను ప్రక్కన పెట్టి, వారి వారి పార్టీల మేనిఫెస్టోలో పెట్టుకున్నటువంటి విషయాలను తెరమీదకు తెచ్చారు. ఇంతకు ముందు ఎవరో సభ్యులు చెబుతుంటే విన్నాను. ఏమిటంటే, మా కిర ణ్ కుమార్ రెడ్డి సర్కార్ మేనిఫెస్టోలో పెట్టాడు, దాన్ని అమలు చేస్తారని చెబుతున్నారు. ఇవాళ ఏ రాజకీయ పార్టీ కైనా మేనిఫెస్టో ఒక బైబిల్ లాంటిది, ఒక భగవద్గీత లాంటిది. కాబట్టి, మేనిఫెస్టోలో పెట్టుకున్నటువంటి అంశాలను అమలు చేసే బాధ్యత ఆయా రాజకీయ పార్టీలకు ఉంటుంది. ఆ విధంగా అమలు చేయకపోతే తెలంగాణ ప్రాంత ప్రజలు పాతర వేస్తారనేటటువంటి జ్ఞానం ఏ రాజకీయ పార్టీకైనా ఉండాలి. కానీ, ఆ సమయంలో, ఆ క్షణంలో అన్ని రాజకీయ పార్టీల వాళ్లు కూడా వారి, వారి జెండాలను ప్రక్కన పెట్టి, ఐక్యంగా ఒకే ఒక మాటను, తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వొద్దని, తెలంగాణ ప్రాంత ప్రజల కళ్లలో మట్టికొట్టారనే విషయం వాస్తవం. కానీ, అది ఎంత బాధకరమైనదో నాయకులు ఒకసారి ఆలోచించాలి. ఈ రోజు మేము మాట్లాడుతున్నామంటే, ఏదో వ్యక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్నాం. ఇది సత్యం కాదా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, తొమ్మిదవ తారీఖున కేంద్ర హోం శాఖ మంత్రి, శ్రీ చిదంబరం గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు సంబంధించిన విషయాలు పదవ తారీఖున పత్రికల్లో పతాక శీర్షికలో వచ్చాయి. తరువాత పదవ తారీఖు నాడు వారు మాట్లాడిన మాట ఏమిటంటే, ఈ విధంగా ఉంటుందా, ఆ విధంగా ఉంటుందా, అట్లా ఏర్పాటు చేస్తారనే విధంగా సన్నాయి నొక్కుల పేపర్ స్టేట్‌మెంట్ వచ్చినాయి. వాటి గురించి నేను మాట్లాడనవసరం లేదు. మేము అనుకున్నదేమిటంటే, కంచే చేను మేసిందనే విధంగా పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఒక మాట ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదనే విషయాన్ని మొట్ట మొదటిసారిగా వింటున్నాను. నాకు తెలిసి చిదంబరం గారు, on behalf of Central Government, మొత్తం 120 కోట్ల ప్రజల సాక్షిగా ప్రకటించబడిన ఆ ప్రకటన అమలవుతుందనే భావనలో మేము ఉన్నాం తప్ప, ఆనాడు ఆదమరచి నిద్రపోయాం తప్ప వేరే కాదు. కానీ, ఇంత దుర్మార్గం, ఇంత అన్యాయం జరుగుతుందని మేము ఊహించలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రాజేందర్ గారు దయచేసి కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటెల రాజేందర్: నేను కంక్లూడ్ చేయను. కనీసం గంట సమయం వరకు నేను మాట్లాడదలచాను. తర్వాత మా పార్టీ తరఫున హరీష్ రావు గారు, రామారావు గారు మాట్లాడతారు. సభలో మేము పదమూడు మంది సభ్యులమే ఉండవచ్చు గాక, కానీ మేము మాట్లాడుతున్నది మా తెలంగాణ ప్రాంత నాలుగున్నర కోట్ల మంది తరఫున, వాళ్ల ఆత్మ గౌరవం కొరకు మాట్లాడుతున్నాం. ఆ విషయాన్ని మరచిపోవద్దు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నేనేమి మరచిపోను. కానీ, మీ పార్టీ తరఫున మిగతా సభ్యులు కూడా మాట్లాడేందుకు పేర్లు ఇచ్చారు. అందుకోసమే నేను చెప్పేదేమిటంటే, మీరు త్వరగా కంక్లూడ్ చేస్తే, మిగిలిన మీ పార్టీ సభ్యులకు మాట్లాడేందుకు అవకాశం కల్గిస్తాను.

శ్రీ ఈటెల రాజేందర్: అధ్యక్షా, కేంద్ర హోం మంత్రి గారైన చిదంబరం గారు 23వ తారీఖు నాడు మాట మార్చారు. నేను అడుగుతున్నదేమిటంటే, ఆనాడు వారు మాట మార్చడానికి కారణం ఈ రాష్ట్ర శాసన సభ ఏమైనా తీర్మానం చేసిందా? ఆయన ఆ విధంగా మాట మార్చడానికి కారణం ఆల్ పార్టీ మీటింగ్ ఏమైనా లేఖ పంపించిందా? మాకు తొమ్మిదవ తారీఖు నాడు అనుకూలంగా ప్రకటన రావడానికి కారణం బాజాప్తా దానికొక నేపథ్యం ఉంది. కానీ 23వ తారీఖు నాడు ఆ ప్రకటన రావడానికి ఏమి నేపథ్యం ఉందో ఆయన ఇప్పటికీ కూడా చెప్పలేకపోతున్నారు. కానీ, ఒక విషయం ఏమిటంటే, పాలకుర్తి అందించే అంశంలోనైతే, ఇదే చిదంబరం గారు ఒక సందర్భంలో ఏమని మాట్లాడతారంటే, అన్ని రాజకీయ పార్టీలు వారి, వారి అభిప్రాయాలను చెప్పారని, కానీ అభిప్రాయం చెప్పని పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ముందుగా వెళ్లి శ్రీమతి సోనియా గాంధీ గారిని అడగండని వారు చెబితే, ఎంత బాధేస్తుంది అధ్యక్షా. ఇవాళ కేంద్ర ప్రభుత్వమే ఆ విధంగా మాట్లాడిన తరువాత, ఆ కేంద్ర ప్రభుత్వాన్ని నడిపే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఆ యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు మాత్రమే. అధ్యక్షా, తొమ్మిదవ తారీఖు నాడు వెలువడిన ప్రకటన శ్రీమతి సోనియా గాంధీ గారి పుట్టిన రోజు సందర్భంగా ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పి, కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కూడా చంకలు గుద్దుకున్నారు.

మ.2.20

మళ్లీ ఆ ప్రపోజల్ ఎలా వాపసు వెళ్లిందో, ఎంత దుర్మార్గం. అంతటి స్థానంలో ఉన్న వారు చదువుకొన్న వారు, సంస్కారం ఉన్న వారు ఈ మాట మాట్లాడితే ఏమని అనుకుంటాము. టిఆర్ఎస్ పక్షాన, ఈ రోజు మరొకసారి వంచనకి గురి చేస్తున్నారు. కేంద్రం మోసం చేస్తోంది, మళ్లీ ఆంధ్రకు అమ్ముడు పోతోంది. డబ్బులకు అమ్ముడుపోతోందనే బాధతో పార్టీ జెండాలను పక్కన పెట్టి మేము ఒక జెఏసిని 24వ తేదీన అన్ని పార్టీలతో ఏర్పాటు చేసుకున్నాము. ఆ వివరాల్లోకి పోను. అందరం అనుకున్నాము. అటు వారికి ఉన్న ఐక్యత మాకూ ఉండాలని మేము అనుకొన్నాము. ఈ క్రమంలో ఐక్యత భగ్నం అయిన తరువాత తెలంగాణా పిల్లల గుండెలు పగిలే సంఘటనలు చోటు చేసుకొన్నాయి. ఈ పిల్లలకు ఉన్న సోయి మన నాయకులకు ఎందుకు లేదు? వారికి లేని అధిష్టానం మనకు ఎందుకు ఉన్నదని అనుకొన్నాము.

ఆ క్రమంలో అమరుల బలిదానం కొనసాగింది. వేణు గోపాల రెడ్డి పెట్రోలు పోసుకొని తగులబడిన తరువాత నా చావు తరువాత ఇక్కడున్న పాలకులకి కనువిప్పు కలగాలని వారు ఏమి వ్రాసారంటే, ఓ తెలంగాణా రాజకీయ నాయకులారా, మీరు నా శవం దగ్గరకు రావాలంటే, రాజీనామా చేయకుండా రావద్దని మొట్టమొదటిసారిగా వ్రాసింది వేణుగోపాల రెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థి. ఆ తెల్లవారే నేను వెళ్లి చూసాను, మా కిషన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, హరీష్ రావు, దయాకర్, దామోదర్ రెడ్డి, కెసిఆర్ మొదలైన వారంతా అక్కడకు చేరి ఒకే శపథం చేసాము. మీ ప్రాణాలు పోతే తిరిగి రావు. వంద సార్లు రాజీనామా చేయాలన్నా చేస్తూ, తెలంగాణా ప్రజలకు మా పదవులను బంగారు పళ్లెంలో పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని, పదవులు గడ్డిపోచలని ప్రమాణాలు ఆ క్షణంలోనే మేము ప్రమాణాలు చేసింది నిజం కాదా? కానీ చివరకు ఎవరూ రాజీనామా చేయలేదు. రాజీనామా చేసింది తెలంగాణా ప్రజలు గెలిపించుకున్న 11 మంది సభ్యులు మాత్రమే రాజీనామా చేసారు. రాజీనామా చేసిన తరువాత మమ్ములను ఏమని అన్నారంటే, 2008వ సంవత్సరంలో 16 మంది పోటీ చేస్తే 7 మంది గెలిచారు. ఇప్పుడు ఇద్దరు, ముగ్గురు వస్తారేమోనని గేలి చేసారు. అవమాన పరచారు.

కొద్ది మంది వారి ఆత్మను చంపుకోలేక మేము లోపల ఫైట్ చేస్తాము. మీరు బయట ఫైట్ చేయండి అని అన్నారు. మమ్ములను మీరు అందుకే పుట్టారని అన్నారు. ఆ రోజు మేము రాజీనామా చేసిన తరువాత కనీసం సభలో అయినా ఓ బిడ్డల్లారా మేము ఉన్నాము. మీరు ఆత్మ త్యాగం చేసుకోకుండా పెట్రోలు మంటల్లో మండకుండా ఉండండని ఒక్క మెసేజ్ కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. ఒక్క రోజైనా ఆ అమరులకు నివాళులు అర్పించుకున్న సంస్కారం చూసామా, కనీసం ఆ బిడ్డలను కన్న తల్లిదండ్రులనయినా ఓదార్చారా? ఆ సందర్భం ఎప్పుడైనా వచ్చిందా అని అడుగుతున్నాను. ఆత్మ బలిదానం చేసుకొన్న 700 మంది బిడ్డలలో 150 మంది బిడ్డల శవాలు వారి తల్లిదండ్రులకు అప్పచెబితే ఆ తల్లిదండ్రులు ఏమన్నారంటే, అయ్యా మా ఇంట్లో చేతికి వచ్చిన కొడుకు ఒకడే అన్నం పెడతాడని ఆశించాము. ఆత్మ బలిదానం చేసుకున్నాడు. అతనిని తిరిగి ఇవ్వలేరు. కానీ మా బిడ్డలు కన్న కల, వారు పోరాడిన రాష్ట్రం కోసం మడమ తిప్పకుండా పోరాడండి, అని ఆశీర్వదించినప్పుడు, మా జీవితం ధన్యమయిందని అనుకొన్నాము..

( అంతరాయం )

2010వ సంవత్సరంలో రాజీనామా చేసాము. ఎన్నికలకు వెళ్లాము. చివరకు మమ్ములను బయటకు పంపించారు. ఉద్యమించండని అన్నారు. మేము పోటీ చేసేటప్పుడు కనీసం మా పై పోటీ పెట్టరని ఆశించాము. మా గొంతు నొక్కి తెలంగాణా ఉద్యమాన్ని చల్లార్చే ప్రయత్నం చేసారు. కుట్ర పన్ని మా గొంతు నొక్కి అన్ని పార్టీలు మా మీద పోటీ పెట్టారు. అన్ని ఆశలు తెలంగాణా ప్రజలకు చూపించారు. డబ్బుల ఆశ చూపించినా, ఆత్మ గౌరవం ఉన్న తెలంగాణా ప్రజలకు అన్నీ తెలుసు కాబట్టి మమ్ములను గొప్ప మెజారిటీతో గెలిపించారు. అన్ని పార్టీల చెంప చెళ్లుమనిపించి అన్ని పార్టీల వారికి వారి వారి అధిష్టానం బి.ఫార్మ్‌లు ఇవ్వవచ్చు అయినప్పటికి మమ్ములను ఓట్లు వేసి గెలిపించింది తెలంగాణా ప్రజలని గర్వంగా చెప్పుకున్నారు. వారికి ఆ ఉద్యమం తెలుసు. వారు ఈ విధంగా తెలంగాణా ఉద్యమానికి గొప్ప పిలుపు ఇచ్చారు.

ఈ బలిదానాల తరువాత తెలంగాణా ప్రజలు సకల జనుల సమ్మె నినాదంతో దానిని జయప్రదం చేస్తే సిగ్గుతో వారు తలవంచుకోవాలి. రాజకీయ నాయకులు వారి బాధ్యతలు మరచిపోయిన సందర్భంలో

తెలంగాణా ప్రజలు చదువు, సంస్కారం, బాధ్యత ఉన్న వారు వివిధ శాఖలలో పని చేస్తున్న వారు అందరూ ఒకటయ్యారు. 42 రోజులు సకల జనుల సమ్మెను చేసారు. ప్రపంచ చరిత్రలో ఒక రోల్ మాడల్‌గా ఉద్యమాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా విజయవంతంగా కొనసాగించారు. ఆర్‌టిసి వారిని మూడు రోజుల సమ్మె చేస్తారా అని అంటే మేము తెలంగాణా గడ్డ మీద పుట్టాము. సమ్మెకు పిలుపునివ్వండి, సమ్మెచేస్తాము. సమ్మె సైరన్ మ్రోగగానే తెలంగాణా రాష్ట్రం వచ్చే వరకూ బస్సు పయ్యా రోడ్డుమీదకు పోదని వారు ఒక నినాదాన్ని ఇచ్చారు. 26 రోజుల సమ్మె చేశారు.

బొగ్గు గని కార్మికులకి చదువు రాదు. చట్టాలు తెలియవు. సమ్మె చేస్తే జీతం రాదని తెలుసు. మా బిడ్డల ప్రాణాలకన్నా మా జీతాలు గొప్పని కావని వారంతా ముందుకు వచ్చారు. ఎక్కడ కొడితే కేంద్రం దిమ్మ తిరుగుతుందో అక్కడే కొట్టి చూపిస్తామని అన్ని సంఘాల వారు సమ్మెకి నోటీసు ఇచ్చి సమ్మె చేస్తే, ప్రభుత్వం ఆ సమ్మె జరుగుతున్న సందర్భంలో ఒక కార్మికుడు ఒక రోజు హాజరైతే నాలుగు బస్తాలిస్తామని ఆశ చూపించారు. అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. కార్మికుల భార్యలు వచ్చి వారిని వదిలేయవలసిందిగా అడిగితే వారిని కూడా అరెస్ట్ చేశారు.అటువంటి సంస్కృతి ఈ ప్రభుత్వానిది. భార్య భర్త అరెస్ట్ అయితే వారి పిల్లలు మేము కూడా వచ్చాము ఎంత మందిని అరెస్ట్ చేస్తారని సవాలు చేశారు. ఇది తెలంగాణా బిడ్డల చరిత్ర.

ఇంత గొప్పగా ఉద్యోగులు, ఆర్‌టిసి, బొగ్గు గని కార్మికులు 42 రోజుల సమ్మె తరువాత ఈ ప్రభుత్వం వారిని వేధించే చర్యలు చేపడుతోంది. ఏసిబి దాడులు చేస్తోంది. ట్రాన్స్‌ఫర్‌లు చేస్తోంది. చివరకు వారిని బెదిరించే ప్రయత్నం చేస్తోంది. మా ఉద్యోగాలు పోయినా పరవాలేదు. ఎంత చేసినా, మరో సకల జనుల సమ్మెకు సిద్ధంగా ఉన్నాము కాచుకోండని ప్రభుత్వానికి సవాలు చేస్తున్నారు. భయపడే పరిస్థితి లేదంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను పిఆర్‌పి వారు నిన్న మొన్న కూడా డిమాండ్ చేశారు. మా మా నియోజకవర్గాల్లో మా బాధ్యతలు మాకు మాత్రమే అప్పచెప్పమని అడిగారు. మేమే బాధ్యులమని చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నీ తెలిసిన వారు తెలంగాణా అంశాన్ని నానుస్తున్నారు. పూటకు ఒక మాట మాట్లాడుతున్నారు. ప్రధాన మంత్రి బాధ్యతగా మాట్లాడుతున్నారు. మాటకు కట్టుబడి ఉండాలి. ఫలనా తేదిని ప్రకటించాలని డిమాండ్ చేస్తే అందుకుగాను ప్రభుత్వం ముందుకు వచ్చే ఆస్కారం లేదు. ఎందుకు అలా చేయడం లేదు. మమ్ములను చూసి ప్రజలు ఏమనుకుంటున్నారో ఒక్కసారి ఆలోచించమనండి. మేము పాదయాత్ర చేసాము. అప్పుడు మా వారు అంటున్నారు, బిడ్డా మళ్లొచ్చినా, రండని ఆదరించి, వారు చెప్పిన మాట ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీకి 2014వ సంవత్సరం వరకే అధికారం ఇచ్చాము.100 సంవత్సరాలు ఇవ్వలేదు. ఎక్కడికి పోతార్ బిడ్డా? మళ్లొస్తారు ప్రజలలోకి. వారు వచ్చినప్పుడు కర్ర కాల్చి వాత పెడ్తామంటున్నారు.

మ.2.30

అందుకే ఈ రోజు ప్రజా క్షేత్రంలో మీ పార్టీల పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం పోయింది. దయచేసి రాజకీయాలు చేయకండి. 700 మంది పైగా పిల్లల్ని పోగొట్టుకొన్నారు. మా తెలంగాణా తల్లుల శాపనార్థాలు మీకు తప్పకుండా తగులుతాయి. మా సబితా ఇంద్రారెడ్డి గారి నియోజకవర్గంలోని యాదిరెడ్డి అనే బిడ్డ ఢిల్లీకి వెళ్లి ఆత్మహత్య చేసుకొన్నాడు. తెలంగాణా వాదం కేవలం కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మాత్రమే ఉందని

అంటుంటారు. చేవెళ్ల రంగారెడ్డి జిల్లాలో ఉంది. యాదిరెడ్డి పెద్దగా చదువుకోలేదు. ఇంటర్మీడియట్ వరకు చదువుకొన్నాడు. అతను ఒక 50 ఉత్తరాలు వ్రాశాడు. అన్నీ వ్రాసి వ్రాసి ఒక్క ఉత్తరం జేబులో పెట్టుకొన్నాడు. ఆయన చెప్పిన మాటేంటంటే 'మా అమ్మ దగ్గరకు పోయి మళ్లీ అన్నం తింటే నా మనసు మారే ప్రమాదం ఉంది. నేను పోను. మా అమ్మంటే నాకు ఇష్టం ఎందుకంటే నాకు మా నాన్న లేడు కాబట్టి మా అమ్మ దగ్గర పెరిగాను.' ఇలా రెండే విషయాలు వ్రాసుకొని కాగితం జేబులో పెట్టుకొని ఢిల్లీ వెళ్లాడు. 'ఓ చిదంబరం గారు, ఓ కేంద్ర ప్రభుత్వమా మాట ఇచ్చి తప్పకు సుమా ఇంతమంది పిల్లలు చనిపోయినా కూడా నీకు సోయ లేదు కదా. ఇదుగో నీ గడ్డ మీద చనిపోతున్నానని చెప్పి' ఉరి వేసుకొని చనిపోయాడు. ఆ యాదిరెడ్డిని మేము ఆంధ్ర ప్రదేశ్ భవన్‌కు తీసుకురావాలి అని మేం ఢిల్లీకి వెళ్లాం. అక్కడ అప్పటికే ఎమ్.పి., హనుమంతరావు గారు ఉన్నారు. అనేక మంది వచ్చి 'అయ్యా మీరు వర్రీ కాకండి, ఈ డెడ్‌బాడీని తప్పకుండా ఆంధ్రప్రదేశ్ భవన్‌కి తీసుకువెళదాం, అక్కడ నివాళులు అర్పించుకొందాం, అక్కడ నుండే ఆంధప్రదేశ్ తీసుకువెళదాం' అన్నారు. మా సాక్షిగా అక్కడ జరిగిందేమంటే, యాదిరెడ్డి శవం అనాథ శవంగా మీరు తీయలేదని మా గుండె మీద కొడితే మేము ఏం చేయాలి అధ్యక్షా. ఇది మీరిచ్చిన గౌరవం, ఇది మీరిచ్చిన మర్యాద. ఇది మీరు తెలంగాణా ప్రజలకు ఇచ్చిన వరం. అందుకే మేము యాదిరెడ్డి అనే బిడ్డను తీస్కవచ్చి ఆ గ్రామం తీసుకుపోతే, ఎన్ని విధాలుగా మాట్లాడారో మా వాళ్ల కెరుక. నేను రెండే విషయాలు చెప్పదలచుకొన్నాను. అనేక విషయాలు మా హరీష్‌రావు గారు చెపుతారు. ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రజల విశ్వాసం కోల్పోయింది. కాబట్టి, ఒక్క నిమిషం కూడా మమ్మల్ని పాలించే నైతిక హక్కు లేదు. అవిశ్వాస తీర్మానం వారు పెట్టిందా? వీరు పెట్టిందా? అని కాదు. మాకు మేం గా ఈ అవిశ్వాస తీర్మానం ఇచ్చాం. మేము రాజకీయం కోసమో, చర్చ కోసమో, సమస్యల పరిష్కారం కోసమో ఇవ్వలేదు. బాజాప్తా మా బిడ్డలను గోస పెట్టిన ప్రభుత్వం, మా బిడ్డపై అక్రమంగా కేసులు పెట్టిన ఈ ప్రభుత్వం పోవాలి. విముక్తి కావాలనే ఇచ్చాము.

ఒక రోజు ఉస్మానియా క్యాంపస్‌కి వెళ్లాం. మా ముందే విద్యార్థులకు సంబంధించిన టెంట్ గుంజుకుపోయారు. ఇంత అన్యాయం ఉంటుందా? ప్రజాస్వామ్యంలో టెంట్ వేసుకొనే హక్కు కూడా విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు లేదా? ఇది సరస్వతీ నిలయమా? లేక పోలీసు రాజ్యమా? అని అనుకొని అన్ని పార్టీలకు చెందిన 30 మంది శాసన సభ్యులం ముఖ్యమంత్రిగా రోశయ్య గారు ఉంటే వెళ్లి ఆయన్ని అడిగాము. 'అయ్యా రోశయ్య గారు, మీకు దణ్ణం పెడతాం. ఆ టెంట్ ఇవ్వండి అంటే, వారు చెప్పిన మాటేంటంటే, టెంట్ మేం ఇవ్వలేము వి.సి. గారికి చెప్పలేం. ఏమి జరిగితే అది జరుగుతదిలే పో అన్నారు. తెలంగాణాకి చెందిన వారం, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లం, ఉద్యమ కారులం మేము చెపితే ఇవ్వరు, కనుక అధికార పార్టీ వారితో చెప్పిద్దామని అనుకొన్నాం. మా వెంట కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు దామోదర్ రెడ్డి గారు కూడా వచ్చి ఇవ్వమని అడిగితే, ఇవ్వమని వారు అన్నారు. ఇంతమందిమి అన్ని పార్టీల వారం వెళ్లి అడిగితే టెంటు ఇవ్వలేదు. టెంట్ అడిగినా ఇవ్వనిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.

' గ్రూప్ వన్ పరీక్షల విషయానికి వస్తే, 'మా విద్యార్థులంతా ఉద్యమంలో ఉన్నారు, అన్ రెస్ట్‌లో ఉన్నారు, మీ దయ, లేకలేక ఉద్యోగాలు వస్తున్నాయి, ఆ అవకాశాలు మా బిడ్డలు కోల్పోరాదు, కాస్త ఈ పరీక్షలను పోస్ట్ పోన్ చేయమని కోరాం' వారు ఒప్పుకోలేదు. మా తెలంగాణాకు చెందిన 8 మంది మంత్రులు ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి పరిస్థితులు బాగా లేవు, దయచేసి పరీక్షలు పోస్ట్‌పోన్ చేయమంటే వారి డిమాండ్‌ని గడ్డి పోచలాగా తీసేశారు. తెలంగాణా మంత్రులకు గౌరవం లేదని చెప్పినటువంటి మాట ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది మాత్రమే. అధికార పార్టీ వారు ఎక్కడా రోడ్డెక్కిన సందర్భం లేదు. సమస్యలపై ఉద్యమించడంలో ప్రతిపక్షంలా

వారే ఉద్యమించేవారు. కానీ, ఈ మొట్టమొదటి సారిగా తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా ఎమ్.పి.లు గ్రూప్ వన్ ఎగ్జామ్స్ జరుగుతుంటే, ఆ పరీక్షా కేంద్రాలకు వచ్చి ఆ పరీక్షను నిలువరించే ప్రయత్నం చేస్తే వారిని అరెస్ట్ చేసి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో పెట్టింది ఈ ప్రభుత్వం. సకల జనుల సమ్మె సందర్భంగా మేము రైల్ రోకో సమ్మె చేశాము. డాక్టర్ వివేక్, పొన్నం ప్రభాకర్, రాజయ్య గారు తదితర ఎం.పి.లు వచ్చి ప్రజలకు ధైర్యం కల్పించాలని, రైల్ రోకోను సక్సెస్ చేయాలని, కేంద్రానికి కనువిప్పు కల్గించాలని వారు రైలు పట్టాలపైకి వస్తే, మీరు పెట్టిన కేసులు మేము దేశ ద్రోహానికి పాల్పడ్డామట, టెర్రరిస్టులంట, మాపైన కేసులు నాన్ బెయిలబుల్ , అటెంప్టెడ్ మర్డర్ కేసులు, సెక్షన్ 307వంటివి పెట్టారు. మా ఆడ బిడ్డ కదా అని హోం మంత్రి సబిత అక్కకు ఆ రోజు రాత్రి ఫోన్ చేశాం. ఆమె కూడా ' ఏమి చేస్తాం రాజేందర్' అన్నారే తప్ప ఒక్కర్నీ కూడా విడిచి పెట్టలేదు. చివరికి మమ్మల్ని, మా మా నియోజకవర్గాల్లో, మా మా పోలీస్ స్టేషన్స్‌లో పెట్టి ఇదిగో ట్రీట్‌మెంట్ ఇట్లాగే ఉంటుందని చెప్పారే తప్ప, మమ్మల్ని దొంగల్లాగా, తెల్లవారగట్ల నాలుగంటల సమయంలో కోర్టుకి ప్రొడ్యూస్ చేసి, ఆఘమేఘాల మీద జెళ్లకు తరలించారు. మాతోబాటు కాంగ్రెస్ వారిని కూడా తరలించిన చరిత్ర ఈ ప్రభుత్వానిదే. ఇంత దుర్మార్గమైన పని చేశారు.

డాక్టర్ చెరకు సుధాకర్ ఒక మంచి డాక్టర్. ఆయన ప్రజా డాక్టర్. ఆయన మంచి డాక్టరని జిల్లా కలెక్టర్ ఒక సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. పేదల దగ్గర పైసలు తీసుకోకుండా ట్రీట్‌మెంట్ చేసే డాక్టర్. అర్ధరాత్రి కూడా ఎవరైనా వైద్య నిమిత్తం వెళ్లి తలుపు కొడితే ఆదుకొనే బిడ్డ ఆయన. ఆయనపై 17 కేసులు పెట్టారు. అందులో 16 కేసులు సెక్షన్ 151కి సంబంధించినవి. ఆయన నకిరేకల్ ఇన్‌ఛార్జీ. కాబట్టి, ఆ రోజు రోడ్డు మీద బస్సుపై రాళ్లు వేసిన సందర్భంలో ఒక సి.ఐ.కి రాయి తగిలింది. ఆ రాయి సి.ఐ.కి తగిలినప్పుడు ఈయన (చెరకు సుధాకర్) పోలీస్ స్టేషన్‌లో ఉన్నారు. సి.ఐ. గార్కి దెబ్బతగల గానే ఈయన డాక్టర్ కాబట్టి ట్రీట్‌మెంట్ ఇచ్చాడు. ఆయన ట్రీట్‌మెంట్ ఇస్తే ఆయకు ఇచ్చిన నజరానా ఏమంటే, ఆయనను అరెస్ట్ చేసి ఆయనపై పి.డి. చట్టం కేసు పెట్టారు. ఆయన చేతిలో స్టెతస్కోప్‌ని చూశారే తప్ప ఆయన చేతిలోని కితాబ్ చూడలేదు. అంటే, మీ ప్రభుత్వం ఆ డాక్టర్‌పై, అటువంటి ఉద్యమ కారులపై ఈనాడు పి.డి., నాసా వంటి నల్ల చట్టాలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి మెసేజీని తెలంగాణాకి పంపిస్తోందో అర్థమౌతోంది. మీ నల్ల చట్టాలకు, మీరు పెట్టే కేసులకు మేం భయపడం. మేము ముఖ్యమంత్రి గార్ని కలిసి అడిగాం. అయ్యా ముఖ్యమంత్రి గారు మీకిది తగదు, 11 సంవత్సరాల తెలంగాణా ఉద్యమంలో ఏనాడు హింసకు తావులేదు. కె.సి.ఆర్. గారు హింసపై నమ్మకం ఉన్న వ్యక్తి కాదు. మీరు అనవసరంగా అపార్థం చేసుకొంటున్నారు. మా ఉద్యమాన్ని చెలగాటమాడుతున్నారని చెప్పాం. చిన్న పిల్ల వాడు కూడా తన తల్లి ఏదైనా వస్తువు ఇవ్వనప్పుడు చిన్న రాయి వేస్తాడు. దాడి చేస్తాడు. 42 రోజుల పాటు సకల జనుల సమ్మె జరుగుతున్నప్పుడు, వందలాది మంది పిల్లలు చనిపోతున్నప్పుడు మరి మేం ఏమి చేయాలో మీరే చెప్పాలి అధ్యక్షా. అయ్యా, ముఖ్యమంత్రి గారు ,మీ దయ ఆ నల్ల చట్టం ఆ పీ.డి. చట్టాన్ని ఎత్తివేయండి, అది మీ చేతుల్లోనే ఉందని చెపితే సమీక్షిస్తామని నేటి వరకు సమీక్షించలేదు. చెరకు సుధాకర్ గారు ఆ నల్ల చట్టం బారిన పడి వరంగల్ సెంట్రల్ జైల్లో ఉన్నారు. హోం శాఖ మంత్రి గారి దగ్గరకు వెళితే, ఆమె 'నా చేతుల్లో ఏమీ లేదు' అన్నారు. జానారెడ్డి గారు మొత్తం తెలంగాణా మంత్రులకు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన దగ్గరకు వెళ్లి ' అయ్యా, మీ జిల్లాలోనే తొలి పీడీ చట్టం కేసు నమోదైతే, మీరు స్పందించకపోతే మరెవరు స్పందిస్తారు' అని అంటే, నేమ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి సమస్య పరిష్కరిస్తా అని చెప్పారు. ఆయన కూడా నేటి వరకు రూపాయి పని కూడా చేయలేదు. చివరకు మేం గవర్నర్ గారి దగ్గరకు వెళ్లాం. 'అయ్యా గవర్నర్ గారు, మీ సూచనల, ఆదేశాల మేరకే ఈ ప్రభుత్వం నడుస్తోంది,

మీకు గతంలో ఉన్న అనుభవాన్ని మా ఉద్యమ కారులపై ప్రయోగిస్తున్నారుట' దయచేసి మేరైనా స్పందించండి అంటే ఇంతవరకు అతీ గతీ లేదు.

ము.2.40

అందుకే, ఈ రోజు సుమన్ అనే విద్యార్థి ఇప్పటికీ ఇంకా జైల్లోనే ఉన్నాడు. ఒక్కొక్క బిడ్డ మీద పెద్ద సంఖ్యలో కేసులున్నాయి. ఉస్మానియా క్యాంపస్‌లోకి అడుగుపెడితే, విద్యార్థులు ఏమంటారు అధ్యక్షా.. అన్నా.. మాకు గొప్ప గొప్ప ర్యాంకులు వచ్చాయి అంటున్నారు. ఏమిటా ర్యాంకులు తమ్మి అంటే .. అన్నా నా మీద 150 కేసులు ఉన్నాయి, నా మీద 200 కేసులు ఉన్నాయి. నేను ముప్పై రోజులు జైలుకు వెళ్ళొచ్చాను, నేను అరవై రోజులు జైలుకు వెళ్ళొచ్చాను అంటున్నారు. ఈ రోజు శాంతియుతంగా జరిగే మా ఉద్యమంలో, 150 కేసులు, 250 కేసులను బనాయించారు. మీరు తెలంగాణ ఉద్యమాన్ని ఆపాలనే భ్రమలో ఉంటే.. మీరు ఎవరిని కాపాడతారు? మునిగిపోయే పడవల వంటివి మీ పార్టీలు. మీకు నిజంగా దమ్ముంటే, నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే రండి ప్రజలలోకి వెళదాం. ఈ సందర్భంలో నాకు ఒక మాట గుర్తొస్తుంది. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. అయ్యా ... రాజశేఖర రెడ్డి గారు ఎక్కువ మాట్లాడకండీ.. మీకు వచ్చిన ఓట్లు కేవలం మా కంటే రెండు శాతం మాత్రమే ఎక్కువ అని చెప్పారు. అంటే ప్రజాస్వామ్యంలో కేవలం ఒక్క శాతం ఓట్లు తేడా ఉంటే, ఇటువి అటు అటువి ఇటు అవుతుందని మాట్లాడిన సందర్భాలను చూశాం. ఆ రోజు మేము 12 మంది శాసన సభ్యులం ఎలక్షన్లకు వెళ్లితే, ప్రతి ఇంట్లో మా ఆడ బిడ్డలు హారతి పట్టి, తిలకం దిద్ది, ఉపాధి హామీ పనిలో వచ్చిన కూలీ డబ్బులలో నుండి రూ.50, రూ.100 చందాలేసి లక్షల మెజార్టీతో గెలిపించారు. మాది క్యాడరున్న పార్టీలు.. మాది జాతీయ పార్టీ.. 120 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలని చెప్పుకున్నారు. మీ పార్టీలను పాతరేసి ఇదిగో ఇదిరా తెలంగాణ చరిత్ర అని చెప్పి చాటిన గొప్ప చరిత్ర తెలంగాణ ప్రజలది.

అందుకే రాజకీయంగా కూడా మీ నిర్ణయాలు.. ఏ పార్టీ నిర్ణయాలైనా రాజకీయాల చుట్టూ తిరుగుతాయి అనుకుంటే.. రాజకీయ లబ్ధి కోసమే అనుకున్నప్పుడు.. ఆ కోణం నిజమే అయితే, ఆ రాజకీయ ప్రయోజనం ఇప్పటికైనా మీకు రావాలి అనుకుంటే.. ఈ సందర్భంగా మేము డిమాండు చేస్తున్నాం. మేము మూడు రోజుల నుండి డిమాండు చేస్తునే ఉన్నాం. మొదటి రోజు బిఏసీ సమావేశానికి హాజరైనప్పుడు మేము ఏమన్నాం అధ్యక్షా.. మేము గొడవ చేసే వాళ్లం కాదు. సభ్యత – సంస్కారం ఉన్న వాళ్లం. మీ పార్లమెంటరీ సాంప్రదాయాలను గౌరవించే వాళ్లం. కానీ, ఒక్కటి మాత్రం కోరుతున్నామని చెప్పాము. మీరు తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశ పెట్టండి. అక్కడకు వెళ్లిన తరువాత ఏమి జరుగుతుందనేది తరువాత విషయం. కానీ తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండు చేస్తుంటే, మూడు రోజుల నుండి సభ మొత్తాన్ని స్తంభింప జేసినా.. ఒక్క నాడైనా మాకు మాట్లాడే అవకాశం కల్పించ లేదు. మేము కనీసం ప్రొటెస్ట్ చేస్తాం.. మాకు అవకాశం ఇవ్వండి, రెండు నిమిషాలు మాట్లాడనివ్వండని చెబితే.. మా గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. అంటే మీ సభ ఔన్నత్యం ఏమిటో, మీ సభా మర్యాదలేమిటో, ప్రజాస్వామ్యానికి ఎంత గొప్ప భావన ఉన్నదో, దానిని ఏ విధంగా అవహేళన చేస్తున్నారో, దీనిని చూసి తెలంగాణ యావత్తు ప్రజానీకం సిగ్గుతో తల దించుకుంటున్నారు. అందుకని మా వాళ్లు ఏమంటున్నారు? ఈ సభ మా సభ కాదు. ఈ సభ ఆంధ్ర వాళ్ల నాయకత్వంలో కొనసాగే సభ. ఈ సభ తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసే సభ. ఈ సభ తెలంగాణ డబ్బును తీసుకుపోయే సభ. ఈ సభ

తెలంగాణ ఉద్యమ కారులను చంపే సభ. ఈరోజు ఇంతకు ముందే అన్నారు. రైతుల ఆత్మ హత్యలకు కారణం– ఈ ప్రభుత్వమని ఏదైతే చెప్పారో.. 370 మంది విద్యార్థుల, ఇప్పుడు కొనసాగుతున్న 700 మంది బిడ్డల బలి దానాలకు ఈ సభ, ఇందులో ఉన్న పార్టీలన్నీ కూడా బాధ్యత వహించాలని నేను మనవి చేస్తున్నాను. అందుకే, మీరు.. మీ ద్వారా ఈ పార్టీలకు ఒక రాజకీయ కోణం ఉన్నప్పటికీ, రాజకీయ భవిష్యత్తు మీకు కావాలంటే.. మీరు బ్రతికి బట్ట కట్టాలంటే.. రేపు మీకు పుట్ట గతులు ఉండాలంటే.. మీరు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఈ సభలో తీర్మానం చేయమని, కేంద్రంలో ఉన్న మీ ప్రభుత్వం గతంలో 2009 డిసెంబర్ 7వ తారీకు నాడు ఏదైతే ప్రకటనను చేశారో, దానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

చివరిగా, మా ఎస్సై ఉద్యోగాలు.. దాని మీద కూడా మీరు మనస్సు మార్చుకొని.. ఈ రోజు రైతుల సమస్యల గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయి. మా సభ్యులు హరీష్ రావు గారు మాట్లాడతారు. అలాగే, రోడ్ల విషయంలో ఏ విధంగా జరుగుతుందో.. మిగతా అనేక విషయాల గురించి వారు మాట్లాడతారు.

చివరిగా, ఒక్క మాట మాత్రమే నేను మనవిచేసి ముగిస్తాను. ఈ రోజు మా మీద పోలవరం విషయం మాట్లాడారు. ఇదిగో ఈ సభ సాక్షిగా చెబుతున్నాను. మీరు గనుక పోలవరం ప్రాజెక్టు విషయంలో మా పార్టీకి సంబంధం ఉన్నట్లు నిరూపించినా.. లేక మా నాయకుడికి సంబంధం ఉన్నట్లు నిరూపించినా.. ఈ సభలో మా ముక్కు మూసి నేలకేసి రాస్తాం. రెండవ మాట.. అసలు పోలవరం ప్రాజెక్టు విషయంలో మీకు అవగాహన ఉన్నదా? భూములు మునిగేది మావా– పొలాలు పారేది మీవా అనే అంశం పైన మీటింగు పెట్టాం. నాకు తెలిసి, ఇక్కడ ఉన్న శాసన సభ్యులం ఒక 15 రోజుల పాటు గిరిజన గ్రామాలలో తిరిగి, వారిని ఐక్యపరచి ఆ ప్రాంతంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఆ నాడు శిబుశోరెన్ గారు కూడా ఆ మీటింగుకు హాజరయ్యారు. ఒకటే మేం చెప్పాం. 370 గ్రామాలు మునుగుతున్నాయి. దయచేసి, మా పంట పొలాలను ముంచకండి. మా ఖమ్మం జిల్లాను ముంచకండి. మా గిరిజనులను ముంచకండి. మీరు పంట పొలాలను పారించుకోకండి అని చెప్పి, అడ్డుకున్న చరిత్ర టీఆర్ఎస్ పార్టీది. మేము అడుగుతున్నది, టెండర్లను మాత్రమే రద్దు చేయమని కాదు. పోలవరం ప్రాజెక్టును ఆపమని అడుగుతున్నాం. నాకు తెలిసి, పోలవరం ప్రాజెక్టును ఆపాలని చెప్పి, మేము కోర్టులో వేస్తే, నాకు తెలిసి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు కూడా ఆ కేసులో ఇంక్లూడ్ కావచ్చు, వారు కూడా కేసు వేశారు. మేము అట్లాటి వాళ్లం. ప్రాజెక్టే కట్టొద్దన్న వాళ్లం, ఆ టెండర్ దగ్గరకు వెళ్లతామా అధ్యక్షా? నిజం చెప్పాలంటే, మేము ఇంత ఉద్యమం చేస్తుంటే, మా ఉద్యమాన్ని అణిచివేయాలని అధికార పార్టీ ప్రయత్నం చేస్తోంది. నిజంగా ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటే... ఈ రోజు నేను చెబుతున్నాను.. మీ దగ్గర ఏ సమాచారం ఉన్నా.. ఈ రోజు ఏదైతే అన్నా హజరే గారు ప్రతి ఒక్క విషయాన్ని సీబీఐ చేత ఎంక్వైరీ చేయించి బయటకు తీయాలని అంటున్నారో.. సీబీఐ చేత పూర్తి విచారణ జరిపించమని నేను కోరుతున్నాను. మొట్టమొదటి డిమాండు దానిని ఆపమని, రెండవ డిమాండు దానిని సీబీఐ ద్వారా ఎంక్వైరీ చేయించమని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మా సభ్యులు హరీష్ రావు గారు 610 జీవోకు సంబంధించిన కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఒక 50 సార్లు మీటింగుకు కూడా వెళ్లారు. సభలో ప్రతి సారి 610 జీవోను అమలు

చేయాలి, అమలు చేయాలి అని యాభై సార్లన్నా ప్లకార్డులను ప్రదర్శించి ఉంటాం. జె.సి.దివాకర్ రెడ్డి గారు ఒక ప్రతిపాదన పెట్టారు. అది ఏమిటంటే మీరు ఊరికే సభను స్తంభింప చేయకండి. 610 జీఓను అమలు చేస్తే మా ప్రాంతంలో కూడా ఉద్యమం వస్తుంది, కాబట్టి దీన్ని అమలు చేయలేం. ఇది చాలా జటిలమైనదని వారు చెప్పారు. అసలు ఈ 610 జీఓను ఇచ్చిన గొప్ప వ్యక్తి ఎన్‌టి రామారావు గారు. ఆయనకు రాజకీయాల్లో ఇన్ని చిక్కులుంటాయని తెలియదు. ఆయన ఒకే ఒక్క మాట చెప్పారు. జయభారతిరెడ్డి గారు ఏవైతే సిఫారసులు చేశారో, 59,500 ఉద్యోగాలను ఆంధ్రా ప్రాంతం వాళ్లు తెలంగాణా బిడ్డల ఉద్యోగాలను ఆక్రమించుకున్నారు, దీన్ని రెక్టిఫై చేయాలని మొట్ట మొదటి సారి జీఓను తెచ్చిన బిడ్డ ఎన్‌టి రామారావు గారు. 1985 లో ఆ జీఓ ను తెచ్చారు. ఇప్పటికి ఎన్ని సంవత్సరాలైంది? నాకు తెలిసి ఎంఎస్‌ఆర్ గారు అప్పుడు మంత్రిగా ఉన్నారు. కావాలంటే ఆయన్ని అడగండి. కమిటీ ఛైర్మన్ అయిన ఆరు నెలల్లో జీఓను అమలు చేయకపోతే ఇదే శాసన సభలో ఉరేసుకుంటానని చెప్పిన వ్యక్తి ఎంఎస్‌గారు. వారు ఇప్పుడు సభలో లేరు. కానీ ఆ సంఘటన జరిగి ఏడు సంవత్సరాలైంది. చివరికి 610 జీఓ ఎట్లా అయిందంటే నేను ఎప్పుడన్నా సభలోకి వస్తుంటే.. మా పేరు ఈటెల రాజేందర్ కాదు, మా పేరు హరీష్‌రావు కాదు, మా పేరే 610 జీఓ లాగా మిగిలి పోయింది. అది చరిత్ర. 610 జీఓ అమలు చేయకుండా దాదాపు 26 సంవత్సరాల కాలం పాటు కళ్లల్లో మట్టి కొట్టింది మీరు.

అలాగే ఇరిగేషన్ గురించి చూస్తే, మా పొన్నాల లక్ష్మయ్య గారు ప్రస్తుతం ఇక్కడ లేరు. వారు గతంలో ఇరిగేషన్ మంత్రిగా పని చేశారు. అయ్యా.. 35 సంవత్సరాల చరిత్రలో మా వరంగల్ జిల్లాలో ఈ రోజుకు కూడా ఎస్ఆర్ఎస్పీ ద్వారా నీళ్లు రావడంలేదని, నిన్నో మొన్నో జీరో అవర్‌లో మా సత్యవతి రాథోడ్ గారు చెప్పారు. ఎస్ఆర్ఎస్పీ క్రింద జలయజ్ఞం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులని చెప్పి, ఎనిమిది లక్షల యకరాలను సాగులోకి తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన ఓ ప్రభుత్వమా.. 14 లక్షల 50 వేల యకరాలు ఎస్ఆర్ఎస్పీ క్రింద సాగులోకి వచ్చాయని లెక్కలు ఇచ్చారు కదా! ఇదే పొన్నాల లక్ష్మయ్య గారు ఢిల్లీకి పోయి మొన్న ఒక ప్రజెంటేషన్ ఇచ్చి వచ్చారు. ఆ ప్రజెంటేషన్ ఏమిటంటే.. ఎస్ఆర్ఎస్పీ క్రింద ఆరు లక్షల యకరాల కంటే ఎక్కువ నీళ్లు రావడం లేదని, ఆ మంత్రిగారే ప్రజెంటేషన్ ఇచ్చి వచ్చారు. అంటే అర్థం ఏమిటీ? తెలంగాణ కోసమంటే ఆరు లక్షలు, ఆంధ్రా ముఖ్యమంత్రుల మెప్పు పొందాలంటే మాత్రం.. అబద్ధమాడి 14 లక్షల 50 వేల యకరాలకు నీళ్లు ఇస్తున్నట్లు చెప్పి, అబద్ధాలాడిన చరిత్ర వారికి ఉంది.

మ.2.50

ఈవాళ మా మంత్రి గారు సుదర్శన్ రెడ్డి గారున్నారు. నేను ఈ రోజు ఈ సభ ద్వారా అడుగుతున్నాను. మొన్నటి వర్షా కాలంలో కూడా మొత్తం రెండు ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి, 14.50లక్షల ఎకరాలకు నీరిచ్చామని చెప్పారు కదా, అది నిజమా అని అడుగుతున్నాను. మా శ్రీధర్ బాబు గారి నియోజకవర్గం మంథని. ఈ రోజు వరకు కూడా శ్రీధర్‌బాబు, రామారావు ఇద్దరి నియోజకవర్గాలకు యస్ఆర్ యస్పి నుంచి నీళ్లు రాలేదు. టెయిలెండ్ ప్రాంతాలకు నీళ్లు రావు. అది వరంగల్ జిల్లా కాదు, ఖమ్మం జిల్లా కాదు. యస్ఆర్‌యస్పి పోవలసింది ఖమ్మం జిల్లా వరకు. కానీ నేను మాట్లాడుతున్నది మాత్రం కరీంనగర్ జిల్లాకు సంబంధించిన విషయం మాత్రమే. ఇప్పటి వరకు నీళ్లు రాలేదు. మా శ్రీధర్‌బాబు గారు మంత్రి అయ్యారు. ఆయనకు ఒక పోర్ట్‌ఫోలియో ఇచ్చారు. అదేమంటే వేరే దేశాలలో వుండే తెలుగువారి సంక్షేమం చూసే పోర్ట్‌ఫోలియో, యన్ఆర్ఐల పోర్ట్‌ఫోలియో. మేము సంతోషపడి వెళ్లాం, అన్నా మీరు మంత్రి అయ్యారు, సంతోషం . కన్నబిడ్డలను, కని పెంచిన అమ్మా నాన్నలను, కన్న గడ్డను వదలిపెట్టి కానరాని దేశాలకు పోతారు మా ప్రాంత

ప్రజలు . మా తెలంగాణా ప్రాంతంలో దుబాయి బతుకులు. మా ఈశ్వరన్న నియోజకవర్గం క్రిందకు వచ్చే ఒక్క సుద్దపల్లి అనే గ్రామానికి చెందిన పదకొండు మంది బిడ్డలు దుబాయిలో ఒక చెట్టుకు ఉరేసుకుని చనిపో యారు. ఆ 11 మంది బిడ్డలను పరామర్శించడానికి వెళ్లి మా శ్రీధర్‌బాబు గారికి చెప్పాం . వాళ్ల బతుకులను ఆదుకునే విషయం పక్కన పెడితే, అన్నా – మీరైనా కనీసం ఆ సచ్చిపోయిన బిడ్డల శవాలను వారం రోజుల్లో ఇక్కడికి వచ్చేలా చూడమని కోరాం . కానీ ఏమైంది అధ్యక్షా! అంతకు ముందు ఒక మంత్రి వుండె, ఆయన రెస్పాన్స్ కూడా ఇచ్చేవాడు కాదు. మీరు వచ్చారు, రెస్పాన్స్ ఇస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు ఆచరణలో అమలు కాలేదు. ఇప్పటికీ కూడా ఆ దుబాయి దేశంలో చచ్చిపోయిన మా బిడ్డల శవాలు పదిహేను రోజులు, నెల రోజుల వరకు రాకపోతే ఆ ఇంట్లో వున్న తల్లి ఒక నెల వరకు ఉపవాసం వుండి కన్నీళ్లు కార్చిన చరిత్ర మా తెలంగాణా చరిత్ర సార్. బీడీ కార్మికుల విషయం – బ్యాక్‌వర్డ్ రీజియన్ తెలంగాణా . బతుకు తెరువు కోసం అన్నలు దుబాయికి పోతే వారి భార్యలు తమ పిల్లలను చదివించుకోవాలని ఉపాధి కోసం బీడీలు చుట్టుతుంటే, ఆ బీడీ కార్మికుల సమస్యలను ఎప్పుడైనా ఏనాడైనా పరిష్కరించిన పాపాన పోయిందా ఈ ప్రభుత్వం? అని అడు గుతున్నాను.

మొన్న ముఖ్యమంత్రి గారు పదేపదే ప్రకటించారు . ఏమనంటే – సకల జనుల సమ్మె కారణంగా బొగ్గు ఉత్పత్తి కాలేదు, అందుకే కరెంటు లేక పంటలు ఎండిపోయాయని అన్నారు. ఇంతకంటె మోసం, ఇంత కంటె దగా, ఇంతకంటె అబద్ధం ఏదైనా వుందా అని ఈ వేదిక నుంచి అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఎన్ని స్టేషన్స్‌లో జనరేషన్ ఆగిపోయిందో చెప్పండి. కరువు వస్తే, దాదాపు రెండు నెలలు చుక్క నీరు లేక రేగడి పొలాల్లో కూడా పత్తి పంట ఎండిపోతుంటే , సకల జనుల సమ్మె కారణంగా కరెంటు ఇవ్వలేక పోయా మని చెప్పి తప్పించుకోవడం తప్ప మరొకటి కాదు. 210 మిలియన్ యూనిట్ల నుంచి 270 మిలియన్ యూనిట్ల వరకు కరెంటు అవసరం పడుతుంది, ఇది కనీవినీ ఎరుగని డిమాండు అని మాట్లాడారు. చివ రికి ఈ ఎండిపోయిన పంట పొలాల మీద కూడా మా ఉసురు పోసుకునే ప్రయత్నం చేస్తోందే తప్ప నిజం అంగీ కరించని ప్రభుత్వం ఇది. వందల వేల సార్లు చెప్పాం, సొమ్ము మాది, సోకులు మీవని. గోదావరి నీళ్లు మావి, తెలంగాణా బొగ్గు గనులు మావి అని చెప్పాం . మా గోదావరి నీళ్లతో, మా బొగ్గుతో ఉత్పత్తి అయ్యే కరెంటును ఏడు గంటలు ఇస్తామన్నారు. మీ మేనిఫెస్టోలో ఏమి చెప్పారు? రైతే మా రాజు, రైతు లేని ప్రభుత్వం లేదు, రైతు ఏడ్చిన రాజ్యం మాకొద్దు, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం మాకొద్దని ప్రగల్భాలు పలికిన మీరు ఏనాడైనా కడుపు నిండా ఏడు గంటల కరెంటు ఇచ్చారా? అని అడుగుతున్నాను. కాలిపోతున్న మోటార్లు, కూలిపోతున్న స్టేషన్లు తప్ప ఏనాడైనా కరెంటు ఇచ్చారా? తెలంగాణా బతుకులు కరెంటు బతుకులు, తెలంగాణా బతుకులు బోరు బావుల బతుకులు, తెలంగాణా బతుకులు బావుల బతుకులు. అధ్యక్షా, స్వామినాథన్ గారు గొప్ప రిపోర్టు ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే – కోస్తా ప్రాంతంలో కాలు అడ్డం పెడితే నీళ్లు వస్తాయయ్యా, తెలంగాణాలో కాలు అడ్డం పెడితే నీళ్లు రావు, ఒక ఎకరం వ్యవసాయం చేయాలంటే ఆంధ్రా ప్రాంతం కంటె రూ.50వేలు ఎక్కువ ఇన్వెస్ట్ చేయాలి తెలంగాణా ప్రాంతంలో ..అని చెప్పారు. ఒకవేళ క్వింటాలు పత్తికి ధర ఆంధ్ర ప్రాంతంలో రూ.3వేలుంటే, తెలంగాణాలో రూ.3500లు ఇవ్వాలని స్వామినాథన్ గారు రికమెండ్ చేశారు. మొక్కజొన్న ధర వెయ్యి రూపాయిలుంటే, తెలంగాణాలో మాత్రం రూ.1200 లు ఉండాలని సిఫారసు చేశారు ఆయన. వడ్ల ధర వెయ్యి రూపాయిలుంటే తెలంగాణాలో రూ.1300లుండాలని చెప్పారు. స్వామినాథన్ రిపోర్టు గానీ, జయతీఘోష్ రిపోర్టు గానీ, రామచెన్నారెడ్డి రిపోర్టు గానీ ఎప్పుడైనా అమలు చేసిన పాపాన పోయారా? అని అడుగుతున్నాను. మాటలు చెప్పి తప్పించుకోకండి. ప్రజలు అమాయకులని.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః రాజేందర్ గారూ, మీరు అడిగిన సమయం కంటె ఎక్కువే ఇచ్చాను . ముగించమని చెప్పాను. సభలో చాలా రాజకీయ పార్టీలున్నాయి. చాలా మంది సభలో మాట్లాడవలసిన వాళ్లున్నారు. అందరూ వారి వారి అభిప్రాయాలను చెప్పాలనే ఆలోచనతో వుంటారు. అందరికీ అవకాశం ఇవ్వాలి కదా! మీకు ఇవ్వవలసిన సమయం కంటె రెండు రెట్ల సమయం ఎక్కువగా ఇచ్చాను. మిగతా వాళ్ల కూడా మాట్లాడాలి కదా. దయచేసి కన్క్లూడ్ చేయండి. Please, conclude.

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, మీకు తెలుసు. ఒక విషయాన్ని గుర్తు చేయదలుచుకున్నాను. దిగ్విజయ్సింగ్ గారు మన రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్. వారి నాయకత్వంలో ఆనాటి ముఖ్యమంత్రిగారు, అదే విధంగా కె.సి.ఆర్. గారు ...

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

లాస్ట్ మాట చెబుతున్నాను . ఒకటి – తెలంగాణా రైతాంగ ఆత్మహత్యలు పెంచే విషయంలో ఈ ప్రభుత్వం తోడ్పడిందే తప్ప ఆత్మహత్యలు ఆపిన పాపాన పోలేదు ఈ ప్రభుత్వం . రెండు–మా తెలంగాణా ప్రజానీకానికి తొమ్మిది గంటల కరెంటు ఇస్తామని చెప్పారు గానీ ఐదు గంటల కరెంటు కూడా ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మా పంటలను ఎండగొట్టింది. మూడు–ఒక్కొక్క ఉద్యమకారుని మీద వందల కేసులు పెట్టారు. నాసా, పి.డి. లాంటి నల్ల చట్టాల క్రింద కేసులు పెట్టారు. మా చెరకు సుధాకర్ లాంటి బిడ్డలను జైలుపాలు చేశారు. నాలుగు – తెలం గాణా ప్రాంతంలోని ప్రాజెక్టుల నిర్మాణం చేయడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఐదు– ఈ రోజు తెలంగాణా ఉద్యమం పేరిట మేమందరమూ ఉద్యమంలో కొనసాగుతుంటే మొత్తం డబ్బులన్నీ కూడా ఆంధ్ర ప్రాంతానికి తీసుకెళ్లి ఖర్చు పెట్టిన నీచ సంస్కృతి ఈ ప్రభుత్వానిది. ఆరు– మీరు మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు తీర్మానాన్ని పెట్టకుండా మా ప్రజల కళ్లల్లో మట్టి కొట్టినందుకు, ఏడు వందల మంది తెలంగాణా బిడ్డల చావుకు కారణమైనందుకు, తెలంగాణా ప్రజల ఉసురు పోసుకున్నందుకు ఖచ్చితంగా ఈ ప్రభుత్వానికి మమ్ములను పాలించే నైతిక హక్కు లేదు కాబట్టి ఆ కోణంలో ఈ ప్రభుత్వం పడిపోవాలని చెప్పి ఈ రోజు అవిశ్వాస తీర్మానానికి మేము అనుకూలంగా ఓటు వేస్తున్నాం .

శ్రీ కె. కన్నబాబు (కాకినాడ)ః అధ్యక్షా, ఈ రోజు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ఆ అవిశ్వాస తీర్మానంపై చాలా విషయాలు మనం చర్చించుకోవలసిన అవసరం వుంది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే హక్కు ప్రతిపక్షాలకు వుంది. ఏ ప్రతిపక్షమైనా సరే, విశ్వాసం లేదని అన్నప్పుడు తప్పకుండా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. కానీ ఆ తీర్మానం ఎందుకు పెడుతున్నాం, ఎప్పుడు పెడుతున్నాం, సందర్భం ఏమిటి, ఎవరి కోసం పెడుతున్నామో ఆలోచించు కోవాలి. బయట రాజకీయాల కోసం మేము తీర్మానం పెడతాం, మీరు మద్దతు ఇస్తారా, మీరు పెట్టి చూడండి దమ్ముంటే అని సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకుని, ఆ సవాళ్లు, ప్రతి సవాళ్ల మధ్య ఈ సభను ఒక రాజకీయ వేదిక చేసుకోవడం కోసం ఈ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు. ప్రజలు ఎంతో విశ్వాసం ఉంచి, మన పట్ల బాధ్యతలు పెట్టి ఇక్కడికి పంపిస్తే, కేవలం బయట ఎక్కడో వాదనలు, ప్రతివాదనలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుని వాటికి దీన్ని వేదిక చేసుకోవడం కోసం మీరు – రైతులకు అన్యాయం జరుగుతోందని, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించారని, ప్రజా సంక్షేమం చూడలేదని రకరకాల కారణాలు చూపిస్తూ అవిశ్వాస తీర్మానానికి వచ్చారు.

మ. 3.00

అధ్యక్షా, ప్రజల విశ్వాసం మేరకు ప్రభుత్వం ఏర్పడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసం ఉందిని వారికి ఒక అవకాశాన్ని ప్రజలు ఒక అవకాశాన్ని కల్పించారు. అప్పుడు 5 సంవత్సరాలపాటు పాలించే హక్కు వారికి వచ్చింది.కాని మనం ఆ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు ఇబ్బంది పెట్టాలా అని కొంత మంది ప్రతి రోజూ ఆలోచిస్తున్నారు. అవిశ్వాస తీర్మానం మీద నేను మాట్లాడవలసి వస్తుందని అన్నప్పుడు, గతంలో ఎవరెవరు అవిశ్వాస తీర్మానం పెట్టారా అని గత ప్రొసీడింగ్సు తిరగవేశాను. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా అవిశ్వాస తీర్మానం పెట్టలేదు. 1993 నుండి తెలుగు దేశం పార్టీ ఏదో ఒక కారణం చూపించి అవిశ్వాస తీర్మానం పెట్టింది. అవిశ్వాస తీర్మానం పెట్టడం అంటే ఎప్పుడెప్పుడు అధికారం అనుభవించాలి, ఎప్పుడెప్పుడు అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని అవిశ్వాస తీర్మానం పెట్టిన పరిస్థితి వచ్చిందని అనుకుంటున్నాను.

(టిడిపి పార్టీ నుండి అంతరాయం )

మీరు వింటే చాలా విషయాలు మాట్లాడుకుందాము. వినే ఓపిక లేకపోతే బయటకు వెళ్లండి. ఈ అవిశ్వాస తీర్మానం ఎంత అనైతికంగా కనిపిస్తుందంటే గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలో అవినీతికి పాల్పడ్డారు, రాష్ట్రంలో దోపిడీకి పాల్పడ్డారని, ఆయన పైన విచారణ చేయించాలని, ఈ మధ్య కాలంలో కొత్తగా పుట్టిన ఒక పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు ఒక ఆరోపణ వచ్చినప్పుడు విచారణ చేయించమని ఒక విషయం చాలా స్పష్టంగా చెప్పింది. 9 సంవత్సరాలు సుదీర్ఘ పాలన చేసిన నాయకుడి మీద ఆరోపణ రావడం చాలా బాధాకరము. పరిపాలనలో ఉన్నప్పుడు విమర్శలు, ఇబ్బందులు వస్తాయని వాటిని పట్టుదలతో ఎదుర్కోవాలని, ఆ ఆరోపణలను కోర్టులో తేల్చుకుందామని, మా నిజాయితీ నిరూపించుకుందామని వారిచ్చిన స్టేట్‌మెంట్ కూడా పేపర్‌లో చదివాను. కాని చిత్రమేమిటంటే, ఈ అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన చంద్రబాబుగారు, ఆ తీర్మానానికి ...........

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఆయన చెప్పినట్లుగా ఇటీవల కొత్తగా పుట్టిన పార్టీ, కొత్తగా అంతరించిన పార్టీ జోలికి నేను పోను. ఈ రోజు అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టామో చెప్పాము. ఇక్కడ కోర్టు కేసుల గురించి చెప్పడం భావ్యం కాదు. అదే సమయంలో మీరు ప్రభుత్వాన్ని రూల్ –342 – Subject matter before the House ఏమి ఉందో దాని గురించి డీవియేట్ కాకూడదు. ప్రభుత్వాన్ని కాపాడే లక్ష్యం ఆ వివరాలు వద్దు. అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం గురించి ప్రతిపక్ష పార్టీగా మీ అనుమతితో మేము నిబంధనల మేరకు నోటీసు ఇచ్చి అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టామో చెబుతున్నాము. అవిశ్వాస తీర్మానం ఎందుకు ఇచ్చామనే దాని మీద మాట్లాడుతున్నాము. మిత్రులు హైకోర్టు కేసులోని పిటిషన్‌దారు గురించి, రెస్పాండెంట్ ఎవరనే విషయాలు చెబుతున్నారు. అప్పీలుకు వెళ్లలేదని ఈ సందర్భంగా మరోసారి చెబుతున్నాను.

శ్రీ కె. కన్నబాబుః రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు చాలా సీనియర్ పార్లమెంటేరియన్. ఇంతకు ముందు వచ్చిన కేసు గురించి రిఫర్ చేశాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు గారు కూడా ఉదయం ఆ విషయం ప్రస్తావించారు. నేను తప్పు చెప్పలేదు. కోర్టులో ఆయనపై కేసు వేసిన పార్టీకి సంబంధినంచిన వారు, చంద్రబాబు గారు అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని అన్నప్పుడు ఈ రోజు టిడిపి పెట్టిన అవిశ్వాస

తీర్మానానికి మద్దతు ఇవ్వడానికి తయారైందంటే ఏ రకమైన నెక్సస్, ఏ రకమైన ఒప్పందమని ప్రజలు అడుగుతున్నారు. బయట ఒక మాట, లోపల ఒక మాట చెబితే, మీరు ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారని బయట ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

(టిడిపి పక్షం నుండి అంతరాయం)

అంటే ఇప్పుడు చంద్రబాబు గారు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తున్నారా అంటే ఆయన చేసిన , మీరు చేశారని భావిస్తున్న ఆరోపణలకు మద్దతు ఇస్తున్నారా? కావాలని రాజకీయ దురుద్దేశంతో ఆయనపై తప్పుడు ఆరోపణలు చేసి బదనాం చేయాలని అనుకుంటున్నారు.

(అంతరాయం)

మీరంతా వినాలి కదా. దయచేసి వినండి. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు గారి పైన అవినీతి ఆరోపణలు చేసి అవి నిగ్గు తేల్చాలని కోర్టుకు వెళ్లి, సిబిఐ విచారణకు తీసుకువచ్చిన పార్టీ ఆయనకు మద్దతు ఇస్తున్నారని చెప్పడం అంటే మీరు చేస్తున్నది ఏ రకమైన రాజకీయం? బయట ఒక మాట, లోపల ఒక మాట ఎలా మాట్లాడుతున్నారు? అంటే చంద్రబాబు గారి పైన గతంలో దురుద్దేశంతో ఆరోపణలు చేసి అయినా ఉండాలి. లేదంటే అటువంటి అవినీతి ఆరోపణలు మీకు కూడా వచ్చాయి కాబట్టి సారూప్యత ఉందని భావించాలి.

(వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

అన్నీ మాట్లాడుకుందాము. బయట కేసులు వేసుకుంటున్నారు. లోపల అవిశ్వాస తీర్మానం కోట్ చేస్తున్నారు. ఇదంతా ఎందుకు చెప్పానంటే ఇది ప్రభుత్వ పని తీరుపైన అవిశ్వాసం కాదు. రాజకీయ ఎత్తుగడలలో భాగమైన అవిశ్వాసం అని చెప్పడానికి చెప్పాను. రాజకీయ ఎత్తుగడలకు ఇలాంటి సభను వేదిక చేసుకోకూడదని చెప్పడానికి చెబుతున్నాను.

మ.3.10

అధ్యక్షా ఎందుకోసం ? మనం బయట మాట్లాడుకుందాము. వంద రాజకీయాలు, వెయ్యి ఆరోపణలు, లక్ష విమర్శలు చేసుకుందాము. కాని ఈ సభను వేదికగా చేసుకొని మనం మాట్లాడడం సబబు కాదు. దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హఠాత్తుగా మరణిస్తే, రాజశేఖర రెడ్డి గారు తీసుకొచ్చిన పథకాలను, కార్యక్రమాలను కొనసాగించరేమోనని, ఈ ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని కొంతమంది రాజశేఖర రెడ్డి అభిమాన శాసన సభ్యులు భావించి ఈ పార్టీకి, ఈ ప్రభుత్వానికి దూరంగా ఉండాలని అనుకున్నారు, తప్పు లేదు. వారి మనోభావాలకు అనుగుణం గా వారు పనిచేయాలి, తప్పు లేదు. సాంకేతికంగా ఎలా ఉందో మనం తరువాత చూసుకుందాము. ఉదయం నుండి నేను పరిశీలించాను. ముఖ్యమంత్రి గారు, ఆనం రామనారాయణ రెడ్డి గారు, ద్రోణంరాజు శ్రీనివాస్ గారు మాట్లాడినప్పుడు రాజశేఖర రెడ్డి గారి గురించి ఎవరైనా ఒక మాట మాట్లాడితే విరుచుకుపడ్డారు. ఆ కాంగ్రెస్ ప్రభుత్వా

నికి వ్యతిరేకంగా, రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో అవినీతి కార్యక్రమాలు చేశారు, చాలా చెడ్డ పనులు చేశారని తెలుగుదేశం పార్టీకి ఫేవర్‌గా ఏ విధంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలుకుతున్నారని నాకు ఒక డౌట్.

అధ్యక్షా, ప్రజల విశ్వాసాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది. మనకు ఇష్టం లేదని మేము ప్రభుత్వాన్ని పడగొట్టేస్తామని ఒకటే పాట పాడుతున్నారు. మా నాయకుడు చిరంజీవి గారు చెప్పారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోస్తామనడం అప్రజాస్వామికం, అది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు కాబట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం నువ్వు పడగొడితే నేను నిలబెడతానని వచ్చారు. మీరు ఎలా పడగొడతారో చూస్తానని ఆయన చెప్పారు. అయిదేళ్లు ఆగాలి. ఒక తీర్పు వచ్చిందంటే, ప్రజలిచ్చిన తీర్పును గౌరవించాలి. తొమ్మిదేళ్ల పాటూ చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నారు. ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఆయన భాగస్వామ్యం, ఈ రాష్ట్రాభివృద్ధిలో లేదని ఎవరూ చెప్పడం లేదు. కచ్చితంగా ఆయన కూడా కొన్ని కార్యక్రమాలను చేశారు. కాని ఆయన కొన్ని వర్గాలను పట్టించుకొని, చాలా వ్యవస్థలను వదలేశారు, ప్రత్యేకించి వ్యవసాయం. వ్యవసాయం దండగ అన్నారా లేదా అన్నది వివాదమే కాదు. వ్యవసాయాన్ని పండగ చేస్తామనేది ప్రశ్నే కాదు. కాని చాలా కాలం తరువాత ఇవ్వాళ రైతు పోరు బాట పేరిట ఆయన రైతుల వద్దకు వెళ్లి మీ కష్టాలేమిటి, సమస్యలేమిటని తెలుసుకున్నారు. కచ్చితంగా అభినందించదగ్గ విషయం. ఇన్నాళ తరువాత, ఇన్నేళ్ల తరువాత ఆయన రైతుల వద్దకు వెళ్లి తెలుసుకున్నారు. ఈ సమస్యలు రైతులు అనుభవిస్తున్నారు, వీటిని పరిష్కరించండని ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ఒక నివేదిక ఇచ్చి ఉంటే, వాళ్లు ఆ చర్యలు తీసుకోకపోతే అప్పుడు నిలదీయాలి. రైతు పోరుబాట చేశాము కాబట్టి ప్రభుత్వాన్ని పడగొట్టేస్తాము, కూలగొట్టేస్తామని అనడం మంచిది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మీరు అల్లరి చేస్తే నేను ఇంకా మాట్లాడతాను. ''నేను ఎక్కవలసిన రైలు జీవిత కాలం లేటు'' అని ఆరుద్ర గారు అన్నారు. మీరు రైతుల గురించి మాట్లాడడం జీవిత కాలం లేటు అయ్యింది. మీరు ఎప్పుడో మాట్లాడి ఉండాలి. అధికారంలో ఉన్నప్పుడు మాట్లాడి ఉండవలసింది. నేను ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, రైతులకు అన్యాయం జరుగుతోంది, వ్యవసాయానికి అన్యాయం జరుగుతోంది, చాలా అన్యాయాలు జరుగుతున్నాయని మనం మాట్లాడుతున్నప్పుడు మనల్ని మనం ఒకసారి ప్రశ్నించుకోవలి. సమస్యలనేవి అనంతరం. ఎన్ని సమస్యలను తీర్చినా కోట్లాది సమస్యలు వస్తూనే ఉన్నాయి. సమస్యలు లేని సమాజం ఉండదు. సమస్యలు వచ్చాయని ప్రభుత్వాన్నే కూలగొడతామంటే ఎట్లా? అతివృష్టి అనావృష్టి ఉన్నాయి. అవిశ్వాస తీర్మానం వల్ల ఈ ప్రభుత్వం పడిపోతే, అతివృష్టి, అనావృష్టి రాకుండా పోతాయా? ప్రకృతి వైపరీత్యాలు వస్తూనే ఉంటాయి, వచ్చినప్పుడు ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేదే గీటురాయి. తుఫానులు, గాలి వానలు కరవు రావడం ప్రభుత్వం తప్పు అంటే ఎట్లా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

మీరు మాట్లాడితే, నేను ఇంకా మాట్లాడతాను.

అధ్యక్షా, ఒక పక్క తెలంగాణా సెంటిమెంట్. ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుకుంటూ, ఒక పక్క ఉద్యమాలు చేస్తున్నారు. లేదు, లేదు సమైక్యంగా ఉంటామని మరొక పక్క ఉద్యమాలు జరుగుతున్నాయి. అధికారం మా వారసత్వ సంపద, అధికారం ఇంకెవరూ అనుభవించకూడదు, ఈ అధికార సీట్లు మావేనని మరొకపక్క అలజడి. ఒకపక్క ఉద్యమాలు, ఇంకొక పక్క రాజకీయ అలజడి. ఇన్ని జరుగుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయంగా ఏదో జరిగిపోతుందనే వాతావరణం ఉన్నా కూడా ఈ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఏ మాత్రం వెనకడుగు వేయలేదు. గత రెండున్నర సంవత్సరాల పరిపాలను సమీక్షిస్తే, ఆ పరిపాలనను విశ్లేషిస్తే స్కీములు కనిపిస్తున్నాయి కాని స్కాములు కనిపించడం లేవు. ఎంత గొప్ప విశ్లేషకులచేతనైనా విశ్లేషించమనండి. స్కీములున్నాయి కాని స్కాములు లేవు. నిజాయితీ గల పరిపాలనను, స్వచ్ఛమైన పాలనను, ఎన్ని కష్టాలుఒ వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని ఒత్తిళ్లున్నా ఇవ్వాలనే ప్రయత్నం జరుగుతోంది. మరొకపక్క రాజశే ఖర రెడ్డి గారున్నప్పుడు ఉన్న పథకాలన్నీ ఆగిపోయాయని ప్రచారం జరుగుతోంది. నిజమేనా అని నేను కూడా ఆరా తీసాను. రాజశేఖర రెడ్డి గారున్నప్పుడు ప్రారంభించిన ప్రతి పథకం ఇప్పుడు అమలవుతోంది. ఏ ఒక్క పథకం ఆగిపోలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ దగ్గర నుండి, రేషన్ కార్డులు ఇలా ఏ కార్యక్రమం ఆగిపోలేదని నేను విశ్లేషించినప్పుడు నాకు అర్థం అయ్యింది. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని రూపాయికే ఇస్తున్నారు. కౌలు రైతులకు ప్రత్యేకమైన కార్డులు సృష్టించి ఇచ్చారు, వారికి హక్కులు కల్పించారు, వడ్డీ లేని రుణాలను రైతులకు ఇవ్వాలనే ప్రతిపాదన చేశారు.

మ.3.20

మహిళలకు పావలా వడ్డీ పథకం కింద వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అనుకున్నారు. గ్రీన్‌ఛానల్ పేరిట ఒక కార్యక్రమాన్ని ప్రారంభించి ఆ కార్యక్రమం ద్వారా ఏ ఒక్క సంక్షేమ బిల్లు ఆగకుండా చర్యలు తీసుకున్నారు. సంస్కరణలను గత ప్రభుత్వంలో అనగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో చాలా చేశారు. కొత్త సంస్కరణలు కిరణ్ కుమార్ రెడ్డి గారు చేశారని భావిస్తున్నాను. ఒక పక్క సంస్కరణలు జరుగుతున్నాయి, ఇంకొక పక్క కొత్త పథకాలు నడుస్తున్నాయి. కొత్త పథకాలు సృష్టిస్తున్నారు, పేదరిక నిర్మూలన కోసం అవిరళమైన కృషి చేశారు. ప్రభుత్వం పని చేస్తుంది, పని చేయడం లేదని అంటున్నందుకు చెబుతున్నాను. ఈ పథకాలన్నీ నడుస్తున్నాయి. కొత్తగా పథకాలను ప్రవేశపెట్టారు. కొత్త పథకాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు, విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ కార్యక్రమాలు నడవడం లేదని కళ్ల ముందు కనబడుతున్నా పని చేయలేదని అనడానికి అర్థం లేదు. ఇది పనిచేయలేదని పెట్టిన తీర్మానం కాదు, సవాళ్లు, ప్రతి సవాళ్లు వచ్చినపుడు రాజకీయంగా పెట్టిన తీర్మానమని నేను ముందే చెప్పాను.

(అంతరాయం)

అది కూడా చెబుతాను. రైతుల మీద కానీ, మహిళల మీద కానీ మనం చూపించే సానుభూతి మాటలు కూడా చేతల్లో చూపించాలి. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వం రెండింటిలో ఏది రైతు పక్షపాత ప్రభుత్వమని డిబేటు నడుస్తుంది. ఏ ప్రభుత్వం రైతులకు ఈ కార్యక్రమాలు చేశామని చెప్పుకోగలుగుతాయనుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ఇచ్చింది. రైతులకు సాగునీటిని ఇవ్వాలని ప్రాజెక్టులు నిర్మించే ప్రయత్నం చేసింది. రైతులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్తును అందించింది. కౌలు రైతులకు హక్కులు

కల్పిస్తూ కార్డులు జారీ చేశారు. పంట నష్టపరిహారాన్ని పెంచారు. ఆ విధంగా చాలా పెద్ద లిస్టు కనిపిస్తుంది. ఇటు వైపు కొన్ని వేసి చూద్దామని ప్రయత్నిస్తే రైతులకు చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉండగా చేసిన ఒక్క కార్యక్రమం అయినా ఉంటే బ్యాలెన్స్ అవుతుందని చూస్తే ఒక్కటి కూడా గుర్తుకు రావడం లేదు.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

ఫలానాది చేశామని మీరు చెప్పండి. మాకు తెలిసి సహకార చక్కెర మిల్లులను మూసివేశారు. రైతుల భాగస్వామ్యంలో ఉన్న చక్కెర మిల్లులనూ మూసివేశారు. సహకార వ్యవస్థను కుదించారు. ఇలా కొన్ని కనిపిస్తున్నాయి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

కానీ మీరు మాట్లాడితే నేను ఇవన్నీ మాట్లాడతాను. ఈ రోజు ఉదయం ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ భవానీ ద్వీపం గురించి మాట్లాడారు. భవానీ ద్వీపాన్ని ప్రైవేట్‌పరం చేయబోతున్నారని, అది చాలా అన్యాయమని పత్రికల్లో వచ్చిన వార్తల గురించి మాట్లాడారు. కానీ అదే భవానీ ద్వీపంలో కృష్ణవేణి మోటెల్‌ను ఎవరు ప్రైవేట్‌పరం చేశారు? విజయవాడకు రాష్ట్రపతి వచ్చినా, ప్రధానమంత్రి వచ్చినా కెనాల్ గెస్ట్ హౌస్‌లో ఉండేవారు. ఆ కెనాల్ గెస్ట్‌హౌస్‌ను ఎవరు ప్రైవేట్‌వారికి ఇచ్చారు? ఒక ప్రశ్న అడుగుతున్నాను. మీరు ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకమా, ప్రొసీజర్‌కు వ్యతిరేకమా? మీరు భవానీ ద్వీపం గురించి మాట్లాడారు కాబట్టి నేను మాట్లాడుతున్నాను. ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకమా, ప్రొసీజర్‌కు వ్యతిరేకమా మీరు చెప్పండి. మొదట్లో చేసినవన్నీ అడుగుతాను మీరు ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకమంటే ల్యాప్సెస్ ఎక్కడున్నాయో చెబుతామని అడుగుతున్నాను. మా సహచర విజయవాడ శాసన సభ్యులు చెబుతున్నారు. రూ.300 కోట్లకు హైయస్ట్ బిడ్డింగ్ వేసిన వ్యక్తి పక్కకు తప్పుకుంటే తరవాత వచ్చిన కంపెనీ యజమానికి సంబంధించిన ఇంట్లోనే తెలుగుదేశం పార్టీ ఆఫీసు ఉందని చెబుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకమని మీరు అంటే మేం ఏమీ చేయలేం. గతంలో మీరు ప్రైవేటీకరణను ఎత్తుకున్నారు కాబట్టి. ఇంకొక విషయం దయచేసి మీరు అర్థం చేసుకోమని కోరుతున్నాను. పత్రికల్లో వచ్చిన వార్తలను మీరు పొద్దుటి నుంచి చూపిస్తున్నారు. సాక్షి పత్రికలో చంద్రబాబు నాయుడు గారి గురించి, తెలుగుదేశం గురించి రాసిన వార్తలను మేం నమ్మాలా? ఇవి నమ్మితే అవి నమ్మాలి. పత్రికల్లో వచ్చిన వార్తలను సభలో మన సభ్యులు ప్రస్తావించవద్దని చెప్పడం కోసం చెబుతున్నాను.

ఈ రోజు ఉదయం వారు మాట్లాడుతూ, రచ్చబండ కార్యక్రమంలో అనధికారులు, పదవుల్లో లేనివారు పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజలకు చేరువగా ఏ నాయకుడు వచ్చినా గౌరవించాలని నేను అనుకుంటున్నాను. నా నియోజకవర్గంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ సర్పంచులను నేను వేదిక మీదకు పిలిచి కూర్చోబెట్టాను. తప్పు ఏమిటో చెప్పండి. జన్మభూమి కార్యక్రమం ఉన్నప్పుడు చాలా మంది వేదిక పైన కూర్చున్నారు, అది తప్పని నేను అనుకోవడం లేదు. అలాంటి చిన్న చిన్న విషయాలను కూడా ప్రస్తావించి అదో ఘోరాపరాధం లాగా చూపిస్తూ మాట్లాడడం మీలాంటి వారి స్థాయికి తగదు. దయచేసి రచ్చబండ లాంటి కార్యక్రమాలు జరగాలి. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తెచ్చి డిమాండ్ చేయగలుగుతాము.

(అంతరాయం)

ఇపుడు అవినీతి గురించి మాట్లాడమని ప్రతిపక్ష పార్టీ సభ్యులు అడుగుతున్నారు. వారు అవినీతి అన్నప్పుడు నాకు చిన్నప్పుడు చదువుకొన్న "నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా" గుర్తుకు వస్తుంది. ఈ రాష్ట్రానికి రహేజాను, రస్ అల్‌ఖైమాను పరిచయం చేసిందెవరు? మీరు కిటికీలు తెరిస్తే తరవాత వచ్చినవారు ద్వారబంధాలు పీకివేశారు. మీరు దారి చూపించారు. అవినీతి గురించి ఆంధ్రప్రదేశ్‌లో ఏదో జరిగిపోతుందని, ఇన్‌స్టెబిలిటీ ఉందని, ఇక్కడ ప్రభుత్వం నిలబడుతుందో, లేదో తెలియదు, ఇక్కడ ప్రభుత్వం కూలిపోతుందో, ఉంటుందో తెలియదు, ఆంధ్రప్రదేశ్ నాయకులందరూ సిబిఐ విచారణ ఎదుర్కొంటున్నారని ప్రచారం బయట జరుగుతున్నది. దానివలన ఒక్క ఇన్వెస్ట్‌మెంట్ కూడా ఈ రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదు. పొద్దున గౌరవ చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడంలో మన రాష్ట్రం దేశంలో 17వ స్థానంలో ఉందని ఆవేదన చెందారు. మాకూ ఆవేదన ఉంది. ఈ రాష్ట్రానికి బయట ఉన్న ఇమేజ్ పాడైపోయింది. అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు రావడంతో జరిగింది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా జీవోలు పాస్ చేయకూడదని ఒక రూల్ ఉంది. ఆ రూల్‌ను ఈ రాష్ట్రంలో అతిక్రమించింది ఎవరు? చెప్పమనండి సార్. పోనీ ఆప్షన్ ఇస్తాను చెప్పమనండి.

(అంతరాయం)

మీరు దయచేసి నన్ను రెచ్చగొట్టవద్దు.

(అంతరాయం)

ఇపుడే మా సోదరులు చెబుతున్నారు. క్లీన్ చిట్ ఉన్న నాయకులు ఎవరైనా ఉంటే అందులో పై వరసలో ఉన్న వ్యక్తి మా చిరంజీవి గారు. ప్యాకేజీల గురించి మాట్లాడుతున్నారు. మాపైన సిబిఐ ఎంక్వైరీలు ఉన్నాయా? లేక మరేమైనా ఎంక్వైరీలున్నాయా చెప్పండి. ఎక్కడైనా స్కాముల్లో పేర్లున్నాయా చెప్పండి.

మ.3.30

శ్రీ డి.నరేంద్రకుమార్ (పొన్నూరు)ః స్పీకర్ సార్, కన్నబాబు గారు ఇంతసేపూ వారు మాట్లాడుతుంటే విన్నాను. ఆయన తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారనేది చెప్పమని మమ్మల్ని అడిగారు. అయ్యా! తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు రైతుల కోసం మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేశాం. మొక్క జొన్నలు, పసుపు కొనుగోలు చేశాము. రైతుల ఇళ్లకు వెళ్లి కొనుగోలు చేశాం. సిసిఐని రైతుల దగ్గరకు పంపించి ప్రత్తికి ధర లేకపోతే ఆ రోజు ప్రధానమంత్రిగా పి.వి. నర్సింహారావు గారుంటే రాష్ట్రంలో ఉద్యమం చేసి, సిసిఐ ద్వారా ప్రత్తిని కొనుగోలు చేశాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీ విషయాన్ని మీకు సమయం ఇచ్చినప్పుడు చెబుదురు గాని.

శ్రీ డి. నరేంద్రకుమార్ ః కన్నబాబు గారి నియోజకవర్గం వున్న ఈస్ట్ గోదావరి జిల్లాలో ఇంతవరకు రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో క్రాప్ హాలిడే ప్రకటిస్తే, అక్కడ రైతులు పంటలు వేయకపోతే, కనీసం ఆ రైతుల గురించి ఒక్క ముక్క మాట్లాడకుండా మమ్మల్ని విమర్శిస్తాడా అధ్యక్షా. ఇవాళ ప్రతిపక్ష పార్టీగా మాకున్న హక్కు అవిశ్వాస తీర్మానమైతే, ఆ అవిశ్వాస తీర్మానం వల్ల వాళ్లకి 1+3 ప్యాకేజీలని బయట చెప్పుకుంటున్నారు. ఆ ప్యాకేజీలతో వాళ్లకు ప్యాకేజీలొచ్చాయి, రైతుల ప్యాకేజీల కోసం పోరాడకుండా రైతుల యొక్క ప్రయోజనాలను వీళ్లు తాకట్టుపెట్టారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కన్నబాబు గారూ.. మాట్లాడండి.

శ్రీ కె. కన్నబాబు ః సార్, పెద్దలు నరేంద్ర కుమార్ గారు చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనిపించారు. ప్రత్తిని సిసిఐ ద్వారా కొనిపించారు. కరువొచ్చిన టైంలో నిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని టేకప్ చేసి పనికి ఆహార పథకం లాంటివి చేయాలని ప్రయత్నం చేశారు. దాన్ని నేను తప్పుపట్టడం లేదు. విధానపరమైన నిర్ణయాలు ఏం తీసుకున్నారని అడిగాను. అది సిస్టం అధ్యక్షా. కష్టం వస్తే తడిసిపోయిన ధాన్యాన్ని కొనాలి, ధర లేకపోతే ప్రభుత్వం ఇంటర్వీన్ అయ్యి ప్రత్తిని కొనాలి. అది ప్రభుత్వ బాధ్యత. నేను అడిగింది మీరు విధానపరమైన నిర్ణయాలు ఏం తీసుకున్నారని అడిగాను. నేనేమీ విమర్శించలేదు. మీరు అనవసరంగా లెక్కబెడుతున్నారు తప్ప. అధ్యక్షా, నేను కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః (మైకు లేకుండా) అధ్యక్షా, వాళ్ల గుర్తు రైలు గుర్తు. ఇప్పుడు రైలుతోబాటు, జనాన్ని కూడా హోల్‌సేల్‌గా అమ్మేసుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీకు అవకాశం ఇస్తాను. కూర్చోండి. మీకు ఇంకా టైముంది.

శ్రీ కె. కన్నబాబు ః నా నియోజకవర్గంలో కాకినాడ సీ పోర్ట్ అని ఒక ప్రైవేటు పోర్టు వుంది. ఆ పోర్టుని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నం చేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి రూ.300 కోట్ల రుణం తీసుకువచ్చి ఆ పోర్టుని అభివృద్ధి చేశారు. ఒక్క పోర్టుని అభివృద్ధి చేయడానికి రూ.200 కోట్ల రుణం తీసుకువచ్చినప్పుడు, ఆ పోర్టుని ప్రభుత్వం నిర్వహించాలా, ప్రైవేటు వాళ్లు నిర్వహించాలా? నిజంగా ప్రైవేటు వాళ్లతోనే నిర్వహించే అవకాశం వుంటే, అసలు రుణం తీసుకువచ్చి ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరమేమొచ్చింది?

అధ్యక్షా, సీ పోర్టులకు సంబంధించి చాలా పెద్ద కథ వుంది. సీ పోర్ట్సు ఎల్ అండ్ టి ద్వారా కట్టిస్తున్నప్పుడు అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దీంట్లో అవినీతికి, అవకతవకలకు పాల్పడ్డారంటూ అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్ రెడ్డి గారు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖ దీంట్లో వుంది. ఎవరో వేశారు సార్ ఈ బుక్కు. 'చంద్రబాబు బండారం' అని వుంది. ఈ బుక్కులో ఆ లెటరుంది. ఆ తరువాత ప్రభుత్వం మారిన తరువాత, రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత అదే సీ పోర్టుకి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన దానికన్నా ఎక్కువ రాయితీలు అందాయి. Right of refusal అని చెప్పి, ఆ తీర ప్రాంతంలో ఎవరైనా ఒక పరిశ్రమ పెట్టుకోవాలన్నా కూడా ఈ పోర్టుని అడగాలనే ఒక నిబంధనను కూడా అందులో చేర్చారు. అధ్యక్షా, కుక్కతోకను ఆడిస్తుందా, తోక కుక్కను ఆడిస్తుందా? ప్రభుత్వాన్ని ప్రైవేటు సంస్థలు

నడిపించాలా, ప్రైవేటు సంస్థలు ప్రభుత్వాన్ని నడిపించాలా? అసలు మీరిచ్చినప్పుడు ఏవిధంగా ఇచ్చారు. రూ. 300 కోట్లు లోన్లు తీసుకువచ్చి, ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తే ఏ విధంగా ధారపోశారని అడుగుతున్నాను.

అధ్యక్షా, తప్పులు జరిగాయి. ఈ రాష్ట్రంలో తప్పులు కంటిన్యూస్‌గా జరిగాయి. అందుకే చెప్పాను. గత రెండేళ్ల నుండి స్కీములు తప్ప స్కాములు జరగలేదని చెప్పాను. అందుకనే మనం అవినీతి గురించి మాట్లాడేటప్పుడు, గత పదేళ్లలో ఏం జరిగిందన్నది మనం తరచి చూసుకోవాలి. ఈ రాష్ట్రానికి రహేజా లాంటి వారిని పరిచయం చేసిందెవరు అధ్యక్షా? ఇప్పుడు ఎమ్మార్ గురించి ఎంక్వైరీ జరుగుతోంది, అది అందరికి తెలుసు. వాళ్లని మొదట తీసుకొచ్చి పరిచయం చేసిందెవరు? అందుకే, మీరు నెమ్మదిగా తీసుకొచ్చారు. ఆ తరువాత వాళ్లు దాన్ని ఎంత దూరం తీసుకెళ్లాలో అంత దూరం తీసుకెళ్లారు.

నేను ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నాను. మీ గురించి కూడా మాట్లాడుతున్నాను. ఎందుకంటే తప్పు ఎవరు చేసినా ఎత్తి చూపాల్సిన బాధ్యత నాకుంది కాబట్టి. మీరు వాళ్ల గురించి మాట్లాడితే చప్పట్లు కొట్టి, మీ గురించి మాట్లాడితే తప్పది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

అధికారంలో వున్నప్పుడు ఒకలాగ, అధికారంలో లేనప్పుడు ఒకలాగా మాట్లాడటం కరెక్టు కాదు. అధికారంలో వుంటే ప్రైవేటీకరణ, అధికారంలో లేనప్పుడు ప్రభుత్వీకరణ. అధికారంలో వున్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట మాట్లాడటం మానివేస్తేనే ఈ దేశం గాని, రాష్ట్రం గాని అభివృద్ధి చెందుతుంది. జాతీయ స్థాయి నాయకులు ఎవరైతే ఇక్కడున్నారో వారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అధికారంలో వున్నప్పుడు ఒకటి, అధికారంలో లేనప్పుడు ఒకటి మాట్లాడవద్దని కోరుకుంటున్నాను. అధ్యక్షా, మైనింగ్ గురించి ఈ రాష్ట్రంలో గనుల అప్పగింతల గురించి మాట్లాడుకోవాలి. ఓబుళాపురం మైనింగ్ స్కాం ఒక జర్నలిస్టుగా మొట్టమొదట వెలికితీసింది నేనే. అధ్యక్షా, ఓబుళాపురంతో మొదలుకుని, చీమకుర్తి వరకు చాలా అన్యాయాలు జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు అందరికీ మేలు చేయాలనే ఒక ఉదారమైన భావంతో వుంటే, దాన్ని చాలా మంది వాడుకున్నారు. వాడుకున్నంత వాడుకున్నారు, దోచుకున్నంత దోచుకున్నారు. అందుకే ఇవాళ పరిస్థితి ఎలా వుందంటే ఏ రోజు ఎవరి ఇంటి తలుపులు సిబిఐ తడుతుందో తెలియని పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, జలయజ్ఞం కార్యక్రమం చాలా ప్రతిష్ఠాత్మకంగా స్టార్ట్ చేసినప్పుడు, దీనికొక శాస్త్రీయత లేదు, ఒకేసారి ఎక్కువ పథకాలను ప్రారంభిస్తున్నారు, అన్ని కార్యక్రమాలను, అన్ని ప్రాజెక్టులను ఒకేసారి టేకప్ చేస్తే, అవి పూర్తయ్యే విషయంలో చాలా ఇబ్బందులొస్తాయని చాలా విమర్శలు వచ్చాయి. అది నిజం కూడా. ఒకేసారి ఇన్ని కార్యక్రమాలను టేకప్ చేస్తే ఇబ్బందులొస్తాయి. ఇవాళ అదే ఇబ్బందులు ఎదురౌతున్నాయి. కానీ, ఒక ప్రయత్నం ప్రారంభించిన తరువాత దానికి చాలా కాలం పడుతుంది. దానిలో సాధ్యాసాధ్యాలను పరిశీలించుకుని, కొన్ని ప్రయారిటీస్ ఫిక్స్ చేసుకుని కొన్ని ప్రాజెక్టులు ముందు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని నేను కోరుతున్నాను.

మ. 3.40

జల యజ్ఞం గురించి మాట్లాడాలంటే చాలా ఉంది. ఆ అంశం గురించి అందరం ఈ సభలో చాలా సార్లు మాట్లాడాం. ఇది సందర్భం కాదు. చిన్న విషయం ఏమిటంటే పెద్ద ప్రాజెక్టుల మీద మనం దృష్టి పెడుతున్నాం. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలను సాగులోకి తెచ్చే చిన్న, చిన్న ప్రాజెక్టులను విస్మరిస్తున్నామని ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. దయచేసి ఒకసారి రెవ్యూ చేయండి. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగులోకి తీసుకు వచ్చే చిన్న ప్రాజెక్టులను చేపట్టండి. ఉదాహరణకు వెలుగొండ ప్రాజెక్టు క్రింద అర్ధవీడు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తే పదివేల ఎకరాలు సాగులోకి వస్తాయి. అప్పుడు త్రాగునీటికి, సాగు నీటికి ఇబ్బంది ఉండదని చెబుతున్నారు. కాబట్టి అలాంటి చిన్న చిన్న ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో టేకప్ చేయడం చాలా అవసరం. దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ ఎం.లింగారెడ్డి (ప్రొద్దటూరు) (మైకు లేకుండా) ః మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది.

శ్రీ కె.కన్నబాబు ః ఊసరవెల్లి గురించి మీరా మాట్లాడేది? అది మీకు కరెక్ట్‌గా సరిపోయే టైటిల్. మీరే పెట్టుకున్నారు. ఎందుకు అనవసరంగా రెచ్చగొడుతున్నారు. ఊసరవెల్లికి పేటెంట్ మీదే. మీరు ఊసరవెల్లి గురించి మాట్లాడుతారా, ఊసరవెల్లి సిగ్గు పడుతుంది.

అధ్యక్షా, ఒక ముఖ్య విషయాన్ని నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రాష్ట్రంలో వైద్యం పేదలకు ఇంకా అందాల్సి ఉంది. ఆరోగ్యశ్రీ సర్వరోగ నివారణి కాదు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని పెద్దలు సలహా ఇస్తే అలాంటి సలహాలను కూడా తీసుకోవాలని నేను కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను చూసినంత వరకు మీరు(టిడిపి సభ్యులనుద్దేశించి) వైద్యం గురించి మాట్లాడలేదు. మీరు వైద్యం గురించి మరచి పోయి ఉంటారని మీ తరపున కూడా నేను చెబుతున్నాను. చంద్రబాబు నాయుడు గారంటే నాకు గౌరవం. మీరు రెచ్చగొడితే నేను ఏదో ఒకటి మాట్లాడవలసి వస్తుంది.

నేను ఒక కథ చెబుతాను. ఒక రాజ్యానికి ఒక రాజు గారున్నారు. ఆ రాజు గారు ప్రతి రోజూ తన పరివారంతో బయలుదేరి రాజ ప్రసాదానికి వెళ్లేవారు. అట్లా వెళ్లేటప్పుడు దారిలో పెద్ద పెద్ద వృక్షాలు పళ్లతో, కాయలతో, పూలతో చాలా బ్రహ్మాండంగా ఉండేవట. ఆ రాజు గారు ఒక రోజు రాజ ప్రసాదానికి వెళ్లేటప్పుడు చూస్తే సడెన్‌గా చెట్లన్నీ మోడుబారి పోయి ఉన్నాయి. నా రాజ్యంలో ఇలా ఎందుకు జరుగుతుందని ఆయన ఆందోళన చెంది వెంటనే సభలు, కార్యక్రమాలు రద్దు చేసుకుని బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్సు లాగా నిర్వహించారు. ఇలా ఎందుకు మోడు బారి పోయింది, ఇది మన దగ్గరేనా లేకపోతే రాష్ట్రం అంతా ఇలా ఉందా చూడమని వేగులను పంపిస్తే మొత్తం రాష్ట్రంలో చెట్లన్నీ ఇలాగే మోడు బారి పోయాయని చెప్పారట. ఇలా ఎందుకు జరిగిందని దేశ విదేశాల నుంచి నిపుణులను రప్పించి పెద్ద యెత్తున చర్చలు జరిపి ప్రభుత్వ కార్యక్రమాలను ఆపివేసి నెల రోజులు కష్టపడిన తరువాత నిపుణులు వచ్చి ఒక నివేదిక ఇచ్చారు. అందులో ఏమి వచ్చిందంటే ఇది ఆకు రాల్చే కాలము, చెట్లు ఆకులు రాలుస్తాయి, మరలా చిగురిస్తాయి మీరు ఖంగారు పడి మొత్తం పాలన అంతా వదిలేసి ఈ కార్యక్రమం మీద ఉన్నారన్నారు. ఆ తరువాత ఇంకో రాజు గారు వచ్చారు. ఆయన రాజ ప్రసాదానికి వెళుతుంటే చెట్లన్నీ బ్రహ్మాండంగా పూలు, పండ్లతో ఉంటే మన రాజ్యం బ్రహ్మాండంగా ఉందని అంటే వెనుక వచ్చిన అనుచరుడు ఈ చెట్టు చాలా బాగుంది

పట్టుకెళతానన్నాడట. సరే పట్టుకెళ్లమని రాజు గారు చెప్పారట. అడిగిన వాళ్లందరికీ ఉదారంగా ఎవరు అడిగితే వాళ్లకు చెట్లన్నీ ఇచ్చేసారట. కొన్నాళ్లకు రాష్ట్రం మొత్తం చెట్లు లేకుండా పోయాయట. ఒకటేమో అనావృష్టి మరొకటేమో అతివృష్టి, అలాంటి పాలనను ఈ రాష్ట్రం కూడా చూసింది. ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే మొదటి రాజుగారి తీర్మానం లాగా ఉంది మీరు పెట్టిన అవిశ్వాస తీర్మానం.

ఇందాకటి నుంచి ప్యాకేజీల గురించి మాట్లాడుతున్నారు. ఇక్కడ ఉన్న ప్రతి సభ్యుడు వాళ్ల నియోజక వర్గాల అభివృద్ధికి ప్యాకేజీలు కోరుకుంటున్నారు. మీరు కోరుకోవడం లేదా, మీకు అక్కర లేదా? (టిడిపి సభ్యులనుద్దేశించి) అంటే మీకు వైస్రాయ్ ప్యాకేజీలు తప్ప ఏదీ ఇష్టముండదన్న మాట. మేము అభివృద్ధికి ప్యాకేజీలు కావాలి, సాగు నీటికి, త్రాగు నీటికి, స్కూళ్లకు, రోడ్లకు, కాలేజీలు కావాలని ప్యాకేజీలు అడుగుతున్నాం. ఇక్కడ ఉన్న వాళ్లందరూ అడుగుతున్నారు. కానీ మీకు మాత్రం వైస్రాయ్ ప్యాకేజీలు తప్ప ఇంకేమీ అక్కర లేదు. మీరు రెచ్చగొడితే ఇలాగే మాట్లాడుతాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చాలా సంవత్సరాల నుంచి జరిగిన పరిపాలన విశ్లేషించుకుంటే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మొత్తం మీద నేను చెప్పదలచుకున్న విషయం ఇది అవిశ్వాస తీర్మానం కాదు, రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఇచ్చిన తీర్మానం. మీ ఎత్తుగడ ఫలించింది. ఎవరెవరు మీకు మద్దతిస్తున్నారో తేలి పోయింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు మద్దతిస్తున్నదని తేలింది. వేరే పార్టీలు కూడా తేలాయి. అంటే మీరూ, మీరూ బయట కేసులు వేసుకుని లోపలకు వచ్చి మద్దతు ఇచ్చుకుంటారనే విషయం కూడా తేలింది. ఏమి తేలుతుంది, ఎలా తేలుతుందని ప్రజలు కూడా నిరీక్షిస్తున్నారు. నేను ఇక్కడున్న పెద్దలను, విజ్ఞులను ఒకటే కోరుతున్నాను. సార్, వైఎస్ఆర్ గారి అభిమాన ఎంఎల్ఏలు, ప్రొద్దున నుంచి తెలుగు దేశం అధినేత గానీ, ఇతరులు గానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు చాలా తప్పులు చేసారని చాలా దారుణంగా కామెంట్స్ చేశారు. ఒక్క కామెంటుకు కూడా మీరు రెస్పాండ్ కావడం లేదు. నేను వైఎస్ఆర్‌ను ఒక్క మాట కూడా అనడం లేదు. ప్రజల విశ్వాసానికి విఘాతం కలిగించే విధంగా ప్రజల్ని నష్ట పరచే విధంగా ఇలాంటి అవిశ్వాస తీర్మానాలను దయచేసి మీరు ప్రవేశ పెట్టవద్దని, ప్రవేశ పెట్టినా ఇప్పటికైనా మనసు మార్చుకోమని కోరుతున్నాను. మీరు ప్రవేశ పెట్టారు కానీ ఎవరెవరు మీతో వస్తారో అర్థమైంది. అలాంటప్పుడు మళ్లీ సభను వేదికగా చేసుకుని అవిశ్వాస తీర్మానాన్ని ప్రోత్సహించ వద్దని నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కన్నబాబు గారూ కన్‌క్లూడ్ చేయండి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె.కన్నబాబు : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగించ వద్దని కోరుతున్నాను. మా నాయకులు చిరంజీవి గారు పదే పదే చెప్పారు. మాకు ప్రజారాజ్యం పార్టీగా సీట్లు రాకపోయినా ప్రజలు విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినప్పుడు అయిదేళ్లు వాళ్లు అధికారంలో ఉండే హక్కు వాళ్లకుంది, వాళ్లకు మద్దతు ఇవ్వాలి, మద్దతు ఇవ్వడమంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే అని మా నాయకుడు చిరంజీవి గారు చెప్పారు.

మ.3.50

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించమని మిమ్మల్ని కూడా నేను కోరుతున్నాను. గోళ్లు పెరిగాయని వేళ్లు నరుక్కోము. సమస్యలుంటే వాటి పరిష్కార మార్గాలను వెతుక్కోవాలి గానీ.. మొత్తం ప్రభుత్వమే కూలిపోవాలి.. ప్రభుత్వమే ఉండకూడదని ప్రతి రోజు శాపనార్థాలు పెడితే ఎలా! ప్రభుత్వం పడిపోవడం కాదు.. మీరు నిర్మాణాత్మకమైన సూచనలివ్వండి. ఈ ప్రభుత్వంలో ప్రతిపక్షంగా మీకు కూడా బాధ్యత ఉంది. నిర్మాణాత్మకమైన సూచనలివ్వండి. ఏమి చేయాలో ఎలా చేయాలో కూడా చెప్పండి. అంతేగానీ, ఏదో అవకాశం ఉంది కదా అని, ఈ విధంగా చేయడం సభ్యతగా లేదు. అయితే ఒక్క విషయాన్ని నేను చెబుతున్నాను. ఇప్పటికైనా సరే విజ్ఞతతో ఆలోచించండి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజలు విశ్వాసం మీద నమ్మకం ఉంచడం కోసం, ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా ఉండటం కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం, ప్రజారాజ్యం పార్టీగా సాంకేతికంగా ఉన్న మేమందరం కూడా అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాను. దయచేసి, మీరు బయట ఒక విధంగా లోపల ఒక విధంగా ప్రవర్తించవద్దు. బయట కేసులు వేసుకొని, లోపలకొచ్చి అవిశ్వాస తీర్మానం పెట్టుకొని ప్రభుత్వాన్ని దించే కార్యక్రమాలు చేస్తే, ప్రజలను నష్ట పరిచినట్లు అవుతుంది. ఏ ప్రయోజనం కోసం, ఎవరి ప్రయోజనాల కోసం, మీరు ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టి, ఈ రోజు ప్రజా ధనాన్ని నష్టపరుస్తున్నారో చెప్పమని అడుగుతున్నాను.

రైతులు కష్టాల్లో ఉన్నారు. మా తూర్పు గోదావరి జిల్లాలో క్రాప్ హాలిడే దాకా వచ్చారు. క్రాప్ హాలిడే అంటే రైతులు కడుపు మండి సమ్మె చేయడం. ఒక కష్టం వచ్చింది, క్రాప్ హాలిడే జరిగింది. ఇక్కడ ఉన్న పెద్దలందరు వచ్చి చూశారు. రైతుకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలి. నేనేమంటున్నానంటే, క్రాప్ హాలిడే జరిగిన తరువాత ఈ ప్రభుత్వం ఏమైనా చేతులెత్తేసి కూర్చుందా? మళ్లీ అలాంటి పొరపాట్లు జరగకూడదని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈ ఒక్క సీజన్లోనే ఒక్క మా జిల్లాలోనే 200 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, స్పాట్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసే కార్యక్రమాన్ని టేకప్ చేసింది. ఎరువులు, విత్తనాలను సబ్సిడీతో అందిస్తున్నది. అంటే ఒక కష్టం వచ్చినప్పుడు వాళ్లను ఆదుకోవాలి. ముందుగా మనం గుర్తించలేని కారణంగా, ఆ కష్టం వచ్చింది. ఆ రైతుల మనోభావాలు దెబ్బతిన్నాయి. మరలా అలాంటి సమస్యలు తలెత్త కూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. నేనేమంటున్నానంటే, సమస్యలు వచ్చినప్పుడు మీరు పరిష్కార మార్గాలను చూపించండి. పెద్ద మనస్సుతో అర్థం చేసుకొని, ప్రజలిచ్చిన తీర్పును, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా, గౌరవించే విధంగా, నిర్ణయం తీసుకోవాల్సిందిగా నేను పెద్దలను కోరుతున్నాను. అవిశ్వాస తీర్మానానికి మేమైతే వ్యతిరేకంగా ఉన్నాము. మీరు కూడా మనస్సు మార్చుకొని విత్‌డ్రా చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పి.విశ్వరూప్ (పశు సంవర్థక శాఖ మంత్రి): అధ్యక్షా, నిన్న మాట్లాడిన గౌరవ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి గారు, ఈ రోజు ఉదయం మాట్లాడిన గౌరవ ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఇంతకు ముందు మాట్లాడిన డి.నరేంద్ర గారు ముగ్గురు గౌరవ సభ్యులు కూడా క్రాప్ హాలిడే గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, నా నియోజక వర్గం పరిధిలో కోనసీమ ప్రాంతంలో 13 మండలాల్లో దాదాపు 90 వేల యకరాలలో క్రాప్ హాలిడే జరిగిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. క్రాప్ హాలిడే జరిగిన వెంటనే రైతు నాయకులతో, రైతులతో మాట్లాడిన తరువాత వారందరినీ ప్రత్యేక బస్సుల ద్వారా హైదరాబాదుకు తీసుకువచ్చి, హైదరాబాదులో వ్యవసాయ శాఖా మాత్యులుగా ఉన్న గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర్ రాజ నర్సింహ మరియు రవాణా శాఖ మంత్రి శ్రీ బొత్సా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒక రోజంతా కూడా వారికి ట్రైనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకొని, దాని మీద మోహన్ కందా కమిటీ రిపోర్టును ఏర్పాటు చేసి, వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారితో ఈ రైతు సంఘాల నాయకులందరూ మాట్లాడిన తరువాత, ఎప్పుడైతే మోహన్ కందా రిపోర్టు వచ్చిందో, వెంటనే ఆ రిపోర్టులో ఉన్న ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని, వారందరికీ కూడా 75 శాతం సబ్సిడీ మీద యకరానికి 30 కేజీల చొప్పున విత్తనాలను ఇచ్చాం. అంతేకాకుండా, యకరానికి 3 1/2 బస్తాల చొప్పున – రెండు బస్తాల యూరియా, ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువులు, అర బస్తా పొటాష్ 50 శాతం సబ్సిడీతో రైతులకు అందించాం. అంతేకాదు, ఏదైతే మోహన్ కందా రిపోర్టులో ప్రస్తావించారో దాని ప్రకారం ప్రోత్సాహంగా దాదాపు రూ.5 కోట్లు సబ్సిడీనిచ్చి కోనసీమ ప్రాంతంలో యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నామనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, మోహన్ కందా రిపోర్టులో చెప్పినట్లు దాదాపు 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లను రాష్ట్రంలో నిర్మిస్తూండగా, కేవలం కోనసీమ ప్రాంతంలోనే ఒక్క లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్లను నిర్మిస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాదు, రైతుల సమస్యలను విన్న వెంటనే మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి రైతుల యొక్క సమస్యలను తెలుసుకొని, రైతులందరికీ ఉచితంగా లక్ష రూపాయల లోపు వడ్డీ లేని ఋణాలను మంజూరు చేస్తున్నారంటే, అందుకు ప్రధాన కారణం రైతుల సమస్యలను వారు వినడం వలననే అని తెలియజేస్తున్నాను. కానీ ఈ యొక్క రైతు సమస్యల విషయంలో ఎవరూ కూడా వారిని పరామర్శించలేదు.. వారితో మాట్లాడలేదు.. అనే విధంగా సభను తప్పుత్రోవ పట్టించే మాదిరిగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి (భూపాలపల్లి): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం పైన ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పైన మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈనాడు ఈ ప్రభుత్వం పైన ప్రతిపక్ష నాయకుడు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని చూసినట్లయితే, దాదాపు నాలుగు గంటల పాటు సాగిన వారి సుదీర్ఘ ఉపన్యాసం గురించి నేను చాలా సేపు ఆలోచించాను. ఈ ప్రభుత్వం ఏమి తప్పిదాలను చేసిందని చంద్రబాబు నాయుడు గారు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు అని ఆలోచన చేసినప్పుడు, నాలుగు గంటల పాటు వారి సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని విన్న తరువాత, అందులో ఏమీ పస కనిపించలేదు. నాకు ఏ విధమైన అనుమానం కలుగుతుందంటే, ఈ మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు గారు అనుసరిస్తున్న రెండు కళ్ల సిద్ధాంతం – రెండు మాటల ధోరణి ఈ పరిస్థితుల్లో ఆయన నాయకత్వం పట్ల ఆ పక్షానికి చెందిన శాసన సభ్యులకు విశ్వాసం ఉందా, లేదా అనే విధంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంగా కనబడుతున్నది. ప్రభుత్వం మీద ఒక చిత్తశుద్ధితో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం కాదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఈనాడు రాష్ట్రంలో ఉండే పార్టీలను చూస్తే, టీఆర్ఎస్, యువజన శ్రామిక రైతు పార్టీ, భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ మార్క్సిస్టు. వీళందరు కూడా మేం.. మద్దతిస్తాం.. మేం మద్దతిస్తాం.. అనే మాటలు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంలో నేను ఒకటే ప్రశ్నను సూటిగా అడుగుతున్నాను. ఈ రోజు మద్దతిస్తామని చెప్పే ఈ పార్టీలు – ప్రజలు మాకిచ్చిన మ్యాన్‌డేట్, అయిదు సంవత్సరాల పాటు మాకు అవకాశమిస్తే, ఎందుకు మీరు ఈనాడు అవిశ్వాస తీర్మాన్నాన్ని ప్రవేశపెట్టాల్సి వచ్చింది?

అయ్యా.. ఈ రోజు చాలా మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు గానీ, మిగతా పార్టీలు గానీ, రైతులకు చాలా అన్యాయం జరిగిపోయింది.. రైతులకు చాలా ఇబ్బంది వచ్చింది.. నేను ఈ మధ్యనే గ్రామాల్లో తిరిగాను.. తలపాగ చుట్టాను.. టైటిల్ ఏదో పేరు పెట్టి తిరిగాను.. కాబట్టి అవిశ్వాస తీర్మానం పెట్టాలని నాకు మూడొచ్చింది. కాబట్టి నేను అవిశ్వాస తీర్మానం పెడుతున్నాననే మాట కనబడింది.

అయ్యా.. గౌరవ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారూ.. ఈ సందర్భంగా తమరిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఈ రోజు క్రొత్తగా ప్రతిపక్షంలో కూర్చున్న వారు కాదు మీరు. ఆనాడు.. మీరు ప్రజలిచ్చిన అవకాశమని చెబుతున్నారు. పిల్లనిచ్చిన మామ అని కూడా చూడకుండా ఆయన దగ్గర నుండి ముఖ్యమంత్రి పదవిని తీసుకొని.. 8 సంవత్సరాల.. 8 నెలల.. 13 రోజుల పాటు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలను నిర్వహించి, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారే.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ నాడైనా .. ఈ రాష్ట్రంలో ఉండే రైతుల సంక్షేమం గురించి ఆలోచన చేశారా? ఈ రాష్ట్రంలో ఉండే రైతుల సంక్షేమం గురించి ఆలోచన చేయాలనే ఆలోచన, మీకు ఎన్నడైనా కలిగిందా అని అడుగుతున్నాను.

నేను ఆనాడు రైతును ఈనాడు కూడా రైతునే. ఆనాడు గ్రామాలలో ఉండే రైతులు, ఆయన పరిపాలనలో వ్యవసాయం చేయడం దండగా. ఈయన పరిపాలనలో వ్యవసాయం చేస్తే, మాకు ఏ విధమైన గౌరవం, వ్యవసాయంలో ఏమీ మిగలడం లేదు. మేము పట్టణాలకు వెళ్లి ఏదో కూలో నాలో చేసుకొని, ఏదో గుమస్తాగిరి చేసుకుంటే బాగుంటుది అనుకునే పరిస్థితుల్లో 2004 లో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం, వ్యవసాయ భూమిని రూ.20 వేలో రూ. 25 వేలకో అమ్ముకొని పోదామనుకున్న రైతు, ఈరోజు వ్యవసాయాన్ని ఒక గౌరవప్రదమైన వృత్తిగా, తీర్చిదిద్దే విషయంలో ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టడం వల్ల, ఈనాడు వ్యవసాయ భూములకు మాలాంటి వెనుక బడిన ప్రాంతాలలో కూడా, రెండు నుండి మూడు లక్షలు, నాలుగు లక్షలు వచ్చాయనే మాట సగర్వంగా తెలియజేస్తున్నాను.

సా.4.00

కేవలం పది వేలు, పదిహేను వేలకైనా ఆనాడు భూమిని అమ్ముకుందామనుకుంటే ఈ నాడు మా దగ్గర కౌలు చేసే పత్తి రైతు గాని వరి పంట పండించే రైతు గాని పది, పదిహేను వేల రూపాయల కౌలిచ్చి వ్యవసాయం చేయగల్గుతున్నారంటే ఇది ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం కాదా అని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకోవాలనే ఒక మంచి ఉద్దేశంతో రైతుల గురించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విషయంలో ప్రప్రథమంగా 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం సహకార వ్యవస్థను మొత్తం వైండప్ చేసి ఇన్‌చార్జ్ వ్యవస్థల ద్వారా సహకార వ్యవస్థలను

నడిపిస్తున్న పరిస్థితులలో సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించి సహకార రంగాన్ని పరిపుష్టి చేయాలనే ఆలోచనతో మొట్ట మొదటి కార్యక్రమంగా ఈ ప్రభుత్వం తీసుకున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. తద్వారా గ్రామాలలో ఉండే రైతులు సహకార సంఘాల ద్వారా డైరెక్టుగా వారు లోన్ తీసుకునే సౌకర్యం గాని, వారికి కావలసిన ఫర్టిలైజర్ తదితరమైన సీడ్స్ పొందే అవకాశాన్ని పొందిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

ఈ రకంగా రైతుల సంక్షేమం గురించి ఈ ప్రభుత్వం ఆలోచన చేసే పరిస్థితులలో రైతుల సంక్షేమానికి అనేకమైన కార్యక్రమాలు ప్రప్రథమంగా మొదలు పెట్టారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ముఖ్యంగా మా తెలంగాణ ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో ఉండే ప్రజలు బోరు బావుల మీద వ్యవసాయం సాగించే పరిస్థితులలో రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని అడిగినప్పుడు రైతులకు ఉచిత విద్యుత్తును ఇచ్చినట్లైతే వైర్లలో కరెంటు ఉండదు. కేవలం బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తుందని చెప్పిన విషయం అసాధారణమైన విషయం కాదా అని అడుగుతున్నాను. ఏడున్నర సంవత్సరాల కాలం పాటు రైతులకు ఉచిత విద్యుత్తును కొనసాగించడంతో పాటు ఆనాడు రైతులు కట్టాల్సిన విద్యుత్తు బకాయిలను మాఫీ చేసిన ఘనత మాది కాదా అని అడుగుతున్నాను. ఇదేమైనా రైతు వ్యతిరేక కార్యక్రమమా అని అడుగుతున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమనే ఒక మంచి ఉద్దేశంతో, ఆలోచనలు, అమలు చేయడంలో భాగంగానే ఈనాడు రైతులందరూ చాలా ఆనందంతో జీవించే పరిస్థితి వచ్చింది. రైతులకు ఇంకా సంక్షేమం కావాలని నేను కూడా ఆకాంక్షిస్తున్నాను. కానీ ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటును బట్టి ప్రభుత్వం ఆలోచన చేస్తూ ముందుకు పోతున్నది. ప్రతిపక్షాలు ఎన్ని మాటలు మాట్లాడినా, వారు ఎంత ప్రయత్నం చేసినా రైతులకు వారి పట్ల విశ్వాసం కలిగే స్థితిలో లేరనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా ప్రాంతంలో పండించిన పత్తి విత్తనాల ధర రూ.1750/- ఉంటే కనీసం విత్తనం ధర తగ్గించాలనే ఆలోచన లేనటువంటి వారు ఈ రోజు మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రూ.800/-కే పత్తి విత్తనాలను అమ్మించడానికి ఆనాడు ఆ కంపెనీలతో మాట్లాడి ధర తగ్గించిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మా ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఆలోచన చేసింది కాబట్టే ఈ ప్రభుత్వం పట్ల రైతులకు విశ్వాసం కలిగింది. రాష్ట్రంలో ఉండే రైతులకు అనుకోకుండా వచ్చిన ప్రకృతి వైపరీత్యం వల్ల ఇబ్బందులొచ్చే పరిస్థితులలో వాటన్నింటిని అధిగమించడానికే నిన్న రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కరవు పట్ల జరిగే చర్చల్లో ప్రతిపక్షాల నుంచి వచ్చే సూచనలు గాని వారు చెప్పిన విషయాలన్నింటిని పరిగణనలోనికి తీసుకొని రైతులకు, రైతు కూలీలకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయడం కోసం ప్రభుత్వం నిన్ననే అన్ని విషయాలను చెప్పడం జరిగింది.

తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఏ విధంగా ఉండేది? వారు ఇన్‌పుట్ సబ్సిడీ కేవలం రూ.1500/- ఇస్తే, గత సంవత్సరం మా ప్రభుత్వం రూ.6,000/- ఇచ్చింది. అదే విధంగా పండించిన పంటల విషయంలో మినిమం సపోర్ట్ ప్రైస్ విషయంలో ఏ రకంగా వివరించిందనేది నేను

ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారు అధికారంలో తొమ్మిది సంవత్సరాలుంటే కేవలం రూ.80/-, రూ.90/- పెంచి చేతులు దులుపుకుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు రూ.600/- వరి ధాన్యానికి మిగతా అన్ని రకాల కమర్షియల్ క్రాప్స్‌కు ధరలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా, రాష్ట్రంలో కరవు వచ్చిన సందర్భంగా వంద రోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వమిస్తే ఈనాడు రెండు వందల రోజుల పని దినాలనిచ్చి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వారిని ఆదుకోవాలనే మంచి సంకల్పంతో ముందుకు పోతున్నది. తెలుగు దేశం పార్టీ హయాంలో కరవు వచ్చినప్పుడు పనికి ఆహారం పథకం ప్రవేశపెడితే వారి కార్యకర్తలకు వారి అనుయాయులు ఏ రకంగా భోజనం చేయడానికి పని చేసిందనేది ప్రజలు ఇంకా మర్చిపోలేదనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం రైతుల యొక్క ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేసే ప్రభుత్వమని చెబుతున్నాను. రైతుల ఆత్మహత్యల గురించి ప్రతిపక్ష నాయకులు చాలా మాట్లాడుతున్నారు. వారి హయాంలో వరంగల్ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలో ఆనాడు రైతు ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో నాకు తెలిసి మొట్ట మొదట విజిట్ చేసిన గ్రామం నాగారం గ్రామం. నాగారం గ్రామానికి చంద్రబాబు నాయుడు గారు వచ్చి చెప్పిందేమంటే రైతుల పాలిట నేను వెన్నంటి ఉంటాను. రైతుల ఆత్మహత్యల నివారణ కోసం చనిపోయిన ప్రతి రైతుకు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పారు. కొంత మంది రైతులకు ఆ డబ్బును ఇచ్చాడో లేదో ఈ లక్ష రూపాయలివ్వడం వల్ల రైతులు కావాలని చనిపోతున్నారు కాబట్టి నేను వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వనని చెప్పిన మాటలు వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యల నివారణ కొరకు రైతులను ఆదుకోవడం కొరకు నిర్విరామమైన కృషి చేస్తున్నదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. రైతుల గురించి ప్రభుత్వం ఈ రకంగా ఆలోచన చేయడంతోపాటు ఈ రాష్ట్రంలో ఉండే నీటిని సద్వినియోగం చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లాలో ఉండే గోదావరి నదిపైన ఉండే నీటిని సద్వినియోగం చేయాలనే ఉద్దేశంతో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తే మేమందరం చాలా సంతోషించాం. చంద్రబాబు నాయుడు గార్కి వరంగల్ ప్రాంతంలో ఉండే ప్రజల అభివృద్ధి పట్ల ఆలోచన కలిగింది, రాబోయే రోజులలో బాగా అభివృద్ధి చెందుతుందని అనుకుంటే ఆయన పదవీ కాలం మొత్తం కేవలం సర్వేలతో కాలయాపన చేశాడు తప్ప ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలనే సంకల్పంతో పని చేయలేదు. అదే విధంగా ఎస్సారెస్పీ థర్డ్ ఫేజ్, ఫోర్త్ ఫేజ్ పూర్తి చేయాలనే బాధ్యతతో పని చేయలేదు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి ముఖ్యంగా గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాలలో ఉండే అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడం, ఈ రాష్ట్రంలో ఉండే మిగతా నదీ పరివాహక ప్రాంతాలలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో జలయజ్ఞం అనే కార్యక్రమాన్ని అమలు చేయడం వల్ల రాబోయే రోజులలో ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నది. ఈ ప్రాజెక్టులన్ని పూర్తయిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్‌లో అగ్ర భాగంగా ఉండే విధంగా ముందుకు పోతున్నదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షాలు పదే పదే విమర్శలు చేస్తున్నారు. ఒక సభ్యుడు మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో ప్రభుత్వమెక్కడున్నది, సంక్షేమమెక్కడున్నదంటారు.

తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదవారికి ఏ రకంగా పెన్షన్లు ఉండేవనే విషయాన్ని ఆలోచించినట్లైతే ఆనాడు కేవలం రూ.75/-. ఏ రకంగా వారి జన్మభూమి కార్యక్రమాలలో ప్రతి మూడు నెలలకొకసారి ఒక వృద్ధుడో, వితంతువో, వికలాంగురాలో అక్కడికి వచ్చి పడిగాపులు కాస్తే తప్ప పెన్షన్ ఇవ్వని పరిస్థితులుండేవి. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్లు ఇచ్చే కార్యక్రమాన్ని ఒక బృహత్తరమైన కార్యక్రమంగా అమలు చేస్తున్న విషయం వాస్తం కాదా అని అడుగుతున్నాను. ఎందుకంటే మీరిచ్చిన డెబ్భై అయిదు రూపాయల పెన్షన్ వారికి సరిపోదనే విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఒక వృద్ధుడికి, ఒక వికలాంగుడికి రెండు వందల నుంచి అయిదు వందల రూపాయలను ఇస్తున్న పరిస్థితులను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

2003-04 ఫైనాన్షియల్ ఇయర్‌లో మీరు 15 లక్షల 19 వేల పెన్షన్లనిస్తే కేవలం రూ.137 కోట్ల ఆర్థిక భారం మీ ప్రభుత్వం మీద ఆనాడుంటే, ఈనాడుండే ప్రభుత్వం ఇప్పుడు 71 లక్ష 96 వేల మందికి రూ.2,100 కోట్ల పెన్షన్లు ఇస్తున్నదంటే ఇది సంక్షేమానికి ప్రభుత్వం పెడుతున్న ఖర్చు ఎంత వరకుందనేది మీరే ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అందుకొరకేనా ఈనాడు ఈ ప్రభుత్వం పైన అవిశ్వాస తీర్మానం పెడుతున్నారని అడుగుతున్నాను? అందు కొరకా ఈనాడు ఈ ప్రభుత్వం ఉండకూడదనే ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం కాబట్టి ఈ ప్రభుత్వం పూర్తి సమయం పాలించాలని ప్రజలు కోరుకుంటున్నారు. మీకు రాష్ట్రాన్ని పరిపాలించాలని కోరిక కలిగిందని ఈ ప్రభుత్వాన్ని పంపించే ఉద్దేశంతో ముందుకు పోరనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా, ఈ రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో హౌసింగ్ కార్యక్రమాన్ని ఏ రకంగా అమలు చేస్తున్నదనేది మీరు ఆలోచన చేయాలి. మీరు అధికారంలో ఉన్నప్పుడు నియోజక వర్గానికి వెయ్యి ఇండ్లనిచ్చినట్లు చూపించి అవి మీ కార్యకర్తలకు, అనుయాయులను ఇచ్చే పరిస్థితి ఉంటే ఈనాడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడచిన ఏడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో ఉండే పేదలందరికీ పార్టీ రహితంగా, కుల రహితంగా, మత రహితంగా, ప్రాంత రహితంగా అందరికీ ఇండ్లు ఇవ్వాలనే మంచి సంకల్పంతో ఇండ్లు ఇస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఆనాడు కేవలం రూ.22,500/-లను ఒక పేదవాడు ఇల్లు కట్టుకోవడానికిస్తే ఈనాడు రూ. 45,000/- ఇస్తున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

సా.4.10

ఆనాడు కేవలం 22,500/- రూపాయలు ఒక పేద వాడు ఇళ్లు నిర్మించుకోవడానికిస్తే, ఈనాడు 45,000/- రూపాయలు ఇస్తున్నటువంటి విషయం వాస్తవం కాదా! ఎస్సీ, ఎస్టీలకైతే ఆ మొత్తాన్ని యాభై వేల వరకు కూడా ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారి విషయంలో ఆ మొత్తం రూ.65,000/- వరకు, పట్టణ ప్రాంతాల వారికైతే రూ.75,000/- రూపాయలు కూడా ఇంటి నిర్మాణం కొరకు ఇవ్వడం జరుగుతోంది. ఈ రకంగా ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దయెత్తున ఖర్చు చేస్తుంటే, మీరా ఈ ప్రభుత్వం ఊడిపోవాలని, మీరా ఈ ప్రభుత్వం కూలిపోవాలని, ఈ ప్రభుత్వం అధికారంలో ఉండకూడదని మీరా కోరేదని నేను ప్రశ్నిస్తున్నాను. కాబట్టి, మీ శాపనార్థాలకో, మీ యొక్క మాటలకో ఈ

ప్రభుత్వం అధికారాన్ని కోల్పోదు. ఈ ప్రభుత్వానికి ప్రజల అండదండలు పూర్తిగా ఉన్నాయి. ఈ నాడు ఒక పేదవాడు ఈ ప్రభుత్వ సహాయం పొందుతున్న కారణంగా ఇంటిని నిర్మించుకుని అందులో నివసిస్తున్నాడు. ఈ ప్రభుత్వం పూర్తి కాలం అధికారంలో కొనసాగాలని, రాబోయే రోజుల్లో కూడా మళ్లీ అధికారంలోకి ఈ ప్రభుత్వమే రావాలని, ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాబట్టి మీరు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవల్సిందిగా నేను కోరుతున్నాను. అట్లాగాకుండా ఈ రోజు కేవలం రాజకీయం కొరకు మీ నాయకత్వం క్రింద ఉన్నటువంటి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, మీ మీద వస్తున్న ఆరోపణలను ప్రక్క దారిన మళ్లించుట కొరకు, మీ మీద ఒక నాయకుడు విసిరిన సవాళ్లను తప్పించుకునేందుకే ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానమే తప్ప, ఇందులో ఏ మాత్రం కూడా వాస్తవం లేదనేటటువంటి విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా గౌరవ ప్రతిపక్ష నాయకులు రేషన్ కార్డుల గురించి మాట్లాడారు. ఆనాడు వారు అధికారంలో ఉన్నప్పుడు, కొత్తగా రేషన్ కార్డు పొందాలంటే ప్రజలు తహసిల్దార్ కార్యాలయం చుట్టు తిరిగి, తిరిగి చెప్పులు అరిగితే కూడా ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు రాలేదు. కానీ, మా పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వాలనే ఒక దృఢ సంకల్పంతో ఈ నాడు రేషన్ కార్డులు ఇస్తున్న విషయం వాస్తవం కాదా, అని నేను అడుగుతున్నాను. అంతేగాకుండా, ఆనాడు వారు అధికారంలో ఉన్నప్పుడు ఐదున్నర రూపాయలకు ఇచ్చే కిలో బియ్యాన్ని, మూడున్నర రూపాయలకు చేసి, దాన్ని మళ్లీ ఐదున్నర రూపాయలకు ఏ విధంగా పెంచారో అందరికి తెలిసిందే. గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకులు స్వయాన ఆయనే "ఇన్‌సైడర్" అనే పుస్తకాన్ని వ్రాసుకున్నాడు. ఆ ఇన్‌సైడర్ అనే పుస్తకంలో వారు అనేక విషయాలను గురించి వ్రాసుకున్నారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాల్సిన అవసరం లేదు. వాళ్లకు కనుక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లైతే ఏ రకంగా ఆయన మనసు లోని మాటలను చదివినట్లైతే వాస్తవాలు తెలిసేవి. ఆయన ఈ రోజు మనసులోని మాటలను మాట్లాడకుండా కేవలం రాజకీయం కొరకే వారు ఉపన్యాసం అంతా చేసినట్టుగా కనబడుతోంది.

మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసే క్రమంలో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం అమలులో ఉన్నటువంటి కార్యక్రమానికి అనుగుణంగానే నిరుపేద ప్రజానీకం కొరకు రాష్ట్రంలో కేవలం ఒక రూపాయికే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసినటువంటి ఘనత యువకుడు, ఉత్సాహవంతుడైనటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కిందని నేను ఈ సందర్భంగా సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. చివరకు ప్రతిపక్ష పార్టీలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ఆ కార్యక్రమాన్ని కూడా అపహాస్యం పాలు చేయడానికి పూనుకోవడం దురదృష్టకరం అని నేను భావిస్తున్నాను.రక రకాలుగా ఆ కార్యక్రమం గురించి మాట్లాడుతున్నారు. కొందరు బియ్యం పుచ్చిపోయినాయంటే, మరి కొందరు ముక్కిపోయిన బియ్యం వచ్చినాయని అంటున్నారు. నేను వారిని అడిగేదేమిటంటే, మీ పార్టీ ఆనాడు అధికారంలో ఉండగా చేసిన పని ఏమిటని నేను ప్రశ్నిస్తున్నాను. అయ్యా, బియ్యాన్ని ఎవరు ప్రొక్యూర్ చేస్తారండి? ఎఫ్.సి.ఐ. బియ్యాన్ని ప్రొక్యూర్‌మెంట్ చేస్తుంది. ఆ తరువాత సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు బియ్యం వస్తాయి. తద్వారా రేషన్ షాపులకు బియ్యం అందుతాయి. ఆ రకమైనటువంటి ఆలోచన కూడా ప్రతి పక్షాలకు లేకుండా, ఈ పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కారణంగానే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయుట కొరకు వారికి ఉన్నటువంటి మీడియా సంస్థల ద్వారా ఈ స్కీమును కేవలం అపహాస్యం చేయుట కొరకే ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని నేను ఈ సందర్భంగా సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు ఒక రూపాయికి కిలో బియ్యాన్ని ఇవ్వాలనే సదుద్దేశంతో కార్యాచరణ రూపొందించుకుని, రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల ఒక లక్ష మంది అర్హులైన లబ్ధిదారులకు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి కిలో బియ్యం ఒక రూపాయికి ఇవ్వడంతో పాటుగా ఇతర నిత్యావసర వస్తువులను తక్కువ ధరకు ఇవ్వాలనే ఆలోచనతో ముందుకు పోతోందీ ప్రభుత్వం అని నేను సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష పార్టీలు మాట్లాడుతున్నాయి. ఏమిటంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవని, ప్రజలకు వైద్యం అందడం లేదని, ప్రజల ఆరోగ్యం బాగుపడడం లేదనేటటువంటి మాటలను మాట్లాడుతున్నారు. అయ్యా, చంద్రబాబు నాయుడు గారు, ఈ రాష్ట్రంలో ఉండే పేద ప్రజల గురించి, వారి ఆరోగ్యం గురించి, పేదలకొచ్చే ఖరీదైన ఖర్చుతో కూడుకున్న వ్యాధుల గురించి మీరు ఏనాడైనా ఆలోచన చేశారా అని నేను అడుగుతున్నాను. వ్యాధి రావడానికి ధనవంతుడా, పేదవాడా అనే తారతమ్యం ఏమీ ఉండదు. ఆ తారతమ్యం లేకుండా వ్యాధులు వస్తున్న పరిస్థితుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకాన్ని ప్రవేశపెట్టి, దాదాపు 851 వ్యాధులకు పైబడి ఆ పథకం క్రింద చేర్చి, ఈనాడు రెండు లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్యం వరకు కూడా ఆ పథకం ద్వారా అంటే గుండె జబ్బు వచ్చినా, కిడ్నీ జబ్బు వచ్చినా, క్యాన్సర్ వ్యాధి వచ్చినా, ఇంకా ఆరోగ్యానికి సంబంధించిన ఏ ఇతర వ్యాధులు వచ్చినప్పటికీ కూడా ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ధనవంతుడు చేయించుకునే వైద్యంతో సమానంగా ప్రభుత్వ ఖర్చుతో పేదవాడు కూడా వైద్యం చేయించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని తెలియజేసుకుంటున్నాను. తద్వారా పేద ప్రజానీకానికి ఉచిత వైద్యం అందుతున్న విషయం ఈ గౌరవ ప్రతిపక్ష పార్టీ నాయకుడికి తెలియదా అని కూడా నేను అడుగుతున్నాను. అదే విధంగా ఆ పథకం క్రింద చేర్చనటువంటి వేరే ఇతర వ్యాధుల విషయంలో పేద ప్రజలు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రి, శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నటువంటి విషయం కూడా వాస్తవం కాదా, అని నేను వారిని అడుగుతున్నాను.ఆ విధంగా ప్రభుత్వం పేద ప్రజల పట్ల సంకల్పం, చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని కూడా నేను సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ విధంగానే పేదలను ఆపద సమయంలో ఆదుకోవాలనే ఒక పట్టుదలతో ఉందనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా అన్ని ప్రతి పక్ష పార్టీలకు మరొకసారి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆ రకంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో రైతులను కూడా ఆదుకోవాలనే ఒక మంచి ఉద్దేశంతో ముందుకు పోతోంది. నిజానికి ఇలాంటి అభివృద్ధి ఎప్పుడుంటుందంటే, ఏ విధంగానైతే ఒక ధనవంతుడి కుమారుడు కార్పొరేట్ కళాశాలలో గానీ, ఇంజనీరింగ్ కళాశాలలో గానీ, మెడికల్ కళాశాలలో గానీ చదువుకుంటుంటే, పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు మంచి ర్యాంకు సాధించి ఫీజు చెల్లించుకోలేక బిక్కు, బిక్కుమంటూ కూర్చుంటున్న వారిని ఉన్నత చదువులు పెద్ద, పెద్ద కళాశాలల్లో ప్రభుత్వ ఖర్చుతో చదివించాలనే సదుద్దేశంతో, ఒక మంచి సంకల్పంతో ఈనాడు భారత దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయనటువంటి ఈ "ఫీజు రీయింబర్స్‌మెంట్" కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి ఐదు నుండి ఆరు వేల కోట్ల రూపాయల వరకు గానీ, లేదా అంతకంటే ఎక్కువ మొత్తం గానీ ఖర్చు చేసి, పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివే వైపుకు తీసుకువెళ్తోందీ ప్రభుత్వం. ఆ విధంగా "ఫీజు రీయింబర్స్‌మెంట్" కార్యక్రమం ద్వారా ఒక పేద, మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థి ఉన్నత

చదువులు చదివి ఒక ఇంజనీయర్ గానో, ఒక డాక్టరు గానో లేదా ఒక సైంటిస్టు గానో తయారవుతున్నాడనే విషయాన్ని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఆ విషయంలో ప్రతి పక్ష పార్టీ నాయకులకు కళ్లు ఉండి చూడలేకపోవచ్చు, చెవులు ఉండి వినలేకపోవచ్చు, కానీ అది వాస్తవం. నేను అడుగుతున్నదేమిటంటే, ఆ విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజల కొరకు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వాన్ని, పేదరిక నిర్మూలన కొరకు పనిచేస్తోన్న ఈ ప్రభుత్వంపైన మీరు ఈ రకమైన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి పడగొడతామని అనడం ఎంత వరకు సమంజసమని నేను ప్రతి పక్ష పార్టీలను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు సంక్షేమం, అభివృద్ధి అనే సమతుల్యంతో ప్రభుత్వం ముందుకు నడుస్తున్న పరిస్థితుల్లో, ఒక ప్రాంతంలో ఉండేటటువంటి ముఖ్యంగా మా తెలంగాణ ప్రాంతంలో ఉండే ప్రజలందరు కూడా ఆలోచన చేస్తున్నారు. నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రాంత ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని ఈనాడు కోరుకుంటున్నారు. మా ప్రాంతంలో ఉన్నటువంటి శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని కోరుకుంటున్నారు. ఆ విషయంలో మేము చిత్తశుద్ధితో మా నాయకత్వం పైన ఒత్తిడి తెచ్చి ఒప్పించే ప్రయత్నం చేస్తున్నాం. మా పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు మరియు మంత్రులు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంతో సహకరిస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వానికి మా పార్టీ అధిష్టానానికి తెలియజేయడం జరిగింది. ఆ విషయంలో ఖచ్చితంగా ఒప్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నాన్ని చేస్తాం. మాకు ఆ నమ్మకం ఉంది. త్వరలోనే ప్రత్యేక తెలంగాణ ప్రజల కొరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందనే నమ్మకం కూడా మా ప్రాంత ప్రజా ప్రతినిధులకు ఉందని నేను మరొకసారి సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజున జరుగుతున్న అవిశ్వాస తీర్మానం ద్వారా ప్రభుత్వం కూలిపోవాలని కొంత మంది కోరుకుంటున్నారు. కూలిపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని కూడా తెలంగాణలోని ప్రతిపక్షానికి చెందిన ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు. కానీ నేను వారిని అడుగుతున్నాను, ఏమిటంటే, ఏ రకంగా ఈ ప్రభుత్వాన్ని కూలిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందో వాళ్లే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్లనే త్వరలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే అవకాశం ఉంది. కేంద్రంలో ఉండే యు.పి.ఎ.ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో నిర్ణయం తీసుకునేటప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై నిర్ణయం చెప్పాల్సిన పరిస్థితి వస్తే, తీసుకునే కీలక నిర్ణయంలో మేమంతా కూడా భాగస్వామ్యులు కావాల్సి వస్తుంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ ఇ.దయాకర్ రావుచే సభకు అంతరాయం)

అయ్యా, దయాకర్ రావు గారు మీరు మీ నాయకునికి చెప్పండి. రెండు కళ్ల సిద్ధాంతాన్ని పక్కనబెట్టి, మీ తెలుగు దేశం స్టాండ్‌ని మీ నాయకుణ్ణి చెప్పమని చెప్పండి మీరు. కనీసం తెలంగాణ ప్రజల ఆకాంక్షను కూడా గుర్తించి చెప్పలేనటువంటి ఈ ప్రతిపక్ష పార్టీ నాయకుడు, మీ నాయకుడి గురించి, మీరు వారిని వెనుకేసుకు రావడం మంచి పద్ధతి కాదు. దయచేసి నేను మాట్లాడేందుకు సహకరించవలసిందిగా మిమ్మల్ని నేను కోరుకుంటున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ ఇ.దయాకర్ రావు గారిచే సభకు అంతరాయం)

ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకుడు. ఈ రాష్ట్రంలోని తెలంగాణ జిల్లాల్లో మరియు రాష్ట్ర రాజధానిలో ఈ మధ్య కాలంలో 42 రోజులపాటు సకల జనుల సమ్మె జరిగితే, అందులో కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు వారి, వారి విధులకు వెళ్లకుండా సమ్మె చేస్తే, ఆయన ప్రతిపక్ష నాయడుడిగా, కనీస బాధ్యత గల నాయకుడిగా ఈ తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క ఫీలింగ్స్‌ను ఆయన అభిప్రాయం ద్వారా కేంద్రానికి చెబుతాడని అందరం భావించాం. కనీసం దాని గురించి మాట్లాడలేని స్థితిలో వారు, నాయకులు, వారి పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందనేది తేటతెల్లమవుతోంది. మేము మొదటే చెప్పాం. వారిది రెండు కళ్ల సిద్ధాంతమని, రెండు మాటల ధోరణి అని, రెండు రకాలుగా వ్యవహరిస్తూ ఏ రకంగా ఉన్నారనే విషయం ప్రజలందరికి తెలుసు. కాబట్టి ఈనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలంటే భారత పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి తెలంగాణ అంశాన్ని ముందుకు తీసుకెళ్లి నిర్ణయం తీసుకునే పరిస్థితుల్లోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుంది. ఆ దిశగా యు.పి.ఎ. ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టుగా మాకు పూర్తిగా నమ్మకం, విశ్వాసం ఉంది. కాబట్టి ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి బాసటగా ఉండాల్సిన బాధ్యతను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రాంత ప్రజా ప్రతినిధులంతా అండగా ఉంటున్నారని కూడా నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

సా.4.20

మాకు పూర్తిగా నమ్మకం ఉంది. కాబట్టి ఈ క్లిష్ట సమస్యలో ప్రభుత్వానికి మా బాధ్యతగా మద్దతుగా ఉండాలని, ప్రభుత్వానికి అండగా ఉంటున్నాము. తెలంగాణావాదిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సాధన జరగాలన్నా, రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా రాష్ట్రంలో ఉన్న రైతు సంక్షేమం కావాలన్నా ఈ ప్రభుత్వం పూర్తి కాలం కొనసాగవలసిన అవసరం ఉంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తీరు చూస్తూ ఉంటే అందరికీ అనుమానం కలుగుతోంది. ఈ మధ్య కాలంలో ఆయనపై వచ్చిన ఆరోపణలు పక్కకు తిప్పించడానికి వారి నాయకత్వం రోజు రోజుకు సన్నగిల్లడం వల్ల ఈ అవిశ్వాస తీర్మానం పెట్టారు తప్ప వేరే ఉద్దేశ్యం కాదనేది చెబుతున్నాను. ఇంకా కొంత మంది సహచరుల గురించి చెబుతాను. మా పార్టీకి సంబంధించిన వారు వైఎస్ఆర్ అభిమానులుగా చెప్పుకునే కొంత మంది పెద్దలు ఆలోచన చేయాలి. ప్రతిపక్ష నాయకులు ఇంతకు ముందు మాట్లాడిన మాటలు దివంగత నేత వైఎస్ఆర్‌గారిని ఏ విధంగా విమర్శ చేశారనేది పరిశీలించాలి. కనీసం చనిపోయిన వ్యక్తి గురించి మాట్లాడకూడదనే పరిస్థితిలో మాట్లాడిన వారికి ఎలా మద్దతు ఇస్తారు? దానిని ఆలోచించవలసిన అవసరం ఉంది. చనిపోయిన వారి ఆత్మ శాంతించాలంటే, వైఎస్ఆర్ గారి ప్రేతాత్మ శాంతించాలంటే ఈ ప్రభుత్వానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

వైఎస్ఆర్ గారు ఎప్పుడూ ఒక నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడు. సోనియా గాంధి, రాజీవ్ గాంధి, ఇందిరా గాంధి గారిని ఆదర్శంగా తీసుకొన్న నాయకుడు. రాష్ట్రంలో ఎన్నో పథకాల కోసం కృషి చేశారు. పేదలకు ఎంతో సేవ చేశారు. ప్రతీ పథకానికి కూడా రాజీవ్ గాంధి పేరు, ఇందిరా గాంధి పేరు పెట్టే ఆలోచన కలిగిన మహా నాయకుడు. ఈ రోజు అటువంటి వ్యక్తి ఉండిన పార్టీకి అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చే విషయంలో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం తెలంగాణా రాష్ట్ర సమితి సోదరులు ఆలోచన చేయాలి.

రెండు వైపుల సిద్ధాంతాన్ని, రెండు మాటల ధోరణిని అవలంభిస్తున్నవారి గురించి ఎందుకు ఆలోచిస్తారని కోరుతున్నాను. ఇందాకే రాజేందర్ గారు చెప్పారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి 7వ తేదీన నిండు సభలో ఈ తీర్మానాన్ని పెట్టండి, మద్ధతు ఇస్తామని చెప్పిన తరువాత 9వ తేదీన ప్రకటన వస్తే అర్ధ రాత్రి ఎలా చేస్తారు అని, పక్కన కూర్చొని రాజీనామాలు ప్రోత్సహించి తెలంగాణా రాష్ట్రం రాకుండా అడ్డుకున్న వ్యక్తికి ఏ విధంగా మద్దతు తెలుపుతారో చెప్పవలసిన అవసరం ఉంది. ఇన్ని రకాలుగా చేసిన వ్యక్తి గురించి మీరు ఆలోచన చేసి ఒక యువ నాయకుడు ముఖ్యమంత్రి అయ్యారు. ఒక సంవత్సర పాలనలో అవినీతి లేకుండా పరిపాలన అందించే విధంగా ముందుకు పోతున్నారు. ఆయనకు మనం గౌరవ శాసన సభ తరఫున అందరూ సహకరించాలి. ప్రతిపక్ష నాయకులు రాజకీయ ఉనికి కోసం పెట్టిన అవిశ్వాస తీర్మానం విరమించుకొని ప్రభుత్వానికి సహకరించి ప్రభుత్వం పూర్తి కాలం కొనసాగించడానికి సహకరించాలని కోరుతున్నాను. ఏది ఏమైనా వారు శాపనార్ధాలు పెట్టినా, ఏది చేసినా ప్రభుత్వానికి ఏ రకంగానూ ముప్పు లేదు. నాకు మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: From the M.I.M. Party, Mr. Akbaruddin Owaisi Sahab. We welcome you back into the House.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Mr. Speaker, Sir, Before I start with my debate on the No Confidence Motion, I would like to thank the Almighty Allah. Because of his Grace and Mercy that I am back once again with you all. Also I would like to thank the Hon'ble Speaker, Dy. Speaker, Chief Minister, Dy. Chief Minister, Leader of the Opposition, Floor Leaders of T.R.S., T.D.P.,C.P.I. CP.I (M) , B.J.P, Lok Satta, all Cabinet Ministers and all my colleagues, the Leader of YSR Congress Party, the Staff of the A.P. Legislature, the people of the State. It is a miracle that I am once again here with you all in this august House. I thank the people of the State, the people of the Hyderabad, particularly the people of the Old City of Hyderabad, all sections of the people—the Muslims, the Hindus, the Christians, Sikhs etc. All of them have prayed for me. I think that no words are enough to thank all of you and also I think that no words are enough to thank the Almighty Allah. I remember one incident When I was walking in the Care Hospital, one lady all the way from Gudivada had come just to see me. She said ," I am a Hindu by belief, I don't know how to pray a Muslim prayer and I know only one word that is Allah Ho Akbar and I recited it the whole night praying for you." I am really touched when I think not only I am lucky to be alive but I am lucky enough to see how much people have showered their love and affection from me. I would also come on record and thank the team of Doctors of Owaisi Hospital and Care Hospital Mr. Somaraju and his team and the Global Hospital Dr. Ravindranath and his team. When I promised to the people of the State, the people of Hyderabad and all who have prayed for me, till my last breath, I will be here serving them to the fullest and best of my capacity as to how I could serve them. I thank you all once again. I would thank the P.R.P. Legislature and Chiranjeevi Sahab also, I just forgot and I sincerely apologize to all, if I have forgotten to mention any names but I say that because of all of your prayer I am here with you. Thank you all very much and all the people of the State.

At the outset, I would like to look at the circumstances in which the Opposition Party has brought the No Confidence Motion against the Congress Government in the State. The Leader of the Opposition Mr. Chandra Babu Naidu has listed out the reasons that prompted the Telugu Desam Party to bring the No Confidence Motion against the Chief Minister Mr. Kiran Kumar Reddy. From the Treasury Benches, Ministers and other Congress Members have come out with a strong defence in the present Government and all the Floor Leaders of all Parties have expressed their views. In democracy and

more so in this august House, every Member is entitled to express his views and I am called upon to express my views on behalf of my party, M.I.M.

The present one is the second no trust motion in the Assembly during the last 3 years and 8 months. The last No Trust Motion was tabled in the previous Assembly and this is the first No Trust Motion in the current Assembly. Dr. Y.S.Rajasekhar Reddy had faced the No Trust Motion when he had completed his tenure of 4 years. On the other hand, the present No Trust Motion has come after Mr.Kiran Kumar Reddy has completed one year of his tenure. I don't need to recall the circumstances in which Mr. Kiran Kumar Reddy became the Chief Minister. A few months after retaining the power in 2009 Elections, Dr. Y.S.R. had died in the helicopter crash. In September, 2009, the State was facing political turmoil and uncertainty. Mr. K. Rosaiah has replaced. Soon after he completed one year, Mr. Kiran Kumar Reddy took the reins of the State. As I stated the last two years, since December, 2009 have been quite crucial in the history of the State in the wake of Telangana Agitation on one hand and the political turmoil in the Congress on the other hand, leaving to formation of a break away party, the YSR Congress Party, headed by late Dr.Y.S.Rajasekhar Reddy's son Mr. Y.S.Jaganmohan Reddy .

సా.4.30

Sir, what the State has been facing in these two years is an unprecedented situation. The Ruling Party is divided into two camps with the dominant group sailing with the Government and another group supporting Jagan in the YSR Congress Party while continuing in the Congress Party. This is perhaps a strange situation which we do not find in any State or any party. We are finding it only in Andhra Pradesh in the Congress Party.

Moreover, the Telangana movement has cast a shadow on the two major parties viz., the ruling Congress on the one hand and the main opposition TDP on the other. These two parties are virtually divided along regional lines as Telangana MLAs/Seema Andhra MLAs. I would not like to blame the people who are agitating for the cause of Telangana. But, if we have to see the situation since the last elections in 2009 we find that the PRP has merged with Congress. Of course, every political party has the right to decide the way which they would like to go. I have good respect to Chiranjivi when he felt that it is right for him to merge with the Congress. The TRS is still fighting for the cause of separate Statehood for Telangana. Nobody knows how long this struggle would continue. Sir, when I have mentioned I do not want to blame the parties which are fighting for the cause of Telangana. But to straighten the records I think the party responsible for the affairs in the State and whatever is happening in the State of Andhra Pradesh as of now is the Congress. But not for the statement of Mr. Chidambaram the situation would not have arisen. I also would like again to remind that when Mr. Rosaiah has called for the meeting of all party leaders, I hold that letter with me. In that letter it is clearly mentioned that the meeting is being called regarding the on-going fast of KCR. When on behalf of my party I went for the meeting in the Secretariat I was surprised. When the then Chief Minister, Mr. Rosaiah and a few of his colleagues had asked us to state our stand on Telangana I was surprised. All the parties have made their stand clear? I just want to correct and say and that is why, I am mentioning this. We, on behalf of our Party made it very clear and we said that it is for the Ruling Party in this country and the State to spell out its stand first. Moreover, that meeting has not been called to ask the stand of the political parties on the Telangana issue. But, still if the Government and the Chief Minister wanted I said that I would go back and have discussion in our party and we let know our stand on this issue. Sir, from then onwards the situation started changing. There was indefinite fast of KCR in 2009 and thereafter we had a spate of strikes, other forms of agitations and counter-agitations. The bandhs have

touched the life of the common man across all the regions in the State and more so, in Telangana and in the State Capital. The brand of Hyderabad is being affected because of all these. The revenues of the State have suffered a serious setback because of the series of agitations. It is the Central Government which is responsible for the sorry state of affairs because of its procrastinations and delay in addressing to the concerns of the people of Telangana as well as those in the Seema and Andhra regions. After flip plop in December, 2009 Mr. Chidambaram had convened an all party meeting of the State leaders in New Delhi on 5th January, 2010. Thereafter as you all know the Sri Krishna Committee was appointed to go into the demand of separate State of Telangana or continuance of United Andhra Pradesh. After the Sri Krishna Committee submitted its report Mr. Chidambaram had convened a meeting on 6th January, 2011 to share the copies of the Sri Krishna Committee report with the leaders of eight political parties. The Union Home Minister has promised to convene another meeting after a fortnight in January on 11th to take forward the consultational process for early resolution of this issue. Now, it is 11 months but the promise of convening the meeting is yet to be fulfilled. In that meeting also we had straightened the records and we said very clearly. Mr. Chidambaram had mentioned and said that "I had given statement because the political parties are unanimous". But, again we made it very clear that MIM was not unanimous. He took out the records to show that the TDP has said that if the Telangana resolution is passed they would support it. The Congress Party and other parties said. But, it was only the MIM which said that we will come back with our stand. Sir, at that time Mr. Chidambaram and my Communist friend also said. There was a meeting with him in January. Then Mr. Chidambaram has promised that within 8 days they will call for all political parties. I am really surprised why the Union Government is sitting on this issue undecided. Our Ruling Party which is ruling this country is not able to take a decision this way or that way. It does not say yes or no. For heavens sake, God's sake, please take a decision because it is high time. We cannot see the State suffering any more. I have been reading in the Newspapers a few months back. It was said that four parties have not decided about their stand viz., Congress, TDP, YSR Congress and the MIM. As far as MIM is concerned we have clearly and categorically stated our party position before the Union Home Minister and before the Sri Krishna Committee. I have also spoken about the stand of our party very clearly in this House. The principal stand of our party right from 1960s till today is we are for united Andhra Pradesh. It is very clear. Secondly what we have made clear to the Sri Krishna Committee also is we are for Andhra Pradesh and in the event the Union Government is thinking of carving out a separate State for Telangana from Andhra Pradesh we said that we have a request. The second proposal given by us is to have Royal Telangana with Rayalaseema and Telangana together with Hyderabad as Capital. Thirdly we said that if for sure Telangana is going to be formed Hyderabad should be the Capital of Telangana. If anybody is thinking that Hyderabad would be made Union Territory or Joint Capital it is non-sense. We are not going to agree for it. We are not going to allow for it. If Telangana is given then Hyderabad should and will be the Capital of Telangana. It has been made very clear. At the same time, the people across the State or the country have every right to live peacefully and to pursue their vocations and livelihood here. No one can be driven out or threatened. Every one has to live peacefully in this Metropolitan City. All this talk of common capital is non-sense and it is premature.

సా.**4-40**

So far as the demand for passage of a resolution on separate Telangana Statehood in the Assembly is concerned, I must point out that there is no such requirement as per the Constitutional provisions. The Centre has all the powers to carve out a State or come up with an alternative solution. Had the issue been so simple, there would have been no difficulty for the then Chief Minsiter, Rosaiah

Saab, to move such a resolution after December 9, 2009. You cannot expect Kiran Kumar Reddy Saab to do what Rosaiah Saab could not attempt to do.

Sir, I do not want to comment on the internal matters of the Congress. But on the issue of Telangana, for some months now, the Union Health Minister and AICC in charge of AP affairs, Shri Ghulam Nabi Azad and other members of the Congress Core Committee who also include members of the UPA Government's Political Affairs Committee, had held wide ranging consultations with Congress Leaders from Telangana and Seemandhra Regions.

I hope that without further delay and procrastination, the Congress High Command would have to quickly make up its mind and the UPA Government at the Centre should take a final decision on Telanagana versus Samaikya AP demands, to bring this longstanding issue to an early closure. Otherwise, the political uncertainty on this key issue would get unnecessarily prolonged, causing further irreparable damage to the State's economy and administration as also the credibility of the major political parties in the State.

Here, I would like to point out that the people across the regions are not in a mood any longer to tolerate further procrastination and delay on this critical issue. The series of bandhs and other agitations, including the non-cooperation movement early this year and Strikes by the government employees, teachers and workers for six weeks late this year, have not only resulted in hardships to the common man but also tested their patience.

Schools and colleges remained closed for weeks together in Hyderabad and other Telangana districts, virtually disrupting the studies of lakhs of Telangana students and throwing the academic schedule at school and college level out of gear. The students are the hardest hit by these agitations as they are now forced to make up for the lost time even as the government has decided to hold the SSC and Intermediate Examinations on time and Universities have also decided to stick to the original academic schedule for exams despite a six week closure.

It is matter of concern for us all to witness the spate of suicides by desperate students for the cause of Telangana. Over 600 students and youth have committed suicide in the last two years and thousands of other students are facing criminal cases for their participation in the agitational programmes. We can understand the plight of the parents who have lost their sons and those whose sons are facing criminal cases.

Telangana issue, like any other issues, has a human aspect which cannot be overlooked. When rail and rasta rooks were organized or RTC bus services were disrupted due to bandhs and strikes, lakhs of daily wage earners lost their livelihood for days and weeks together. The common man suffered power cuts for hours due to the strike by Singareni Coal workers. Power cuts are persisting every day. Farmers have suffered the most due to the power cuts at a crucial time when their crops needed borewell water for sustenance.

The State administration has suffered badly due to the non-cooperation movement and Strike, as the revenues of the state from various tax sources have plummeted even as the works on developmental projects as well as the implementation of welfare schemes were adversely affected.

Services and industrial sector, particularly Information Technology, BPO, Tourism, Pharma and other sectors, have suffered as the expansion projects were put on hold or some MNCs, Indian corporate and other entrepreneurs decided to stay away from Hyderabad and other places. Sir, AP and Brand Hyderabad run the risk of suffering a severe blow if the present uncertainty continues unabated.

Neither the State Government nor any other organization has quantified the economic losses and revenues that the government, the public sector and private sector, apart from the common man, have suffered due to the two years of agitations on Telangana issue. A rough estimate of loss shows that the figure may come to some thing like Rs.25,000 crores to Rs.30,000 crores in the last two years.

The impat is also evident in various sectors. For the last three years, the IT and BPO exports from Hyderabad have remained static and, in fact, these had taken hit in 2009-10. The Pharma and bulk drugs industry around Hyderabad is also facing rough time in the last couple of years. The industrial sector has almost stagnated with no fresh investment coming in. The government's revenues have plummeted whenever the agitation and counter agitation peaked.

The Strikee had started with a bang but it ended in a whimper. Soon, allegations surfaced in the media and echoed by TDP that there was something more behind the scenes in the selection of a construction firm from Telangana for a Rs.5,000 crores contract for building the main dam of Polavaram Project that essentially provides additional irrigation facility to Coastal Andhra and facilitate inter-basin transfer of Godavari waters to Krishnan Delta. From Telangana to Polavaram it is a strange route that the Telangana protagonists' seemed to have taken or this is the story that the media dished out. I do not want to comment on the veracity or otherwise of these allegations.

Instead of getting caught in Polavaram controversy, Telangana protagoinists should have lobbied strongly with UPA Government for conferring national project status on the Rs.38,500 crores Pranahita-Chevela Project which is designed to irrigate 16.40 lakh acres in seven Telangana districts, apart from augmenting drinking water supply to the city of Greater Hyderabad.

Sir, the Chief Minister Kiran Kumar Reddy Saab is young compared to his Congress Predecessors. But he seems to face more problems than his predecessors. Like his immediate predecessor Rosaiah Saab his cabinet also looks like a motley crowd, with ministers virtually behaving as law unto themselves with the CM having little grip over them. Some of his cabinet colleagues are defying him and some ministers are making allegations against their own colleagues. It looks as if every one in the cabinet is pursuing his own agenda and interests.

Media reports in the last few days give an impression that the APCC President and Transport Minister Botsa Satyanarayana Saab is at loggerheads with the Chief Minister. A couple of Ministers have resigned from the cabinet after making utterances against the CM Saab and one of them has even migrated to TRS. Allegations have been made against some ministers for their role in various alleged scams during the tenure of Dr. YSR.

Some senior bureaucrats are facing the heat in connection with mining and other scams and one of them was arrested and suspended from service. Top rung police officials are fighting out legal battles in the AP High Court and Administrative Tribunal, giving a bad taste in the mouth of other police bosses and those in the lower rungs of the administrative ladder. Now, the IAS officers lobby is said to be exerting pressure on the government to fix responsibility on ministers if decisions are taken despite adverse advice of the bureaucrats.

All this shows that all is not well with the present cabinet, state administration and other wings of the Government. Now, the scams and loot of the mining mafia that ruled the roost in the State in recent years have come to the fore even as the scams relating to land allotments by successive TDP and Congress Governments are also under scanner of the CBI and other central and state agencies as also a House Committee of the State Legislature.

I would like to remind our friend Kiran Kumar Reddy Saab that “land allotment” is a very tricky business. It has landed two or even three of his predecessors in trouble. We strongly protest against the recent decisions of the government relating to allotment of lands for some industrial projects. A cement project has been allotted 1200 acres of land even as the draft land allotment policy of the Government was awaiting the nod of the all party meeting convened by the Chief Minister recently.

Sir, the State’s political scenario is getting murkier by the day with caste politics rearing its head not only in the major parties but also in different regions of the State.

సా.4.50

Leaders of the dominant upper castas are at loggerheads among themselves even as the Leaders from the Backward Classes and other castes are questioning their hegemony. It was caste politics that proved to be the Nemesis for the Congress in the year 1990. A similar situation seems to be developing, with caste polarization threatening the fragile relationships between different groups in the Society. I don’t need to elaborate further on this issue.

Sir, at the same time after the Mining Mafia, I think, now a Liquor Mafia is taking firm roots in the State with some powerful persons forming or controlling syndicates of liquor outlets in various districts. If the liquor mafia is not controlled in time, this may pose a big threat to the Chief Minister and the State Government in the near future. Like

the legendary liquor and drug mafias of New York and Chicago, the liquor mafia is flexing its muscles in the State.

They are making quick money by resorting to sale of liquor on much higher prices than the printed MRP mandated by the Government. In one district alone, they are said to be raking in Rs. 600/- crore a year through this modus operandi. Their operations are similar to the Mining and Land Mafias and the powers that be would play with fire if these trends are not curbed immediately.

Our Party has always pleaded for total prohibition on all kinds of liquor – arrack and IMFL and other cheap liquors, but after imposing prohibition in 1993-94, the successive Congress and TDP Governments not only lifted the ban on IMFL but also actively promoted the liquor consumption in the State. Now that liquor consumption has become a necessary evil. We support the Government's move to increase the levy of Excise Duty on IMFL and beer from 85 per cent to 100 per cent as well as rise in VAT on IMFL and beer from 70 per cent to 100 per cent. These twin measures would yield an additional revenue of Rs. 4,000/- crore which would be sufficient to fund the new or modified schemes launched by the Chief Minister, including Rajiv Yuva Kiranulu, Re.1/- a kg rice scheme and interest waiver on loans to Women's Self Help Groups. At the same time, the Government must keep a close watch on the liquor mafia who are looting the tipplers by overcharging them.

Even while supporting the move to raise taxes on liquor, we would like to register our strong protest against the recent pre-budget levies and increase in taxes and other imposts by the State Government. VAT has been raised from 4 per cent to 5 per cent thereby putting an additional burden of Rs. 8,000/- crore annually, and not Rs. 2,100/- crore as claimed by the Commercial Tax Department. This hike is poised to push up the prices of all essential commodities and other goods and services all over the State.

Now, there is a talk that the A.P. Transco and Discoms are contemplating to seek a steep hike in the power tariff for domestic and commercial consumers and also levy and recovery of fuel cost adjustment (FCA) arrears from the consumers. Earlier, in July this year, the RTC bus fares were hiked substantially to fetch additional revenues of Rs. 600/- crore to APSRTC annually. All these tax hikes and proposed imposts on the way put an unbearable burden on the common man. The poor and the lower middle classes, including daily wage earners and salaried class, are badly hit. Like the old proverb, the Government in its bid to raise revenues, should not kill the goose that lays the golden eggs.

The common man and more so the daily wage earners, the lower middle class and the salaried class are groaning under this impact of the spiraling price rise. I am quoting from the statistics from the Note on "Rising Prices of Essential Commodities" tabled by Civil Supplies Minister Sri D. Sridhar Babu in the House. The prices of super fine rice range between Rs. 24/- to Rs. 27/- a kg and fine-common rice is available at Rs. 18/- a kg. On the other hand, pulses like redgram, blackgram and bengalgram are selling at Rs. 51/- to Rs. 65/- a kg.

Tamarind price ranges between Rs. 46/- to Rs. 99/- a kg. chillies sell at Rs.97/- a kg., groundnut oil price is Rs. 93/- a kg. Sugar is available in the market at Rs. 32/- a kg. Even the prices of vegetables in the Rythu Bazars and Open Market are touching the sky. Carrot sells at Rs. 32/- a kg. and bitter ground at Rs. 20/- a kg.

The while card holders get a maximum of 20 kgs. of rice at Re.1/- a kg. from the Fair Price Shops but buying other essential commodities from the markets burns a hole in their pockets.

Sir, you are giving rice at Re.1/- a kg. I would like the Government to please go there and check its quality. Sir, you please take Rs.2/- instead of Re.1/-, Rs.3/- instead of Rs.2/-, Rs.5/- instead of Rs.3/-, but for God's sake please supply good quality of rice.

See this Re.1/- a kg. rice Sir. (At that juncture he showed a handful of rice which he brought, to the House) When it is cooked, it cannot be consumed. It is so bad. I hope that the State Government would make a note of this and see that better quality of Re.1/- a kg. is supplied.

SRI D. SRIDHAR BABU: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా రెండు రూపాయలకు ఇచ్చే కిలో బియ్యాన్ని ఒక రూపాయికే ఇస్తున్నాం . ఈ రైస్‌ను యఫ్‌సిఐ వాళ్లు డెలివరీ చేస్తారు. We have a change in the quality of rice which is being delivered right now. It is the same Rs.2/- a kg. which is given at a lesser rate of Re.1/- a kg. The Fair Price Shop Dealer should make it sure that the quality of rice is maintained and edible at any cost. There are certain lacunae. We will take care of. We are on that job. Wherever there are lapses, we will take care of. We have already told the Ration Shop Dealers that it is the ultimate duty of the Dealers to check whether any bag of rice they are delivered is edible or not and if found not edible, they should seek replacement immediately. If any Ration Shop Dealer is not acting accordingly, he will be liable for action. I will assure this august House that we will be delivering the best rice which is edible. ఎట్టి పరిస్థితుల్లోనూ తినగలిగే బియ్యాన్నే ఇవ్వడం జరుగుతుంది. ఎవరైనా రేషన్ షాపు డీలర్ గానీ, రెవెన్యూ సిబ్బంది గానీ, మా సివిల్ సప్లైస్ సిబ్బంది గానీ, వీరి అలసత్వం వల్ల ఎక్కడైనా ఇబ్బంది వస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మీడియాలో కూడా రెండు, మూడుసార్లు రావడం జరిగింది. ఈ రోజు ప్రస్తావన వచ్చింది గనుక చెబుతున్నాం, రెండు రూపాయల నుంచి ఒక రూపాయికి తక్కువ చేశామే తప్ప క్వాలిటీ అంతా కూడా చూసేది, చేసేది ఎవరో పెద్దలందరికీ తెలుసు . చాలా మంది మంత్రులుగా కూడా పని చేశారు. యఫ్‌సిఐ ద్వారా ఈ రైస్ డెలివరీ చేయడం జరుగుతోంది. At the same time, we are supplying sugar, dal, palm oil and kerosene to all white ration card holders. We are covering 7.56 crore population under these white ration cards.

సా.5.00

We are covering 7.50 crore population under this. ఆధార్ కార్డ్స్ వస్తాయని కూపన్స్ ఇచ్చాము. డబుల్ కార్డ్స్ ప్రింట్ చేయవలసి వస్తుందని అలా చేశాము. అవన్నీ టెంపరరీగా చేశాము. పేదవారికి సంక్షేమ పథకాల ఫలితాలు ఇవ్వాలని ఆ విధంగా చేశాము. ఆరు నెలల వరకు అదనంగా వచ్చే మార్చి వరకు కవర్ చేద్దామని ఉంది. అయినా ఆరు నెలల్లో కార్డ్స్ ప్రక్రియను మొదలు పెట్టాలని చూస్తున్నాము. పెర్మనెంట్‌గా తెల్ల కార్డ్ హోల్డర్స్‌కు ఆధార్ కార్డ్స్ ఇవ్వాలనే యోచన ప్రభుత్వానికి ఉంది. చాలామంది రేషన్ కార్డ్స్ కావాలని అప్లికేషన్ పెడుతున్న తరుణంలో రేషన్ కార్డ్స్ డీలర్స్ విషయంలో ఇబ్బంది ఉన్నా, క్వాలిటీ ఆఫ్ రైస్‌లో ఇబ్బందులున్నా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: I thank the Hon'ble Minister for giving clarification in this regard. At the same time, there are two more important issues. The lower middle class and the salaried class are the most harassed citizens struggling to make their both ends meet. They cannot beg or borrow and no Government schemes benefit them. Their plight is truly miserable. Sir, pink cards are given to the middle class people. I would like to know from the Hon'ble Minister as to the commodities being given to pink ration card holders. Nothing is being given to pink ration card holders. It is just another identity proof. It is the middle class people who are suffering.

Speaker Sir, I am not aware as to the quota of kerosene being given in the districts. But as far as Hyderabad city is concerned, previously they used to give 10 litres and later on, it was reduced to 8 litres and again, it was further reduced to 6 litres and as of now, they are giving 4 litres. If we calculate, it comes to 135 ml per day. Now the question is, can any one cook food with 135 ml. of kerosene in a day? If you are giving this quantity for lighting a lamp, it will not be sufficient for one full night. If someone intends to burn himself up, he will not be able to do so with this little quantity. I request the Government and I also know the answer from the Hon'ble Minister. He would say that this is the allocation from the Central Government to the State of Andhra Pradesh. Sir, it is your Government there. Previously, we used to get 10 litres and now we are getting 4 litres. I fail to understand the reason. Please request the Government of India saying that the allotment is not enough as 135 ml. of kerosene per day under any circumstances would not serve the purpose.

Sir, when the Rachabanda Programme was held in my Constituency earlier, 16,000 applications were given for a new ration card and during this Rachabanda Programme, only 3,000 applications were accepted and only tokens were given for six months. In the earlier Rachabanda Programme, when tokens were given, they were given with a promise saying that in one year, ration cards would be issued. You have not issued ration cards to the beneficiaries of the previous Rachabanda Programme held last year. How should we and why should we believe you that in the next six months, you will give ration cards for all these holders. This is the thing which needs to be clarified by the Government.

SRI D.SRIDHAR BABU: Sir, Smart Card process is on and therefore, six months coupon is given. Ultimately, we have to give ration to the poor man. We uphold the sentiments of the people. At the same time, smart cards will be delivered in place of ration cards and it will be a multi purpose card having all sorts of utilities. We are trying to link it up with everything. That is the reason as to why it is getting delayed. But the delay does not mean that we are not providing essential commodities to the poor. Sir, if we give ration cards right now, we would have to give another five to six cards for a single individual and it is not reasonable as also meaningful. We would like to link up all the benefits. That is the reason for issuing coupons. Coupons are meant to give essential commodities.

With regard to kerosene, we get total allocation from the Centre. I agree that we have to ask for more. But as things are moving, as we are developing, many of the consumers are going to take gas connections. In the replacement of gas connections, CCC will be tied up by the Central Government. That is the reason for cut off from 10 litres to 4 litres of kerosene. Sir, we are also trying to seek more allocation from the Central Government. But we would not deny any benefit to the coupon holder and this is our affirmation.

SRI AKBARUDDIN OWAISI: The Government claims that they are taking necessary measures to tackle the prices of essential commodities. But this looks like a cool job to the common man. The essential commodities are essential but not affordable to the masses now. People cannot bear any more hike in the essential commodities and if pushed to brink, they would like to repeat as Egyptians did at the Tehreer Square in Cairo, a few months ago. There was a regime change on the streets. Last year, four spells of rains and heavy floods created a havoc in the State causing devastation and loss of crops for about 15 lakh acres across the State. Farmers suffered a loss of thousands of crores of rupees due to deficient rainfall this year. Farmers at some places are again resorting to suicides. Sir, the Hon'ble Chief Minister should announce more sops to the farmers to tide over the crisis. What he has announced yesterday on the Floor of the House does not fully mitigate the hardships of the farming community.

Hon'ble Speaker Sir, if we see the health sector, we will be really surprised. Pathetic state of affairs is prevailing in the Government hospitals and I would not like to go into the details because the Hon'ble Minister for Health himself has made a press statement and that itself speaks more than I could speak. But at the same time, 169 diseases have been omitted from the Arogyasree. I fail to understand as to where these patients should go. Sir, from the year 2007 to March 2011, the total amount spent on Arogyasree is more than Rs.2,000 crore.

సా. 5-10

The claim of corporate hospitals is Rs.2232.40 crores, that is 80%, and the claim made by the Government hospitals is Rs.533.52 crores, that is 19.3%. Sir, once again, I would like to bring to the notice of the Government that the Arogyasree Trust pays an insurance amount to start Insurance Company for Rs. 900 crores and the claims made this year were much lesser than the amount which is being paid by Arogysree Trust. Then who is getting benefitted? The corporate hospitals are getting the benefit. Coming to rural areas, I agree that providing health facilities to the rural people is very tough, but at least in urban areas, it should be made compulsory. The Arogyasree. facilities can be provided not only in corporate hospitals, but also in Government hospitals like Osmania Hospital, Gandhi Hospital and NIMS Hospital. Let this benefit go to the Government hospitals. We do not have funds to improve the Government hospitals. Look at this, Rs. 2300 crores is the Government share of amount towards the Arogyasree. If the Government spends Rs. 1,000 crores in the entire State hospitals, I think the health sector will improve like anything. Then we would become the number one State in the entire India as far as health sector is concerned. The Government is not looking at this. Coming to National Health Policy, other States like Maharashtra are availing 80% of insurance amount for below poverty line people, why then the Government of Andhra Pradesh is not availing that facility? Why are we paying from our pocket?

Coming to the issues pertaining to the Minorities, I would like to recall that our Party has been highlighting about their issues in the Legislative Assembly representing to our Hon'ble Chief Minister from time to time. On all these issues Hon'ble Chief Minister, Sri N.Kiran Kumar Reddy was quite positive. He had

given assurances to initiate action on many of the issues and we are thankful that he has promptly acted on some of the issues. His promises on several issues are yet to be fulfilled. During Winter Session of the A.P.Legislative Assembly in December last year, he promised to initiate immediate action on series of demands made by our Party for withdrawal of cases and provision of compensation and rehabilitation of the innocent Muslim youth who have been subjected to harassment and torture by the police after the bomb blast of Macca Masjid in May 2007. Even after repeated assurances made by the Government, the Government has so far kept the matter pending. If you remember, the Hon'ble Chief Minister came on record and said that Government will take immediate action in this regard, compensation would be released and Character Certificates would be given to them. All these youth who were arrested in the case of Macca Masjid blast, they have been acquitted by the Court, and the boys who were not arrested are still shown as absconders. I have requested that the rest of the boys should not be shown as absconders, but their cases should be withdrawn. The Hon'ble Chief Minister has promised to withdraw the said cases, but so far no action has been taken in this regard. Even till today, neither the cases have been withdrawn nor any compensation or Character Certificates were given to them. Sir, these innocent boys are in much distress. I hope that necessary action will be taken in this regard.

The next point is about Telangana agitators. When the Telangana Rashtra Samithi was demanding for withdrawal of cases on the Telangana students and the Telangana agitators, at that time, my Party had made a demand to the Government for withdrawal of communal cases in the communal riots which had occurred last year. In that respect also, the Hon'ble Chief Minister had assured in this House that if there is any first time offender or a Rowdi Sheet which has been opened for Muslims or Hindus for the first time, it will be withdrawn. If it is a first time offender, he would be given a chance, but that issue is also pending and no action has been initiated till now. I request the Hon'ble Chief Minister and the Government to please look into the 100 cases booked against 220 Muslim youth and some 200 Hindu youth.

Another assurance pertaining to restoration of remaining 35 acres of land belonging to Dargah Hazrat Baba Sharfudin Pahadi Shareef which is in the possession of the Government, was promised to be given back to the Wakf Board by the Chief Minister in the last Racchabanda Programme in my Constituency, but still no action had been initiated in that regard. I hope that the Government will make a note of this. The land which I am asking to give is not a Government land but it is a Waqf land which was taken away by the Government. I would never forget the gesture of the then Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy, whom we miss him a lot. He was kind enough to say, "No Akbar! we have to give back 85 acres of land, I am giving you 50 acres of land now, and after 6 months or one year, I will give back to you the remaining 35 acres of land. Sir, the same promise made by the Hon'ble Chief Minister has to be fulfilled. I hope that the Government will take immediate note on all these issues.

Another promise made by the Hon'ble Chief Minister is the issue pertaining to construction of a new Haj House near the International Airport. The matter is still pending. I do not know when the Government is going to start the said construction. For that, the amount had also been released but the land has to be made available. I hope the Government will act fast upon it. We also congratulate our Hon'ble Chief Minister for announcing a new scheme for providing 15.35 lakh jobs in private sector to youth in the State for the next 3 years. He promised to provide jobs for Minority youth under Rajiv Yuva Kiranalu to address the rampant unemployment among Minority youth. I request the Chief Minister to announce details and the re-map for Minority youth. Our Chief Minister had taken a bold decision to fill up as many as 1.16 lakh vacancies in Government departments in the next few months. Massive recruitment will be opened up and vast employment opportunities will be provided for Minority youth under 4% quota for socially and economically backward sections of B.C.-E category and also under open category**.** The Prime Minister's New Fifteen Point Programme for welfare of Minorities lays emphasis on recruitment of Muslims to Central and State Government Services**.** The State Government issued a notification for the large scale recruitment of 22,725 Police Personnel including 20,429 Police Constables and 2,299 Sub Inspectors. The notification of Andhra Pradesh Teachers Eligibility Test II, the APPSC Group-I Services and the services similar notice for APPSC Group–II, DSC have to be issued in December 2011 or January, 2012.. I request the Hon'ble Chief Minister to sanction additional funds for two or four crores for Minorities Welfare Department for imparting coaching to the Minority youth. The B.C.Corporation has residential centres where competitive exams coaching is given to B.C.. S.C. and S.T. students. For Muslim students there is no such centre and there is only one centre which is a mere closure. I request the Government to look into that.

For the post of Sub-Inspectors recruitment at the State level, the Government of Andhra Pradesh has imposed unnecessary paper qualification. Previously, Telugu was not made compulsory for the said examination. But now it has been made compulsory, causing great inconvenience to Muslim youth. For a Muslim student to qualify in the said Telugu examination it is very difficult. We used to give to a chance of 6 months to learn Telugu or a regional language, but now in the new notification, two papers are given, one paper is a Telugu paper, the student has to pass in the Telugu Examination. If he does not pass in the Telugu paper, he is not eligible for the Sub-Inspector's post. I would like to request the Government to please take this out as the same was not there previously. In UPSC, if any IAS or IPS Officer is posted in any State, he is given time to learn the State's regional language. In the same way, this rule and system was there earlier in A.P. But now, in the new notification, an additional qualification of Telugu Language has been made compulsory. I request that it should be withdrawn.

There are several issues which require immediate attention of the Government. The Indiramma Housing Scheme has not yet started in the twin cities. The reason for my attack was this. In my Constituency, I have 120 acres of Government land which I have been protecting from 1999 ever since I was elected

as an MLA for the first time. This land mafia wants to encroach upon that land and they want to sell that land, and as a lone Legislator fighting against all odds, I am trying to protect that 120 acres of land. 120 acres of land in old city is very huge, and still the matter is pending with the Government. I don't understand why the Government does not take any initiative in this matter to construct houses over there.

ఎ౦.5-20

On the 120 acres of land, more than 50,000 houses can be constructed for the poor. Why is the Government not taking up this programme? From the year 1999 I am raising this issue, requesting the Government to protect that land and start constructing the houses for the poor, or a stadium or a school building or a Junior College. But I do not know why the Government is not initiating any action. At present 86,000 old age, widow and disabled persons are provided with pension in twin cities, out of which there are only 6,300 beneficiaries in the old city which is very much less. I would like to request the Government to please increase this number, failing which many poor people will have to suffer losses. I hope that the Government will take a note of all these issues which I am taking up.

Late Dr. Y.S.Rajasekhara Reddy had introduced the pre and post matric scholarships and fee reimbursement scheme for the minority students on saturation basis. The Minorities Finance Corporation, a Nodal Agency for sanctioning, disbursement of scholarships and fees reimbursement. However due to insufficient budgetary provision for the minority students, they are facing hardships in getting the scholarships in time. There is a huge backlog in disbursement of scholarships and fees reimbursements for the last two years. As a result of the sanctioned scholarships and fee reimbursement in the academic year 2009-2010 the students got the disbursements only during 2010-11. Those who applied for scholarships and fee reimbursements during 2010-2011 got their scholarships and fee reimbursements only during the current financial year 2011-12. The budgetary release of Rs.205 crores for the current year is only sufficient for clearing the last year's backlog. The Minorities Welfare Department requires an additional allocation of Rs.278 crores for disbursement of scholarships and fee reimbursement of all the sanctioned applicants for the current year. I would also like to show a note. The Minorities Welfare Department had got 74 schemes for the upliftment of minorities. In those schemes, 34 schemes have been stopped. Again the Congress Government claims to be the friend of minorities. The Minorities Finance Corporation is merely functioning as the 'Fees Reimbursement and Disbursement Corporation'. It does not have any other role to play.

What about the economic upliftment of Muslim youth? I request the Government to look into that. There is post and pre-matric scholarship scheme. This must be extended to Class 1 to 5 as in the case of Central Scholarship scheme. The rate of scholarships for Urdu medium students should be made on par with Central Scholarship Scheme.

Urdu Medium Schools:- The total primary schools are 2452. Upper Primary Schools are from 2452 they came down to 378 and the High Schools are 331. I would like to give you an example of Srikakulam, Vizianagaram and Visakhapatnam. There are Primary Schools but no Upper Primary Schools and High Schools. The same pathetic state of affairs is for the Urdu Medium Junior Colleges and also Degree Colleges. In the entire Rayalaseema area, we have only one Urdu Degree College. In Ananthapur District, not even a single Urdu Degree College or an Urdu Junior College. So this needs to be taken care of though we have been repeatedly requesting and

demanding for the same. Minorities Finance Corporation is head-less, Urdu Academy is head-less, Minority Commission is head-less, the Wakf Board Members, M.L.A./M.P. category is yet to be filled. So all the Minority Corporations are head-less. We need the heads to run them. I want to know from the Government, when are you going to take action / a decision on that? We have been requesting the Government for filling up the vacancies. In the D.S.C.-2006 and D.S.C.-2008, the roster system was followed and in that posts were reserved for S.Cs , S.Ts. and B.Cs. The S.Cs, S.Ts and B.Cs have not been considered while filling up vacancies of Urdu Teachers as they are not aware of Urdu language. So, this has to be made open for open category, for which a separate notification has to be issued. Notification was issued three times but the State Government is not clear about the Urdu Medium vacancies which have fallen because of S.Cs S.Ts and B.Cs. This needs to be taken care of. Urdu Medium schools are less in number, the teachers are not there, the standard of Urdu is falling down and the passing percentage is decreasing very much.

Hon'ble Minister for Education Mr. Parthasarathi has told in the Legislative Council yesterday that Hon'ble Chief Minister has asked all the authorities to take steps to de-reserve the posts of Urdu teachers enmarked for S.C.,S.T., B.C. as no candidates of the communities have applied for the posts when the vacancies were advertised for three consecutive times as per rules. We request the Chief Minister to announce a time framed programme to fill up the posts of Urdu teachers in the ensuing D.S.C. The Urdu Medium schools are being closed. I request the Government to please sanction 100 new High Schools for Urdu Medium. There are only 10 pre-matric hostels, 18 post-matric hostels and 12 residential schools for minorities. We request the Chief Minister to sanction another 100 pre-matric hostels, 50 post-matric hostels and 25 residential schools for the minorities in the next two years. The hostels which are running, do not have the facilities.

The Prime Minister's 15 Point Welfare Programme for minorities and 15% for physical target and financial allocation under the 15 central schemes for the minorities, but virtually there is no implementation . In the current financial year 2011-2012 Rs.6503 cr. for the implementation of 18 centrally sponsored schemes. 3 of these schemes are exclusively meant for the minorities. 15% allocation for 15 Centrally sponsored schemes – 100% allocation for 3 exclusively meant for minorities, comes to Rs.991 Cr. Moreover, the State Level Committee to review the implementation of 15 Point Programme has met only a year ago. District level Committees are non-functional. This state of affairs cannot continue.

I would like to make it clear that this state of affairs will not continue. I would like to tell the Hon'ble Chief Minister that we have represented on all these issues many a time and Kiran Kumar Reddy Saheb has also reacted positively. But the time has come not to reiterate the verbal assurances but to translate these promises into action at the earliest. We cannot wait any longer and the Hon'ble Chief Minister must act here and now.

Coming to other issues, let me recall the Supreme Court's observations on the dubious role of some police officials from A.P. in the abduction and killing of Sohrabuddin and Kauser Bi in a fake encounter by Gujarat police in November, 2005. I don't understand why the Congress Government here is stonewalling the investigation into the role of A.P.Police in this sordid episode and refusing to furnish information on the involvement of these officials. A.P.Govern- ment must come clean on this issue.

I also don’t know the secret behind the close fraternal relations between A.P. Police and their Gujarat counterparts. During the previous year TDP regime and even under the Congress Government in the last seven years, A.P. Police willingly co-operated with Gujarat police and allowed them to take away many Hyderabadi youth in so called conspiracy cases like Haren Pandya murder case and alleged terror plots.

One youth, Mujahid Saleem Islahi was killed in an alleged encounter by Gujarat police team in front of DGP’s office in Hyderabad in October, 2005 when they arrested Maulana Naseeruddin in Haren Pandya case. Despite a case being registered in Hyderabad, the A.P.Police made no attempt to arrest the main accused and Gujarat police official, N.K.Amin, who is also involved in other fake encounter killings of Ishrat Jahan, Sohrabuddin and Kauser Bi. Why is the Congress Government in A.P. shielding these guilty police officials from the State and Gujarat? Despite representations from our Party and other organizations, no action has been taken against these officials.

సా.5.30

I request the Government to make a note of it. I would like to recall the statement…

MR. SPEAKER: Please conclude.

SRI AKBARUDDIN OWAISI: I am just concluding Sir. Please give me 5 minutes time.

MR. SPEAKER: Owaisi saheb, you have taken a lot of time.

MR. AKBARUDDIN OWAISI: I would also recall the inhuman treatment given by the Government to some community persons. The State Government released some convicted prisoners by granting special remission on the occasion of Independence Day in the last few years, while those convicted in factional killings, mass murder cases and other grave offences like Jubilee Hills car bomb blast were released and others convicted of killing public servants seem to be continued for life long. We would like to side the convicted prisoners who stand for discriminatory treatment in Jail. Sir, you might have heard about a jail inmate by name Qadeer. We have repeatedly taken up his issue in this House and tried to release him on parole. Sir, it has been 20 years that he is languishing in jail. It is high time that he is released now. If he is still not released, he may be taken somewhere and shot dead. It is not known how much more time he will be kept in jail. Same is the case of the Maoist leaders and naxalite prisoners such as Samudrala Mallesh, S.S.Ramesh, P.Ganesh and R.Shanker etc. If these persons are also released, a good message will go to the people of the State.

Sir, we had also recently given an adjournment motion regarding the National Adivsory Council. The UPA Chair-Person, Sonia Gandhi has come out with a model bill regarding prevention of communal and targeted violence. I would like to say that it is a very good bill and I request the Government to introduce the same. Ours will become the first State in the country to introduce such a bill. This bill is about communal violence and it has also the provision which the MIM is demanding. I would like to come on record and say that if this bill is introduced, a person living in Hyderabad cannot be called a settler. If anybody living in Hyderabad is called a settler, it will be an offence and the guilty could be punished.

Dr.Y.S.Rajasekhara Reddy had announced a package for the Old City of Hyderabad to a tune of Rs.2,000 crores, but only half of the package has been implemented. I hope that the entire package is completed at the earliest.

Regarding the MMTS Project, I would like to say that we need a sanction of Rs. 1670 crores. With regard to Krishna waters, we have been continuously demanding for provision of the third phase of Krishna waters for the city of Hyderabad but that is also not forthcoming. With regard to GHMC, I would like to state that its budget is very much less and the taxes such as Motor Vehicle Tax etc. are not being collected promptly.

Lastly, I would like to state that our party is committed to the welfare of minorities and other weaker sections of the society. We should try to take up the cause of their welfare and development. Whatever party is in power the interest and well-being of the minorities are much dearer to us than any political alliances. Nobody can take us for granted. We are always at our liberty to change our strategy to suit the larger interests of the minorities. As they say there are no permanent friends or foes in politics. At the same time, we are not unfair. If you take care of minorities we will be your friend and if you fail to protect the interests of the minorities we will not hesitate to pursue other alternatives.

Sir, before I conclude I would like to reiterate that our party strongly opposes the No Trust Motion against Kiran Kumar Reddy Government. The people have elected all of us as MLAs for a five year tenure, and therefore, let the people be judges and arbitrators when they get an opportunity to exercise their franchise of their choice and elect the government of their choice.

One request I want to make is, if you go for the next Speakers' Conference, you should make an appeal to the Government of India that any legislator elected for five years, resigns other than on health grounds, then the expenses of the by-election should be borne by that legislator because it is becoming a joke. Just tender your resignation and keep on waiting! The people have elected and sent them here to serve them. Only on health grounds, a member should be allowed to resign; lest any by-election expenses should be borne by that person.

I thank the Hon'ble Speaker for giving me this opportunity to speak on this issue and I also thank very much the people who have prayed for me. Thank you very much.

MR. SPEAKER: This House had unanimously resolved and thanked all those prayed for you. We condemned the attack on you two days ago. We are happy that you are back very soon.

శ్రీ గుండా మల్లేష్ః అధ్యక్షా, గత బడ్జెట్ సమావేశాల తరువాత, తమరు స్పీకర్‌గా ఎన్నికైన తరువాత మొదటి శాసన సభ సమావేశం, 5 రోజుల స్వల్ప సమావేశం ఇక్కడ జరుగుతున్నది. వాస్తవంగా ఈ మధ్య కాలంలో ప్రభుత్వం లేదనేటు వంటి వాతావరణం ఏర్పడ్డది. ఆక్సిజన్ నుంచి లేచి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడే నిలబడుతున్నది. ఐసియు నుంచి లేచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వ్యక్తి లాగా ఈ ప్రభుత్వం కనబడుతున్నది. వాస్తవానికి రాజకీయ సంక్షోభంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది. ఈ రాజకీయ సంక్షోభానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. దీర్ఘకాలంగా భారత దేశ చరిత్రలో ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కోసం జరిగినంత ఉద్యమం ఎక్కడా ఏ రాష్ట్రంలో జరగలేదు. వేర్పాటు వాద ఉద్యమాలు ఇతర రాష్ట్రాల్లో కూడా జరిగాయి. కానీ తెలంగాణా తరహా ఉద్యమం ఎక్కడా జరగలేదు. ప్రతీ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేంద్ర మంత్రులు తెలంగాణా ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే ఇచ్చి తీరుతాం, దగ్గరకు వచ్చింది ఇవ్వబోతున్నాం, ప్రధాన మంత్రి గారి గిఫ్ట్ డే అని చెప్పారు. మేడమ్ గారి బర్త్‌డే అని చెప్పారు. బక్రీద్ పండగ తెల్లారే చర్చ జరుపుతామన్నారు. దీపావళి తెల్లారే అని

చెప్పారు. కానీ వాస్తవానికి దాన్ని పరిష్కారం చేసే చిత్తశుద్ధి పాలక ప్రభుత్వానికి లేదు. ముఖ్యంగా ఇక్కడి పరిస్థితిని చక్కబరచ వలసిన బాధ్యత జాతీయ పార్టీయైనటు వంటి కాంగ్రెస్ పార్టీది.

ఒక సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్నటు వంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈ కాంగ్రెస్ పార్టీకి వయస్సు పెరిగిన కొద్దీ బుద్ధి తగ్గుతున్నది. ఈ బుద్ధిలేని ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవలసిన అవసరం ఉంది. నేను చెప్పేవి మాటలు కావు. నేను చరిత్ర లోపలకి పోతే అనేక విషయాలు బయట పెట్టగలను. అది ఇప్పుడు అవసరం లేదు. ఎవరికీ వినే ఓపిక లే దు. నేను మనవి చేసేదేమంటే ఈ తెలంగాణా విషయం మీరు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. రాష్ట్రపతి ద్వారా చెప్పారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో చెప్పారు. సాక్షాత్తూ హోం మంత్రి గారే డిసెంబరు 29, 2009 సంవత్సరంలో తెలంగాణా ఇచ్చినట్లే అని చెప్పిన విషయం మనందరికీ తెలుసు. కానీ ఇప్పుడు చిదంబరం గారు అనే మాటేమిటి, ఇంకా నాలుగు రాజకీయ పార్టీలు రాసివ్వాలి అని చెప్పారు. ఆ నాలుగు రాజకీయ పార్టీల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ, తెలుగు దేశం పార్టీ, పిఆర్‌పి, ఎంఐఎమ్ పార్టీలు ఉన్నాయి. ఈ నాలుగు పార్టీలు ఇంకా రాసివ్వలేదు కాబట్టి నేను ఏమీ చెప్పలేను అని చిదంబరం గారు అంటున్నారు.

సా.5.40

చిదంబరం గారికి నేను మనవి చేస్తున్నాను. డిసెంబరు, 29 వ తేదీ 2009 నాడు తెలంగాణా ఇస్తామన్న నాడు స్పృహ లేదా అంటున్నాను. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణా అంశాన్ని పెట్టలేదా అంటున్నాను. ఒక చిన్న సమస్యను పరిష్కారం చేసే శక్తి లేనందువల్ల, ఇవాళ వాళ్లు సరైనటువంటి ప్రాధాన్యత ఇవ్వనందువల్ల ఈ సమస్య పెద్ద సమస్యగా మారిపోయింది. దీనికి అధికారంలో వున్న పార్టీదే బాధ్యత. వారు ఏదైతే అది అనేటటువంటి పద్ధతుల్లో ప్రధాన ప్రతిపక్షం వారు 'ఇచ్చే వారు వారు. వారిస్తే మాకేమీ అభ్యంతరం లేదని ప్రతిపక్ష పార్టీ చెబుతున్నది. వారు ఏం నిర్ణయం తీసుకున్నా మరుక్షణమే మేం దానికి అనుకూలమని చంద్రబాబు చెప్పిన విషయాన్ని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. మీరెందుకు ఈ సమస్యను నానుస్తున్నారని అడుగుతున్నాను. ఆఖరుకు ప్రధాన మంత్రి గారు కూడా ఇంత చౌకబారుగా తెలంగాణను అవహేళన చేయాలా? ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు ఏమంటున్నారు? ఇవాళ ఈ సమస్యను పరిష్కారం చేస్తే పెనం మీద వున్న సమస్య పొయ్యిలో పడుతుందంట. పెనం మీద వున్న సమస్య పొయ్యిలో పడటం అనే మాదిరిగా దీన్ని పోల్చడమనేది సరైంది కాదు... కాదు.. కాదు. ఈ సమస్యను పరిష్కారం చేయకుంటే ఈ రాజకీయ సంక్షోభం, గందరగోళం, రావణ కాష్టంలా రగులుతూనే వుంటుంది. అందులో భాగంగానే మనం సకల జనుల సమ్మెను చూశాం.

600 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారి బలిదానాలు వృధాగా పోవు. ఆత్మ బలిదానాలు చేసుకుంటే మనమందరం కూడా – మీరు ఆత్మ బలిదానాలు చేసుకోవద్దు, మేము తెలంగాణా కోసం నిలబడతామన్నారు. మాకంటే ఎక్కువ కాంగ్రెస్ పార్టీ వాళ్లే చెప్పారు. కానీ ఆ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయడం లేదు. నన్ను అసెంబ్లీలో మాట్లాడనీయకపోవడం వల్ల పాపం నేను స్పీకర్ గారిది తప్పన్నాను, కిరణ్ కుమార్ రెడ్డి గారిది తప్పన్నాను. కానీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సమస్యను తేల్చాల్సిన అవసరమున్నది. ఇప్పటికైనా ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమంటే మేము అధికారంలోకి వచ్చి

రాగానే అటుపక్క (అధికార పక్షంలో) కూర్చుండేది లేదు. కానీ, సమస్య పరిష్కారం కావాలనే అభిలాష మాత్రమే మాకున్నది. కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చి, ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా శాసన సభలో తీర్మానం పెట్టి, ఈ శాసన సభ తీర్మానంగా పార్లమెంటుకు తీసుకుపోవాల్సిన అవసరమున్నది.

అధ్యక్షా, తమరికి తెలుసు. మాయావతి మొన్నమొన్ననే అధికారంలోకి వచ్చింది. ఆమె ఉత్తర్‌ప్రదేశ్‌ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలని రాజకీయంగా అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఆమెను చూసైనా ఈ పాలకులు నేర్చుకోవాల్సిన అవసరముందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేయడం జరుగుతోంది. ఇవాళ నాలుగున్నర కోట్ల తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని శాసన సభకు గాని, ఈ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి గాని, రాష్ట్ర ప్రభుత్వం పంపి వుండకూడదా అని అడుగుతున్నాను. ఇవాళ తెలంగాణా ఎమ్మెలందరూ రాజీనామాలు చేశారు. మీకు తెలియంది కాదు, మీరే స్వయంగా దీన్ని పరిశీలిస్తున్నారు. ఎందుకు రాజీనామాలు చేశారు? అధికార పార్టీతో సహా అన్ని పార్టీల వాళ్లు రాజీనామా చేశారు.

శ్రీ దానం నాగేందర్: (మైకు లేకుండా) మీరు కూడా రాజీనామా చేశారు.

శ్రీ గుండా మల్లేష్: నేను కూడా రాజీనామా చేశాను. బహుశా దానం నాగేందర్ చేయలేదు అనుకుంటాను. మొండి వాడు కనుక చేయలేదు.

(సభలో నవ్వులు)

మాకందరికీ కూడా ఈ సమస్యపైన ఏకాభిప్రాయమున్నది. కానీ, ఎవరి రాజకీయాలు వాళ్లకుంటాయి. అలాంటి సందర్భంలో ఈ సమస్య జటిలమౌతున్నది. ఈ సమస్యను సున్నితంగా పరిష్కారం చేయాలి. ఇది చేయకుండా అనేకమైన వదంతులను, క్లిష్ట పరిస్థితులను సృష్టించడం మంచిది కాదు. ఇవాళ ఒక్క రాష్ట్రమిస్తే పది రాష్ట్రాలు అడుగుతున్నారనే వాదన చేస్తున్నారు. నేను చిదంబరం గారి దగ్గరకి వెళ్లిన కమిటీలో ఒక సభ్యుడిగా వెళ్లాను. అలాగే జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ దగ్గరకు వెళ్లిన కమిటీలో కూడా నేను వున్నాను.

ఇవాళ నేను చెబుతున్నాను. ఇవాళ ఇతర రాష్ట్రాలు కోరడం వేరు, తెలంగాణా కోరడం వేరు. ఇది వరకు తెలంగాణా నైజాం స్టేట్‌లో వుండేది. ఆ నైజాం స్టేట్ భారత దేశంలో విలీనం కానంటే, ఆ నైజాంకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటం చేసి, తెలంగాణాను విముక్తి చేసి భారతదేశంలో కలవడానికి నాలుగువేల ఐదు వందల మంది కమ్యూనిస్టులు ఆనాడు ప్రాణ త్యాగం చేసినారు. అలాంటి చరిత్ర గలిగిన ఈ తెలంగాణా, ఇవాళ ప్రత్యేక తెలంగాణాగా ఏర్పాటు చేయాలన్న సమస్యపైన ప్రజలందరూ కోరుతున్నారు. ప్రజా మనోభిప్రాయాలను గౌరవించవలసిన బాధ్యత ఇక్కడుండే అందరి మీదా వుంది. ఇదెవర్నో వ్యతిరేకిస్తూ చెప్పే మాట కాదు, ఇవాళ ఈ సమస్యపైన ప్రభుత్వం ఇంకా తాత్సారం చేయడం మంచిది కాదని నేను ఈ సందర్భంగా మనవి చేయడం జరుగుతోంది. ఇవాళ మంత్రులు పనిచేయలేని పరిస్థితి వుంది, ముఖ్యమంత్రి పేషీ స్థంభించిపోయింది, సెక్రటేరియట్‌లో పని జరగలేదు. జిల్లా కలెక్టర్ల ఆఫీసులు మూతపడ్డాయి. ఒక జిల్లా కలెక్టర్‌కైతే కారు నడిపే డ్రైవర్ కూడా లేదు. ఆఖరుకు ఆ డ్రైవరుకు కలెక్టరే టెలిఫోన్ చేసి, అరె బాబూ.. నాకొక ప్రైవేటు డ్రైవర్ని పంపు అని చెబితే ఒక ప్రైవేటు డ్రైవరు ద్వారా కనీసం ఆ కారు కలెక్టరుకు తిరిగే పరిస్థితి వచ్చింది.

శ్రీ దానం నాగేందర్: ఔట్‌సోర్సింగ్‌లో పెట్టుకున్నారు సార్.

శ్రీ గుండా మల్లేష్: నీకు వెంటనే కార్మిక శాఖా మంత్రి పేరు తీసేసి, ఔట్ సోర్సింగ్ మంత్రి అని పెడితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. కార్మిక శాఖ అబాలిష్ చేసి, దానం నాగేందర్ గారిని ఔట్‌సోర్సింగ్ మంత్రి అని పేరు పెడితే బాగుంటుంది అధ్యక్షా.

(సభలో నవ్వులు)

ఇలాంటి పరిస్థితి వున్నది. జాతీయ పార్టీగా వున్నటువంటి కాంగ్రెస్ పార్టీ విధానమే తప్పనే విషయాన్ని నేను ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తున్నాను. ఆజాద్ గారు తెలంగాణా ఇప్పుడు సాధ్యమేనా అంటాడు. బక్రీద్ పండుగ వస్తోంది, దాని తరువాత మాట్లాడదాం అంటాడు. దీపావళి పండుగ తరువాత వస్తుంది అంటాడు. ప్రణబ్ ముఖర్జీ గారు అది అసాధ్యమైన ముచ్చట అంటాడు. ఆఖరుకు ప్రైమినిస్టర్ గారు పెనం మీంచి పొయ్యిలోకి అంటాడు. ఈ సమస్య లేదని చెప్పేద్దామనే మాటల దాకా పోతారు. ఈ విధంగా ఈ రాష్ట్ర మంత్రులు ఎవరి ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నారని అంటాను. ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వాన్ని స్ట్రెంగ్తెన్ చేసే పద్ధతి అదా అని అంటున్నాను. ముఖం చెల్లని పరిస్థితి ఇక్కడి మంత్రులకు వచ్చింది. ముఖ్యమంత్రితో సహా ఈ కాంగ్రెస్ పార్టీలోని నా మిత్రులకు, ఎమ్మెల్యేలకు ముఖమెత్తుకోలేని పరిస్థితి వచ్చింది. నాతోనే చెప్పారు. ఎందుకు బాధపడతారు? (తెలంగాణా ప్రాంత అధికార పక్ష సభ్యులను ఉద్దేశించి) వాళ్లు బలపరచాలంటే, స్ట్రెంగ్తెన్ చేయాలంటే – మీ సమస్యలు ఏమున్నాయో రండి, మేం పరిష్కారం చేసి తీరుతామని మాట్లాడవలసినటువంటి వాళ్లు ఇక్కడి బాధాకరమైన పరిస్థితిని చూస్తూ వున్నారు. ఇక్కడ రాష్ట్రంలో వుండేటటువంటి కొంతమంది స్వార్థపరులు, దగాకోర్లు, ఈ రాష్ట్రాన్ని ముంచినవాళ్లు, ఇక్కడ దోచుకున్న పారిశ్రామిక వేత్తలు ఈ తెలంగాణాకు వ్యతిరేకంగా కుట్రలు, కుతంత్రాలు సాగించడమన్నది జరుగుతున్నది. అధ్యక్షా, ఈ సమస్య పరిష్కారం కాకుండా, మన సమస్య పరిష్కారం అయ్యింది, సకల జనుల సమ్మె అయిపోయింది, ఇక తెలంగాణా ఊరకుంటది అని అనుకోవడం భ్రమ మాత్రమే. అది ఏదో రూపంలో వస్తుంది. అందువల్ల మీరు ఆలోచించండి. ఇవాళ అవిశ్వాస తీర్మానం మొదలు కాదు, ఆఖరు కాదు. అనేకమైనటువంటి సందర్భాల్లో అవిశ్వాస తీర్మానాలను మనం చూశాం. గుప్పెట్లో పెట్టుకున్నది ఇంక రెండు, మూడు గంటల్లో గుప్పెట తెరిస్తే తెలిసిపోతుంది. అది ముఖ్యం కాదు. అసలు వాస్తవం ఏం జరుగుతుందన్నది ముఖ్యం. ఈ రాజకీయ సంక్షోభం నుండి బయటపడాల్సిన అవసరముంది. అందుకు తెలంగాణ సమస్యే పరిష్కార మార్గం. ఇకపోతే అధ్యక్షా...

MR.SPEAKER: I am getting concerned about your emotions. Why do not you have some water?

శ్రీ గుండా మల్లేష్ : రూపాయికి కిలో బియ్యం అని చెప్పారు. ప్రభుత్వం రూపాయికి కిలో బియ్యమిస్తామని చెప్పారు. మాకేమీ అభ్యంతరం లేదు, దాన్ని స్వాగతిస్తున్నాం. నాలుగు కిలోల బియ్యంలో భార్యాభర్తలు బ్రతకగలుగుతారా సార్? మీరు చెప్పండి. ముఖ్యమంత్రులు గాని, మంత్రులు గాని, నేను గాని, నా సహచర ఎమ్మెల్యేలు గాని నాలుగు కిలోల బియ్యం తీసుకువెళ్లి ఇంట్లో రూములోకి పోయి తాళం వేసుకుంటాం. అవి తిని నెల రోజులు బ్రతకగలుగుతామా? ఈ రూపాయికి కిలో బియ్యం పథకంలో ఇచ్చే నాలుగు కిలోల బియ్యంతో మీరు మూడు పూటలూ సుఖ సంతోషాలతో వుండాలని రచ్చబండలో సందేశాలిచ్చాము. సరిపోతుందా? ఇవాళ ఉప్పు, పప్పు, చింతపండు ధర పెరిగింది. మంత్రి గారే స్వయంగా ఒక

నోట్ ఇచ్చారు. అంతకు పది, ఇరవై శాతం బయట బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుంది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేటటువంటి యంత్రాంగం మన దగ్గర వున్నదా? వాస్తవాన్ని పరిశీలించవలసిన అవసరం లేదా? దీన్ని నిరోధించవలసిన అవసరమున్నది.

సా.5.50

ఇకపోతే, ముఖ్యమంత్రి గారు ఇదోక ఛాన్స్‌గా తీసుకొని, 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఏకపక్షంగా ప్రకటన చేశారు. మీకు తెలుసో లేదో.. మంత్రులకైనా తెలుసో లేదు నాకైతే తెలియదు. ఈ రోజు మన దగ్గర కాంట్రాక్టీకరణ పేరుతో, అవుట్ సోర్సింగు పేరుతో, ఆర్‌టీసీలో, ప్రభుత్వ ఉద్యోగాలలో, పార్ట్ టైం టీచర్లలో, కార్పొరేషన్ సంస్థలలో, అంగన్ వాడీ టీచర్లలో, 104, 108 ద్వారా సేవలను అందించే వారు, అసంఘటిత కార్మికులు. వీరందరూ.. మమ్ములను రెగ్యులరైజ్ చేయండని ఎన్నో సంవత్సరాల నుండి పోరాడుతున్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన తరువాత, పర్మినెంట్ ఉద్యోగాలను వారికి ఇచ్చిన తరువాత, మీరు 15 లక్షలు కాదు 30 లక్షల ఉద్యోగాలను ఇచ్చినా.. మాకేమి అభ్యంతరం లేదు. నేనే ముందుగా వచ్చి మీ ముఖ్యమంత్రిగారికి దండ వేసి సన్మానిస్తాను.

ఈ రోజు మీరు ఇస్తాననే ఉద్యోగాలకు భద్రత ఉన్నదా? కనీస వేతనాలు అమలు జరుగుతాయా? కాస్ట్ ఆఫ్ లివింగ్‌ను బట్టి కనీసం నెలకు రూ.10 వేల జీతాన్ని మీరు ఇవ్వగలరా? దానికి ప్రతిపత్తి ఏమైనా ఉన్నదా? ఏదో.. కాగితం ఇచ్చి, ఉద్యోగం ఇచ్చామంటే సరిపోతుందా? అని అడుగుతున్నాను. ఇటీవలి కాలంలో ప్రభుత్వం కౌలుదార్లకు రక్షణ కల్పిస్తామని.. రైతులు ముందుకు వెళ్లిన వెంటనే బ్యాంకులు అప్పులు ఇస్తాయని చెప్పింది. కాగితాలు ఇచ్చినారు. ఏ ఒక్క బ్యాంకు కూడా.. చాలా మందికి.. బ్యాంకులు అప్పులు ఇవ్వని పక్షంలో, ఆ బ్యాంకుల ముందు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అపహాస్యంపాలయ్యే పనులు, తాత్కాలిక ప్రయోజనాల కోసం చేసే పనులు మంచివి కావని నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

కిరణ్ కుమార్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చి సుమారుగా ఒక సంవత్సరం అవుతోంది. ఆయన. మేము విమర్శించే స్థాయి కలిగిన వాడు కానేకాదు. ఆయనది చిన్న వయస్సు, అనుభం ఉండొచ్చు, ఇంకా విమర్శలను ఎదుర్కొనే పరిస్థితి కాదు. కానీ, ఈ రోజు ఆయన ప్రభుత్వం, ఆయన నిర్వహించే పాలక వ్యవస్థ, ఆయనకు ఉండే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, చాలా దుర్మార్గమైన వైఖరి. ప్రజా వ్యతిరేకమైన వైఖరి ఉన్నది కాబట్టి, ఈరోజు ఈ నో–కాన్ఫిడెన్సును సమర్థించవలసిన పరిస్థితి ఉన్నది.

ఈ రోజు అధికంగా ధరలు పెరిగాయి, అవినీతి పెరిగింది. మనం చాలాసార్లు అవినీతి పైన మాట్లాడుతున్నాం. భూకుంభకోణాలు, ఎమ్మార్ ప్రాపర్టీల కుంభకోణాలు, అదేవిధంగా అవినీతి కుంభకోణాలు, ఇటువంటివి అనేకం జరిగాయి. ఎమ్మార్ ప్రాపర్టీస్ మీద హౌస్ కమిటీ వేస్తామన్నాం. భూకుంభకోణాల మీద హౌస్ కమిటీ వేస్తామన్నాం. ఈ రోజు వరకు వేయలేదు. ఈ రోజు వరకు మనం చేయలేదు గానీ, మన రాష్ట్రంలో సీబీఐ విచారణలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో కీలక పాత్ర పోషించే అధికారులు జైళ్లకు పోతున్నారు– బయటకు వస్తున్నారు. కొంత మంది మంత్రుల లిస్ట్ కూడా ఉన్నట్లు నాకు తెలుసు. ఏ మంత్రికి ఎప్పుడు ఉరి తగులుతుందో నాకు తెలియదు. తప్పకుండా కొంత మందికి ఉరి తగులుతుందని నేను అనుకుంటున్నాను. అయితే, మనకు రహస్యంగా ఉంచి, ఇలాంటి సమస్యల మీద మనకు.. ఒక బాధ్యత కలిగిన

వ్యవస్థకు తెలిసి ఉండవలసిన అవసరం ఉన్నది. ముందే మనం అనుకున్న సమయంలో హౌస్ కమిటీలను ఏర్పాటు చేసుంటే, మనమే బయట పెట్టే వాళ్లం, ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు.

ఈ రోజు రైతుల ఆత్మ హత్యలు – కరువు పరిస్థితులు, విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయంబర్స్‌మెంటు సమస్య గురించి ఈ రోజు నేను మాట్లాడటం లేదు. చాలా సందర్భాలలో మాట్లాడాను. మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పింది, కానీ నేటికీ ఇచ్చిన దాఖలాలు లేవు. ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. అలాగే, టూరిజమ్ డిపార్ట్‌మెంటులో పని చేసే ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయమని అనేక రోజుల నుండి తిరుగుతున్నారు. వారి సమస్యను కూడా పరిష్కరించడం లేదు.

1980 లో కేంద్ర ప్రభుత్వం దళితుల, గిరిజనుల ప్రయోజనాల కోసం, ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ ఫండ్ అనే దానిని విడుదల చేసింది. ఆ ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ ఫండ్‌ను వారి ప్రయోజనాలకే ఖర్చు పెట్టాలనే నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫండ్స్‌ను ఫ్లైఓవర్ బ్రిడ్జీలకు, ఐటీ పార్కులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు, ఇతర డిపార్ట్‌మెంట్లకు తరలించే పద్ధతి చాలా దుర్మార్గమైన పద్ధతి. నోడల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తే, నోడల్ వ్యవస్థకు సంబంధించిన జీవోలను జారీ చేశారు. కానీ ఆ జీవోలకు జీవం లేదు. ఇంత వరకు ఆ జీవోలు అమలు చేసిన పరిస్థితి లేదు.

అలాగే, జైళ్లలో శిక్ష పడిన ఖైదీలు మ్రగ్గుతున్నారు. ఈ సమస్య గురించి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, హోమ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను మనవి చేసేదేమంటే, రేపు జనవరి 26వ తారీకు నాడైనా వాళ్లను విడుదల చేయాల్సిన అవసరమున్నది. దాని ప్రాధాన్యతను గుర్తించమని కోరుతున్నాను.

ఇక, రచ్చబండ కార్యక్రమంలో జరిగిన విషయాల గురించి చెబితే మీరు ఆశ్చర్యపోతారు. ముఖ్యమంత్రి గారు రచ్చబండ కార్యక్రమం సందర్భంగా నా పాత నియోజక వర్గానికి వచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన ఇన్విటేషన్‌లో కూడా నా పేరును ప్రింట్ చేశారు. ఆ కార్యక్రమానికి రమ్మని ముఖ్యమంత్రి గారి పేషి నుంచి మూడు సార్లు ఫోన్ వచ్చింది. సరే.. ముఖ్యమంత్రి గారు చాలా రోజుల తరువాత వస్తున్నారు.. ఏదో స్థానిక సమస్యల గురించి చెబుదాం.. మేము వ్యతిరేకించాలని మా ఉద్దేశం కాదు. ముఖ్యమంత్రి గారి ప్రోగ్రాంకు హాజరవుదామని వెళుతూ ఉంటే.. ఇరవై కిలో మీటర్ల దూరంలో నన్ను అరెస్ట్ చేసి.. సాయంత్రం 5 గంటల వరకు.. నన్ను పోలీసు స్టేషన్‌లో ఉంచారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా ? ఆహ్వానించి అవమానించే పద్ధతి న్యాయమైనదా అని అడుగుతున్నాను. దీనికి జవాబు చెప్పవలసిన అవసరం ఉన్నది. శాసన సభ్యుల హక్కులను రక్షించవలసిన బాధ్యత శాసనసభా స్పీకర్‌గా మీ మీద ఉన్నది. ప్రివిలేజ్ మోషన్ క్రింద కూడా దీనిని పెట్టాలనే ఆలోచన నాకు ఉన్నది. తమరితో మాట్లాడిన తరువాత దానిని ఆలోచన చేస్తాను.

అధ్యక్షా, నేను మీతో మనవి చేసేదేమంటే, ఎన్నిక కాని వారిని.. ఒక పార్టీకి సంబంధించిన వారిని.. అది వాళ్ల పార్టీకి సంబంధించిన కార్యక్రమమా.. ప్రజలకు సంబంధించిన కార్యక్ర మమా.. అందరూ ఇన్వాల్వ్ కావాల్సిన అవసరం లేదా? ఒక ముఖ్యమంత్రి సభలోనే ఆ విధంగా జరిగితే.. ఇక ఎక్కడ న్యాయం జరుగుతుందో.. ఆలోచించవలసిన అవసరం ఉంది. తెలిసో, తెలియకనో క్రొత్త ఉత్సాహంతోనో జరిగింది గానీ,

ఇది మ్యాన్‌డేటరీగా ప్రభుత్వానికి మీరు వార్నింగ్ ఇవ్వాలి. శాసన సభ్యుల హక్కులను కాపాడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, ప్రైవేటైజేషన్ మీద ఈ ప్రభుత్వానికి ఎక్కువ మోజు ఉన్నది. అంతా ప్రైవేటే.. ప్రభుత్వ రంగం లేదు. ఈ ప్రభుత్వాన్ని చూస్తే.. కొద్ది రోజుల్లో ఈ అసెంబ్లీని కూడా ప్రైవేటైజేషన్ చేస్తారేమోననే భయమున్నది.

MR.SPEAKER: That is not proper.

శ్రీ జి.మల్లేష్ : ముఖ్యమంత్రి గారు కోర్టులను కూడా ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పజెబుతారేమో అనే భయము కలుగుతున్నది. ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పాలి, అవుట్ సోర్సింగులో, కాంట్రాక్టీకరణలో పని చేసే ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. ముఖ్యంగా సింగరేణి కాలరీస్, మన రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన పరిశ్రమ. ఈ సింగరేణి పరిశ్రమలో లక్షా ఇరవై అయిదు వేల మంది కార్మికులు పని చేసే వారు. కానీ, ఆ సంఖ్య ఇప్పుడు అరవై అయిదు వేల మందికి పడిపోయింది. ఎందుకు పడిపోయిందంటే, అండర్‌గ్రౌండ్ మైన్స్ తక్కువై ఓపెన్ కాస్ట్‌ల మోజులో ఈ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పయనించడం వలన పడిపోయింది. అది ప్రైవేటు సంస్థ కాదు. ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల కంట్రోల్లో ఉండే పరిశ్రమ. ఆ పరిశ్రమలో కార్మికులు తగ్గడమంటే, సింగరేణిని హీనపరచడమే తప్ప, మరొకటి కాదు. అందువల్ల సింగరేణి పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది. అందువల్ల సింగరేణి పరిశ్రమలో అండర్‌గ్రౌండ్ మైన్స్‌ను అధికం చేసి, కార్మికుల సంఖ్యను పెంచి, ఆ పరిశ్రమను రక్షించ వలసిన అవసరమున్నది.

అలాగే, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా పాదయాత్ర చేసిన సందర్భంలో ఉటంకించిన ప్రాజెక్టు అది. దానికి 11 ప్రాంతాలలో శంఖుస్థాపనలు, పూజలు జరిగాయి. దాని పని మాత్రం చాలా మందకొడిగా నడిచీ నడవనట్లు జరుగుతున్నది. కేంద్ర జాతీయ ప్రాజెక్టుగా దానిని ప్రభుత్వం గుర్తించకపోతే.. మరో నాలుగు తరాల వాళ్లు అధికారంలోకి వచ్చినా ఆ ప్రాజెక్టు పూర్తి కావడం కల్ల. అందువల్ల నేను తమరికి మనవి చేసేదేమంటే, ఈ ప్రగల్భాలు ఈ కతలన్నీ విడిచిపెట్టి.. ఈ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు గురించి ఏదైతే మీరు చెప్పారో, దానిని ఖచ్చితంగా అయ్యేటట్లు చూడవలసిన అవసరం ఉన్నది. ఇంకా ఎండా కాలం రాలేదు. త్రాగునీటి కోసం ప్రజలలో తీవ్రమైన అలజడి ప్రారంభమైయ్యింది. ఇలాంటి సమస్యలను పరిష్కరించ వలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉన్నది. కానీ, ప్రభుత్వం అందరు నార్మల్‌సీ వాతావరణాన్ని తీసుకొచ్చి, రెస్టోర్ చేసి, మన వ్యవస్థను సక్రమంగా కాపాడవలసిన బాధ్యత ఉన్నది. ఇది చేస్తారనే నమ్మకం పోయినందు వలన మేము అవిశ్వాసానికి మద్ధతిస్తున్నాం. తెలంగాణ సమస్యలు పరిష్కారమయ్యేదాక – మేము చంద్రబాబు నాయుడు గారు పెట్టిన అవిశ్వాసానికి అనుకూలమే.. టీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజేందర్ గారు పెట్టిన తీర్మానానికి అనుకూలమే, ఈరోజు తెలంగాణ కావాల్సిందే ప్రజా సమస్యలు పరిష్కంచాల్సిందే, ఇది సీపీఐ పార్టీ అభిప్రాయంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

సా.6.00

శ్రీ ఎ. రేవంత్ రెడ్డిః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసం, ప్రతిపక్ష విశ్వాసం కోల్పోయిన సందర్భంగా ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి ప్రభుత్వ

వైఫల్యాలను ఎండగట్టి ప్రజలకు చేసిన అన్యాయాన్ని వాళ్లకు తెలిసే విధంగా మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు. ప్రభుత్వాలు చేసే తప్పులు ప్రజలకు ముప్పుగా ఎలా పరిణమిస్తాయో తెలుసుకోగల్గితే పాలకులు చేసే తప్పులను ప్రజలు ఎవరికి వారు పట్టించుకోకుండా తిరగడం వల్ల వచ్చే దుష్ఫలితాలను గమనించ గల్గితే అవినీతి అక్రమ పోకడలలోని కర్కశత్వాన్ని, ప్రజాస్వామిక విలువలలోని గొప్పతనాన్ని అవగాహన చేసుకోగల్గితే ఈ సభ మరియు సభ్యులు విజయం సాధించినట్లే. కానీ, ఈ ప్రభుత్వం కొందరి చేతుల్లో అధికారంగా మారి అవినీతి అక్రమాలు పెరగడం వల్ల ప్రభుత్వానికి మరియు ప్రజల మధ్య ఉన్న ఒప్పందం ఉల్లంఘించినట్లే. ప్రతి మనిషికి జీవించే హక్కు, ఆనందాన్ని, సంతోషాన్ని మన రాజ్యాంగం ప్రసాదించింది. వీటిని హరించే హక్కు ప్రభుత్వానికి లేదు. ఈ విషయంలో ప్రభుత్వం సంపూర్ణంగా వైఫల్యం చెందింది. ఒక్క క్షణం కూడా ప్రభుత్వంలో కొనసాగే అర్హత ఈ ప్రభుత్వం కోల్పోయింది. మంచి తనాన్ని కష్టమైనా కాపాడుకో. దుర్గుణం కలవాడిని ఎంతటి వాడైనా వదులుకో అన్నారు కాబట్టే ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రజలు, ప్రతిపక్షం విశ్వాసం కోల్పోవడమే కాకుండా ముఖ్యమంత్రి గారి సహచర మంత్రులు అదే విధంగా శాసన సభ్యులు కూడా ముఖ్యమంత్రి గారి మీద, మంత్రి వర్గం మీద విశ్వాసం కోల్పోయారు కాబట్టే ఈ రోజు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాం. వివిధ సందర్భాలలో ఈ ముఖ్యమంత్రి గారి మీద, వారి మంత్రి వర్గం మీద ఏ రకంగా విశ్వాసం కోల్పోయారో ఆ మంత్రి వర్గంలో ఉన్న సీనియర్ మంత్రులు ఏవైతే అభిప్రాయాలు వెలిబుచ్చారో అవి కొన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

(1) '108 వాహనాల నిర్వీర్యంపై చర్చ, పి.సి.సి చీఫ్ నిప్పులు'. ప్రభుత్వానికి పార్టీకి చెడ్డ పేరు వస్తుంది.
' నడవని వాహనాలపై రాజీవ్ బొమ్మ' అప్రదిష్ట వద్దు. తక్షణమే తీసేయండి. కావాలనుకుంటే మీ ఫోటోను పెట్టుకోండి.

(2) రాజీవ్ యువ కిరణాలలో లాలూచీ ఏమిటో? అసలు ఎవరితో ఒప్పందం జరిగింది. ఈ స్కీములపై మంత్రులకు చెప్పరెందుకు?

(3) వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు వందల కోట్ల రూపాయలు ఆసుపత్రులకు కేటాయించారు, ఖర్చు
పెట్టాం. కానీ అందులో డాక్టర్లు లేరు, మందులు లేవు. ఈ పరిస్థితులలో వైద్య ఆరోగ్య శాఖను
నాకిచ్చారు. ప్రజలు దీనిని గమనించాలి. అందుకు సిగ్గుతో తల దించుకుంటున్నాను. ఇది వైద్య
ఆరోగ్య శాఖ మంత్రి గారు ఈ ముఖ్యమంత్రి గారి పైన ప్రకటించిన అవిశ్వాసం.

అదే విధంగా, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న మంత్రి గారు గవర్నర్ గారి దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేసిందేమంటే అవినీతిపై ముఖ్యమంత్రి గారు స్పందించడం లేదు. హోం, ఎక్సైజ్, రెవెన్యూ, నీటి పారుదల మరియు ఆర్ అండ్ బి శాఖలలో చాలా అవినీతి జరుగుతున్నది. ప్రజా ధనాన్ని కాపాడేందుకు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వమని ఈ ముఖ్యమంత్రి గార్కి వ్యతిరేకంగా గవర్నర్ గార్కి మంత్రి వర్గంలో ఉన్న ఒక మంత్రి వర్యుడు ఫిర్యాదు చేస్తున్నాడంటే ఈ రాష్ట్రంలో పరిపాలన ఏ రకంగా సాగుతున్నది, అవినీలో ఎంత

కూరుకుపోయిందో ఒకసారి ఆలోచన చేయమని మిమ్మల్ని అడుగుతున్నాను. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

ముఖ్యమంత్రి గారి సొంత జిల్లాకు సంబంధించిన ఒకరిద్దరు మాజీ మంత్రుల గురించి చెబుతాను. పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఒక్క నియోజక వర్గానికే ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా ఉన్నదని అన్నారు. అదే జిల్లాకు చెందిన ఒక సీనియర్ శాసన సభ్యురాలు రొటేషన్‌లో సి.ఎం పదవి, లేదంటే నియోజక వర్గానికో సి.ఎం పదవి ఇవ్వండి అని అన్నారు.

అదే విధంగా, హైదరాబాదుకు చెందిన ఒక సీనియర్ శాసన సభ్యుని కుమారుడు ఈ రోజు శాసన సభ్యుడు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు ఈ రోజు ముఖ్యమంత్రి గారి ఇంటర్వ్యూ కూడా దొరకడం లేదు. సి.ఎం అపాయింట్‌మెంట్ దొరకడం కష్టమంటూ టెలిఫోన్ ఆపరేటర్ల ద్వారా చెప్పిస్తున్నారు. తాతల కాలం నుంచి పార్టీలోనే ఉంటున్న నిజమైన మాకు ఈ రకమైన అవమానం, అన్యాయం జరుగుతుంటే ఈ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రజలకు ఏం ఒరగబెడతారని ఆ శాసన సభ్యుడు అవిశ్వాసాన్ని వెలిబుచ్చడం జరిగింది.

అదే విధంగా, శాసన సభ్యులు కొంత మంది తెలంగాణ విషయంలో ఢిల్లీలో ముఖ్యమంత్రి గారు తప్పుడు నివేదికలిస్తున్నారు. అవసరమైతే ఈ ముఖ్యమంత్రిని ఎదిరించి ఈ ప్రభుత్వాన్ని కూలుస్తామని చెప్పి ఆ మంత్రి వర్గంలో మొన్నటి వరకు మంత్రులుగా ఉండి ఈ రోజు శాసన సభ్యులుగా ఉన్న వ్యక్తులు ఈ ముఖ్యమంత్రి మీద విశ్వాసం కోల్పోయామని చెబుతున్నారంటే పరిస్థితులెంతకు దారి తీశాయనేది మీరొక్కసారి అర్థం చేసుకోండి.

అదే విధంగా, ఈనాడు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 2004 సంవత్సరంలో పునాదులు పడ్డాయి. 2004, 2009 సంవత్సరంలో ప్రజలను మభ్యపెట్టి అధికారం గద్దెకెక్కి ప్రజలను ఏ విధంగా మోసం చేశారనేది ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరమున్నది. పంచ గట్టుకొని, తలపాగ చుట్టుకుని పాదయాత్ర మొదలు పెట్టి చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేస్తే ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నాయకుడు వచ్చాడని అధికారం కట్టబెడితే ఆ తర్వాత అసలు రంగు బయట పడింది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రతి పాదయాత్ర వెనుక అవినీతి కుట్ర ఉన్నది. తాను పాదయాత్ర చేసిన ప్రతి సందర్భంలోఆయా ప్రాంతాలలో పూచిన పూవులను ఖజానాలో ఎక్కడా లేనంతగా దోచుకొని వారి బంధువులకు, రాబంధువులకు కట్టబెట్టారు. ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆయన రెక్కల కష్టమంటున్నారు. ఆయన రెక్కల కష్టమైన ఈ ప్రభుత్వం ఈ రోజు అవినీతిలో కూరుకుపోతే ఎందుకు ప్రశ్నించడం లేదని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

ప్రధానంగా ఈ రోజు మేం రైతాంగ సమస్యల మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాం. మన ముఖ్యమంత్రి గారు హెచ్.పి.ఎస్ లో చదువుకున్నారు. అదే విధంగా వ్యవసాయశాఖ అదనపు బాధ్యతలు వహిస్తున్న డెప్యూటీ సి.ఎం గారు హెచ్.పి.ఎస్ లో చదువుకున్నారు. ప్రధానమైన కీలక శాఖ వ్యవసాయ శాఖకు

పూర్తి స్థాయిలో మంత్రిని నియమించకపోతే హెచ్.పి.ఎస్ లో చదువుకున్న వారికి రైతాంగ సమస్యల గురించి తెలియడం లేదు. మీ ద్వారా ఈ ముఖ్యమంత్రిగారిని ప్రశ్నించేదేమిటంటే ఒక్కరైనా ఈ రాష్ట్రంలో జెడ్.పి.హెచ్.ఎస్ లో చదువుకున్న వారిని మంత్రులుగా నియమించడానికి అవకాశం లేదా అని అడుగుతున్నాను.

రాష్ట్రంలో ముఖ్యంగా రెండు బ్యాచ్‌లు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి. అవి (1) రన్ బ్యాచ్, (2) గన్ బ్యాచ్. రన్ బ్యాచ్ ఒక దిక్కు, గన్ బ్యాచ్ ఒక దిక్కు ఉండి వీరి మధ్య పోరాటంలో రాష్ట్ర ప్రజలకు ఏం సహాయం అందించలేని పరిస్థితులలో ఉన్నారు. రన్ బ్యాచ్ అంటే కిరణ్ బ్యాచ్, గన్ బ్యాచ్ అంటే జగన్ బ్యాచ్. వారిద్దరి మధ్య కుమ్ములాటల వల్ల రైతాంగ సమస్యల గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ఈ మధ్యలో 'చిరు' బ్యాచ్ ఒకటి.

ఇంతకు ముందు మిత్రుడు మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీ రైతుల గురించి పట్టించుకోలేదు. వారెక్కాల్సిన రైలు జీవిత కాలంలో లేటయిందన్నారు. నేను వారిని సూటిగా అడుగుతున్నాను అసలు మేం ఎక్కాల్సిన రైలు జీవిత కాలంలో లేటైందో లేదో నాకు తెలియదు గాని మీరెక్కిన రైలు ఢిల్లీ పెద్దలకు కుదువపెట్టి అమ్ముకొని ఈ రోజు ఈ సభలో ఉన్నారు. ఎక్కిన రైలును ఢిల్లీలో కుదువ పెట్టి వచ్చినా ఆ రైలుకు ఈస్ట్ వెస్ట్ గోదావరిలోని ప్రజలు బ్రహ్మాండమైన బ్రహ్మ రథం పట్టారు. నిన్న సభలో ఏం జరిగింది అధ్యక్షా? రైతాంగం, కరవు అదే విధంగా క్రాప్ హాలీడే గురించి చర్చ జరిగితే ఇటు దిక్కు కూడా మళ్లి చూడకుండా ఆ నాయకుడు తన ప్యాకేజిలు, తన ప్యాకెట్ల కోసం తన ఇంట్లో సమావేశం పెట్టి రైతాంగం సమస్యలను పట్టించుకోకుండా రైతులను అవమానించింది ఆ నాయకుడు కాదా అని నేను అడుగుతున్నాను. అలాంటి వారు తెలుగు దేశం పార్టీ రైతు పోరు బాట పెట్టి రైతాంగం సమస్యలు కనుక్కున్న చంద్రబాబు నాయుడు గార్కి నీతులు చెబుతారా? ఈ రోజు మీరు నీతులు చెబితే మేం వినే పరిస్థితులలో ఉన్నామా అని నేను అడుగుతున్నాను.

అదే విధంగా, పంచెలూడదీసి కొడతామని చెప్పిన వారే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ పంచన చేరి ఈ రాష్ట్ర ప్రజలను వంచించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

సా. 6.10

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. మాది రైతు ప్రభుత్వం, రైతుల కోసమే మా ప్రభుత్వం ఉందని చెప్పారు. గతంలో కూడా అవే మాటలను చెప్పారు. రైతు రాజ్యం అన్నాడు. రైతే రాజు అని అన్నాడు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నాడు. కానీ ఈ రోజు ఏమి జరిగింది. ఇ.డి. అమిన్ రాజ్యం వచ్చింది ఈ రాష్ట్రంలో. ఆఫ్రికా దేశంలో ఇ.డి. అమిన్ ఒక నియంత. ఆయన పాలనలో ఉన్నప్పుడు ప్రజలను కాల్చుకొని తింటే, ఈ రోజు మన రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు పెంచి నిత్యం ఈ రాష్ట్ర ప్రజలను కాల్చుకు తినేటట్టుగా మీరు ఈ రకంగా చేస్తున్నారు.

అధ్యక్షా, నేను సూటిగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 2010వ సంవత్సరంలో 486/- రూపాయలున్న ఒక యూరియా బస్తా, ఈ రోజున వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా డి.ఎ.పి. ధరను కూడా పెంచారు. ఈ రోజున నూరు శాతం మేరకు అన్నింటిపైన ధరలు పెంచిందీ ప్రభుత్వం. అదే విధంగా

కాటన్ సీడ్. 650/- రూపాయలున్న కాటన్ సీడ్ బస్తా ఈ రోజు 950/- రూపాయలకు పెంచి కోట్ల రూపాయలు అక్రమంగా లంచాలు తీసుకున్న వాళ్లు ఈ ప్రభుత్వంలో ఉన్నారు. రైతు ప్రభుత్వమంటే ఇదా అని నేను అడుగుతున్నాను. నూరు శాతం వస్తువుల ధరలు పెంచిన ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వమా అని నేను ప్రశ్నిస్తున్నాను.

అదే విధంగా ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పుకున్నది. జారుడుబండ లాగా "రచ్చబండ" అనే కార్యక్రమంలో రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. 32 లక్షల దరఖాస్తులు రేషన్ కార్డుల కొరకు వస్తే, వీళ్లు ఇచ్చింది కేవలం నాలుగు లక్షల యాభై వేల కార్డులు మాత్రమే. కానీ, 2009వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలు ముగిసిన వెంటనే 17 లక్షల రేషన్ కార్డులను తొలగించిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే. మీరు ఇచ్చిన నాలుగున్నర లక్షల రేషన్ కార్డుల్లో తొలగించిన 17 లక్షల రేషన్ కార్డుల్లో ఎంత మేరకు అవుతుందో కూడా మీరే ఒకసారి చెప్పండని నేను కోరుతున్నాను. అదే విధంగా పెన్షన్లు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన పెన్షన్లు మొత్తం పన్నెండు లక్షలు. ఈ ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు కేవలం లక్ష ముప్పై రెండు వేల పెన్షన్లు మాత్రమే. 2009వ సంవత్సరం ఎన్నికల అనంతరం ప్రభుత్వం తొలగించిన పెన్షన్లు ఆరు లక్షల పెన్షన్లు. అంటే ఆరు లక్షల పెన్షన్లు తొలగించి లక్ష ముప్పై రెండు వేల పెన్షన్లు మంజూరు చేసి, ఈ రోజున పెన్షన్లు మంజూరు చేసినట్టుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. మంజూరైన పెన్షన్లలో ఇంకో ప్రమాదం ఉన్నది. మొట్ట మొదట భర్త కెక్కడైనా పెన్షన్ వస్తే తరువాత భార్యకు అరవై సంవత్సరాలు వస్తే, ఇచ్చేందుకు ఇవాళ మీ కంప్యూటర్ ఒప్పుకోవడం లేదు. అంటే భర్తకు పెన్షన్ ఇచ్చి, భార్యకు పెన్షన్ ఇవ్వని ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే, అది ఈ ప్రభుత్వమే. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

(ట్రెజరీ బెంచీల వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు. మొదట 80 లక్షల ఇండ్లను ఇస్తామన్నారు. ముప్పై లక్షల ఇండ్లను తగ్గించారు. 25 లక్షల ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు వస్తే, వీళ్లు ఇచ్చింది కేవలం నాలుగు లక్షల యాభై వేల ఇండ్లు మాత్రమే. ఈ రకంగా "రచ్చబండ" కార్యక్రమం ప్రభుత్వానికి ఒక "జారుడుబండ", పేద ప్రజలకు ఒక "గుదిబండ" లాగ మారిందే తప్ప, ఈ రచ్చబండ కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదు కాబట్టే ఈ ప్రభుత్వం మీద మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాం.

అధ్యక్షా, ఒక రూపాయకి కిలో బియ్యం ఇచ్చే కార్యక్రమం గురించి మాట్లాడదలచాను. నిజంగా ఒక రూపాయకు కిలో బియ్యం ఇచ్చి ఉంటే బాగుండేది. ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని మెదక్ జిల్లాలో ప్రజలు గాడిదలకు తినిపిస్తున్నారు. ఆ బియ్యాన్ని మనుషులు తినే పరిస్థితి లేదు. ఒక రూపాయికి కిలో బియ్యం నికరంగా ఇస్తే బాగుండేది. కానీ ఇచ్చే కిలో బియ్యంలో అర కిలో పురుగులు, అర కిలో బియ్యం ఇస్తున్నారు. లెక్క చివరకు అక్కడకే వచ్చింది. కాబట్టి ఒక రూపాయకు ఇచ్చే కిలో బియ్యం కార్యక్రమం కూడా ప్రజలను మభ్యపెట్టడానికి, ప్రభుత్వం ప్రచారం చేసుకోవడానికే పనికి వస్తుంది తప్ప పేద ప్రజలకు ఉపయోగపడింది ఏమి లేదు. కాబట్టే ఈ ప్రభుత్వం మీద మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

అధ్యక్షా, తరువాత "రాజీవ్ యువ కిరణాలు" కార్యక్రమం. మా కిరణ్ సార్‌కు ఎవరు సలహా ఇచ్చారో గానీ, ఆ కార్యక్రమం పేరులో ఆయన పేరు వచ్చిందని ఎవరో చెప్పినట్టుంది. అందుకే ఆయన "రాజీవ్

యువ కిరణాలు" అనే పేరు బ్రహ్మాండంగా ఉందనుకొని కార్యక్రమాన్ని రూపొందించుకున్నారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొత్తం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగాలే 15 లక్షలు. అందులో తొంభై వేల ఉద్యోగాల వరకు తగ్గినాయి. తగ్గిన తరువాత చివరకు మిగిలిన 14 లక్షల 10 వేల ఉద్యోగాలుంటే, ఈ ముఖ్యమంత్రి గారు ఇంకా 15 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అంటున్నారు. కానీ, అందుకు సంబంధించిన కార్యాచరణ ఏమైనా ఉందా అని, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారనే లెక్క మీ దగ్గర ఉందా, ఆ కార్యక్రమం ద్వారా ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించిందా అని నేను అడుగుతున్నాను. గతంలో కూడా ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం "రాజీవ్ ఉద్యోగ శ్రీ" కార్యక్రమం క్రింద బడ్జెట్‌లో 207 కోట్ల రూపాయలు కేటాయిస్తే, 125 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన అధికారిని మళ్లీ ఈ ప్రభుత్వం "రాజీవ్ యువ కిరణాలు" అనే కార్యక్రమానికి తీసుకువచ్చి అధికారిగా నియమించింది. ఆ విషయంలో ఎవరితో ఏ మేమి ఒప్పందాలు చేసుకున్నారో అని పి.సి.సి. అధ్యక్షుడు అడిగిన ప్రశ్నకు మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

అధ్యక్షా, అవినీతి గురించి నేను మాట్లాడాలనుకుంటున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు "మీ కోసం" అనే కార్యక్రమం క్రింద నాలుగు కంప్యూటర్ డబ్బాలను ఏర్పాటుచేసి, చిరు ఉద్యోగుల అవినీతి గురించి చెబుతూ 2000 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని మాట్లాడుతున్నారు.

(ఆ సందర్భంలో అధికార పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ బొత్స సత్యనారాయణ మైక్ లేకుండా మాట్లాడేందుకు ప్రయత్నించారు).

మిస్టర్ స్పీకర్: వారు మాట్లాడినాక వెంటనే మీకు అవకాశం ఇస్తాను. After completing his speech, immediately I will give you an opportunity. త్వరగా కంక్లూడ్ చేయండి రేవంత్ రెడ్డి గారు.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఏమిటంటే, రెండు లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న జె.గ్యాంగ్ గురించి, లేదా కాంగ్రెస్ పార్టీ మంత్రుల గురించి మీరు ఎందుకు ప్రశ్నించడం లేదు. చిరు ఉద్యోగులు 2000 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారనే విధంగా, వాళ్లను కించపర్చేవిధంగా, అవమానించే విధంగా మీరు మాట్లాడుతున్నారే తప్ప, నిజమైన అవినీతిపరుల మీద మాత్రం ఏమి చర్యలు తీసుకోవడం లేదు. అదే విధంగా ఈ ముఖ్యమంత్రి గారి మంత్రివర్గంలోని తన సహచర మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అందరు మంత్రుల అవినీతిపై విచారణ జరిగితే, ఖచ్చితంగా వీళ్లందరు చర్లపల్లిలో ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు ముఖ్యమంత్రి గారు మంత్రి వర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలంటే చర్లపల్లికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది కాబట్టే మేము అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాం.

MR.SPEAKER: Please conclude. That is not proper.

(ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

(ఆ సందర్భంలో అధికార పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ బొత్స సత్యనారాయణ మైక్ లేకుండా మాట్లాడేందుకు ప్రయత్నించారు).

MR.SPEAKER: I will give you. వారు కంప్లీట్ చేసిన తరువాత, మాట్లాడేందుకు మీకే అవకాశం ఇస్తాను. త్వరగా కంప్లీట్ చేయండి రేవంత్ రెడ్డి గారు.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, గనులు దోచుకున్న వారి గురించి చెబుతాను. మేఘాలను పిండి తన ఇంటిలో కనక వర్షం కురిపించుకున్న మంత్రి గారికేమో భూములిచ్చారు, భూములను అడ్డం పెట్టుకొని గనులు దోచుకున్న ఆయనకు రోడ్లు ఇచ్చారు. అదే విధంగా భారీ పరిశ్రమల ముసుగులో భూములు కొట్టేసిన ఆయనకేమో గృహ నిర్మాణం ఇచ్చారు. ఇది ఈ ముఖ్యమంత్రి గారు సాధించిన ఘనత. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

అధ్యక్షా, తెలంగాణ విషయం గురించి ప్రస్తావించదలచాను. తెలంగాణ పోరాటమనేది పేదవాడి ఆకలి కేకల నుంచి పుట్టిన పోరాటం తెలంగాణ పోరాటం, ఉక్కు కండరాలు కరిగించిన కార్మికుల నుంచి వచ్చిన పోరాటం తెలంగాణ పోరాటం, ఉస్మానియా యూనివర్శిటి విద్యార్థులు ఉప్పొంగి ఉవ్వెత్తున పోరాటం చేస్తే తెలంగాణ ఉద్యమం వచ్చింది. వాళ్ల మీద మీరు బాష్ప వాయువు గోళాలు, బుల్లెట్లు, తూటాలు ప్రయోగించి ఏ రకంగా ఉద్యమాన్ని కాలరాస్తున్నారో ఈ ప్రజలందరూ చూస్తున్నారు. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో పాలకులు నిర్ణయాలు తీసుకుంటారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తాయి. కానీ ఇదెక్కడి చోద్యమో మీరే చెప్పండి. ప్రతిపక్షాలు అభిప్రాయాన్ని చెప్పలేదనో, ఉద్యమాలు చేయలేదనో, ఇంకొకరి, ఇంకొకరి మీదనో నెపం పెట్టి, ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణ ఏర్పాటుపై నిర్ణయాన్ని తీసుకోకుండా ఎందుకు వాయిదాలు వేస్తున్నారో అర్థం కావడం లేదు. తెలంగాణ సమస్య మీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఇప్పటి వరకు 700 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడి కాలి బూడిదై, మాడి మసై చనిపోయారు. ఒక శ్రీకాంతాచారి, ఒక కిష్టన్న, ఒక వేణుగోపాల్ రెడ్డిల ఆత్మలు ఈ శాసన సభలో తిరుగుతున్నాయి. వాళ్లకు అస్యూరెన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ఈ సభ మీద ఉన్నది. తెలంగాణ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాల మీద ఉన్నది. కానీ, ఎందుకు ఈ ప్రభుత్వం తెలంగాణపై నిర్ణయం తీసుకోవడంలో వైఫల్యం చెందిందో అర్థం కావడం లేదు. అందుకే ఈ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, అవిశ్వాస తీర్మానాన్ని చంద్రబాబు నాయుడు గారు ఈ సభలో ప్రవేశపెట్టిన దగ్గర నుండి వారు గానీ, వారి పార్టీ సభ్యులు గానీ మాట్లాడుతున్న తీరును చూస్తుంటే, అసలు ఈ సభలో విలువలను గానీ, ఇంతకు ముందు ప్రొసీడింగ్స్‌ను గానీ, ఇంతకు ముందు ఉన్న పరిస్థితులను గానీ అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదే విధంగా వాటిని మళ్లీ పున:పరిశీలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేను భావిస్తున్నాను. ఈ సభకు ఉన్న విలువలను దయచేసి కొద్దిసేపు ఆలకించమని నేను

గౌరవ సభ్యులు కోరుతున్నాను. అంతేగానీ విలువలు లేకుండా మాట్లాడడం మంచిది కాదు. శాసన సభకు మనం గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, రేవంత్ రెడ్డి గారు ఏమి మాట్లాడారో చూడండి. వారు అలా మాట్లాడడం చాలా దురదృష్టకరం. ఏదో పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతున్నట్టుగా, ఏదో ప్రజా తీర్పులో మాట్లాడుతున్నట్టుగా ఆయన మాట్లాడారు. కానీ ఏదైనా మాట్లాడినప్పుడు అందులోని వాస్తవాలకు దగ్గరగా ఉండేట్టు మాట్లాడాలని నేను భావిస్తున్నాను. లేదంటే ఒక నిర్ణయాత్మకంగా మాట్లాడుకోవాలి. ఆయన "రచ్చబండ" కార్యక్రమం అనే అంశంల క్రింద ప్రసంగిస్తూ, రచ్చబండ కార్యక్రమంలో ఏమి జరగలేదని, దాని వల్ల ఒరిగేదేమి లేదని నేను చెప్పినట్టుగా వారు మాట్లాడారు. రచ్చబండ కార్యక్రమంలో ఏమి జరగక పోవడమేమిటి. ఆ కార్యక్రమంలో సుమారు 25 లక్షల రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగింది, అర్హులైన ఆరు లక్షల మందికి పెన్షన్లు, వాటితో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఆరు లక్షల గృహాలను మంజూరు చేయడం కూడా జరిగింది. అవన్నీ కూడా ప్రజలకు సంబంధించిన విషయాలు కావా, అని నేను వారిని అడుగుతున్నాను. తరువాత రేవంత్ రెడ్డి గారు "రాజీవ్ యువ కిరణాలు" కార్యక్రమం గురించి మాట్లాడారు. ఆ కార్యక్రమం విషయంలో నేను ఏదో చెప్పానని వారు ప్రస్తావన చేశారు. దయచేసి గౌరవ సభ్యులు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. దయచేసి అర్థం చేసుకుంటే మంచిది. ఏమిటంటే, రాజకీయాలనేవి ఎన్నికల కోసం. ఆ సమయంలో ఎక్కడైనా సరే ఎన్నికల ఉపన్యాసాలే మాట్లాడతారు. ఎప్పుడు కూడా రాజకీయపరంగా ఎన్నికలు జరుగుతున్నప్పుడు, అధికార పార్టీ ప్రభుత్వ పని తీరుపైన ప్రభావం ఉంటుందనే విషయాన్ని అందరు కూడా గుర్తు పెట్టుకోవాలనేదే నా అభిప్రాయం.

సా.6.20

రాజకీయాల్లో ఎన్నికల ఫలితాలు వారి వాగ్దానాల మీద ఆధారపడి ఉండవు. వారి జయాపజయాలు అన్నీ పనితనాన్నిబట్టి ఆధారపడతాయి. మొన్ననే ప్రతి పక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది నేను చదివాను. అందులో వారు ఉచిత విద్యుత్ అని చెప్పి అధికారంలోకి వచ్చారన్నట్లు చెప్పారు. అప్పట్లో వారి విధానాన్ని ప్రజలు తిరస్కరించారు. 2004వ సంవత్సరం విశాఖ పట్టణం నుండి గుంటూరు, రాజమండ్రి, హైదరాబాదు, వరంగల్ ఏ కార్పొరేషన్‌లో అయినా ఎక్కడ చూసినా వారు గెలవ లేదు.

( అంతరాయం )

మన ఆలోచనా ధోరణి ఎక్కడికి వెళుతుందంటే, ఎంత సేపూ అధికార పక్షం మీద బురద చల్లడమే. ఏదో లాభం పొందడం అనేది పొరపాటు. వాస్తవాలు తెలుసుకోవాలి. పరిష్కరించాలి. ఉదయం నుండి నేను చూస్తున్నాను. 1999లో నేను ఎంపిని. నాతోబాటు అప్పుడున్న ఎంపిలు ఒకరిద్దరు ఇక్కడ ఉన్నారు. పెద్దలు కె.ఇ. కృష్ణమూర్తి గారున్నారు. ఆ రోజు కూడా కరువు ఉంది. 42 మంది పార్లమెంట్ సభ్యులలో మేము 5 మంది ఉన్నాము, వారు మిత్ర పక్షాలతో కలిపి 37 మంది ఉన్నారు. ఒక్క రోజు ఎక్కడయినాసరే, ఈ రాష్ట్రం గురించి, కరువు గురించి ఒక్క డెలిగేషన్ అయినా వెళ్లిందా, ఒక్క ఉత్తరం అయినా వ్రాసినట్లుగా ఉంటే చూపించమనండి. ప్రధాన మంత్రిగారిని కలిసారా? ఈరోజు వారు మాట్లాడుతున్నారు. వారంతా సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుంది.

( తెలుగు దేశం పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు )

నిరుద్యోగులకు మంచి కార్యక్రమాలను తలపెడుతున్నాము.

( అంతరాయం )

ఆ కార్యక్రమాల కోసం ఈ ప్రభుత్వం సమిష్టిగా పని చేస్తున్నది తప్ప ఏదో రాజకీయ దురుద్దేశంతో , రాజకీయ కోణంలో మైక్ ఇచ్చారని మాట్లాడితే అది సమంజసం కాదు.

( తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ రేవంత్ రెడ్డి నుండి తీవ్ర అభ్యంతరాలు )

వారి నాయకుడి మెప్పు కోసం మాట్లాడడం సమంజసం కాదు. రేవంత్ రెడ్డి గారు మొదటి సారిగా కొత్తగా శాసన సభకు వచ్చారు, వారు అన్ని విషయాలు తెలుసుకుంటే మంచిది.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, ప్రతి పక్ష నాయకులు మాట్లాడుతూ నో కాన్ఫిడెన్స్ మోషన్ ఎందుకు మూవ్ చేశారని పెద్ద లిస్ట్ చదివారు. వారికి ఏమి చదివారనేది కూడా గుర్తు లేకుండా ఉండవచ్చు. జీవితంలో పంచ, పాగా కట్టని వారు నాగలి పట్టని వారు, రైతు పోరు పట్టని వారు రైతుల గురించి మాట్లాడుతున్నారు. స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు భారత దేశ చరిత్రలో పేరు తెచ్చు కున్నారు. ప్రజా ప్రస్థాన కార్యక్రమంతో తెలుగు దేశం పార్టీ ప్రజా వ్యతిరేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పెన్షన్స్‌కి సంబంధించి అని ఇందాక ఏదో చెప్పారు. ఆ రోజు రూ.75 పెన్షన్ ఉన్నప్పుడు, ముసలామె చనిపోతే నాకు వస్తుందని ఎదురు చూసేవారు. ఈనాడు భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా శాచ్యురేషన్ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది.

మిస్టర్ స్పీకర్: మీరు క్లారిఫై చేశారు..........

( అంతరాయం )

నేను ప్రభుత్వానికి మరొకసారి తప్పకుండా సమాధానం చెప్పడానికి అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి. నేను ఇది వరకే అవకాశం ఇచ్చాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అవిశ్వాస తీర్మానం విషయంలోరాజకీయ దృక్పథంతో కాకుండా ప్రజల కష్టాలను, ప్రజల వైఫల్యాలను పరిగణనలోకి తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలలో విశ్వాసాన్ని కోల్పోయింది. ప్రభుత్వం పట్ల విశ్వసనీయత లేదు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. కిరణ్ కుమార్ రెడ్డి గారే కారణమని అనడం లేదు. ఆయన 2009వ సంవత్సరం ఎన్నికలు జరిగిన తరువాత మూడవ ముఖ్యమంత్రిగా ఎన్నికైనారు. ఎన్నికలు జరిగి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్న తరుణంలో అతి తక్కువ సమయంలో ఇంత ప్రజా వ్యతిరేకాన్ని కూడగట్టుకున్న ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌లో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. ఈ రోజు ముఖ్యమంత్రి నేను వచ్చి ఒక సంవత్సరం అయింది, నా తప్పు లేదు, వైఫల్యం లేదని అంటున్నారు. కానీ ప్రభుత్వమనేది నిర్విరామంగా కొనసాగేది.

రెండున్నర సంవత్సరాల ప్రభుత్వ పని తీరు తరువాత ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడింది. అందుకు ముఖ్య మంత్రి గారు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. వారి ప్రభుత్వం సమిష్టి బాధ్యతతో పని చేస్తోందా? సమిష్టి బాధ్యతగా పరిపాలన చేస్తున్నారా? అనుకోని పరిస్థితుల్లో రోశయ్యగారు ముఖ్య మంత్రి అయ్యారు. తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ మంత్రులకు శాఖల కేటాయింపులలో అసంతృప్తి, మంత్రివర్గాన్ని ఏక తాటిపై నడపడంలో వైఫల్యం, పరిపాలన సాగింపులో పడరాని పాట్లు పడుతున్నారు. వారి మార్క్‌తో కూడిన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోలేదు. ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తారో ఆలోచన చేయవలసి ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి శాఖల కేటాయింపులో మంత్రులు బహిరంగంగా అసంతృప్తికి గురవుతున్నారు. నాకు తెలియకుండానే మా శాఖలకు సంబంధించి నిర్ణయాలు ముఖ్యమంత్రి గారు తీసుకుంటున్నారని మంత్రులు స్వయంగా పత్రికల వారికి ప్రకటనలు ఇస్తున్నారు. మంత్రులు స్వయంగా అవినీతి ఆరోపణలు సహచర మంత్రుల మీద చేస్తున్నారు. మా ప్రభుత్వంలో మాకు రక్షణ లేదని ప్రైవేట్ సెక్యూరిటి పెట్టుకుంటున్నామని మంత్రులే చెబుతున్న పరిస్థితిని చూస్తున్నాము.

సా.6.30

ఈ రోజు మంత్రి వర్గ సమావేశానికి ఎందుకు వెళ్లాలి ఇది టైమ్ వేస్ట్, నేను మంత్రివర్గ సమావేశానికి వెళ్లనని మంత్రులు మీడియాకెక్కుతున్నారు. మీ ప్రభుత్వ పథకాలను మీ మంత్రవర్గ సహచరులే బహిరంగా విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు మీ పట్ల, మీ మంత్రి వర్గం పట్ల ఏ రకంగా విశ్వాసం వ్యక్తం చేయాలో ముఖ్యమంత్రి గారే చెప్పాలి. ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీ మంత్రి వర్గ సహచరులే ధర్నాలు, పికెటింగ్స్ చేయడం, అరెస్ట్ కావడం జరుగుతోంది. ఇది వాస్తవం కాదా? ఈ ప్రభుత్వం పట్ల ప్రజలు, ప్రతిపక్షాలు ఏ విధంగా విశ్వాసం వ్యక్తం చేయాలో ముఖ్యమంత్రి గారే సెలవివ్వాలని కోరుతున్నాను. మీ పార్టీకి చెందిన ఎమ్.పి.లు, ఎమ్.ఎల్.ఏ.లు ధర్నాలు చేస్తారు. మీ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్.ఎల్.ఏ.లు ఢిల్లీకి వెళ్లి అరెస్ట్ అవుతున్నారు. ప్రజలు ఏ రకంగా ఈ ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ఉండాలో కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఒక పర్యాయం చెప్పాలి. ఈ మంత్రి వర్గం ఒక కప్పల తక్కెడగా తయారైంది. మంత్రుల సంగతేంటని అంటే అది మా అధిష్టానం చూసుకొంటుంది. మీ ఎం.పి.ల సంగతేంటని అంటే, అదీ మా అధిష్టానం చూసుకొంటుంది. మీ ఎమ్.ఎల్.ఏ.ల సంగతేంటని అంటే అది మా అధిష్టానం చూసుకొంటుంది. మరి మీరు చూసేదేంటి అధ్యక్షా? ఈ రోజు రాష్ట్ర విభజన, తెలంగాణా అంశం పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న రాజకీయ వైఖరి కారణంగానే రాష్ట్రం తీవ్రమైన సంక్షోభంలోకి వెళ్లిపోయింది. అభివృద్ధి ఆగిపోయిందని మనవి చేస్తున్నాను. అనేక సంవత్సరాలుగా ఆందోళన జరుగుతున్నప్పటికీ, తెలంగాణా విభజనపైన కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం, చేసిన ప్రకటనలకు కట్టుబడి ఉండకపోవడం, ఇచ్చిన హామీలపై నిలబడక పోవడం వల్లే అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. తెలంగాణాను వ్యతిరేకించే రాజకీయ పార్టీలను, మంత్రులను, ఎమ్.ఎల్.ఏ.లను నేను అడిగేదేమంటే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొడితే మీకు వచ్చిన నష్టం ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్‌ని విభజించి, రెండు రాష్ట్రాలను చేయడం ద్వారా రాజకీయ నాయకులకు నష్టం జరగవచ్చు తప్ప, సామాన్య ప్రజలకు లాభం జరుగుతుంది. ముఖ్యంగా నిరుద్యోగులకు, పేద ప్రజలకు అందరికీ లాభం జరుగుతుంది. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన (1956) నాటి నుండి నేటివరకు గొడవలతోనే కాపురం చేస్తున్నారు. 'కలసి ఉంటే కలదు సుఖం – విడిపోతే మరింత సుఖం ' అనే నినాదం ఈనాడు మన రాష్ట్రంలో ఉంది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ప్రజలు అంటున్నారు. ఒకరిపై

ఒకరికి నమ్మకం పోయింది, విశ్వాసం సన్నగిల్లింది. అనుమానాలు పెరిగిపోతున్నాయి. కలిసి ఉండి రోజూ తిట్టుకోవడం కంటే, అవమానించుకోవడం కంటే, సంతోషంగా రెండు రాష్ట్రాలుగా విడిపోదాం. అన్నదమ్ముల్లా విడిపోదాము. తెలుగుభాష మాట్లాడే వారికి రెండు రాష్ట్రాలు ఉంటాయి. హిందీ మాట్లాడే వారికి పది రాష్ట్రాలు ఉన్నప్పుడు తెలుగు భాష మాట్లడే వారికి రెండు రాష్ట్రాలు, రెండు రాజధానులు ఉంటే నష్టమేంటి? ఒక సారి ఆలోచించండి. సీమాంధ్రకు సంబంధించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అనేక లాభాలు ఉంటాయి. మనం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ప్రజల్లో ఏమైనా అనుమానాలు ఉంటే వాటి నివృత్తికి సీమాంధ్రలోని ప్రజలను చైతన్య వంతులను చేద్దాం. వారికి వచ్చే లాభాలను చెపుదాం. మన రాజకీయ స్వార్థం కోసం, మనం ఇచ్చిన వాగ్దానాలపై వెనకడుగు వేసి, ప్రజలను మోసం చేసి వారిని రెచ్చకొట్టరాదు. విద్వేషాలు రేపరాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

హైదరాబాద్ విషయం ఉంది. ఈ రోజు తెలంగాణా ఏర్పడినంత మాత్రాన హైదరాబాద్ నుండి వెళ్లాల్సిన అవసరం ఎవరికీ లేదు. మనం చెన్నై నుండి విడిపోయి వచ్చాం. ఇప్పటికీ కూడా చెన్నైలో లక్షలాది మంది తెలుగు వారు ఉన్నారు. అలాగే బెంగుళూరులో, అమెరికాలో ఉన్నారు. హైదరాబాద్ నుండి సీమాంధ్ర వారు వెళ్లి పోవాల్సిన అవసరం లేదు. ఈ హైదరాబాద్ అనేది 1956 హైదరాబాద్. ఈ రోజు హైదరాబాద్‌లో రాయలసీమ, తెలంగాణా, కోస్తా, దక్షిణ భారతదేశంలో హిందీ భాష మాట్లాడే వారు అందరూ నివశిస్తున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన వారంతా హైదరాబాద్‌ని వదిలి వెళ్లాల్సిన పనిలేదు. ఉద్యోగులు, ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొన్న వారు, పరిశ్రమలను పెట్టుకొన్న వారు, వ్యాపారం చేసుకొంటున్న వారు ఇక్కడ ఉండవచ్చు. రాజకీయ నాయకులు మాత్రం అక్కడికి వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి మీ కోసం ఈ తెలంగాణా సమస్యను రావణ కాష్టం మాదిరిగా తయారు చేయకండని విజ్ఞప్తి చేస్తున్నాను. సంతోషంగా విడిపోయి రెండు రాష్ట్రలను అభివృద్ధి చేసుకొందాం. రెండు రాష్ట్రాలు సమాంతరంగా, అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చే విధంగా వేగవంతంగా అభివృద్ధి చేసుకొందాం. ఆ దిశగా ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. ప్రజల మధ్య విద్వేషాలు పెంచకుండా ఆలోచించాల్సిన అవసరం ఉంది. తెలంగాణా సమస్య ఈ రోజు చాలా కీలకంగా మారిపోయింది. రాజకీయ పార్టీలు స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయ పార్టీలు మరింతగా మోసం చేద్దామనుకొంటే ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంది. తెలంగాణా అంశాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ప్రధాని ఒక విధంగా, హోం శాఖ మంత్రి మరో విధంగా, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మంత్రి ఇంకో విధంగా మాట్లాడతారు. తెలంగాణా అంశాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టినందువల్ల నేడు 700 వందల మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రభుత్వ ఈ విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీని విషయంలో స్పష్టమైన వైఖరి తీసుకోవాలి.

లెజిస్లేటీవ్ కౌన్సిల్‌ని ఏ విధంగా తీసుకువచ్చారో అదే విధంగా తీసుకురండి. చిదంబరం గారు ఏకాభిప్రాయం అంటారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌ని తీసుకురావడంలో ఏకాభిప్రాయం ఉందా? ఆనాడు భారతీయ జనతా పార్టీ సహాయంతో పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి మీరు కౌన్సిల్‌ని తీసుకువాచ్చారు. అలాగే తెలంగాణా విషయంలో ఎవరైనా వ్యతిరేకించినా, డిసెంబరు 9న చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండి, పార్లమెంట్‌లో బిల్ పెడితే మేము సపోర్టు చేస్తామని మా పార్టీ నాయకురాలు సుష్మా స్వరాజ్ గారు చెప్పారు. అలాగే ఎన్.డి.ఏ. భాగస్వామ్య పక్షాలకు చెందిన 145 మంది ఎమ్.పి.లు తెలంగాణాకి అనుకూలంగా ఓటు వేయడానికి అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. కాబట్టి, పార్లమెంట్‌లో బిల్ పెట్టించే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. సాగునీటి సంగతి దేవుడెరుగు గాని, త్రాగు నీటికి కూడా ఇబ్బందులేర్పడుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంది. నవంబరు, డిసెంబర్‌లలోనే ఈ విధంగా ఉంటే, మార్చి, ఏప్రియల్ తర్వాత పరిస్థితి ఏమిటని అడుగుతున్నాను. రాబోయే రోజుల్లో ఏర్పడే పరిస్థితులపై కన్‌టిన్‌జంట్ ప్లాన్ తయారు చేసి చర్యలు గైకొనే విధంగా మీ ప్రభుత్వమేమైనా ఒక ప్లాన్ తయారు చేస్తుందా అని అడుగుతున్నాను. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగు,సాగు నీరు లేక, పశుగ్రాసం లేక ప్రజలు ఉపాధి కోల్పోయి వలస వెళుతున్న పరిస్థితుల్లో భయంకరమైన కరవు రానున్నది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. వరదలు, తుఫానులు వచ్చాయి. కరవు ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహాయం అందించడంలో పూర్తిగా విఫలమైంది. వివక్షత చూపిస్తోంది. రాష్ట్ర ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తోంది. కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో అన్ని రాజకీయ పార్టీలతో మేం కూడా కలసి వస్తామని చెపుతున్నాను. అకాల వర్షాలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు ఆల్ పార్టీ మీటింగ్‌లో అందరు నాయకులను ఢిల్లీ తీసుకువెళతామని ముఖ్యమంత్రి గారు ఒప్పుకొన్నారు. ఆ సమావేశం తరువాత ఏమీ మాట్లడలేదు. ఇటువంటి విషయాల్లో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కారణాలు చెపుతాను. ఒకటి, మీరు తొమ్మిది గంటల కరెంటు ఇస్తామని ఇవ్వలేకపోతున్నారు. కనీసం 7 గంటల పాటైనా ఇవ్వడం లేదు. 30 కేజీల బియ్యం ఇస్తామని చెప్పి అది కూడా మర్చేపోయారు. సంక్షేమ కార్యక్రమాలకు తూట్లు పొడుస్తున్నారు. ఉచిత విద్యుత్ ఈ రోజు 'ఉత్తుత్తి విద్యుత్'గా అయిపోయింది. ఫీజుల రీ ఇంబర్స్‌మెంట్‌ని కుదిస్తున్నారు. పెన్షన్స్‌ని తగ్గిస్తున్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలో 180 రోగాలకు వర్తింపుని తగ్గించారు. మూగ పిల్లలకు అమర్చే కోక్లిర్ ఇంప్లాంటేషన్ మిషన్ స్కీమ్‌కి తూట్లుపొడిచే విధంగా ఆ స్కీమ్‌ని మార్చారు. ట్రిపుల్ ఐ.టి. సీట్లు ఆరువేల నుండి మూడు వేలకు కుదించారు. బి.సి., ఎస్.సి. మైనారిటీ కార్పొరేషన్స్ ఉపాధికి సంబంధించిన అప్పులను ఇవ్వలేకపోయే పరిస్థితి ఉంది.

సా.6.40

శ్రీ జి. కిషన్ రెడ్డి: అదే విధంగా ఎస్సీ., బి.సి. మరియు మైనారిటీస్ కార్పొరేషన్స్ ఉపాధికి సంబంధించిన అప్పులను ఈ రోజున ఇవ్వలేనటువంటి పరిస్థితికి వచ్చాయి.

అధ్యక్షా, అదే తరహాలో చేతి వృత్తులైన చేనేత, గీత, మత్స్య, విశ్వ బ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ, మేదర, వడ్డెర మరియు గొర్రె కాపరి లాంటి వాళ్లకు కూడా తీరని అన్యాయం జరుగుతున్నది. ముఖ్యంగా చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతూ, ఆకలి చావులకు గురౌతున్నారు. అనేక రకాలుగా చేతి వృత్తులకు ఈ రోజున ఆదరణ కరువై, ఉపాధి కోల్పోయి, పట్టణ ప్రాంతాలకు వలసపోయే పరిస్థితి ఏర్పడింది.

అధ్యక్షా, ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో "రాజీవ్ యువ కిరణాలు" అనే కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ, అది కిరణ్ ప్రచార కిరణాలు తప్ప, యువ కిరణాలు ఎక్కడా కనబడుట లేదు. రాష్ట్రంలో పెద్ద, పెద్ద హోర్డింగ్స్‌ను ఏర్పాటు చేసుకున్నంత మాత్రానా కిరణాలు ప్రభుత్వ ప్రకటనలతో ప్రసారం కావు. ఇంకా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాల్సినటువంటి అవసరం ఉంది. "రాజీవ్ యువ కిరణాలు" అనే కార్యక్రమానికి ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తుందో, అందుకు సంబంధించి క్రింది స్థాయిలో ప్రభుత్వం ఏ రకమైన ప్రణాళికను రూపొందించిందో ప్రజలకు తెలియజేయాలని కూడా నేను ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, రాజీవ్ గాంధీ గారు గతంలో భారత దేశానికి ప్రధాన మంత్రిగా పనిచేసినప్పుడు 73, 74 రాజ్యాంగ సవరణలు చేసి, స్థానిక సంస్థలను పటిష్టం చేయుట కొరకు ఆనాడు వారు ప్రయత్నించారు. కానీ, ఈ నాడు మీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. ఆ కోవలో కో ఆపరేటివ్, పంచాయతీ, మునిసిపల్ మరియు మునిసిపల్ కార్పొరేషన్స్‌కు సంబంధించిన ఎన్నికలను వాయిదా వేయడం జరిగింది. "ముందుంది మంచి కాలం" అని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తుంటుంది. కానీ, ఆ ముందు అనేది, మంచి కాలం అనేది ఎప్పుడు వస్తుంది అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ముందుకు ఎవరు వచ్చి ఆ స్థానిక సంస్థలకు ఎప్పుడు ఎన్నికలు జరుపుతారనే విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. కానీ, ఈ ప్రభుత్వం కూలితే, ముఖ్యమంత్రి గారి పదవి పోతే రాష్ట్రానికి మంచి కాలం వస్తుందేమోనని నేను భావిస్తున్నాను. అందుకే అవిశ్వాస తీర్మానాన్ని భారతీయ జనతా పార్టీ బలపరుస్తోంది.

అధ్యక్షా, నేను ఈ సందర్భంగా ప్రభుత్వానికి గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక విషయం మనవి చేయదలచాను. ఏమిటంటే, గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించలేదు. ఐదారు గ్రామ పంచాయతీలకు కలిపి ఒకే పంచాయతీ ఆఫీసర్ పర్సన్ ఇంచార్జ్‌గా ఉన్న పరిస్థితి కనబడుతోంది. అందువల్ల ప్రజలు అసౌకర్యానికి గురౌతున్నారు. గ్రామీణ ప్రజలకు అవసరమవుతున్న జనన, మరణాలకు సంబంధించిన సర్టిఫికేట్లు అందే పరిస్థితి లేదు. గ్రామాల్లో శానిటేషన్ మరియు వీధి దీపాలను పర్యవేక్షించే అధికారే కరువైనాడు. 73,74 రాజ్యాంగ స్ఫూర్తికి ఈ ప్రభుత్వం ఏ విధంగా అనుకూలంగా ఉందో చెప్పాల్సిన అవసరముంది. ప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాలకు రాజీవ్ గాంధీ గారి పేరును పెట్టడం జరిగింది. కానీ, ఆనాడు వారు తీసుకువచ్చినటువంటి మహోత్తరమైనటువంటి 73, 74 రాజ్యాంగ సవరణలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తూ, రాజీవ్ గాంధీ పేరును ప్రభుత్వ కార్యక్రమాలకు తీసుకువచ్చేటటువంటి నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి ఉందా, అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 14 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసింది. వాటిని అద్దె భవనాల్లో నిర్వహిస్తూ, కాంట్రాక్ట్ అధ్యాపకులతో కాలం గడుపుతూ, నిధులు లేక, విధులు నిర్వహించే సిబ్బంది లేక, విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేక, చివరకు ప్రభుత్వ అజమాయిషీ లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు.

అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని ఇతర నగరాల్లో అమ్మాయిలపై ఆసిడ్ దాడులు, బాంబు దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా గానీ, అరికట్టే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదు. ఉదాహరణకు చాలా మంది బాస్‌లు ఏ కార్యక్రమాల్లో కూడా ముందు సీట్లల్లో కూర్చోవడం లేదు. ఎందుకంటే, వెనక వైపు నుండి వచ్చి పేలుస్తారేమోననే భయంతో ముందు సీట్లల్లో కూర్చోవడం లేదు. హైదరాబాద్ జనాభా కోటికి పెరిగింది.

రాష్ట్ర జనాభాలో 12% జనాభా హైదరాబాద్ నగరంలో నివాసముంటే, ఇక్కడ త్రాగునీటికి ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. కృష్ణా వాటర్‌కు సంబంధించి మూడవ దశ పనులను చేపట్టమని ప్రభుత్వాన్ని మేమంతా డిమాండ్ చేశాం. హైదరాబాద్ నగరంలోని శాసన సభ్యులంతా పార్టీలకు అతీతంగా తీర్మానం చేయడం జరిగింది. కానీ, అంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అదే విధంగా హైదరాబాద్ నగరంలో మెట్రో

రైల్ నిర్మాణం పనులు కర్ణాటక రాష్ట్ర రాజధాని నగరమైన బెంగుళూరుకు మనకు ఒకే కాలంలో మంజూరైతే, అక్కడ మెట్రో రైలు పట్టాలెక్కింది కానీ, మన దగ్గర మాత్రం ఇంకా శంకుస్థాపనకు కూడా నోచుకోలేని పరిస్థితి ఉంది. కనీసం ఈ ప్రభుత్వ హయాంలో వస్తుందో, రాదో, భవిష్యతులోనైనా వస్తుందో, రాదో అనేటటువంటి పరిస్థితి కనబడుతోంది.

అధ్యక్షా, జల యజ్ఞం విషయానికొస్తే, జల యజ్ఞానికి సంబంధించి రాష్ట్రంలో 86 భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులు లక్షా యాభై ఆరు వేల కోట్ల రూపాయల అంచనాతో పనులు ప్రారంభించి, ఇప్పటి వరకు 67,004 కోట్ల రూపాయలు మాత్రమే ఆ ప్రాజెక్టుల పనులకు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. ఆ విధంగా ఖర్చు చేసినప్పటికి కూడా ఈ రోజున జల యజ్ఞం త్రిశంకు స్వర్గంలో ఉంది.

ముఖ్యమంత్రి గారు పదహేను రోజుల క్రితం ఢిల్లీలో ఉండే కేంద్ర నాయకత్వం మరియు ఇతర రాజకీయ నాయకులు చూడాలనే ఉద్దేశంతో నాలుగు పేజీల ప్రకటనను "హిందూ" పేపర్లో వేయించారు. దాన్ని ఆ పేపర్లో ప్రకటన వేయించినంత శ్రద్ధ, ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలనేటటువంటి శ్రద్ధ ఈ ప్రభుత్వానికి లేదనేది ఆ ప్రకటన చూస్తే తెలుస్తుంది. ఆ విధంగా దేశమంతా చూసే విధంగా ప్రకటన చేయాల్సినంత అవసరం ప్రభుత్వానికి ఉందా, అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ రోజున పేదవారు, మధ్య తరగతి ఉద్యోగస్తులు, కార్మికుల గుండె దడ దడ కొట్టుకుంటుంది. కానీ, ఆ విధంగా కాకుండా నిత్యావసర వస్తువుల అధిక ధరల వల్ల వాళ్ల గుండె ధరలు, ధరలు అని కొట్టుకునే పరిస్థితి కల్గుతోంది. ఉదాహరణకు పెట్రోల్ చార్జీలు 27 పర్యాయాలు పెంచారు, డీజిల్ చార్జీలు ఒక లీటర్ ధర 2006వ సంవత్సరంలో 22/- రూపాయలుంటే, ఈ రోజున 46/- రూపాయలకు పెరిగింది. వంట గ్యాస్ 240/- రూపాయలు ఆనాడు ఉంటే, ఈ రోజు 400/- రూపాయలకు పెరిగింది. బియ్యం కిలో 13/- రూపాయల నుంచి 32/- రూపాయలకు ధర పెరిగింది. ఆర్టీసీ బస్ చార్జీలు, ఆటో చార్జీలను విపరీతంగా ప్రభుత్వం పెంచింది. ఆస్తి పన్ను, కేబుల్ పన్ను, ఖాళీ స్థలాలపై పన్ను, ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు పెంచారు. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ చార్జీ పెంచారు. పాల ధర, త్రాగునీటి ధర పెంచడం జరిగింది. అదే విధంగా అన్ని నిత్యావసర వస్తువుల మీద ఇప్పటికే ఉన్న 4 శాతం వ్యాట్‌ను 5 శాతానికి ఈ ప్రభుత్వం పెంచింది. కొనే బట్టల మీద ఏ రాష్ట్రంలో కూడా పన్ను లేదు. కానీ, మన రాష్ట్రంలోనే బట్టలపైన 5 శాతం వ్యాట్‌ను పెంచడం జరిగింది. కేంద్రంలోని యు.పి.ఏ. ప్రభుత్వం ఏకంగా బ్యాంకు వడ్డీ రేట్లను 13 పర్యాయాలు పెంచడం జరిగింది. కూరగాయల ధరలు పెరిగాయి. కిరోసిన్ విషయానికొస్తే, తెల్ల రేషన్ కార్డుదారులకు నాలుగు లీటర్ల చొప్పున, దీపం పథకం క్రింద కార్డు ఉంటే రెండు లీటర్లు, గ్యాస్ ఉంటే, తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక లీటర్ కిరోసిన్ కూడా ఇవ్వడం లేదు. చక్కెర తెల్ల రేషన్ కార్డుదారులకు కేవలం అర కిలో ఇచ్చే పరిస్థితి ఉంది. కేవలం వ్యాట్ కారణంగా ఈ రోజు చక్కెర, పప్పు, ఉప్పు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానంటాయి.

ఎరువుల ధరలను ఈ ప్రభుత్వం ఆరు నెలల కాలంలో ఆరు పర్యాయాలు పెంచింది. పేదల భూములు, రైతుల భూములు, చివరకు ప్రభుత్వ భూములను ప్రభుత్వం SEZలకు (సెజ్) ఇచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 60, 70 SEZలు వచ్చాయి. భూతల స్వర్గం కాబోతోంది ఈ రాష్ట్రం అని ప్రభుత్వం గొప్పగా చెప్పింది. కానీ, ఆ SEZలు ఎక్కడకు పోయాయి? వాటిల్లో ఎన్ని సెజ్‌లు పనిచేస్తున్నాయి? ఎన్నింటిలో ఈ రోజున ఎంప్లాయిమెంట్ జనరేషన్ దొరుకుతుంది? ఎన్నింటిలో పెట్టుబడులు వస్తున్నాయి? అన్ని సెజ్‌లకు వేల

ఎకరాల అసైన్డ్ భూములు, పేద ప్రజల భూములు వాళ్ల నోళ్లు కొట్టి ప్రభుత్వం భూముల్ని కేటాయించింది. వాటన్నింటిని కూడా ప్రభుత్వం రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ప్రభుత్వం కూలిపోతుందా అనే సందిగ్ధంలో ఈ రోజున శాసన సభ్యులు అటు, ఇటు ఊగిసలాడే పరిస్థితి కనబడుతోంది. ఆ విషయాన్ని ఇక్కడ శాసన సభలో, బయటా చర్చిస్తున్నారు. చివరకు పత్రికల్లో కూడా ఫలానా శాసన సభ్యుడు ఆ వైపు, ఇంకో సభ్యుడు ఈ వైపు అనే విధంగా వార్తా కథనాలు వెలువడుతున్నాయి. ప్రభుత్వం పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కారణాలు అనేకం ఉన్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ప్రభుత్వ పాలన స్తంభించడం, ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, మంత్రుల సమిష్టి బాధ్యత లేకపోవడం , శాంతి భద్రతలు క్షీణించడం వంటివి కారణాలుగా పేర్కొనవచ్చు.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమాన్ని ఈ ప్రభుత్వం అనేక రకాలైన పోలీస్ కేసులతో నిర్లక్ష్యంతో అణిచివేసే ధోరణిలో ఉన్నటువంటి నేపథ్యంలో ఈ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయింది. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయింది. కాబట్టి, ఈ అవిశ్వాస తీర్మానానికి భారతీయ జనతా పార్టీ తన పూర్తి మద్దతును ప్రకటిస్తోందని తెలియజేస్తూ, నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్: స్పీకర్ సార్, ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీ తరఫున ప్రభుత్వంపై సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో పాటు ప్రభుత్వం పైన చాలా ఆరోపణలు చేస్తూ ప్రసంగించడం జరిగింది. ఆ విషయంలో నేను పెద్దగా గణాంకాలకు వెళ్లను. కానీ, రాష్ట్రంలో 2004వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించి అధికారంలోకి రావడంతో, అప్పటి వరకు కూడా ఇబ్బందులు పడుతున్న రైతులకు ఊరట కల్గించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు రాష్ట్రంలోని ప్రతి రైతుకు తెలుసు. ఆనాటికే రైతులు బాకీ పడిన 1,200 కోట్ల రూపాయల ఋణాన్ని అధికారం చేపట్టిన మొదటి రోజునే మాఫీ చేయడం, ఆనాటి నుండి నేటి వరకు కూడా రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం, తద్వారా 28 లక్షల బోర్లకు, అదే విధంగా 75 లక్షల కుటుంబాలకు పైగా ఈ రోజున ప్రయోజనం చేకూరుతున్న విషయం రాష్ట్ర ప్రజలకందరికీ తెలిసిందే. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత వరకు కూడా రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందనే విషయం కూడా తెలిసిందే. నేను ఎక్కువ సమయం మాట్లాడాలనుకోకపోయినా సరే, నేను ఒక విషయాన్ని కచ్చితంగా చెప్పగలను. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు ఉన్నటువంటి రాష్ట్ర బడ్జెట్ అంత మేరకు ఋణాలు ప్రతి సంవత్సరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మాఫీ చేయడం జరిగింది. ఆ విధంగా ఉచిత కరెంటు రైతులకు అందించడమే గాకుండా తీసుకున్న ఋణాన్ని కూడా మాఫీ చేయడం జరిగింది. రాష్ట్రంలో సుమారు రూ.44,000 కోట్లకు పైగా ఋణాలు రైతులకు ఇస్తున్న విషయం కూడా తెలిసిందే. ఆ విషయాలను ఆలోచిస్తే, తెలుగు దేశం పార్టీ, ప్రధాన ప్రతిపక్ష నాయకులు సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి గానీ, విమర్శించడానికి గానీ ఏ విధంగానూ అర్హులు కారనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. అదే విధంగా రైతులకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లైమ్స్ విషయంలో అనేక చర్యలను ప్రభుత్వం తీసుకున్నది.

సా.6.50

ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విలేజ్ ను యూనిట్‌గా తీసుకోవడం వల్ల రైతు కళ్లల్లో ఆనందం చూశాం . ఇంట్రెస్టును 14 శాతం, 17 శాతం వాళ్ల హయాంలో రైతుల దగ్గర వసూలు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల నుంచి కేవలం 7శాతం, 3శాతం వసూలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు వచ్చిన తర్వాత ఒక లక్ష రూపాయల వరకు జీరో ఇంట్రెస్టుతో లోన్లు ఇవ్వడం రైతులందరూ గమనిస్తున్నారు. ఈ రోజు ప్రతిపక్షం వాళ్లు ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టడం రైతుల్లో బాధ కలిగించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. జీరో పర్సెంట్ కు ఇవ్వడమే కాదు, లక్ష నుంచి మూడు లక్షల వరకు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వాలని కూడా ఈ ప్రభుత్వం నిర్ణయించింది. మీరు పాలించిన కాలంలో రైతును దృష్టిలో పెట్టుకుని చేయలేదు. వ్యవసాయం దండగ అనేకన్నా వ్యవసాయం పండగ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నడుం కట్టిందని, ఇది రైతు ప్రభుత్వమని గర్వంగా తెలియజేస్తున్నాను.

మహిళల పురోగతికి ఈ ప్రభుత్వం నడుం కట్టడమే గాక, 25 పైసల వడ్డీతో రుణాలు మంజూరు చేస్తూ కొన్ని లక్షల కుటుంబాలు బాగు పడడం కోసం కోటి మంది మహిళలను ఈ స్వయం సహాయక సంఘాలలో చేర్చడం, తద్వారా వాళ్ల కుటుంబాలను బాగు చేసుకోవడం ఈ రాష్ట్రంలో అందరూ చూస్తున్నారు. ముఖ్య మంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు యువకులు. స్వార్థం లేకుండా పని చేయడం, నిజాయితీగా పని చేయడం ద్వారా ఈ రోజు మహిళలను ఆకట్టుకోవడమే కాదు, ఈ సంవత్సరాంతం నుంచి వారికి జీరో పర్సంట్ ఇంట్రె స్టుతో లోన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షనీయం . ఈ ప్రభుత్వం ఇంకా 20 సంవత్సరాలు కొనసాగాలని మహిళలు కోరు కోవడం చూశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారికి జీరో పర్సంట్ వడ్డీయే కాదు అభయ హస్తం ద్వారా మరొక రూ.480 కోట్లు ఇస్తూ ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళలకు సహాయ సహకారాలు అందిస్తోంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రమారమి రూ.1500 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో మహిళల పట్ల అభిమానంతో ముఖ్యమంత్రి గారు – ఎక్కడైతే అప్పులు కావాలో అక్కడ రెండు రోజుల్లో అప్పులు ఇవ్వడానికి వెయ్యి కోట్లతో స్త్రీ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా బ్యాంకులు ఏర్పాటు చేసి ప్రతి మండలానికి రూ.25 లక్షలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, కిరణ్‌కుమార్ రెడ్డి గారి దని తెలియజేస్తున్నాను.

2004లో వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం saturated mode లో ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను 50 లక్ష లకు పైబడి కట్టడం జరిగింది. 70 లక్షల పెన్షన్లు ఇస్తే, పెన్షన్లు తగ్గిస్తున్నారని ఒక గౌరవ సభ్యుడు మాట్లాడడం చాలా హాస్యాస్పదం . దీని ద్వారా ప్రజల్లో మీ క్రెడిబిలిటీ పోతుంది, ఒకసారి ఆలోచించి మాట్లాడాలని ఈ సంద ర్భంగా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న యస్‌సి, యస్టీలకు సంబంధించిన పది లక్షల కుటుంబాల వాళ్లు బాగు పడాలని, వారి స్టేటస్ పెరగాలని ఇందిరా జలప్రభ క్రింద రూ.1800 కోట్లను ఉచిత బోర్లు, ఉచిత విద్యుత్, మైక్రో ఇరిగేషన్ ద్వారా వారి జీవితాలలో వెలుగు చూడాలని ఇప్పటికే ఖర్చు పెట్టడం మొదలు పెట్టాం . అదే విధంగా యస్సీ కార్పోరేషన్‌ను రివైవ్ చేస్తూ యన్‌యస్‌సియఫ్‌డిసి ద్వారా వారికి సంవత్సరానికి రూ.500 కోట్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు నిర్ణయించారని తెలియజేస్తున్నాను. ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశం పార్టీ వాళ్లు నేడు ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. దేనికి పెట్టారో నాకైతే అర్థం కావడం లేదు. వాళ్లు చెప్పేవన్నీ మాయ మాటలు . ఇప్పటికే ఇస్తున్న రూపాయికి కేజీ బియ్యం మీద లేనిపోని కామెంట్స్ చేస్తున్నారు. పేద ప్రజల బాధ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు కాబట్టి ఈ రోజు రూపాయికి కేజీ

బియ్యం ఇవ్వడం, తద్వారా 7.20 కోట్ల మంది లబ్ధి పొందడం మనందరికీ తెలుసు . మైనారిటీలకు సంబంధించి నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఎడ్యుకేషన్ చాలా మందికి దూరంగా వుండేది. ఇంజినీరింగ్ చదవాలన్నా, మెడిసిన్ చదవాలన్నా, లాయర్ కోర్సు చేయాలన్నా అది డబ్బున్న ధనవంతులకే సాధ్యమయ్యేది తప్ప వేరే వాళ్లు చదుకునే పరిస్థితి వుండేది కాదు. అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫీజు రియింబర్స్‌మెంటు పెట్టి, ఎవరైతే పేదవాళ్లున్నారో వాళ్లంతా చదువుకునేలా సంవత్సరానికి రూ.3500 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కాదా అని ఈ సందర్భంగా అడు గుతున్నాను. పేదవారి కళ్లల్లో వెలుగు చూడడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం – కేంద్ర ప్రభుత్వం ద్వారా మహాత్మా గాంధీ యన్ఆర్ఇజియస్ ప్రోగ్రాంలో రూ.6000 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఏ స్కీము తీసుకున్నా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకునే ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతిపక్ష నాయకులు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవడానికి కృషి చేయాలని మీద్వారా కోరుకుంటూ, ప్రజ లందరూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా 20 సంవత్సరాలు వుండాలని కోరుకుంటున్నారు కనుక ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడే మన గౌరవ మిత్రులు మురళీ గారు మాట్లాడుతూ – ఇంకా 20 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండాలని ప్రజలందరూ కోరుకుంటు న్నట్లుగా వారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీని మీరు నిజంగా బతికించుకోవాలనుకుంటే కొన్ని వాస్తవ విషయాలను గమనించవలసిన అవసరం వుంది. మీరు పెట్టినటువంటి సంక్షేమ పథకాల వల్ల గానీ, ప్రతిపక్షాల ఓట్లు చీలడం వల్ల గానీ మీరు రెండో సారి తక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చారు. మొదటిసారి సంఖ్యా బలం కంటె రెండో సారి మీ సంఖ్యా బలం తగ్గింది. ప్రతిపక్షాల ఓట్లు చీలడం వల్ల కొద్ది మెజారిటీతో రెండో సారి మీరు అధి కారంలోకి వచ్చారు. ఇది వాస్తవమా కాదా? మీరు గుర్తించుకోవలసిన అవసరం వుంది. మీకు సంఖ్యా బలం వుందని చెప్పి మానోళ్లు మూయవచ్చు గానీ మీరేమి చేస్తున్నారో ...

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ప్రభుత్వంలో వున్న వాళ్లు ఏమి చేస్తున్నారు, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు ఏమి చేస్తున్నారో ప్రజలు బయట గమని స్తున్నారు. ఇక్కడ నేను ఒక్కణ్ణే అనే విషయం అందరికీ తెలుసు, మీరు ప్రత్యేకంగా చెప్పాలా? మా వెనకాల కోటి మంది వున్నారు బయట. సభలో లేకపోవచ్చు, సభలో ఒక్కణ్ణే వుండవచ్చు. కోటి మంది కమ్యూనిస్టు శ్రేణులు, అభిమానులున్నారు బయట. అది గమనించవలసిన అవసరం వుంది. వైయస్ఆర్ ప్రభుత్వం వున్నపుడు – అయ్యా, జల యజ్ఞం కార్యక్రమం, మరి కొన్ని కార్యక్రమాలలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందంటే మామీద కేసు వేశారు. మీరు నోటీసులు కూడా పంపించారు. కానీ రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తర్వాత ఆయన పేరుతో పార్టీ పెట్టుకుని, తర్వాత మీరే స్వయంగా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, అవినీతి జరిగిందని గగ్గోలు పెడుతూ ఆరోపణలు చేశారు, ఇది వాస్తవం కాదా? అంటే ఇది అవకాశవాదం కాదా? మీరు గుర్తించవలసిన అవసరం వుందని చెబుతున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

దురదృష్టవశాత్తు రాజశేఖర్ రెడ్డి గారు హెలికాప్టర్ యాక్సిడెంటులో మరణించారు. తర్వాత గౌరవ రోశయ్య గారిని తీసుకొచ్చి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పజెప్పారు. వారు 15 మాసాల వరకు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించిన తర్వాత, వారు ఈ రాష్ట్రాన్ని, ఈ పరిస్థితులను కంట్రోలు చేయలేక పోతున్నారనో ఏమో అధిష్టాన వర్గం సడన్‌గా మధ్యలోనే వారిని దించేసి , మీలా ప్రశాంతంగా కూర్చునే కిరణ్‌కుమార్ రెడ్డి గారిని ఈ ముళ్ల కిరీటం మీద కూర్చోబెట్టారు. ఆ ముళ్ల కిరీటం మీద కూర్చొని, ఒక్కొక్క ముల్లును పీక్కుంటుంటే, ఇంకొక ముల్లు తగులుతోంది. రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థ ఏ పద్ధతిలో నడుస్తోంది? రాష్ట్రంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి వచ్చిందా లేదా? ఈ రాజకీయ అనిశ్చిత పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ, మీ కేంద్ర నాయకత్వం కారణం కాదా? అనే విషయాన్ని మీరు ఎంత వద్దన్నా లేదన్నా కూడా ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలుసు.

రా.7.00

కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్ల ఈ రోజు ఈ రాజకీయ అనిశ్చిత పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రజలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాష్ట్రం వెనుకబడి పోతుంది. ఏ పనీ జరగడం లేదు. పాలనా వ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిందని రాష్ట్ర ప్రజలందరికీ, దేశ ప్రజలందరికీ తెలుసు. వాళ్లది రెండు కళ్ల సిద్దాంతమని అంటున్నారు. మీది నాలుగు కళ్ల సిద్దాంతం కదా. మరొక సిద్దాంతం ఒకరిది. మాది ఒకటే సిద్దాంతం . మాకు ధైర్యం ఉంది. ఏ పార్టీ అయినా ఒక ముఖ్యమైన సమస్యపై నిర్ధిష్టవైఖరి తీసుకోవాలి. సీట్లు గెలవ వచ్చు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ .....

(అంతరాయం)

ఉపన్యాసం కాదు. మీకు వాస్తవాలు చెబితే ఎక్కదు. ఎక్కించుకోకపోతే అడ్రస్ లేకుండా పోతారు. అందుకని, మీ అవకాశ వాద రాజకీయాల వల్ల ఈ రోజు రాష్ట్రంలో అనిశ్చితి పరిస్థితి ఏర్పడింది. ఇది వాస్తవమా, కాదా?

శ్రీ డి. శ్రీధర్‌బాబుః పెద్దలు రంగారెడ్డిగారి వెనుక కోటి మంది ప్రజలు ఉన్నారని అన్నారు. మొత్తం కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓటర్సు ఓటు వేసి ప్రభుత్వపరంగా పంపించడం జరిగింది. ఆ విధంగానే రెండవ సారి కూడా అధికారంలోకి రావడం జరిగింది. వారి కమ్యూనిస్టు పార్టీకి సంబంధించి వెస్ట్ బెంగాల్‌లో అడ్రస్ లేకుండా పోయింది. వారు మాకు చెప్పడమా? మేము వినాలా? ఆ పార్టీ వారు మాకు చెప్పడం ఏమిటి?

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మీరు 2014 కూడా చూడలేరు. మీరు అలాగే మాట్లాడండి. అక్కడే కూర్చుంటారు. మేము కూడా చెబుతున్నాము. ఈ రోజు అవిశ్వాస తీర్మానం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రతిపక్షాలకు సంబంధించి సిద్దాంతం లేకుండా ఐడియాలజీకి విరుద్ధంగా ఉన్నప్పటికీ ఓటు వేయడానికి ప్రయత్నం చేస్తున్నారంటే, ఎలక్షన్సు రావాలి, గెలుస్తాము, తిరిగి గెలిచి అధికారంలోకి రావాలని తప్ప, రైతుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః మేము అక్కడ 35 సంవత్సరాలు అధికారంలో ఉన్నాము. కొన్ని వాస్తవాలు చెబితే వినిపించుకోక పోతే ఎలా? మాకు వేరే ఉద్దేశము లేదు. మేము చెప్పే విషయాలు వాస్తవమా, కాదా అని ఆత్మపరిశీలన చేసుకోండి. గుండె మీద చేయి వేసుకొని ఆలోచించుకోండి. కిరణ్ కుమార్ రెడ్డి గారు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసిన తరువాత మంత్రుల యొక్క ప్రవర్తన ఎలా ఉంది? ప్రాంతాల వారీగా విడిపోయి ఆయన సమావేశానికి పిలిస్తే రాకుండా , కొంతమంది ఒక ప్రాంతం, కొంతమంది ఒక ప్రాంతానికి చెందిన వారు, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొని అవసరమైతే ప్రభుత్వాన్ని కూలుస్తామని, దింపుతామని అనలేదా? చెప్పండి. అనేక మంది కాంగ్రెస్ పార్టీ సింబల్ మీద గెలిచిన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఏ బొమ్మ పెట్టుకొని గెలిచారు, వారు స్వయంగా మీ నాయకత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టలేదా అని అడుగుతున్నాను. మీరు తిట్టుకుంటే ఏమి లేదా? మీరు ఆరోపణలు చేసుకుంటే ఏమి లేదా? మేము ఆరోపణలు చేస్తే తప్పా? అంటే మీరు ఎన్నైనా తిట్టుకోవచ్చు. జరుగుతున్న విషయం చెబుతున్నాను.

శ్రీ ఎస్. శైలజా నాథ్ః అధ్యక్షా, చాలా పార్టీల వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి విధానం ఏదీ ఉండదని అనుకుంటే , వారి నాయకుడికి పద్ధతి ఉండదు. సిపిఎమ్ పార్టీ వారు మాట్లాడేటప్పుడు కొంత శ్రద్ధగా వినాలని అనుకున్నాను. రైతాంగం గురించి ప్రజా వ్యతిరేక విధానాల గురించి మాట్లాడతామని, అదేదో కాంగ్రెస్ పార్టీ సలహాదారులాగా మాట్లాడడం అనేది నాకు కొంచెం బాధను కలుగ చేస్తుంది. మీ దగ్గర నుండి ఒక సహేతుకమైన మంచి మాట ప్రేలాపనలాగా కాని, ఇంతకు ముందు చెప్పారే మాది ఒకే విధానమని మాట్లాడతారని అనుకున్నాను. మా వాళ్ల గురించి , మా గురించి, మా ఎమ్.పి.ల గురించి, మా హస్తం గుర్తు గురించి వారెందుకు ప్రస్తావించాలి? వారొకసారి మాతో దోస్తీ కూడా చేసి ఉన్నారు. We are not expecting. బాబుగారు మాట్లాడితే ఏమి మాట్లాడినా గాలి మాటలు వినడానికి అర్థం చేసుకోవడానికి ఓపిక ఉంటుంది. కాని మీరు మాట్లాడితే ఎలా?

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డిః మేము ఏమి మాట్లాడాలో వ్రాసివ్వమనండి. ఆయన మా మాజీ కామ్రేడ్.

శ్రీ ఎస్. శైలజానాథ్ః మీరు వ్రాసివ్వమంటే వ్రాసి ఇస్తాము. మాకేమి అభ్యంతరం లేదు. మీ దగ్గర నుండి చాలా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః నేను మాట్లాడే దానిలో ఏ ఒక్కటి తప్పు ఉన్నా, అన్యాయంగా వాళ్ల మీద ఆరోపణలు చేశానని బయటి ప్రజలతో రుజువు చేయిస్తే నేను నా పదవికి రాజీనామా చేసి పోతాను. నేను మాట్లాడిన విషయంలో అన్యాయంగా ఆరోపణలు చేయలేదు. వాస్తవాలు చెబితే వినిపించుకోక పోతే ఎలా? శాసన సభను కనీసం సంవత్సరానికి 58 నుండి 60 రోజులు అయినా నడపాలి. కనీసం 35 రోజులు కూడా నడపలేక పోతున్నారు . డిబేట్సు లేకుండా, పద్దులన్నీ గిలెటన్ చేసుకొని వెళుతున్నాము. శాసనాలు ఏక పక్షంగా చేయడం జరుగుతుంది. ఇదీ శాసన సభ నడుస్తున్న తీరు. మీ ప్రభుత్వంలో రెండు వేల మంది పోలీసులను, మార్షల్సును పెట్టుకొని ఎందుకు నడప వలసి వస్తుంది? సెక్రటేరియట్‌లో వెయ్యి నుండి పదిహేను వందల మంది పోలీసులను పెట్టి నడిపిస్తున్నారు. మొదటి రచ్చబండ అన్ని కార్యక్రమాలకు వెళ్లాము. రెండవ సారి

రచ్చబండ కార్యక్రమానికి ఒకే రోజు మండల కేంద్రంలో జనం కంటే పోలీసులను ఎక్కువ మందిని పెట్టి గందరగోళం మధ్య రచ్చ రచ్చ చేస్తూ రచ్చబండ కార్యక్రమం చేసుకుంటున్నాము.

స్పీకర్‌గా కూర్చున్న మీకు రోజూ రాజీనామాలకు సంబంధించి అప్లికేషన్సు వస్తున్నాయి. కొంత మంది రాజీనామాలు ఇస్తున్నారు. మరల మీ దగ్గరకు వచ్చి వాటిని ఆమోదించ వద్దని పైరవీ చేస్తున్నారు. అటువంటి మానసిక ఒత్తిడి స్పీకర్ గారికి కూడా ఉంది. ముఖ్యమంత్రి గారిది ఒక్కటే బాధ్యత కాదు. మంత్రులది కూడా బాధ్యత ఉంది. మంత్రిగా పిసిసి అధ్యక్షులుగా ఉన్న వారికి కూడా బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎమ్ఎల్ఏలు అంతా ఆలోచించుకోవాలి. మనం రెండున్నర సంవత్సరాల కాలం నుండి ప్రభుత్వం ఏమి చేస్తుంది? మనం ఎలా ప్రవర్తిస్తున్నాము. ప్రాంతాల వారీగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నామా, లేదా? ఒకరినొకరు తిట్టుకుంటున్నామా , లేదా? ఈ రకమైన ఆలోచనలు చేయకండి. ఇక్కడ మా నోర్లు మూయించవచ్చు.

రా.7.10

అధ్యక్షా, బయట ఉన్న 8 కోట్ల ప్రజల నోళ్లు మూయించగలుగుతారా మీరు? నేనేమంటున్నానంటే, నిజంగా కాంగ్రెస్ పార్టీని కొంత కాలం బతికించుకోవాలంటే దయచేసి ఈ తప్పులను సరిదిద్దుకోండి. మీరందరూ యూనిటీగా పని చేయడానికి ఆలోచించి యూనిటీగా పనిచేస్తారా లేక ఇంకా చెల్లాచెదురు అయిపోతారో నిర్ణయించుకోవాలి. రాష్ట్రంలో ఈ అనిశ్చితి రావడం వల్ల ఉద్యోగులు ఆఫీసులలో పనిచేయడం లేదు. ఇదే అవకాశంగా తీసుకొని ఏ అధికారి, ఎక్కడా పనిచేయడం లేదు. వాళ్లు కూడా తప్పించుకునే పరిస్థితి సెక్రటేరియేట్‌లో పనులు జరగడం లేదు. కొంతమంది మంత్రులు సెక్రటేరియేట్‌కి వచ్చి కూర్చొని పనిచేసిన దాఖలాలు లేవు. మీరు ఆరోపణలు చేసుకున్నది వాస్తవం కాదా, సమావేశాలను బహిష్కరించింది వాస్తవం కాదా? మనకు పత్రికలున్నాయి, ప్రజలందరూ ఉన్నారు. రెండున్నర సంవత్సరాల కాలం వృధా అయిపోయింది. కిరణ్‌కుమార్ రెడ్డి గారిని ఒక్కరినే తప్పు పట్టడం లేదు. కిరణ్‌కుమార్ రెడ్డితోబాటు ఆయన మంత్రివర్గాన్ని, ఈ పార్టీని నడిపిస్తున్న రథసారథులు, ప్రజాప్రతినిధులు అందరూ ఆలోచించుకొని, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో మన ప్రభుత్వాన్ని నడపడంలో, శాసన సభను నడపడంలో, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాము. మనకు మనమే తిట్టుకొని, ఆరోపణలు చేసుకొంటున్నాము. మన రాష్ట్ర పరిస్థితి, ఢిల్లీ చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలన్నీ, నాయకుల వ్యవహారాలన్నీ వాటి చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఉంది. మీ కేబినెట్‌లో ఉన్న కొంత మంది మంత్రులు మరికొంత మంది మంత్రుల మీద ఆరోపణలు చేస్తున్నారు. ఇది వాస్తవం కాదా? ఏ విధమైన చర్య తీసుకుంటున్నారు? మేమేదైనా అడిగితే ఢిల్లీ నాయకత్వం చూస్తుందని చెప్పడం జరుగుతోంది. దీనికి కారణం రాజకీయ అనిశ్చితి. దీనిని తొలగించడానికి కాంగ్రెస్ పార్టీకి అధిష్టాన వర్గానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా , స్పష్టమైన విధానాన్ని తీసుకొని మా వైఖరి ఇది, మేము ఇది చేయబోతున్నాము, దీనికి కట్టుబడి ఉండాలి, ఆ విధంగా ఉండకపోతే చర్య తీసుకుంటామని చెప్పండి. ఆ విధంగా చెప్పే ధైర్యం కూడా మీ పార్టీకి లేదు. ఆ రకమైన వైఖరి ఉంటే రాష్ట్రంలో ఈ అనిశ్చిత పరిస్థితి తొలగి మామూలు పరిస్థితి వస్తుంది.

అధ్యక్షా, ప్రజా సమస్యలు. ఎప్పుడూ లేనంత కరవు ఇప్పుడు వచ్చింది. ఇప్పటికే 870 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. కాని, కరవు నిధులను ప్రకటించ లేదు. పంటలు నష్టపోయిన రైతాంగం

అప్పుల బాధ తట్టుకోలేక మానసికంగా బాధపడుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక్కడున్న వాళ్లలో ఎనభై శాతం మంది రైతు కుటుంబం నుండి వచ్చినవారే. మనం చూస్తున్నాము. రైతులు, కూలీలు దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. వీరిని ఆదుకోవడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారని మేము నిన్న డిమాండ్ చేస్తే దానికి సరైన సమాధానం చెప్పలేదు. వాళ్లకు ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించమంటే దానికి సరైన సమాధానం లేదు. అదే విధంగా వలసలు పోకుండా వారికి పని కల్పించాలి, ఆకలి చావులకు గురికాకుండా వాళ్లను కాపాడాలంటే నిన్న రిప్లైలో ఆ విషయాలు చెప్పలేదు.

అధ్యక్షా, సుమారు యాభై లక్షల మంది చేతివృత్తుల వారున్నారు. వారు పనులు కోల్పోయారు. అనేక మంది చేనేత కార్మికులు, గీత కార్మికులు వాళ్లందరికీ పనులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి పని కల్పించాలి. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేసి, రైతులు వ్యవసాయం చేసుకోడానికి, నాట్లు వేసుకోడానికి కృషి చేయాలి. ఆ విధంగా చేస్తే వారి పెట్టుబడులను కూడా తగ్గించడానికి అవకాశం ఉంటుంది. ఆ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి, రైతుల పనులకు ఉపయోగించే విధంగా చేయాలి. మనకు అతివృష్టి ఒక సంవత్సరం, అనావృష్టి ఒక సంవత్సరం వస్తుంది. వీటిని ఏ విధంగా తట్టుకోవాలని ఒక ప్లాన్‌ను సమగ్రంగా రూపొందించుకుంటే వర్షాలు లేకపోయినా కరవును తట్టుకోవచ్చు. వరదలు బాగా వచ్చినప్పుడు కూడా తట్టుకోవచ్చు. వరదలు బాగా వచ్చినప్పుడు అనేక జిల్లాలు నష్టపోతున్నాయి. ఊళ్లకు ఊళ్లు కొట్టుకుపోతున్నాయి, కుంటలు, చెరువులు తెగిపోతున్నాయి, పంటలు పాడైపోతున్నాయి. వరదలు వచ్చినప్పుడు సరైన పద్ధతులలో కరకట్టలను నిర్మించుకోవాలి. కాలువలను లైనింగ్ చేసుకొని, ఆ రకంగా పకడ్బందీగా వరదలను తట్టుకోవడానికి ప్రణాళికను రూపొందించుకోవాలి. ఆ రకంగా చేసినట్లయితే ఎన్ని వరదలు వచ్చినా, మనం నష్టపోకుండా తట్టుకునే అవకాశం ఉంటుంది. నేను నిన్న కూడా చెప్పాను. ఈ సంవత్సరం కృష్ణా, గోదావరి నదుల నుండి నాలుగు వేల టి.యం.సిల నీరు వృధాగా సముద్రం పాలయ్యింది. రిజర్వాయర్లలో ఎనభై శాతం నీళ్లను స్టోర్‌చేసుకున్న తరువాత ట్యాంకులను నిర్మించి మిగిలిన నీటిని ట్యాంకులలోకి మళ్లించినట్లయితే రెండు సంవత్సరాల కరవు వచ్చినా మనం తట్టుకోడానికి అవకాశం ఉండేది. అందుకని ముందస్తుగా గవర్నమెంట్‌కు ఒక ప్రణాళిక ఉండాలని తెలియజేస్తున్నాను. మీరు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దాని వల్ల కరవుకు గురైన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అధ్యక్షా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని చెప్పారు. వాళ్లు ప్రతి రోజూ దాని కోసం అదే పనిగా తిరు గుతున్నారు. అదే విధంగా మహిళలకు సంబంధించి అనేక విషయాలున్నాయి. మహిళల మీద రోజు రోజుకూ అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. వారి మొహాల మీద యాసిడ్ పోసి చంపుతున్నారు. శాంతిభద్రతల విషయంలో తగిన విధంగా వ్యవహరించడం లేదు. ఇవ్వాళ ప్రజలు, రైతాంగం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతి పై అయిదు లక్షల నలభై వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వాళ్లు 10-15 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారికి చట్టపరంగా ఏ విధమైన అవకాశాలూ కల్పించడం లేదు. ఈ ప్రభుత్వం జీ.ఓ.నెం.3 ని తీసుకురావడం జరిగింది, దానిని ఇంప్లిమెంట్ చేయడం లేదు. దానిని అమలు చేసి, ఆ ఉద్యోగుల సమస్యలను తీర్చండి. వాళ్లను రోడ్డుపాలు చేశారు. 104, 108 ఉద్యోగుల సమస్యలు ఎన్నో ఉన్నాయి. రెండున్నర సంవత్సరాల కాలం అంతా వృధా చేశారు. మీ ప్రవర్తన వల్ల, మీ విధానాల వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితికి మీ ప్రభుత్వమే కారణం. ఇప్పటికీ అదే కొనసాగిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారు. ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోంది. అందువల్ల ఈ అవిశ్వాస తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, సాధారణంగా అవిశ్వాస తీర్మానం మీద చర్చ జరుగుతుందంటే ముందు రోజు రాత్రి ముఖ్యమంత్రికి, ప్రతిపక్ష నాయకుడు చాలా ఆందోళనలో ఉండాలి. కాని రాత్రంతా నాకు చాలా ఆందోళన కలిగింది. నా ఓటు వల్ల ప్రభుత్వం పడిపోదు, నిలబడదు. కాని ధర్మా ధర్మ విచక్షణ, యుక్తాయుక్త విచక్షణలలో ఏది ధర్మం సంక్షోభ సమయంలో ఎలాంటి సంకేతాన్ని ఈ సభ నుండి ఈ రాష్ట్రానికి పంపించాలి అనేది రాత్రంతా నన్ను, నా సహచరులను కలచివేసింది. ఒక వికృతమైన రాజకీయ సంస్కృతి రాజ్యం ఏలుతున్న రోజులలో అనివార్యంగా వచ్చే సంక్షోభాన్ని మనం పెద్ద ఎత్తున ఈ రాష్ట్రంలో చూస్తున్నాము. ఆటగాళ్ల మార్పు తప్ప ఆట నియమాన్ని అలాగే కొనసాగిస్తే ఏమి జరుగుతుందో, అది మన రాష్ట్రంలోనూ, మన పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో కళ్లకు కట్టినట్లుగా కనబడుతోంది.

రా.7.20

యధార్థ వాదీ లోక విరోధి. నా మాటలు కఠినంగా ఉండవచ్చు గానీ చాలా మంచి హృదయంతో చెబుతున్నాను. అందువలన కొంచెం ఓపికగా వినాలి. ఇవాళ ఒకసారి పక్క రాష్ట్రాన్ని చూడండి, మన రాష్ట్రాన్ని చూడండి. ఏమి జరుగుతుంది? రాజకీయం అంటే కోటానుకోట్ల రూపాయల ఖర్చుతో ఓట్లు కొనుగోలు చేసే విషయం మనందరికీ తెలుసు. శాసన సభ్యులు పార్టీలకు అతీతంగా మరలా ఎన్నికలను ఎదుర్కోవడానికి లెక్కలు వేసుకొని ఇన్ని కోట్లు ఖర్చు అవుతుంది, ఎలా చేయాలా అని తలలు పట్టుకొని కూర్చొనే పరిస్థితి అన్ని రాష్ట్రాలలో వచ్చింది. దానికి ప్రధానంగా ఆజ్యం పోసింది మన రాష్ట్రమే. అనివార్యమనే భావన ఉండవచ్చు. ఏదో ఒక రకంగా డబ్బులు సమకూర్చుకోవాలి, అక్రమార్జన లేకుండా రాజకీయాలు నడపలేని పరిస్థితి కూడా చూడలేం. డబ్బుకు రాజకీయానికి అవినాభావ సంబంధం పెట్టేశాం. డబ్బులు లేకుండా రాజకీయం నడవదు. అందుకే నిజాయితీ గల రాజకీయానికి నిజాయతీ గల డబ్బు కావాలి. అక్రమ రాజకీయానికి అపారమైన అక్రమ సంపాదన కావాలనే పరిస్థితి కల్పించగానే మనం ఆశించినా, ఊహించినా, లేకున్నా వచ్చి తీరతాయి. అదే జరుగుతున్నది. ఇక ఈ నేపథ్యంలో దుష్పరిపాలన తప్పదు. ప్రజలను ఆకట్టుకోవాలంటే డబ్బులు ఇచ్చినా చాలదు కాబట్టి తాత్కాలికమైన తాయిలాలు ఇవ్వాలి. ఎన్ని తాయిలాలు ఇచ్చినా ఈ రోజు ఇచ్చింది ఈ రోజు మాత్రమే సంతృప్తిపడతారు. రేపు పొద్దున నిన్న ఇచ్చాం అంటే నిన్న అయిపోయింది, ఈ రోజు సంగతి ఏమిటని అడుగుతారు. ఇక ఇవన్నీ చేయకపోతే సమాజంలో విబేధాలను సృష్టించి అన్నకు, తమ్ముడికి మధ్య, కులాల పేరుతో, మతాల పేరుతో, భాష పేరుతో, ప్రపంచం పేరుతో ఉద్వేగాన్ని, ఉద్రేకాన్ని సృష్టించి దానిని ఓట్లుగా మార్చుకోవడంలో ఆరితేరాం. కానీ, భస్మాసుర హస్తం సృష్టించామంటే మనం ఆ భస్మాసుర హస్తానికే బలవుతాం. ఈ రోజు సంక్షోభం ఏమిటి? రెండు మౌలికమైన సంక్షోభాలు పట్టి కుదిపేశాయి. ఒకటి ప్రాంతీయ ఆందోళన తీవ్ర రూపం ధరించి ప్రజలు ఉగ్రరూపంలో ఉన్నారు, పులిమీద స్వారీ చేస్తున్నాం. ఎలా ప్రారంభమైందో సోదరుడు రాజేందర్ గారు చాలా చక్కగా పూస గుచ్చినట్లుగా చెప్పారు. మనం జనం జీవితంతో వికృతమైన రాజకీయ క్రీడ ఆడాం కాబట్టి ప్రారంభమైంది. వారు అధికారంలో ఉన్నప్పుడు మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే వారికి ఇక పగ్గాలు ఉండవు, మనకు భవిష్యత్తు ఉండదనే భయంతో ఇక్కడ కూర్చున్న వారు కావాలని సృష్టించారని చాలా స్పష్టంగా చరిత్ర చెబుతోంది. సమస్యలు మేం సృష్టించాం, తర్వాత అదుపు

చేస్తామంటే కుదరదు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. ఆ తరవాత రెండోసారి ఎన్నికైపోతారేమో, వారిని ఆపడం ఎట్లా అని ఇక్కడవారికి ఆ వెర్రి పుట్టింది. ఇక ప్రజల్లో నిజమో, అబద్ధమో తేడా లేదు. గెలుపోటములకు తేడా రెండు, మూడు శాతం కాబట్టి ఏదో ఒక రకంగా గెలుపు సాధించాలనే తపన ఉంది. అది చేయతగ్గదా, కాదా, వాస్తవాలా, కాదా, దీని పర్యవసానాలు ఏమిటి, మా పార్టీ ఏమవుతుంది, మన రాష్ట్రానికి, దేశానికి ఏమవుతుందనే ఆలోచన లేదు. రేపు పొద్దున అధికారం వస్తే చూసుకుందాం, మాకు అధికారం లేకుండా ఏమిటండీ ఈ మాటలు అనే ఈ సంస్కృతిని మనం బాగా వంట పట్టించుకున్నాం. దాని పర్యవసానంగా ఈ రాష్ట్రం, ఈ దేశం అతలాకుతలం అవుతుంది.

రెండో సంక్షోభం ఏమిటంటే, ఉదాత్తమమైన రాజకీయాలకు నెలవుగా ఉండాల్సిన పార్టీలు, చరిత్ర ఉన్న పార్టీలు, ఈ జాతి నిర్మాణం చేసిన పార్టీలు, ఈ రాష్ట్రానికి ఫెడరలిజం, ఒక మార్గాన్ని చూపిన పార్టీలు పూర్తిగా మార్గాన్ని కోల్పోయి అధికారమే లక్ష్యంగా మారిపోయాయి. ఐన్‌స్టీన్ ఒక మాట చెప్పారు. 20th century is a correct rise, the perfection of means and confusion of ends. సాధనలో పరిపూర్ణత సాధించాం, అధికారం పొందడంలో ఎన్ని రకాల మార్గాలున్నాయో వాటిలో పూర్తిగా ఆరితేరిపోయాం. అసలు ఎందుకు అధికారం, లక్ష్యం ఏమిటంటే, జనజీవితంతో ఏమి చేద్దామంటే అది తర్వాత చూద్దాం అనే ధోరణి చూసిన తర్వాత ఇంకా పార్టీలు ఏమి మిగులుతాయి? ఇవాళ మన రాష్ట్రంలో గానీ, కర్ణాటకలో గానీ పార్టీలను ఎవరైనా గుర్తిస్తున్నారా? పార్టీలంటే భయం, భక్తి ఉండదు, ఆ తరవాత కనీసం నాయకుడంటే భక్తి, భయం, గౌరవం ఉండదు. నా దగ్గర పది కోట్ల రూపాయలుంటే నీవు చెప్పేది ఏమిటి, ఆ కుర్చీలో నేను కూర్చోవచ్చు, నా డబ్బులతో నేను గెలుస్తాను, నీవు పో అని చెప్పే అహంకారం, నిర్లక్ష్యం పూర్తిగా ప్రబలిపోయింది. పూర్తిగా ఏ సంక్షోభాన్ని సృష్టించామో దానికి మనం బలవుతున్నాం. ఈ పరిస్థితే కొనసాగినట్లయితే దేశం మొత్తం బలవుతున్నది. ఈ నేపథ్యంలో పాపం కిరణ్‌కుమార్ రెడ్డి గారు సంవత్సరం క్రితం ముళ్ల కిరీటం నెత్తి మీద పెట్టుకున్నారు. అవును ముళ్ల కిరీటం పెట్టుకున్నారు. నిజానికి ఈ ఊబిలో కూరుకుపోయాక, వికృతమైన రాజకీయాలలో కొన్ని విలువలను పాటించడానికి ఆయన తహతహలాడుతున్నారు. మన మనిషి అయినా, పరాయి మనిషి అయినా, ఏ పార్టీ అయినా ప్రతి పార్టీలో మంచి మనుషులున్నారు. అందరూ చెడ్డవారు అనుకోవద్దు. బయటవారు మరింతగా రాజకీయాన్ని చులకన చేస్తున్నారు. కొత్త సంస్కృతి కాదా ఇది? ముతక సామెత ఒకటుంది. ఇంట్లో ఉన్నవాడు ఒకటంటే, బయటనుంచి వచ్చిన వారు మరో మాట అంటున్నారు, అందుచేత విబేధాలు ఎన్ని ఉన్నా కూడా వ్యక్తులలో మంచి ఉంటుందని గుర్తించాలి. ఆ ఆలోచనతో లోక్‌సత్తా గతంలో ఇతర పార్టీలకు చెందిన ఇద్దరు పెద్దలను సింహాద్రి సత్యనారాయణ గారిని, సిపిఎం కు చెందిన నర్రా రాఘవ రెడ్డి గారిని మచ్చ లేని రాజకీయాలకు ప్రతీకలుగా అస్త్రసన్యాసం చేసిన తరవాత వారిని గుర్తించి గౌరవించాం. కిరణ్ కుమార్ రెడ్డి గారు కచ్చితంగా ఇవాళ ఈ రాజకీయాలలో నిజాయితీగా ఇమడలేని పరిస్థితి ఉత్పన్నమైనా, నిజాయతీ కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నారు.

35 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా సమర్థుడిగా, నిజాయతీగా పని చేసిన ఒక వ్యక్తి ఆయన బతికి ఉన్న కాలంలో నేనెప్పుడూ అనేవాడిని. మీరు రెండు సార్లు రాజకీయంగా పొరపాట్లు చేసారు, రాష్ట్రానికి ద్రోహం చేశారు, మీ నిర్ణయాల వల్ల రాష్ట్ర రాజకీయం మారిపోయింది, మీరు సరైన నిర్ణయం తీసుకుంటే మీరే ముఖ్యమంత్రి అయ్యేవారు, రాష్ట్రం కాపాడపడి ఉండేదని ఆయనతో అంటే, ఆయనేమన్నారంటే, జయప్రకాశ్ గారూ, మీరు చాలా అభిమానంతో అన్నారు, ఆ రోజుల్లో కాబట్టి మంచి పనులు చేయగలిగాను, ఈ రోజుల్లో

పదవి వచ్చినా కూడా నా దుంప తెగిపోయేది, చెడ్డ పేరుతో పోయేవాడిని, కనీసం మంచిగా ఇలా పోనివ్వండని అన్నారు. అది వాస్తవం.

(అంతరాయం)

35 ఏళ్ల క్రితం అంటే మీరు పోల్చుకోగలరు కదా! ఆయనే జలగం వెంగళ రావు. ఈ నేపథ్యంలో కొన్ని అంశాలను చాలా నిర్దిష్టంగా మీ ముందుకు తీసుకొస్తాను. మొట్టమొదటిది చాలా మంది ఇక్కడ ప్రస్తావించారు. నేను పూర్తిగా అంగీకరిస్తున్నాను. ట్రెజరీ బెంచెస్ వారు దయచేసి ఇది తిట్టుగా భావించకుండి. ఈ విమర్శను సహృదయంతో స్వీకరించండి. కేబినెట్ వ్యవస్థలో, పార్లమెంట్ వ్యవస్థలో ఈ సభకు మంత్రివర్గం సమష్టిగా బాధ్యత వహించాలి. అంతర్గతంగా మీలో ఎన్నో రకాల సిద్ధాంతాలు, విబేధాలు ఉండవచ్చు. అధికారం కోసం ఆరాటం ఉండవచ్చు, ముఠాలు కూడా ఉండవచ్చు, రాజకీయాలలో ఇవి సహజం. ప్రపంచమంతా అలాగే ఉన్నాయి. దానిని ఎవరూ కూడా కాదనడంలేదు. కానీ కేబినెట్‌లో ఎంతైనా మల్లగుల్లాలు పడండి, ఎంతైనా పోరాడండి, విధానాల మీద రాజీ లేని పోరాటం చేయండి. ఒక నిర్ణయం తీసుకొన్న తర్వాత బయటకు వచ్చి సమష్టిగా ప్రజల దగ్గరకు రావాలి. కచ్చితంగా అది కొరవడింది. అది పత్రికల నుంచి వచ్చిన సమాచారమా, మరో సమాచారమా అని సాంకేతిక విషయాలలోకి మనం వెళ్లవద్దు. బహిరంగంగా మా కేబినెట్ ఎందుకండీ, జనం దగ్గర ఉన్నామని ఒక మంత్రి అంటుంటే, మా కేబినెట్ ఎందుకండీ అంటే, అసెంబ్లీ ఎందుకండీ అని శాసన సభ్యులు అంటే, పార్లమెంట్ ఎందుకండీ అని పార్లమెంటు సభ్యులంటే ఎందుకండీ ఈ రాజ్యాంగ వ్యవస్థ? బహిరంగంగా మంత్రివర్గ నిర్ణయాలను బయట వాదిస్తుంటే, మంత్రులు రాజీనామా చేసి పదవుల్లో ఉన్నారో, ఇంట్లో ఉన్నారో తెలియకుండా ఉంటే సమష్టి బాధ్యత ఎలా ఉంటుంది? ఈ మాటలు నేను ఊరికే అనడం లేదు. పారదర్శకత వేరు, నగ్నత్వం వేరు. పారదర్శకంగా ఉండండి, నగ్నత్వంగా ఉండకండి. మాకు నగ్నత్వం అక్కరలేదు.

పాలనా సమాచార హక్కును ఆనాడు తయారు చేస్తున్నప్పుడు నేను కొంత కీలకమైన పాత్ర వహించాను. ఆ అదృష్టం నాకు దక్కింది. ఆ రోజు చర్చ వచ్చింది. మంత్రివర్గ సమావేశంలో జరిగిన సంభాషణలు బయటకు రావాలా వద్దా, ప్రజలు ఎన్నుకొన్న కేబినెట్ గురించి ప్రజలకు పూర్తిగా తెలియజేయకపోతే ఎట్లా అని చాలా మంది సదుద్దేశంతో వాదించారు. అప్పుడు నేను వారికి స్పష్టంగా చెప్పాను. సమష్టి బాధ్యత వహించాల్సిన కేబినెట్‌లో అంతర్గతంగా ఉన్న విబేధాలు బయటకు వచ్చినట్లయితే ఆ పరిపాలన నడవదు, దేశంలో అరాచకత్వం ప్రబలుతుంది, నిర్ణయం ఏమి తీసుకున్నారో తెలుసుకొనే హక్కు మనకున్నది. ఎందుకు తీసుకున్నారో చెప్పే బాధ్యత, తెలుసుకొనే హక్కు మనకు ఉంది, వారేమి మాట్లాడుకున్నారో, ఎవరి మీద ఎవరికి ఏ రకమైన విసుర్లున్నాయో మనకు అనవసరం, ఆ రకంగా దేశం నడవదని చెప్పాను. ఆ స్పృహతో, ఆ స్ఫూర్తితో చెబుతున్నాను. కచ్చితంగా దాన్ని ప్రభుత్వం మాత్రం సవరించుకోవాలి.

రా.7.30

అవినీతి గురించి రాష్ట్రం అంతా కోడై కూస్తున్నది. దేశమంతా కోడై కూస్తున్నది. సరే కోర్టులకు వెళ్లారు. దాంట్లో తప్పెవరిది అనే విషయం లోకి నేను పోవడం లేదు. అధ్యక్షా, ఇన్ని కేసులు సిబిఐ విచారణ

చేస్తున్నప్పుడు హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వెళ్లినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా మీ అంతట మీరు ఎంత మంది అధికారుల మీద చర్య తీసుకున్నారో చెప్పండి. సిబిఐ వచ్చి వారిని ఇన్వెస్టిగేట్ చేయడమో, అరెస్టు చేయడమో కాదు. ఇన్ని కుంభకోణాలున్నాయని ఇంత గందరగోళం చెలరేగుతుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధికారంలో ఒక్కళ్లు కూడా తప్పు చేసారని సాక్ష్యాలు గానీ, వాటిని గురించి పట్టించుకోవాలన్న విచక్షణ గానీ కనిపించ లేదా? లేకపోతే వారి మీద పూర్తిగా పట్టు పోయిందా? వాళ్లను పట్టుకుంటే మీకు ఇబ్బంది ఉంటుందని బాధ పడుతున్నారా, లేకపోతే పరిపాలన మరచి పోయారా? ఒక్క కేసు చెప్పండి.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి సమాధానంలో ఈ సంవత్సర కాలంలో గానీ గత మూడేళ్ళ, రెండున్నరేళ్లలో గానీ అంతకు ముందు ఐదారేళ్లలో గానీ అసలు ఎన్ని కేసుల్లో ప్రాసిక్యూషన్ కోసం గానీ, ఇన్వెస్టిగేషన్ కోసం గానీ ఎసిబి నుంచి దరఖాస్తులు వచ్చాయి? ఆ కేసుల్లో ఏమి చేసారో ఒక్కసారి బయట పెట్టండి. అంటే పాలనా యంత్రాంగం ఎంత దుర్మార్గంగా ప్రవర్తించినా కూడా.... ఒక పెద్దాయన ఎమర్జెన్సీ కాలంలో పత్రికల నుద్దేశించి when you are asked to bend, you preferred to crawl అని అన్నారు. మీరు కాస్త ఒంగోండయ్యా అంటే వాళ్లు దేకటం మొదలు పెట్టారు. అంత దారుణంగా ఉన్నా కూడా కనీసం పాలన మీద పట్టు సాధించాలని, తప్పు చేసిన వాళ్లను గట్టిగా దండించే శక్తి మీకు లేకపోతే ఇంక పరిపాలన? ఎందుకండీ ఇంట్లో కూర్చోవచ్చు కదా? కారు కోసం, ఫోను కోసం, లైటు కోసమా ఇదంతా? ఎక్కడ మీరు అధికార యంత్రాంగాన్ని శాసిస్తున్నారో చెప్పండి. నిజంగా వివరాలిస్తే సంతోషిస్తాను. ఎన్నికైన ప్రభుత్వం అధికార విధానంలో శాసించాలని నిజాయితీని కాపాడాలని కోరుకునే వాణ్ణి. ఎక్కడ చేస్తున్నారు, ఎందుకు చేయడం లేదు?

అధ్యక్షా, ఇవాళ కాకపోతే రేపైనా మీరు ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి ఎసిబికి ఇప్పటికైనా గౌరవప్రదంగా మీరే ఇస్తే, బలవంతంగా ఇచ్చే పరిస్థితి లేకుండా ఒక బలమైన లోకాయుక్తను ఏర్పాటు చేయడానికి రాష్ట్రంలో మీరే ముందుకు వస్తే, ఎసిబికి పూర్తిగా స్వతంత్ర ప్రతిపత్తిని ఇచ్చి స్వతంత్ర ప్రాసిక్యూషన్‌ను ఏర్పాటు చేసి, ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి prevention of Corruption Act ని బలోపేతం చేసి, ఆస్తులు జప్తు అయ్యే ఏర్పాటు చేయాలి. ఏ శిక్ష ఉన్నా లేకపోయినా 15 ఏళ్లు జైలు శిక్ష ఉండాలి, ఎంత సంపాదించినా సరే అవినీతికి పాల్పడ్డట్లు రుజువు అయితే అవినీతి సంపాదనే కాదు, మొత్తం సంపాదన అంతా పోయి తరువాత తరాలన్నీ బికారులవుతారన్న భయం ఉంటే తప్ప ఇంక ఏ రకంగా అవినీతిని ఆపలేము. వీటికి మీరు పూనుకోండి. జరిగిందేదో జరిగి పోయింది. గతం గతం నాస్తి. ఇప్పటికైనా కొత్త చాప్టర్ రాద్దాం. లేకపోతే ప్రజల్లో విశ్వాసం ఉండదు.

అధ్యక్షా, అధికారం ఎంత కేంద్రీకృతమై పోయింది! ఎంత మంది శాసన సభ్యులనైనా అడగండి. ఏ చిన్న పని కావాలన్నా ఎంత ఇబ్బంది పడుతున్నారో కనుక్కోండి. జాతీయ స్థాయిలో ఒక ప్రముఖ నాయకులు నాతో ఒకసారి అన్నారు. నేను పేరు చెప్పదలచు కోలేదు. నేనేమీ ఆయన మీద ఆరోపణలు చేయడం లేదు. అయినా కూడా సాంప్రదాయం కాదని చెప్పడం లేదు. "నా నియోజక వర్గానికి వెళ్లాను. 5 రోజుల పాటు తిరిగాను. ప్రతి చోటా పది మంది, వంద మంది, వెయ్యి మంది మూకుమ్మడిగా వచ్చి చుట్టుముడుతున్నారు. ఒక కేసు పట్టించుకుంటే మరొక పది మంది వచ్చి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు. కాళ్లు చేతులు ఆడటం లేదు. నేనంటే అధికారం ఉంది కాబట్టి మంత్రికి ఫోన్ చేసి చెప్పి ఎంత పెద్ద పనైనా ఒకటో, రెండో చేయించు కోగలను అసలు ఎంపీలు ఏమి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అన్నారు.

అధ్యక్షా, అధికార పార్టీ శాసన సభ్యులను కనుక్కోండి. అధికార పార్టీ మంత్రులను కనుక్కోండి. మీ నియోజక వర్గాల్లో మీ మీ జిల్లాల్లో నిజంగా ప్రజలకు న్యాయం చేయాలంటే అధికార యంత్రాంగం మాట వింటోంది, మనం న్యాయం చేయగలుగుతున్నాం, వేలాది మంది వస్తున్నారు వాళ్లందరి సమస్యలు పట్టించుకోగలుతున్నాం, తృప్తిగా వారికి చెయ్యగలుగుతున్నామని గుండె మీద చేయి వేసుకొని ఒక్కర్ని చెప్పమని చెప్పండి. మీరు అధికారాన్ని కేంద్రీకరించి, ప్రతీదీ మన చేతుల్లో ఉందని భ్రమపడి ఏదీ జరగకుండా తిట్లు తిట్టించుకుని, తిడుతున్నారు కాబట్టి డబ్బులిచ్చి, అయినా ఓట్లు రావు కాబట్టి వాళ్లకు తాయిలాలు ఇచ్చి అయినా నష్టం జరుగుతున్నది కాబట్టి విభజనను సృష్టించి ఎంతకని వెళతాం. చివరకు ఈ ఉపద్రవాలు తప్పవు.

పంచాయతీ ఎన్నికలు ఆపేశారు. ఎన్నికల గురించి నేను మాట్లాడటం లేదు. అసలు అధికారాన్ని అక్కడ ఇద్దామంటే ఎందుకు ఇష్టముండదు? మీరు దాని వల్ల అధికారాన్ని కోల్పోవడం లేదు, పెత్తనం కోల్పోవడం లేదు. మీరు బాధలు తగ్గించుకుంటున్నారు, బరువు తగ్గించుకుంటున్నారు. బాధ్యత వాళ్లకిచ్చి తప్పు చేస్తే మీరు బెత్తం పట్టుకోండి. ప్రతి ఊరికి తలసరి వెయ్యి రూపాయలిచ్చి, ప్రతి వార్డుకి డబ్బులిచ్చి విధానాలు రూపొందించి తప్పు చేస్తే మీరు పైన బెత్తం పట్టుకోండి. అంతే గానీ బాధ్యత మన దగ్గర పెట్టుకొని పంచాయతీ వార్డు మెంబరు చేయవలసిన పని, ఎంఎల్ఏ దగ్గర పెట్టి సర్పంచ్ చేయవలసిన పని ఎంపీకి పెడితే అసలు మన పని చేసేదెవరు? ఎలా చేస్తారు, ఎలా సాధ్యమవుతుంది? అధికారాన్ని జనం చేతికి ఇవ్వడం మనకు అవసరం. వాళ్ల మీద దయా దాక్షిణ్యాలతో కాదు. ప్రజల్లో కాస్త తృప్తి కలాగలంటే, రాజకీయ విద్వేషాలు తగ్గాలంటే, కాస్త పనులు అవుతాయన్న సంతోషం కలగాలంటే , మీ విధానాలు సరిగ్గా అమలు కావాలంటే, మీ డబ్బు సద్వినియోగం కావాలంటే జనం చేతికి తలా వెయ్యి రూపాయల చొప్పున గ్రాంట్స్ ఇవ్వండి. విధానాలు రూపొందించండి, అధికారాన్ని ఇచ్చేయండి, బాధ్యత ఇచ్చేయండి, తప్పు చేస్తే బెత్తం పట్టుకోండి, బడితె పట్టుకోండి, వాళ్లందర్నీ జైళ్లకు పంపించండి, ఆస్తులను జప్తు చేయండి. అదీ పరిపాలించే తీరు తప్ప అన్నీ మీ చేతుల్లో పట్టుకుని అందరూ అసమర్థంగా ఉండి జనం చేత తిట్టించుకోవడం ఎందుకు అధ్యక్షా?

బయటకు వెళితే రాజకీయంలో ఉన్నామని అనగానే విపరీతంగా తిట్టి పోస్తున్నారు. వీళ్లు వాళ్లు అని చూడటం లేదు. బాబ్బాబు అని దణ్ణం పెట్టుకోవలసి వస్తున్నది. ఎట్లాగోఅట్లా తప్పించుకుని కారులోకి ఎక్కి హమ్మయ్య అనుకోవలసి వస్తున్నది. అధికారులకూ అట్లాగే ఉంది, నాయకులకు కూడా అట్లాగే ఉంది. అధ్యక్షా, మేమంతా శాచ్యురేషన్ స్థాయి (సంతృప్త స్థాయి) లో పథకాలను అమలు చేస్తున్నామని ఈ ప్రభుత్వం మళ్లీ మళ్లీ చెప్పుకుంటున్నది, వాస్తవం కూడా. కచ్చితంగా ఆకలి గొన్న వాళ్లకు ఆకలి బాధ తీర్చడం కోసం, బీదరికం బరువు కొంత తగ్గించడం కోసం పయత్నం చేయాలి. బీదరికం ఉన్న ప్రతి సమాజంలో ఇది అవసరం. కానీ 2 కోట్ల 25 లక్షలు..... సివిల్ సప్లైస్ శాఖా మంత్రి గారే చెప్పాలి, మొన్నటి లెక్కతో 2 కోట్ల 50 లక్షలు అయిందేమో నాకు తెలియదు, అన్ని తెల్ల కార్డులుంటే నేను నిజాయితీగా చెబుతున్నాను. మంత్రి గారి నియోజక వర్గంతో సహా, రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలో కొన్ని వేల బీద కుటుంబాలు మాకు తెల్ల కార్డు రాలేదని కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మరి ఇన్ని కోట్ల మందికి ఇస్తే అందరికీ ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ...... కేవలం ఒక్క బియ్యంలో సుమారుగా లెక్క వేస్తే రూ.8,000 కోట్ల పై చిలుకు ఖర్చు పెడుతున్నారు. ఇదంతా ప్రజా ధనం. పన్నుల రూపంలో వచ్చిన డబ్బు. మన బడ్జెటు ఇక్కడది కావచ్చు, కేంద్రం నుంచి కావచ్చు, ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే ఎక్కడకి వెళుతున్నది? ఇప్పటికి కూడా లక్షల మంది అర్హులైన వారికి అందక పోవడమేమిటి, అనర్హులకు అందక పోవడమేమిటి, ఎక్కడ ఉంది పొరపాటు?

అధ్యక్షా, అదే రీతిన ఖచ్చితంగా మీరు దేశంలో ఎక్కడా లేని స్థాయిలో  పింఛన్లు ఇచ్చారు. దాంట్లో అనుమానం లేదు. 70 లక్షల పింఛన్లు ఇచ్చారు. బహుశా ఈ మధ్య ఇచ్చిన పింఛన్లతో కలిపి 80 లక్షలు అయి ఉండవచ్చేమో నాకు తెలియదు. కానీ నేను స్వయంగా ప్రతి రోజూ చూస్తున్నాను. చూడగానే స్పష్టంగా తెలుస్తుంది ఎంక్వైరీ అక్కర లేదు. ఆ మనుషుల మొహం చూడగానే వారు నిరుపేదలు అని స్పష్టంగా అర్థమవుతుంది. అయినా ఇవ్వలేక పోతున్నాం.  రెండవ విషయం, ఒక చైనీస్ సామెత ఉంది మనందరికీ తెలుసు. ఆకలి గొన్న వాడికి చేపలు వండి కూర పెడితే ఆ రోజు ఆకలి తీరుతుంది. అంతటితో బీదరికం పోయిందా? చేపలు పట్టడం నేర్పి, గాలాన్ని ఇస్తే మీ మీద ఆధారపడకుండా నిరంతరం తలెత్తుకుని ధీమాగా బ్రతుకుతాడు. మన మీద ఆధారపడి ఓటు బ్యాంకులుగా మార్చుకుందామనా, బీదరికాన్ని శాశ్వతంగా కొనసాగిద్దామనా, లేకపోతే వాళ్లలో సంపాదించే శక్తిని పెంచి ఆత్మస్థైర్యాన్ని పెంచి సమాజంలో సగౌరవంగా మనుషులుగా నిలబడే శక్తిని ఇద్దామనా? అధ్యక్షా, రెండూ ఉండాలి కానీ రెండోది జరగడం లేదు.  నేను ఏ మాట చెప్పినా ఆధారాలు లేకుండా మాట్లాడను, వివరాల్లోకి వస్తాను.

అధ్యక్షా, చేపల కూర వండి పెట్టడం కాకుండా చేపలు పట్టే శక్తి రావాలంటే కేవలం ఈ పథకాలు చాలవు. ఈ పథకాలకు ఇన్ని వేల కోట్ల రూపాయలు మీరు ఖర్చు పెడితే... ఉదయం ప్రతిపక్ష నాయకులు చెప్పారు, ఇతర పెద్దలు చెప్పారు,  మీకు మద్యం విక్రయం మీద రాష్ట్రంలో ఆదాయాన్ని లెక్క పెట్టండి. మీకు నాలుగు రకాలుగా ఆదాయం ఉంది. లైసెన్స్ ఫీజు, ప్రివిలేజ్ ఫీజు, దాంట్లో మళ్లీ స్పెషల్ ప్రివిలేజ్ ఫీజు ఇంకొకటి ఉంది, ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్ ఈ నాలుగు ఎవరికీ అర్థం కాకుండా ఒక్కొక్క చోట ఒక్కో ముక్క వస్తుంది. నా బోటి వాళ్లు పొద్దున నుంచి సాయంత్రం దాకా కుస్తీ పడితే తప్ప ఎవరికీ అర్థం కాకుండా చాలా జాగ్రత్తగా పెడతారు. ఈ నాలుగు పన్నులను కలిపితే గత సంవత్సరం రూ.17 వేల కోట్ల ఆదాయం కేవలం పన్నుల రూపంలో వచ్చింది. ఈ ఏడాది రూ.20 వేల కోట్లు ఖచ్చితంగా వస్తుంది. ఎందుకంటే ఎక్సైజ్ శాఖ మిగతావి ఎట్లా ఉన్నా మా ఆదాయం బ్రహ్మాండంగా పెరుగుతున్నదని చెబుతున్నారు. రూ.20 వేల కోట్లు కేవలం పన్నుల రూపంలో మనకు ఇస్తుంటే త్రాగేది ఎంత? దాంట్లో బీదలు ఎందరు త్రాగుతున్నారు? మీరు ఇచ్చే సంక్షేమ పథకాలు ఎక్కడకు పోతున్నాయి? అంటే ఓటు బ్యాంకుల కోసం తప్ప వాళ్ల బ్రతుకులు బాగు చేయడం కోసమా? నిజాయితీగా చెప్పండి. అధ్యక్షా, చేపల కూర పెడుతున్నారా అని చూడాలంటే విద్య, ఆరోగ్యం విషయంలో తెలుస్తుంది. 2011వ సంవత్సరం లేటెస్ట్ గణాంకాలు నేను చూసాను. మన రాష్ట్రం అక్షర జ్ఞానంలో 31వ స్థానంలో ఉంది. మనతో బాటు కేవలం మూడు పెద్ద రాష్ట్రాలు జార్ఖండ్, బీహార్, రాజస్థాన్ రాష్ట్రాలున్నాయి. చెప్పండి. ఎవరికి సగర్వంగా ఉంది?

రా.7.40

సాంఘికంగా ఉత్తరాదితో పోలిస్తే ముందున్న రాష్ట్రం ఇవాళ జార్ఖండ్, బీహార్, రాజస్థాన్‌తో మాత్రమే అక్షర జ్ఞానంలో పోటీ పడుతుందంటే ఏమనుకోవాలి. అధ్యక్షా, పార్టీలను పక్కన పెడదాం. దీన్లో నాతో సహా మనందరికీ బాధ్యత వుంది. ఇక్కడ మనం తప్పు చేయడం లేదా? ఇక్కడ చేపల కూర వండిపెడుతున్నామా, పాఠాలు నేర్పుతున్నామా? అధ్యక్షా, అసర్ సర్వే అని ఒకటున్నది. ఆ సర్వేలో అక్షర జ్ఞానం లేని వాళ్ల గురించి వుంటుంది. పోనీ అక్షర జ్ఞానం ఉందనుకుంటుంటే నిజమైన గణాంకాలు పెద్దలు వరప్రసాదరావు గారికి తెలుసు. గతంలో వారు విద్యా శాఖా మంత్రిగా కూడా పనిచేశారు. 5 వ తరగతిలో రెండవ తరగతి స్థాయి చిన్న

పేరాగ్రాఫ్ చదవడం నూటికి నలభై మంది విద్యార్థులకు రాదు. వాళ్లు గవర్నమెంట్ స్కూల్లో గాని, ప్రైవేటు స్కూల్లో గాని చదువుతుంటారు. నూటికి 60 మందికి చిన్న లెక్క చేయడం గాని, భాగాహారం చేయడంగాని రాదు. 7 వ తరగతిలో కనీసం రెండేళ్లు పోయిన తరువాతైనా బాగుపడతారనుకుంటే 20 శాతం మందికి చదవడం రాదు, నలభై శాతం మందికి చిన్న భాగాహారం రాదు.

అధ్యక్షా, ఈ సభలో గాని, ప్రభుత్వ విధానంలో గాని, ముఖ్యమంత్రుల ప్రసంగాల్లో గాని మేము పాఠశాల విద్య బాగుచేయడం కోసం ఇదిగో మేము ఫలానా ఏర్పాట్లు చేశాం, గతంలో కంటే ఈ రకంగా చదువు బాగుందని చెప్పారా? ఒక్కసారైనా చెప్పండి. ఒక్క ప్రసంగం చేశారా? ఒక్క విషయంలో మాత్రం మేం బిల్డింగులు కడుతున్నాం, కాంట్రాక్టర్లను పెడతాం అని చెప్పడం తప్పితే ఎప్పుడన్నా అక్కడ విద్య బాగుండకపోవడానికి కారణం ఏమిటి? ఈ పిల్లల చదువు ఎట్లా పెంచుదాం, దానికి మార్గాలేమిటి, ఔట్ పాస్ పెరుగుతుందని ఒక్కరోజైనా మీరు చెప్పారా? పనిచేసే విషయం తరువాత, దాని మీద శ్రద్ధ ఎప్పుడన్నా చూపించామా?

అధ్యక్షా, ఇక ఆరోగ్యం సంగతి చెప్పనక్కరలేదు. సమయం లేదు కాబట్టి నేను చాలా సందర్భాల్లో చెప్పాను. ఒక్క మాటే. ఇక్కడ వున్న మనలో ఏ ఒక్కళ్లం కూడా మన మీద, మన పిల్లల మీద మమకారం వుంటే మనం ఎవ్వరం కూడా ఒక పిహెచ్‌సీకి గాని, సిహెచ్‌సీకి గాని వెళ్లి మనకు సమస్య వస్తే అక్కడ వైద్యం చేయించుకోవాలన్న సాహసాన్ని నాతో సహా ఎవ్వరం చేయం. ఎప్పుడో 62, 63 సంవత్సరాల క్రితం బ్రిటన్లో మనకంటే సంపద తక్కువున్నది. రెండవ ప్రపంచ యుద్ధంలో దేశమంతా కూడా కుప్ప కూలిపోయింది. తినడానికి తిండి కూడా లేక రేషన్లు కూడా ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. సాంకేతిక విజ్ఞానం లేదు. ఆనాడు నేషనల్ హెల్త్ సర్వీస్ పెట్టారు. ప్రతి ఒక్కళ్లికి ప్రధాన మంత్రి కొడుకు దగ్గర నుండి సామాన్యుడి కూతురి దాకా ప్రతి జబ్బుకి ఒక్క రూపాయి జేబులో నుండి ఖర్చుపెట్టకుండా మంచి ప్రమాణాల వైద్యం అందించడం ఎలాగో వాళ్లు చేసి చూపించారు. అనురెండ్ బేవాన్ చేసి చూపించాడు. ఇప్పటికి కూడా ఆ సంస్థ అద్భుతంగా వుంది. ఇప్పటికి కూడా అటువంటి ఆలోచన చేయమే! ఏదో ఒకటి ఆరోగ్యశ్రీ అన్నాం, అన్నింటికీ అదే శ్రీ అయ్యింది.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు 'రాజీవ్ యువకిరణాలు' అని ఒక మంచి పథకాన్ని ఈ మధ్య ప్రకటించారు. పేరేమైనా సరే వారి పార్టీ కాబట్టి వారు పెట్టుకుంటారు. ఖచ్చితంగా యువతకి నైపుణ్యం కావాలి, ఉపాధి కావాలి, ఆదాయం కావాలి. నేను పూర్తిగా ఈ పథకాన్ని సమర్థిస్తున్నాను. ఆ పథకాన్ని సమర్థించే వాడిగా ఒక కటువైన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

తొందరపడకండి. అధ్యక్షా.. ఇవన్నీ కూడా దొంగపత్రాలు. (కొన్ని పత్రాలను సభలో చూపించారు). దొంగ ట్రైనింగ్‌లు, నకిలీ ఉద్యోగాలు, దొంగ లెటర్ హెడ్స్ మీద చూపెట్టి ఆ కాగితాలతో డబ్బులు తీసుకుని రాజీవ్ యువకిరణాల క్రింద ఉద్యోగాలు పొందుతున్నారు. నేను మళ్లీ వీటిని వెరిఫై చేయించాను. చేయిస్తే, ఏం చేస్తున్నారు. మనం కొన్ని మంచి రూల్స్ పెట్టాం. 12.5 శాతం 8 వ వంతు డబ్బు మొట్టమొదటి నెల తరువాత ఇస్తాం. మరో 8 వ వంతు డబ్బు రెండో నెల తరువాత ఇస్తాం, 50 శాతం డబ్బు ఆ స్టూడెంట్‌కి, ఆ యువతీ యువకుడికి ఉద్యోగం వచ్చాక ఇస్తాం. మరో 25 శాతం ఉద్యోగంలో 3 నెలలు వున్న తరువాత ఇస్తాం.

శ్రీ బొత్స సత్యనారాయణ : అది ట్రైనింగ్ ఏజెన్సీ వాళ్లు చూస్తారు సార్.

డా. జయప్రకాశ్ నారాయణ్ : మరి వాళ్లకి డబ్బులిచ్చేది మనమే కదా! ఈ సర్టిఫికెట్లు చూసే కదా మనం డబ్బులిచ్చేది. ఇప్పుడు ఒక్క పేరు నాకు తెలుసు కాబట్టి ఆ పేరు నేను చెప్పొచ్చు. ఇవి మొత్తం.. ట్రైనింగ్ మాత్రమే కాదు, ఇదిగో ఉద్యోగాలున్నాయని కాగితాలు తీసుకుంటున్నారు, మళ్లీ ఇదిగో చేర్చుకున్నాం జీతమింత అని కాగితాలు చూపిస్తున్నారు, చాలా పకడ్బందీగా చేస్తున్నారు. మళ్లీ కాగితాలు తీసుకుంటున్నారు, డబ్బులు తీసుకుంటున్నారు. అధ్యక్షా, మంచి ఉద్దేశంతో పెట్టిన మంచి పథకం ఇది. చాలా పకడ్బందీగా చేస్తే ఈ రాష్ట్రంలో యువతకి ఆశాకిరణంగా వుండేటటువంటి పథకమిది. అలాంటిది మనకెంత సత్సంకల్పం వున్నా కూడా తొందరపాటుగా అంకెలు చూపించాలన్న కోరిక వుంటే, నాక్కూడా చాలా పెద్ద ఎత్తున చేయాలన్న కోరిక వుంది. I don't want to dream small. కానీ, ఆ తొందరపాటులో చివరికి మొత్తానికే చెడ్డ పేరువచ్చి, యువతకి నిరాశ కలిగి, ఈ పథకం నిర్వీర్యం అయిపోయి మళ్లా ఎవ్వరూ చేపట్టకుండా వుంటే రాష్ట్రం చాలా నష్టపోతుంది. కాబట్టి, దయచేసి లోతుగా వెళ్లండి.

ఉదాహరణకి జాతీయ స్థాయిలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్ఎస్‌డిసి) అని ఒక కార్పోరేషన్ పెట్టారు. ఈ మధ్య కాలంలో వారు కార్పోరేట్స్‌తో కూర్చుని మామూలు ప్రభుత్వ పథకాల్లాగా కాకుండా, ప్రైవేటు రంగంతో కలిసి పెద్ద ఎత్తున ట్రైనింగ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. వారితో కూర్చోండి. కొంచెం లోతుగా వెళ్లండి. సంకల్పం మంచిది కాబట్టి నిధులు ఇంకా ఎన్నైనా వస్తాయి. ప్రధాన మంత్రి పథకం నుండి నిధులు కొన్ని వేల కోట్లు వస్తాయి. డబ్బులకు కొరత లేదు. ఇది కావాలని చాలా కాలం గట్టిగా పోరాడిన వాళ్లలో నేను కూడా ఒకడిని.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : జయప్రకాశ్ నారాయణ్ గారూ.. Please conclude. Time constraint వుంది కాబట్టి..

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, నేనెక్కడా సమయం వృధా చేయడం లేదు. ఒక్కమాట అదనంగా మాట్లాడటం లేదు.

MR. DEPUTY SPEAKER: No.. No.. I am not saying that. Please conclude.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, చివరి రెండు అంశాలకు వస్తున్నాను, ముగిస్తాను. వ్యవసాయం గురించి నేను ఎక్కువ మాట్లాడదల్చుకోలేదు. ఎందుకంటే నిన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది, నేను చెప్పదల్చుకున్నవన్నీ చాలా స్పష్టంగా చెప్పాను. సోదాహరణంగా గణాంకాలతో సహా చెప్పాను. కానీ క్లుప్తంగా రెండు అంశాలు చెబుతాను. ఒక విదేశీ సుప్రసిద్ధ ప్రపంచ పత్రిక చాలా ఏళ్ల క్రితం ఒక మాట రాసింది. భారతదేశంలో పార్టీలు, అధికారులు, పాలకులు అందరూ కూర్చుని స్వాతంత్ర్యం వచ్చిన నాడే భారతదేశంలో వ్యవసాయాన్ని నాశనం చేద్దామని కుట్రపన్ని వుండినట్లయితే ఏ జరిగిందో, అదే ఇప్పుడు వ్యవసాయానికి జరిగిందని వాళ్లు రాశారు. కుట్ర పన్న లేదు, అలాగే భారతదేశంలో ఏ పార్టీ కూడా రైతులను చెడగొట్టాలని అనుకోదు. నాకే మాత్రం అందులో అనుమానం లేదు. ఇవాళ ఆదాయం ఎక్కడి నుంచి వున్నా కూడా మనమందరం కూడా ఆ మూలాల నుండి వచ్చిన వాళ్లమే. కానీ, మన విధానాలు చాలా మూర్ఖమైనవి,

లోపభూయిష్టమైనవి. వ్యవసాయాన్ని నాశనం చేసి, రైతులకు ఆదాయం లేకుండా చేసేవి. నిన్న ఈ వివరాలన్నీ చాలా స్పష్టంగా చెప్పాను, ఇప్పుడు లోతుగా వెళుతున్నాను.

రెండవ అంశం ఏమంటే, ప్రతిపక్ష నాయకులు ఇవాళ జాతీయ స్థాయిలో రిటైల్ ట్రేడ్ అనే ఒక అంశాన్ని గురించి ప్రస్తావించారు. అధ్యక్షా, రైతుకు ఆదాయం రావాలి, వినియోగదారుడికి ధర తగ్గాలి. ఇవాళ రైతుకు తక్కువ ఆదాయం వస్తోంది, వినియోగదారుడికి ధర ఎక్కువ అవుతోంది. మధ్యలో మార్జిన్స్ అన్నీ కూడా చాన్నాడంత రిటైల్ ట్రేడ్ వుండి, ఈ మధ్యవర్తులు తీసుకుంటున్నారు, దళారీలు తీసుకుపోతున్నారు. మనమందరం దళారులు పోవాలని చెప్పి ఎంతకాలం నుండి ఎన్నిసార్లు అన్నాం. అది పోవాలంటే రిటైల్ ట్రేడ్ కావాలి. ఇది ఎఫ్‌బిఐనా, ఇండియన్ ఇన్వెస్ట్‌మెంటా నాకు సెకండరీ అది. అనిల్ అంబానీయో, ధీరూభాయ్ అంబానీయో, అమెరికాలో మరో చోట వున్న వాడికంటే ఎక్కువా కాదు, తక్కువా కాదు. మన దేశంలో ఏం జరుగుతోంది? పిల్లి నల్లదా, తెల్లదా కాదు. పిల్లి ఎలుకలను పట్టుకుంటుందా, లేదా అన్నదే ముఖ్యం. ఇవేళ రైతులకు మార్కెట్లో వంద రూపాయలకు ఏదైనా ఉత్పత్తిని అమ్మితే రైతులకు 35 రూపాయలు సగటున లాభం వస్తుంది. కొన్ని కుళ్లిపోయే పంటలకు కొన్ని సీజన్లలో రైతులకు 15, 20 రూపాయలొస్తున్నాయి. ఇది దేశ వ్యాప్తంగా అధికారికంగా వచ్చిన సమాచారమిది. దీన్ని పెంచాలి, వినియోగదారుడికి ధర తగ్గించాలి. తగ్గించాలంటే లాజిస్టిక్స్ చేంజ్ కావాలి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః నల్లపిల్లి అడ్డం రాకూడదు సార్.

డా. జయప్రకాశ్ నారాయణ్ ః ఓ.కె. ఏం ఫర్వాలేదు. నాకు ఆ మూఢ నమ్మకాలు లేవు. పిల్లి ఎలుకలను పట్టుకుంటే చాలు. అలాంటిది ఏమౌతోంది అధ్యక్షా? ఇవేళ ఎన్డీఏ అధికారంలో వుంటే నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ పాటికి వాళ్లు ఎఫ్‌డిఐ తీసుకునివచ్చేవాళ్లు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో కూర్చుని ఖచ్చితంగా వాళ్లని విపరీతంగా తిట్టిపోసేది, అవిశ్వాస తీర్మానం పెట్టేది. ఏమిటిది అధ్యక్షా? ఏమి రాజకీయమిది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్ జయప్రకాశ్ నారాయణ్ గారూ..

డా. జయప్రకాశ్ నారాయణ్ః అయిపోయింది అధ్యక్షా. ముగింపుకు వస్తున్నాను. పంచాయతీ రాజకీయం చేస్తే, మనం ఏ పని అధికారంలో వుంటే చేస్తామో, ఆ పనే ప్రతిపక్షంలో వున్నప్పుడు ఎదిరించి, మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ పనే చేసి, మళ్లీ వాళ్లు ఎదిరించి ఇద్దరూ కూడా ఒకళ్లనొకళ్లు దెబ్బ కొట్టుకుని దేశాన్ని నాశనం చేస్తే, నాశనమయ్యేది కోట్లాదిమంది భవిత.

అధ్యక్షా, ఇరవై ఏళ్ల క్రితం కంప్యూటర్లు వస్తే ఉద్యోగాలు పోతాయని సమ్మెలు చేసారు గుర్తుందా? నాకు ఎన్నో సందర్భాల్లో జరిగినట్లు గుర్తుంది. ఆనాడు, కంప్యూటర్లు వస్తే లాభమేమిటో పాపం తెలిసిన జనం లేరు. వాళ్లు మౌనంగా వున్నారు. ఈ సమ్మె ప్రభుత్వానికి, వాళ్లకు మధ్య అయ్యింది. ఇవాళ కంప్యూటర్లతో లాభం లేదని ఎవరినైనా అనమనండి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, భయాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటే దేశానికి నష్టం, వ్యవసాయానికి నష్టం. ఖచ్చితంగా చిన్న చిన్న వ్యాపారస్తులను కాపాడుకోవాలి. ప్రపంచమంతా చిన్న వ్యాపారస్తులు నష్టపోలేదు. ఎందుకంటే రిటైల్ ట్రేడ్ 30 శాతం పెరుగుతుంది. ఆ వ్యాపారంలో ఉన్నటువంటి షేరు ప్రస్తుతం వున్నటువంటి సాంప్రదాయ వ్యాపారస్తులకు ఉంటుంది.

పెరుగుతున్న దాంట్లో ఎక్కువ వాటా కొత్తగా వచ్చే రిటైల్ ట్రేడ్‌కి వెళుతుంది. దానివల్ల దేశమంతా బాగుపడుతుంది. కాబట్టి మనం ఏది ప్రతిపాదిస్తున్నామో, ఏ లక్ష్యాలను కోరుతున్నామో, ఏ మార్గాలను సూచిస్తున్నామో వాటిపై లోతుగా ఆలోచించాలి.

రా.7.50

అధ్యక్షా, నగరాలు నరకం అవుతున్నాయి. చాలా అంశాలున్నాయి. కానీ, ఒక్క సమస్య గురించే మాట్లాడతాను. హైదరాబాదు నగరాన్ని తీసుకుంటే.. మెట్రోపోలిటన్ వాటర్ సప్లై బోర్డు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, అమ్మ బాబు సంస్థలు. కన్వర్జెన్స్ కావాలి. ఒకే ఒక్క సంస్థ కావాలి. స్థానిక ప్రభుత్వాలలో ప్రత్యక్ష ఎన్నికలను పెట్టండి. అన్ని సంస్థలను కలపండి. తప్పు చేయకుండా నివారించే ఏర్పాట్లు చేయండి. వార్డు స్థాయిలో అధికారాలను ఇవ్వండి. ప్రజలకు తృప్తినివ్వండి తప్ప, నగరాలను నరకం చేయకండి.

రాజకీయాల్లో రెండు అంశాలు ఉంటాయి. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అది వాళ్లకిద్దాం.. ఓట్లు తీసుకుందాం అనేది. అది సహజమైన ఆలోచనే.. నేను కాదనటం లేదు. కానీ, ప్రజల భవిష్యత్తుకి ఏది అవసరమో.. దాని వైపుకి ప్రజలను ప్రేరేపిద్దామనేది లేకపోతే.. కేవలం ఈరోజు తెలిసో తెలియకో ప్రజలు మనలను కోరుకుంటున్నారు. కాబట్టి, దాని ప్రక్కనే వెళ్లదాం.. రేప్పొద్దున ఏది అవసరమో.. దాన్ని గురించి పట్టించుకోవద్దంటే.. నాయకులుకారు. వెనుక నడిచే వాళ్లవుతారు. నాయకుడనే వాడు ధైర్యంగా ప్రజలకు ముందుండి మార్గాన్ని చూపిస్తూ నడిపిస్తాడా? వెనకుండి.. గొర్రెలాగా నడుస్తాడా? ఈ పార్టీ ఆ పార్టీ అనే తేడా లేకుండా తేల్చుకోవాలి. ఈ నేపథ్యంలో ఎయిడ్స్ అనే ఒక కవి సెకండ్ కమింగ్ అనే ఒక పద్యంలో ఇలా రాసాడు. The best lack all convictions and the worst are full of passionate intensity. అత్యుత్తములు పిరికి పందలైన భీరువులుగా కూర్చుంటే, దుర్మార్గులు దుస్సాహసానికి వొడికడుతున్నారని రాసాడు. ఈ రోజు మనకు కన్విక్షన్, సంకల్పం రెండు కావాలి. రెండో ప్రక్క ధైర్యం కూడా కావాలి. నాయకత్వంలో కన్విక్షన్, ప్యాషన్ ఈ రెండు కలవకుండా దేశానికి మార్గాన్ని చూపించలేము. అందుకని, ఒక సుప్రసిద్ధ కవి జోసెయా గెల్‌బర్ట్ హెలెన్ ఒక గొప్ప పద్యాన్ని చెప్పారు. క్లుప్తంగా వివరిస్తాను.

ఈ రోజు మన రాష్ట్రం మన దేశం రాజకీయ సంక్షోభానికి అద్దం పడుతున్నది. God give us great men. Sir, a time like this demands strong minds, great hearts, true faith and ready hands. Men whom the lust of office does not kill. Sir, we need men whom the lust of office does not kill. Men whom the spoils of office does not buy. Sir, men whom the spoils of office does not buy. Men who possesses opinions and a will, men who love honour and who will not lie. Men who stands before a demigod and drown his treacherous quackeries without blinking. అన్నింటికంటే ముఖ్యంగా టాల్ మెన్ అండ్ ఉమెన్.. ఆ రోజు వందేళ్ల క్రితం మెన్ మాత్రమే ఉన్నారు, మహిళలు మన్నించాలి. Tall men, Sun crowned .. సూర్యుడ్ని కిరీటంగా ధరించిన వాడు. Fully above the fog.. మబ్బుల్ని ఛేదించిన వాడు. In Public duty and in private thinking అది ఈరోజు కావాలి. ఈ రోజు ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలి. ఈ నేపథ్యంలో కట్టమంచి రామలింగా రెడ్డి గారు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నప్పుడు ఆయన దగ్గరకు ఇద్దరు ప్రొఫెసర్లు వెళ్లారట. ఒక ప్రొఫెసరు రెండవ ప్రొఫెసరు మీద అయ్యా.. ఆయన అసలు పని చేయడు.. బద్ధకంగా ఉంటాడు.. గూడుపుఠానీలు కడతాడని చెప్పాడట.. రెండవ ప్రొఫెసరు అయ్యా..

ఆయన అందరి మీద పోట్లాడతాడని మొదటి ప్రొఫెసరు మీద ఫిర్యాదు చేశాడట. ఈ రెండు సమస్యలను మౌనంగా విన్న కట్టమంచి రామలింగా రెడ్డి గారు – మూడవ రోజు ఇద్దరినీ పిలిచాడట. పిలిచి.. ఏమయ్యా .. ఇద్దరూ ఒకళ్ల మీద ఒకళ్లు చెప్పారు. మొత్తం చాలా సావధానంగా విన్నాను. విని ఒక విషయాన్ని తెలుసుకున్నాను. మీరిద్దరూ పూర్తిగా నిజమే చెప్పారు.. అన్నారట.

అధ్యక్షా, ఈ రోజు రెండు పక్షాలు చాలా బలమైన వాదనలను వినిపించాయి. రెండు పక్షాలు కూడా కొన్ని నిజాలు చెప్పారు. రాజకీయం కదా అని అన్నీ అబద్ధాలు చెప్పారనుకోవడానికి వీల్లేదు. రెండు పక్షాలలో కూడా నిజమున్నది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః అర్థం కాలేదని చెప్పారు కదా! (మైకు లేకుండా)

(అంతరాయం)

డా.జయప్రకాష్ నారాయణ్ ః అధ్యక్షా, సంక్షోభం ఎప్పుడు కూడా గొప్ప అవకాశాన్ని ఇస్తుంది. 20 ఏళ్ల క్రితం ఆనాటి సోవియెట్ యూనియన్‌లో ఇలాంటి సంక్షోభం ఉన్నది. సంక్షోభం ఉంటే.. ప్రతి వాడు ఎవరో దేవుడు వస్తాడనీ.. ఎవరో వస్తారని ఎదురు చూశారు. ఏ రకంగా మార్చాలన్న ప్రయత్నం వాళ్లు చేయకుండా కూర్చున్నారు. ఆ నేపథ్యంలో మాస్కోలో ఒక రేషన్ షాపు ముందు రొట్టె ముక్కల కోసం కొన్ని వందల మంది క్యూలో నిల్చున్నారట. పేరుకి అగ్ర రాజ్యం కానీ పిల్లలు ఆకలితో నకనకలాడుతుంటే రొట్టె ముక్కల కోసం ఎదురు చూస్తున్నారు. కొన్ని గంటల తరబడి గడ్డ కట్టే చలిలో నిలబడ్డారు. మన యువ ఎమ్మెల్యేలలో ఒకరి మాదిరిగా వారిలో ఒక యువకుడికి బాగా పౌరుషం వచ్చింది. అగ్ర రాజ్యంలో తిండి లేక నకనక లాడటం ఏమిటి ఛీ.. సిగ్గుపడుతున్నాను. చలిలో ఇంత సేపు నిలబడటం ఏమిటి? పోయి ఆ జనరల్ సెక్రటరీని చంపేసి వస్తానని పరిగెత్తాడట. మిగిలినవాళ్లందరూ మౌనంగా ఉన్నారు. ఏమి మాట్లాడితే ఏమవుతుందోనని. రెండు గంటల తరువాత ఆ కుర్రాడు తిరిగొచ్చాడట. తిరిగి వచ్చిన తరువాత, మిగిలిన వాళ్లందరు చూట్టూ చేరి ఏమయ్యా ఏమయ్యింది.. చంపేశావా జనరల్ సెక్రటరీని ఏమైందని అడిగారట. ఆ కుర్రాడు చెప్పాడట.. ఏం చంపడమయ్యా బాబూ .. చంపుదామని వెళ్లానా.. తీరా అక్కడకు వెళ్లితే .. అక్కడ ఇక్కడికంటే పొడుగాటి క్యూ .. ఉందని చెప్పాడట. అది విని ఆ దేశ ప్రజలు నవ్వుకున్నారు గానీ, సకాలంలో ఎవరూ స్పందిచలేదు. నేను వినంమ్రంగా కోరుతున్నాను. మనం సకాలంలో పార్టీలకు అతీతంగా, ఈ రాష్ట్రంలో, దేశంలో సంక్షోభాన్ని గుర్తించి, దానిని ఎదుర్కొనడం కోసం యువత ఆశలను తీర్చడం కోసం, వారిలో మరలా రాజకీయాల పట్ల దేశం పట్ల, విశ్వాసాన్ని పునరుద్ధరించడం కోసం మనం దూరదృష్టితో చర్యలను చేపట్టకపోతే, అనివార్యంగా వచ్చే మార్పును మనం తట్టుకోవాల్సి వస్తుంది. ఆనాడు ఆ దేశంలో ఆ ప్రయత్నం చేయలేదు కాబట్టి 1991 లో మార్పు అనివార్యంగా వచ్చి, ఆ దేశం కుప్ప కూలిపోయింది. నాగరికత స్తంభించింది. ఆ దేశం 15 ముక్కలై పోయింది. ఆ పొరపాటు జరగకుండా ఈ దేశాన్ని ఈ రాష్ట్ర ప్రజలను కాపాడతారని ఆశిస్తూ, ఇద్దరూ కూడా సగం నిజం చెప్పారు కాబట్టి, రెండు పక్షాలకు ఓటు లేకుండా తటస్థంగా ఉండాలని నిర్ణయించుకుంటూ మీకు నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై.ఎస్.విజయమ్మ ః అధ్యక్షా, ఈ రోజు మాట్లాడడానికి సమయం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలను తెలుపుతున్నాను. ఈ రోజు నాకు ఇది ఒక దురదృష్టకరమైన దినంగా నేను భావిస్తున్నాను.

ఎందుకంటే, ఎప్పుడూ.. ఆయన (వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు) అసెంబ్లీలో మాట్లాడేటప్పుడు ఇంట్లో కూర్చొని వినేదానిని. ఈ రోజు ఇక్కడకు వచ్చి మాట్లాడాల్సిన పరిస్థితి, విధిలేని పరిస్థితుల్లో నేను ఇక్కడకు రావడం, చాలా బాధాకరంగా ఉంది. అంతేకాకుండా, 2009 ఎలక్షన్స్ అప్పుడు, ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైనప్పుడు, ఆయన ఒక్కడే ఈ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి, గెలిచినా ఓడినా ఆయనదే బాధ్యతని చెప్పి, కాంగ్రెస్ పార్టీని విజయ పథంలో నడిపించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ రోజు ఆ ప్రభుత్వం మీద పెట్టిన అవిశ్వాస తీర్మానం పైన మాట్లాడాల్సిన పరిస్థితి నాకు రావడం చాలా బాధాకరంగా ఉంది. ఈ రోజు మాట్లాడటానికి కూడా నాకు మాటలు రావడం లేదు. కానీ, ఈ రోజు రైతులు కోసం అవిశ్వాస తీర్మానాన్ని పెట్టామంటున్నారు. ఉదయం నుండి నేను వింటున్నాను. నేనెప్పుడూ ఇక్కడికి వచ్చి వినలేదు. ఇక్కడికి రావడం ఇదే ప్రథమం. ఈ రోజు ఉదయం నుండి వింటున్నాను. ఇటువైపు కాంగ్రెస్ పార్టీ వాళ్లు రాజశేఖర రెడ్డి గారిని తలుచుకుంటున్నారు, అటు వైపు తెలుగుదేశం పార్టీ వాళ్లు రాజశేఖర రెడ్డి గారిని తలుచుకుంటునే ఉన్నారు.

ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేటప్పుడు.. ఆయన రైతుల కోసం ఈ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టినట్లుగా విన్నాను. కానీ వారు ఈ రోజు మాట్లాడిందంతా రాజశేఖర రెడ్డి గారి గురించే మాట్లాడారు. అంటే రాజశేఖర రెడ్డి గారి మీద అవిశ్వాసం పెట్టారా? రైతుల కోసం, రైతు కూలీల కోసం అవిశ్వాసం పెట్టారా? అని నేను అడుగుతున్నాను.

(సభలో చప్పట్లు)

అంటే ఆయన కూడా 9 సంవత్సరాలు ప్రభుత్వం చేసినప్పుడు, ఆయన చేసిందంతా.. ఆయన చేస్తే మంచి.. వేరే వాళ్లు చేస్తే మంచిది కదా? వేరే వాళ్లు చేస్తే అవినీతా అని ఆయనను ప్రశ్నిస్తున్నాను.

రా.8.00

అంటే పచ్చ కామెర్లు ఉండే వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని సామెత అంటారు కనుక ఆ విధంగా ఆయన ఊహిస్తున్నారా? రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయి దగ్గర దగ్గర రెండున్నర సంవత్సరాలవుతున్నది. ఈ రోజు ఆయన గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. ఆయన గురించి సిబిఐ ఎంక్వైరీలు, కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. ఏ పార్టీకి చెందిన వారైనా వారికి నేను చెప్పేదేమిటంటే ఎవరికి ఏ విధమైన సాక్ష్యాలున్నా కూడా కోర్టుకు, సిబిఐకి అందించాల్సిందిగా కోరుతున్నాను. ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు రాజశేఖర్ రెడ్డి గారిని తిడుతూవుంటే ఎవరూ మాట్లాడలేదు. ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం అంత కష్టపడినా కూడా ఆయన గురించి వ్యక్తి గతంగా మాట్లాడితే స్పందిస్తున్నారు కానీ ఆయన గురించి మాట్లాడితే మాత్రం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎవరూ స్పందించడం లేదు. అసెంబ్లీలో ఇది వినడానికి నాకు చాలా బాధగా ఉన్నది. రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంత కష్ట పడ్డారో ఆయన సుదీర్ఘ రాజకీయ పోరాటంలో ఇరవై అయిదు సంవత్సరాలు ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలు, నిరాహార దీక్షలు, వందల మైళ్ల పాద యాత్రలు చేయడంలో ఆయన ఎంత కష్ట పడ్డారనేది నేను ప్రత్యక్షంగా చూశాను. భార్యగా ఆయన పడిన కష్టం నాకు తెలుసు గనుక చెబుతున్నాను.

ఆయన చేసిన పోరాటాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో పథకాలకు రూపకల్పన చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పెట్టని పథకాలు రాజశేఖర్ రెడ్డి గారు పెట్టారు. ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి గారు పథకాలు నడిపించినంతగా ఇప్పుడు ఏ పథకం ఆ విధంగా అమలు కావడం లేదని నేను చెబుతున్నాను.

తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం పెడితే ఎందుకు మద్దతిస్తున్నారని అడిగారు. వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు కనుక ఆయన ప్రజలకిచ్చిన వాగ్దానంలో అవిశ్వాసం పెట్టాడానికి మా పార్టీకి బలం లేదు కనుక ఇప్పుడున్న ప్రభుత్వం సరిగా పథకాలు అమలు పర్చనందున ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఎవరు అవిశ్వాసం ప్రవేశపెట్టినా కూడా ఆ పార్టీకి మా ఎమ్మెల్యేలు సపోర్ట్ చేస్తారని చెప్పడం జరిగింది. ఆ మాటకు కట్టుబడే ఈ రోజు అవిశ్వాసానికి మద్దతివ్వడం జరుగుతున్నది. ఎవరు అవిశ్వాసం పెట్టారన్నది కాదు, రైతుల కోసం, రైతు కూలీల కోసం, పేదల పక్షాన పెట్టిన అవిశ్వాసానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్నది.

కాంగ్రెస్ పార్టీకి మేం ఎందుకు మద్దతివ్వడం లేదనేది కూడా మీ ద్వారా వారికి విన్నవించుకోవాలనుకుంటున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్తు ఫైల్‌పై మొదటి సంతకం చేయడం జరిగింది. అదే రోజు కరెంటు బకాయిలు, ఋణాలు కూడా రద్దు చేయడం జరిగింది. ఆయన ప్రభుత్వంలోనే రైతులకు గిట్టుబాటు ధరలు ఉండటం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలు పెట్టడం జరిగింది. ఆయన పరిపాలనలో సకాలంలో వర్షాలు పడటం కూడా జరిగింది. మరి ఇప్పటి ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తున్నదని నేను అడుగుతున్నాను.

రాజశేఖర్ రెడ్డి గారి పాలనలో వరి గిట్టుబాటు ధర రూ.1400/- నుంచి రూ.1500/- ఉండేది. ఇప్పుడది రూ.700/-మాత్రమే ఉన్నది. అలాగే పత్తి క్వింటాలుకు రూ.6 ,000/- ఉంటే ఈ రోజు రూ.3,500/- ఉన్నది. అప్పుడు పసుపు క్వింటాలుకు రూ.16,000/- ఉంటే ఇప్పడు రూ.5,000/- మాత్రమే ఉన్నది. అప్పుడు పొగాకు క్వింటాలుకు రూ.13,500/- ఉంటే ఇప్పుడది రూ.6,500/- మాత్రమే ఉన్నది. చెరకు ధర ఆ రోజు రూ.2,200/-, చక్కెర ధర కిలోకు రూ.23/- మాత్రమే ఉండేంది. ఈ రోజు కూడా చెరకుకు రూ.2,000/-, రూ.2,200/- ఉంటే చక్కెర కిలో ధర మాత్రం రూ.34/- ఉన్నది. రాజశేఖర్ రెడ్డి గారు 2009 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ప్రజలకు రెండు వాగ్దానాలు చేయడం జరిగింది. ఒకటి ఉచిత విద్యుత్తును ఇస్తామని, రెండు రెండు రూపాయలకు కిలో బియ్యం కుటుంబానికి ముప్పై కిలోలిస్తామని వాగ్దానం చేశారు.

రాష్ట్రంలో ఎన్నడూ లేనిది లక్ష ఎకరాలలో క్రాప్ హాలీడే ప్రకటించడం జరిగింది. ఈ రోజు గిట్టుబాటు ధరలు సరిగా ఉండటం లేదు, ఎరువుల ధరలేమో ఆకాశాన్నంటుతున్నాయి. రైతు కూలీ రూ.100/- కూడా గిట్టుబాటు కావడం లేదు. రైతులేమో ఇవ్వలేని స్థితిలో ఉన్నారు.

రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా కరెంటు బిల్లులు ఎక్కువ చేయలేదు. ఈ రోజు కరెంటు బిల్లులు ఎక్కువ చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు భరోసాగా ఉండేవారు. అటువంటి భరోసా రైతులకు ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని నాకు తెలుస్తున్నది. అవే గాకుండా మిగిలిన సంక్షేమ పథకాలు చూస్తే రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని ఒక

కుటుంబానికి ముప్పై కిలోలు ఇస్తామని వాగ్దానం చేశారు. 2009 సంవత్సరంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఈ ప్రభుత్వం అమలు పర్చలేక పోయింది. కానీ రూపాయికి కిలో బియ్యం పథకం ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది, చాలా సంతోషం, అదైనా సరిగా అమలు చేయాలని నేను కోరుకుంటున్నాను.

రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీని పెట్టి కార్పోరేట్ వైద్యాన్ని ఉన్న వారికి, లేని వారికి సమానమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశ పెట్టడం వలన కొన్ని లక్షల మందికి ఆరోగ్యం బాగు పడింది. కానీ ఇప్పటి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నుంచి ఎన్ని రకాల రోగాలను తొలగించిందనేది తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

108 వాహనాలు ప్రాణదాతగా ఉండేవి. అవి ఇప్పుడు ప్రాణదాతగా ఉండటానికి అవకాశం లేదు. ఎందుకంటే ఎవరైనా అత్యవసర పరిస్థితులలో ఫోన్ చేస్తే డీజిల్ లేదని చెబుతున్నారు. అలాగే 104 సంచార వైద్యం ఏమైందని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు పాదయాత్రలు చేసేటప్పుడు పెన్షన్ల గురించి వృద్ధులు వెలిబుచ్చిన ఆవేదనలను ఆయన ఇంటికొచ్చిన తర్వాత కూడా అవి గుర్తు చేసుకుంటే కళ్లు చెమర్చేవి. తెలుగు దేశం పార్టీ హయాంలో ఒక గ్రామానికి పది, పదిహేను మందికి మాత్రమే పెన్షన్లు ఇచ్చేవారు, ఇంకా ఇతరులెవరైనా వచ్చి మాకు పెన్షన్ కావాలని అడిగితే, సంబంధిత అధికారులు చెప్పే సమాధానమేమిటంటే ఇప్పటివరకు పెన్షన్ తీసుకుంటున్న వారిలో ఎవరైనా చనిపోతే మీకిస్తామని వారు చెప్పేవారనే విషయాన్ని నాకు చెప్పి వృద్ధులు చాలా బాధ పడ్డారనే విషయాన్ని కూడా ఇంటికొచ్చాక నాకు చెప్పారు.

అటువంటిది వారు ముఖ్యమంత్రి అయిన తర్వాత శ్యాచురేషన్ పేరుతో ఎంత మందికి పెన్షన్లు అవసరమో అంత మందికి ఇవ్వడం జరిగింది. వృద్ధాప్య పెన్షన్ రూ.75/- నుంచి రూ.200/-, వికలాంగుల పెన్షన్‌ను రూ.500/- చేయడం జరిగింది. ప్రతి నెలా ఒకటవ తారీఖున జీతం ఇచ్చినట్లుగా పెన్షన్‌లను ఇచ్చే ఏర్పాటు చేశారు. ఇప్పటి ప్రభుత్వం ఎన్ని పెన్షన్‌లను క్యాన్సిల్ చేసి ఉంటారని నేను అడుగుతున్నాను. ఒక లక్షా యనభై వేల మంది వికలాంగులకు పెన్షన్‌లు క్యాన్సిల్ చేయడం జరిగింది. పెన్షన్‌కు అర్హులైన వారికి కార్డ్స్ రాసేటప్పుడు వారి వయసు సరిగా చెప్పలేకపోయినందు వలన అటువంటి కార్డ్స్ వయసు తక్కువ ఉన్నదని, ఎక్కువ ఉన్నదని ఎన్నో కార్డ్స్‌ను ఈ ప్రభుత్వం తీసివేయడం జరిగింది.

రాజశేఖర్ రెడ్డి గారి టైంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టారు. అప్పుడు కట్టిన ఇళ్లకు ఇంకా బిల్లులు రాలేదని నా దగ్గరికి వచ్చి అడుగుతుంటారు. అంటే అప్పుడు కట్టిన ఇండ్లకు కూడా ఇంకా బిల్లులు రాలేదని తెలుస్తున్నది.

అంతే కాకుండా, మహిళలను లక్షాధికారులను చేయాలని ఆయన తపించేవారు. ఇప్పుడు మహిళలకు వడ్డీ లేని ఋణాలిస్తామని చెబుతున్నారు చాలా సంతోషం. అవి సక్రమంగా నడిపించాలని కూడా కోరుతున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి అటు పేద పిల్లల తల్లి దండ్రులకు ఇటు పేద పిల్లలకు మంచి మంచి చదువు చదువుకోవాలనే ఒక భరోసా ఉండేది. ఈ రోజు ఆ భరోసా లేకుండా పోయింది. ఇప్పుడు వివిధ రకాల లిమిటేషన్స్ పెట్టి చాలా వరకు తీసివేయడం జరుగుతున్నది. అలాగే రాజశేఖర్ రెడ్డి గారు

మరణించిన తర్వాత వారి మరణం తట్టుకోలేక కొన్ని వందల మంది చనిపోయారు. కాంగ్రెస్ పార్టీ వారు రాజశేఖర్ రెడ్డి మా నాయకుడు, మా నాయకుడు అని చెబుతున్నారు. కానీ మరణించిన ఏ ఒక్క కుటుంబాన్నైనా మీరెవరైనా వెళ్లి పరామర్శించారా అని అడుగుతున్నాను. వై.యస్.ఆర్ అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే వై.యస్.ఆర్ అనే విధంగా ఆయన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారు. ఇంకా వచ్చే రెండు ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించే స్థితిలో కాంగ్రెస్ పార్టీని పెట్టి వెళ్లారు.

రా.8.10

కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారికి ఏమి చేసింది. ఏమి బహుమానం ఇచ్చిందని నేను అడుగుతున్నాను. లేదంటే ఎఫ్.ఐ.ఆర్.లో ఆయన పేరు చేర్చడం, భూ కేటాయింపుల్లో హౌస్ కమిటీని వేయడం వంటివే కాంగ్రెస్ పార్టీ ఆయనకిచ్చిన బహుమనమా, అని నేను అడుగుతున్నాను. అంతే గాకుండా ఆయన కుటుంబాన్ని పార్టీ నుంచి బయటకు పంపించడం కూడా పార్టీ ఆయనకిచ్చిన బహుమానమా, అని కూడా నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని వెలివేసినట్టుగా, పొమ్మనలేక పొగ బెట్టినట్టుగా పంపించే స్థితికి తెచ్చింది. అంటే పిల్లిని ఒక రూమ్‌లో బంధించి, దాన్ని కొడితే, ఆ పిల్లే పులి అవుతుందనే సామెత తరహాలో జరిగింది. అంటే మా ఇంటిపై, ఆస్తులపై కావాల్సినన్ని సోదాలు జరిపించి, ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసి పార్టీ నుండి బయటకు పంపించడం జరిగింది. అలాంటి ఆ పార్టీకి చెందిన నాయకులే మరల ఈ రోజున మాట్లాడుతున్నారు. ఏమనంటే, పదవుల కోసమే పార్టీ నుండి జగన్ బయటకు పోయాడని, జగన్ ఎమ్మెల్యేలకు ప్యాకేజీలు ఇస్తున్నారనేటటువంటి నానా రకాల మాటలు మాట్లాడుకోవడం ఈ రోజు ఉదయం నుండి నేను వింటున్నాను. ఆ మాటలు విని నాకు చాలా బాధేస్తోంది. ఎందుకు ఆ విధంగా మాట్లాడుకుంటూ మాపై నిందలు వేస్తున్నారనే బాధ కూడా నాకు కల్గుతోంది. అలాంటి మాటలు అసెంబ్లీలో మాట్లాడుకోవడం నేను ఎప్పుడూ విన లేదు, చూడ లేదు కూడా.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారు ఇష్టపడి పేదల అభ్యున్నతి కొరకు అమలు చేసిన పథకాలను నీరుకారుస్తున్నది. జనం గుండెల్లో నుంచి ఆయన ప్రతిరూపాన్ని శాశ్వతంగా తుడిచి వేయాలని చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అది ఒక నీచమైన సంస్కృతి అని నేను మీ ద్వారా సభకు విన్నవించుకుంటున్నాను.

అంతేగాకుండా కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షంతో కుమ్మక్కైనట్టుగా అంటే ఒక వర్గం మీడియాతో కలిసి రాజశేఖర్ రెడ్డి గారు సంపాదించుకున్న పేరు ప్రతిష్టలను దిగజార్చడానికి చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. ఆ విషయం కూడా నాకు బాధవేస్తుంది. చంద్రబాబు నాయుడు గారి విషయానికొస్తే, ఆయన పార్టీ ప్రభుత్వం గతంలో అధికారంలో ఉండగా, వ్యవసాయం దండగ అని ఆయన చెప్పిన సందర్భం ఒకటి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వ శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు, మోత్కుపల్లి నర్సింహులు, డి. నరేంద్ర కుమార్, శ్రీమతి డి. అనసూయ తదితరుల చేత సభకు అంతరాయం)

ఆ రోజున ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచిస్తే, ఉచిత కరెంటు ఎందుకివ్వాలని, కరెంటు తీగలపై బట్టలు ఆరేసుకోవడానికేననే విధంగా ఆనాటి ముఖ్యమంత్రి, శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన సందర్భం ఒకటి ఉంది. అంతే గాకుండా, రాష్ట్రంలో రైతుల

ఆత్మహత్యలు జరుగుతున్నాయని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలుగు దేశం పార్టీకి సూచిస్తే, అలా ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం వల్ల ఆత్మహత్యలు ఇంకా పెరగడానికి ఆస్కారం ఉంటుందనే విధంగా వారు ఆనాడు మాట్లాడారు. వారి ప్రభుత్వ కాలంలో వచ్చిన కరవులో రైతులు తీసుకున్న ఋణంపై ఒకసారైనా వడ్డీ మాఫీ చేయాలనే ఆలోచన అసలు ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి రాలేదని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. వారి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా దృష్టి కేంద్రీకరించ లేదు. అలాంటి ఆనాటి ముఖ్యమంత్రి మరియు ఈనాటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఒక వింత అని చెప్పక తప్పదు. అయిననూ వారు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం రైతుల సమస్యల కోసం కాబట్టి మేము ఆ అవిశ్వాసానికి మద్ధతునిస్తున్నాం.

అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం ఆరు మాసాల క్రిందట కూడా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెడతానని చెప్పారు. ఆ మాటలను వారు రాష్ట్రంలో సంభవించిన జల్, లైలా తుఫాన్‌ల సందర్భంగా చెప్పడం జరిగింది. కానీ ఆ సమయంలోనే అవిశ్వాస తీర్మానాన్ని ప్రభుత్వంపై ప్రవేశపెట్టినట్లైతే, అంటే చిరంజీవి గారు ప్రజా రాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయకముందు, తగిన సంఖ్యా బలంతో ఆనాడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోయేదని నేను అనుకుంటున్నాను.

నేను సభాముఖంగా ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇంతవరకు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారిని ఇష్టం వచ్చినట్టుగా ఎన్ని మాటలు అంటుంటే కూడా నేను నిశ్శబ్దంగా వింటూ కూర్చున్నాను. మీరు చెప్పిన విషయాలన్నింటిని నేను ఓపికగా విన్నాను. ఇప్పటికీ కూడా అవిశ్వాస తీర్మానం విషయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడికి చిత్తశుద్ధి లేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే, ఇప్పుడు కూడా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిని అభిమానించే శాసన సభ్యులపై అనర్హత వేటు వేసి, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చాలని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారు కల్సి ఆడుతున్న నాటకమని నేను అనుకుంటున్నాను.

(అధికార పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, రవాణా శాఖ మంత్రి, శ్రీ బొత్స సత్యనారాయణ తన స్థానంలో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు)

అధ్యక్షా, ఏది ఏమైనా, ఎవరు ఎన్ని మాటలు మాట్లాడుతూ, ఎన్ని రాజకీయాలు చేసినా, ఎవరు స్వార్థపూరితంగా ఆలోచించినప్పటికీ, నైతిక విలువలకు, విశ్వసనీయతకు, సిద్ధాంతాలకు కట్టుబడి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిని అభిమానించే శాసన సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుకుంటున్నాను. అట్లాగే వై.ఎస్.ఆర్. ఆశయాలను నిర్వీర్యం చేసే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి, పేదలను, రైతులను విస్మరించిన ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయవల్సిందిగా నేను వై.ఎస్.ఆర్. సహచరులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మనల్ని పది కోట్ల మంది ప్రజలు చూస్తున్నారని, హృదయాంతరంగాలను చూసే దేవుడు చూస్తున్నాడని ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు కూడా వారి, వారి మనస్సాక్షిని అడిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయవల్సిందిగా నేను మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతిమంగా చేప్పేదేమిటంటే, ఇది ఒక చారిత్రాత్మక సంఘటన. ఎందుకంటే, రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా వై.ఎస్.ఆర్.ను అభిమానించే శాసన సభ్యులు విలువలకు, విశ్వసనీయతకు, సిద్ధాంతాలకు కట్టుబడి, అనర్హత వేటు పడినా ఫర్వాలేదని, ఒక వేళ ఉప ఎన్నికలు వస్తాయని తెలిసినా కూడా వాళ్లంతా భయపడ కుండా ఓటు వేస్తున్న వై.ఎస్.ఆర్. సహచరులందరికీ నా హృదయ పూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. వాళ్లనందరినీ ప్రజలు హృదయాల్లో చిరస్థాయిగా ఉంచుకుంటారని కూడా నేను విశ్వసిస్తున్నాను. అసెంబ్లీ వేదిక ద్వారా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షంగా, రైతు పక్షంగా ఎప్పుడు నిలబడుతుందని, ఎప్పటికీ కూడా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాలు ఏవైతే పేద ప్రజల హృదయాలను తాకాయో, ఆ పథకాలు, కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విఘ్నంగా కొనసాగించాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ: అధ్యక్షా, ఇప్పుడే అవిశ్వాసం మీద మాట్లాడినప్పుడు ఈ చర్చలో భాగంగా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలు మాట్లాడడం జరిగింది. వారు మొదటి పర్యాయం శాసన సభకు వచ్చారు. వారు తొలిసారిగా సభలో ప్రసంగిస్తున్నారు. మేడెన్ స్పీచ్ ఇస్తున్నారు. చాలా సంతోషం. అందుకే వారి ఉపాన్యాసాన్ని శ్రద్ధతో వినాలనేది మన పార్లమెంటరీ సాంప్రదాయం. అదే విధంగా ఎక్కడ కూడా వారి ఉపన్యాసానికి ఇంటర్‌వెన్షన్ చేయకూడదనేది కూడా పార్లమెంటరీ సాంప్రదాయమే. అయితే, ఆ సాంప్రదాయం ప్రకారం, ఈ రోజు వారి ఉపాన్యాసాన్ని సభలోని గౌరవ సభ్యులందరు కూడా వినడం జరిగింది. కానీ, వారి మాటల్లో వాస్తవికతను ఆలోచించుకోవాలనే విషయాన్ని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని అప్రస్తుతమైనప్పటికి, శాసన సభకు సంబంధం లేనప్పటికీ కూడా చెబుతున్నదేమిటంటే, జగన్మోహన్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు పంపించేశారని, కాంగ్రెస్ పార్టీ పొమ్మనలేక పొగ పెట్టి పంపించిందనేటటువంటి విషయాలను వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు మాట్లాడారు. కానీ, రాజశేఖర్ రెడ్డి గారితో మాకున్న సంబంధాలు వారికి తెలుసు. రాజశేఖర్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీతో, శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వంలో వారు ఎన్ని సందర్భాల్లో రాజశేఖర్ రెడ్డి గారికి ఏ విధమైన గౌరవాన్ని వ్యక్తిగతంగానో, కుటుంబ పరంగానో ఇచ్చిందో, ఏ సందర్భంలో వారికి రాష్ట్ర నాయకత్వం అప్పజెప్పిందో, ఎన్ని పర్యాయాలు నాయకత్వం వారికి అప్పజెప్పినప్పటికీ కూడా వారి నాయకత్వంలో పార్టీ ఎన్నో అపజయాలను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు కూడా, ఆయన నాయకత్వంలోనే రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఆయనను గౌరవించినటువంటి విషయాలు కూడా అందరికీ తెలుసు. వాటిని గురించి మనం పదే, పదే చెప్పుకోవల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. అయినప్పటికి కూడా జగన్మోహన్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీని పొగపెట్టి పంపించిందా, లేదా రాజకీయ దురుద్దేశంతో, ప్రజాస్వామ్యం వచ్చినప్పటికీ కూడా రాజరికపు పరిపాలన చేసుకోవాలనే ఆలోచనతో లేదా ఆ కుర్చీ నాకో, లేదా శాశ్వతంగా నా కుటుంబ సభ్యులకే ఉండాలనో, ఏ విధమైన ఆలోచనతో చేశారనే విషయాన్ని ఒకసారి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సభాముఖంగా వారిని నేను కోరుతున్నాను. దయచేసి గౌరవ సభ్యులందరు కూడా వారికిస్తున్న గౌరవాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. మేమంతా ఈ రోజు మొట్ట మొదటిసారిగా శాసన సభలో మా దివంగత నాయకుడి భార్య సభకు వచ్చిందని, సభలో ప్రసంగిస్తుందనే గౌరవంతో మేమంతా కూడా ఆలోచిస్తున్నాం.

రా.8.20

ఈ రోజు వారు చెబుతున్న మాటలు విన్నట్లయితే సంక్షేమ కార్యక్రమాల గురించి చెబుతున్న మాటలు వాస్తవంగా ఆలోచించి మాట్లాడుతున్నారా అని అనిపిస్తుంది. సుమారు 24 లక్షల మంది పేద విద్యార్థుల కోసం సంక్షేమ పథకాలను పెట్టడం జరిగింది. ఆ పథకం ప్రకారంగా ఈ రోజు వరకూ ఆ కార్యక్రమాలు కొనసాగిస్తూ రూ.3,500 కోట్లు ఈ ప్రభుత్వం వెచ్చిస్తున్న విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కావాలంటే పదండి, అందరం బయటకు వెళ్లి చూద్దాము. ఏ ఒక్కరైనా రాలేదని చెబితే తల వంచుకుంటాము. మేము చేయని పనిని చేసామని చెప్పము. చేసిన తరువాతనే చెబుతాము. చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెప్పదు. ఎక్కడా పెన్షన్స్ ఇవ్వలేదని ఇందాక అన్నారు. విజయమ్మ గారు నియోజక వర్గానికి వెళ్లారు. రచ్చబండ కార్యక్రమంలో ఆ రోజు ఇచ్చిన పెన్షన్స్ ఎవరు ఇచ్చారు. మా ఇంట్లో ఇచ్చారా? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిన్నారా? అవన్నీ ఏమి మాటలు?

ఈ రోజు ఒక విషయాన్ని చెప్పాలని అనుకుంటున్నాను. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి గురించి ఎవరూ స్పందించలేదని విజయమ్మ గారు అంటున్నారు. ఇందాక ఆర్థిక శాఖామాత్యులు మాట్లాడితే ఒకరైనా అది తప్పు అని అన్నారా, గుండెల మీద చేతులు వేసుకొని చెప్పమనండి. రాజశేఖర రెడ్డి గారు అక్కడ కూర్చున్నప్పుడు, చంద్రబాబు నాయుడు గారు అప్పట్లో మాట్లాడుతూ పరిటాల రవి హత్య కేసులో రాజశేఖర రెడ్డి గారిని ఉద్దేశించి ఏమన్నారంటే, నీ కొడుకు హంతకుడని చెప్పారు. అప్పుడు ఆయన హంతకుడు కాదని ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు ఆ నాడు చెప్పారు. ఆ విషయాన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు హంతకుడు అన్న చంద్రబాబు నాయుడు గారే తీర్మానాన్ని పెడితే మీరంతా ఓటు వేయడానికి తయారుగా ఉన్నారు. హంతకుడు కాదని కిరణ్ కుమార్ రెడ్డి గారే అన్నారు. ఆ విషయాన్ని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సోనియా గాంధి నాయకత్వంలో కలిసి కట్టుగా 10 కాలాలపాటు ఉండాలని రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాము. ఆయన 1 అయితే, నేను విడిగా సున్నా. వారితో నేను కలిస్తే 10 అయింది, పొన్నాల లక్ష్మయ్య కలిస్తే 100 అయింది, కన్నా లక్ష్మీ నారాయణ కలిస్తే 1000 అయింది, డెప్యూటీ సియం కలిస్తే 10000 అయింది. ఈ విధంగా అందరూ కలిసి ముందుకు వెళుతున్నాము. ఈ అవకాశాన్ని తీసుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ చేస్తూ ఉంటే నింద వేయడానికి ప్రయత్నం చేయ వద్దు. ప్రజాస్వామ్యంలో ఈ కురుక్షేత్రంలో ఎవరు వస్తారో అనేది తేల్చుకుందాము. విజయమ్మగారంటే మాకు అపారమైన గౌరవం ఉంది. ఆ గౌరవాన్ని వారిపై అదే విధంగా కొనసాగించుకోవలసిందిగా కోరుతూ, నాకు మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై.ఎస్. విజయమ్మ: అధ్యక్షా, బొత్సా సత్యనారాయణ గారికి తమ ద్వారా మనవి చేసేదేమంటే, ఆ సీటు కోసం ఎప్పుడూ పోరాడింది లేదు. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సోనియా గాంధి వద్దకు వెళ్లి ఆ సీటు అడిగింది ఎప్పుడూ లేదు. మంత్రి గారు ఆ మాట విరమించుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ పదవిని ఎప్పుడూ కోరలేదు. అడగ లేదు. ఆయన ఓదార్పు యాత్రకు అనుమతి మాత్రమే అడగడం జరిగింది. వైఎస్. జగన్ గారు ఓదార్పు యాత్రకు అనుమతి మాత్రమే అడిగారు. అది దయచేసి గుర్తు పెట్టుకోవాలి. రాజశేఖర రెడ్డి గారి మీద కమిటీని వేసినప్పుడు ఏమి జరిగింది? ఎఫ్ఐఆర్ ఏమయిందని అడుగుతున్నాను.

(ఈ సమయంలో సభ్యులు శ్రీ హరీష్‌రావు తనకు మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః హరీష్ రావు గారూ, సమయం చాలా తక్కువ ఉంది. మీకు కేటాయించిన సమయం కన్నా ఎక్కువ సమయం ఇవ్వడం జరిగింది. కాబట్టి రెండు నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే, మీ గురించే బాధ . నాకు రెండు నిమిషాలే అంటున్నారు. ఎక్కడికి వెళ్లినా కూడా తెలంగాణా వారి పరిస్థితి ఇదేనా? మీరేమో డెప్యూటీ స్పీకర్. అక్కడ డెప్యూటీ సియం , అక్కడ డెప్యూటీ ఛైర్మన్ ఎక్కడ పోయినా తెలంగాణా వారికి డెప్యూటీయేనా? తెలంగాణా అంటే ఇంత చులకనా? ఈ బ్రతుకులు వద్దు. మీ గురించి మాట్లాడుతూ ఉంటే నా గొంతు నొక్కుతారా, ఏమిటి?

గత ఏడున్నర సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇచ్చేది మేమే. తెచ్చేది మేమే అని ప్రజలకు మాట ఇస్తున్నారు. ఏడున్నర సంవత్సరాల నుండి తెలిసిందే, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః హరీష్ రావు గారూ మీరు కానివ్వండి.

రా.8.30

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please sit down.

మీ వారిని దయచేసి వారి వారి స్థానాలో కూర్చోపెట్టండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు : హౌజ్‌ని ఆర్డర్‌లో పెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభ్యులు మాట్లాడేప్పుడు మధ్యలో ఆపించి ఈ విధంగా చేయడం మంచి సాంప్రదాయం కాదు. ఆయన్ని పూర్తి చేయనీయండి.

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు.)

నేను అవకాశం ఇస్తాను. మీ మీ స్థానాల్లోకి వెళ్లండి.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ స్థానాల్లోకి వెళ్లి కూర్చున్నారు)

శ్రీమతి డి. అనసూయ: అధ్యక్షా, అమ్మ ఆవేదనతో మాట్లాడుతుంటే వాస్తవానికి ఆడకూతురుగా.. ఎవరైనా ఆడవారు ఆ స్థితిలో ఉన్నప్పుడు తోటి ఆడవారిగా మేము కూడా బాధ పడుతున్నాం. ఆమె మొదటిసారిగా అసెంబ్లీకి వచ్చినప్పుడు ఒక మహనీయుడి భార్యగా, దివంగత నేత భార్యగా, అందర్నీ ఆలోచింపజేసే విధంగా మాట్లాడుతుందని అనుకొన్నాం. కానీ ఆయన చనిపోయినప్పుడు మేం ఏమి మాట్లాడాం, ఇప్పుడేమి మాట్లాడుతున్నాం అన్నది ప్రజలకు తెలుసు. మొదటి సారిగా మాట్లాడిన తల్లి ఈ రకంగా మాట్లాడుతుందని మేం ఎక్స్‌పెక్ట్ చేయలేదు. వారు కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లినప్పటి నుండి మేము కాంగ్రెస్‌తో కుమ్మక్కు అయినట్లు వారు ప్రచారం చేస్తున్నారు. దివంగత నేత చనిపోయినప్పుడు అందరం బాధ పడ్డాం. ఆ శవం ఇంట్లో ఉన్నప్పుడే ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణ ఎవరు చేశారో దేశం మొత్తం తెలుసు.

(అంతరాయం)

వీరికి ఆకలైనప్పుడే, ఎదుటి వారికీ ఆకలౌతుందని అనుకోవడం పొరపాటు. ప్రభుత్వం పెట్టినటువంటి ప్రతినిధిగా స్పీకర్ ఎన్నిక ఇక్కడ జరుగుతుంటే, స్పీకర్ గారి ఎన్నికప్పుడే, ఈ ప్రభుత్వంపై మాకు విశ్వాసంలేదని మేము వ్యతిరేకించడం జరిగింది. వీళ్ల పదవుల కోసం వీరే కుమ్మక్కై మమ్మల్ని అనడమేంటి? ఈ రోజు అవిశ్వాస తీర్మానం పెట్టిందే మేము. మేము కుమ్మక్కైనామని అనడం ఎంత వరకు సమంజసమో ఆ మాతృమూర్తి గారే అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలన గురించి ఎనిమిది సంవత్సరాలు చెప్పి, చెప్పి, పాదయాత్రలు చేసి, పంచెలు చుట్టుకొని అధికారంలోకి వచ్చి ఏమి చేశారో ఈ రోజు ఇక్కడ మద్దతు పలుకుతున్నటు వంటి వారు ఆలోచించాలి. అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టామో గుర్తించాలి. ఆ పార్టీ నేతగా ఉన్న వ్యక్తిని కాదు విమర్శించింది, ఆయన, ఆయన ప్రభుత్వం చేసిన విధానాలపై మేం మాట్లాడాం. మా నేత కూడా అదే మాట్లాడారు. ఆమె ( శ్రీమతి వై.ఎస్. విజయమ్మ ) భర్త గారు చంద్రబాబు నాయుడు గారి పై ఎన్నో ఎంక్వైరీ కమీషన్స్ వేసి ఏమీ తేల్చలేకపోయారు. ఈ రోజు వీరు, ఈ ప్రభుత్వంతో కుమ్మక్కై మళ్లీ చంద్రబాబు నాయుడు గారిపై ఇదే ఎంక్వైరీ వేసి మమ్మల్ని అనడం ఏమిటి సార్. అంటే, ఆరోజు ఏమి దొరకలేదు కాబట్టి, వారిపై లక్ష కోట్ల రూపాయల అవినీతి బయటకు వచ్చిందన్న అక్కసుతో, ఆ ఎంక్వైరీ నుండి బయట పడడం కోసమే మా చంద్రబాబు నాయుడు గారిపై ఆరోపణలు చేసి, ఈ రోజు మీరు కాంగ్రెస్ వారితో కుమ్మక్కు మీరే అవుతున్నారు. దానికి ఏవేవో కారణాలు చెపుతున్నారు. అమ్మగారికి చేతులెత్తి దణ్ణం పెడుతున్నాం. ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు. మీరు ఒక దివంగత నేత భార్యగా మాకందరికీ ఆదర్శంగా ఉండాలని కోరుకొంటున్నాను.

(అంతరాయం)

మరో విషయమేమంటే 'పరిటాల రవి గారిని హత్య చేస్తే, మన ముఖ్యమంత్రి గారు కూడా 60 రోజులు కష్టపడి కాపాడారని' చెప్పారు. ఈ రోజు ఆమె లాగానే మా అక్కగారు ఇక్కడే బాధతో ప్రక్కన కూర్చొన్నారు. ఆ విధంగా

రెండు వందల మంది భర్తలను కోల్పోయిన ఆడవారు ఉన్నారు. వారి చరిత్రను, వారి దీనస్థితిని అమ్మగారు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, 'తెలంగాణా ఇచ్చేటోళ్లం, తెచ్చేటోళ్లం మేమే, మాది జాతీయ పార్టీ, కాంగ్రెస్ తోనే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు సాధ్యం' అని చెప్పిన ఈ పార్టీ గత ఏడున్నర సంవత్సరాల నుండి రక రకాల మాటలతో, రక రకాల విన్యాసాలతో, తెలంగాణా ప్రజల జీవితాలతో కాంగ్రెస్ పార్టీ చెలగాటం ఆడుతోంది. 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత, ఆనాడు సోనియా గాంధీ గారు కరీంనగర్ బహిరంగ సభలో మాట్లాడుతూ, 'కేంద్రంలో, రాష్ట్రంలో మేం అధికారంలోకి వస్తే తెలంగాణాపై సానుకూల నిర్ణయం తీసుకొంటాం' అని చెప్పారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో కమిటీలు వేశారు. కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో పెట్టారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో పెట్టారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేశారు. రోశయ్య కమిటీ వేశారు. జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ వేశారు. ఆల్ పార్టీ మీటింగ్స్ పిలచారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జీ గులాంనబీ ఆజాద్ తో అంతర్గత కమిటీ వేశారు. అంటే ఏడున్నర సంవత్సరాల నుండి కమీటీల మీద కమిటీలు, మాటల మీద మాటలు చెపుతూ, కాలయాపన చేస్తూ, తెలంగాణా ప్రాంతంలో 700 మంది బలిదానాలకు కాంగ్రెస్ పార్టీ కారణమైంది. 1969 ఉద్యమంలో 369 మందిని కాల్చి చంపి పొట్టనపెట్టుకొన్నది కాంగ్రెస్ పార్టీ అయితే, మళ్లీ మరో మారు 700మంది యువకుల బలిదానాలకు కాంగ్రెస్ పార్టీనే కారణమైంది. పూటకో మాట గడియకో చిత్తం లా కాంగ్రెస్ పార్టి వ్యవహారం ఉంది. ఒక్కో రోజు దిగ్విజయ్ సింగ్ మధ్యప్రదేశ్ నుండి మాట్లాడుతూ 'రెండవ ఎస్.ఆర్.సి. యే మా విధానం' అని అంటారు. కాంగ్రెస్ పార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్ రషీద్ అల్వీ రెండవ ఎస్.ఆర్.సి.నే అంటారు. ప్రణబ్ ముఖర్జీ కోల్‌కతాలో మాట్లాడుతూ, ఎస్.ఆర్.సి.కి తెలంగాణాకీ సంబంధం లేదు. తెలంగాణా వేరు, ఎస్.ఆర్.సి. వేరు అంటారు. చిదంబరం గారు టీవిలో వస్తారు. ఆయన 'బక్రీద్ కే బాద్‌మే తెలంగాణా' అంటారు. ఆ తరువాత తెల్లారి చిదంబరం తరువాత గులాం నబీ ఆజాద్ వచ్చి మాట్లాడుతూ, జాతీయ పార్టీలతో ఇంకా సంప్రదింపులు జరపాల్సి ఉంది, సంప్రదింపులు జరిపిన తరువాత తెలంగాణా అంశం తేలుస్తామంటారు. విమానంలో ప్రధాన మంత్రి వెళుతూ ' తెలంగాణా ఇస్తే పొయ్యి మీద నుండి పెనం మీద పడ్డట్టే, తెలంగాణా ఇచ్చే పరిస్థితే లేదు' అంటారు. ఈ కాంగ్రెస్ పార్టీ విధానం ఏమిటి? ఒక నాయకుడు మాట్లాడే దానికి మరో నాయకుడు మాట్లాడే దానికి పొంతన ఉండదు. మా తెలంగాణా నాయకులను ఎవర్ని కదిపినా ఇచ్చేవాళ్లం మేమే, తెచ్చే వాళ్లం మేమే అంటారు. ఇవ్వగా ఢిల్లీకి ఎవరు అడ్డం పడ్డారు. తేంగా మీకెవరు అడ్డం పడ్డారు. మేమేమైనా వద్దన్నామా? అని అడుగుతున్నాను. అందువల్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజల జీవితాలో చెలగాటమాడుతోంది. తెలంగాణా ఇవ్వకపోవడం వల్ల 700 మంది చనిపోవడానికి కారణమైంది. అందుకే నేడు టి.ఆర్.ఎస్. పార్టీ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఎప్పుడైనా కిరణ్ కుమార్‌రెడ్డి గార్ని కదిలిస్తే 'నాచేతుల్లో ఏముంది భై అంతా ఢిల్లీ చెప్పాలి' అంటారు. మీ చేతుల్లో ఎందుకు లేదని అడుగుతున్నాను. ఈ రోజు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి గారు నాలుగు రాష్ట్రాలుగా తన రాష్ట్రాన్ని చేయమని తీర్మానం చేసి పది నిమిషాల్లో ఢిల్లీకి పంపించింది. మీరు ప్రజలకు మాట ఇచ్చారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. ఈ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపించండి. మా చేతుల్లో ఏమి లేదని చెప్పే ముఖ్యమంత్రి గారు చేయాల్సిందంతా చేస్తున్నారు.

(అంతరాయం)

రా.8.40

ఏమిటి సార్, నేను ఇప్పుడే చెప్పినాను. మనకీ డెప్యూటీ బతుకులు వద్దు సార్. మీరు డెప్యూటీ స్పీకరు, మా అన్నేమో డెప్యూటీ సి.ఎమ్. ఆడ పోతే డెప్యూటీ ఛైర్మన్. ఈ తెలంగాణాలో యిదేమిటి సార్? ఈ బెల్లు కొట్టుడు ఏమిటి? నేను తెలంగాణాకు సంబంధించిన తల్లులు పడుతున్న ఆత్మ ఘోష గురించి మాట్లాడుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హరీష్ రావు గారూ నో కాన్ఫిడెన్స్ మోషన్ మీద మాట్లాడుతున్నారు.

శ్రీ టి. హరీష్ రావు : సార్, యిది నా ఒక్కడి మాట కాదు సార్.. తెలంగాణాలో 700 మంది విద్యార్థులు చనిపోయారు. బిడ్డలను కోల్పోయిన ఆ తల్లుల ఆత్మ ఘోష వినిపిస్తున్నాను. నాలుగున్నర కోట్ల ప్రజల బాధ వినిపిస్తున్నాను. ఇది హరీష్ రావు ఒక్కడి మాట కాదు సార్. దయచేసి మీరు అర్థం చేసుకోండి. చేతులెత్తి మొక్కుతున్నాను. దయచేసి నాకు ఒక అర గంట టైం యివ్వండి. తెలంగాణా బిడ్డ మీరు కూర్చుంటే నేను చాలా సంతోషపడ్డాను. మీరు యిప్పుడు యిలా చేస్తే ఎలా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చాలా టైం యిచ్చాను.

శ్రీ టి. హరీష్ రావు : ఈ రోజు ముఖ్యమంత్రి గారు నా చేతిలో ఏముంది అంటారు. కానీ మా ఈ ఉద్యమాన్ని అణచి వేయడానికి ఈ సీమాంధ్ర నేతలు చేయని ప్రయత్నాలు లేవు. ముఖ్యమంత్రి గారు చేయని పని లేదు. ఇవాళ మా తెలంగాణా విద్యార్థుల మీద ఒక్కొక్కరి మీద 150 – 170 కేసులు పెట్టిండ్రు అధ్యక్షా. ఒక రాజారాం యాదవ్, ఒక సుమన్, ఒక కిశోర్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి. విద్యార్థి జైలుకు పోతే ఎంత భయమంటే, అతను జైలు నించి విడుదలై బయటకు రాగానే టి.టి. వారంట్ వేయాలి, మళ్లీ అరెస్టు చేయాలి. అలా ఒక విద్యార్థి మీద పది పది వారెంట్లు వేసి జైలుకు పంపుతున్నారు. ఒకొక్క విద్యార్థి మీదా 150, 160 కేసులు పెడుతున్నారు. వరంగల్‌లో యాకూబ్ రెడ్డి అనే ఒక కాకతీయ యూనివర్శిటీ విద్యార్థి మీద కేసు పెట్టి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన తర్వాత అక్కడ వున్న సీమాంధ్ర డి.ఎస్.పి, వెంకట నర్సయ్య గారు ఉదయం 10.30 గంటలకు అరెస్టు చేస్తే అతనిని 12 పోలీసు స్టేషన్స్ తిప్పారు. ఒకొక్క పోలీసు స్టేషన్‌లో ఒక్కొక్క విద్యార్థి మీద థర్డ్ డిగ్రీ ప్రయోగించి , ఉదయం పదిన్నర గంటలకు అరెస్టు చేసి తెల్లవారు జామున రెండు గంటలవరకూ 12 పోలీసు స్టేషన్స్ తిప్పి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఆ యువకుడికి పెళ్లి కాలేదు. అతనిని పెళ్లికి పనికి రాకుండా చేశారు. తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నందుకు అతనిని చిత్రవధ చేసి, సంసారానికి పనికి రాకుండా చేశారు. అలాంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వం . మేం పోయి హోం మంత్రి గారిని కలిశాం. మెమొరాండం యిచ్చాం. అందరికీ కూడా చెప్పాం. ఈ విధంగా చేసిన ఆ డి.ఎస్.పి.ని యింతవరకూ విచారణ కూడా చేయలేదు, అతనిని ట్రాన్స్‌ఫర్ చేయలేదు. అలాంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వం.

ముఖ్యమంత్రి గారి దగ్గరకు మా తెలంగాణా మంత్రులు వెళ్లారు. పాపం వారిని చూస్తే నాకు జాలి వేస్తుంది. గ్రూప్ 1 పరీక్షను వాయిదా వేయమని 8 మంది మంత్రులు పోయి అడిగారు. అయినా పరీక్షను వాయిదా వేయలేదు. మరి యిది ప్రజాస్వామ్యమా? క్యాబినెట్ అంటే ఒకరి నిర్ణయమేనా? కనీసం తెలంగాణా ఎమ్.పి.లు వెళ్లి అడిగితే కూడా పట్టించుకున్నది లేదు. మా జె.ఎ.సి, కోదండ రాం గారి మీద, కె.సి.ఆర్. మీదా

ఒకే రోజు 25 తెలంగాణా పోలీసులు స్టేషన్స్‌లో నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిన ఘనత ఇవాళ కిరణ్ కుమార్ రెడ్డి గారిది, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది అధ్యక్షా.

ఇవాళ మేం రైల్ రోకో మేం పాల్గొంటే మా మీద ఏం కేసులు పెట్టారు అధ్యక్షా? మేం పట్టాలు ముట్టుకున్నాం అంతే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. అద్దాలు పగుల గొట్టలేదు. హింస జరగలేదు. ఏం జరగలేదు. జరుగకపోయినా, హింస జరిగినట్లో, అద్దాలు పగిలినట్లో చేసి, ఎమ్.పి.లతో సహా మా అందరిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారు. మా అందరినీ జైళ్లలో పెట్టారు. ఆ ఘనత ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. అసలు పి.డి. యాక్టే లేదు. కాని ఈ ప్రభుత్వం ఎంత అత్యుత్సాహం అంటే డా. చెరుకు సుధాకర్ పై పి.డి. యాక్టు పెట్టారు. పి.డి. యాక్టు లేదన్నది తెలుసుకుని నాలుక కరుచుకున్నది. ఈ ప్రభుత్వం, 4 రోజుల తర్వాత మళ్లీ నేషనల్ సెక్యూరిటీ యాక్టు పెట్టింది. ఈ విధంగా చెరుకు సుధాకర్ మీద నల్ల చట్టాన్ని ప్రయోగించిన ప్రముఖ ఘనత కిరణ్ కుమార్ ప్రభుత్వానికి దక్కుతుంది అధ్యక్షా.

ముఖ్యమంత్రి గారు నా చేతిలో ఏమీ లేదు. అంటున్నారు. మరి యివన్నీ మీ చేతుల్లోనే వున్నాయి కదా అధ్యక్షా? ఆ రోజు, ఎమ్మెల్యేలు, ఎం.పిలు అందరూ విద్యార్థుల మీద, ఉద్యమ కారుల మీద పెట్టిన కేసులు అన్నీ ఎత్తి వేయాలని నిరాహార దీక్ష పడితే, ఎత్తి వేస్తామని స్వయంగా హోం మంత్రి గారు అక్కడికి పోయి హామీ యిచ్చారు. వారి చేత దీక్ష విరమింపజేశారు. కానీ ఈ రోజు వరకూ ఎన్ని కేసులు ఎత్తివేశారు అధ్యక్షా? ఆ రోజు మొత్తం కేసులు ఎత్తి వేస్తామని చెప్పారు. నామమాత్రంగా 10 శాతం కేసులు ఎత్తి వేశారు. ఇంకా 90 శాతం కేసులు అలాగే వున్నాయి.

సకల జనుల సమ్మె విఫలమైంది. కాబట్టి, ఈ రోజు రాజకీయ పార్టీలు ఈ ఉద్యమంలో విఫలమయ్యాయి కాబట్టి, ఈ రోజు తెలంగాణా ఉద్యోగ నాయకులు మాకు ఉద్యమం కంటే ఉద్యోగం ముఖ్యం కాదు. జీతాలు ముఖ్యం కాదు, ఎక్కువ కాదు అని జీవితాలే ముఖ్యమని తెలంగాణా పోరాటం చేశారు. 42 రోజుల పాటు సమ్మె చేశారు. వారిచేత సమ్మె విరమింపజేస్తూ ఈ ప్రభుత్వం తాను 48 రోజుల సమ్మె కాలాన్నీ సెలవుగా పరిగణిస్తామని వ్రాత పూర్వకంగా యిచ్చినా, ఆ మాటను, హామీని ఈ రోజు వరకూ నిలుపుకోలేదు.

610 జీవో అమలు చేయడానికి జ్యుడీషియల్ కమిషన్‌ను వేస్తామని చెప్పి జీవో యిచ్చి సంవత్సరం అయినా యింతవరకూ ఆ కమిషన్ అపాయింట్ కాలేదు. ఉద్యమకారులు, ఉద్యోగుల మీద పెట్టిన కేసులు ఎత్తివేస్తామని చెప్పారు, ఉద్యోగుల మీద రాజద్రోహం కేసు పెట్టారు. ఇంతవరకూ ఆ కేసులను ఎత్తి వేయలేదు. పైగా తెలంగాణా ఉద్యమంలో ఏ ఉద్యోగులైతే చురుకుగా పాల్గొన్నారో వారి మీద ఎ.సి.బి. కేసులు పెట్టి, ట్రాన్స్‌ఫర్స్ చేసి, విజిలెన్సు ఎంక్వయిరీ పెట్టి ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్నారు. ఇది ఈ ప్రభుత్వం, కిరణ్ కుమార్ గారి ప్రభుత్వం అధ్యక్షా.

ఈ రోజు మా తెలంగాణా ప్రాంత ఎమ్మెల్యేలం అడుగుతున్నాం, దయచేసి మీరు వేరే విధంగా అర్థం చేసుకోవద్దు. నిజంగా మీకు తెలంగాణా పట్ల చిత్తశుద్ధి వుంటే, నిజాయతీ వుంటే, ఈ రోజు ఈ అవిశ్వాస తీర్మానం మనకు ఒక మంచి అవకాశం. ఈ రోజు ప్రజారాజ్యం పార్టీ సభ్యులు వారికి సమస్య వుంటే , వాళ్లంతా ఒక రోజు ఒక దగ్గర కూర్చుంటే ఢిల్లీ హైకమాండ్ మోకరిల్లింది, ఆజాద్ గారు, చిదంబరం గారు వారితో

మాట్లాడినట్లుగా మేం పేపర్లలో, టి.వి.లలో చూశాం. ఈ రోజు ఎమ్.ఐ.ఎమ్ పార్టీ వారికి సంబంధించిన ఒక ఇష్యూ పెండింగులో వుంటే దానిని కూడా అవిశ్వాస తీర్మానంలో పరిష్కారం చేశారు. నిజంగా తెలంగాణాకు చెందిన కాంగ్రెసు ఎమ్మెల్యేలు 20 మందీ ఒక దగ్గర కూర్చుని తెలంగాణా అంశం గురించి తేలుస్తారా, తేల్చరా అని హైకమాండును అడిగి వుంటే ఢిల్లీ దిగిరాకపోవునా అని నేను అడుగుతున్నాను. నేను అడుగుతున్నాను మీకు ఎందుకు అంత భయం? ఆ నాడు కె.సి.ఆర్. గారి ఆమరణ నిరాహార దీక్ష అనంతరం ఢిల్లీ దిగివచ్చి తెలంగాణ యిస్తే, డిసెంబరు ,10 వ తేదీన యిదే శాసన సభలో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన రెండు పార్టీల శాసన సభ్యులు ఒక్కటై , హైకమాండును ధిక్కరించి ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కూడా సిద్ధమై వారు రాజీనామా చేయలేదా? వాళ్లు ఈ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నించినప్పుడు, తెలంగాణాను రాకుండా అడ్డుకున్నప్పుడు మనం మన తెలంగాణాను సాధించుకోవడానికి మీరు సిద్ధపడితే తప్పేంటని నేను అడుగుతున్నాను.

ఈ రోజు మీరు ప్రభుత్వాన్ని కాపాడుకుంటామని మాట్లాడుతున్నారు. అది మా బాధ్యతని అంటున్నారు. మరి నేను అడుగుతున్నాను, తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవం ఏమైపోయినా ఫర్వాలేదా? తెలంగాణా బిడ్డలు ఎంతమంది చనిపోయినా మీకు అవసరం లేదా? ప్రజలు ఏమైపోయినా ఫర్వాలేదు గాని, ప్రభుత్వంగా వుంటే చాలని మీరు ఆలోచిస్తున్నారు. ఆ ప్రజలు లేకుండా మీరు ఈ శాసన సభలో ఎట్లా అడుగు పెడతారని? నేను అడుగుతున్నాను వారి దయాదాక్షిణ్యాలతోనే మీరు ఈ సభలో అడుగు పెట్టారనే విషయాన్ని మరచిపోకండి. ఎప్పటికైనా మళ్లీ మీరు వెళ్లాల్సింది ఆ ప్రజల దగ్గరకే. వారు అన్ని విషయాలూ గమనిస్తున్నారు. వారు మరచిపోరనే విషయాన్ని నేను తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ శాసన సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

మిత్రులారా, తెలంగాణా శాసన సభ్యులారా, ఇవాళ తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే విధంగా వ్యవహరించకండి. తెలంగాణా ప్రజల ఓట్లతో, తెలంగాణా యిచ్చేదీ, తెచ్చేదీ మేమేనని చెప్పి మనం ఈ శాసన సభలోకి వచ్చాం. కానీ ఈ రోజు వ్యవహారం ఎలా వుందంటే, తెలంగాణా తల్లి గుండెల మీద తన్నినట్లుగా వుంది. దయచేసి యిప్పటికైనా, ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు యివ్వండి. మద్దతు యివ్వడం అంటే, తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడటం, ప్రజల పక్షాన నిలబడటం అవుతుంది. ఎందుకంటే ఈ ప్రభుత్వంలో తెలంగాణా ప్రజలు ద్వితీయ శ్రేణి ప్రజలుగా మిగిలిపోయారు. తెలంగాణా ప్రజలకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదు. కాబట్టి మేం ఈ శాసన సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాం.

అధ్యక్షా, 1985 వ సంవత్సరంలో 610 జీవో వస్తే, యిప్పటికి 26 సంవత్సరాలు గడచినా కూడా , ప్రభుత్వం ఎప్పుడు ఈ 610 జీవో గురించి మాట్లాడినా కమిటీలూ, కమిషన్స్ వేసింది తప్ప జీవో అమలు కాలేదు. గత ప్రభుత్వంలో ఆ నాడు రాజ శేఖర రెడ్డి గారు వున్నప్పుడు 3 కమిటీలు వేశారు. గిర్‌గ్లానీ కమిటీ శాశ్వత ప్రాతిపదికన హౌస్ కమిటీ శాసన సభలో వుండాలని చెప్పడం జరిగింది. ఈ రెండున్నర సంవత్సరాల నుంచి శాసన సభలో 610 జీవో అమలు జరగడానికి సంబంధించి హౌస్ కమిటీ గాని, ఆఫీసర్ల కమిటీ గాని వేయలేదు. మీరిచ్చిన జీవోకు సంబంధించిన జ్యుడీషియల్ కమిటీ గాని కాన్‌స్టిట్యూట్ చేయబడలేదు. 610 జీవో అమలు చేయడానికి ఒక చిన్న ప్రయత్నం కూడా చేయలేదు. ఈ మధ్య కాలంలో మా జానా రెడ్డి గారు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి అయితే కనీసం తెలంగాణాకు నిధులు ఏమైనా వస్తాయేమోనని నేను చాలా సంతోషించాను. 13 వ ఫైనాన్స్ కమీషన్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 353 కోట్ల 95 లక్షలు వస్తే

తెలంగాణా ప్రాంతానికి ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు. ఇది చెప్పాలంటే నాకు సిగ్గువేస్తోంది. నేను తెలంగాణా మంత్రులను అడుగుతున్నాను. నేను చెప్పేదానిలో తప్పుంటే ఎవరైనా లేచి చెప్పమనండి.

రా.8.50

రూ.353.95కోట్లు 13వ ఆర్థిక సంఘం నుంచి, కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు వస్తే మొత్తం కోస్తా జిల్లాలకే పెట్టారు తప్ప ఒక్క నయాపైసా కూడా తెలంగాణాకు పెట్టలేదు. పెడితే లేచి చెప్పండి. దీని కోస మేనా తెలంగాణా మీతో కలిసి వుండాలి అని అడుగుతున్నాను. ఆనాటి ప్రభుత్వంలో కడపకు నిధులు మళ్లించారు. ఈ ప్రభుత్వంలో చిత్తూరు జిల్లాకు మళ్లించి తీసుకుపోతున్నారు. మరి మా తెలంగాణాకు ఎప్పుడు సార్? ఆనాడేమో కడపకు, నేడేమో చిత్తూరుకు, మరి మమ్మల్ని ఎవరు పట్టించుకోవాలి సార్? నేను ఈ రోజు ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రోజు సైనిక్ స్కూల్ వచ్చింది. ఈ రాష్ట్రంలో మొదటి సైనిక్ స్కూలు విజయనగరం జిల్లా, కోరుకొండ లో వున్నది. రెండో సైనిక్ స్కూల్ వస్తే ఎక్కడ పెట్టాలి? తెలంగాణాలో పెట్టాలి. కానీ ఎక్కడికి పోతోంది? చిత్తూరు జిల్లా, కలికిరి కి పోతోంది. ఈ రోజు మైనింగ్ యూనివర్శిటీ వచ్చింది. ఎక్కడికి పోతోంది? ట్రైబల్ యూనివర్శిటీ వచ్చింది, అది ఎక్కడికి పోతోంది? సార్, నేను పత్రికలలో చదివాను. చిత్తూరు జిల్లాలో గ్రామ గ్రామానికి,ఇంటింటికీ తాగునీరు అందించడానికి రూ.4500కోట్ల ప్యాకేజీ ఇస్తున్నామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. మెదక్ జిల్లాలో మా గీతారెడ్డి మేడమ్ ఉన్నారు, మా సునీతా లక్ష్మారెడ్డి మేడమ్ వున్నారు . రాజశేఖర్ రెడ్డి ఉండగా ఆరేళ్ల క్రింద నాలుగు నియోజక వర్గాలకు మంచినీటి పథకానికి కొబ్బరికాయ కొడితే, అది ఇంకా నిధులు లేక మూలుగుతోంది. నాలుగడుగులు ముందుకు పోతే ఆరడుగులు వెనక్కి పోతోంది. ఇంకా రూ.70 కోట్లు కావాలి. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు వచ్చినా మావాళ్లు అడుగుతుంటారు. కానీ పైసలు మాత్రం రావు. మాకు రూ.70 కోట్లు ఇవ్వడానికి చేతులు రావు గానీ రూ.4500 కోట్లతో చిత్తూరు జిల్లాకు మాత్రం ప్యాకేజీ వస్తుంది. చెరువులు, కుంటల మరమ్మత్తుల కోసం చిత్తూరు జిల్లాకు వెయ్యి కోట్ల రూపాయలు పెట్టారు. నాకు టైము ఎక్కువ లేదు, చెప్పుకుంటూ పోతే చాలా లిస్టు వుంది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు రాష్ట్రానికా లేక ఆంధ్ర ప్రాంతానికా అని అడుగుతున్నాను. మీరు సీమాంధ్ర కు ముఖ్యమంత్రా లేక ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు. దేవాదుల ప్రాజెక్టు ప్రారంభమై 11 ఏళ్లు అయింది. ఈ రోజు వరకు అది పూర్తి కాలేదు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలంటే దాన్ని పక్కన పెట్టారు, పోలవరం ప్రాజెక్టు గురించి మాత్రం పరుగులు పెడుతున్నారు. తెలంగాణాలో ఏడు జిల్లాలకు సంబంధించి ఆ రోజు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఎన్నికల ముందు జిల్లా జిల్లాకు కొబ్బరి కాయ కొట్టారు, నాలుగేళ్లలో ప్రాణహిత తెస్తామన్నారు. ఇప్పటికే మూడున్నర సంవత్సరాలు పూర్తయింది గానీ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి నాలుగు అడుగులు కూడా ముందుకు పడలేదు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు తప్ప, పంటలు ఎండిపోయి దేశంలోనే అత్యధిక రైతులు ఆతహత్యలు చేసుకునే తెలంగాణా ప్రాంతానికి ఒక మంచి ప్రాజెక్టయిన ప్రాణహిత గురించి మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదు. ఈ రోజు కరెంటు విషయంలో కూడా - కరీంనగర్ జిల్లా, నేదనూరులో 2100 మెగావాట్ల గ్యాస్ పవర్‌ప్లాంటుకు నీటి కేటాయింపులు చేయడం జరిగింది. భూమి కేటాయించడం జరిగింది. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చింది. నాలుగేళ్లయినా గ్యాస్ కేటాయింపులు జరగడం లేదు. సీమాంధ్ర కేపిటలిస్టులు పెట్టే ల్యాంకో, వేమగిరి, గౌతమి ప్రాజెక్టులకు మాత్రం గ్యాస్

ఎలాట్ అవుతుంది తప్ప మా తెలంగాణా ప్రాంతంలో పెట్టిన నేదునూరు గ్యాస్ పవర్‌ప్లాంటుకు, అన్ని క్లియరెన్సులు వచ్చినా, ఈ రోజు వరకు కూడా ఈ ప్రభుత్వంలో గ్యాస్ ఎలాట్ కావడం లేదు. రంగారెడ్డి జిల్లా, శంకరపల్లిలో 2000వ సంవత్సరంలో గ్యాస్ పవర్ ప్లాంటుకు భూసేకరణ చేస్తే, 11ఏళ్లయినా పదకొండు అడుగులు కూడా ముందుకు పోలేదు. సత్తుపల్లి దగ్గర థర్మల్ పవర్ ప్లాంటు పెట్టారు. అక్కడ మాకు బొగ్గుంది, అక్కడ మాకు గోదావరి నది వుంది, 2007 నుంచి అక్కడ ప్రజలు ఉద్యమం చేస్తుంటే, సత్తుపల్లిలో థర్మల్ పవర్ ప్లాంటు రాదు గానీ, ఆర్‌టిపిపి లో వస్తుంది, కృష్ణపట్నంలో వస్తుంది . తెలంగాణా ప్రాంత ప్రాజెక్టులకు అన్ని క్లియరెన్సులున్నా ఈ సీమాంధ్ర ప్రభుత్వానికి మనసు రాదు. సూర్యాపేటలో 400 కెవి సబ్‌స్టేషన్ రావలసి వుంది, రెగ్యులేటరీ కమిషన్ అనుమతినిచ్చింది., అన్ని క్లియరెన్సులు వచ్చాయి, కానీ ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదు. ఇప్పటి వరకూ అది పెండింగులోనే వుంది. అది నల్గొండ జిల్లాకు సంబంధించినది. దాని విషయంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది.

అధ్యక్షా, నేను నిన్ననే చెప్పాను, తెలంగాణా ప్రాంతంలోని రైతుల పట్ల వివక్షత చూపిస్తున్నారు. ఈ రోజు మంత్రి విశ్వరూప్ గారు లేచి మాట్లాడారు. నాకు చాలా సంతోషం కలిగింది. ఆయన కోనసీమ మంత్రి గనుక వారి రైతుల గురించి కొట్లాడారు, వారి రైతుల గురించి మాట్లాడారు. ఆ తీరులో మా తెలంగాణా మంత్రులు ఎందుకు లేవరో నాకైతే అర్థం కావడం లేదు. తెలంగాణా కరువు కాటకాలతో అల్లాడిపోతోంది. 8 జిల్లాలలో కరవు వచ్చి రోజుకు ఇద్దరు, ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి వుంది. మా జిల్లాలో ఇప్పటి వరకు 40 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కరవు వచ్చి, పెట్టిన పెట్టుబడి రాక పంట నష్టపోయిన తెలంగాణా ప్రాంతంలోని రైతులకు కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ మాత్రమే అందజేసింది ప్రభుత్వం. అయితే పంట వేయకుండా పంట విరామం ప్రకటించిన సీమాంధ్ర ప్రాంత రైతులకు మాత్రం ఇన్‌పుట్ సబ్సిడీతోబాటు ఎరువుల సబ్సిడీ కూడా ఇస్తున్నారు. విత్తనాలను కూడా 75 శాతం సబ్సిడీతో ఇస్తున్నారు . అరే, మా తెలంగాణా రైతు ఏమి పాపం చేశాడు సార్? కోపం వుంటే మాపైన చూపించండి, మా తెలంగాణా రైతుల మీద మీకు కోపమెందుకు? వారి పట్ల వివక్షత ఎందుకు? ఎందుకు ఇంత అన్యాయం? తెలంగాణా రైతులను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది గనుక ఈ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నాం .

అధ్యక్షా, మా తెలంగాణా ప్రాంత శాసన సభ్యులు గానీ, మంత్రులు గానీ, ముఖ్యమంత్రి గానీ రచ్చబండ కార్యక్రమంలో గ్రామాలకు వస్తున్నారు. రచ్చబండకు వస్తే ఎంత దుర్మార్గమైన పరిస్థితి సార్?ఒక రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధి, తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల దగ్గరకు పోవడానికి ఒక నాలుగు వందల మంది పోలీసులుంటే తప్ప ప్రజల దగ్గర వెళ్లలేని పరిస్థితి వుంది. బహుశా ఎక్కడా ఈ దేశంలో జరగలేదనుకుంటా, జరగకూడదని కోరుకుంటా. సార్, వరంగల్ జిల్లా, రాయనిగూడెం కు ముఖ్యమంత్రి గారు పోయారు. పోలీసులు అక్కడి మహిళలను చెప్పులు విడిపించి, మీరు ముఖ్యమంత్రి గారి మీటింగుకు పోవాలంటే చెప్పులు విడిచి వెళ్లండని రెండు కిలోమీటర్ల దూరంలో విడిపించి ముఖ్యమంత్రి గారి మీటింగుకు తీసుకుని పోయిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది. మా మెదక్ జిల్లా వర్గల్‌లో ఈ మధ్య కాలంలో మైకులో ఎనౌన్స్ చేశారు గ్రామ గ్రామాన . ఏమనంటే –రేపు ముఖ్యమంత్రి గారి మీటింగుకు వచ్చే వాళ్లు చెప్పులు వేసుకుని రావద్దని.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ హరీష్ రావు గారు మాట్లాడుతూ, తెలంగాణా సాధనకు సంబంధించి మా తెలంగాణా కాంగ్రెస్ శాసన సభ్యుల చిత్తశుద్ధిని శంకించే విధంగా మాట్లాడిన విషయాన్ని నేను పూర్తిగా ఖండిస్తున్నాను.

(ఈ దశలో టిఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

ఈ మధ్య కాలంలో టిఆర్‌యస్ పార్టీకి సంబంధించిన శాసన సభ్యుల సమావేశం జరిగినట్లుగా, ఆ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ గారు మాట్లాడిన మాటలు మీడియాలో చూడడం జరిగింది. సోనియా గాంధీ గారి నాయకత్వంలో వుండే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది రోజుల్లోనే తెలంగాణా రాష్ట్రాన్ని ఇస్తుందనే విశ్వాసం, నమ్మకం నాకుందని వారు చెప్పడం జరిగింది.

(డెప్యూటీ స్పీకర్ సూచన మేరకు టిఆర్‌యస్ పార్టీ సభ్యులు పోడియం వదలి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హరీష్‌రావు గారూ, తొందరగా కన్‌క్లూడ్ చేయండి. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు. దయచేసి ముగించండి.

శ్రీ టి. హరీష్‌రావుః నేను చెప్పిన దాంట్లో తప్పుంటే చెప్పండి సార్. మేము మా బాధలు చెబుతుంటే కూడా మమ్ములను ఎలౌ చేయకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సమయం కూడా చూసుకోవాలి కదా!

శ్రీటి. హరీష్‌రావుః మా టిఆర్‌యస్ పార్టీ అనేసరికి టైము గుర్తొస్తుందా సార్? అందరూ కలిసి మా గొంతు నొక్కుతారా సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ గొంతు ఎవ్వరూ నొక్కడం లేదు. మీకు ఇవ్వవలసిన సమయం కన్నా ఎక్కువే ఇచ్చాం . దయచేసి ముగించండి.

శ్రీ టి.హరీష్‌రావుః ఎప్పుడైనా విన్నామా సార్ చరిత్రలో! చాటింపు చేస్తున్నారు, ముఖ్యమంత్రి గారి సమావేశానికి కాళ్లకు చెప్పులేకుండా రావాలి అని చాటింపు వేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిది, కిరణ్‌కుమార్ రెడ్డి గారిది. ఇంత అన్యాయంగా ఉంటుందా సార్? కాళ్లకు చెప్పులు కూడా వేసుకోనీయరా తెలంగాణా ప్రజలను? ఎందుకంత భయం సార్? ఇదెక్కడి పద్ధతి?

(ఈ దశలో కార్మిక శాఖా మంత్రి శ్రీ డి. నాగేందర్ మాట్లాడడానికి ప్రయత్నించారు.)

కార్మిక మంత్రిగారూ? తెలంగాణాలో పది లక్షల మంది బీడీ కార్మికులు మీ జీఓ కోసం ఎదురు చూస్తున్నారు సార్! రూ.130 లు తెలంగాణా బీడీ కార్మికులకు రావలసివుంటే మీరు సంతకం పెట్టకపోవడం వల్ల సంవత్సరం నుంచీ వాళ్లకు అన్యాయం జరుగుతోంది. మీరొక సంతకం పెట్టకుండా పది లక్షల మంది బీడీ కార్మికులకు

అన్యాయం చేశారు. నన్ను విమర్శించడానికి ప్రయత్నం చేయడం కాదు, ఆ బీడీ కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేయండి. ఈ రోజు రూపాయికి కిలో బియ్యం గురించి చెప్పారు. సంతోషం, రూపాయికి కిలో బియ్యం ఇస్తున్నారు. కానీ నేను అడుగుతున్నాను, ఇచ్చిన రూపాయికి కిలో బియ్యం గురించి బ్రహ్మాండంగా రూ.400 కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, హోర్డింగులు, టివి లలో అడ్వర్టయిజ్‌మెంట్లు, చాలా బాగుంది సార్. గతంలో ఒక కార్డు మీద కేజీ చక్కెర ఇచ్చేవారు. మరి దీన్ని అర కేజీకి ఎందుకు తగ్గించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ రోజు ఓపెన్ మార్కెట్లో కిలో చక్కెర ధర రూ.32లుంది. మన చౌక ధర దుకాణాలలో రూ.23.50 పైసలుంది. ఈ రోజు అర కిలో చక్కెర తగ్గించడం వల్ల ప్రభుత్వం ఒక కార్డు హోల్డర్‌కు రూ.8.75 పైసల భారం వేసింది. అదే విధంగా కిరోసిన్ గురించి మిత్రులు అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ నాలుగు లీటర్లు ఇస్తున్నారన్నారు. అది హైదరాబాదు ముచ్చట సార్. గ్రామాలకు పోతే అక్కడ ఇచ్చేది ఒక్క లీటరే. కిరోసిన్ రెండు లీటర్ల నుంచి ఒక లీటరుకు తగ్గించారు. మున్సిపల్ పట్టణాలలో 5లీటర్ల నుంచి 2లీటర్లకు తగ్గించారు . చౌక ధర దుకాణాలలో కిరోసిన్ లీటరు ధర రూ. 15లుంటే, ఓపెన్ మార్కెట్లో రూ.30లుంది. కిరోసిన్ కోటా తగ్గించడం ద్వారా ఒక్కొక్క కార్డు హోల్డర్ మీద రూ.30ల భారం వేసింది ప్రభుత్వం . చక్కెర మీద రూ.8.75లు, కిరోసిన్ మీద రూ.30లు – అంటే ఎంత భారం పడింది, రూ.38.75 పైసలు ఒక్కొక్క కార్డు హోల్డర్ మీద ఈ ప్రభుత్వం పరోక్షంగా భారం మోపింది. మీరు రూపాయికి కిలో బియ్యం అంటూ ఒక్కొక్క కార్డు హోల్డర్‌కు కలిగించిన ప్రయోజనం రూ.4లు, మీరు లాక్కున్నది మాత్రం రూ.38.75పైసలు. మీ ముచ్చట ఎలా వుందంటే – చారానా కోడికి బారాన మసాలా లాగా వుంది మీ కథ. ఇచ్చింది రూ.4లు, లాక్కుంది రూ.38.75పైసలు . కానీ చేసిన ప్రచారం చూస్తే, రూ.400 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

రా.9.00

ఈ ప్రభుత్వం ..........

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

మీరేమైనా చెప్పాలనుకుంటే మైకు తీసుకొని మాట్లాడండి. నేను చెప్పిన దానిలో తప్పు ఉందా? మీ నియోజక వర్గంలో అర కేజి చక్కెర ఇస్తున్న మాట వాస్తవం కాదా? మీ ప్రజలకు ఒక కేజి చక్కెర అవసరం లేదా? మీ ప్రజలకు నాలుగు లీటర్ల కిరోసిన్ అక్కర్లేదా? మాట్లాడ వద్దంటే మాట్లాడను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగింది చెబుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, సోదరులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. పడండి అంటే ఎలా? మీరెలా మాట్లాడినా పడడానికి ఉన్నామా? ఇప్పుడు చెబుతాము, ప్రభుత్వ రిప్లైలో కూడా చెబుతాము. చక్కెర అర కేజి ఇస్తున్నారని పదే పదే చెబుతున్నారు. ఏడున్నర కోట్ల జనాభాకు మేము ఇస్తున్న బియ్యం, కందిపప్పు, పామాయిల్, చక్కెర , కిరోసిన్, గోదుమలు మొదలైన వాటి పైన ఈ ప్రభుత్వానికి దాదాపు ప్రతి రేషన్ కార్డు మీద ప్రతి కుటుంబానికి రు.800లు సబ్సిడీ ద్వారా అందిస్తుంది. చక్కెర ఇవ్వడమనేది ఉత్పత్తిపై ఆధారపడి ఉంటుంది. కేంద్రం నిర్ణయించిన దాని ప్రకారం మాకు వచ్చే కోటా ప్రకారం చక్కెరను డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. వారు మంత్రిగా కొన్ని సంవత్సరాలు చేశారు, వారికి కూడా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు

తెలుసు. మీరు కేవలం రాజకీయపరంగా మాట్లాడకండి. ఇంకా తెల్ల రేషన్ కార్డులు అర్హత ఉన్న వారికి అందరికీ ఇవ్వాలని అన్నారు. ఇప్పటికే ఏడున్నర కోట్ల మందికి సబ్సిడీ బర్డెన్ పెరిగింది. అది కూడా పెంచుతూ పోతున్నాము. రచ్చబండ రెండవ ఫేజ్‌లో 25 లక్షల మందికి అదనంగా రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా 15 లక్షల అప్లికేషన్స్ వచ్చాయి. జెపి గారు కూడా చెప్పారు. ఈ రోజు తెల్ల రేషన్ కార్డులు పెరుగుతున్నాయి. తెల్ల రేషన్ కార్డులు పెరగకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాకు కూడా ఉంది. అర్హత గల తెల్ల రేషన్ కార్డ్ హోల్డర్సుకు న్యాయం చేయాలని మాకు కూడా ఉంది. ఎవరూ పస్తులు ఉండకుండా మూడు పూటలా అన్నం తినాలని , వారికి కావలసిన కనీస అవసరాలు తీర్చాలని ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యము. కిరోసిన్ ఎందుకు తగ్గించారో వారికి కూడా తెలుసు. 2006, 2007, 2008 సంవత్సరాలలో దీపం కనెక్షన్సు ద్వారా గ్యాస్ ఇవ్వడం జరిగింది. కేంద్ర నిర్ణయం ప్రకారం కిరోసిన్ ఉపయోగం తక్కువవుతుందని, అందువల్ల రెగ్యులేటరీ ప్రొసీజర్ ప్రకారం కిరోసిన్ కట్ చేయడం జరిగింది.

శ్రీ టి. హరీష్‌రావుః కేంద్రంలో వీరి ప్రభుత్వం ఉంది.

శ్రీ డి. శ్రీధర్ బాబుః ఎన్‌డిఎ ప్రభుత్వం ఉన్నప్పుడు దీనికి సంబంధించి ఎన్నో కమిటీల నిర్ణయాల వల్ల అలా చేయడం జరిగింది. వారు మంత్రిగా పని చేశారు. వారికి కూడా తెలుసు. ఈ రోజు దానిపైన కూడా ఆలోచన చేస్తున్నాము. ఇంతమందికి సంబంధించిన కనీస అవసరాలు ఎలా తీర్చాలనే ఉద్దేశ్యముతో మొదటి అడుగుగా రెండు రూపాయలు కిలో బియ్యం నుండి కిలో రూపాయి బియ్యం పథకాన్ని మా ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టారు. ఒక అడుగు వేసినప్పుడు పది అడుగులు ముందుకు వేయలనే ఆలోచన ఉన్నది కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం. వారి ఆదేశాల మేరకు బయట మార్కెట్‌లో రు.18 నుండి రు.19లు విలువ ఉన్న బియ్యాన్ని రు.1కి 20 కేజీల నాణ్యమైన బియ్యం ఇస్తున్నాము. ఈ రోజు ఇన్ని చేస్తున్నప్పటికీ ఇంకా చాలా చేయాల్సి ఉందని వారు అన్నారు. పంపిణీ వ్యవస్థకు సంబంధించి డీలర్ వ్యవస్థ, సరఫరా వ్యవస్థలను సరి చేయడానికి చేస్తున్న కార్యక్రమాలు రాబోయే రెండు సంవత్సరాలలో ఈ మార్పు ఎలా ఉంటుందో మీకు కూడా చూపిస్తాము. టిఆర్ఎస్ వాళ్లు తెలంగాణా గురించి ఏది మాట్లాడితే తెలుగుదేశం పార్టీ వాళ్లు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అదే మాట్లాడాలి. ఈ రోజు టిఆర్ఎస్ వారు ఏది మాట్లాడారో అదే మాట్లాడాలి, లేదంటే తెలంగాణా వ్యతిరేకి అని అంటున్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా మేము పోరాటం చేస్తున్నాము. అది మా ఇంటర్నల్ డెమోక్రసీ . ఈ రోజు ఒక్క నాయకుడితో నడిచే పార్టీ కాదు మాది. ఇంటర్నల్ డెమోక్రసీతో నడిచే పార్టీ. 125 సంవత్సరాల చరిత్ర గల పార్టీ మాది. మా చిత్తశుద్ధి గురించి చాలా చులకనగా మాట్లాడారు.

కిషన్ రెడ్డిగారు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్సు గురించి రెండు విషయాలు మాట్లాడారు. చాలా బాధాకరము. వారి పార్టీలో తెలంగాణా ప్రభావం కనిపిస్తుందని బిజెపి అందులోకి దూకింది. ఈ రోజు ఒక్క ఓటుకు రెండు రాష్ట్రాలని ఎవరు చెప్పారు? మేము చెప్పామా? బిజెపి చెప్పిందా? మూడు కొత్త రాష్ట్రాలు ఇచ్చినప్పుడు వారికి తెలంగాణా రాష్ట్రం కనపడ లేదా? చిత్తశుద్ధి గల పార్టీ అని వారు చెబుతున్నారు. మనం చేసే ప్రయత్నంలో మనందరం కలిసి ఉంటే ఈ కార్యక్రమాల్లో తప్పకుండా సఫలీకృతులం అవుతామని మనవి చేస్తున్నాను. ఈ రోజు చాలా విషయాలు చెప్పారు. మీ అందరికీ తెలుసు. నేను చెప్పవలసిన అవసరం ఉంది. కిషన్‌రెడ్డి గారు చదువుకొని, రీసెర్చ్ చేసి సభకు వచ్చి మాట్లాడుతారు. ఒక్కోసారి ఆయన ప్రక్కన ఉన్న వారి ప్రభావమో ఏమో తెలియదు కాని మమ్ములను కప్పల తక్కెడ అని మాట్లాడారు. కాని అది ఆయన ప్రభావం కాదు. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు, కీలకమైన మంత్రిగా పని చేసిన అరుణ్ శౌరి గారు రాజ్యాంగం పట్ల,

రాజ్యాంగ వ్యవస్థను సృష్టించిన రాజ్యాంగ కమిటీ ఛైర్మన్ అంబేద్కర్‌గారి పైన ఏమి మాట్లాడారంటే worshipping false God. అని ఒక బుక్ రచించారు. అటువంటి ఆయన, వారికి నాయకుడిగా ఉన్నారు కాబట్టి కొంత ప్రభావం వారికి తగులుతుంది.

రా.9.10

వారు అంబేద్కర్ గారిని క్రిటిసైజ్ చేయడం జరిగింది. కిషన్‌రెడ్డి గారు మీటింగ్స్‌కి ఢిల్లీకి, బెంగుళూరుకి వెళ్లడం జరుగుతోంది. వారికి రీసెర్చ్‌లో అనుభవం ఉంది. వారు ఆ విధంగా మాట్లాడడం సబబు కాదు. కిషన్‌రెడ్డి గారి పైన ఎటువంటి కోపం లేదు. ఆ విధంగా మాట్లాడి మీ రాజకీయ జీవితాన్ని ముందుకు నడిపించకండి. ఇటైనా వచ్చి ఉంటే పై స్థాయికి వెళ్లేవారు.

( ఈ సందర్భంగా శ్రీ జి. కిషన్ రెడ్డి తమకు అవకాశం కల్పించాలని కోరారు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మీరు కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన కామెంట్ చేశారు, దానికి వారు సమాధానం చెప్పారు. కప్పల తక్కెడ అని మాట్లాడారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : పార్లమెంట్‌లో అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టింది మేమే. ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా పెట్టాము. ఎస్.సి ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కల్పించింది బి.జె.పి పార్టీ. వారి ఆలోచనలకు అనుగుణంగా చిన్న రాష్ట్రాలు కావాలని కోరుతున్నాము. మంత్రుల గురించి మాట్లాడాను, అది నిజం కాదని చెప్పమనండి. కేబినెట్‌లో ఉన్న మంత్రులు, మీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన విషయం వాస్తవం కాదా, మీ మంత్రులు ఈ కేబినెట్ వేస్ట్ అన్న విషయం వాస్తవమా కాదా, మీ మంత్రులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేసి అరెస్ట్ అయిన విషయం వాస్తవమా కాదా? మీ మంత్రులు కొంతమంది మంత్రుల పై అవినీతి ఆరోపణల చేస్తున్న విషయం వాస్తవమా కాదా. ఇక్కడ లేనటువంటి, ఢిల్లీలో ఉన్నటువంటి ఎవరి విషయమో ఇక్కడ మాట్లాడుతున్నారు. మంత్రుల గురించి చెప్పండి మీరు. చిత్తశుద్ధి ఉంటే అవి నిరూపించుకోండి.

శ్రీ టి. హరీష్ రావు : ఒక విషయంలో మా శ్రీధర్ బాబు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారు లేచి క్లారిఫికేషన్ ఇచ్చిన తరువాత నాకు అర్థం అయ్యింది ఏమిటంటే, చక్కెర, కిరోసిన్‌ల కోటా తగ్గించిన మాట వాస్తవమని సభ ద్వారా ఈ ప్రభుత్వం ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. టి.ఆర్.ఎస్ ఇటు మాట్లాడాలి అంటున్నారు. టి. ఆర్.ఎస్ ఏమి మాట్లాడుతుంది సార్. ప్రజలు మాట్లాడిందే టి.ఆర్.ఎస్ పార్టీ మాట్లాడుతుంది. తెలంగాణా ప్రజలే మా హై కమాండ్., ప్రజల ఎజెండానే మా అజెండా. మా అజెండాను మీరు వినాలి. చులకనగా మాట్లాడుతున్నారని మా శ్రీధర్ బాబు గారు అన్నారు. నేను చులకనగా మాట్లాడడం లేదు సార్. ముఖ్యమంత్రి గారు మిమ్మల్ని చులకనగా చూస్తున్నారనే నా ఆవేదన. రూపాయికి కిలో బియ్యం పథకాన్ని విజయనగరం, అనంతపురం జిల్లాలలో ప్రకటించిన తరువాత మీకు తెలిసిందంటే, సంబంధింత మంత్రిగా ఉండి మీకు తెలియలేదనే నా బాధ సార్. మీ మిత్రుల దగ్గర, మీ సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. నేను మంత్రిని, నా పోర్ట్‌ఫోలియోకు సంబంధించి నాకు ఏమవుతుందో తెలియలేదు, ముఖ్యమంత్రి గారు నాకు తెలియకుండా ప్రకటించారని

తెలంగాణా మంత్రిగా మీరు పడ్డ బాధ, ముఖ్యమంత్రి గారు మిమ్మల్ని చులకనగా చూస్తున్నారనే నా ఆవేదన. నేను మీ గురించి మాట్లాడితే మీరు మమ్మల్ని అంటున్నారు. మా డిప్యూటి స్పీకర్ గారు స్పీకర్ కావాలనే నా భావన. మీ శాఖల్లో మీకు అవమానం జరుగుతుందని నా బాధ. మీరు నన్ను మాట్లాడనివ్వకపోతే ఎట్లా సార్?

సార్, ఫ్లడ్ డేమేజ్ రిలీఫ్ ప్రోగ్రామ్‌లో తెలంగాణాకు నిధులు కేటాయించారు. ఫ్లడ్ డ్యామేజెస్‌లో మా దగ్గర సమ్మె వల్ల పనులు జరగలేదు. ఇప్పుడు పనులు చేద్దామంటే, నాట్ స్టార్టెడ్ వర్క్స్ అని క్యాన్సిల్ చేసి, డబ్బులు రిటన్ చేయమని అంటున్నారు. తెలంగాణా ప్రాంతంలో పాడైన రోడ్లకు పనులు జరగకుండానే నిధులను మళ్లిస్తున్నారు. వర్క్స్ ఆపుతున్నాయి. ఫ్రీజింగ్‌లో పెట్టడం న్యాయమా అని అడుగుతున్నాను. తెలంగాణా ప్రజలకిచ్చిన మాట నిలుపుకోలేదు కాబట్టి ఈ ప్రభుత్వం పైన అవిశ్వాసం పెట్టాము. రూపాయికి కిలో బియ్యమిస్తామని చెప్పనిది చేసి, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం, ప్రజలకు నాలుగు కేజీలిచ్చే బియ్యాన్ని ఆరు కేజీల బియ్యమిస్తామని చెప్పి ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. చెప్పిన వాగ్దానాలను అమలు చేయండి. ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు కనుక అవిశ్వా తీర్మానం ప్రవేశపెట్టాము. రైతాంగానికి తొమ్మిది గంటల కరెంట్ ఇస్తామని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో లో వోల్టేజ్‌తో ప్రతిరోజూ మోటర్లు కాలిపో తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు, వాటికి డబ్బు లేదని అంటున్నారు. ఈ ప్రభుత్వం మాట నిలుపుకోలేదు కనుక మేము అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాము. ఏకాభిప్రాయం రాలేదని అంటున్నారు, ఎప్పుడు వస్తుంది? ఏడున్నర సంవత్సరాల నుండి తెలంగాణా మీద ఏకాభిప్రాయం రాలేదని అంటున్నారు. ఏకాభిప్రాయం ఎప్పుడో వచ్చింది, కాంగ్రెస్ పార్టీలో ఏకాభిప్రాయం రాలేదు. తెలంగాణా సమస్య మీద జాతీయస్థాయిలో ఏకాభి ప్రాయం వచ్చింది. తెలంగాణా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెడితే ఏ బిల్లుకీ రానంత మద్దతు వస్తుంది. తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలను చేతులెత్తి జోడిస్తున్నాను. మీరు మీసాలు తిప్పడం, తొడలు కొట్టడం కాదు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామనడం, ఇచ్చే వాళ్లం మేమే, తెచ్చేది మేమే అని చెప్పడం కాదు. నిజాయి తీగా ప్రజల పక్షాన నిలబడండి. ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోండి. ఆత్మసాక్షిగా ఓటు వేయండని, తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ సభ్యులకు ఓటు వేయండని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవ్వాళ కాకపోయినా, రేపైనా మీరు ఆ ప్రాంత ప్రజల దగ్గరకు వెళ్లవలసి వస్తుంది. మిమ్మల్ని గౌరవించాలంటే ఈ అవిశ్వాస తీర్మా నానికి మద్దతు ఇవ్వండి. నాలుగు వందల పోలీసులుంటే కాని మీరు ప్రజల వద్దకు వెళ్లలేకపోతున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ టి. జయప్రకాశ్ రెడ్డి : అధ్యక్షా, ఎవరైనా తెలంగాణా ప్రాంత ప్రజల అభివృద్ధి గురించి మాట్లాడితే, టి.ఆర్.ఎస్ పార్టీ ఆ ప్రాంత శాసన సభ్యులను తెలంగాణా ద్రోహులుగా చిత్రీకరించి, వాళ్ల యొక్క కార్యకర్తలతో దాడులు చేయించిన సందర్భాలున్నాయి. విచిత్రం ఏమిటంటే, వాళ్లే తెలంగాణా ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు, సంతోషం. ఇన్ని సంవత్సరాల తరువాత టి.ఆర్.ఎస్ వాళ్లు తెలంగాణా ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడుతున్నందుకు వాళ్లను అభినందిస్తున్నాను, ఇప్పటికైనా కళ్లు తెరిచారు వాళ్లు. మీ సంగతి తెలిసే బయటకు వచ్చాను. తెలంగాణా ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏలను, మంత్రులను దోషులుగా నిలబెట్టే కార్యక్రమం తప్ప టి.ఆర్.ఎస్ ఎజెండా తెలంగాణా కోసం కాదని చెబుతున్నాను. 2004 నుండి 2007 వరకూ వారు మంత్రులుగా ఉన్నారు, కె.సి.ఆర్ గారు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఏ రోజైనా మంత్రులుగా ఉన్నప్పుడు తెలంగాణా గురించి పార్లమెంట్‌లో కాని అసెంబ్లీలో కాని మాట్లాడారా?

రా.9.20

ఆయన రాష్ట్ర మంత్రివర్గంలో, కేంద్ర మంత్రివర్గంలో ఉన్నప్పుడు ఎపుడైనా తెలంగాణపై మాట్లాడారా? చెప్పండి. కాంగ్రెస్ శాసన సభ్యులు ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వీధుల్లోకి వచ్చి తెలంగాణ గురించి పోరాడారు. కాంగ్రెస్ పార్టీకి అంత చిత్తశుద్ధి ఉంది. మెదక్ జిల్లా అభివృద్ధి గురించి హరీశ్‌రావు గారు మాట్లాతున్నారు. విచిత్రం ఏమిటంటే, మా జిల్లా నుంచి ఉప ముఖ్యమంత్రి గారున్నారు, వారు, జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు మైనర్ ఇరిగేషన్ కింద రూ.5,000 కోట్ల రూపాయల ప్యాకేజి అడిగిన సందర్భంలో.................

MR.DEPUTY SPEAKER: Please conclude.

(తెరాస సభ్యులచే అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Jayaprakash garu, Please conclude.

శ్రీ టి.జయప్రకాశ్ రెడ్డిః తెలంగాణ పేరు మీద రాజకీయ స్వలాభం కోసం టిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని స్పష్టంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ ద్రోహులు ఎవరో ప్రజలను చెప్పమనండి. 2014 ఎన్నికల్లో చెబుతాను వాళ్ల సంగతి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః జోగి రమేశ్ గారు, ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ జోగి రమేశ్ః అధ్యక్షా, అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(తెరాస సభ్యులు శ్రీ హరీశ్ రావు తిరిగి తనకు మైక్ ఇవ్వవలసిందిగా కోరసాగారు)

అధ్యక్షా, ఈ నిండు సభలో మరొక గంట, రెండు గంటలలో విశ్వాస పరీక్షలో మిస్టర్ క్లీన్ సి.ఎం.గా కిరణ్ కుమార్ రెడ్డి గారు నెగ్గపోతున్న శుభ సందర్భంలో మిస్టర్ క్లీన్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ, క్లీన్ కేబినెట్ మినిస్టర్. కోట్లాది మంది ప్రజలు ఈ నిండు సభలో ఇంత మంది శాసన సభ్యుల సమక్షంలో విశ్వాసం పొందే శుభ తరుణంలో చాలా మంది పెద్దలు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు, పెద్దలు ఉదయం నుంచి చాలా సందర్భాల్లో అవినీతి గురించి మాట్లాడుతుంటే నిజంగా దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ప్రతిపక్ష నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అన్నా హజారే తమ్ముడినని చెప్పుకొని రాష్ట్రమంతటా పర్యటన చేస్తుంటే.......... చంద్రబాబు గారూ, మీరు అన్నా హజారే తమ్ముడు కాదు, మరో మూడు నెలల్లో మన దేశంలో ఉన్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి మధు కోడా తమ్ముడవుతారని చెబుతున్నాను.

(తెదేపా సభ్యుల నుంచి అంతరాయం)
(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సూది పోయిందని సోది చెప్పించుకోవడానికి వెళితే తొమ్మిది సంవత్సరాల భాగోతమంతా, రంకు అంతా కూడా బయటపడింది. రెండు, మూడు నెలల్లో ఎంక్వైరీలో వారి బాగోతం ఏమిటో కూడా తెలిసిపోయే పరిస్థితి వస్తుంది.

(తెదేపా సభ్యుల నుంచి అంతరాయం)

ఈరోజు అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఈ ప్రభుత్వం పేద ప్రజలకు, రైతులకు ఏమి న్యాయం చేయలేదని చెప్పారు. ఈ రోజు ఈ రాష్ట్రంలో 95 లక్షల మంది రైతులకు లక్ష రూపాయల వరకు నయాపైసా వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చినది ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కాదా అని అడుగుతున్నాను.

(తెదేపా సభ్యుల నుంచి అంతరాయం)

పావలా వడ్డీకే ఈ రాష్ట్రంలో కోటి మంది ఆడపడుచులకు రుణాలు ఇస్తుంటే, ఆ పావలా వడ్డీ కూడా తీసివేసి జీరో పర్సెంట్ ఇంటరెస్ట్‌కే కోట్లాది మంది ఆడ పడుచులకు కిరణ్ కుమార్ రెడ్డి గారు రుణాలు ఇస్తున్న సంగతి మీకు తెలియదా? రచ్చబండను రచ్చ రచ్చ చేయమని చెప్పారు.

మిస్టర్ స్పీకర్: రమేశ్ గారూ, ఒక్క నిమిషం వినండి. Any thing which you have said unparliamentary, will not go on record. Please do not make personal attack. తొందరగా కంప్లీట్ చేయండి.

శ్రీ జోగి రమేశ్: అధ్యక్షా, ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమంగా రచ్చబండ కార్యక్రమం పెడితే రచ్చబండను రచ్చ రచ్చ చేయండని మీరు పిలుపునిచ్చారు. కోట్ల మంది ప్రజలకు రచ్చబండ బంగారు కొండగా మారిందా, లేదా అని అడుగుతున్నాను. మీకు కళ్లు కనపడడం లేదు, చెవులు కూడా వినపడడం లేదా? రచ్చబండ కార్యక్రమంలో మీరు పాల్గొన లేదా, లక్షలాది మందికి మేం పెన్షన్లు ఇవ్వలేదా, లక్షలాది మందికి రేషన్ కార్డులు ఇవ్వలేదా, లక్షలాది కుటుంబాలకు ఇళ్లు ఇవ్వలేదా అని అడుగుతున్నాను. మీరేమి మాట్లాడతారు? ఉదయం నుంచీ అన్నీ అబద్ధాలే మాట్లాడారు? ఒక్క నిజం కూడా మాట్లాడలేదు. ఈ రాష్ట్రంలో గత సంవత్సర కాలం పాటు ఎన్ని సంఘటనలు జరిగితే, ఆ సంఘటనలన్నింటినీ ధైర్యంగా, డైనమిక్‌గా కిరణ్ కుమార్ రెడ్డి గారు ఎదుర్కొన్న సంగతి మీ కళ్లకు కనపడలేదా అని అడుగుతున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జోగి రమేశ్: అధ్యక్షా, అక్క చెల్లెళ్ల కోసం ఈ రాష్ట్రంలో ఇందిరా క్రాంతి పథం తీసుకొస్తే ఆ పథకంలో వారు చేరి డబ్బులు తీసుకొంటున్నారు. అయినా కానీ వారు ఇంకా బయట ప్రైవేట్ సంస్థలకు వెళ్లి డబ్బులు తెచ్చుకుంటున్నారని తెలిసిన తరవాత మా అందరితో మాట్లాడి వారికి 200, 300 కోట్ల రూపాయలు నిధి పెడతామని అంటే మేమందరం చెప్పాం. అన్నా, ముఖ్యమంత్రి గారూ, 200, 300 కోట్ల రూపాయలు చాలదు కనీసం 500 కోట్ల రూపాయలు పెట్టమని అడిగితే ఒక మాట చెప్పారు. మన అధ్యక్షురాలితో మాట్లాడిన తర్వాత చేద్దామని, సోనియా గాంధీ గారి వద్దకు వెళ్లి ఒక సారి చెప్పి వస్తానని ఢిల్లీ వెళ్లి 500 కోట్ల రూపాయలతో

ఆడపడుచుల కోసం నిధి పెడుతున్నామంటే సోనియా గాంధీ గారు ఒక మాట చెప్పారు. కిరణ్, 500 కోట్లు చాలదు, వెయ్యి కోట్లు పెట్టండని చెప్పి పంపించారు. సోనియా గాంధీ గారి గురించి ఇక్కడ కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఆమె గురించి మాట్లాడే అర్హత మీకు లేదని చెబుతున్నాను. చారిత్రాత్మక మహిళ అయిన ఆమె మాట కూడా ఉచ్చరించే అధికారం, హక్కు మీకు లేదని చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ 125 సంవత్సరాల చరిత్ర గల పార్టీ. ఆ పార్టీలో నుంచి మీరు వెళ్లారు, అది మాత్రం మీరు గుర్తు పెట్టుకోండి.

మిస్టర్ స్పీకర్: రమేశ్ గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ జోగి రమేశ్: అధ్యక్షా, ఒక్క నిమిషంలో కంక్లూడ్ చేస్తాను. ఇన్ని పథకాలు ఇంత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఈ రోజు కొన్ని పార్టీలు 2014 ఎన్నికలకు వెళదామన్నారు. 2004 ఎన్నికల్లో ప్రజలు ఏమి చేశారు? మీ చెంప చెళ్లుమనిపించారు. 2009 ఎన్నికల్లో మీ గూబ గుయ్యమనిపించారు. 2014 ఎన్నికల్లో మీ వీపు విమానం మోత మోగించడానికి ప్రజలు రెడీగా ఉన్నారు. రైతుల గురించి మీరు మాట్లాడుతున్నారు. మీరు రైతుల కోసం అవిశ్వాస తీర్మానం పెడితే రైతులందరూ నవ్వుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్: రమేశ్ గారూ, కంక్లూడ్ చేయండి.

రా.9.30

శ్రీ జోగి రమేష్ : అధ్యక్షా, రైతుల గురించి ప్రతిపక్ష నేత ఏమన్నా మంచి మాటలు చెబుతారేమోనని ఆలోచిస్తే ఆయన మనస్సులో ఈ ప్రభుత్వం మీద ఉన్న ఆవేదన, బాధంతా వెళ్లగక్కారు.

(శ్రీమతి డి.అనసూయచే అంతరాయం)

సీతక్కా కూర్చో. అక్కా, ఉన్న విషయమే చెబుతున్నాను, నేను నిజమే చెబుతున్నాను, అబద్ధం చెప్పడం లేదు.

MR.SPEAKER: I am withdrawing the mike. Please conclude now.

శ్రీ జోగి రమేష్ : అలాగే సార్. అధ్యక్షా, ఈ రోజు ఇన్ని మంచి పథకాలు రాష్ట్ర ప్రజల కోసం చేస్తున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారిని మనమంతా బలపరచాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఇప్పుడు ఉద్యోగస్తులు 14 లక్షల మంది ఉంటే డిసెంబరు నెల లోపల నోటిఫికేషన్లు ఇచ్చి 1,16,000 మందికి ఉద్యోగాలు ఇప్పించే ఘనత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారిదేనని తెలియ చేస్తున్నాను. ఇవన్నీ కూడా ఆలోచించాలి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటుందా, ప్రజలు ప్రభుత్వం ఉందని అనుకుంటున్నారా అని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను. అధ్యక్షా, ఒక విషయాన్ని మీరు గమనించాలి. ముఖ్యమంత్రి గారు వచ్చి సంవత్సరం పూర్తైంది. పీకల్లోతులో కూరుకు పోయిన ఈ అవినీతి నుంచి బయట పడాలంటే మీరు చాలా కష్టపడాలి. విజయమ్మ గారు మాట్లాడుతుంటే విన్నాం. మాకు కూడా ఆమెను చూడగానే కొంచెం ఇబ్బంది అనిపించింది. ఆమెకు చాలా విషయాలు నేర్పుకుని తీసుకు వచ్చారు.

ప్రక్కనే సభ్యురాలు శ్రీమతి కొండా సురేఖ, ఎంఎల్ఏ గారు చెబుతున్నారు. ఏదైతేనేమి నేను అనేదేమంటే పాపం పెన్షన్ల గురించి మాత్రమే రాజశేఖర్ రెడ్డి గారు చెప్పినట్లున్నారు గానీ అక్రమ గనుల గురించి చెప్పనట్లున్నారు.

అధ్యక్షా, బంగారు కుర్చీల మీద కూర్చునేటటు వంటి పెద్ద కొడుకు గాలి జనార్ధన్ రెడ్డి గారు, బంగారు బెల్టు పెట్టుకునే పెద్ద కొడుకు గాలి జనార్ధన్ రెడ్డి గారు. దొడ్డికి పోయే కుండీ కూడా బంగారంది పెట్టుకున్న వ్యక్తి గాలి జనార్ధన్ రెడ్డి. ఆయన సోదరుడు జగన్మోహన్ రెడ్డి.

MR.SPEAKER: Let us not take up the names of the Members who are not in the House.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : సార్ ఇక్కడ మనం దాస్తే దాగే విషయం కాదిది.

మిస్టర్ స్పీకర్ : సభలో లేని వ్యక్తుల గురించి దయచేసి సభలో ప్రస్తావించకండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ఈ రాష్ట్రంలో లక్షల కోట్లు దోపిడీ చేసినటు వంటి దొంగలెవరన్నా ఉన్నారంటే వారిద్దరే అనే విషయం సిబిఐ ఎంక్వైరీలో తేలబోతుందనే విషయం మీకు మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఒక్క విషయాన్ని గమనించాలి. గత ఏడున్నర సంవత్సరాలుగా పేద ప్రజానీకాన్ని నమ్మించి, మోసం చేసి పెన్షన్ల పేరుతో, ఇళ్ల పేరుతో జనాన్ని డైవర్ట్ చేసి గనులు మొత్తం తవ్వుకుని కోట్లాది రూపాయలు దండుకున్న ఘనత రాజశేఖర్ రెడ్డి గారికే దక్కింది, వారి కుటుంబానికే దక్కిందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. మీరు గమనించాలి. జనార్ధన్ రెడ్డి గారి మీద సిబిఐ ఎంక్వైరీ వేసిన తరువాత జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడకు వెళ్లారు?

MR.SPEAKER: Do not take the names of the people who are not present in the House.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అప్పటి దాకా సోనియా గాంధీని ఏమో చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీ గారి కాళ్ల మీద పడి సిబిఐ ఎంక్వైరీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసారా లేదా అని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. అంతే కాదు, అమ్మా, తల్లీ మళ్లీ నేను ఎక్కడకీ పోను, ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీలోకే వస్తాను, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని చెప్పారు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి నీతికి, నిజాయితీకి కట్టుబడి ఉండి, బడుగు, బలహీన వర్గాలకు సేవ చేసిన చంద్రబాబు నాయుడు గారిని, తెలుగు దేశం పార్టీని అభాసుపాలు చేయడానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు కోర్టులో 25 పిటీషన్లు వేశారు. అంతే గాకుండా 13 కేసులు పెట్టారు. అన్నీ కేసులను కోర్టు కొట్టివేసింది. అయినా సరే ఒక ఒప్పందం ఏమిటంటే మీరు విజయమ్మ గారి ద్వారా కోర్టులో కేసు వేయండి, మీ సిబిఐ ఎంక్వైరీ సంగతి మేము చూసుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. అందుకే మీరు గమనించాలి. ఈ రోజు దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతున్నదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో ఆర్థిక శాఖా మంత్రి శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి నిల్చున్నారు)

ఫైనాన్స్ మినిస్టర్ గారూ ఒక్క నిమిషం. నేను రెండు నిమిషాలు మాట్లాడి ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రభుత్వం గురించి అంటున్నారు కాబట్టి ఫైనాన్స్ మినిస్టర్ గారిని మాట్లాడనివ్వండి.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉదయం గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడే సందర్భంలోనే ఈ విషయం ప్రస్తావన వచ్చినప్పుడు నేను చెప్పడం జరిగింది. మీరు విధానాల పైనో, ప్రభుత్వం పైనో అవిశ్వాసం మీద మాట్లాడటం బాగుంటుంది గానీ ఈ సభలో లేనటువంటి వ్యక్తి, సమాధానం చెప్పుకోలేని వ్యక్తి, చనిపోయిన వ్యక్తి, నాడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి, పార్టీ నాయకుడిగా ఉన్న వ్యక్తి డా.రాజశేఖర్ రెడ్డి గారి మీద లేనిపోని అపవాదులు వేసే విధంగా, కించపరచే విధంగా, ఆయన ప్రతిష్టను దిగజార్చే విధంగా మీరు మాట్లాడ వద్దని గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడే నేను సూచించడం జరిగింది. తరువాత బహుశా చంద్రబాబు నాయుడు గారు గానీ, ఆ తరువాత మాట్లాడిన వాళ్లు గానీ చాలా వరకు restrain గా ఉండి వారి ప్రసంగాల్లో నేరుగా రాజశేఖర్ రెడ్డి గారి పేరు ప్రస్తావన చేసి వారి ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎవరూ మాట్లాడ లేదు. కానీ దురదృష్టం నర్సింహులు గారు ఎంతో సీనియర్ సభ్యులు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇదీ వాళ్ల సభ్యత. ఇవాళ ఉదయం 9 గంటల నుంచి ఎంతో మంది ఎన్నో రకాలుగా మాట్లాడారు. మా ప్రభుత్వాన్ని విమర్శించారు, మా ముఖ్యమంత్రి గార్ని విమర్శించారు, మా మంత్రి వర్గాన్ని విమర్శించారు, అన్ని రకాలుగా మాట్లాడారు. అయినా మేము నోరు జారడమో, గాడి తప్పడమో చేయలేదు. కానీ ఇవాళ నర్సింహులు గారు తిరిగి మాట్లాడుతూ బహుశా విజయమ్మ గారు మాట్లాడిన దాని మీద కొంచెం ఆవేశ పడినట్లున్నారు. విజయమ్మ గారు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడినప్పుడు ఏదన్నా విషయం ఉంటే వారు చెప్పిన మాటల మీద మీరు మాట్లాడితే బాగుంటుంది తప్ప, గనుల విషయం పైనో, మరొక విషయం పైనో మీరు రాజశేఖర్ రెడ్డి గారిని కించపరచే విధంగా మాట్లాడవద్దని మళ్లీ ఒకసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు వారిని తక్కువ చేసే విధంగా ఈ సభలో సమాధానం కూడా చెప్పుకోలేని పరిస్థితి ఉన్నటు వంటి ఈ తరుణంలో నర్సింహులు గారూ ఇది భావ్యం కాదు, దయచేసి కరెక్ట్ చేసుకోండి. రాజశేఖర్ రెడ్డి గార్ని తక్కువ చేసే విధంగా, మీకు సమాధానం చెప్పలేని పరిస్థితిని కలిగియున్న పరిస్థితిని గమనించి మీ యొక్క ప్రసంగాన్ని కొన సాగించండి. ప్రభుత్వం ఉంది. మీరు అవిశ్వాసం ఎవరి మీద పెట్టారు? ఈ రాష్ట్ర ప్రభుత్వం మీదనా, లేకపోతే చనిపోయిన రాజశేఖర్ రెడ్డి గారి మీదనా అర్థం కానటువంటి పరిస్థితి ఉంది.

రా.9.40

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: దయచేసి నేను నర్సింహులు గారిని కోరేదేమంటే దయచేసి మీ ప్రసంగాన్ని కొనసాగించండి. ఈ ప్రభుత్వం పట్ల ఏ విధంగా అవిశ్వాసం పట్ల మద్దతు తెలపాలనేది తెలపండి. సమాధానం చెప్పడానికి ముఖ్యమంత్రి గారున్నారు. మంత్రులందరం వున్నాం. ఇవాళ మీరు మాట్లాడిన ప్రతి మాటకి సమాధానం చెప్పడానికి ఇవాళ ఉదయం నుండి కాసుకుని కూర్చున్నాం. మీరు దాని ప్రస్తావన వదిలేసి ఎక్కడో వున్నటువంటి వ్యక్తి, అసలు సమాధానం చెప్పలేని వ్యక్తి, ఈ సమాజంలో తన ఉనికిని కూడా

చెప్పుకోలేనటువంటి వ్యక్తి గురించి మాట్లాడటం సరైంది కాదు. దయచేసి నేను నర్సింహులు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః నర్సింహులు గారూ... సభా సాంప్రదాయాలను మనం గౌరవించుకుందాం. ఒక్క నిమిషం వినండి. Please try to respect the sentiments of all the Members here.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన రోజున నేను కూడా దుఃఖించిన విషయం తెలియజేస్తున్నాను. ఒక కొలీగ్‌గా, వ్యక్తులుగా వున్నటువంటి సంబంధాలు వేరు. ప్రజలకు ద్రోహం చేయడం వేరు. ఒక విషయాన్ని ఇవాళ మనం గమనించాలి. తొడగొట్టి, ఏయ్! మీరు అవిశ్వాసం పెట్టండి. చంద్రబాబు నాయుడు గారికి దమ్ముందా? అవిశ్వాసం పెడితే 5 నిమిషాల్లో ఈ గవర్నమెంట్‌ని పడగొడతామని చెప్పిన ఆ పెద్ద మనిషి ఇవాళ ఏం మాట్లాడాడు సార్? ఆయన చెప్పిన 50 మంది ఎక్కడికి పోయారని నేను అడుగుతున్నాను. ఆ 50 మంది కూడా కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేయాలని కేంద్రంలో ఒప్పందం చేసుకుని వచ్చి పేరుకు మాత్రమే కొంతమందిని పెట్టుకుని 18 మందితో ఇక్కడ కనబడుతున్న సందర్భమిది. కంటి చూపుతో పడగొడతామని చెప్పారు, తొడలు కొట్టి మరీ చెప్పారు. దమ్ముందా, ధైర్యముందా అని చెప్పారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్‌తో కుమ్మక్కయ్యారని చెప్పారు. ఇప్పుడు ఎవరు కుమ్మక్కయ్యారో తేలాల్సిన అవసరముంది. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్‌తో కుమ్మక్కయ్యారని చెప్పారు. మరి మీరు చెప్పిన 50 మంది ఎమ్మెల్యేలు ఎక్కడికి పోయారని నేను అడుగుతున్నాను. కేంద్రంలో సోనియా గాంధీ కాళ్ల మీద పడి ఎమ్మెల్యేలను అప్పగించి, పేరుకు మాత్రం కొంతమందిని తీసుకువచ్చి ఇక్కడ నటన చేస్తున్నటువంటి పద్ధతి ఎంతవరకు కరెక్టో ప్రజలు ఆలోచించాల్సిందిగా నేను తెలియజేస్తున్నాను. ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చూస్తున్నారు. ఎవరెవరితో కుమ్మక్కయ్యారు, ఎవరు ఎవరితో లాలూచీ పడ్డారు, ఎవరు డబ్బులు తీసుకుని కులుకుతున్నారో ఇవాళ ప్రజలే తేలుస్తారని నేను తెలియజేస్తున్నాను.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి, శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి, శ్రీమతి కొండా సురేఖ, శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి, శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మరికొందరు సభ్యులు తమ, తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చి స్పీకర్ గారి పోడియాన్ని చుట్టుముట్టారు.)

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిః (మైకు లేకుండా) అసలు దేని మీద అవిశ్వాసం పెట్టారు?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః అవినీతి మీద పెట్టామయ్యా. అవినీతి మీద, అక్రమాల మీద, గనుల మీద అన్నింటి మీద అవిశ్వాసం పెట్టాం...

(సభలో లేనటువంటి వ్యక్తి గురించి మాట్లాడటమేమిటి సార్.. అంటూ అప్పటికే స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన సభ్యులు 'జోహార్ వైఎస్సార్... జోహార్ వైఎస్సార్...జోహార్... జోహార్' అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డిః (మైకు లేకుండా) సార్, సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడకూడదని ఒక రూలింగ్ ఇవ్వండి సార్. మాకు మైకివ్వండి సార్...

(ఈ దశలో సభకు తీవ్ర అంతరాయం)

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డిః మైకివ్వండి సార్..

MR. SPEAKER: Please go back to your seats. నర్సింహులు గారిని కంక్లూడ్ చేయనివ్వండి, తరువాత మీకు అవకాశం ఇస్తాను. Please go back to your seats.

(ఈ దశలో స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టిన సభ్యులు తిరిగి తమ, తమ స్థానాలకు వెళ్లారు)

MR. SPEAKER: Yes, Narsimhilu garu..

శ్రీమతి కొండా సురేఖః అధ్యక్షా, మళ్లా ఏమిటిది? నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడించండి. ముందు మాకు అవకాశమివ్వండి.

MR. SPEAKER: Yes, Narsimhulu garu. I said I will give opportunity after he finishes. I said it very clearly.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు ః అధ్యక్షా, తల్లి విజయమ్మ గారు మాటల్లోనే ఏం చెప్పింది సార్? ఒక సంకేతమిచ్చారు. ఏమనంటే ఈ ప్రభుత్వం పడిపోవడం లేదు, మేము సపోర్టు చేస్తున్నామని. మేం 18 మందినే పెట్టుకున్నాం, మిగతా వాళ్లని అటు పంపించేశామని చెప్పారు. ఇక అటువంటప్పుడు వీళ్లు కాంగ్రెస్ పార్టీ తప్ప, వైఎస్సార్ పార్టీ అని కొత్తగా నాటకమాడటం ఎందుకని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈ విధంగా మోసం చేసే పద్ధతి ఏ రకంగానూ కరెక్టు కాదు. వైఎస్సార్ పార్టీ కేవలం నటన కోసమే అట్లా పెట్టుకున్నారే తప్ప, అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ అని నేను తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో వాళ్లు కొనసాగుతున్నారు కాబట్టే ఈ ప్రభుత్వాన్ని కాపాడుతున్నారని కూడా నేను తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మీరు అవిశ్వాస తీర్మానంపైన మాట్లాడండి. ప్రభుత్వం పైన, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన మాట్లాడండి. Why are you diverting?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులుః అవిశ్వాసమే సార్. నేను ఏం చెబుతున్నానంటే మొదటి నుంచి కూడా..వైఎస్సార్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి బ్రాంచ్ ఆఫీసు. ఖచ్చితంగా మరో 4 రోజుల్లో విలీనం కాబోతున్నదని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కుటుంబం లక్ష కోట్లు ప్రజల ఆస్తులు దండుకున్న పార్టీ అది. అటువంటి వ్యక్తులను నమ్మొద్దని బడుగు, బలహీన వర్గాలకు నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇకపోతే తెలంగాణా గురించి రెండు మాటలు చెబుతాను. అధ్యక్షా, తెలంగాణా విషయంలో ఇవాళ కాదు, నిన్న కాదు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డదంటే, నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు పోరాటం చేసి ఆనాడు 4 వేల మంది ప్రజలు నిజాం తుపాకీ గుండ్లకు బలై బానిస విముక్తి చేసుకున్న వాళ్లు తెలంగాణా ప్రజలు. మా తెలంగాణా మాకుండాలని మొదటి నుండి వున్న ఆకాంక్షను, ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులు

రకరకాలుగా వాడుకుంటున్నారు. ఏది ఏమైనా ఒక విషయాన్ని గమనించాలి. ఒక కాలంలో మీరు చూశారు. 1969 లో 400 మంది చనిపోయారు. ఇవాళ 700 మంది చనిపోయారు. అంటే మా ప్రాణాలకు విలువ లేదా అధ్యక్షా? చచ్చినోళ్లంతా ఏ ఉన్నత వర్గమో, ఏ రాజకీయ పార్టీ వాడో ఎవ్వడూ చావలేదు. చచ్చినోళ్లంతా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు. కడుపు మండుతోంది అధ్యక్షా. ముఖ్యంగా ఒక మాట నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఆనాడు నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి, మరో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తెలంగాణా ప్రజలు ఫ్యూడల్ వ్యవస్థతో నలిగిపోతుంటే, కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ 30 సంవత్సరాలు అవినీతి రాజ్యమేలుతుంటే, దానికి వ్యతిరేకంగా పార్టీ పెట్టి తెలంగాణా ప్రజలకు న్యాయం చేసి మరో స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన పార్టీ ఎన్టీ రామారావు గారి పార్టీ, ఈ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రా. 9.50

తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాతనే పటేల్, పట్వారీల విధానాన్ని రద్దు చేయడం జరిగింది. తెలంగాణ ప్రజలను అల్లాడిస్తున్న ఈ ఫ్యూడల్ వ్యవస్థ మీద, ఒక దెబ్బకే.. ఒక్క కలం పోటుతో పటేల్ పట్వారీ విధానాన్ని రద్దు చేసి, ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని తీసుకువెళ్లిన ఘనత ఎన్.టి.రామారావు గారిది, తెలుగుదేశం పార్టీదని ఈ సందర్భంగా మీకు నేను తెలియజేస్తున్నాను.

ప్రతి ఊరికీ బస్సులు ఎవరు వేశారు? రోడ్లు ఎవరు వేశారో అడగండి. రక్షిత మంచి నీటి పథకాలను ఎవరు ప్రవేశ పెట్టారో అడగండి. పాఠశాలలను, కళాశాలలను ఎవరు పెట్టారో అడగండి. మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, దళితుల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను 1984 లో ప్రవేశ పెట్టి, ఈ భారతదేశానికే ఆదర్శవంతమైన పరిపాలనను అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మనవి చేస్తున్నాను. ఇంకా కూడా తెలంగాణ ప్రజలు, మా తెలంగాణా మాకు కావాలని కోరుకోవడంలో తప్పు లేదు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ కోసం, తెలంగాణా కావాలని పుట్టిన పార్టీ కాదు. అయినా సరే.. ఈనాడు ప్రజల ఆకాంక్షలను – ఆనాడు 400 మంది విద్యార్థులు చనిపోయారు. ఈ మధ్య 700 మంది చనిపోయారు. ప్రజలు తెలంగాణ కావాలని కోరుకుంటున్నారు. ఆ కోరికకు తగినట్లుగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న శాసన సభ్యులమందరం రెండు సార్లు రాజీనామా చేశాము. ఇంకా కూడా రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ .. తెచ్చేది మేమే, ఇచ్చేది మేమే అని మీరు చెప్పారు కదా! చివరికి రాజకీయంగా చచ్చేది కూడా మీరేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా టీఆర్ఎస్ పక్షానికి చెందిన సోదరులు కూడా రియలైజ్ అయ్యారు. ఈ రోజు వారి మాటలన్నీ విన్న తరువాత నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది. మీరు గమనించాల్సిందేమంటే.. ప్రధాన మంత్రి గారు అంతకు ముందే చెప్పవచ్చు కదా! సభలో సభ్యులందరు ఒక్కసారి ఆలోచించండి. హృదయం కలిగిన వాళ్లెవరైనా ఒక్కసారి ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు కూడా ఆలోచించమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి గారి హయంలో.. యువకుడు ఉత్సాహవంతుడు కదా! రెండు రాష్ట్రాలుగా చేసి మంచి పేరు తెచ్చుకో.. మీరు కూడా మాయావతి మార్గాన్ని అనుసరించండి.

MR.SPEAKER: Please conclude.

శ్రీ ఎం.నర్సింహులు : ఒక్క మాట గమనించాలి. ఎవరూ మరణించకముందే సోనియా గాంధీ గారు, మన్మోహన్ సింగు గారు తెలంగాణాను ఇస్తామనో ఇవ్వమనో చెప్పొచ్చు కదా! 700 మంది చనిపోయిన తరువాత, తెలంగాణ ఇస్తేనట పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లు అవుతుందట. ఎంత అన్యాయం అధ్యక్షా . గతంలో 400 మంది చనిపోయినప్పుడు ఇందిరాగాంధీ గారు మోసం చేశారు. ఈ రోజు 700 మంది చనిపోయినప్పుడు సోనియా గాంధీ గారు మోసం చేశారు. ఈ రకమైన మోసం చేసి తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్న ఈ పార్టీ, పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. మీరు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నారు కదా! ఈ సభలో తీర్మానాన్ని పెట్టండి. పార్లమెంటులో బిల్లు పెట్టించండి. బిల్లు పెట్టించి తెలంగాణ ఇవ్వడానికి ముందుకు రావాల్సిందిగా ఈ సందర్భంగా నేను కోరుతున్నాను. ఏదో రాజకీయం కాదిక్కడ.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, మా భావాలను అర్థం చేసుకోవాలి. తెలంగాణ ప్రజల యొక్క మనోభావాలను అర్థం చేసుకోవాలి. ఉద్యోగులు వారి ఉద్యోగాలను విడిచి పెట్టారు. విద్యార్థులు వారి చదువులను వదిలి పెట్టారు. వందలాది కేసులు వాళ్ల మీద పెట్టబడ్డాయి. ఈ ముఖ్యమంత్రి గారికి నేను మనవిచేస్తున్నా.. మీరు మానవతా థృక్పథంతో ఆలోచించాలి, రవి మీద సుమారు నూట ఇరవై కేసులున్నాయి, సుమన్ మీద వంద కేసులున్నాయి, ఈ కేసులన్నింటినీ దయచేసి రద్దు చేయాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఉద్యోగులు 42 రోజుల పాటు సమ్మె చేశారు. ఆ సమ్మెను విరమిస్తే జీతాలిస్తామన్నారు. వారు సమ్మె విరమించారు. ఆ సమ్మెను వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా వారు తెలంగాణ కోసం చేశారు. వాళ్ల మనోభావాలను గౌరవించి వారికి న్యాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, ఒక్క విషయాన్ని మీరు గమనించండి.

శ్రీ దానం నాగేందర్ : •౽౽..

(అంతరాయం)

శ్రీ ఎం.నర్సింహులు :౽౽..

(అంతరాయం)

MR.SPEAKER: Yes, leave at that, nothing is going on record. Please sit down.

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, ఒక్క విషయాన్ని మీరు గమనించాలి. దానం నాగేందర్ గారు ఒక మంత్రిగా ఉన్నారు. వారి ప్రవర్తన ఏవిధంగా ఉన్నదో ఆలోచన చేయండి. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మాకు ఉన్నది. కేంద్రంలో, రాష్ట్రంలో మీరు అధికారంలో ఉన్నారు. కాబట్టి, మీ గురించి మాట్లాడుతున్నాము. లేకపోతే మీ గురించి మాట్లాడేదెవరు? మీరు గవర్నమెంటులో ఉన్నారు కాబట్టి మాట్లాడుతున్నాం. నీవు మంత్రిగా ఉంటే మంత్రిగా ప్రవర్తించు.. ఏదైనా బాధ్యత కలిగి ఉండి నాకు సమాధానం చెప్పు.. అంతేగానీ, నీవు కూడా ఈ రకంగా మాట్లాడటం సబబు కాదు. నోరు తెరిస్తే నాకు కూడా అటువంటి మాటలు వస్తాయి. అది మంచిది కాదు.

---

• Expunged as ordered by the Chair

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఒక్క విషయం నాకు ఉదయం నుండి అర్థం కావడం లేదు. టీఆర్ఎస్ పక్షానికి చెందిన సభ్యులు టి.హరీష్ రావు గారు, ఇంతకు ముందు మాట్లాడుతూ, కాంగ్రెస్ వాళ్ల మీద దుమ్మెత్తిపోసి పోయాడు. కాంగ్రెస్ వాళ్లు చిత్తశుద్ధితో ఇక్కడ నుండి కేంద్రం వరకు వారి వాదనను వినిపించడం జరిగింది. అసలు తెలంగాణ గురించి మొసలి కన్నీళ్లు కార్చేది వీళ్లే.. డబల్ గేమ్ ఆడేది వీళ్లే, డ్రామాలు చేసేది కూడా వీళ్లే. గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు – ఇప్పటిదాకా తెలంగాణ గురించి ఊసెత్తలేదు. ఉదయం నుండి మాట్లాడిన ఏ నాయకుడు కూడా వీళ్లు రైతుల గురించట.. రైతుల పోరు బాట అట. వీళ్లకే పట్టింది సార్. వారిలో తెలంగాణ గురించి ఒక్క నాయకుడు కూడా మాట్లాడలేదు. వీళ్లు రైతుల గురించి మాట్లాడటమేమిటి? ఇందిర జలప్రభ ఎవరు పెట్టారు? మా ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టారు. ఆ ఇందిర జలప్రభ కొరకు ఈ రోజు రాష్ట్రంలోని మహిళలందరు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇంతకు ముందు సభ్యులు హరీష్ రావు గారు మాట్లాడుతూ ఏమన్నారు? ముఖ్యమంత్రి గారి సభలకు చెప్పులిడిచి రమ్మంటున్నారు అన్నారు. ఆ వదిలిన చెప్పులన్నీ టీఆర్ఎస్ ఆఫీసులో పెట్టుకున్నారా? మహబూబ్ నగర్ జిల్లాలో లక్ష మంది వస్తే, ఆ లక్ష మంది చెప్పులు తీసుకుపోయి ఎక్కడ పెట్టుకున్నారు? ఇదా సార్.. మాట్లాడే విధానం. సభ్యులు హరీష్ రావు గారు మా మీద మాట్లాడతారు, నర్సింహులు గారు మా గురించి మాట్లాడతారు, మేము అంత అసమర్థులం అనుకుంటున్నారా.

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, దానం నాగేందర్ గారు మంత్రిగా ఉన్నారు.

(అంతరాయం)

నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ప్రతిసారి మా నాయకులు చంద్రబాబు నాయుడు గారి గురించి రకరకాలుగా విమర్శిస్తున్నారు కాదా! ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేసేదేమంటే, మీరు తీర్మానం పెట్టండి. మీరు అధికారంలో ఉన్నారు కదా! మీరు తీర్మానం పెట్టండి. మా పార్టీ సంగతి ఏమిటో మేము చూసుకుంటాం. మేమేమి చేస్తామో ప్రజలు చూస్తారు. మీరు తీర్మానం పెట్టండి. మీరు తీర్మానం పెడితే.. ప్రజలు చూస్తారు. తెలంగాణ ప్రజలు – ఎవరు తప్పు చేశారో చూస్తారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది మీరు. దయచేసి కేంద్ర ప్రభుత్వం వెంటనే బిల్లు పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాలి. ముఖ్యమంత్రి గారు ఈ సభలో తీర్మానం పెట్టి, ఖచ్చితంగా ఆమోదం పొందేటట్లుగా సహకరించవలసిందిగా నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని అభ్యర్థించ సాగారు)

శ్రీమతి కొండా సురేఖ: అధ్యక్షా, సోదరులు తెలుగుదేశం పక్షానికి చెందిన శాసన సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు గారు నా పేరును ప్రస్తావిస్తూ ఏదో మాట్లాడారంట. నేను బయట ఉన్నాను. విజయలక్ష్మి మేడమ్ గారికి నేనేదో ఫీడ్‌బ్యాక్ ఇచ్చి ఇక్కడకు తీసుకువచ్చానని, సరిగ్గా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదనే పద్ధతిలో మాట్లాడారంట.

మరి వారికి తెలుసో తెలియదో, ఆమె గత 30 సంవత్సరాల నుండి డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి సతీమణిగా, ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల పట్ల అవగాహన కలిగి ఉన్నారు. ఆమెకు ఒకరు ఫీడ్ చేయాల్సిన అవసరం లేదు. ఉదయం సభకు వచ్చినప్పటి నుండి ప్రతి సభ్యుడు మాట్లాడే దానిని విశ్లేషించుకొని ఆమె నోట్స్ ప్రిపేర్ చేసుకొని, ఇక్కడ మాట్లాడటం జరిగింది. ఆమె మాట్లాడింది నిజంగా వాస్తవంగా కనిపిస్తుంది. ఈ రోజు వారు అవిశ్వాసం పెట్టింది వై.ఎస్.ఆర్ పార్టీని ఎండగట్టడానికా? లేక కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికా? ఏ ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారో వారు మరోసారి విశ్లేషించుకోవాలి. జగన్ మోహన్ రెడ్డి గారిని చూస్తే, వాళ్లకు ఎందుకు అంత భయమేస్తుందో అర్థం కావడం లేదు. మరి ఎప్పుడైతే చంద్రబాబు నాయుడు గారి మీద సీబీఐ కేసులు నడుస్తున్నాయో.. అప్పుడు అవిశ్వాసం పెట్టి విజయమ్మ గారి మీద దాడి చేయడమనేది చాలా బాధకరమైన విషయం. ఇప్పటికైనా, మీరు మంచితనంతో ప్రజలలోకి వెళ్లి, మంచి పేరు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. అంతేగానీ, అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేయవద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి అవకాశమివ్వాల్సిందిగా టీడీపీ పక్షానికి చెందిన గౌరవ సభ్యులు అభ్యర్థించ సాగారు)

మిస్టర్ స్పీకర్ : ధర్మాన ప్రసాద రావు గారు..

రా.10.00

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేడు ఈ ప్రభుత్వం మీద, కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం. సందర్భంగా సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు మాట్లాడుతూ ఎందుకు ఈ ప్రభుత్వం మీద అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందనే అంశాన్ని చెప్పారు. దీన్ని గురించి ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమై పదమూడు గంటలు ఏకధాటిగా చర్చించడం జరిగింది. ప్రభుత్వం తరపు నుంచి సభ్యులందరి ప్రసంగాలు వినడం జరిగింది. అసలు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి సందర్భం ఇదా అని మొట్ట మొదట నాకు నేను ప్రశ్నించుకున్నాను. సహజంగానే ప్రతిపక్షాలు ప్రభుత్వంలో ఉండే వారిని అపఖ్యాతి పాలు చేయాలని, లేదంటే వారి పట్ల ప్రజలలో అపనమ్మకాన్ని కల్పించాలని ఒక ప్రయత్నం చేస్తారు, ఇలా చేయడానికి శాసన సభలో అనేక పద్ధతులున్నాయి. నేడిక్కడ వివిధ పార్టీలకు చెందిన సభ్యులు చర్చించిన అంశాల్ని విన్నప్పుడు, ఎందుకు అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందనేది చెప్పినప్పుడు ఆ అంశాల్ని చూస్తే మా బిజినెస్ రూల్స్‌లో ఇటువంటి అంశాల్ని చర్చించడానికి అవకాశమున్నది.

ఇప్పటి వరకు సభ్యులు చర్చించిన అంశాలు అంత తీవ్రమైన అంశాలు కావు. నిరంతర పరిపాలనలో సాధారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను మన శాసన సభలో అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల సభ్యులు సూచిస్తుంటారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం గాని, విధానాలలో గాని ఎక్కడైనా లోపాలుంటే సరిచేసుకుని పరిపాలనను ముందుకు సాగిస్తాం. ఒకటి సరిచేసుకోవాలనే సందర్భం వచ్చిన ప్రతీసారి అవకాశమైన అవిశ్వాసాన్ని ఇవ్వడానికి మన రూల్స్ ప్రకారం పది శాతం మంది సంతకాలు పెడితే సరిపోతుంది కనుక పది శాతం మంది మనకున్నారు కనుక ఒక నోటీసు ఇచ్చే కార్యక్రమం ఎప్పుడూ చెయ్యం.

శాసన సభలో అనేక రకాలైన అంశాలు అంటే స్టార్డ్ క్వశ్చన్స్ రూపేణా మనం ప్రశ్నిస్తాం, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ ద్వారా చేస్తాం, కాలింగ్ అటెన్షన్స్ కింద చేస్తాం, 344 కింద చేస్తాం కాబట్టి షార్ట్ డిస్కషన్స్ కింద చర్చించి అందరం కలిసి కొన్ని అభిప్రాయాలకొస్తాం. ఇవన్నీ వదిలేసి ఒక సీరియస్ ప్రొవిజన్‌ను ఇన్‌వోక్ చేయడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. అవిశ్వాసానికి ఇది సరైన సందర్భం కాదని నా అభిప్రాయం. 1953 సంవత్సరం తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాల మీద అంటే బ్రహ్మానంద రెడ్డి గారి మీద మూడు సార్లు అవిశ్వాసం పెట్టారు, చెన్నారెడ్డి గారి మీద మూడు సార్లు అవిశ్వాసం పెట్టారు, విజయభాస్కర్ రెడ్డి గారి మీద రెండు సార్లు అవిశ్వాసం పెట్టారు, రాజశేఖర్ రెడ్డి గారి మీద కూడా ఒకసారి అవిశ్వాసం పెట్టారు. ఈనాడు సభలో ఉండే ప్రధానమైన రాజకీయ ప్రతిపక్షం వారు పదిహేడు సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండేది. కానీ ఏనాడూ ఇలాంటి సీరియస్ ప్రొవిజన్‌ను ఉపయోగించే పని చేయలేదు. సాధారణమైన సందర్భాలలో ఇట్లాంటి ప్రొవిజన్‌ను ఉపయోగించడానికెప్పుడూ కాంగ్రెస్ పార్టీ పూనుకోదు.

ఒక అవిశ్వాసాన్ని ప్రతిపాదించడానికుండే నేపథ్యం ఈ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, పార్లమెంటులో గాని ఇక్కడ గాని అవిశ్వాసం పెట్టాలంటే ఏదైనా ఒక సీరియస్ సంఘటన గాని ఒక పెద్ద ఇష్యూ గాని ఒక ప్రధానమైన వైలేషన్ గాని మ్యానిఫెస్టోలో ఉండే విషయాలన్నింటిని తప్పు దారి పట్టించే కార్యక్రమం గానీ లేదంటే రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వం ముందుకు తోసుకుపోతున్న సందర్భం, లేదంటే సంఖ్యా బలం లేకుండా అన్ని అడ్డగోలుగా చేస్తున్నటువంటి సందర్భం ఉంటే గనుక అలాంటి సందర్భాలలో అవిశ్వాసం నోటీసు ఇచ్చిన సందర్భాలున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ గారి మీద ఒక సందర్భంలోనూ, ఆ తర్వాత ఆచార్య కృపలానీ మీద ఇచ్చినటువంటి నోటీసు చూసినా, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మీద ఇచ్చినటువంటి నోటీసు చూసినా ఇరవై అయిదు సంవత్సరాల అనుభవం కల్గిన ఈ రాష్ట్రంలో ఉండే ప్రధాన ప్రతిపక్షం, ఎప్పుడూ రూలింగ్‌లో అధికార పక్షం ఉంటుంది. సభలో రూలింగ్‌లో లేని ఇతర పక్షాలకు నాయకత్వం వహించాల్సింది ప్రతిపక్షం గనుక వారిని ప్రాపర్‌గా గైడ్ చేయాల్సిన అవసరమున్నది.

ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షం అవిశ్వాసం పెట్టడానికి కారణమేమింటంటే ఒకాయన నువ్వు అవిశ్వాసం పెట్టు, పెట్టు అన్నాడు. ఆయన అవిశ్వాసం పెట్టమన్నాడంటే ఎందుకు పెట్టమన్నాడు, ఏ విషయం మీద పెట్టమన్నాడన్నది కూడా చూడకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు గారు అవిశ్వాసం పెడితే, దీన్ని గురించి బయట ప్రజలు నవ్వుకోరా అని అడుగుతున్నాను. అందుకే సభ్యులు మాట్లాడేటప్పుడు ఎంత డైల్యూడెట్‌గా మాట్లాడారనేది అందరూ గమనించే ఉంటారు. అన్ని పక్షాలకు చెందిన సభ్యులు మాట్లాడుతున్నప్పుడు వారు చెబుతున్న విషయాలు ఒక ప్రధానమైన విషయం గురించి ఏ ఒక్క సభ్యుడూ ప్రొజెక్ట్ చేయలేకపోయాడు. ఇది ఎంత డైల్యూటెడ్ సందర్భమంటే దీనికి ఇంత సీరియస్ ప్రొవిజన్‌ను ఇన్‌వోక్ చేయనవసం లేదు. దీని గురించి నేను మిమ్మల్ని తప్పు పట్టడం లేదు. మీకు ఆ కంపల్షన్ ఉండొచ్చు. తెలుగు దేశం పార్టీ వారు కాంగ్రెస్ పార్టీతో కలిసిపోతున్నారని ఆయన కామెంట్ చేస్తే మేం కలిసిపోలేదని రుజువు చేసుకోవాల్సిన అవసరం ప్రధాన ప్రతిపక్ష నాయకుడికి ఉన్నది గనుక ఈ శాసన సభ సమయాన్నంతా ఇంతసేపు వెచ్చించాల్సి వచ్చింది. దీని గురించి బయటి ప్రజలు ఏమనుకుంటున్నారో చెప్పండి. జనరల్‌గా ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకునేటప్పుడు మన వ్యవస్థలో అయిదు సంవత్సరాల అధికారానికి సంబంధించి ఎన్నికలు జరుగుతాయి, మళ్లీ అయిదు సంవత్సరాల తర్వాత ఎన్నికలకు వెళ్తాం, ఆ సందర్భంలో ప్రజలు తీర్పు ఇస్తారు. మెజారిటీ వచ్చిన పార్టీ అధికారంలోకి వస్తుంది.

రా.10.10

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సాధారణంగా ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకునేటప్పుడు మన వ్యవస్థలో ఒక ఐదు సంవత్సరాల అధికారానికి సంబంధించి ఎన్నికలు జరుగుతాయి. ఆ ఐదు సంవత్సరాల కాలం ముగియగానే మళ్లీ ఎన్నికలకు పోతాం. ఆ సందర్భంలో ప్రజలు తీర్పు ఇస్తారు. మెజారిటీ వచ్చినటువంటి పార్టీ అధికారంలోకి వస్తుంది. ప్రభుత్వం నడుస్తుంది. అధికారంలోకి రావడానికి ఇదే మార్గమని అనుకుంటే మనం ఈ అవిశ్వాస తీర్మానం గురించి ఉన్న ప్రొవిజన్‌ను తప్పుగా అర్థం చేసుకున్నట్లని నా అభిప్రాయం. అడ్డగోలుగా ఇలాంటి షార్ట్ కట్స్‌లో మళ్లీ అధికారంలోకి రావచ్చనే భావన ఎవరికున్నా, ప్రధాన ప్రతిపక్ష పార్టీకే కాదు, ఏ రాజకీయ పార్టీకి ఉన్నా, ఆ విధంగా మనం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యానికి చేయడం, సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, ప్రజాస్వామ్యం పట్ల కూడా ఇంటర్నల్‌గా మనకు మెచ్యూరిటీ రాకపోవడమే తప్ప ఇంకొకటి కాదని ఈ సందర్భంగా మీ ద్వారా వారందరికీ కూడా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అమెరికాలో ఉండేటటువంటి ఒక సంస్థ వాళ్లు రిసెర్చ్ చేస్తూ ఒక విషయాన్ని చెప్పారు. ఏమిటంటే, ఇది 2006వ సంవత్సరంలో "United Nations Research Institute for Social Development" అనేటటువంటి ఒక సంస్థ ఒక ప్రోగ్రామ్ పేపర్‌ను, "Democracy Governance and Human Rights" అనేటువంటి ఒక రిపోర్ట్‌ను రిలీజ్ చేసింది. ఆ రిపోర్ట్‌లో ఉన్నటువంటి విషయం చూసినప్పుడు, "The foremost mechanism of accountability is the availability of 'No Confidence Motion' in Parliamentary Democracy. But, here in India, the Opposition use it more to impugn the credibility of the Government rather than to exercise accountability for the sake of Good Governance" అని చెబుతూ, "in that process virtually all the Opposition Parties are reactive rather than proactive. They mainly focus on immediate political fray rather than on day to day functioning of the Government" అనే టువంటి అభిప్రాయాన్ని భారత దేశంలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్నటువంటి, ఇలాంటి అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెడుతున్నటువంటి సందర్భాల గురించి వారు రిసెర్చ్ చేసినప్పుడు వారు చెప్పినటువంటి విషయం. ప్రస్తుతం ఈ సందర్భంలో కూడా డైరెక్టుగా ఇది సందర్భమని, ఇది most relevant అని, వాళ్లు చేసిన స్టడీ ఎంత చక్కగా ఉందో చూడాలని నేను మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ సందర్భం కూడా అలాంటిదేనని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఎన్నో సమస్యలు ఉన్నాయి. అన్ని సమస్యలను చర్చించడానికి అనేక ప్రొవిజన్స్ ఉన్నాయి. మీరే చెప్పారు Constitutional Lawలో అనేక పరిస్థితుల్లో మనం అందరం అనుకుని ఏర్పాటు చేసుకున్నాం. కానీ మీరు ఈ ప్రొవిజన్‌ను దుర్వినియోగం చేసినారు. అసలు బయట వినే ప్రజానీకాన్ని కూడా కన్విన్స్ చేయలేకపోయారు. సంఖ్యాబలంతో అవిశ్వాసం చర్చకు వస్తుందనే భావనతో మీరు దాన్ని ప్రవేశపెట్టాం. కానీ, ఆ తరువాత కూడా ఏమి ఫలితం వస్తుందనేది అందరికీ తెలిసిందే. అందరం కూడా అదే అనుకుంటున్నాం. సమస్యలను గురించి మాట్లాడడానికి అనేక రకాల ప్రొవిజన్స్ ఉన్నప్పుడు, అసలు ఎందుకు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. తెలిసో, తెలియకో ఎవరో అంటే, మీరు అలాగ చేయడమనేది ధర్మం కాదని పాతిక సంవత్సరాల అనుభవంతో రాజకీయ పార్టీని నడుపుతున్నటువంటి మీరు అవిశ్వాస తీర్మానాన్ని ఈ సందర్భంగా ప్రతిపాదించడంపట్ల నేను తీవ్రంగా నా అభ్యంతరాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దానికి సంబంధించి ఈ కారణాలను నేను చెబుతున్నాను. రూపాయకు ఒక కిలో బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంటే, ఆ బియ్యం గింజలు తీసుకువచ్చి, పురుగులు పట్టిపోయినాయని చెబుతూ, దానికి అవిశ్వాస తీర్మానమా? బియ్యం గింజలకు పురుగులు పడితే, ఆ విషయాన్ని చూసేందుకు సంబంధిత అధికారి ఎవరో తహసిల్దారో, డిప్యూటీ తహసిల్దారో, కాకపోతే రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గానీ, చివరకు గోడౌన్ ఇంచార్జ్ ఎవరో ఒకరు ఉంటారు. ఎవరు బాధ్యుడైతే అతన్ని శిక్షించడానికి, జిల్లాలోనే ఒక అధికారి ఉంటాడు. వారే రెక్టిఫై చేస్తాడు. అటువంటి విషయాన్ని సభకు తీసుకువచ్చి అవిశ్వాస తీర్మానం దీని పైన అని చెబితే ఏమి అర్థం ఉందని నేను అంటున్నాను. లేదు మీరు ఇతర అంశాల గురించి చెప్పారు. 2004వ సంవత్సరం నుంచి విషయాలను చెప్పారు. మన ప్రజాస్వామ్యంలో ఏమి జరిగినా, 2004వ సంవత్సరం తరువాత రాష్ట్రంలో 2009వ సంవత్సరంలో సాధారణ ఎన్నికలు జరిగినాయి. 2008వ సంవత్సరంలో మీరు ఒక అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చారు. దానిపైన చర్చ జరిగింది. అందరం కలిసి ఎన్నికలకు పోయాం. తరువాత ప్రజా తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చింది. ఆ విధంగా ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. మీరు మళ్లీ అవే విషయాలపై ఈనాడు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం పైన చర్చించడానికి పెద్ద సబబు కాదనేది నా అభిప్రాయం. రెండు సంవత్సరాల కాలం అయిపోయింది. ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన గురించి మీరు ఏమైన కొన్ని అంశాలను లేవనెత్తితే వాటిని క్లారిఫై చేయడానికి ఇతరత్రా సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇది కరెక్టు కాదనేది నా అభిప్రాయం. ఎంత మాత్రం దీన్ని బయట ఎవరు సమర్థించడం లేదు. రెండు రాజకీయ పార్టీలకు సంబంధించి సవాళ్లకు శాసన సభను ఉపయోగించుకోవడం, శాసన సభను అపహాస్యం చేయడమనేది ధర్మంగా లేదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని, రూల్ 342 ఒకసారి చూడవల్సిందిగా మైక్ లేకుండా మాట్లాడసాగారు).

(అంతరాయం)

MR.SPEAKER: Chandrasekhar Reddy garu, you are a very learned Member. I appreciate it. You know rules very well. Please sit down.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సార్, ఇది ఒక ప్రభుత్వం. ప్రజల విశ్వాసాన్ని ప్రజల చేత తిరస్కరించబడడానికి ఒక మేజర్ కారణం ఉండాలి. ఘోరమైనటువంటి చర్యలేమైనా ఉండాలి. ఇవాళ ఈ ప్రభుత్వంలో, సాధారణంగా కొన్ని విషయాల గురించి మాట్లాడిస్తున్నారు గానీ, దాని వెనక స్పష్టమైన ఒక ఐడియాలజీ ఉందని నేను మీకు మనవి చేస్తున్నాను. మీరు ఒక రూపాయికు కిలో బియ్యం గురించి ప్రస్తావిస్తూ, సింపుల్‌గా రూపాయికు కిలో బియ్యం ఇచ్చారని, రూపాయికు కిలో బియ్యం ఇవ్వడం వలన కుటుంబానికి ఒరిగేదేముంది అంటే . . .

(తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు, శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని, రూల్ 342 ఒకసారి చూడవల్సిందిగా మైక్ లేకుండా మాట్లాడసాగారు).

MR.SPEAKER: I appreciate your knowledge. Please also read the third paragraph from there. Please sit down. Yes. Dharmana Prasad Rao garu.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇరవై కిలోల బియ్యం ఇస్తే, ఇరవై రూపాయలే కదా, ఇదేమైనా గొప్ప సహాయమా, గ్యాస్ సిలెండర్ ధర పెంచారు, ఇతరత్రా ఫెర్టిలైజర్ ధర పెంచారు, పెట్రోల్, డీజల్ ధరలు పెంచారు ఈ పెరిగిన ధరల మధ్యన ఈ రూపాయికు కిలో బియ్యం అనేది ఏ మాత్రం సహాయం కాదని ప్రతిపక్ష సభ్యులు అన్నారు. అది కాదని నేను మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్ష పార్టీ నాయకులు, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్: చెప్పండి చంద్రబాబు నాయుడు గారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు, బాధ్యత గల్గిన మంత్రి, మేము ఏ ఉద్దేశంతో అవిశ్వాస తీర్మానం ఇచ్చామో, అది కూడా అర్థం చేసుకోలేని పరిస్థితిలో వారుంటే, ఏమి చెప్పాలి. 876 కరవు మండలాలుగా ఉన్నాయని ప్రకటించింది. రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రతి నిత్యం ఐదు నుంచి పది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వం గుర్తించడం లేదు. ఈ ప్రభుత్వం సహాయక చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. గతంలో కూడా ఈ సభలో పది అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఆ పది అవిశ్వాస తీర్మానాల కంటే కూడా భయంకరమైన పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. అందుకే ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందింది కాబట్టి, వీళ్లు అధికారంలో ఉండడానికి వీలు లేదు. వీరికి ఆ అర్హత లేదు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారనే ఈ అవిశ్వాస తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాం.

అధ్యక్షా, క్రాప్ హాలిడే ఇచ్చారు. దయచేసి మీరు వినండి. కానీ ఒక విషయమేమిటంటే, రైతులను అవమానించే విధంగా మాట్లాడడం కరెక్టు కాదు. కావాలంటే మీరు మమ్మల్ని విమర్శించండి. ఎందుకు అవిశ్వాసం పెట్టారని అడిగితే, అది మంచి పద్ధతి కాదు. అది రైతులను అవమానించడమే అవుతుంది. మాకు స్పష్టత లేక కాదు, మీకు స్పష్టత లేదు. కాబట్టే మీరంతా కూడా అటు, ఇటు తిప్పాలని చూస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. మీరు ఎక్కడన్నా ఫీల్డ్‌కు పోతే, క్షేత్ర స్థాయికి పోతే మీకు అర్థమౌతుంది. రేపు రండి పోదాం. నేను కూడా మీతో వస్తాను. పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అప్పుడు మీకు అర్థమౌతుంది. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.

మిస్టర్ స్పీకర్: ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు కరవు గురించేనని చెప్పారు. కరవు గురించే మాట్లాడుకుందాం. బియ్యం గురించి తరువాత మాట్లాడతాను. కరవు గురించే మాట్లాడుదాం. గతంలో మీరు అధికారంలో ఉన్నారు. అనేక సందర్భాల్లో మీరు కరవు పరిస్థితులను ఎదుర్కొన్నారు. కరవును ఎదుర్కొన్నటువంటి సందర్భాలను మేము కూడా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తావించాం.

అధ్యక్షా, 2001, 2002, 2003, 2004 సంవత్సరాల వరకు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చే వరకు ప్రతి సంవత్సరం కంటిన్యూస్‌గా మూడు సంవత్సరాలు రాష్ట్రంలో కరవు ఏర్పడింది. కరవుకు ఎవరు మాత్రం బాధ్యులు. కరవు అనేది ప్రకృతి సిద్ధంగా ఏర్పడినటువంటి

పరిస్థితుల మీద వచ్చినటువంటిది. అది అందరికీ తెలిసిందే. అయితే ప్రభుత్వాలనేవి ఆ కరవు పరిస్థితులను ఎదుర్కోవడంలో ఉండేటటువంటి సమర్థతను మనం బేరీజు వేస్తాం, సూచనలు చేస్తాం. అదే కదా! ఇప్పుడు వచ్చిన కరవుకు మేము బాధ్యులం కాదు. అప్పుడు వచ్చిన కరవుకు మీరు బాధ్యులు కాదు. కానీ, ఎంత సమర్థవంతంగా ఆ వచ్చిన కరవును ఎదుర్కొన్నామనేదే మనం చర్చించుకోవల్సినటువంటిది. మీరే చెప్పండి. ప్రభుత్వం 876 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది. కరవు కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రకటించడం జరిగింది. కార్యక్రమాలను చేయబోతున్నాం. నిన్నంతా మీరు చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరించింది. మీరు మా ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు, మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ పరిపాలనలో వచ్చిన కరవు పరిస్థితులను కూడా ఒకసారి చూడండి. ఈ ఉదయం సభలో మాట్లాడేటప్పుడు మీరు చెప్పారు. కేంద్రం నుంచి 45 లక్షల టన్నుల బియ్యం తెచ్చామని చెప్పారు. ఆనాడు మేమంతా ప్రతిపక్షంలో ఉన్నాం. రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా ఉండగా, మేమంతా అందులో పనిచేశాం. ఆరోజున మాట్లాడాం మేము. రోజూ పత్రికలు తీస్తే, కేంద్రం నుంచి తెచ్చినటువంటి బియ్యం అంతా గోడౌన్ల నుంచి మిల్లులకు వెళ్తున్నాయనే విషయాన్ని ప్రతిపక్షాలు,పత్రికలు, ప్రజా సంఘాలు గోల చేసేవి. ఆ విషయాలు రోజూ పత్రికల్లో వచ్చేది. పరిస్థితి ఎలా ఉండేదంటే, కళ్ల ముందు బీద వాళ్లకు, వాళ్ల ఆకలి తీర్చాలన్నటువంటి నేపథ్యంలో వచ్చినటువంటి బియ్యం వారికి అందజేయడంలో మీరు వైఫల్యం చెందారు. ఆ విషయాన్ని మీరు ఒప్పుకుంటారో, లేదో. ఒప్పుకోకపోయినా నేను ఆ విషయాన్ని ప్రస్తావన చేస్తాను. కానీ నేను మిమ్మల్ని ఏమి అనను. కానీ మా సమర్థతను గురించి చెప్పడానికి ముందు మీ అసమర్థతను గురించి నేను చెబుతాను. అన్ని జరిగినాయి.

రా.10.20

( అంతరాయం )

ఆ రోజు బీదలకు ఇచ్చిన బియ్యాన్ని కార్యకర్తలు తినేస్తున్నా వీరు ఆపలేకపోయారు. నిస్సహాయంగా చూశారు. అంతా తెలుసు. తెలుగుదేశం కార్యకర్తలకు బియ్యం చేరితే ఎన్నికల్లో బాగా ఉంటుంది గెలుస్తామని అనుకున్నారు. ప్రజలు సరైన న్యాయం చెప్పారు. వారిని అధికారం నుండి దించేసారు. మాకు అధికారం ఇచ్చారు. అటువంటి చర్యల అనంతరం ప్రజలు వారిని క్షమించలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వ చట్టం వస్తే మేము అమలు చేస్తున్నాము. ఈ రోజు ఈ రాష్ట్రంలో రూ.8,000 కోట్లు బీద వారికి పని కావాలని కూలీ కోసం వెళ్లే కుటుంబాలను ఆదుకోవడానికి చక్కని కార్యక్రమాన్ని చేసాము. ఢిల్లీ నుండి వచ్చిన ప్రతి పైసాను ఈ రాష్ట్రంలో నమోదు చేసినది ప్రతి కూలీకి ట్రాన్స్‌పరెంట్ పద్ధతి తీసుకువచ్చి ఒక్క నయా పైసా దుర్వినియోగం కాకుండా సమర్థవంతంగా కార్యక్రమాలు చేసామా లేదా అనేది చెప్పండి. వారికి, మాకు తేడా అదే. ఆనాడు 45 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కూలీలకు అని ఇచ్చిన దానిని వారికి చేర్చకుండా కార్యకర్తలు తినేస్తే నిస్సహాయంగా అప్పుడు ఉన్నారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు మొరపెట్టుకున్నా , గొడవ చేసినా ఆపలేకపోయారు. ఎక్కడయినా ఈ రోజు ఒక ఆరోపణ ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఒక కూలీ తన పని చేస్తున్నాడు, అయితే తక్కువ సమయంలో ఎక్కువ కూలీ తీసుకున్నారని చెప్పగలరు కానీ ఒక కాంగ్రెస్ కార్యకర్తో, నాయకుడో తిన్నాడని ఎక్కడయినా రాష్ట్రంలో ఆరోపణ చేయగలరా? ఇది వారికి, మాకూ ఉన్న తేడా అని చెప్పకతప్పదు. ఇలా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ మీద అవిశ్వాసం ప్రకటించమంటే ఎలా ప్రకటిస్తారు? ఎందుకు ప్రకటిస్తారు? మీతో మాకు కంపారిజన్ ఏమిటి? మా గురించి తీవ్రంగా ఆరోపణలు చేశారు. కరవుకు సంబంధించి మీరు వెళ్లారా, ముఖ్యమంత్రి వెళ్లారా, మంత్రులు వెళ్లారా అని అంటున్నారు.

2001,02,03,04వ సంవత్సరాల్లో  కరువు వచ్చింది, ఏనాడయినా ఒక రైతు చేతులో నయా పైసా అయినా, ఏదయినా చెక్కు అయినా  నీ వ్యయసాయం పోయింది, ఇదిగో అని వారు ఆదుకున్నారా?  నీకు రూ.10,000 నష్టం జరిగిందని చెప్పి కనీసం రూ.10 అయినా అందచేసారా అని అడుగుతున్నాను.  వారి చేతుల్లో అప్పుడు విస్తృతమైన అధికారం ఉంది.  కనీసం రైతుకు ధైర్యం అయినా ఇచ్చారా?  ప్రత్యేక వాతావరణ పరిస్థితుల వల్ల కరవు బారిన పడిన రైతులకు  బంధువులు, స్నేహితులు, ఊళ్లో వారు వదిలి వేయవచ్చును కానీ ప్రభుత్వం వదలరాదు.  వారు వదిలితే అది అన్యాయం. సాక్షాత్తు ముఖ్యమంత్రి  వ్యవసాయం వద్దు అని మేము చేయలేమని, ఆదుకోలేమని  మూడు సంవత్సరాలు వదిలితే దాని ఫలితమే, నిస్సహాయతకు గురైన రైతే మెడకు ఉరి తాడు బిగించుకున్నారు.  ఇప్పుడు రైతు పరిస్థితి బ్రహ్మాండంగా ఉంది, దేశంలో పరిస్థితి  బాగా ఉందని అనడం లేదు.  దేశంలో ఇతర రాష్ట్రాల కన్నా ఈ రాష్ట్రంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది.

ఏ ఒక్క రాష్ట్రంలో కూడా  చేయనట్లుగా,  రేపు రబీ నుండి రుణం పొందిన రైతుకు రూ.1.00 లక్ష వరకూ వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని ఎవరూ ప్రకటించలేదు.  ఈ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు.  ఈ విషయంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు అందరి కన్నా ముందుగా ప్రకటించారు.  ఉచిత విద్యుత్, 7,9 గంటల కరెంట్ వల్ల ఈనాడు వ్యవసాయ సంక్షోభం మెరుగుపడుతుందని అనడం లేదు.  మేమ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వ్యవసాయ దారుడు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఉందనే కాన్ఫిడెన్స్‌ని కల్పించవలసిందిగా కోరాము.  ఉచిత కరెంటు ఎందుకు అన్నారు? ఇవ్వలేమని అన్నారు. కనీసం రైతుకు ధైర్యాన్ని కూడా ఇవ్వలేకపోయారు.  ఉచిత కరెంటు ఇవ్వలేము అని చెప్పారు. ఇస్తామని చెబితే అది రైతులకు కాన్ఫిడెన్స్. మేము అధికారంలోకి వస్తే ఉచిత కరెంటు ఇస్తామని చెప్పాము. అది జరిగే పని కాదు, వారు అధికారంలోకి వస్తే ఇవ్వలేరని, ఏదేదో ప్రజలకు వీరంతా చెప్పారు.  9 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన వ్యక్తి, అనుభవం ఉన్న వ్యక్తి 7 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తే ఎంత అవుతుంది మొదలైన విషయాలను అనుభవ పూర్వకంగా తెలిసిన,  అర్థం చేసుకున్న  వ్యక్తి మాట్లాడే మాటలా అవి?  తరువాత కాంగ్రెస్ పార్టీకి అధికారం వచ్చింది.  అన్న విధంగా అమలు చేసి చూపించాము.  7 గంటల కరెంట్ కాదు, 9 గంటలు కాదు, అది సరిపోదు ఈ విధమైన మాటలు ప్రజలు వారి నుండి కోరుకోవడం లేదు.  ఇచ్చిన రాయితీలతో వ్యవసాయదారుని సంక్షేమం తీరుతుందని అనుకోవడం లేదు.  అందరం కలిసి  ఇందుకు గాను పోరాడదాము. రైతు కోసం ఆ మాత్రం చేయకుండా ఉండలేము.

రాష్ట్రంలో మెజారిటీ  జనాభాని పోషించేది  రైతులే. మేము ఎప్పుడూ వారికి అన్యాయం చేయలేదు. దేశంలో ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకన్నా  మేము బాగా చేయాలనే కోర్కెతో చేస్తూ ఉన్నాము. అనేక రాయితీలు ఇవ్వాలని ఉన్నాము. కేంద్ర ప్రభుత్వంతో అనేక రాయితీలను ఇప్పించాలనే ప్రయత్నంలోనే ఉన్నాము. అనేకసార్లు అనేక విధాలుగా ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.   ఇప్పుడు రైతులు కొంత ఇబ్బందుల్లో ఉన్నారు.  దానిని రాజకీయంగా ఉపయోగించుకోవడం భావ్యం కాదు. అది దుర్మార్గం.   దానిని రైతులు కూడా క్షమించరు. వారు నిజాయితీగా ఉన్నారా, లేదా అనేది వారి 9 సంవత్సరాల పరిపాలనలో రుజువయింది.  మా పార్టీలో పద్ధతి ఉంది.  ఒకప్పుడు ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు ఉన్నారు.  వారు దురదృష్టవశాత్తు చని పోయారు.  వారికన్నా ముందు జనార్ధనరెడ్డి గారు ఉన్నారు.  రాజశేఖర రెడ్డి గారి తరువాత  రోశయ్య గారు, తరువాత కిరణ్ కుమార్ రెడ్డి గారు, తరువాత ఐదో, పది సంవత్సరాల తరువాత ఇంకో ముఖ్య మంత్రి రావచ్చు, మాది జాతీయ పార్టీ.  ఎంపిక విధానం మొదలైనవన్నీ కూడా ఒక ఫ్రేమ్‌లో పని చేయడం ఉంటుంది.  ఆ ఫ్రేమ్‌లో పని చేయడానికి ప్రతి ఒక్కరిని  పెట్టుకోవడం జరుగుతుంది.  వారి పార్టీలో

అలా ఉండదు. ఒకరే ఉంటారు. కాబట్టి వారి పార్టీ తరఫున రైతులు ఏమి ఆశిస్తారు? వారికి వ్యవసాయం గురించి స్పష్టమైన అభిప్రాయం లేదు. మమ్ములను అవిశ్వాసంలో పడేస్తే వారికి అధికారం వస్తుందని ఆశిస్తున్నారు.

( అంతరాయం )

వారికి అధికారం ఇస్తే ఏమి చేశారో చూపించారు. ప్రజలు మళ్లీ వారిని ఎలా నమ్ముతారు? ఇది కరెక్ట్ కాదు. ఈ పద్ధతి వల్ల ప్రజలు అధికారం ఇవ్వరు. ఇటువంటి రీజనల్ పార్టీలో ఒక వ్యక్తే అధికారంలో ఉంటారు. వారి అభిప్రాయం తెలిసిపోయింది. ప్రజలు మళ్లీ నమ్మరు.

మాది జాతీయ పార్టీ. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. తరువాత రఘువీరా రెడ్డి గారు కావచ్చు, ఆ తరువాత నేను కావచ్చు, ఇంకొకరు కావచ్చు. ఈ పార్టీలో అది ఉంటుంది. మీ పార్టీలో అది ఉండదు. బొత్స సత్యనారాయణ గారు రాష్ట్ర పిసిసి ప్రెసిడెంట్. రేపు రాంనారాయణ రెడ్డి గారు కావచ్చు, తరువాత కన్నా లక్ష్మీనారాయణ గారు కావచ్చు, తరువాత పొన్నాల లక్ష్మయ్య గారు కావచ్చు, మాది జాతీయ పార్టీ. మేము గర్వ పడతాము. మీరు సిగ్గుపడాలి. ఈ దేశంలో సోనియా గాంధి గారి నాయకత్వంలో మేము ముందుకు సాగుతున్నాము.

2004వ సంవత్సరంలో మేమంతా వారిని ప్రధాన మంత్రి కావాలని కోరితే, అధికారాన్ని వదిలేసి నీతి వంతుడు, మేధావి అయిన ప్రధాన మంత్రి ఉండాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. అధికారాన్ని వదలుకున్నారు. వారి గొప్పతనం అర్థం కాలేదా? వారి కుటుంబం దేశం పట్ల ఎంత బాధ్యతాయుతంగా ఉందో తెలియదా? వారిని విమర్శిస్తారు. తన కొడుకు ప్రధాన మంత్రి కావాలని ఏ తల్లి అయినా కోరుకోవడంలో తప్పు లేదు. అది సహజం, 2009వ సంవత్సరంలో రాహుల్ గాంధి గారికి ఆ అవకాశం వచ్చినా దానిని వదలుకున్నారు. సోనియా గాంధి గారు 2009వ సంవత్సరం అధికారం వచ్చిన రోజు ఏమి చెప్పారు? రాహుల్ గాంధి గారు ఏమి చెప్పారంటే, ఈ దేశంలో నీతి వంతుడైన ఒక దేశ భక్తుడు ప్రధాన మంత్రిగా ఉంటే ప్రపంచం మొత్తం మన దేశ పరిపాలన ప్రశంసనీయం గా ఉందని చెబుతూ ఉంటే, నా లాంటి యువకుడికి అధికారం ఎందుకని, తప్పుకున్నారు. నేను దేశం అంతా తిరుగుతాను, ఈ దేశంలోని ఎన్నో సంస్కృతులను అధ్యయనం చేస్తాను, అనేక భాషలను అధ్యయనం చేస్తానన్నారు. అలా అధికారం వద్దనుకున్న కుటుంబం వారిది.

రా.10.30

వారిని మీరు డిస్ప్యూట్ చేస్తున్నారు, ఇది ధర్మమా అని అడుగుతున్నాను. ఈ రోజు వారికి ఢిల్లీలో ఒక ఇల్లు ఉందా? ఒక ఆస్తి ఉందా, ఒక వ్యాపారం ఉందా? ఈ దేశ ప్రజల కోసం వారి ముత్తాతల నుండి సంక్రమించిన ఆస్తులనంతా వారు ధారాదత్తం చేశారు. వారు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీలో శాసన సభ్యుడిగా కాదు, ముఖ్యమంత్రిగా కాదు, ఆఖరుకి సాధారణ కార్యకర్తగా ఉండడానికైనా గౌరవంగానూ, గర్వంగా ఉంటుంది. ఈ విషయంలో మాతో తలపడకండని అంటున్నాను. మాకే అధికారం ఉంటుందని మీరు చెప్పుకొన్నారు. ప్రజలు అధికారం ఇస్తే ఇస్తారు లేకపోతే లేదు. దానితో మాతో కంపేరిజనే లేదు. ఈ ముఖ్యమంత్రి ఎంపిక విధానాన్ని మీరు విమర్శిస్తున్నారు. మరి మీ ఎంపిక విధానాన్ని కూడా మీరు చెప్పాలి కదా.

మా పార్టీలోని కేంద్ర నాయకత్వం రాష్ట్రంలోని పరిస్థితులను అధ్యయనం చేసిన తరువాత ఒక వ్యక్తిని ఎంపిక చేసి ఎన్నుకోమని చెపుతారు. అది మెజారిటి అభిప్రాయం ప్రకారం ఉంటుంది. మరి మీరు ముఖ్యమంత్రైనప్పుడు అలా ఉందా అని అడుగుతున్నాను. ఢిల్లీ నుండి మా పార్టీ పెద్దలు వచ్చి, బ్రహ్మాండంగా ఇక్కడ సమావేశం జరిపి, లెజిస్లేచర్ పార్టీ లీడర్‌ని ఎన్నుకొని, గర్వంగా, గౌరవంగా వారిని ముఖ్యమంత్రిని చేసి సజావుగా పరిపాలన సాగించుకొంటున్నాం. మరి మీరెన్నికైనప్పుడు కనీసం శాసనసభ ప్రెమిసెస్‌కే రావడానికి భయపడి, అక్కడెక్కడో హోటల్లో కూర్చొని ఎంపిక జరిపేశారు. బయటకు వస్తే ఎన్.టి. రామారావు పట్టుకొంటారని భయపడ్డారు. ఆ రకంగా మా దగ్గర జరగలేదే. ముఖ్యమంత్రి ఎంపిక విధానంలో మీరా మమ్మల్ని విమర్శించేది? హోటల్లోనే లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ మీరు పెట్టుకొన్నారు. మిమ్మల్ని ఎవరు ఎన్నుకొన్నారో తెలీదు. హోటల్ నుండి బయటకు వచ్చిన తరువాత మిమ్మల్ని ఎన్నుకొన్నారని మీరు చెప్పారు. అలా ఎంపికైన మీరు మా ఎంపిక విధానాన్ని విమర్శిస్తారా? ఏదో విమర్శించడానికి ఈ విధంగా మాట్లాడం బాగాలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, బియ్యానికి సంబంధించి రూపాయి తగ్గించారా రెండు రూపాయలకు తగ్గించారా అన్నది కాదు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొనేప్పుడు ఆ నిర్ణయం తాలూకు లక్ష్యం పేద వాడికి ప్రయోజనం కలిగే విధంగా ఉంటుంది. 1994 లో ప్రభుత్వం వచ్చినప్పుడు కొద్ది సంవత్సరాల తరువాత చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చారు. అంతకు ముందు ఎన్.టి.రామారావు గారు 'కిలో బియ్యం రెండు రూపాయలకు' ఇచ్చారు. ఈ స్కీమ్ బాగా పాపులర్ అయింది. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టినా అది పాపులర్ కాలేదు. మీకు అధికారం వచ్చిన తరువాత కిలో బియ్యం రూ.3.25 పైసలకుగా మార్చారు. ఇది చేసినప్పుడు మీరు ప్రజలకేం చెప్పారంటే, ' ఈ పథకాన్ని భరించడం కష్టం, పేదలకు ఇటువంటివన్నీ అలవాటు చేయడం తప్పు' అన్న భావనతో మీరు రేటు పెంచినట్లుగా పత్రికల్లో మేము చూశాము. ఆ తరువాత దేశంలో ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజలు 1999వ సంవత్సరంలో మీకు అధికారం ఇచ్చారు. దాన్ని అడ్వాన్‌టేజ్‌గా తీసుకొని కిలో బియ్యం రూ. 3.25 పైసలుగా ఉన్న దాన్ని రూ.5.00గా చేశారు. తరువాత వచ్చిన ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని అధికారం నుండి తప్పించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కొద్ది రోజులు చూసి మేము రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చాం. అంటే ఒక ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ధరని పెంచుకొంటూ పేదలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకొంటే, మా ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న ప్రతిసారి పేదలకు అనుకూలంగా ఆలోచించి నిర్ణయం తీసుకొంది. అదే క్రమంలో ఈ రోజు ఉన్న ముఖ్యమంత్రి రెండురూపాయల నుండి రూపాయికి తగ్గించారు. కొంత మందికి ఇది బాధ కలిగించి ఉండవచ్చు. పది మంది టీవీల ముందుకు వచ్చి పథకం వద్దని చేతులెత్త వచ్చు. అటువంటి వారి గురించి మేం బాధ పడడం లేదు. ముఖ్యమంత్రి గారు చాలా ఓపెన్‌గా చెప్పారు. 'ఎవరికైనా రూపాయి బియ్యం అక్కరలేదని, అటువంటి సహాయం వద్దని భావిస్తే, మీకు అవసరం లేకపోతే వదిలేయండి, కావాల్సిన వారు తీసుకొంటారు. అదే విధంగా, ఓ పది మంది టీవీ ముందుకు వచ్చి గ్యాస్ ధర పెరిగందని అంటే... గ్యాస్ ధర దేశం మొత్తంలో పెరిగింది. ఒరిస్సాలో వేరే ప్రభుత్వం ఉంది. అక్కడ కూడా గ్యాస్ ధర పెంచారు కదా. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ముడిసరకు ధర పెరిగితే, తద్వారా వచ్చినటువంటి గ్యాస్ కానీ, దానితో ఇతరత్రా ఆధారపడిన వస్తువుల ధరలన్నీ పెరుగుతాయి. కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మాత్రమే తీసుకొన్న నిర్ణయం కాదు. మేము పేదలకు అనుకూలంగా నిర్ణయం తీసుకొంటాం. మీరు పేదలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకొంటారు. రూపాయికి బియ్యం ఇచ్చినంత మాత్రాన మొత్తం పరిస్థితులన్నీ చక్కబడిపోయాయి, పేద వారికి మరే అవసరం లేదనేది కానే కాదని మీ అందరికి

తెలియజేస్తున్నాను. రైతులకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇంకా వివరంగా చెపుతారు. ఈ రాష్ట్రంలో రైతులకు మాఫీ చేసిన డబ్బు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిందండి. ఈ దేశంలో 74వేల కోట్ల రూపాయలు రైతులు బ్యాంకుల మెట్లు ఎక్కలేకపోతున్నారని, ఊళ్లల్లో బాధలు పడలేకపొతున్నారని, పంటకు అవసరమైన ఋణం అందలేదని, వారందర్నీ అప్పుల ఊబి నుండి బయట పడేయాలని, ఈ దేశంలోని రైతులకు సంబంధించి 74వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసే కార్యక్రమం చేస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం 14వేల కోట్ల రూపాయలను మాఫీ చేసి విముక్తి చేసిందని తెలియజేస్తున్నాను. ఇది చిన్న విషయమా? మాదా రైతులకు వ్యతిరేకంగా ఉండే ప్రభుత్వం. దీని వల్ల విశ్వాసం కల్గించమని మీరు కోరతారా? ఇది ఎట్లా సాధ్యమని అడుగుతున్నాను.

ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై మీరు ఎన్ని విమర్శలు చేసినా, ఇంకా పేదవారి కోసం మెరుగైన కార్యక్రమాలు చేయాల్సి ఉన్నా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రంలో ఉన్న పేదల ఆత్మ విశ్వాసం పెంచిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని పేద వారి కుటుంబంలోని వారి సభ్యులు అనారోగ్యంతో పడి ఉంటే, డాక్టర్ దగ్గరకు వెళితే, వైద్య ఖర్చుల నిమిత్తం ఒక లక్షా, 50వేలు ఖర్చౌతాయని చెపితే, వారికి ఆర్థిక స్తోమత లేక నిస్సహాయంగా చనిపోయే పరిస్థితి నుండి ఉద్ధరించే పథకం ఇది. గతంలో వైద్యానికయ్యే సొమ్ము కట్ట లేక, రోగిని ఇంటికి తీసుకు వెళ్లి ఎప్పుడు చనిపోతాడో అని ఎదురు చూసేవారు. వారు వారి పేదరికానికి , చింతిస్తూ మన బ్రతుకులు ఇంతే అని బాధ పడేవారు. ఈ పరిస్థితి నుండి ఒక పేదవాడు పెద్ద ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని దర్జాగా బయటకు వచ్చే పరిస్థితి వచ్చింది. ఆరోగ్యశ్రీ ఎలిజిబిలిటీ లేని ధనవంతుడు తనకు సంబంధించినటువంటి వ్యక్తిని ఆసుపత్రి నుండి డిస్చార్జ్ చేయించుకొని వెళ్లాలంటే, తన అయిన వారి నుండి కొంత డబ్బు అప్పుగా తీసుకొనే పరిస్థితి ఉంది. పేద వాడికి నేడు ఆసుపత్రి బిల్ గురించి భయం లేదు. అనారోగ్యానికి సంబంధించిన చింత లేదు. ఉంటే ఈ ప్రభుత్వం ఉంది అనే ధైర్యం కల్పించిది మా ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టి దించేయమంటారా? దించేసి ఏం చేయాలనుకొంటున్నారు? ఈ రాష్ట్రంలోని పేద వాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే చాలు అని అనుకొనే కాన్ఫిడెన్స్‌ని ఇచ్చిన ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం పై నో కాన్ఫిడెన్స్ తీర్మానాన్ని పెట్టి దించేయాలనుకొంటున్నారు.

(అంతరాయం)

మీరు ఏ విషయంపై చెప్ప మంటే ఆ విషయం గురించి మాట్లాడతాను. గత రెండు సంవత్సరాలుగా మేం తీసుకొన్న నిర్ణయాలు ఎంత గొప్పగానో ప్రజల్లోకి వెళ్లాయి. మహిళలకు జీరో పర్సెంట్ ఇంట్రస్ట్‌కి అప్పులు ఇచ్చాం, ఇప్పించ బోతున్నాం. కోటి మంది మహిళలకు సంబంధించిన డెసిషన్ అది. ఈ సమాజంలో పురుషాధిక్యత ఉంది. సంక్షేమం పేరిట ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమాలు, ఇంటికి యజమాని అయిన మగవాడు సరైన లీడర్‌షిప్ ఇవ్వలేకపోతున్నాడు. తన కుటుంబం అభివృద్ధి చెందడానికి మహిళకు కూడా సరైన గౌరవం ఇవ్వాలన్న స్ట్రాటజీని మేము మార్చాం. ఇల్లు ఇచ్చినా, భూమి ఇచ్చినా, ఋణం ఇచ్చినా, మహిళలకు ఇవ్వడంలో కల ఉద్దేశ్యం కేవలం ఓట్ల కోసం కాదు. ఇంటికి దీపం ఇల్లాలు కావాలని, ప్రభుత్వం ఇచ్చిన సహకారం ద్వారా ముందుకు సాగాలని, సమాజం వర్ధిల్లాలని ఇటువంటి ఐడియాలజీతో ఉన్న పార్టీ మాదండీ. దాని కోసం తీసుకొన్న నిర్ణయాలు ఇవి. దీన్నా మీరు అపహాస్యం చేస్తున్నది? దీన్నా మీరు అవిశ్వాసం క్రింద తీసుకొని ప్రభుత్వాన్ని పడగొట్టమని కోరుతోంది? దీనికి ఏవరు ఇష్టపడతారండీ? నేను కాంగ్రెస్‌కి వ్యతిరేకి నంటే, నేను

కాంగ్రెస్‌కి వ్యతిరేకినని చెప్పి, సహజంగా ఒక  అధికార పార్టీకి ఉండే యాంటీ ఎస్టాబ్లిష్‌మెంట్ మీరు సంపాదించాలన్న దుగ్ధ తప్ప మరొకటేమైనా ఉందా?

రా.10.40

మీకు పూర్తిగా గాలి పోయిందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలో వుండేవాడు అభివృద్ధి కార్యక్రమాలు చేసి తనకు ఇంకొకసారి అధికారమివ్వమని, అవకాశమివ్వమని కోరుకుంటాడు. అపోజిషన్లో వుండే వాళ్లు మాటలు చెప్పి, ఆ మాటల మీద నమ్మకం కలిగించి అధికారం కోరాలి. అంటే అపోజిషన్‌కు వుండే రోల్ అంతే. కానీ, ఇక్కడ ఈ రాష్ట్రంలో ఒకసారి మీ అధికారం చూసిన తరువాత, ఇప్పుడే నేను చెప్పిన అన్ని కార్యక్రమాల్లో మీరు ఘోరంగా వైఫల్యం చెందిన తరువాత ప్రజలు మీ మాటల్ని నమ్మే పరిస్థితి లేదు. అందుకోసం అపోజిషన్‌కు వుండే ఒకే ఒక అడ్వాంటేజీని మీరు తీసుకోలేకపోతున్నారు. దానికోసమే ఇట్లాంటి ఎత్తుగడలన్నీ వేస్తున్నారు.

ఆ పిల్లాడెవరో ఒకడు కోరితే, అతను తొడగొడితే అదేనా మీ ఇరవై సంవత్సరాల అనుభవం. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లాంటి వారితో కంపారిజనా? ఎట్లాగండీ! వారి జీవితాల గురించి, వాళ్ల కుటుంబాల గురించి, వాళ్ల తాలూకు నేపథ్యాల గురించి ఒక్కసారి తలుచుకుంటే ఒళ్లు జలదరించదా? భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని ఎన్ని కోట్ల మంది కలలు గంటారు? అది మనకు అందుతుందా అని ఆశిస్తారు. వారింటికి వచ్చినటువంటి అవకాశాన్ని, రెండు టెర్మ్‌లు వారికొచ్చిన అవకాశాన్ని ఇతరులకివ్వడం గొప్ప త్యాగం కాదా అంటున్నాను. అందులో ఇప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ గొప్ప లీడర్ షిప్ కలిగి వుంది. ఆ యువకుడు ఏం చెబుతున్నాడు? ఎన్ని సందర్భాల్లో ఆయన చెప్పిన మాటలు చూస్తే... అందుకే రాజశేఖర్ రెడ్డి గారు మాకు ఒక మాట చెప్పారు. మీకందరికీ చెబుతున్నాను. ఇక్కడున్నటువంటి వారందరం వైఎస్సార్ అభిమానులమే. వారి కుటుంబంతో సహా అంతకంటే ప్రేమించిన వ్యక్తులం మేము.

మేం రెండవసారి అధికారంలోకి వచ్చాక రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని రాజశేఖర్ రెడ్డి గారితో సహా మేం అందరం అడిగాం. ఆ విధంగా చేస్తారని అందరూ అనుకున్నారు. దేశంలో ప్రజలు అనుకున్నారు, గెలిచిన పార్లమెంట్ సభ్యులు అనుకున్నారు, మేమంతా కూడా అనుకున్నాం. అదే జరుగుతుందిలే మొదటిసారి అతనికి మెచ్యూరిటీ వచ్చింది. రెండవసారి పార్లమెంటు సభ్యుడయ్యాడు. ఇక ఈ కుటుంబానికి ఒప్పచెప్పడం మంచిదని అనుకున్నాం.  ఎందుకు ఆ కుటుంబానికి ఒప్పచెప్పడం అంటే...  ఎవరు కోరుకున్నదైనా అదే. రాజశేఖర్ రెడ్డి గారు కోరుకున్నదీ అదే. ఎందుకు చెప్పాడు. నిస్వార్థపరులైన, దేశభక్తులైన కుటుంబం చేతిలో ఈ దేశాన్ని పెట్టడమనేది ఎవరికైనా ఇష్టముంటుంది. ఆ నేపథ్యంలోనే రాజశేఖర్ రెడ్డి గారు మాకూ చెప్పాడు. రెండవసారి కూడా ఆయన ఒప్పుకోలేదు. మూడవసారి ఈ రాష్ట్రంలో మ్యాగ్జిమం సీట్లు గెలిపించి, 2014 లో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేస్తే, మన ఆశ నెరవేరుతుంది, దేశ ప్రజలు క్షేమంగా వుంటారు, ఈ ఆస్తులన్నీ రక్షించబడతాయి అనే మాట మాకు చెప్పాడు. రకరకాలుగా దీన్ని వక్రీకరించారు. ఆయనే స్వయంగా మాకు చెప్పాడు. మేం ఆయనతో కలిసి క్యాబినెట్లో పనిచేశాము. మమ్మల్ని చాలా ప్రేమించాడాయన. మాకు అనేక అవకాశాలిచ్చాడు. అలాగే ఆయనిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని మేం గొప్పగా చేశాం. అంత మాత్రం చేత ఆయనతో విభేదించే పరిస్థితి లేదు. ఇవాళ అబద్ధాలాడే పరిస్థితి లేదు. ఆయన చెప్పిన మాటే ఇది. ఇతరులెవరో డీవియేట్ అయిపోతే, మేం మాత్రం డీవియేట్ అవ్వలేమని చెబుతున్నాను. ఆయన చెప్పిన

మాటని ఆచరించి తీరుతాం. ఆచరించడమే కాదు, మేం కూడా విశ్లేషణ చేసుకున్నాం. ఒక దేశానికి ప్రధానమంత్రి చేయాలన్న వ్యక్తి ఎలాంటి వ్యక్తై వుండాలి? వారికి స్వతహాగా ఏ కాంక్షా వుండకూడదు. ఇండస్ట్రీసో, డబ్బో, భూములో, ఇళ్లో, భవనాలో కట్టుకోవాలన్న కోరికలుండకూడదు. ఈ దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తామన్న తెగువ వుండాలి. అలాంటి వ్యక్తిని ఆయన సజెస్ట్ చేస్తే, ఆ కార్యక్రమం కోసం మేం ముందుకు సాగుతున్న తరుణంలో దురదృష్టవశాత్తూ ఆయన మరణించడం జరిగింది. ఇప్పుడు మాకు వేరే విషయాలన్నీ మీరు ఆపాదిస్తున్నారు. మాకు అలాంటి ఉద్దేశం ఏమీ లేదని మీకు మనవి చేస్తున్నాను.

ఇవాళ మీరు చూడండి. 1985 లో డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా వున్నప్పుడు నాకు టిక్కెట్టిచ్చారు. Just, I was 26 years old. కానీ, అప్పుడు నేను 1,160 ఓట్ల తేడాతో ఓడిపోయాను. తరువాత ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా లేరు. 1989 లో చెన్నారెడ్డి గారు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా వచ్చారు, అప్పుడు టిక్కెట్ ఇచ్చారు, గెలిచాను. మళ్లీ 1994 లో ఓడిపోయాను. 1999 లో గెలిచాం, అపోజిషన్లో పనిచేశాము. తరువాత 2004లో రాజశేఖర్ రెడ్డి గారి సారథ్యంలో మళ్లీ గెలిచాం. 2009 లో గెలిచాం. అంటే కాంగ్రెస్ అనేది నిరంతరం మా అందరి ఉమ్మడి ఎఫర్ట్‌తో, ఆయన లీడర్‌గా, ఆయన ఆదర్శప్రాయంగా మాకు కనిపించారు. ధైర్యంగా లీడర్‌షిప్ ఇవ్వగలిగినవాడు, ప్రేమించే వాడు, ఒక మాట మీద నిలబడేవాడు. ఆయన నేపథ్యం కూడా మీరు చూడండి. పీవీ నర్సింహారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, జనార్థన రెడ్డిలతో ఫైట్ చేశాడు గాని, ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీని వదిలివెళ్లలేదు. చూశారా? ఎన్ని కష్టాలైనా పడ్డాడు తప్ప, కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి ఆయనే వెళ్లలేదు, మరి మేం వదిలివెళితే ఎలాగుంటుంది! ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. అందుచేత ఎవరైనా అది మాకు ఆపాదిస్తే, అది తప్పని నేను అంటున్నాను. మీరు సరిగ్గా అర్థం చేసుకోకపోవడంతో వచ్చిన ఇబ్బందే తప్ప, ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా ఈ శాసన సభలో చేయడమంటే మీరే కదా? రాజశేఖర్ రెడ్డి గారి మీద ఒక కమీషన్ వేశారని ఎవరో సభ్యులు అన్నారు. ఒక రకంగా మేం కూడా దీన్లో సభ్యులమే కదా? ఆ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయాల మీదే కదా ఒక కమిటీ. ఒకవేళ డెమొక్రటిక్ సిస్టంలో, ఇతర పార్టీలన్నీ కోరితే మొత్తం భూ కేటాయింపులు అన్నింటి మీద టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌తో ఒక కమిటీ వస్తుంది. వస్తే దానికి భయపడడమెందుకు? అది తప్పని ఎందుకు అనుకోవాలి? డెమొక్రటిక్ ప్రాసెస్‌లో అది తప్పదు. అది కోరితే ముఖ్యమంత్రి ఏం చేస్తాడు, స్పీకర్ గారు మాత్రం ఏం చేస్తారు? అది ఒప్పుకోకపోతే తప్పు గాని, ఒప్పుకుంటే తప్పేంటి? చంద్రబాబు నాయుడు గారు చేసినా వస్తాయి, రాజశేఖర్ రెడ్డి గారు చేసినా వస్తాయి, అంతకుముందు చేసినవీ వస్తాయి, అన్నీ వస్తాయి, అందులో ఉండనివ్వండి. ఆ నిర్ణయాలు తీసుకున్నదీ, వాటిని ఫేస్ చేయాల్సిందీ మా ప్రభుత్వమే కదా? అవి మేం ఫేస్ చేస్తాం. అవన్నీ మాకెందుకు ఆపాదిస్తారు! అది కరెక్టు కాదని మనవి చేస్తున్నాను.

సోనియా గాంధీ గారికి రాజశేఖర్ రెడ్డి గారి పట్ల వుండే ప్రేమ అపరిమితమైందని మీకు మనవి చేస్తున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయినా అతన్ని వదిలేయలేదే! వెంటనే ఇతను సమర్థుడు, ఈ రాష్ట్ర ప్రజలకు అవసరం, ఇతని నిర్ణయాల వల్ల రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆయన్ని ముఖ్యమంత్రిని చేసే దాకా కాంగ్రెస్‌లో వుండే సోనియా గాంధీ కుటుంబం అతనిని వదల్లేదు. మనం ఇప్పుడు ఆపాదిస్తే తప్పని అంటున్నాను. వక్రీకరిస్తే తప్పది. సరే, మీరు వేరే రాజకీయ పార్టీ పెట్టుకుని ఫైట్ చేయండి. మీకు ప్రజలు అధికారం ఇస్తే సంతోషమే. కానీ వక్రీకరించి తప్పు చేయడం తప్పని

అంటున్నాను. వారిని నిందించడం తప్పని అంటున్నాను. వాళ్లకేం కావాలండీ! వాళ్లు అధికారం పట్ల ప్రీతి ఉన్న వాళ్లా? డబ్బులు కావాలని కోరుకున్నారా? ఇళ్లు కావాలని కోరుకున్నారా? ఏం కావాలని కోరుకున్నారు? వాళ్లకెందుకు మనం ఆపాదించడం? అది తప్పని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలోని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదని మనవి చేస్తున్నాను.

ఈ ఏడు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయడానికి విశేషమైన సహకారం వారి నుండి మాకు లభించింది. అనేక నిర్ణయాలు తీసుకుని కేంద్ర ప్రభుత్వం రూ.8,000 కోట్లు ప్రతి సంవత్సరం ఎన్ఆర్ఇజిపి క్రింద ఈ రాష్ట్రానికి ఇస్తోంది. అదే డబ్బును కూలీలకు పంచిపెడుతున్నాం. అలాగే, రూ.14,500 కోట్లు రైతులకిచ్చిన రుణాలను మాఫీ చేసే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో చేశాం. ఎన్ని కార్యక్రమాలకు, వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారు. మీరు అసమర్థవంతంగా పార్లమెంటు సభ్యుల గురించి కొన్ని మాటలు చెప్పారు. మీరు ప్రతిపక్ష నాయకులు గనుక చెప్పండి. తద్వారా మాకేదన్నా నష్టం జరిగితే జరిగించాలన్న ప్రయత్నం ఉండొచ్చు. కానీ ఇది కాదని మనవి చేస్తున్నాను. షార్ట్‌కట్‌లో మళ్లీ గవర్నమెంట్‌లోకి రావడానికి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. కానీ అవిశ్వాస తీర్మానమనేది ఒక ప్రభుత్వానికి కొద్దిగా అక్కౌంటబిలిటీ, కొద్దిగా సరిచేసుకోవడానికి ఉపయోగపడేటట్లుగా వుండాలి. కేవలం మళ్లీ అధికారం సంపాదించడానికి, అవిశ్వాసం పాలు చేయడానికి, అపఖ్యాతి పాలు చేయడానికి దొడ్డిదారిలో ఇలాంటివి పెట్టడమనేది అంత సమంజసనీయం కాదనేది నా అభిప్రాయమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రభుత్వం మీద అవిశ్వాసాన్ని ప్రకటించమని కోరినటువంటి మిత్రులందరికీ నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం 125 సంవత్సరాల రాజకీయ నేపథ్యం గలిగిన ఒక రాజకీయ పార్టీ తాలూకు సిద్ధాంతాల మీద ఏర్పడినటువంటిది. చాలా విషయాల మీద పరిశీలించి, కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్స్‌తో నిర్ణయాలు తీసుకుంటుంది. అందులో ప్రజాస్వామ్యబద్ధంగా నిబంధనలకి, నియమాలకి, రాజ్యాంగానికి బద్ధులమై మేం పనిచేస్తాం. మాకు దీని మీద చెక్ ఉంటుంది. చెక్ లేనటువంటి ప్రాంతీయ పార్టీలు, ముఖ్యంగా కుటుంబాలు నడిపినటువంటి పార్టీలు ఎప్పుడైనా సమాజానికి చాలా ప్రమాదకరమని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. వాళ్లు గొప్ప విశాలంగా ఉన్నట్లు కనిపిస్తారు. వాళ్లు అనేక విషయాల గురించి చాలా ఉదారంగా చెబుతారు. కానీ క్రిటికల్ ఇష్యూస్ వచ్చినపుడు, తన మీదకి వచ్చినపుడు, తన కుటుంబానికి నష్టం జరుగుతుందని వచ్చినపుడు, లేదా తన వర్గీయులకు నష్టం జరుగుతుందన్న పరిస్థితులు వచ్చినపుడు వారు విశాల దృక్పథంతో ఆలోచించలేరని మీకు మనవి చేస్తున్నాను.

ఉదాహరణకి మహారాష్ట్రలో ఒక ముఖ్యమంత్రి చిన్న కన్‌స్ట్రక్షన్‌లో చిన్న తప్పు చేశాడన్న ప్రైమా ఫేసీ సమాచారముంటే వెంటనే స్టెప్‌డౌన్ కమ్మని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకున్న గొప్పతనమది. ఎందుకంటే ఇదే ఒక కుటుంబంగా, ఒక వ్యక్తిగా, ఏదైనా ఒక స్వార్థానికి ఆలోచించిన పార్టీ అయ్యుంటే.. అందుకోసమే ఇది నడుస్తుంది. ప్రధానమంత్రి ఒకరుంటారు, పార్టీ అధ్యక్షులు ఇంకొకళ్లుంటారు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకరుంటారు. ఇలా ఉమ్మడిగా, ప్రజాస్వామ్యానికి అద్దం పడుతూ పని చేసే పద్ధతి ఒకటుంటుంది. అందుచేత మేం తప్పు చేయం. చెయ్యడానికి అవకాశం ఉండదు. ఒకవేళ ఎక్కడైనా తప్పు చేస్తుంటే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా వున్నటువంటి వాళ్లం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వల్ల ఎప్పుడూ ప్రజలకు మేలు జరుగుతుందే తప్ప,

కీడు జరిగే అవకాశం ఉండదని మీకు మనవి చేస్తున్నాను. మీరు చెప్పిన విషయాలు చాలా తీవ్రమైనటువంటివి. రాష్ట్రాన్ని విడదీయాలని చెప్పారు. అవన్నీ మీరిక్కడ చెప్పినందువల్ల అయ్యేటటువంటివా? కాదని మీకు మనవి చేస్తున్నాను. అవి ఇక్కడున్నటువంటి ప్రాంతీయులను మీరు ఉద్రేకపరచడానికి ఆ మాటలు ప్రయోజనం కలిగించవచ్చు. దానివల్ల ఏమీ ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి విషయాలన్నింటి మీద కలిసి కేంద్ర నాయకత్వం, పార్లమెంటు కలిసి ఒక డెసిషన్ తీసుకుంటాయి. కానీ, దీన్ని అడ్డంపెట్టుకుని మనం రాజకీయ ప్రయోజనం పొందుదామనడం కరెక్టు కాదు.

రా.10.50

మీ అభిప్రాయాలను నేను గౌరవించగలను. అది సాధించడానికి లీగల్‌గా, రాజ్యాంగబద్ధంగా ఒక పద్ధతి ఉంటుంది. దీన్ని ఇతరులకు ఆపాదించి తద్వారా ఇతరులను నిందించడం కరెక్టు కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇతర మిత్రులు మాట్లాడిన అంశాలు చాలా వున్నాయి. వాటన్నింటి జోలికి నేను పోనక్క ర్లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాలపై స్టాటిస్టిక్స్‌తో సహా సమాధానం చెబుతారు. ఒక విషయ మైతే చెప్పగలను. నాలుగు టెర్మ్‌లు ప్రజాప్రతినిధిగా వున్న సభా నాయకుడు కిరణ్‌కుమార్ రెడ్డి గారు – మేము మంత్రులుగా ఉన్నపుడు ఏనాడూ ఆయన ఈర్ష్య పడలేదే. మాతోటే మొట్టమొదటిసారిగా శాసనసభకు వచ్చారు. నేను honest గా, నాకు నేను introspect చేసుకున్నపుడు అనుకున్నాను, ఆయన ఈర్ష్య పడలేదు. నాతో సహా ఆయనకూ రావాలి కానీ రాలేదు. వారి తండ్రి గారు కూడా మంత్రిగా వున్నారు. నిజానికి నాకు ఆ నేపథ్యం లేదు. అలాగే అంగీకరించి మాతో కలిసి పని చేశారు. ఈవేళ అతనికి అవకాశం వచ్చింది, వచ్చిన పుడు చూశాను. నాలుగుసార్లు శాసన సభ్యునిగా, విప్‌గా, స్పీకర్‌గా ఉన్నపుడు అతని ప్రజా జీవితంలో ఎప్పుడూ కూడా ఒక్క ఆరోపణా కూడా రాలేదే. మీరది అప్రిషియేట్ చేయలేరు. కేంద్ర నాయకత్వం ఎందుకి చ్చిందంటే అందుకే ఇచ్చింది, మా పార్టీ నాయకత్వం ఎందుకిచ్చిందంటే అందుకే ఇచ్చింది. ఈ విషయం ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు . ఒక నీతివంతమైన ప్రభుత్వాన్ని నడపడంలో ముఖ్యమంత్రి గారు నిమ గ్నమై వున్నారనే విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. మీరు చెప్పినంత మాత్రాన జరిగిపోదని మనవి చేస్తున్నాను. ఇంకా రెండున్నర సంవత్సరాల కాలం వుంది, చూద్దాం . అడ్డగోలుగా ఈ సభలో అవిశ్వాస తీర్మానం పెట్టి ప్రభు త్వాన్ని దించేద్దాం, ఆ కుర్చీని పట్టుకుందామని ఎవరైనా తాపత్రయపడితే ఆ ఆటలు సాగవని మీకు ఈ సంద ర్భంగా మనవి చేస్తున్నాను.

ఫైనల్‌గా ఏమంటే – ఇది అపోజిషన్ లీడర్‌కు బాగా సూట్ అవుతుందని అనుకుంటున్నాను. అబ్రహాం లింకన్ ఒక సందర్భంలో ఒక మాట చెప్పారు. అది చెప్పి ముగిస్తాను. If you once lost the confidence of your fellow-citizens, you can never regain their respect and esteem. ఇది మీకు సరిగ్గా సూట్ అవుతుంది. మీరు ఆలోచించుకోండి. మీ మీద విశ్వాసం లేని పరిస్థితుల్లో మీ కార్యకర్తలున్నారు. ఆ అవిశ్వాస మేదో మీమీద మీరు పెట్టుకుని దానికి మీరు న్యాయం చేసుకోండి, మీ వాళ్లకు కాన్ఫిడెన్స్ ఇవ్వండి. ఇది మీకు తగదని, మీరు పెట్టిన అవిశ్వాస తీర్మానం ఉపసంహరించుకోవాలని, ఈ సభలో వున్న ఇతర చిన్న చిన్న పక్షాలకు లీడర్‌గా వుండి ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి సరైన నాయకత్వం ఇవ్వండి. ఎప్పుడూ అధికా రంలో వుండాలంటే ఎలా? 9 సంత్సరాలున్నారు ఇక సరిపోదా? ముఖ్యమంత్రి ఉద్యోగం కోసం మీరు గానీ, మరొకరు గానీ డెమోక్రటిక్ సిస్టంలో రండి గానీ అడ్డగోలుగా చేసే ప్రయత్నాన్ని ప్రజలు క్షమించరని ఈ సంద ర్భంగా మనవి చేస్తున్నాను. ఇతర అనేక విషయాలకు ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారు. ఇతర విషయా

లకు సంబంధించి సందర్భం వచ్చినపుడు మినిస్టర్స్ మరింత డీటెయిల్డ్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు. నాకు ఈ అవకాశం కలిగించినందుకు మీకు, సావధానంగా విన్నటువంటి ప్రతిపక్షాలకు ధన్యవాదాలు. నమస్కారం .

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, మా సీనియర్ మంత్రివర్యులు మాట్లాడిన తర్వాత నేను మాట్లాడవలసింది చాలా తగ్గిందని అనుకుంటున్నాను. ఈ అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టారో ప్రజలకు అర్థం కాలేదు. పేపర్ స్టేట్‌మెంట్స్ వల్ల, ఖాళీగా వున్న అపోజిషన్ బ్లాక్‌ను ఎవరు భర్తీ చేసుకోవాలనే కాంపిటిషన్‌లో ఈ అవిశ్వాస తీర్మానం పెట్టినట్లు ప్రజలు అనుకుంటున్నారు. అధికారంలో ఉన్నపుడు రైతుల గురించి గానీ, రైతు సంక్షేమం గురించి గానీ పట్టించుకోని ప్రభుత్వం, ఇది రైతు ప్రభుత్వం, మేము రైతులకు అండగా వుంటామని ఏనాడు కూడా అసెంబ్లీలో చర్చ చేసి, రైతులకు అండగా ఉంటామని 9 సంవత్సరాల కాలంలో నాకు తెలిసినంత వరకు ఏనాడూ ఆ మాట రాలేదు వాళ్ల ప్రభుత్వం నుంచి. కానీ మేము గర్వంగా చెప్పుకుంటాం ఇది రైతు ప్రభుత్వమని. వీలైనంత వరకు వాళ్లకు సహాయం చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలనే తాపత్రయం మాకుంటుంది. ఆ సందర్భంలో మీ సలహాలు, సూచనలు కూడా చాలాసార్లు తీసుకుంటుంటాం . It is better late than never. రైతులు లేకుండా, రైతు సంక్షేమం లేకుండా అధికారం లోకి రాలేమని గమనించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారు ' రైతు పోరు బాట' మొదలు పెట్టారు. రైతుల గురించి, వారి సంక్షేమం గురించి, సబ్సిడీల గురించి ఎన్నోసార్లు ఈ హౌస్‌లో గానీ, బయట గానీ మాట్లాడుతూ వారి అభిప్రాయాన్ని ఒక పుస్తక రూపంలో స్పష్టం చేశారు. ఎవ్వరూ కూడా తనను మిస్‌కోట్ చేయడానికి ఆస్కారం లేకుండా సబ్సిడీలకు వ్యతిరేకంగా ఒక పుస్తకం రాసి ఆయన అభిప్రాయంగా స్పష్టంగా తెలియజేశారు. 2004 కంటె ముందు 1999లో ఎలక్షన్స్ వచ్చినపుడు, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండి, ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోనే రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని పబ్లిక్ మీటింగులో ఎనౌన్స్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు 1999 లో మేము అధికారంలోకి రాలేదు. అయితే ఆ నినాదాన్ని కంటిన్యూ చేశాం . ఉచిత విద్యుత్ నిస్తే రైతులు బాగు పడతారని మేము నమ్మాం కాబట్టి ఆ సదుద్దేశంతో ముందుకు పోయాం . 2004లోనూ చెప్పాం, 2004లో ఉచిత విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు రూ.27 వేల కోట్లు 28లక్షల మంది రైతులకు ప్రతి సంవత్సరమూ ఈ ఏడు సంవత్సరాల నుంచి ఇవ్వడం జరుగుతోంది. దీంతో రైతులకు పూర్తిగా మెరుగైన పరిస్థితి వస్తుందన్నది లేదు. వాళ్లకున్న కొంత ఖర్చు తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం . కాల్వల్లో వచ్చే నీటికి, బోర్ల ద్వారా వచ్చే నీటికి సంబంధించి ఖర్చులో తేడా వుంటుంది. ఆంధ్రప్రాంతంలో పండించే దానికి, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో, మెట్ట ప్రాంతాలలో పండించే దానికి వ్యత్యాసం ఉంటుంది. ఒకసారి మోటరు కాలిపోయినా, ఒకసారి ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టాలన్నా, అక్కడ పండించే పంటలకు, ఇక్కడ పండించే పంటలకు వ్యత్యాసం వస్తుంది, రైతులకు ఇబ్బంది కరమై ఉందని భావించి ఆరోజు ఈ ఉచిత విద్యుత్‌ను పెట్టడం జరిగింది. ప్లానింగ్ కమిషన్‌లో చాలా స్పష్టంగా అడిగారు నన్ను. దీన్ని discontinue చేయమని అడిగారు నన్ను. నేను వారితో విభేదించాను. దగ్గర దగ్గర 70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకుని వస్తున్నాం, దగ్గర దగ్గర రూ. 23వేల కోట్ల నుంచి రూ.25వేల కోట్ల వరకు ఈ బావుల క్రింద మేము పండిస్తున్నాం, ఎట్టిపరిస్థితుల్లో దీన్ని తీయలేము. కావాలంటే వేరే దాంట్లో, వేరే వాళ్లకు టాక్సేషన్ వేయవచ్చు. క్రాస్ సబ్సిడీ చేయవచ్చు, వేరే విధంగా చేస్తామని చెప్పామే తప్ప ఇది ఆపమని చెప్పాం . అదే చంద్రబాబు నాయుడు గారు ఇక్కడ వున్నపుడు – వరల్డ్ బ్యాంకు ఒప్పుకోవడం లేదు, ఉచిత విద్యుత్ ఇవ్వం, నేను వ్యతిరేకమని చెప్పారు. అది – మాకూ వారికి వున్న తేడా . ఒక కమిట్‌మెంట్ ...

శ్రీ యన్. చంద్రబాబు నాయుడుః (మైకు లేదు) మీకు చెప్పారా వరల్డ్ బ్యాంకు వాళ్లు?

MR. SPEAKER: He just wants to straighten the records. Yes, Chandrababu Naidu garu..

శ్రీ యన్.చంద్రబాబు నాయుడుః ఆ రోజు 1994 కంటె ముందు పరిస్థితి ఏమంటే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. సమ్మర్ వస్తే ప్రతిరోజు పంటలకు ఐదారు గంటల కరెంటు కూడా ఇవ్వకుండా వుంటే ఇక్కడ అసెంబ్లీలో దానిపై రెండు, మూడు గంటల పాటు డిస్కషన్ జరిగేది. అలాంటి సందర్భంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎలక్ట్రిసిటీలో రీఫార్మ్స్ తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం . అంతే కాదు, 2004కి పవర్ సర్ప్లస్ వచ్చింది. ఏదో వరల్డ్ బ్యాంకు చెప్పింది కాబట్టి చేశామని కాదు. వరల్డ్ బ్యాంకు గానీ, డియఫ్ఐడి గానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గానీ మేము చేస్తున్న నిర్ణయాలను సమర్థించారే తప్ప, ఎవరి దయాదాక్షిణ్యాలతో అప్పుడు ఆ నిర్ణయాలు తీసుకోలేదు. ఇది యదార్థం . మేము చేసిన పనులను ప్రపంచంలో ఉండే చాలా ఆర్గనైజేషన్స్ వాళ్లు సపోర్టు చేశారు. ఆ రోజు మేము చేసిన కృషి, మేము తీసుకొచ్చిన రీఫార్మ్స్ వల్ల ఈ ఆరు సంవత్సరాలలో మీరు survive అయ్యారు. ఇప్పుడు మీ hallowness బయట పడింది. ఇప్పుడు ఎక్కడ చూసినా కరెంటు కోతే వుంది, 5 లక్షల ఎకరాలలో పంట ఎండిపోతోంది కిరణ్‌కుమార్ రెడ్డి గారూ! ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరం వుంది.

రా.11.00

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఇంతకుముందు మీరు డిమాండ్సులో మాట్లాడిందే, ఆ నోట్ కూడా పంపిస్తాను. ఖర్చు తగ్గించడానికి రైతుకు ఒక పక్క నీరు లేక ఇబ్బంది పడుతున్నాడు. స్వంత బోర్ వేసుకున్నారు. బోర్ కాలిపోతే ఖర్చు అవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఖర్చు అవుతుంది. ఇటువంటి ఇబ్బందులున్నాయి కాబట్టి ఇది చేయడం జరిగింది. వ్యవసాయానికి సంబంధించి రైతులు డబ్బులు కావాలంటే బ్యాంకుల నుండి, బయట నుండి వడ్డీకి తెస్తున్నారు. దాని వల్ల వడ్డీ ఎక్కువ అవుతుంది. అందుకే ఆ రోజు రాజశేఖర్ రెడ్డి, మేము అతడు బయట వడ్డీకి తెచ్చే విధానాన్ని తగ్గించాలని ప్రయత్నం చేశాము. 14 శాతం ఉన్న వడ్డీని 2004-05లో 11 శాతం చేశారు. మరల 11 శాతాన్ని 7 శాతం చేశారు. ఇప్పుడు మేము తీసుకున్న నిర్ణయం 7 శాతం వడ్డీ సరైన సమయంలో చెల్లిస్తే , 3 శాతం సబ్‌వెన్షన్ కేంద్ర ప్రభుత్వం, బ్యాంకు ఇస్తుంది. మిగిలిన 4 శాతం రాష్ట్ర ప్రభుత్వం కడుతుందని, ఈ రబీ నుండి అందరి రైతులకు భరిస్తుందని స్పష్టంగా తెలియ చేయడం జరిగింది. వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరిలో కొన్ని మండలాల్లో క్రాప్ హాలిడే ప్రకటించారు. వాటిని స్టడీ చేసి, రైతులందరికీ రాష్ట్రంలో సక్రమంగా ఉండేలా వారికి వీలైనంత వరకు మేలు చేయాలనే ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమం పెట్టాము. పూర్తిగా లక్ష రూపాయల వరకు వడ్డీ లేని రుణాన్ని సంవత్సరం లోపల వెనుకకు కడితే పూర్తి వడ్డీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లిస్తాయని స్పష్టంగా తెలియ చేస్తున్నాను. అది ఇంతకుముందు 8 నెలలు ఉండేది. బ్యాంకుకు సంబంధించి క్రాప్ లోన్స్ రు.7900 కోట్లు ఉండేది. పాపం, రఘువీరా రెడ్డిగారు అగ్రికల్చర్ మినిస్టర్‌గా కష్టపడ్డారు. ఇప్పుడు డిప్యూటి సి.ఎమ్. గారు. దీని వల్ల 98 లక్షల మంది రైతులకు ఈ సంవత్సరం రు. 31వేల కోట్లు బ్యాంకుల నుండి రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గతంలోని టార్గెట్ కంటే ఎక్కువ రుణాలు పొందగలిగాము. ఈ సంవత్సరం కూడా పొందగలమని ఆశిస్తున్నాము. వీటితోబాటు రక్షణ హస్తం ద్వారా టెనెంట్ ఫార్మర్స్‌కు మేలు చేయాలని ఒక చట్టం తీసుకువచ్చాము. ఇంకా చాలా ముందుకు పోవాలి. ఇది ప్రారంభం మాత్రమే. మేము

ఆశించిన ఫలితాలు రాగానే దానిని కంటిన్యువస్‌గా మానిటర్ చేస్తూ రైతులకు మేలు చేయాలని అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ముఖ్యంగా రైతులలో ఆత్మహత్యలు ఎందుకు వస్తున్నాయి? దానికి రెండు ప్రధాన కారణాలున్నాయి. వారు బ్యాంకుల నుండి లోన్సు విపరీతంగా తీసుకున్నారు. వారు చెల్లించలేని పరిస్థితిలో రైతులు ఉన్నారని ఆ రోజు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మన రైతులకు సంబంధించి లోన్సు మాఫీ చేయడం జరిగింది. దాని వల్ల మన రైతులకు రు.13 కోట్లు లాభం జరిగింది. దురదృష్ట వశాత్తు సైక్లోన్, డ్రౌట్ వచ్చినప్పుడు ఇబ్బందికరంగా ఉంది. మనకు కేంద్రం నుండి వచ్చే రిలీఫ్ నిదానం అవుతుంది. అందుకని రాష్ట్ర ప్రభుత్వం నుండి మనం డబ్బు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని గత సైక్లోన్‌లో రైతులు బ్యాంకు నుండి తీసుకున్న డబ్బు 680 మండలాల్లో ఇంట్రస్టు పూర్తిగా రు.350 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం జరిగింది. దానిని రు.4 వేలు కేంద్రం నుండి హెక్టారుకు ఇస్తుందో, దానిని రు.6 వేలు చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీ చాలా తక్కువ. మీతో విభేదించను. రైతు కోసం ఉపయోగకరంగా ఉంటుందని చేయడం జరిగింది. ఇది రు.1800 కోట్లు మనం ఇస్తే రు.570 కోట్లు కేంద్రం నుండి వచ్చింది, మిగిలిన దానిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అంతేకాక ఒక పక్క ఏరియా పెరిగింది, ఒక పక్క ఉత్పత్తి పెరిగింది. పోయినసారి 203 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను మనం ప్రొడ్యూస్ చేయగలిగాము. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాము. కాబట్టి రైతులకు వీలైనంత వరకు సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎమ్ఎస్‌పికి వస్తే నిన్న కూడా చెప్పాను. 1999 నుండి 2004 వరకు వరికి వంద కేజీలకు రు.520 ల నుండి రు.590 మాత్రమే పెరిగింది. 15 శాతం అంటే రు.70లు మాత్రమే పెరిగింది. దానిని 2004 నుండి ఇప్పటి వరకు రు.590 నుండి రు.1110లు వరకు అంటే 88 శాతం పెరిగింది. బోనస్‌గా రు.120 నుండి రు.150లు అనౌన్స్ చేయాలని కోరడం జరిగింది. ఆ అంశం గ్రూప్ ఆఫ్ మినిస్టర్సులో ఉంది. అది జరిగితే కొంచెమైనా పెరుగుతుందని నేను ఆశిస్తున్నాను. ఇంకా ఇది కూడా రైతుకు గిట్టుబాటు కావడం లేదని స్పష్టంగా కేంద్రానికి తెలియ చేస్తున్నాము. వాటి వల్ల ఓపెన్ జనరల్ లైసెన్సు ద్వారా ఎక్స్‌పోర్ట్సు వస్తే తప్ప మన రైతులు బాగుపడరనే ఉద్దేశ్యముతో మన ఎమ్‌పిలతో కేంద్రంపై ఒత్తిడి పెట్టిన తరువాత దీన్ని గురించి కేంద్రం ఆలోచన చేసింది. ఒకసారి ఎక్స్‌పోర్ట్ అయితే వాటి రేటు పెరుగుతుందనే భయం కేం ద ప్రభుత్వంలో ఉంది. అందువల్ల ప్రొడక్షన్ ఎక్కువ ఉంది, ఎక్స్‌పోర్ట్ చేసినా రేటు పెరగదని , వారిని కన్‌విన్స్ చేసిన తరువాత ఎక్స్‌పోర్ట్‌కు పర్మిషన్సు ఇచ్చారు. కొంతమంది లేటయిందని, పంట రైతు నుండి మిల్లర్‌కు వెళ్లిందని అన్నారు. అది వాస్తవమే. ఇప్పుడు ప్రొడక్షన్ మొదలైంది కాబట్టి అది ఉపయోగకరంగా ఉంటుందని నేను ఆశిస్తున్నాను. మేము ఏది చేసినా రైతుకు మేలు చేయడానికే చేస్తున్నాము తప్ప వారిని ఇబ్బంది పెట్టాలనో చెడు చేయాలనే ఉద్దేశ్యము కాదు. అదే మీకు, మాకు తేడా. ఇదొకటి గమనించాలి. అప్పుడున్న ప్రభుత్వానికి, ఇప్పుడున్న ప్రభుత్వానికి తేడా. వీలైతే మేలు చేస్తాము.

జలయజ్ఞం గురించి చాలామంది కామెంట్ చేయడం జరిగింది. అది కూడా పెద్ద ప్రోగ్రామ్‌గా తీసుకున్నాము. ఒక పక్క మూడు వేల నుండి నాలుగు వేల టిఎమ్‌సిల నీరు సముద్రంలో వృధాగా పోతుంది. ఇంకో పక్క కోటి నుండి కోటిన్నర ఎకరాలకు నీరు లేదు. అవన్నీ డ్రై స్పెల్స్ వస్తున్నాయి. మెట్ట ప్రాంతాలలో పంటలకు నీటిని బోర్ల ద్వారా, బావుల ద్వారా తోడి సేద్యం చేయాలంటే ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇరిగేషన్ కోసం సముద్రంలోకి పోయే నీటిని సద్వినియోగం చేయగలిగితే అవి మంచి ఫలితాలనిస్తాయి. అందుకని జలయజ్ఞం పెద్ద యెత్తున మొదలు పెట్టారు. కాని ప్రాజెక్ట్సుకు ఒక సిస్టమాటిక్ వే తీసుకురావడానికి , అడిగిన

ఒత్తిడికి లొంగి అనుకుంటాను వివిధ ప్రాంతాలలో ఉన్న పరిస్థితులను బట్టి ఎక్కువ ప్రాజెక్టు తీసుకురావడం జరిగింది.

రా.11.10

అధ్యక్షా, 86 ప్రాజెక్టులను కంప్లీట్ చేసే ప్రయత్నంలో భాగంగా 13 ప్రాజెక్టులను కంప్లీట్ చేశాం. 21 ప్రాజెక్టులను పార్షియల్‌గా కంప్లీట్ చేశాం. కొత్త ఆయకట్టు ఇరవై లక్షల ఎకరాలకు అప్రాక్సిమేట్‌గా చేయగలిగాం. దీనిని పూర్తి చేయడానికి 49 ప్రాజెక్టులను, వచ్చే మూడు సంవత్సరాలలో, ప్రయారిటీగా పెట్టుకొని, 16 వేల కోట్ల రూపాయలతో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అన్నీ ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాము. త్వరగా కంప్లీట్ అయ్యే ప్రాజెక్టులను ఎక్కువ డబ్బుతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇవి కాక రెండు ప్రధాన ప్రాజెక్టులున్నాయి. పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులు. పోలవరం ప్రాజెక్టున నేషనల్ ప్రాజెక్ట్‌గా తీసుకొని వచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి, అది ఆల్‌రెడీ ఫైనల్ స్టేజ్‌లో ఉంది. నేషనల్ ప్రాజెక్ట్‌గా క్లియరెన్స్ రావలసి ఉంది. ప్రస్తుతం, ఎక్స్‌పెండిచర్ ఫైనాన్షియల్ కమిటీలో చర్చ జరుగుతోంది. అక్కడ నుండి క్లియరెన్స్ రాగానే యూనియన్ కేబినెట్ క్లియర్ చేయాలి. ఈ రెండు ప్రాజెక్టులను నేషనల్ ప్రాజెక్టులుగా గుర్తించాలని కోరుతున్నాను. దీంట్లో ఇన్ ప్రిన్సిపుల్‌గా సి.డబ్ల్యు.సి వాళ్లు క్లియరెన్స్ ఇచ్చారు. జూలై 2012 నాటికి స్టాట్యుటరీ క్లియరెన్స్ కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందని ఆశిస్తున్నాను. ఇన్ ప్రిన్సిపుల్ ఈ ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా క్లియర్ చేయండి, తెలంగాణా ప్రాంతంలో పదహారున్నర లక్షల ఎకరాలకు సాగునీటికి, ఇండస్ట్రియల్ వాటర్‌కు ఉపయోగకరంగా ఉంటుంది, సిటీకి ముప్పై టి.యం.సిల నీళ్లు తెచ్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని చేస్తున్నాము. వీటితోబాటు 3-4 ప్రధాన అంశాలు ప్రస్తావించారు.

ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి ఇందిర జల ప్రభ అని ఒక కార్యక్రమాన్ని చేస్తున్నాము. పది ఎలక్షల ఎకరాల భూమిని ఉపయోగించుకునేందుకు, నాబార్డ్ సహాయంతో 18 వందల కోట్ల రూపాయలతో వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చాము. మనం ఇచ్చిన డికెటి ల్యాండ్స్‌ని సక్రమంగా వినియోగించుకోకుండా, సాగుకి ఉపయోగించుకునే విధంగా కార్యక్రమాలు మొదలు పెట్టాము. అది 80-90 శాతం ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిందే. రెండు సంవత్సరాలలో డ్రిప్ ఇరిగేషన్‌తో ఇది పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాము. పది ఎకరాలకు ఒక బోర్ అని ఏదైతే చెప్పారో, అవసరమైన దగ్గర అంతే పది ఎకరాలను ఒక యూనిట్‌గా తీసుకున్నాము. ఎక్కడైతే వాటర్ తక్కువ వుంటుందో, అక్కడ ఇంకొక బోర్ వేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. మనం ఎక్కువ బోర్స్ వేసినా కూడా సస్టెయిన్ అయ్యే విధంగా చూసుకోవాలి. బోర్‌కి రీఛార్జింగ్ ఫెసిలిటీని ఎక్స్‌పెండిచర్‌లో పెట్టి చర్యలు తీసుకుంటున్నాము. తెలంగాణా ప్రాంతంలో అయిదు లక్షల 38 వేల ఎకరాలకు ప్రత్యేకంగా అదిలాబాద్ జిల్లలో లక్ష ఎకరాలు, రాయలసీమ ప్రాంతంలో లక్షా పద్దెనిమిది వేల కుటుంబాలకు లక్షా ఎనభై తొమ్మిది వేల ఎకరాలు, ఆంధ్రా ప్రాంతంలో లక్షా అరవై రెండు వేల కుటుంబాలకు రెండు లక్షల డెబ్బై మూడు వేల ఎకరాల భూమిని ఇవ్వడం జరుగుతోంది. ఈ కార్యక్రమం అమలవుతోంది. రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాము. NREGS గురించి ఇప్పుడే చెప్పారు. నిన్న చంద్రబాబు నాయుడు గారు లేరు. ఈ పథకానికి సంబంధించి 800 కరవు మండలాలోని కూలివారికి వంద రోజుల నుండి రెండు వందల రోజులకు పనిదినాలను పెంచడం జరిగింది. ఆ విధంగా చేసినందుకేమైనా అవిశ్వాస తీర్మానం పెట్టారా అని అడుగుతున్నాను. ఆ విధంగా పనిదినాలు పెంచడమే కాక, 120

రూపాయలుండే వేతనాన్ని పది శాతం  పెంచుతున్నాము. వచ్చే సంవత్సరం జనవరి నుండి ఇంకొక పది శాతం మొత్తం ఇరవై శాతం పెంచడం        జరుగుతోంది. భూమి కొంచెం గట్టిబారుతోంది కాబట్టి ఈ విధంగా చేస్తు న్నాము. మనం ఇప్పటికే ఏడు వేల కోట్ల రూపాయాలు షెల్ఫ్ ఆఫ్ వర్క్స్‌లో పెట్టడం జరుగుతోంది. ఇది రైతుకూ లీలకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిపక్ష నాయకులు మాట్లాడేటప్పుడు వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. స్కాలర్‌షిప్స్ అసలు ఇవ్వడం లేదని మాట్లాడారు. అది శోచనీయంగా ఉంది. స్కాలర్‌షిప్స్ మొదలుపెట్టినప్పటి నుండి ఈ ఒక్క సంవత్సరమే  2008-09 సంవత్సరానికి సంబంధించి ముప్పై ఒక్క కోట్ల రూపాయలు పే చేశాము. 2009-10 సంవత్సరానికి సంబంధించి 2176 కోట్ల రూపాయలు పే చేశాము. 2010-11 సంవత్సరానికి సంబంధించి 3053 కోట్ల రూపాయలు పే చేశాము. ఈ ఒక్క సంవత్సరం ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కు 5267 కోట్ల రూపాయలు పే చేశాము. 2008 వ సంవత్సరం నుండి పాత బకాయిలను కూడా క్లియర్ చేసుకొని 5260 కోట్ల రూపాయలు మనం పే చేశాము. మామూలుగా సంవత్సరానికి 27 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌కి 3300-3500 కోట్ల రూపాయలు అవుతుంది. వాస్తవం చెప్పాలి లేదంటే మన క్రెడిబిలిటీ దెబ్బతింటుంది.

అధ్యక్షా, మైనారిటీలకు సంబంధించి పెద్ద ఎత్తున చేశాము. 2008-09 వ సంవత్సరంలో వారికి బడ్జెట్ 25 కోట్ల రూపాయలుండేది. 2011-12 సంవత్సరానికి మూడు వందల కోట్ల రూపాయలు చేశాము. 1999 సంవత్సరంలో కేవలం 6822 మంది మైనారిటీ విద్యార్థులకే స్కాలర్‌షిప్స్ ఇచ్చేవారు. 2004 సంవ త్సరంలో పదిహేడు వేల మందికి ఇచ్చేవారు, ఈ రోజు లక్షన్నర మంది మైనారిటీ విద్యార్థులకు 2300 కోట్ల రూపాయలను స్కాలర్‌షిప్స్‌కి ఖర్చు పెడుతున్నాము. 2004 సంవత్సరంలో  మూడు కోట్ల ముప్పై అయిదు లక్షల రూపాయలు పెట్టారు. రిజర్వేషన్లు నాలుగు శాతం కల్పించారు. అంతేకాకుండా నెక్స్ట్ రెండు సంవత్స రాలు కొనసాగించే వరకూ బి.సి రిజర్వేషన్స్‌తో కలిపి చేయడం జరుగుతోంది. మామూలుగా మనం అయిదు సంవత్సరాలే చేస్తున్నాము. ఆ విధంగా కాకుండా పదేళ్లు చేయాలని మనం చేశాము. మన మిత్రుడు, మన శాసన సభ్యుడైన అక్బర్ ఇక్కడ లేడనుకుంటా. పాపం ఆయన్ని అన్‌ఫార్చ్యునేట్‌గా అటాక్ చేశారు. ఒక ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు చేసే ప్రయత్నంలో ఆయన మీద అటాక్ జరిగింది. ఆ స్థలం కోర్టులో ఉంది. 120 ఎక రాలు భూమిని పేద వాడికి హౌసింగ్ ప్రోగ్రామ్ నిమిత్తం ఇవ్వాలని అనుకుంటున్నాము. కోర్టు కేసు క్లియర్ అవ గానే ఆ స్థలాన్ని తీసుకుంటాము. ఎస్.ఐ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి ఇంగ్లీష్ , తెలుగు మీడియం ఉంది ఉర్దూ లేదని కోరారు. ఈ సారికి ఉర్దూ మీడియం కూడా ఉంటుంది. వీటితోబాటు మక్కా మసీద్ బ్లాస్ట్‌కి సంబంధించి మైనారిటీస్ కమీషన్ కొన్ని రికమండేషన్స్ ఇచ్చింది.

రా.11.20

ఆ రికమెండేషన్స్‌కు సంబంధించి 70 లక్షల రూపాయలు 70 మందికి చేరే విధంగా చేస్తున్నాం. కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులు ప్రభుత్వం వలనో, పోలీసుల వలనో కలిగాయి కాబట్టి అపుడే చేయమని చెప్పాము. జీవో కూడా రిలేజ్ చేయడం జరుగుతుంది.

(షాదీఖానాలు కట్టలేదు, ఖబరస్థాన్‌లకు, కాంపౌండ్ వాల్స్‌కు నిధులు ఇవ్వలేదు అని తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్ వ్యాఖ్యానించారు)

కొంచెం సేపు వదిలెయ్. నేను కూడా చిన్నగా మాట్లాడుతున్నాను. చాలా మంది రచ్చబండ కార్యక్రమం మీద కాంట్రవర్సీ క్రియేట్ చేశారు. నేను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన పరిస్థితులు మీకు చెప్పనక్కర లేదు. మా మిత్రుడు నర్సింహులు గారు వివరించారు. అటువంటి పరిస్థితుల్లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. There was a problem in the party. అప్పుడప్పుడు పార్టీలలో కొన్ని ఇబ్బందులు వస్తాయి. మీకు అటువంటి ఇబ్బందులు కొన్ని సంవత్సరాల ముందు ఉన్నాయి. అటువంటి సమయాల్లో పార్టీలలో కొంచెం ఇబ్బంది ఉంది. రాష్ట్రాన్ని విభజించాలి, లేదా కలిసి ఉండాలనే విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. అటువంటి సమయంలో ముఖ్యమంత్రి అయ్యాను. నేను ముఖ్యమంత్రి అయిన తరవాత ప్రజల్లో ఒక భావన ఉంది. ప్రభుత్వం ఇంతకు ముందు చేపట్టిన కార్యక్రమాలు కొనసాగుతాయా, లేదా అని అనుమానాలు ఉండేవి. ఒక మీడియా ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలన్నీ ఆగిపోయాయని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నది. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా అన్ని కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యాయి. అప్పుడు కార్యక్రమాలు జరగలేదని చెప్పడానికి వీలు లేదు. కేబినెట్ మంత్రులందరూ ఉన్నారు. పాత ప్రోగ్రాములు ఆగిపోయాయని వారు చెప్పినపుడు, వాస్తవాలు ప్రజలకు చెప్పేందుకు .............

(తెలుగుదేశం సభ్యులు మీడియా పేరు సభ్యులు చెప్పాలని కోరారు)

అన్ని మీడియాలు అలాగే ఉన్నాయి. అది మా కార్యకర్తలకు కూడా చెప్పాను. మా కార్యకర్తలు మనకు కూడా ఒక పేపరో, టీవీ ఛానలో పెట్టుకోవాలంటే మాకు పేపరూ, టీవీ అంతా మీరే, మాకు ఏ పేపరూ, టీవీ అక్కర లేదని చెప్పాను. ప్రభుత్వం చేసే కార్యక్రమాలు పార్టీ ద్వారా ఇంటింటికీ తెలియజేయాల్సిన అవసరముంది. అలా చెప్పడానికి మనకు టీవీ, పేపరూ, ఎవరి సహాయమూ అక్కరలేదని కూడా చెప్పాను. రచ్చబండ కార్యక్రమంలో మొట్టమొదట గ్రామాలలో మొదలుపెట్టేందుకు కన్నా లక్ష్మీనారాయణ గారి నేతృత్వంలో మంత్రుల బృందం కూర్చుని చర్చించారు. రచ్చబండ కార్యక్రమంలో ఏమేమి కార్యక్రమాలు తీసుకోవాలని, ఏమేమి చేయాలని పద్ధతి ప్రకారం ప్రతి గ్రామానికి వెళ్లి దరఖాస్తులు తీసుకొన్న తరవాత వారికి నిర్ణీత సమయంలో అన్ని చర్యలూ తీసుకొనేందుకు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం రెండు సార్లు రచ్చబండ కార్యక్రమాలు పూర్తయ్యాయి. రెండో రచ్చబండను మీరు మండల స్థాయిలో ఎందుకు పెట్టారని విమర్శిస్తున్నారు. గ్రామ స్థాయిలో మొట్టమొదట తీసుకున్న దరఖాస్తులన్నీ కూడా పరిశీలించి అర్హులందరికీ తెల్ల కార్డులు, పెన్షన్లు మంజూరు చేసేందుకు, ఇళ్లు మంజూరు చేసేందుకు నియోజకవర్గానికి రెండు వేల ఇళ్లు మంజూరు చేశాం. రెండు రచ్చబండలలో 30 లక్షల వరకు రేషన్ కార్డులు అదనంగా ఇచ్చాం. కూపన్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. అల్టీరియర్ మోటివ్స్ దయచేసి పెట్టవద్దు. కూపన్లు ఎందుకు ఇచ్చామంటే ఆధార్ కార్డు వస్తుంది కాబట్టి వారికి డబుల్ ఎక్స్‌పెండిచర్ ఉంటుంది. ఇపుడు ఒక కార్డు ఇచ్చి ఆధార్ కార్డుతో రీప్లేస్ చేయడం జరుగుతుంది. రెండు రచ్చబండలలో 30 లక్షల రేషన్ కార్డులు, 8 లక్షల పెన్షన్లు ఇచ్చాం,12,30,000 ఇళ్లు మంజూరు చేశాం. అవి కాక 15 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. బిల్లులు రావడం లేదని అంటున్నారని అన్నారు. స్థానికంగా మండలంలో బిల్లుల చెల్లింపులో సమస్య ఉండవచ్చు గానీ ఇన్ ప్రిన్సిపుల్ ఎక్కడా కూడా సమస్య లేదు. ఈనాడు అదనంగా ఫండ్స్ కూడా ఇచ్చి రేటు కూడా పెంచాం. 32 వేల రూపాయల నుంచి 45 వేల రూపాయలకు పెంచాం. ఎస్సీ, ఎస్టీలకు 65 వేలకు పెంచాం, దానితో 20 వేలు అదనంగా పెంచినట్లయింది. అర్బన్ ఏరియాలలో 45 వేల నుంచి 55 వేలు, ఎస్సీ, ఎస్టీలకు అయితే 85 వేలకు పెంచాం. ఇది అందరూ అర్థం

చేసుకోవాలి. వారికి ఖర్చు ఎక్కువ అయింది కాబట్టే, మెటీరియల్ కాంపొనెంట్ ఎక్కువ అయిందనే ఉద్దేశంతో పెంచాం.

ప్రభుత్వోద్యోగాల గురించి ఒకటి గమనించాలి. మనం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేసినా కూడా యువకులకు సరైన మార్గం చూపించకపోతే మన రాబోయే తరానికి ఇబ్బందిగా ఉంటుంది. ప్రపంచంలో ఉన్న యువతీ యువకుల్లో 25 శాతం భారతదేశంలో ఉన్నారు. భారతదేశ జనాభాలో 54 శాతం మంది యువకులున్నారు. 18 సంవత్సరాల నుంచి తక్కువ వయసువారు భారతదేశంలో 41 శాతం ఉన్నారు. వారి గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయకపోతే యువత సరైన మార్గంలో పయనించరు. ఒక పక్క ఎడ్యుకేషన్ కల్పించడంతోబాటు, ఉద్యోగావకాశాలు గానీ చూపించకుండా ఉంటే ఇబ్బందులు ఎదురవుతాయి. వారికి సరైన నమ్మకం కలిగించాల్సిన అవసరముంది. లక్షా పదహారు వేల ప్రభుత్వోద్యోగాలకు నవంబర్ లోపు నోటిఫికేషన్ పూర్తిగా చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికే లక్షా అయిదు వేల ఉద్యోగాలకు ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇచ్చాం. నోటిఫికేషన్ ఇంకా ప్రాసెస్‌లో ఉంది. ఒక పద్ధతి ప్రకారం, సెట్ ప్రొసీజర్ ప్రకారం చేస్తున్నామని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. వీలైనంతవరకు ప్రతి చోటా ఉద్యోగాలకు రికమెండేషన్‌కు గానీ, డబ్బుకు గానీ తావుండదు. ఉద్యోగాల కోసం డబ్బులు చెల్లించకుండా కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం. నియామకాల ప్రక్రియ పారదర్శకంగా చేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చాం. ఒక్కో ఉద్యోగానికి 300 నుంచి 500 మంది పోటీ పడుతున్నారు. ఉద్యోగం వచ్చిన వారు సరే, ఉద్యోగం రాని వారు కూడా రికమెండేషన్ లేక, డబ్బులు చెల్లించకపోవడంతో ఉద్యోగం రాలేదని ఎవరూ అనుకోకూడదు. ఆ విషయంలో కేబినెట్ మిత్రులందరమూ కూడా మాట్లాడుకొని, నియామక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ఉద్యోగాలలో ప్రతిభకు తావుండాలనే ఉద్దేశంతో చర్యలు చేపట్టడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వోద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

రాజీవ్ యువ కిరణాలు అనే ఇంకొక కొత్త కార్యక్రమం చేపట్టాం. ఆ కార్యక్రమం గురించి కొందరు పలు విధాలుగా మాట్లాడడం అత్యంత శోచనీయం. వారి ఉద్దేశం ఏమిటో, వారు ఎందుకు అలా మాట్లాడారో నాకు తెలియదు కానీ, ఆ కార్యక్రమం గురించి తెలియకుండా, ఆ కార్యక్రమం గురించి తక్కువ చేసి మాట్లాడడం శోచనీయం. దీంట్లో ముఖ్యంగా రెండు ప్రధాన అంశాలున్నాయి. ఒకటి, ఒక పద్ధతి ప్రకారం మన రాష్ట్రంలో 2011 నుంచి 2015 వరకు 28,35,000 ఉద్యోగాలు క్రియేట్ అవుతాయి. వీటిలో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు 38 శాతం ఉంటాయి. సూపర్‌వైజరీ, స్కిల్డ్ ఉద్యోగాలు 12 శాతం ఉంటాయి, మేనేజీరియల్ లెవల్ ఉద్యోగాలు 45 శాతం ఉంటాయి. అంటే 12,75,000 మేనేజీరియల్ ఉద్యోగాలలో టాప్ లెవల్ ఉద్యోగాలు 14,000 ఉంటాయని నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను చెక్ చేసిన తరవాత పూర్తిగా వెరిఫై చేయగలమా, లేదా అని వారు ఇచ్చిన టార్గెట్ 28,35,000 ఉద్యోగాలు వచ్చాయి. దానికి 50 శాతం పెట్టుకున్నాం. దాంట్లో ఏయే రంగాల్లో ఉన్నాయో, వాటిని సెలక్ట్ చేసి సింక్రనైజ్ చేసి తొమ్మిది మంది మంత్రులు, ముఖ్య కార్యదర్శులు, ముగ్గురు మిషన్ డైరక్టర్లను అందుకోసం పెట్టడం వలన పద్ధతి ప్రకారం టెక్స్‌టైల్ రంగం నుంచి ఎన్ని ఉద్యోగాలు వచ్చాయని చూస్తున్నారు.

రా.11.30

కేంద్ర ప్రభుత్వం లోని టెక్స్‌టైల్ శాఖ వారు రెండు లక్షల ఉద్యోగాలకు ట్రైనింగ్ ఖర్చులు తమ శాఖే భరిస్తుందని చెప్పారు. అది కమ్యూనికేషన్‌లో ఉంది. అది కూడా రావడం జరుగుతుంది. రూరల్ డెవలప్‌మెంటు శాఖ వారు ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలను ఎడాప్ట్ చేసుకున్నారు. ఆర్‌డి నుంచి రూ.120 కోట్లు ఫండ్స్ ఇస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో వివిధ ఆర్గనైజేషన్లు ఉన్నాయి. ఐఎల్ఎఫ్ఎస్ 50,000 మందికి ట్రైనింగ్ ఇస్తున్నది. నాక్ ఇప్పుడు 50,000 మందికి ట్రైనింగ్ ఇస్తున్నది. దాన్ని లక్ష వరకు పెంచమని చెప్పాం. ఒక సైంటిఫిక్ పద్ధతిలో సంవత్సరానికి 5 లక్షల మందికి ట్రైనింగ్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నాం. ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉంది. ఈ సంవత్సరం డిసెంబరు లోపల లక్ష మంది యువకులకు ట్రైనింగ్ ఇచ్చి వారి చదువుకు సరిపోయే ఉద్యోగం ఇచ్చేందుకు  మనం ప్రయత్నం చేయడం జరుగుతున్నది. ఇది ఒక పద్ధతి ప్రకారం, ఒక పిరమిడ్ రూపంలో ఏ చదువుకు ఎటువంటి ఉద్యోగం, ఎటువంటి స్కిల్ డెవలప్‌మెంటు కావాలో అదంతా ఒక సైంటిఫిక్ పద్ధతిలో చేయటం జరుగుతున్నది. జయప్రకాశ్ నారాయణ్ గారు దీన్ని కోట్ చేసినట్లున్నారు. Skill Development Council లో దిలీప్ సిన్హా ఒక మెంబరు. ఆయన కూడా ఏ విధంగా వెళ్లాలో ఒక సలహా ఇస్తున్నారు. ఇండస్ట్రియలిస్టులు ఎవరైతే మెంబర్లుగా ఉన్నారో వారు చాలా ఎంకరేజింగ్‌గా మాట్లాడారు.  ఫార్మా వాళ్లు గానీ మిగతా వాళ్లు గానీ వారి వారి ఫీల్డ్స్‌లో ఎన్ని ఉద్యోగాలు ఇవ్వగలుగుతారో వారితో  కోఆర్డినేట్ చేసుకుని, సింక్రొనైజ్ చేసుకుని చేయడం జరుగుతున్నది. ఏదైనా సరే నేను అసత్యాలు చెప్పి తప్పించుకొని వెళ్లే వ్యక్తిని కాను. ఒక మాట చెప్పిన తరువాత దాన్ని అమలు చేయడానికి కష్టపడి ప్రయత్నం చేస్తాను. పత్రికల్లో కొందరు స్టేట్‌మెంట్లు ఇస్తుంటే నేను ప్రధాన మంత్రి గారిని నేరుగా కోరాను. డిసెంబరు నెలాఖరు లోగా ఒక డేట్ ఇవ్వండి. లక్ష ఉద్యోగాలకు ట్రైనింగ్ పూర్తి అవుతాయి. ఆ లక్ష ఉద్యోగాలకు మీ స్వహస్తాలతోనే అపాయింట్‌మెంటు లెటర్స్ ఇవ్వమని ప్రధాన మంత్రి గారిని కోరాను.

జయప్రకాశ్ నారాయణ్ గారు ఏదో పేపర్ చూపించారు. Please send it to us. ఈ స్కీములో  ఏవైనా పొరపాట్లు ఉంటే ఖచ్చితంగా దాన్ని ఫుల్ అప్ చేసి దాన్ని మెరుగు పరచి పేద వారికి ఇబ్బంది లేకుండా ఉద్యోగం కల్పించడానికే ఈ కార్యక్రమం పెట్టాం. ఇందులో ఎటువంటి దురుద్దేశం లేదు,  ఎటువంటి అవినీతికి తావు లేకుండా చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. దేశంలో రాబోయే పంచవర్ష ప్రణాళికలో స్కిల్ డెవలప్‌మెంటు కోసం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు డబ్బులిస్తున్నది. మనకు కూడా ఎక్కువ డబ్బులు రావడానికి ఆస్కారం ఉంది. వీలైనంత వరకూ అట్టడుగున ఉన్న వారికి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు, ఒక ఉద్యోగం కూడా లేని వారిని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని వారిని సెలక్ట్ చేసి వారికి ట్రైనింగ్ ఇవ్వాలని స్పష్టంగా తెలియచేయడం జరిగింది. ఇది పెద్ద యెత్తున మేలు జరగడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

రెండు, మూడు ప్రధాన అంశాలు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఒక కాగ్ రిపోర్టును పెద్దలు చంద్రబాబు నాయుడు గారు కోట్ చేశారు. ఆయన సరిగ్గా చదివారో లేదో నాకు తెలియదు గానీ ఆయన కోట్ చేస్తూ మూడు సార్లు రిపీట్ చేశారు. ఈ ఒక్క సంవత్సరం లోనే ఇరిగేషన్‌కు సంబంధించి రూ.28 వేల కోట్లు ఎక్కువ చెల్లిస్తున్నామని ఆయన చెప్పారు. శోచనీయం. ఆయన ఏమి చూసి ఏమి మాట్లాడుతున్నారో నాకైతే ఎక్కడా కనబడ లేదు. ఒక్క సంవత్సరంలో రూ.28 వేల కోట్లు ఎక్కువ ఖర్చు అయిందని కాగ్ రిపోర్టులో వచ్చిందని చెప్పారు.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైకు లేకుండా) : (కాగ్ రిపోర్టు బుక్‌ను చూపిస్తూ) కాస్ట్ ఓవర్ పెరిగిందని చెప్పాం.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : అవునవును కాస్ట్ ఓవర్. మీతో అదే సమస్య. మీరు చిన్న చిన్న పుస్తకాలు చూస్తారు. అందులో వాస్తవాలు ఉంటాయో లేదో తెలియదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి పేషీ ఎంత బాగా పని చేస్తున్నదో! (వ్యంగ్యంగా). 2010 మార్చి, 31 వ తేదీతో ముగిసిన సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై సిఎజి ఇచ్చిన రిపోర్టును మొన్ననే సభలో పెట్టారు. మీవాళ్లు చూడలేక పోతే నేను ఏమీ చేయలేను. పేజీ నెం.9 లో చూస్తే (కాగ్ రిపోర్టు బుక్‌ను చూపిస్తూ) మొత్తం రూ.27,140 కోట్లు కాస్ట్ గానీ, ఎస్కలేషన్ గానీ వచ్చిందని చాలా స్పష్టంగా ఇచ్చారు. అది మీరు చూస్తే మీకు ఒక ఐడియా వస్తుంది. మీ వాళ్లు మీకు గైడ్ చేయకపోతే అది మా తప్పు కాదు. మీరు గత సంవత్సరం బడ్జెట్ రూ.1 లక్ష 11 వేల 587 కోట్లు పెడితే దాంట్లో రూ.24,765 కోట్లు ఖర్చు పెట్టలేదు. అంటే మీరు 25 శాతం ఖర్చు పెట్టలేక పోయారు. మీరు పెట్టిన బడ్జెట్‌లో మీరు 25 శాతం ఖర్చు పెట్టలేకపోతే మీ ప్రభుత్వం ఏ విధంగా పని చేస్తున్నదో మీరు ఆలోచించు కోవాలి. మీ మాటల్లో విశ్వసనీయత ఎంతుందో కూడా మీరు ఆలోచించుకోవాలి.

SRI N.KIRAN KUMAR REDDY : Go into the main part of this thing. 1964 నుంచి 28 మేజర్ ప్రాజెక్టులు, 21 మీడియం ప్రాజెక్టులు కలిపి అంటే 1964 నుంచి 2008 వరకు ఇందులో ఎస్కలేషన్ డీటెయిల్స్ ఇవి. 49 ప్రాజెక్టులకు గాను రూ.28,493 కోట్లు ఎస్కలేషన్ ఉందని ఇందులో ఉంది. అన్ని ప్రాజెక్టులు కలిపి అంత ఉందని ఇందులో రాశారు. I will send this book. Either there is a printing mistake or either there is a difference, I don't know.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : 46 భారీ ప్రాజెక్టులు, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు కోట్ చేయడంలో మితిమీరిన జాప్యం వల్ల మొత్తం ఎస్కలేషన్ కాస్ట్ పెరిగింది. ఈ 46 ప్రాజెక్టులను మీరు ఈ మధ్యనే ప్రారంభించారు. కాగ్ రిపోర్టు చదవండి. నా దగ్గర ఉన్న బుక్ సంవత్సరానికి ఒకసారి ఇచ్చే రిపోర్టు. 20 సంవత్సరాలకు కలిపి రిపోర్టు ఇవ్వరు. దాన్ని చదువుకుని చెప్పండి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : ఆ పుస్తకంలో మార్క్ చేసి పంపించండి. So this is how it is misleading. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1964 వ సంవత్సరంలో మొదలైంది. సుమారుగా రూ .3276 కోట్ల ఖర్చు పెరిగిందని చెప్పారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : గత సంవత్సరం మీరు రూ.24 వేల కోట్లు ఖర్చు పెట్టలేదు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : ఇరిగేషన్‌కు సంబంధించి మాత్రమే నేను మాట్లాడుతున్నాను. మిగతా వాటి గురించి నేను మాట్లాడటం లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : గత సంవత్సరం మీరు రూ.1 లక్ష 11 వేల కోట్లు బడ్జెట్ చూపించారు. అందులో రూ.24 వేల కోట్లు ఖర్చు పెట్టలేదని రిపోర్టులో ఉంది. అది చూడండి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః May be there is a printing mistake. Please go through that. 1964 నుంచి ఇప్పటి వరకూ ఉన్న అన్ని ప్రాజెక్టులను కలుపుకుని ఈ ప్రాజెక్టుల్లో పెరిగిన రేటును వారు కోట్ చేశారు. కాబట్టి please go through the record. ఇంకొక ప్రధాన అంశం గురించి చెప్పారు. Fiscal discipline కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు, వారు ఇష్టమొచ్చినట్లు లోన్లు తీసుకుంటున్నారు. ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెడుతున్నారని చెప్పారు. 1999 సంవత్సరంలో Ways and Means లో 177 రోజులకు రూ.4,395 కోట్లు, 2000-01 లో 122 రోజులకు రూ.4,261 కోట్లు తీసుకున్నారు.

రా. 11.40

2000-2001 లో 122 రోజులకి రూ.4,261 కోట్లిచ్చారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా ఏమిటిది? 99, 95 అని వీళ్లు మా మీద అవిశ్వాసం పెట్టారా?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః చెప్పలేను. I just tell you, what I am trying to tell you. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానో మీకు చెబుతాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః కాదండీ. మేము స్పష్టంగా అడిగాము. దాని మీద చెప్పమనండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః 2002-2003 సంవత్సరానికి 63 రోజులు పెట్టారు. 2003-2004 కి 150 రోజులు పెట్టారు. అంటే టోటల్‌గా 1999 నుండి 2004 కి 676 రోజులు వేస్ అండ్ మీన్స్‌లో మీరు డబ్బులు తీసుకున్నారు. రూ.21,613 కోట్లు తీసుకున్నారు. అదే మా ఫైనాన్స్ మినిస్టర్లు రోశయ్య గారు, ఆనం రాంనారాయణ రెడ్డి గార్లు 2009-2010 సంవత్సరానికి ఒక్క రోజే తీసుకున్నాం. ఒక్క రోజే వేస్ అండ్ మీన్స్ 2004-2005, 2005-2006, 2006-2007, 2007-2008 ఒక్కరోజు కూడా తీసుకోలేదు. రూ.33 కోట్లు 2009-2010 సంవత్సరంలో తీసుకున్నాం. 2010-2011 సంవత్సరంలో 2 రోజులకు రూ.218 కోట్లు తీసుకున్నాం. That is our fiscal discipline. ఇదిగాక ఓవర్ డ్రాఫ్టులు చూస్తే మేం 2004 నుండి ఇప్పటి వరకు తీసుకోలేదు. అటువంటిది మీరు 524 రోజులకి రూ.18,905 కోట్ల ఓవర్ డ్రాఫ్టు తీసుకున్నారు.

శ్రీ పి. కేశవ్ః ఖజానా పెరిగింది సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః కంపేర్ చేసేటప్పుడు మీరు బ్యాక్ గ్రౌండ్ చూసుకుని మాట్లాడితే బాగుంటుంది. దీనితోబాటు రెండవ ప్రధాన అంశం. Net borrowings from 1994-1995... You have got a right of reply. Net borrowings from 1994-1995 to 2003-2004 సంవత్సరాల్లో వారు తీసుకున్న అప్పు రూ.34,865 కోట్లు. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 45.47%. అదే ఈ 6, 7 సంవత్సరాల్లో రూ.80,940 కోట్లు మేము బారో చేశాం. దాంట్లో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.88,890 కోట్లు. అంటే 109.8% మా క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్. కాబట్టి, ఒక్కసారి ఫిస్కల్ డిసిప్లెయిన్ మా ఫైనాన్స్ మినిస్టర్లు ఏవిధంగా పాటిస్తున్నారో ఒక్కసారి ఆలోచించండి. Before you make an allegation you have to think as to

what are the parameters.. ఫైనాన్షియల్‌గా ఏవిధంగా చేస్తున్నామో, ఒక్కసారి ఆలోచన చేసుకోండి. ఇవన్నీ కూడా..

శ్రీ పి. కేశవ్‌: ఆ 80 పర్సంట్‌లో మన పార్టీ ఎక్కౌంట్‌లోకి ఎంత వచ్చిందో చెబితే బెటర్. అది కూడా ఇప్పుడే తేల్చుకుందాం.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: ముందు మీ పార్టీ ఎక్కౌంట్ తేలిన తరువాత మా పార్టీ ఎక్కౌంట్ తేలుద్దాం. దీంట్లో నాకు అర్థం కానిది ఒకటి. I am going to conclude. I am not going to take much of the time. I will just take five minutes more. అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలన్నీ కూడా పెద్ద ఎత్తున మనం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. వీటితోబాటు మహిళల విషయం ఒకటి మర్చిపోయాం. మహిళలకు సంబంధించి చాలా ఎక్కువ మాట్లాడి మీరు తక్కువ పని చేశారు, మేం తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేస్తున్నాం. ఇది 1999-2000 నుండి 2003-2004 కి రూ.1900 కోట్లు వుంది. 2004 నుండి 2009 వరకు రూ.19,600 కోట్లు అయ్యింది. అంటే 5 ఏళ్లలో రూ.19,600 కోట్లు అయ్యింది. అదే ఈ మూడేళ్లలో దగ్గర దగ్గర రూ.20,800 కోట్లు మహిళలకు లోన్లు క్రింద ఇవ్వగలిగాం. పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల జీవితాలను మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దీనిలో భాగంగా పావలా వడ్డీ ఇవ్వడం జరిగింది.

పావలా వడ్డీకి సంబంధించి అపోజిషన్ నాయకునితో బాటు ఇతరులు కూడా ఇవ్వలేదని చెప్పారు. వారు చూసుకుని మాట్లాడితే బాగుంటుంది. ఇప్పటివరకు పావలా వడ్డీ క్రింద రూ.1741 కోట్లు ఇస్తే, దాంట్లో ఈ ఒక్క సంవత్సరమే పాత బకాయిలు కూడా చూసుకుని, రూ.873 కోట్లు ఈ ఒక్క సంవత్సరమే చెల్లించాం. అంటే బకాయిలన్నీ కూడా మార్చి 31, 2011 వరకు ఏవైతే వున్నాయో అవన్నీ చెల్లించడం జరిగింది. 2004 లో పావలా వడ్డీ పథకం ప్రారంభించిన నాటి నుండి రూ.1741 కోట్లు చెల్లిస్తే, ఈ ఒక్క సంవత్సరంలోనే రూ.873 కోట్లు చెల్లించాం. పాత బకాయిలన్నీ చెల్లించాం. కాబట్టి, ఈ గవర్నమెంట్ మహిళలకు సంబంధించి అదొక్కటే కాదు.. మైక్రోఫైనాన్స్ గురించి మాట్లాడారు. ఒక చట్టం తీసుకువచ్చాం. చట్టం తెచ్చి ఆపి పెట్టాం. కేంద్ర ప్రభుత్వం లేక ఆర్‌బిఐ వేరే చట్టం తెచ్చినా కూడా మన మహిళలకు న్యాయం జరిగేంతవరకు మన చట్టం తీసేయమని  స్పష్టంగా తెలియజేస్తున్నాం.

దానితోబాటు మహిళలకు రెండవ సారి బ్యాంకు లోన్లు అవసరమని గుర్తించి, బ్యాంకులు రెండవసారి లోన్లు ఇవ్వడం లేదని స్త్రీ నిధి అనే కార్యక్రమం పెట్టి రూ.1000 కోట్లతో, 48 గంటల్లోనే వారికి కావాల్సిన రూ.15 వేల రుణం రెండోసారి పొందే విధంగా, మైక్రో ఫైనాన్సెస్‌కు పోకుండా వుండే విధంగా చేయడం జరిగింది. ఈ సంవత్సరమే మొన్ననే మొదలుపెట్టాం. రాను రాను ఇంకా పెరుగుతుంది.

వాటితోబాటు స్త్రీ శక్తి భవన్ అని 1467 బిల్డింగ్‌ల నిర్మాణానికి రూ.366 కోట్లు ప్రతి మండలంలో, ప్రతి టౌన్లో వారికి  ఇవ్వడం జరిగింది. పద్ధతి ప్రకారం ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ బాగా చేశారు. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ దగ్గర దగ్గర 24 లక్షలు చేశాం. ఈసారి ఇంకా మెరుగ్గా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ అయితే..

శ్రీ పి. కేశవ్: చిత్తూరు డెయిరీ గురించి చెప్పండి సార్.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: చిత్తూరు డెయిరీ గురించి నేను చెప్పక్కర్లేదు. దాని గురించి మాట్లాడితే మీకు కోపం రావచ్చు. 14 లక్షల లీటర్ల మిల్క్. ఈ 14 లక్షల లీటర్లలో ప్రైవేట్ వాళ్లంతా ఏకమై, రింగ్ అయ్యి, వారికి రేటు ఇవ్వకుండా వుంటే.. ఆ రోజు చిత్తూరు డెయిరీ ఎట్లా మూసేశారు? ఎందుకు మూసేశారో డెప్త్‌లోకి వెళితే మళ్లా కాంట్రవర్సీ అవుతుంది కాబట్టి కాంట్రవర్సీ అవసరం లేదు. ఆ రోజు...

శ్రీ డి. నరేంద్రకుమార్: ఎందుకు తెరవలేదో కూడా చెప్పండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: తెలవనవసరం లేదు. ఈ రోజు 2 లక్షల 90 వేలు ఐకెపి ద్వారా... Please sit down Narendra. నీ గురించి మాట్లాడాలంటే ఇంకా చాలా వుంది. కూర్చో.. నాకంత ఓపిక ఈ రోజు లేదు. డెయిరీకి సంబంధించి ఐకెపి ద్వారా, మహిళా గ్రూపుల ద్వారా చిత్తూరు జిల్లాలో 2 లక్షల 90 వేల లీటర్లు మనం సేకరించడం జరుగుతోంది. రైతులకు లీటర్‌కు ఇరవై రూపాయల పాల రేటు వస్తోంది. గతంలో రూ.6, 7 రాలేదు. మీరు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పదే పదే ఈ హౌస్‌లో మేం ఎన్నోసార్లు ఆ విషయాన్ని చర్చకు తెచ్చినా, రూ. 6, 7 కు పైన రాలేదు. మీరు మీ సొంతానికి చేసుకున్నారు గాని, మీరు ప్రభుత్వానికి చేయలేదు. అటువంటి బాలాజీ డెయిరీ 121 కోట్ల రూపాయలు వాళ్లు అప్పుంటే, రూ. 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి తోసి, వారు మార్కెటింగ్ చేసి ఈ రోజు 2 లక్షల 90 వేల లీటర్లతో వ్యాపారం చేస్తున్నారు. చిత్తూరు డెయిరీ ఒక్కటే. దీన్ని ఒక ఎగ్జాంపుల్‌గా తీసుకుని, మిల్క్ మిషన్ అని పెట్టి రాష్ట్రం మొత్తం కూడా రూ.6 వేల కోట్లతో డెయిరీ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఇన్‌స్టాంట్‌గా డబ్బు వస్తే బాగుంటుందని పెద్ద ఎత్తున చేయడం జరుగుతుంది.

మొన్ననే నేను ముఖ్యమంత్రి అయ్యి, మా క్యాబినెట్ ఏర్పడి ఒక సంవత్సరమయ్యింది. మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్లో ఒక మీటింగ్ పెట్టాం. అక్కడ దగ్గరదగ్గర లక్షా ఇరవై, లక్షా ముప్పై వేల మందిపైన వచ్చారు. చంద్రబాబు నాయుడి గారికి కనిపించింది ఏమంటే ఒక పది మంది లేచి ప్రైస్ రైజ్ గురించి అడిగారని చెబుతున్నారు. అడిగి వుండొచ్చు, దాంట్లో పొరపాటు లేదు. ఇబ్బందులున్నప్పుడు పెద్ద మీటింగ్స్‌లో అడుగుతారు. అడిగినప్పుడు మేం సమాధానం చెప్పేందుకు అన్ని చర్యలూ తీసుకుంటాం. ఇప్పుడూ.. రచ్చబండ కార్యక్రమం గ్రామాలకు పోయింది. తెలంగాణా ప్రాంతంలో గాని, ఆంధ్రా ప్రాంతంలో గాని అపోజిషన్ లీడర్స్ పోయుంటారు. దానికున్న రెస్పాన్స్, పబ్లిక్ కాంటాక్ట్ ఎక్కువగా వుంది కాబట్టి ప్రతి ఒక్కరూ అటెండ్ అయ్యేవాళ్లు. అటెండ్ అయ్యి, వాళ్లు రేషన్ కార్డులు గాని, ఇళ్లు గాని ఇవన్నీ తీసుకున్నారు. ఆ రోజు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నాం. మహిళలకు సంబంధించి వడ్డీ 14 పైసలు ఈ రోజు వస్తోంది. ఆ 14 పైసల్లో 11 పైసలు మనం భరిస్తున్నాం. అంటే 14 % లో 11 % మనం భరిస్తున్నాం.

రా.11.50

మూడు పర్సెంటు వాళ్లు కడుతున్నారు. ఆ మూడు పర్సెంటును కూడా తీసి వేసి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా, జనవరి ఒకటి నుండి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని ఋణాన్ని ఇవ్వబోతున్నాం. ఈ కార్యక్రమాలను మేము చేస్తున్నాం. రైతులకు వడ్డీ లేకుండా ఋణాలిస్తే.. మీకు ఇష్టం ఉండటం లేదు. ఉచిత కరెంటు ఇస్తే.. మీకు ఇష్టం ఉండటం లేదు. రైతులకు సంబంధించిన ఎంఎస్‌పీ పెంచితే.. మీకు ఇష్టం ఉండటం

లేదు. రైతులకు సంబంధించి ఏది చేసినా.. మహిళలకు సంబంధించి ఏది చేసినా.. మీకు ఇష్టం ఉండటం లేదు. ఈ ప్రభుత్వం కొనసాగితే.. మనం మరోసారి కూడా అదే పరిస్థితిలో అక్కడే కూర్చునే పరిస్థితి వస్తుందనే ఉద్దేశంతో. ఏ విధంగా ఈ ప్రభుత్వాన్ని అస్థిర పరచి, దించే కార్యక్రమాన్ని ఏ విధంగా చేయాలనే.. ఒక ఆలోచనతో అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టినట్లుగా ఉంది తప్ప, ఈ ప్రభుత్వానికి మద్దతుగా ఇప్పుడున్న ఎమ్మెల్యేలు, మంత్రులు అందరం కలిసికట్టుగా ముందుకు పోయే దానికి, రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో కూడా ఈ రాష్ట్ర ప్రజలు మాకిచ్చిన మ్యాన్‌డేట్‌ని, నా పైన పెట్టిన – గర్వంగా చెబుతున్నాను.. ఇప్పుడే ధర్మాన ప్రసాద రావు గారు చెప్పారు. కాంగ్రెస్ హైకమాండు శ్రీమతి సోనియా గాంధీ గారు, నా పైన పెట్టిన బాధ్యతను అందరినీ కలుపుకొని, 2014లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే విధంగా – మీరు అపోజిషన్ నాయకుడిగా ఒక రికార్డు సృష్టించే విధంగా, హైయస్టు ముఖ్యమంత్రిగా మీరే ఉన్నారు. అపోజిషన్ లీడర్‌గా I think you can take that అని తెలియజేస్తూ, ఇప్పుడు మీరు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి బేస్ లేదు. సంబంధం లేదు. ఎట్టి పరిస్థితుల్లోను దానికి ప్రజల మద్దతులేదు. ఇక్కడ సభ మద్దతు లేదు. మీరు ఉపసంహరించుకుంటే బాగుంటుందని నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు ఏదైతే మేము అవిశ్వాస తీర్మానం పెట్టామో.. ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ మాట్లాడిన మాటలను బట్టి చూస్తే.. అసలేమీ సమస్యలు లేనట్లు.. మేమేదో పని లేక అవిశ్వాస తీర్మానం పెట్టినట్లుగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా ఈ రోజు రాష్ట్రంలో చూస్తే, దాదాపు 82 శాతం మంది రైతులు అప్పుల ఊబిలో ఉన్నారు.

అంతేకాకుండా, ఈ రోజు ధర్మాన ప్రసాద రావు గారు మాట్లాడుతూ.. రెండు నిమిషాలు ఆయనేమి మాట్లాడారో నేను గుర్తు చేస్తాను. Is there any necessity for no confidence అనే పరిస్థితికి వచ్చారు. అంటే ఆయన ఉద్దేశం చుస్తుంటే.. చాలా దారుణంగా.. ఈ రోజు నో కాన్ఫిడెన్సు మేమేదో కావాలని పెట్టినట్లు.. లేక ఎవరో చెబితే మేము పెట్టామనే పరిస్థితి వచ్చారు. మేము చాలా స్పష్టంగా – రైతుల విషయంలో పదేపదే ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించాము. ఈరోజు రైతుల పరిస్థితి చాలా దారుణంగా తయారైంది. నేను రైతు పోరుబాట కాదు అధ్యక్షా – నిరవధిక నిరాహార దీక్ష చేశాను. జాతీయ స్థాయి నాయకులను తీసుకొచ్చి క్రాప్ హాలిడే ప్రకటించిన ప్రాంతాన్ని చూపించాం. అదే మాదిరిగా గుంటూరులో ఒక పెద్ద పబ్లిక్ మీటింగు పెట్టాం. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఈ ప్రభుత్వం రైతుల్ని ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. అంతేకాకుండా, ఈ రోజు ఆయన మాట్లాడుతూ మా పార్టీని గురించి రెండు మూడు కామెంట్స్ కూడా చేశారు. ఒక్క విషయం ఆయన గుర్తు పెట్టుకోవాలి. మీద నేషనల్ పార్టీ కావొచ్చు. కానీ, ఈ రాష్ట్రంలో ముప్పై సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత 17 సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నాం. ఇప్పుడు పన్నెండున్నర సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. మీరు ఈ టర్మ్ అంతా పూర్తి చేసినా మా కంటే తక్కువే అధికారంలో ఉంటారు. ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ పైన విశ్వాసం ఉందనే దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే.

రెండవది, మాకు హైకమాండు ప్రజలు – మీకు హైకమాండు సోనియా గాంధీ. అదే డిఫరెన్సు. అది మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు ఏమి కావాలంటే అది మేము చేస్తాం. సోనియా గాంధీ గారు ఏమి చెబితే అది మీరు చేస్తారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. 2014లో మళ్లీ

కాంగ్రెస్‌ను గెలిపించి ఏదో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని వారి అభిమతం. ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు బాగుపడాలి.. పేదరికం పోవాలి.. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలి.. అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని నేను మీకు తెలియజేస్తున్నాను.

అదేమాదిరిగా, ఈ రోజు ఎవరో ఒక పర్సన్ చెబితే మేము నో-కాన్ఫిడెన్స్ పెట్టామని వాళ్లు అంటున్నారు మేము చెప్పినప్పుడు మీరు నో-కాన్ఫిడెన్స్ పెట్టి ఉంటే.. కాంగ్రెస్ పార్టీ పోయి ఉండేది.. ఆ రోజు నో-కాన్ఫిడెన్స్ పెట్టలేదు. ఈ రోజు నో-కాన్ఫిడెన్స్ పెట్టారని వాళ్లు అంటున్నారు. అంటే మీ కోసం మేము నో-కాన్ఫిడెన్స్ పెట్టడం లేదు. కాంగ్రెస్ పార్టీ కోసమో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసమో మేము నో-కాన్ఫిడెన్స్ పెట్టడం లేదు. మేము ప్రజల కోసం నో-కాన్ఫిడెన్స్ పెట్టాం. రైతుల కోసం నో-కాన్ఫిడెన్స్ పెట్టాం తప్ప, మీ కోసం పెట్టే పరిస్థితి లేదు. మీ ప్రభుత్వం ఉంటుందా పోతుందా మాకు అనవసరం. దొడ్డి దారిని అధికారంలోకి రావాలనే ఆశ తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ లేదు. అది మీకు ఉంది.

మీరు చూస్తే, ఒక మాట చెప్పారు. మీరు నో-కాన్ఫిడెన్స్ పెట్టలేదని చెప్పారు. అది వాస్తవం. నో-కాన్ఫిడెన్స్ పెట్టాలనే ఆలోచన కూడా మీకు రాలేదు. కానీ మీరు 1984 లో ఏమి చేశారండి? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది మీ పార్టీ. ఆ రోజు ఇందిరాగాంధీ లాంటి నాయకురాలు ఎన్.టి.రామారావు గారిని తిరిగి ముఖ్యమంత్రిని చేశారంటే అది తెలుగుదేశం పార్టీ సత్తా అని మీకు నేను తెలియజేసుకుంటున్నాను.

మీరు ఎప్పుడు కూడా అప్రజాస్వామిక చర్యలు చేస్తారు. పి.వి.నరసింహారావు గారు ఉంటే.. మా ఎం.పిలను కొంటారు. మన్మోహన్ సింగు గారు ఓట్ ఆఫ్ కాన్ఫిడెన్స్ గెలవాలంటే.. మా ఎం.పి లను కొంటారు. మీ చరిత్ర మాకు చెబుతారా. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీగా ఉన్నాం తప్ప, ఎప్పుడు అడ్డ దారులు తొక్కలేదు. ఆ విషయాలను గుర్తు పెట్టుకోవాలి. అదే మాదిరిగా, మన్మోహన్ సింగు గారిని గురించి చెప్పారు. ఆయనకు ఎంతసేపైనా వాల్ మార్ట్ ఏ విధంగా రీటెయిల్‌కి రావాలి. షేర్ మార్కెట్ ఎట్లా ఉండాలి. వరల్డ్ బ్యాంకు ఎట్లా ఉండాలో ఆలోచిస్తాడు తప్ప రైతుల గురించి ఆలోచన మన్మోహన్ సింగు గారికి లేకుండా పోవడం మన దురదృష్టం.

రా.12.00

నేను ఆయనను ఆర్థిక శాస్త్రవేత్త కాదనడం లేదు. ఈ రాష్ట్రంలో, దేశంలో రైతులు చాలా కష్టాలలో ఉంటే, పేదవారు ఇబ్బందుల్లో ఉంటే, ధరలు పెరిగిపోతుంటే ఏ మాత్రం పట్టించుకోని ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారని తెలియజేస్తున్నాను. మీకు చేతనైతే ధరలు తగ్గించి రైతులను ఆదుకోండి, లేదంటే గద్దె దిగండి, ఇవి ఎందుకు అమలు చేయలేమో మేం చూస్తామని మీకు సవాల్ విసురుతున్నాను. అదే విధంగా 74 వేల కోట్ల రూపాయలు రైతులకు సంబంధించిన ఋణాలను మాఫీ చేశామని చెబుతున్నారు. దేశం మొత్తం మీద ఆ రోజు మేం అయిదారు పబ్లిక్ మీటింగులు పెడితే బడ్జెట్‌లో లేనిది మీరు కావాలని ఆ రోజు ప్రెజర్ ఎక్కువైందని చేసుకున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఋణాల మాఫీ వద్దు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వమని చెప్పారు, దీనికి సంబంధించిన రికార్డ్ నా దగ్గరున్నది. అప్పుడే మీరు ఇవన్నీ మర్చిపోకండి. మీరు ఆడిన డ్రామాలన్నీ ఇక్కడున్నాయని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా, ఆరోగ్యశ్రీ గురించి చెప్పారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని నేను విమర్శించడం లేదు. మీ దగ్గర కుక్క కాటుకు, డెంగీకి, మలేరియాకు మందులు లేవు. మొత్తం ఏజెన్సీ ఏరియా మంచం పట్టే పరిస్థితి వచ్చిందంటే మొత్తం ఆరోగ్య శాఖ కుప్పకూలి పోయింది. సంబంధిత మంత్రి గారే స్వయంగా మందులు లేవు, డాక్టర్లు లేరు, ఇలాంటి శాఖలో ఉండటం చాలా దౌర్భాగ్యమని చెప్పిన విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి.

ఇక మహిళల గురించి మాట్లాడుతూ, మహిళలను లక్షాధికారులను చేస్తామని ఈ రోజు అప్పుల ఊబిలో నెట్టేశారు. డ్వాక్రా స్పిరిట్ అంటేనే మహిళలకు అప్పులు కాకుండా ఉపాధి కల్పించే స్పిరిట్. అలాంటి డ్వాక్రా సంఘాలను మీరు మైక్రో ఫైనాన్స్ కంపెనీలకు అప్పజెప్పి ఈ రోజు డ్వాక్రా సంఘాల మహిళలందరూ అప్పుల ఊబిలో ఉంటే మీ ప్రభుత్వమేదో గొప్పలు చేసిందని చెప్పుకునే పరిస్థితికొచ్చారు. తెలుగు దేశం పార్టీ డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ఉద్యోగాలలో, కాలేజీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను పెట్టింది తెలుగు దేశం పార్టీనే. దీంతో పాటు వారికి పొలిటికల్ రిజర్వేషన్ 9 శాతం పెట్టింది కూడా తెలుగు దేశం పార్టీనే అన్న సంగతి గుర్తు పెట్టువాల్సిన అవసరమున్నది.

రాష్ట్రంలో మహిళలు సగ భాగం ఉన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉండాలని చివరకు పోలీస్ కానిస్టేబుల్స్‌గా, ఆర్టీసీలో కండక్టర్లుగా నియమించింది తెలుగు దేశం పార్టీ అనే విషయాన్ని ఈ ప్రభుత్వం వారు మర్చిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీది 125 సంవత్సరాల చరిత్ర కల్గిన పార్టీ, మేం కాదనడం లేదు. కానీ, మా పార్టీది 30 సంవత్సరాల చరిత్ర అన్న విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. తెలుగు దేశం పార్టీ జాతీయ స్థాయిలో వచ్చిన తర్వాత మీ పార్టీని ఒక రీజినల్ పార్టీగా చేసిన ఘనత తెలుగు దేశం పార్టీదనే విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవాలి. ఒక రీజినల్ పార్టీగా పార్లమెంటులో మేం ప్రధాన ప్రతిపక్షంగా పని చేశామనే విషయాన్ని కూడా మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది. ఈ రోజు రీజినల్ పార్టీ అంటే ఫ్యామిలీ కన్‌సర్న్ అని మీ పార్టీ అంటే ఆల్ ఇండియా పార్టీ అంటే ఇందిరా గాంధీ గారి ఫ్యామిలీ కాకపోతే ఏ ఫ్యామిలీ అనేది మీరు చెప్పాల్సిన అవసరమున్నది. ఆ ఫ్యామిలీలో నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, తర్వాత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. ఆ కుటుంబానికి ఊడిగం చేయాలని మీరు ఆలోచిస్తూ మమ్మల్ని క్రిటిసైజ్ చేసే అధికారం కూడా మీకు లేదని తెలియజేస్తున్నాను.

సోనియా గాంధీ గారి పైన ఎటువంటి ఆరోపణలు లేనట్లు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. మీ రాజీవ్ గాంధీ గారి పైన బోఫోర్స్‌లో ఆ రోజు మొత్తం అవినీతి ఆరోపణలొస్తే 108 మంది ఎంపీలను రాజీనామా చేయించిన ఘనత తెలుగు దేశం పార్టీకి దక్కిందనే విషయాన్ని మీరు మర్చిపోకండి. మీరేదో పరిశుభ్రంగా, పెద్ద ఎత్తున చేసినట్లుగా మాట్లాడుతున్నారు.

మా మార్టీ కార్యకర్తల గురించి కూడా మాట్లాడారు. మా కార్యకర్తలకు నా మీద నమ్మకమున్నదా లేదా అనే దాని గురించి మీ సర్టిఫికేట్ అవసరం లేదు. మా పార్టీ నుంచి కొంత మంది లీడర్లు వెళ్లిపోయినా నన్ను, నా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలున్నారు. ఏ పార్టీకి లేనటువంటి కార్యకర్తలు ఒక్క తెలుగు దేశం పార్టీకి ఉండటం నేను అదృష్టంగా భావిస్తున్నాను. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులొచ్చినా మా కార్యకర్తలు మాత్రం అటు, ఇటు వెళ్లే వారు కాదు. మీ పార్టీ కార్యకర్తల్లాగా డబ్బుల కోసం పనిచేసే కార్యకర్తలు కాదు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు త్యాగాలు చేసే కార్యకర్తలని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను.

ఇక ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ గురించి మాట్లాడారు. ఈయన ఇంటికి, కొడుకు ఫ్యాక్టరీకి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్‌లో రోడ్లు వేసుకున్నారంటే దానికంటే హీనమైన పని ఏముంటుందనేది మేరే చెప్పాలని అడుగుతున్నాను. ఈ విధంగా ఆరోపణలు చేయాలంటే చాలా ఉన్నాయి కానీ నేను ఆ విషయాల్లోకి వెళ్లడం లేదు. రాష్ట్ర క్యాబినెట్‌లో టెయింటెడ్ మినిస్టర్స్ మెజారిటీ ఉన్నారు. దాంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. అందుకే మేం కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ పైన పెట్టాం.

(శ్రీ దానం నాగేందర్ గారి నుంచి అంతరాయం)

దానం నాగేందర్ గారూ, నాకు right to reply ఉన్నదన్న సంగతి కూడా మీకు తెలియదా? కూర్చోండి. ఇది అవిశ్వాస తీర్మానమన్న సంగతి వారికి అర్థం కావడం లేదు. ఎవరైతే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారో వారికి ఫైనల్‌గా రైట్ టు రిప్లై ఉంటుందనేది గుర్తు పెట్టుకోండి. మంత్రులకు రూల్స్ తెలియకపోతే ఎలా?

మేం అవిశ్వాసంలో ప్రధానంగా పెట్టిన అంశమేమిటంటే రైతులు చాలా ఇబ్బందులో ఉన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వారి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం రేట్లు పెంచామని చెప్పారు. 88 శాతం ధాన్యం రేటు పెంచితే 300 శాతం ఇన్‌పుట్ సబ్సిడీని పెంచారనే విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఎరువుల ధరలు 300 శాతం పెరిగాయి, పెట్రోల్ ధరలు 250 శాతం పెరిగాయి. కూలీ రేట్లు 350 శాతం పెరిగాయి. పెస్టిసైడ్స్ రేట్లు పెరిగాయి, అంటే రైతు వాడే ఇన్‌పుట్స్ మాత్రం 300 శాతం పెరిగి 88 శాతం ధాన్యం రేటు పెంచామంటే అది గొప్ప విషయమా అని మిమ్మల్ని అడుగుతున్నాను. ఇప్పుడు రైతులు ఎవ్వరు వ్యవసాయం చేసినా అప్పుల పాలవుతున్నారు.

ఈ రోజు మీరు రైతులకు లక్ష రూపాయల వరకు ఇంట్రస్ట్ ఫ్రీ ఇస్తామంటున్నారు. ఇంట్రస్ట్ ఫ్రీ గురించి చూస్తే మొత్తం పావలా వడ్డీ పైన ఇంత వరకు మీరివ్వాల్సిన బకాయిలు రూ.207 కోట్లు బకాయిలుంటే, ఫ్రీ ఇంట్రస్ట్ ఇస్తామని చెబుతున్నారు, ముఖ్య మంత్రి గారు దీన్ని గురించి ఆలోచించాల్సిన అవసరమున్నది. పావలా వడ్డీ కింద ఉన్న బకాయిలు రూ.207 కోట్లు ఎప్పుడిస్తారు? మహిళలకు పావలా వడ్డీ కింద మీరింకా రూ.800 కోట్లు ఇవ్వాలి. ఆ 800 కోట్ల రూపాయలివ్వకుండా మళ్లీ ఋణాలిస్తున్నామని చెబుతున్నారు. అంతే కాకుండా, డైరెక్టుగా మీరు వడ్డీ మాఫీ చేయడం లేదు. ముందుగా రైతులు గాని మహిళలు గాని తిరిగి ఋణాలు చెల్లించాలి. ఋణాలు తిరిగి చెల్లించిన ఒకటి, రెండు సంవత్సరాల తర్వాత మీరు రీయింబర్స్ చేసే పరిస్థితి వస్తున్నది. ఇదంతా చూస్తే మళ్లీ రూపాయి వడ్డీ పడే పరిస్థితి వస్తున్నది.

ఉ.12.10 (6-12-2011)

MR.SPEAKER: Let us conclude. Getting quite late. చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మీరు తొందరపెడితే కష్టం. నేను ఉదయం కూడా చూశాను. నేను మాట్లాడేటప్పుడు వాళ్లైనా ఇంటర్‌ఫియర్ అవుతారు, మీరన్నా రన్నింగ్ కామెంట్రీ చేస్తారు. వాళ్లైనా ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. లేకపోతే అప్పుడప్పుడు మీరైనా రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. దానివల్ల నా వాయిస్‌నే పోనివ్వడం లేదు. కొంచెం ఓపిక పట్టండి.

MR.SPEAKER: How can you say that? Please try to conclude.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఎందుకంటే ఐదు నిమిషాలకొకసారి మీరు కామెంట్ చేస్తారు. మీరు కాన్సియస్‌గా ఉండమని రిక్వెస్ట్ చేస్తున్నాను. తప్పులేదు.

(గౌరవ ముఖ్యమంత్రి తన స్థానంలో నిల్చొని మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం చంద్రబాబు నాయుడు గారూ కూర్చోండి. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: ఏంటండీ . స్పీకర్ గారి గురించి ఏదంటే అది మాట్లాడితే ఎట్లా? It is not correct. How can you go on commenting on the Speaker? స్పీకర్ గారి పైన ఎట్లా మాట్లాడతారండీ .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: గతంలో మీరు కూడా కామెంట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: నేను ఎప్పుడూ కామెంట్ చేయను. దయచేసి స్పీకర్ గారిని గురించి గౌరవంగా మాట్లాడండి. మీరు రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారని వారిని అంటున్నారు. What is that comment? You are not supposed to comment. మీ ఇష్టమొచ్చినట్టు స్పీకర్ గారి గురించి కామెంట్ చేయడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీరు మాట్లాడినప్పుడు మేము కూర్చున్నాం. మీకు కూడా వినే ఓపిక ఉండాలి. నాన్ సీరియస్ కాదు. నేను ప్రధానమైన ఇష్యూస్‌ను మీ నోటీసుకు తీసుకురావాలనుకున్నప్పుడు కొద్దిగా సహకరించాలి.

అధ్యక్షా, ఇది అసాధారణమైన పరిస్థితి. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాం. రాష్ట్ర ప్రజలకు తెలియాలి. ఈ ప్రభుత్వం ఏమి చెబుతుందో కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. మేము పదే, పదే ప్రభుత్వాన్ని వత్తిడి చేసే విషయం కూడా ప్రజలకు తెలియాల్సి ఉంది. ఆ విషయాన్ని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, మీరే ఆలోచించండి. వీళ్లు ఇచ్చిన సమాధానంలో 22 లక్షల హెక్టార్లంటే 55 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఇచ్చారు. ఇన్‌పుట్స్ ఏమైనా పెంచారా, అప్పులు తగ్గించే మార్గాన్నేమైనా చూశారా, ఫర్టిలైజర్ ధరలనేమైనా తగ్గిస్తున్నారా, లేకుంటే M.S.P. ని ఏమైనా పెంచే మార్గాన్ని ఆలోచించారా, రైతులకు ఏమైనా రిలీఫ్ ఇచ్చారా అనే విషయాలపై ఏమి సమాధానం ఇవ్వకుండా ఆయనేదో peripheralగా ఏదో మాట్లాడి మొత్తం నేను ఏదో సమాధానం చెప్పానంటే, అది కరెక్టు కాదు. ఆ విషయమే చెబుతున్నాను.

ఈ రోజు ప్రభుత్వం దృష్టికి తెచ్చేదేమిటంటే, రైతులకు చాలా అన్యాయం జరిగింది. మీరు ఏమాత్రం కూడా వాళ్లకు న్యాయం చేయలేకపోయారు. మీరు, కేంద్రం రెండు కలిసి రైతులకు అన్యాయం చేశారు కాబట్టి ఈ అవిశ్వాస తీర్మానంపైన మీరు ఏ మాత్రం సమాధానాన్ని చెప్పలేకపోయారని కూడా నేను మీ ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంతేగాకుండా ఈ రోజున తెలుగు దేశం పార్టీని విమర్శించే పరిస్థితికి వచ్చారు.

గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా కరువు వచ్చింది. ఆ కరువు వచ్చినప్పుడు ఇంతకు ముందే మా సభ్యులు చెప్పారు. 55 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి తీసుకువచ్చాం. ఇంతకు ముందు మంత్రి గారైన బొత్స సత్యనారాయణ గారు మాట్లాడుతూ, మీరు ఢిల్లీకే పోలేదని అన్నారు. ఆ రోజు కరువు వచ్చినా, వరదలు వచ్చినా ఈ రాష్ట్రానికి ఏ అవసరమొచ్చినా మేము కేంద్రానికి ఫోన్ చేస్తే పనులు జరిగేవి. మీరు ఢిల్లీకి పోయినా, మిమ్మల్ని పలకరించేవాడు కూడా లేకుండా మీరు దిక్కులేకుండా ఉన్నారు. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఆ కాలంలో తూర్పు గోదావరి జిల్లాలో తుపాన్లు వస్తే నేనే ఢిల్లీకి పోయి, మొత్తం మేనేజ్ చేసి ఎంత ఫండ్ కేంద్రం నుంచి తెచ్చామో, మీ దగ్గరే రికార్డు ఉంది. ఒకసారి చూడండి. ఒక తుపాన్ విషయమే కాదు. అన్ని విషయాల్లో ఆ రోజున అనుకున్నది సాధించాం. ఢిల్లీకి వెళ్లితే ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన అన్ని పనులు జరుగుతున్నాయని, వేరే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అసూయపడే పరిస్థితి ఆనాడు ఉండేది. ఆ విషయాన్ని కూడా ఒకసారి గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, మేము అధికారంలో ఉన్నప్పుడు సాగు నీటి సంఘాలను ఏర్పాటు చేశాం. రైతు మిత్ర కార్యక్రమాన్ని అమలు చేశాం. అంతేగాకుండా ఆనాడు 8,000 మందిని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌గా నామినేట్ చేశాం. లిఫ్ట్ ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ పథకాలను తీసుకువచ్చాం. అదే విధంగా ఇంట్రెస్ట్ సబ్సిడీని అమలు చేశాం. వాటినన్నింటిని మొట్ట మొదటిసారిగా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టి అమలు చేసిన కార్యక్రమాలని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఆనాడు స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 5% ఇంట్రెస్ట్ సబ్సిడీ ఇస్తే, నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 6.5% ఇంట్రెస్ట్ సబ్సిడీని మొట్ట మొదటిసారిగా రైతులకు ఇచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీది. సహకార ఋణాల్లో one time settlement వెసులుబాటు కల్గించాం. రికార్డులుంటాయి, కావాలంటే వారే చూసుకోవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అంతేగాకుండా ఎఫ్.సి.ఐ.తో గానీ, సి.సి.ఐ.తో గానీ ఆనాడు నార్మ్స్ అన్నింటిని ఎగ్జెమ్ట్ చేయించి ధాన్యాన్ని కొనిపించాం. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా రైతుల ప్రయోజనం కోసం ఇన్‌పుట్ సబ్సిడీని ప్రారంభించింది తెలుగు దేశం పార్టీనే అని కూడా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా సీడ్స్ సబ్సిడీని ప్రారంభించి అమలు చేసింది కూడా ఆనాడు మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడే. కావాలంటే వాటికి సంబంధించిన అన్ని రికార్డులన్నింటిని పరిశీలించండి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను ఆనాడు రైతుల సంక్షేమం కోసం అమలు చేసి ముందుకు సాగడం జరిగింది.

ఈ రోజు ముఖ్యమంత్రి గారు కొన్ని విషయాలు మాట్లాడుతూ, అందులో భాగంగా "రాజీవ్ యువ కిరణాలు" కార్యక్రమం గురించి మాట్లాడారు.

అధ్యక్షా, రాజీవ్ యువ కిరణాలు అనే కార్యక్రమం ద్వారా నిరుద్యోగులకు ప్రయివేట్ ఉద్యోగాలు కల్పించడం కోసం మీరు ట్రైనింగ్ ఇవ్వబోతున్నారు. అసలు ఇన్వెస్ట్‌మెంటే లేని పరిస్థితి రాష్ట్రానికి వస్తుంది. ఆ విషయాన్ని మీరు మరచిపోతున్నారు. ఆ ఎన్విరాన్‌మెంటే లేదు. కాబట్టి ఇన్వెస్ట్‌మెంట్ రావడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీస్ అన్ని కూడా సిక్ అయ్యే పరిస్థితి వచ్చింది. బయట ఋణాలు ఇచ్చే పరిస్థితి లేదు. మీరు మాత్రం ఎఫ్.సి.ఐ., సి.సి.ఐ. వారినందరిని పిలిపించి మాట్లాడుతున్నామనే ధోరణిలో ఉంటూ మొత్తం అన్నీ వస్తాయనే విధంగా మాట్లాడుతున్నారు. 2007వ సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు "రాజీవ్ ఉద్యోగ శ్రీ" పథకాన్ని అమలు చేశారు. పది లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, శిక్షణకు 200 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులో 120 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగింది. కేవలం ఇరవై వేల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించారు.

అదే విధంగా "రాజీవ్ అభ్యుదయ యోజన" పథకం క్రింద 3,500 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టుగా ప్రకటించి, ఐదు సంవత్సరాల్లో సంవత్సరానికి రెండు లక్షల మంది చొప్పున మొత్తం ఐదేండ్లలో పది లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు చెప్పారు. కానీ, కేవలం ఇరవై వేల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించారు. ఇలాంటి అనుభవాలు చాలా ఉన్నాయి. మీరు గుర్తు పెట్టుకోవాల్సిన విషయమేమిటంటే, మీరేదో నిరుద్యోగులకు "రాజీవ్ యువ కిరణాలు" అనే కార్యక్రమం క్రింద ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తే, వాళ్లను ఇండస్ట్రీస్‌లో గానీ, షాపుల్లో గానీ ఎక్కడ వారి సేవలను వినియోగించుకుంటారో కూడా తెలియనటువంటి పరిస్థితి. అలాగాకుండా అవసరమైనప్పుడు వాళ్లే నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి వారి సేవలను వినియోగించుకునే పరిస్థితి ఉంటుంది. అంతేగానీ, ఏ విధంగా నిర్వహించాలనే వైపు ఆలోచన చేయకుండా, ఎవరికైనా ఎక్కడైనా ఉద్యోగం వచ్చినా, అది నా వల్లే వచ్చిందని అనుకుంటే మాత్రం అది కరెక్టు కాదు.

అధ్యక్షా, కె.సి. రెడ్డి అనే ఆయన పైన అవినీతి ఆరోపణలున్నాయి. అలాంటి వ్యక్తిని మీరు ఛైర్మన్‌గా నియమించారు. దాన్నే మేము వ్యతిరేకించాం. మీరు గతంలో జరిగిన సంఘటనలను కూడా ఒకసారి బేరీజు వేసుకోవాలి. మీరు అన్ని తెలుసనే ధోరణిలో ఉన్నారు. మేము దాన్ని కాదనడం లేదు. కానీ అసలు విషయమేమిటంటే, మీరు impractical things మాట్లాడుతున్నారు. మీరు ఏర్పాటు చేసిన ఇన్‌స్టిట్యూట్ మేము పెట్టినదే. ఆనాడు మేము నాక్ అనే ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేశాం. Technical peopleకు ట్రైనింగ్ ఇవ్వాలనే ఉద్దేశంతో దాన్ని ఏర్పాటు చేసి రిజనల్ సెంటర్స్‌ను కూడా పెట్టడం జరిగింది. అందులో ఏమి తప్పు లేదు. అదే విధంగా ఆ రోజు technologies network కూడా చేయడం జరిగింది. అది కూడా బాగుంటుందని నా ఉద్దేశం. కానీ మీరు చేస్తున్నటువంటి అన్ని కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తాయనే ఉద్దేశంతో చేయడమనేది కూడా కరెక్టు కాదని నా అభిప్రాయం.

ముఖ్యమంత్రి గారు ఉచిత కరెంటు గురించి మాట్లాడారు. మొత్తం వారి రిప్లైలో ఇంతకు మునుపెప్పుడో చేసింది టెనెంట్ ఫార్మర్స్ యాక్ట్ తెస్తామన్నారు. తెచ్చామన్నారు. ఆ యాక్ట్ ప్రకారం చూసినట్లైతే 5% మందికి కూడా ఋణాలు రాలేదు. నేను అడుగుతున్నదేమిటంటే మొత్తం ఎంత మందికి కార్డ్స్ ఇచ్చారు, ఎంత మందికి ఋణాలు ఇచ్చారనే విషయంలో మీరు సమాధానం చెప్పగల్గుతారా అని నేను ప్రశ్నిస్తే, దానికి కూడా మీరు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. అదే విధంగా మీరు ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద

6,000/- రూపాయల వరకే ఇస్తామనే రీతిలో సభలో ఇంత చర్చ జరిగినా కూడా, మీరు దానికే కట్టుబడి ఉన్నారు. మేము చాలా స్పష్టంగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాం. ఏమిటంటే, వరి, వేరుశెనగ లాంటి పంటలకు ఎకరానికి పది వేల రూపాయలు ఇవ్వాలని, పొగాకు, పత్తి, చెరుకు లాంటి పంటలకు ఎకరానికి ఇరవై వేల రూపాయల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరినప్పటికీ మీరు ఆ విషయమై సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. ఇంకో విషయమేమిటంటే, ఈ రోజు రాష్ట్రంలో చక్కెర ఫ్యాక్టరీలున్నాయి. కనీసం మీరు అడ్వయిజరీ ప్రైస్ కూడా నిర్ణయించలేదు. దాన్ని బట్టి మీరు ఎంత బాధ్యతారాహిత్యంగా ఉన్నారనేదానికి నిదర్శనం. ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు. మేము ఏమి మాట్లాడినా ఆయనకు నవ్వు గానే ఉంటుంది. నేను ఒకటే అడుగుతున్నాను మీరు చెరుకు పంటకు స్టేట్ అడ్వయిజరీ ప్రైస్‌ను నిర్ణయించారా, మీరు గానీ, మీ మంత్రులను గానీ చెప్పమనండి. ఎందుకు చేయలేకపోయారు? ఏ షుగర్ ఫ్యాక్టరీలో చెరుకుకు ఏ ప్రైస్ ఇస్తున్నారో చెప్పండి. మేము చెబుతున్నాం, కేవలం 1,500/-, 1,600/- రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఈ రోజు చెరుకు రైతులంతా ఆందోళన చేస్తున్నారు. ఇంతవరకు నిర్ధిష్టంగా ఈ ప్రైస్ ఇస్తామని గవర్నమెంట్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో గానీ, కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో గానీ, చివరకు ప్రయివేట్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో గానీ చెప్పే పరిస్థితి కూడా లేదు.

( శ్రీ బొత్స సత్యనారాయణ మాట్లాడసాగారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక నిమిషం చంద్రబాబు నాయుడు గారు, మినిస్టర్ గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడాక మీరు మాట్లాడండి. యస్, మినిస్టర్ గారు మాట్లాడండి.

ఉ.12.20

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, వారికి మైక్ దొరికింది కదా, టివి ద్వారా చూస్తున్న రాష్ట్ర ప్రజలు వారు చెప్పిందంతా నమ్ముతారని అనుకోవడం భ్రమ. ఏ విషయం గురించి మాట్లాడినా కాన్ఫిడెన్స్‌తో మాట్లాడాలి, అప్పుడే ప్రజలు నమ్ముతారు. వారికి చెఱకు ఫ్యాక్టరీల గురించి మాట్లాడే హక్కు లేదు. వారి పరిపాలన సమయంలో ఈ రాష్ట్రంలో 17 చెఱకు ఫ్యాక్టరీలు ఉంటే, అందులో 7 ఫ్యాక్టరీలను అమ్మారు. విజయనగరం షుగర్ ఫ్యాక్టరీ అమ్మడానికి తయారయితే మాలాంటి వారు వచ్చి ఆపడం జరిగింది. నిన్న ముఖ్య మంత్రి గారు మాట్లాడినప్పుడు చెఱకు పంటలో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులను ఆదుకోవాలని, రైతాంగం ఇబ్బంది పడుతున్నారని రాబోయే కాలంలో వారి పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఒక్కో టన్నుకి సుమారు రూ.200 అవసరమయితే మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. 7 చెఱకు ఫ్యాక్టరీలు అప్పుడు నష్టాల్లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కట్టకూడదని ఆలోచన చేసిన విషయం ఒక్కసారి మరచిపోయారా అని అడుగుతున్నాను.

ఈ రాష్ట్ర ప్రజలకు వారి మీద విశ్వాసం లేదు. అప్పుడు నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నాను. 37 మంది వారి పార్టీ సభ్యులు ఉన్నారు. ఒక్కసారైనా ఢిల్లీకి వచ్చారా? ఒక్క ఫోన్ కాల్ చేస్తే అయిపోతుందని వారంటున్నారు. వారేమి చేసారు? ఏమి తెచ్చారు. ఫోన్‌కాల్‌తో ఏమి తెచ్చారో చెప్పమనండి. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత యుపిఏ దేశంలో అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో కరువుతో బాధ పడుతున్న రైతాంగం కోసం విదర్భ ప్యాకేజ్‌ని తీసుకురావడం జరిగింది. ఒక్క మన

రాష్ట్రంలోనే సుమారు 16 జిల్లాలకి మేలు జరిగిన విషయం వారు మరచిపోయారేమో? రూ.3,000 కోట్లు వడ్డీ మాఫీ చేసిన విషయం మరచిపోయారా? వారు ముందే చేసి ఉంటే ఇదంతా ఎందుకు ఉండేది? కరెంటు బకాయిలతో రైతులు కష్టడీలో ఉంటే వారిని కాంగ్రెస్ పార్టీ బయటకు తీసుకు వచ్చింది. ఎందుకు వాటి గురించి చెబుతారు. చేసింది చెప్పమనండి, లేని పని చేసి ఏదో సాధించుకుందామని అంటే అది మాత్రం కల, జరిగేది కాదు. ప్రజలు వారిని అలౌ చేయరు.

( అంతరాయం )

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ప్రజలు నన్ను నమ్మరు. ఈయనను నమ్ముతారు. ఎందుకంటే ఈయన పెద్ద నాయకుడు. వోక్స్‌వాగన్ కేసులో మొత్తం బొక్క పెట్టిన నాయకుడు ఈయనను నమ్ముతారు. నమ్మకాల గురించి ఈయన మాట్లాడతారా? నమ్మకం గురించి ఈయనా మాట్లాడేది? కొంచెమయినా ఉండాలి నీకు. ఎన్‌టిపిసిని ఎవరు తీసుకువచ్చారు అధ్యక్షా? మేము తీసుకువచ్చాము. అది 100 శాతం డెడికేటెడ్ యూనిట్. 1040 మెగావాట్లు విశాఖపట్టణానికి తీసుకువచ్చిన ఘనత తెలుగు దేశం పార్టీదే. ఈ రోజు విజయనగరానికి వెళ్లే రోడ్డు కలకత్తా నుండి చెన్నై రోడ్డు నేషనల్ హై వే ఫోర్ లైన్ రోడ్, సిక్స్ లైన్ రోడ్ తెలుగుదేశం పార్టీ హయాంలో వేసిందే. ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ కూడా మా సమయంలోదే. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ మేమే తెచ్చాము. విశాఖపట్టణం, హైదరాబాద్ డెవలప్‌మెంట్ మేమే చేసాము. మీరు ఏమి చేశారయ్యా? ఆ రోజు కేంద్ర ప్రభుత్వంలో మేము ఉన్నప్పుడు ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఏ పని కావాలంటే ఆ పని చేయించిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు ఏమని చెప్పుకున్నారంటే, మాకు రోడ్లలో డబ్బులు రాలేదు, రైల్వేలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మీరు, మీ ముఖ్యమంత్రి చెప్పుకున్నారు. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా చెప్పుకునే పరిస్థితి వచ్చిందంటే అది వారి స్టేచర్. నిన్ను ఢిల్లీలో పలకరించేది ఎవరు? నువ్వు మాట్లాడతావు నా దగ్గరకు వచ్చి. మూడు సంవత్సరాల నుండి పియంజిఎస్‌వైకి సంబంధించి ఒక్క రూపాయి కూడా రావడం లేదు. ఈయన మాట్లాడతారు, కూర్చోమనండి. ఎందుకు మాట్లాడతారు, కూర్చోమనండి. కథలు చెబుతున్నారు.

( అంతరాయం )

శ్రీ బొత్స సత్యనారాయణ: ఈ రోజు ఉదయం ముఖ్య మంత్రి గారు మాట్లాడేటప్పుడు, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, నేను చాలా సంస్కారవంతుడిని నాకు సభా సంప్రదాయాలు తెలుసు. కాబట్టి ఏమి మాట్లాడినా నేను భరిస్తాను. ముఖ్యమంత్రి గారు ఏకవచనంతో మాట్లాడినా భరిస్తానన్నారు. ఇప్పుడు వారు ఏమి మాట్లాడారు? ఏక వచనంతో మాట్లాడారు. అలా మాట్లాడడానికి వారికి హక్కు ఎవరు ఇచ్చారు? ఇదేనా సంప్రదాయం? 9 సంవత్సరాలు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారికి సంస్కారం ఉందా? ఇదేనా? దయచేసి చెప్పమనండి. వారి ప్రక్క ఒక విధానం,మా ప్రక్క మరొక విధానమా? ద్వంద్వ విధానాలతో సంస్కార హీనంగా, సంప్రదాయాలకు విరుద్ధంగా ఉండకండి అని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. వోక్స్ వాగన్ గురించి ఎన్నో సందర్భాలలో చెప్పాను. ఆ రోజు జరిగింది చెప్పాను, ఇప్పుడు చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ఇంతకు ముందు ప్రభుత్వంలో సంప్రదింపులు జరిపిన వ్యక్తి ఎవరయితే ఉన్నారో, చంద్రబాబు నాయుడు గారు ఒక సందర్భంలో అతనిని ఇంటి అల్లుడి కింద చూసుకున్నానని ఈ సభలో చెప్పారో, ఆ వ్యక్తితో మేము సంప్రదింపులు చేసాము. ఆ ప్రభుత్వాన్ని చీట్ చేసారని ఆ కంపెనీ వారు ఒప్పుకొని ఆ డబ్బులు పంపించిన పరిస్థితి వచ్చింది. అయినా కూడా నా నిజాయితీ నిరూపించుకుంటాను అని, అప్పుడు ఉన్న ముఖ్య మంత్రికి ప్రతిపక్షాలు సిబిఐ ఎంక్వయిరీ

వేయమంటున్నారు, దయచేసి వేయండి, లోకాయుక్త రికార్డ్ ఏమి జరిగినా, తప్పు చేస్తే శిక్షించబడతాము. ప్రజా జీవితంలో ఉన్న వారికి ఇది అవసరమని, నేను కోరితే సిబిఐ ఎంక్వైరీ వేశారు. ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారు? కోర్ట్ నుండి స్టే తెచ్చుకున్నారు. వారి మీద ఆరోపణలు వస్తే, అప్పుడు వారు ముందు ఏమన్నారంటే, వారు అప్పుడు పాదయాత్రలో విజయ నగరంలో ఉన్నారు. అప్పుడు వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను ఎదుర్కొంటానని చెప్పారు. ప్రజా కోర్ట్‌లో తేలుస్తారని చెప్పారు. మరుసటి రోజు ఇద్దరు వారి పార్టీ పెద్దలు వచ్చి మా చంద్రబాబు నాయుడు తెరచిన పుస్తకం, కాబట్టి న్యాయస్థానానికి పోము అని చెప్పారు. మూడవ రోజు లేదు, లేదు, దీని మీద ఆలోచన చేస్తున్నామని చెప్పారు. బినామీ లేరు, ఎవరూ కోర్ట్‌కి వెళ్లరని చెప్పారు. పెద్దాయన బర్ధన్ గారు హైదరాబాదుకు వచ్చారు. వారిని చూడడానికి వీరు వెళ్లారు. వారితో కేసు గురించి మాట్లాడితే, ఆయన ఈయన మాటలు నమ్మారు. కోర్ట్‌కి వెళ్లరు. ఎదుర్కొంటారని పెద్దాయనతో చెప్పించారు. తరువాత నేను వెళ్లను, బినామీలు వెళతారని చెప్పారు. తరువాత నేను కోర్ట్‌కి వెళతానని పిటీషన్‌ని ఫైల్ చేసారు. నాకు తెలిసినంత వరకూ ఏదైనా విచారణ జరిగేటప్పుడు, సభలో మాట్లాడేటప్పుడు కోర్ట్‌లో ఇటువంటి సభ్యులు మాట్లాడితే ముద్దాయి అంటారు. ముద్దాయిలు వచ్చి సాక్ష్యం చెప్పుకోనే అవకాశం లేదు, వారు వివరణ ఇచ్చుకోవాలి, ఉపన్యాసాలు ఇవ్వడానికి వీలు లేదు. ఈ రోజు చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో ముద్దాయిగా ఉన్నారు. వారి తాలుకా నిజాయితీని నిరూపించుకోమనండి. అప్పుడు మాట్లాడమనండి. ముద్దాయిగా ఉంటూ ఈ రోజు తగుదునమ్మా అని అంటూ ప్రజల వద్ద చెప్పడం కాదు. దయచేసి ఆలోచించమని తమ ద్వారా కోరుతున్నాను. వారు ప్రజా నాయకులయితే కోర్ట్‌కి ఎందుకు వెళ్లవలసి వచ్చింది? దయచేసి వివరణ ఇవ్వమనండి. ఏమీ లేకుండా కోర్ట్‌కి వెళ్లి తగుదునమ్మా అంటూ స్టే తెచ్చుకొని వచ్చారు. ఇంకో మాట అన్నారు. 23 ఎంక్వైరీలు వీరి మీద వేసారట. 4 కమిటీలు వేశారట. నాకు తెలిసి గత 5 సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు గారి పేరు మీద ఏ ఒక్క ఎంక్వైరీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం వేయలేదని రికార్డ్ పూర్వకంగా చెబుతున్నాను. ఈయన వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఇంతకు ముందు ఎంక్వైరీలు వేసారు, వేస్తే అవి పోయాయని సానుభూతి సంపాదించుకోవడానికి ఎందుకు ఇన్ని అబద్దాలు ఆడతారు, ఎందుకు కోర్ట్‌కి వెళతారు? మీ నిజాయితీ చెప్పండి. ఈ అకౌంట్ నాది కాదు, అక్కడ నుండి వచ్చిందని చెప్పండి. ఇది ఏమిటో చెప్పండి. ఆఖరుగా ఈ రాష్ట్రంలో, ఈ సభలో రాజకీయ నాయకులు ఎవరయినా కూడా నా మీద ఇష్టమైన పద్ధతిలో ఏ విధంగా అయినా కోర్ట్‌కి వెళదామంటే సభాముఖంగా చెబుతున్నాను. వెళ్లమనండి. వారు, వారి పార్టీ సభ్యులు ఎవరయినా ఎంక్వైరీ వేస్తే నేను కోర్ట్‌కి వెళ్లను.

ఉ.12.30

దయచేసి మేము దాన్ని ఎదుర్కొంటామే తప్ప కోర్టుకి వెళ్లే సమస్యే లేదు, లేదు, లేదని తెలియజేస్తున్నాను. ఇది మా నిజాయితీ, ఇది మా తాలూక పరిస్థితి తప్ప మీ లాగా కోర్టుకి వెళ్లి అత్తగారి....

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్ : (మైక్ లేకుండా) వోక్స్‌వ్యాగన్ విషయంలో సి.బి.ఐ.నివేదికను చూడండి సార్. అసలు నిజాలు చెప్పారు. It is a CBI Report and not my Report. Let me read out two lines.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు లేచి నిలబడి దేని కోసం మైక్ అడిగారో మీరు తెలుసుకోలేదు. సభా సంస్కారం గురించి మంత్రి గారు మైక్ అడిగారు.

(అంతరాయం)

( కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు తమ తమ స్థానాల్లోంచి సభ్యుడు పి.కేశవ్ గార్కి మైక్ ఇవ్వాల్సిందిగా కోరారు.)

If you do not want to conclude, I will go for voting.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (మైక్ లేకుండా) వారికి మైక్ ఎందుకిచ్చారు? మా సభ్యుడికెందుకు ఇవ్వడం లేదు?

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : (మైక్ లేకుండా) అయన (బొత్స సత్యనారాయణ) ఫ్లోర్ లీడరా? ఆయనకెందుకు మైక్ ఇచ్చారు. ఇది శాసన సభ, గాంధీ భవన్ కాదు. ఆయన గాంధీ భవన్‌కే అధ్యక్షుడు.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్ : (మైక్ లేకుండా) : ప్రజలను మోసం చేయడం కాదు. సి.బి.ఐ. రిపోర్ట్ చదువుతానంటే మైక్ ఎందుకు ఇవ్వడం లేదు?

( కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ' బొత్స – దొంగ' అంటూ నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సభ్యుడు వాస్తవాలు చెపుతానంటున్నారు. మీరు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

ఉ.12.40

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నేను ఈల్డ్ కాలేదు. నేను ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తర్వాత రైట్ టు రిప్లై కింద మాట్లాడుతున్నాను. మీరు మైకు యిచ్చారు. నేను ఈల్డ్ కాలేదు. అయాం నాట్ ఈల్డింగ్ అని వంద సార్లు చెప్పాను. ఇంకా అరవమంటారా? అరుస్తాను. అదొక్కటే మార్గం.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏదైతే వోక్స్ వ్యాగన్ పైన ఎంక్వయిరీ వేశారో ఆ రిపోర్టు మా వాళ్లు ఆర్.టి.ఐ నుంచి తెప్పించారు. అందులో చాలా డీటెయిల్సు వున్నాయి. అందులో రెఫరెన్సులోనే గవర్నమెంటు కావాలని ఓ.ఎస్.డి.ని పెట్టారు తప్ప, గవర్నమెంటుపై బాధ్యత, దాని పాత్ర ఏమీ పెట్టలేదు. అందులో మంత్రి గారు ఈ ఓ.ఎస్.డి. రాఘవేంద్ర రావుని శిక్షించమని వుంది. అయినా, అతను(రాఘవేంద్ర రావు) చాలాస్పష్టంగా నేను మంత్రి గారి ఆదేశాల ప్రకారమే యాక్ట్ చేశానని చెప్పారు. ఆయన స్టిల్ ఓ.ఎస్.డి.గా వున్నారు. అదే మావాళ్లు చెప్పారు. మీరు ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. ఎప్పుడైనా సరే మేం చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాం. తప్పకుండా చర్చ చేస్తాం. వదలి పెట్టే సమస్యే లేదు అధ్యక్షా.

అందువల్ల మా వాళ్లకు మైకు యివ్వమని అడుగుతున్నాం. ఇది కాకుండా ఈ రోజు మీరు చూస్తే, అయాం నాట్ ఈల్డింగ్ అధ్యక్షా. చాలా స్పష్టంగా చెబుతున్నాను. నేను ఈల్డు కావడం లేదు. నేను ఈల్డు కావాలంటే ముందు మా ఎమ్మెల్యే మాట్లాడతారు. వాస్తవాలు చెబుతారు. తర్వాత వారిని సమాధానం చెప్పుకోమనండి. ముందు మా కేశవ్ గారికి యివ్వండి. అతను మాట్లాడిన తర్వాత మంత్రి గారిని సమాధానం చెప్పుకోమనండి. నాకేం బాధ లేదు. అయాం ప్రిపేర్డ్ ఫర్ దట్.

(అంతరాయం )

ఈ రోజు మీరు చూస్తే, షెడ్యూల్డ్ క్లాస్ సబ్ ప్లాన్ లో, మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ13,251 కోట్లు డైవర్ట్ చేశారు. ఏదైతే ఖర్చు పెట్టవలసి వుందో దానిని ఖర్చు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. తర్వాత ట్రైబల్ సబ్ ప్లాన్ లో మొత్తం రూ.2,202 కోట్లు ఖర్చు పెట్టలేకపోయారు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మేం ఓవర్ డ్రాఫ్ట్ తీసుకోలేదు, వేస్ అండ్ మీన్స్ తీసుకోలేదనే గొప్పలు చెప్పుకునే పరిస్థితి వచ్చింది. అసలు మీరు ఖర్చు పెడితేకదా ? ఎక్కడికక్కడ రిస్ట్రిక్ట్ చేస్తూ, టాక్సులు పెంచారు. అప్పులు పెంచారు.

అదే విధంగా చాలా డిపార్ట్‌మెంట్స్‌లో రిలీజులు లేవు. అందుకే నేను చెప్పాను. ఒక సంవత్సరంలో రూ. 1 లక్షా 11 వేల కోట్లలో రూ. 25 వేల కోట్లు కూడా మీరు ఖర్చు పెట్టలేదు. అంటే 25 శాతం బడ్జెట్‌లో కట్ చేసే పరిస్థితికి మీరు వచ్చారు. దట్ యిట్‌సెల్ఫ్ ఈజ్ ఇండికేషన్. మీ ప్రభుత్వం ఆర్భాటాలకు పోతున్నది త ప్ప , ఎక్కడా కూడా వాస్తవాలకు దగ్గరగా ప్రణాళిక తయారు చేసుకునే పరిస్థితిలో లేదు. ఇది యదార్థం అధ్యక్షా.

బి.సి. లకు సంబంధించి చూస్తే మీరు ఒక్క మాట కూడా మాట్లాడలేక పోయారు. వారిపై ఒక్క పైసా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. చేతి వృత్తులు, కుల వృత్తులూ పూర్తిగా దెబ్బతిన్నాయి. చేనేత కార్మికులు చాలా దీనావస్థలో వున్నారు. దీని మీద మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది. అందువల్ల నేను మళ్లీ రిపీట్ చేస్తున్నాను అధ్యక్షా. ఈ ప్రభుత్వం మీద మేం చాలా స్పష్టంగా ఏదైతే ఆరోపణలు పెట్టామో వాటికి మీరు సమాధానం చెప్పే పరిస్థితి లేదు. మీరు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారు. ఈ హౌస్‌లో కూడా మీపై ఎవరికీ విశ్వాసం లేదు. ఆ విధంగా మీరు విశ్వాసాన్ని కోల్పోయారు. అన్ని విషయాలలో, అన్ని రంగాలలో మీరు వైఫల్యం చెందారు. అందుచేత మళ్లీ మేం మా అవిశ్వాస తీర్మానాన్ని యిక్కడ పెడుతున్నాము.

స్వామినాథన్ కమిటీ రిపోర్టును గురించి ఒక్క మాట కూడా ముఖ్యమంత్రి గారు చెప్పలేకపోయారు. రైతుల జీవితాలు బాగు పడాలంటే స్వామినాథన్ కమిటీ రిపోర్టును ఆమోదించాలి. ఆ కమిటీ రిపోర్టును ఆమోదించని దానికి నిరసనగా మరియు హుడా కమిటీ ద్వారా కరవు, వరదలు వచ్చినప్పుడు కాంపెన్సేషన్ వస్తుంది. అది కూడా ఎక్కడా పెట్టే పరిస్థితి యిక్కడ మీకు లేదు. ప్రభుత్వం దేనికీ ముందుకు రావడం లేదు. కాబట్టి, మేం ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం. నేను ప్రభుత్వాన్ని ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. రైతులు పెట్టిన పెట్టుబడులు అన్నీ రావాలి. వారు పెట్టిన పెట్టుబడులకు ప్రొటెక్షన్ యివ్వాలి. నేను యిక్కడ చెబుతున్నవన్నీ కూడా ఏదో కావాలని యిక్కడ చెప్పడం కాదు. రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగు దేశం పార్టీ మా ఎన్నికల ప్రణాళికలో వీటిని పెడుతుంది. మేం మా ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడతాము. ఇవన్నీ అమలు చేసి తీరుతాం తప్ప, వదలిపెట్టే సమస్య లేదు. అందుకని మీరు ఇవన్నీ చేయనందుకు నిరసనగా అవిశ్వాస తీర్మానాన్ని మేం ప్రవేశపెడుతున్నాం.

ఉ. 12.50

అదే విధంగా డ్రౌట్‌లో కరెంటు కోత వల్ల, మీ తప్పిదం వల్ల ఈ రోజు రైతులు దెబ్బతినే పరిస్థితికి వచ్చారు. వారికి నష్టపరిహారం ఇవ్వడానికి మీరు ఏమాత్రం ముందుకు రావడం లేదు. దీనికోసం మేము అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . 9 గంటల కరెంటు ఇస్తామని మీ మేనిఫెస్టోలో పెట్టారు, 9 గంటలు ఇవ్వలేదు, 9 గంటల కరెంటు ఇవ్వకుండా మీరు కాలయాపన చేస్తున్నారు. దీనికి మీరు స్పందించడం లేదు. అందుకే మేము అవిశ్వాస తీర్మానం పెట్టాం . క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో మీరు ఫెయిల్ అయ్యారు. కౌలు రైతులను, రైతు కూలీలను ఆదుకోలేకపోయారు. దీని కోసం అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం .

అగ్రికల్చర్‌కు సెపరేట్ బడ్జెటు పెట్టమని అడిగాం, దాని గురించి మీరు ఆలోచించడం లేదు, దానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . రైతుల ఆత్మహత్యలు చూస్తే– 13 సర్టిఫికేట్లు అడిగి ఎట్టి పరిస్థితుల్లో పరిహారం avoid చేయాలని చూస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ రోజు మేము అవిశ్వాస తీర్మానం పెట్టాం . ఇంట్రెస్ట్ బకాయిలే రూ.2700 కోట్లు మీరివ్వాలి. అది ఇవ్వమని మేము కోరాం, అది కూడా ఇచ్చే పరిస్థితుల్లో లేరు. దీనికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం . ధరలు నియంత్రించలేక పోయారు. లిక్కర్ సేల్స్‌ను ఇష్టానుసారంగా పెంచేశారు. ఎవరైతే పెద్ద పెద్ద వాళ్లున్నారో వారికి కన్‌సెషన్స్ ఇచ్చారు . బెల్ట్ షాపులు పెట్టి, లిక్కర్ రేట్లు విపరీతంగా పెంచి పేదవాళ్లకు అన్యాయం చేస్తున్నారు. దీని కోసం అవిశ్వాస తీర్మానం పెడుతున్నాం .

ఫీజు రియింబర్స్‌మెంటుకు సంబంధించి పాతవన్నీ ఇస్తామన్నారు, ఈ సంవత్సరానివి ఎప్పుడు ఇస్తారో నిర్దిష్టంగా చెప్పలేక పోయారు. దానికి నిరసనగా అవిశ్వాస తీర్మానం పెట్టాం . స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్స్ అన్నీ డైవర్ట్ చేశారు. బీసీలకు అన్యాయం చేశారు. మైనారిటీలకు ఒరగబెట్టిందేమీ లేదు. మెస్ ఛార్జీలు పెంచ లేదు. దీని కోసం అవిశ్వాస తీర్మానం పెట్టాం . పత్తి రైతులు చాలా అవస్థలో ఉన్నారు, చెరకు రైతు పరిస్థితి చాలా అన్యాయంగా వుంది. వరి రైతులు కూడా చాలా అవస్థలో వున్నారు. దానికి మీరు ఏమాత్రం స్పందించే పరిస్థితుల్లో లేరు. అందుకే మీ ప్రభుత్వం మీ అవిశ్వాస తీర్మానం పెట్టాం . ముఖ్యమంత్రి గారిపై పోలవరం ఛార్జెస్ పెట్టినా దాన్ని condemn చేసే పరిస్థితుల్లో లేరు, వాస్తవాలు చెప్పలేక పోయారంటే పూర్తిగా ముఖ్యమంత్రి గారు దానిలో ఇన్వాల్వ్ అయ్యారు . ఆ ఫైల్స్ మీ దగ్గరకు తెప్పించుకోమన్నాం . అది కూడా ఒప్పుకోలేదు. దాని కోసం అవిశ్వాస తీర్మానం పెట్టాం .

హెల్త్ విషయంలో ఆరోగ్య శాఖ పూర్తిగా విఫలమైంది. లా అండ్ ఆర్డర్‌లో ఫెయిల్ అయ్యారు. కేంద్రం నుంచి ఏ ప్రాజెక్టులు వచ్చే పరిస్థితి లేదు. ఇవి గాకుండా కొల్లేరు విషయంలో కూడా మీరు చాలా దారుణం చేశారు. +5 నుంచి +3 చేస్తామని ఈ అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి ఇప్పటి వరకు అమలు చేసిన పరిస్థితి లేదు. పొగాకు రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ఎవ్వరికీ న్యాయం చేయలేక పోయారు. ఇవన్నీ చూసిన తర్వాత ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో ఫెయిల్ అయిందనే విషయం స్పష్టమైంది. రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందారు. పేదవాళ్లకు సంబంధించి ధరలు తగ్గించడంలో ఫెయిలయ్యారు. రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారు, ఈ రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదు. ఇంకొక పక్క ఈ రాష్ట్రంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి వుంది, మేము ఎన్నోసార్లు చెప్పాం ఈ రాజకీయ అనిశ్చిత పరిస్థితిని తొలగించమని. అది తొలగించకుండా కాలయాపన చేసే పరిస్థితికి వచ్చారు. ఈ కారణాల వల్ల ఈ ప్రభుత్వానికి నైతికంగా కొనసాగే హక్కు లేదు. మంత్రులైతే ఈ ముఖ్యమంత్రి గారి కేబినెట్లోనే గాకుండా, రాజశేఖర్‌రెడ్డి గారి కేబినెట్లో, రోశయ్య గారి కేబినెట్లో వుండి కొంతమంది అనేక అవినీతి కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. వారికి కూడా కొనసాగే నైతిక హక్కు లేదు. అలాంటి మంత్రులు ముఖ్యమంత్రి గారి మాటలు వినే పరిస్థితి లేదు. మంత్రులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. వారి మీద యాక్షన్ తీసుకునే పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి గారు నిస్సహాయ పరిస్థితిలో వున్నారు. ఇవన్నీ చూసిన తర్వాత అసలు ఈ రాష్ట్రంలో పరిపాలన వుందా? పరిపాలనా వున్నా రాష్ట్ర ప్రజలను పట్టించుకునే పరిస్థితుల్లో వున్నారా? అనే అనుమానం వస్తోంది. కాబట్టి ఈ ప్రభుత్వానికి ఒక్క నిముషం కూడా అధికారంలో కొనసాగడానికి అర్హత లేదు. ఆ అర్హతను కోల్పోయారు. అలాంటి ప్రభుత్వం మీద మేము అవిశ్వాస తీర్మానం పెట్టాం . నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. మీరు కూడా ఆలోచించండి. ఇలాంటి ప్రభుత్వం ఒక్క గంట కంటిన్యూ అయినా, ఒక్క రోజు కంటిన్యూ అయినా ప్రజలకు కష్టాలు, ఇబ్బందులు తప్ప మరేమీ ఉండవు. కాబట్టి మేము ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ప్రతి ఒక్కరూ ఓటు వేయవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"The Motion of No-Confidence moved by Sri Chandra Babu Naidu in the Council of Ministers is before the House"

(At this juncture, Members from Telugu Desam Party insisted upon Division Vote to be taken on the motion)

MR. SPEAKER: As desired by the Members, I will conduct a Division Vote on the Motion దయచేసి మీ స్థానాలకు వచ్చి కూర్చోండి. గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను, దయచేసి మీమీ స్థానాలకు వచ్చి కూర్చోండి. Please, ask them to clear the inner lobbies. We may now ring the bell.

Once again, I would like to inform the Members that we shall ring the Division Bell within a minute. Therefore, I would request the Members in inner lobbies to come into the House and take their respective seats, so as to record their vote.

(Then as instructed by Hon'ble the Speaker Division Bell was ordered and rung, enabling Members in the lobbies to come into the House to record their vote)

(When the bell stopped ringing, all the outer doors of the inner lobby of the Chamber were closed to prevent any entry until division was concluded)

## అవిశ్వాస తీర్మానంపై అనుకూలంగా వోటింగు మరియు ప్రకటన

MR. SPEAKER: I request the Members to kindly co-operate. దయచేసి సహకరించండి. I request all the Hon'ble Members not to have any conversation among themselves. దయచేసి నిశబ్దంగా వుండండి.

ఉ. 1.00

**ముందుగా – తీర్మానానికి అనుకూలంగా వున్న వాళ్లు దయచేసి మీ స్థానాలలో నిలుచుంటే అధికారులు వచ్చి పేరు పేరున వారి పేర్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటారు. తీర్మానానికి అనుకూలంగా వున్న వాళ్లు దయచేసి మీ స్థానాలలో మీరు నిల్చోండి.**

(The Members favouring the motion then stood on their legs at their respective seats. A physical count was taken by the officers of Legislature Secretariat. When the count was completed, the Secretary to Legislature, in person, communicated the same, to Hon'ble the Speaker)

ఉ.1.10 మరియు ఉ.1.20

మిస్టర్ స్పీకర్ : తీర్మానానికి వ్యతిరేకంగా ఉన్న వారు దయచేసి తమ తమ స్థానాలలో లేచి నిల్చుంటే శాసన సభ అధికారులు వచ్చి కౌంట్ చేస్తారు. Please cop-operate.

(ఈ సంద ర్భంగా తీర్మానానికి వ్యతిరేకంగా ఉన్న వారు తమ తమ స్థానాలలో లేచి నిలడ్డారు. అనంతరం అధికారులు ఓట్లు లెక్కించడం ప్రారంభించారు)

సెక్రటరీ గారూ, మణెమ్మ గారిని స్పెషల్ కేస్‌గా తీసుకొని కౌంట్ చేయండి. She is sitting there. Please count her separately.

May I request the Members to please resume their seats.

( Members resumed their seats.)

ఉ.1.30

MR. SPEAKER: Now, the Division voting had been conducted and the House was divided thus:

| | | |
|---|---|---|
| 1) Ayes | : | 122 |
| 2) Noes | : | 160 |
| 3) Neutrals | : | 001 |

Now, I would like to declare:

" that the Motion of No-Confidence moved by Sri N. Chandrababu Naidu Garu against the Council of Ministers had been lost by way of a Division Vote. "

## పదమూడవ శాసన సభ ఎనిమిదవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

I would also like to announce that the Statistics pertaining to Eighth Session, conducted from 01st to 05th of December, 2011, is placed on the Table of the House for the information of the Members. They are deemed to have been read.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Statistics for the Eighth Session

From 1st to 5th December, 2011.

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | ::: | 5 |
| 2. | No. of Hours for which the Assembly worked | ::: | 30 hrs 20 minutes |
| 3. | No. of Starred Questions answered orally | ::: | 30 |
| 4. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 04 .12.2011. | ::: | 12 |
| 5. | No. of answers to Starred Questions placed on the Table of the House on 04 .12.2011. | ::: | 38 |
| 6. | No. of Speeches made by the Members | ::: | 48 |
| 7. | No. of Statements made by the Ministers | ::: | 4 |
| 8. | No. of Bills Introduced | | 7 |
| 9. | No. of Bills Passed | ::: | 9 |
| 10. | No. of Short Discussions discussed | ::: | 1 |
| 11. | No. of Committee Reports Presented | ::: | 1 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 05.12.2011**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 153 |
| 2. | Telugu Desam Party | ::: | 86 |
| 3. | Praja Rajyam Party | ::: | 18 |
| 4. | Telangana Rashtra Samithi | ::: | 12 |
| 5. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 7 |
| 6. | Communist Party of India | ::: | 4 |
| 7. | Bharatiya Janata Party | ::: | 2 |
| 8. | Communist Party of India (Marxists) | ::: | 1 |
| 9. | Lok Satta Party | ::: | 1 |
| 10. | Y.S.R. Congress Party | ::: | 1 |
| 11. | Independents | ::: | 2 |
| 12. | Nominated | ::: | 1 |
| 13 | Vacant | | 7 |
| | **Total** | ::: | **295** |

**Hyderabad,**
**Date:06.12.2011.**

S.RAJA SADARAM,
SECRETARY TO STATE LEGISLATURE.

**MR. SPEAKER: Now, with the consent of the House, I would adjourn the House Sine Die.**

**(Then the House was adjourned Sine Die at 1-42 AM on Tuesday, the 06th of December 2011)**